౨౧	౩౧	4	బు	సో॥షష్ఠ౪-౨౧౯౯-౧౯ వ్యా౧౭-౪౨౧౪-౨౧౧౦-౩౦ శ౪బు౨౪ త్యా౩-౦చ౨౦ [చ౨౧
౨౨	౧	5	శు	మం॥స౧౫-౪౬ అనూ౨౨-౪౫౧౫-౫౭ బ౧౫-౪౬ రా౭-౬ శు ప౩క, ప౩౦ తిప్రొష్టకాం. అ:=వ్యయం త్యా౩-౯
౨౩	౨	6	బు	బు॥అ౧౫-౫౪ జ్యే౨౩-౩౩ వ౧౩-౧౨ కౌ౧౫-౫౪ త్యా పూ॥పూర్వాభా ౧బు౧౪ జ్యే,శ,శేబుధవమీ. త్యా౩-౧౯చ౨౨
౨౪	౩	7	రశు	గు॥న౧౪-౪౭మూ౨౩-౫౦ సి౯-౨౯౧౪-౪౭ ది౯-౪౯౧౯-౬ అహః౨౯-౨౪ పూర్వాభా౨౧౫-౪౩ శ్రేష్ఠబు శు౫౭మూ,రా,క్రా.త్యా౩-౨౭చ౨౩
౨౫	౪	8	బుశు	శు॥ద౧౨-౨౫ పూర్వాషా౨౨-౫౯ వ్య౪-౪౯ ౫౪-౨౯ భ౧౨-౨౫ రా౧౨-౫౫ పూర్వాభా౨బు౪ త్యా౩-౩౬చ౨౪
౨౬	౫	9	బు	శ॥ఏ౯-౫౬ ఉత్తరాషా౨౧-౧౫ ౩-౪ భా౯-౫౬ రా౧-౧౪ పూర్వాభా౩బు౫౪ సర్వైకాదశీ,త్యా౩-౪౫చ౨౫
౨౭	౬	10	ర	ఆ॥ద్వా౪-౯ త్రయో ౫౫-౪ శ్ర౧౯-౨౯ శి౪౬-౧౪ తై౪-౯ ౭-౫౫ అహః ౨౯-౩౨ పూర్వాభా౩౭౩౫-౨౯ అవమా.త్యా౩-౫౪చ౨౬ [త్యా౪-౩చ౨౭
౨౮	౭	11	బు	సో॥చ. ౪౫౪-౨౩ ధ౧౫-౯౫౩౯-౫౬ ధ ౨౭-౯౨-౨౬ పూర్వాభా౪మా, బు౪౫ ఆంటిక౪౬, మహాశివరాత్రిః
౨౯	౮	12		మం॥ అమావ౯-౩౪ శ౧౧-౨౦ సా౩౧-౧౯ న౨౧-౨౯ ది౨౬-౧౪ ద్వాపరాదిః.నవనీతధేనుదానం. త్యా౪-౧౨ చ౨౯


		గు	కే
రా	కుంభరవి,బు		శ
శు	మకరచం కుజ		
రా			చం


౩౦	౯	13	[illegible]
౧	౧౦	14	[illegible]
౨	౧౧	15	[illegible]
౩	౧౨	16	[illegible]
౪	౧౩	17	[illegible]
౫	౧౪	18	[illegible]
౬	౧౫	19	[illegible]
౭	౧౬	20	[illegible]
౮	౧౭	21	[illegible]
౯	౧౮	22	[illegible]
౧౦	౧౯	23	[illegible]
౧౧	౨౦	24	[illegible]
౧౨	౨౧	25	[illegible]
౧౩	౨౨	26	[illegible]
౧౪	౨౩	27	[illegible]
౧౫	౨౪	28	[illegible]
౧౬	౨౫	29	[illegible]
౧౭	౨౬	30	[illegible]
౧౮	౨౭	31	[illegible]
౧౯	౨౮	1	[illegible]
౨౦	౨౯	2	[illegible]
౨౧	౩౦	3	[illegible]
౨౨	౩౧	4	[illegible]
౨౩	౧	5	[illegible]
౨౪	౨	6	[illegible]
౨౫	౩	7	[illegible]
౨౬	౪	8	[illegible]
౨౭	౫	9	[illegible]
౨౮	౬	10	[illegible]
౨౯	౭	11	[illegible]
౩౦	౮	12	[illegible]

ఆనందాది యోగములు.

ఆ.	సో.	మం.	బు.	గు.	శు.	శ.	యోగములు.
అశ్వి	మృ	ఆశ్లే	హ	అనూ	ఉషా	శత	ఆనందయోగము-కార్యసిద్ధి
భర	ఆర్ద్రా	మఖా	చిత్రా	జ్యేష్ఠా	అభి	పూభా	కాలదండయోగము-మృత్యువు
కృ	పున	పూఫ	స్వాతి	మూలా	శ్రవ	ఉభా	ధూమ్రయోగము-[illegible]
రో	పుష్య	ఉఫ	విశా	పూషా	ధని	రేవ	ప్రజాపతియోగము-సౌఖ్యము
మృ	ఆశ్లే	హ	అనూ	ఉషా	శత	అశ్వి	సౌమ్యయోగము-బహుసుఖము
ఆర్ద్రా	మఖా	చిత్రా	జ్యేష్ఠా	అభి	పూభా	భర	ధ్వాంక్షయోగము-కార్యహాని
పున	పూఫ	స్వాతి	మూలా	శ్రవ	ఉభా	కృ	ధ్వజయోగము-వస్త్రలాభము
పుష్య	ఉఫ	విశా	పూషా	ధని	రేవ	రోహి	శ్రీవత్సయోగము-లక్ష్మీప్రాప్తి
ఆశ్లే	హ	అనూ	ఉషా	శత	అశ్వి	మృగ	వజ్రయోగము-[illegible]
మఖా	చిత్రా	జ్యేష్ఠా	అభి	పూభా	భర	ఆర్ద్రా	ముద్గరయోగము-కార్యనాశము
పూఫ	స్వాతి	మూలా	శ్రవ	ఉభా	కృత్తి	పున	ఛత్రయోగము-[illegible]
ఉఫ	విశా	పూషా	ధని	రేవ	రోహి	పుష్య	మిత్రయోగము-కార్యసిద్ధి
హ	అనూ	ఉషా	శత	అశ్వి	మృ	ఆశ్లే	మానసయోగము-లక్ష్మీప్రాప్తి
చిత్రా	జ్యేష్ఠా	అభి	పూభా	భర	ఆర్ద్రా	మఖా	పద్మయోగము-లక్ష్మీప్రాప్తి
స్వాతి	మూలా	శ్రవ	ఉభా	కృత్తి	పున	పూఫ	లుంబయోగము-కార్యనాశము
విశా	పూషా	ధని	రేవ	రో	పుష్య	ఉఫ	ఉత్పాతయోగము-[illegible]
అనూ	ఉషా	శత	అశ్వి	మృ	ఆశ్లే	హ	మృత్యుయోగము-[illegible]
జ్యేష్ఠా	అభి	పూభా	భర	ఆర్ద్రా	మఖా	చిత్రా	కాణయోగము-కార్యహాని
మూలా	శ్రవ	ఉభా	కృత్తి	పున	పూఫ	స్వాతి	సిద్ధియోగము-కార్యసిద్ధి
పూషా	ధని	రేవ	రో	పుష్య	ఉఫ	విశా	శుభయోగము-సుఖము
ఉషా	శత	అశ్వి	మృ	ఆశ్లే	హ	అనూ	అమృతయోగము-అర్థప్రాప్తి
అభి	పూభా	భర	ఆర్ద్రా	మఖా	చిత్రా	జ్యేష్ఠా	ముసలయోగము-[illegible]
శ్రవ	ఉభా	కృత్తి	పున	పూఫ	స్వాతి	మూలా	గదయోగము-[illegible]
ధని	రేవ	రో	పుష్య	ఉఫ	విశా	పూషా	మాతంగయోగము-సంపత్తి
శత	అశ్వి	మృ	ఆశ్లే	హ	అనూ	ఉషా	రాక్షసయోగము-అర్థనాశము
పూభా	భర	ఆర్ద్రా	మఖా	చిత్రా	జ్యేష్ఠా	అభి	చరయోగము-[illegible]
ఉభా	కృత్తి	పున	పూఫ	స్వాతి	మూలా	శ్రవ	స్థిరయోగము-[illegible]
రేవ	రో	పుష్య	ఉఫ	విశా	పూషా	ధని	ప్రవర్ధమానయోగము-సుఖము.

జ్యోతిశ్శాస్త్రభూగోళము.





పంచాంగము

కే. వి. లక్ష్మణరావు గారు, ఎమ్. ఏ.

చతురంగబలో రాజా జగతీం వశమానయేత్ ।
అహం పంచాంగబలవా నాకాశం వశమానయే ॥

మన జ్యోతిషశాస్త్రము రెండు విధములు. వీనిని స్కంధము లందురు: గణిత స్కంధము, జాతక స్కంధము. మొదటిది, రెండును రెండు నాలుగు, అను లెక్కవంటిది, ప్రత్యక్షసిద్ధము, నిశ్చితము. రెండవది అనిశ్చితము. బెజవాడనుండి చెన్నపట్టణము వఱకును గల యామార్గమున మన రైలుపోవు ననుకొనుడి. అట్టి మధ్యనున్న స్టేషనుల యంతరమును మన మెఱుంగుదుము. రైలుబండి గంట కిన్ని మైళ్ళు నడుచు నన్న వేగముగూడ మనకుఁ దెలియు ననుకొనుడి. ౧౯౧౭ మార్చి ౨౮ వ తేదిని ఉదయము ౬ గంటలకు బెజవాడనుండి రైలు బయలుదేరిన యెడల నేయే వేళకు నేయే స్టేషనుల యొద్ద నుండునో, చెన్నపట్టణ మెప్పుడు చేరునో త్రైరాశికము వచ్చినవారెల్లను చెప్పవచ్చును. జ్యోతిషమందలి గణిత స్కంధ మీ లెక్కను పోలియుండును. సూర్యచంద్రాది గ్రహములు రైలుబండ్లు. ౧౨ రాసులు, ౨౭ నక్షత్రములు ఆకాశములో మనము గుర్తుపెట్టుకొన్న స్టేషనులు. ఇఁక రైలుబండి బాపట్లయొద్దకు వచ్చినప్పుడు పుట్టినపిల్లవాని పిండ్లాము నల్లగనుండును, గూడూరునకు రైలు చేరినప్పుడుఁ బుట్టినవాఁడు రాజగును అని చెప్పుట జాతకస్కంధమును అనుసరించుట. ఈ భవిష్యత్తు ఒకప్పుడు నిజమగును, ఒకప్పుడు అసత్యమగును. గణితస్కంధముయొక్క సత్యత్వాసత్యత్వములను బట్టి జాతకస్కంధముయొక్క సత్యత్వాసత్యములను జెప్పుటకు వీలులేదు. గ్రహణము ప్రత్యక్షముగఁ గానవచ్చును గావున జాతకముగూడ నిజమని మనవారు కొందఱు తలంతురు. వారి కీ స్కంధద్వయ విభేదము తెలియదు.

గణితస్కంధమునందే పెక్కు విషయములు చెప్పఁబడియుండును. వానిలోఁ బంచాంగమును గుఱించినది యొకటి. హిందువులకు పంచాంగము లోకవ్యవహారమునకును, కర్మాచరణమునకును ముఖ్యము.

ఇంగ్లీషువిద్య యభివృద్ధియైనకొలఁది మన దేశమునందుఁ బంచాంగములు చదువు నభ్యాసము తగ్గుచున్నది. పూర్వాగ్రహారవాసులును గ్రామపురోహితులును మాత్ర మిప్పుడు పంచాంగముల నుపయోగించుచున్నారు. ఇట్లు పంచాంగముల నుపయోగించువారికిఁ గూడఁ బంచాంగములయందలి విషయస్వరూప మెట్టిదో, లిఖ్యాదులను చేయుటయో, అవి యెట్టి గణితమువలన వచ్చునో, వేఱువేఱు పంచాంగములకు భేద మేల కలుగుచుండునో తెలియదు. కావునఁ బంచాంగములయందలి విషయస్వరూపమును ఈవ్యాసమునందుఁ గొంచముగఁ జెప్పఁ దలఁచినాను.

పంచాంగ మనఁగా నైదు అంగములు కలది యని అందఱెఱిఁగినవిషయమే. తిథి, వార, నక్షత్ర, యోగ, కరణము లనునవి మన పంచాంగముయొక్క యంగములు. ఇప్పటి పంచాంగములలో నివిగాక పెక్కువిషయము లీయఁబడినను మొదటఁ బంచాంగము గుఱించుపద్ధతి పుట్టినప్పుడును పంచాంగ మన్న పేరు పెట్టఁబడినప్పుడును ఈ యైదువిషయములే యందుఁ జూపఁబడుచుండెననుటకు సందేహము లేదు.

పంచాంగమునందు మొదటఁ జూపఁబడునది తిథి.

తిథి. చంద్రునకును సూర్యునకును గల యంతరమునుబట్టి తిథి యేర్పడును. అమావాస్యదినమున (క్షణమున) చంద్రసూర్యు

చతురంగబలముగల రాజు భూమిని వశపఱచుకొనును. పంచాంగబలమే గల నేను ఆకాశమును వశపఱచుకొనియెదను.

లిద్దరును కలిసియుందురు. అమావాస్యయనఁగఁ గలిసి యుండుట. అనగా ఆదినమున సూర్యచంద్రులిద్దరికిని గల పూర్వపశ్చిమాంతరము(౦) సున్న. ఇట్లున్న సమయమున అమావాస్యగడియలు పూర్తియగును. అప్పటినుండి సూర్యచంద్రులు మరల ప్రయాణమునకు బయలుదేరుదురు. సూర్యుఁడు మందముగ నడుచును. * చంద్రుఁడు వేగముగ నడచును. చంద్రుఁడు దినమునకు రమారమి ౧౩° - ౧౦' నడచును; సూర్యుఁడు రమారమి ౧ నడచును. ఈయిద్దరికిని ౧౨° (అంశములు) అంతరము కలుగగనే ఒక తిథి యగును. అనగా నప్పటికి ౧ పాడ్యమి పూర్తియగును. చంద్రసూర్యులకు ౨౪° (అంశములు) అంతరము గలిగినప్పుడు విదియ తిథి పూర్తియగును. ౩౬° అంతరమున్నపుడు తదియ పూర్తియగును, ౧౮౦° భేదమున్నపుడు [illegible] పూర్ణిమయగును, ౨౬౪° భేదమున్నపుడు బహుళ ౭ మి తిథిపూర్తియగును, ౩౬౦° అంతరమున్నపుడనగా నేమియు నంతరములేక యిద్దరు మరల కలసినపుడు అమావాస్యయగును!

ఇట్లు తిథి తెలిసికొనవలయు నన్నయెడల సూర్యచంద్రాదులెన్నవ యింట నెచ్చట నున్నది తెలిసికొని చంద్రునిలోనుండి సూర్యుని దీసివేసి మిగిలిన యంశములను ౧౨° చే భాగింపగా తిథులు వచ్చును. ఈ సంగతినే యీ క్రింది సమీకరణముచే సూచింపవచ్చును.

$$\frac{\text{చం-సూ}}{\text{౧౨}^\circ} = \text{తిథులు}$$

చంద్రసూర్యులకు ౧౨° అంతరము కలుగుటకు సాధారణముగ మధ్యమమానమున ౫౯ గడియలు ౪ విగడియలు (౨౩ గంటల ౩౭ నిమిషముల ౨౮.౦౫౩ సెకనులు) పట్టును. ఇట్టి తిథులు ౩౦ యైన చాంద్రమాసమగును. చాంద్రమాసమున ౩౦ తిథులున్నను, దినములు మధ్యమమానమున ౨౯.౫౩ దినములే. ఇట్టివి ౧౨ నెలలైన ఒక చాంద్రసంవత్సరమగును. ఇట్టి సంవత్సరమునందు ౩౬౦ తిథులున్నను, దినములు మాత్రము ౩౫౪. కావున సంవత్సరములో తిథులు వృద్ధిక్షయములఁ జెంది ౬ దినములు తగ్గును. సాధారణముగఁ బండ్రెండు చాంద్రమాసములలో ౧౩ క్షయతిథులును, ౭ వృద్ధితిథులును వచ్చును. సూర్యచంద్రుల వేగము లొకప్పుడు శీఘ్రముగను, ఒకప్పుడు మందముగను ఉండుటచే తిథులన్నియు సమానకాలము వ్యాపింపవు. కొన్ని పెద్దవిగను, కొన్ని చిన్నవిగను ఉండును. కొన్ని తిథులు ౬౫ గడియలకాలమును మించవచ్చును; కొన్ని ౫౩ గడియలే వ్యాపింపవచ్చును. తిథి వ్యాపించునట్టి కాలము క్రిందఁ జదువరుల సౌకర్యార్థమై యీయఁబడుచున్నవి:—

	గడి-పల* - విపల	గంట - ని - సె
మధ్యమ తిథి	౫౯ - ౩ - ౪౦.౨౩	౨౩ - ౩౭ - ౨౮.౦౫౨
మిక్కిలి పెద్దది	౬౫ - ౧౬ - ౦	౨౬ - ౬ - ౨౪
మిక్కిలి చిన్నది	౫౩ - ౫౬ - ౦	౨౧ - ౩౪ - ౨౪

ఇట్లు తిథి యొక సమయమందే పూర్తియగునన్న నియమము లేదు. ఒకప్పుడు సూర్యోదయసమయమందు, మఱియొకప్పుడు పగలు, ఇంకొకప్పుడు రాత్రి పూర్తి కావచ్చును. కాని మన పంచాంగములందు, సూర్యోదయకాలమందు నేతిథి యుండునో దానినే చూపుదురు. అదియే యాదినమునకు వ్యవహారమునకైతిథి. ఆంధ్రపత్రిక సంవత్సరాదిసంచికలోని పింగళనామ సంవత్సర పంచాంగమందలి సంవత్సరాది పండుగదినమున నిచ్చిన తిథిచూడుడి. అందు "ప్ర ౩-౪౮" అని వ్రాయఁబడి యున్నది. ప్ర అనగా ప్రతిపద (పాడ్యమి) † ఆదినము సూర్యోదయకాలమున పాడ్యమి తిథి యుండెననియు, అది సూర్యోదయానంతరమున ౩ గడియల ౪౮ విగ

* నిజముగా నడుచునది మనభూమి. అందుచే సూర్యుఁడు నడుచునట్లు కనిపించును. అయినను భాషాసౌకర్యమునకై సూర్యుఁడు నడుచును, ఇన్నవ రాశిలోఁ బ్రవేశించును, ఇన్నవ నక్షత్రములోఁ బ్రవేశించును" అని వ్రాయఁబడును. చదువరులు సూర్యుఁడే నిజముగ నడుచునని భ్రమపడవలదు.

* పల లనగా విగడియలు.

† పాడ్యమి, విదియ, తదియ, చవితి, అనునవి ప్రథమా, ద్వితీయా, తృతీయా, చతుర్థీ అను సంస్కృత పదములకు తెలుఁగు తద్భవములు.

డియల కాలమునకుఁ బూర్తియగు ననియు దీని కర్థము. ఈ పాడ్యమి తిథి తొలుదినమున సూర్యోదయానంతరమున ౮-౨౭ కే ప్రారంభ మైనది. కాని ఆ దినము సూర్యోదయకాలమందు అమావాస్య యుండుటవలన నాదినమునకు వ్యవహారవిషయమై అమావాస్యయనియే పేరు వచ్చెను. సంవత్సరాది పండుగదినమున పాడ్యమి సూర్యోదయానంతరము ౩ గడియల ౪౮ విగడియల (౧ గంట ౩౧ నిమిషముల) కాలము మాత్ర మున్నను, అది సూర్యోదయ కాలమం దుండుటచే నాదినముననే (మార్చి ౨౪ వ తేది శనివారమునాడే) పాడ్యమియై సంవత్సరాదిపండుగ వచ్చెను. ఆనాఁడు "ప్ర ౩-౪౮" ఉండె ననగా నేమియర్థము? ౩-౪౯ కి విదియ ప్రారంభ మైనదని. అది ఆదిన మంతయు ననగా మరునాఁడు సూర్యోదయము వఱకు ౫౬ గడియలు ౧౨ విగడియలు ఉండెను. ఇట్లు మార్చి ౨౪ వ తేదిన పాడ్యమి ౩-౪౮ కాలము మాత్ర మున్నది, విదియ ౫౬-౧౨ * కాల మున్నది. అయినను సూర్యుఁడుదయించినపుడు పాడ్యమి యుండుటచే నాఁడు పాడ్యమియే యయ్యె. కావున ఒకానొక దినము తిథిని నిర్ణయము చేయుటలో, ఆదినమే తిథి యెక్కువ కాలమును వ్యాపించెనని చూడ నక్కఱ లేదు. సూర్యోదయకాలమున నేతిథి యుండెనో చూడవలెను. సూర్యుఁ డుదయించిన తరువాత నాతిథి యొక విగడియ కాల మున్నను సరే.

మార్చి ౨౫ వ తేదిని పంచాంగములో నేమి వ్రాయఁబడియున్నదో చూతము. "ద్వి ౦-౧ తృతీయా ౫౮-౧౧" దీని కర్థమేమి? ఆ దినమున సూర్యోదయ కాలమందు విదియగడియ యుండెననియు, అది సూర్యుఁ డుదయించిన తరువాత ఒక విగడియకాలముండి సమాప్త మైనదనియు, తరువాత తదియవచ్చి ౫౮-౧౧ వఱకు నుండెననియు; బిదప చవితి ప్రవేశించెననియు నర్థము. ఇట్లా యొకదినమున ౦-౧ కాలము విదియ, ౫౮-౧౦ కాలము తదియ, ౦-౪౯ కాలము చవితి-అను మూడు తిథు లుండెను. కాని ప్రొద్దుపొడిచినప్పుడు విదియయుండుటచే నాదినము విదియయే యనిపించుకొనును. ౨౫ వ తేదిన యేమి వ్రాయఁబడి యున్నది? "చ ౫౫-౨౯" అనగా నా దినము చవితి.

ఇట్లు ౨౫ వ తేదిన పత్రములు వ్రాసికొనిన యెడల విదియ యని వ్రాయుదురు. ౨౬ వ తేదిన పత్రములవ్రాసిన చవితి అని వ్రాయుదురు. మధ్య తదియ గతియేమి? వ్యవహారములో నది యేదినమునకును సంబంధించినది కాకుండఁబోవును. ఇట్టి దానినే క్షయ తిథియందురు. ఒకదినము సూర్యోదయమైన తరువాతఁ బుట్టి మఱునాఁడు సూర్యోదయ మగుటకుఁ బూర్వమే పూర్తియగునది క్షయతిథి. ఇట్టి క్షయతిథి ౬౦ ఘడియలకంటెఁ దక్కువ కాలము వ్యాపించియుండును. ఈ తదియ ౨౫ వ తేదిన ౦-౨ కుఁ ప్రారంభమై ఆదినముననే ౫౮-౧౧ కుఁ బూర్తియయ్యెను గాన దీని వ్యాప్తి కాలము ౫౮-౧౦. ఇట్లే కొన్ని తిథులు వృద్ధిఁజెందును. ఇవి ౬౦ ఘడియలకంటె నెక్కువ కాల ముండును. ఇట్టిది యొకదినమున సూర్యోదయానంతరముఁ జాల కాలమునకుఁ బ్రారంభమైన, రెండవదిన మంతయు ౬౦ ఘడియలును ఉండి, మూడవదినము సూర్యోదయ కాలమునందుండి తరువాత కొద్ది కాలమునకుఁ బూర్తియగును. ఇట్టిది మూఁడుదినములను తగిలి రెండు దినములకుఁ దనపేరు నొసంగును. ఇందు కుదాహరణము.

మార్చి ౨౯ గురువారము దినమున సప్తమి ౫౮-౫౭ కుఁ బూర్తియగును, అష్టమి ప్రారంభమగును, అది ౩౦ వ తేది శుక్రవార మంతయు (౬౦ ఘడియలును) ఉండును; ౩౧ వ తేది శనివారమున సూర్యోదయానంతరము ౧-౫ కిఁ బూర్తియగును. ఇట్లీ యష్టమి గురు శుక్ర శనివారములన్న మూఁడు దినములను స్పృశించినది కావున దీనిని 'త్రిదినస్పృక్' అందురు. శుక్ర శనివారముల సూర్యోదయకాలమందు అష్టమి ఉండుటచే వ్యవహారమునందు శుక్రవారము అష్టమి, శనివారము అష్టమి అగును, ఇట్లు రెండుదినములకును ఒక్కటే తిథి [illegible] [illegible] ౬౩ ఘడియలు [illegible] కాలము వ్యాపించినది. శుక్ర శనివారముల [illegible]

* గడియలను విగడియలను గంటలుగ మార్చుకొనవలెనన్న, గడియ=౨౪ నిమిషములు, విగడియ=౨౪ సెకనులు అన్న లెక్క ప్రకారము మార్చుకొనవచ్చును.

రెండు దినములుకూడ ౮మి తిథియే యగును. ఇట్లే యొకప్పుడు రెండు పౌర్ణిమలును, రెండు అమావాస్యలును వచ్చును. ఈ యేఁట నిజభాద్రపదమునందు రెండు అమావాస్యలును, పుష్యమాసమందు రెండు పున్నములును వచ్చినవి. సూర్యోదయకాలమందలి తిథినే గ్రహింపవలసినదన్న నియమము వ్యవహారమునకే చెల్లును. తద్దినములు మొదలైన కర్మకు తిథి సూర్యోదయానంతరమునఁ బ్రారంభమైనను గ్రహించెదరు.

శుక్లపక్షమునందు సూర్యాస్తసమయముననను, కృష్ణపక్షమునందు సూర్యోదయ సమయముననను చంద్రుఁడెచ్చటనున్నది చూచి స్థూలమానమున తిథి చెప్పవచ్చును. క్షితిజము (Horizon) మొదలు ఖస్వస్తికము (Zenith) వఱకు ౯౦° (అంశములు). సూర్యుఁడస్తమించినప్పుడు చంద్రుఁడు ఖస్వస్తికమందుఁ గాని యామ్యోత్తర వృత్తముపై నెచ్చటఁగాని యుండెనేని, అతఁడు సూర్యునికంటె ౯౦° ముందున్నట్టర్థము. ౧౨°కు ౧ తిథి కావున ౭ తిథులు పూర్తియై ౮వ తిథి జరుగుచున్నదని యర్థము. సూర్యాస్తసమయమున చంద్రుఁడు ఖస్వస్తికమునకుఁ దూర్పున, ఖస్వస్తికమునకును క్షితిజమునకును నడుమ నున్న యెడల నతఁడు సూర్యుని ౧౩౫° (౯౦°+౪౫°) వెనకకుఁ ద్రోసెనని యర్థము. కావున శుక్ల ౧౨శి జరుగుచున్నదని యర్థము. ఈలాగున తిథులను లెక్కింపవచ్చును. కృష్ణపక్షమునందు సూర్యోదయకాలమున, చంద్రుఁడు పశ్చిమ క్షితిజమునుండి ౪౫° ము లెత్తుమీఁదనున్న యెడల నాతఁడు సగము ఆకాశమును (౧౮౦°) మఱియు ౪౫° ను ఆక్రమించినట్లు. ౧౮౦°+౪౫°=౨౨౫° కావున ౧౮ తిథులు పూర్తియై కృష్ణ ౪తి జరుగుచున్నదని భావము. చంద్రుఁడు దినదినము రమారమి రెండురెండు గడియలు (౪౮ నిమిషములు) ఆలస్యముగా నుదయించును. శుక్లపక్షమునందు, సూర్యోదయానంతరమున తిథి సంఖ్యకంటె రెట్టింపు ఘడియలకు నుదయించును. అనగా శుక్లపక్షమునందు సూర్యుఁ డుదయించిన తరువాత చంద్రుండు పాడ్యమినాఁడు ౨ గడియలకును, విదియనాఁడు ౪ గడియలకును, ౮మి నాఁడు ౧౬ గడియలకును, పౌర్ణిమనాఁడు ౩౦ గడియలకును మధ్యమమానమున ఉదయించును. కృష్ణపక్షమునందు సూర్యాస్తమయము తరువాత చంద్రుఁడు కృష్ణపక్షతిథుల సంఖ్యకంటె రెట్టింపు గడియలకు నుదయించును. అనగా కృష్ణ ౪తినాఁడు సూర్యాస్తమయము తరువాత ౮ గడియలకు, ౮మి దినమున ౧౬ గడియలకు నుదయించును. ఈ లెక్కలవలన రమారమిగ తిథులను కనుఁగొనవచ్చును.

పక్షము

సాధారణముగఁ బక్షమందు ౧౫ దినములున్నను ఒకప్పుడు ౧౩, ౧౪, ౧౬ దినములు గల పక్షములు వచ్చును. పింగళనామ సంవత్సరములో, చైత్ర బహుళపక్షమున ౧౪ దినములును, శుక్లపక్షమున ౧౫ దినములును, వైశాఖ శుక్లపక్షమున ౧౬ దినములును కలవు. ౧౩ దినములు గల పక్షము అరుదుగ వచ్చును. ఇట్టిపక్షము వచ్చునప్పుడు గొప్ప యుత్పాతములు కలుగుననియుఁ, బ్రజాక్షయమగుననియు మనవారి నమ్మకము. మహాభారత యుద్ధసమయమున నిట్టి పక్షము వచ్చెను. (భీష్మపర్వము ౩-౩౨) ఇప్పుడు జరుగుచున్న ఐరోపీయ యుద్ధము ప్రారంభమైన పక్షమునందుఁ గూడ నన‌గా ఆనందనామ సంవత్సర శ్రావణ శుద్ధపక్షమునందు (చూడుఁడు ౧౫వ సంవత్సరాది సంచిక) ౧౩ దినములే యుండెను! కాని మనవారు కొందఱనుకొనునట్లిట్టి పక్షము వచ్చినప్పుడెల్లను ప్రజాక్షయమగు ననుట నిజముకాదు; ఇట్టి పక్షము ౧౦౦౦ సంవత్సరములకు నొకపర్యాయము వచ్చుననుటయు నిజముకాదు. పది యిరువది సంవత్సరములకు నొకసారి వచ్చుచునే యుండును.

వారము

ప్రపంచమునం దన్ని దేశములలోను వారము లేదే, వాని నామములుకూడ సమానార్థకములే. ఏదేశమందలి నామములఁ దీసికొన్నను వారములకు రవ్యాది సప్తగ్రహముల పేళ్లు కలవు. కావున నీ వారనామము లెక్కడనో యొక్కచోటఁబుట్టి ప్రపంచమంతయు వ్యాపించినట్లు కానవచ్చుచున్నది. ఇట్లు ప్రపంచమందలి వారనామ

యొక్కటియైనను, అది ప్రారంభ మగు కాలమును గుఱించి మాత్రము ఆచారభేద మున్నది. హిందువుల యాచారప్రకారము వారము సూర్యోదయము మొదలుకొని మగల సూర్యోదయమువఱకు నుండును; మహమ్మదీయుల యాచారప్రకారము సూర్యాస్తమయము మొదలుకొని సూర్యాస్తమయము వఱకుండును, పాశ్చాత్యుల యభిప్రాయప్రకారము మధ్యరాత్రి మొదలు మధ్యరాత్రివఱ కుండును.

వారక్రమ మెట్లు పుట్టినదని విచారింపఁగా మన గ్రంథకారు లిట్లు చెప్పియున్నారు. పురాతన జ్యోతిష్కుల సిద్ధాంతము ననుసరించి భూమి స్థిరముగ నుండును, దానిచుట్టును గ్రహములు తిరుగుచుండును. చివరగ్రహమునుండి వానిక్రమ మీలాగున నుండును:- శని, గురు, మంగళ, సూర్య, శుక్ర, బుధ, చంద్రులు.

పై క్రమములో మొదటిది శనివారమనుకొని, తరువాత నాల్గవగ్రహ సంబంధమైన వారము వచ్చునను కొన్న యెడల మన వాడుకలోనున్న, శని, ఆది, సోమ, మంగళ, బుధ, గురు శుక్రవారముల క్రమము వచ్చును. శని యొద్దనుండు నాల్గవవాఁడు సూర్యుఁడు, కావున శని తరువాత ఆదిత్య (సూర్య) వారము వచ్చును. సూర్యుని తరువాత నాల్గవవాఁడు చంద్రుఁడు, కావున ఆది తరువాత సోమ (చంద్ర) వారము వచ్చును. ఇట్లే యితరవారములను గుఱించి యెఱుంగునది. నేడేగ్రహమువారము వచ్చునో యాగ్రహమునకు నాల్గవదియైన గ్రహము పేరు తరువాత వారమున కేల వచ్చునని యాలోచింప నిట్లు తెలియుచున్నది. జ్యోతిష్కులు అహోరాత్రములను ౨౪ భాగములుగ విభాగించి యొక్కొక భాగమునకు హోరా యన్న పేరు పెట్టిరి. ఈ హోరలకు సప్తగ్రహములు క్రమముగ నొకరితరువాత మఱియొకరు ప్రతిదినము నధిపతులుగ నుందురు. ఇట్లు గంటకొకరు ప్రకారము ప్రతిదినమును సప్తగ్రహములు మూఁడు సారులు హోరాధిపత్యమును వహించిన తఱువాత (7 × 3=21) ఇంకను [illegible] సూర్యోదయమువఱకు [illegible] నుండును. ఎట్లన నేఁడు సూర్యోదయకాలమందు శని హోరాధిపుఁ డనుకొనుఁడు. రేపుసూర్యోదయమువఱకు పై నిచ్చిన క్రమమున సప్తగ్రహములు మూఁడుసారులు హోరాధిపతులై, మరల శని, గురు, మంగళులు ప్రభుత్వముచేసి, సూర్యోదయకాలపు హోరకు సూర్యుఁడు అధిపతిగ నుండును. సూర్యోదయకాలమున హోరాధిపతిగ నెవ్వఁ డుండునో వాఁడే యాదినమునకు నధిపతి, వానిపేరనే యా వారము చెల్లును. కావున రెండవదినమున ఆదివారమగును, మూఁడవదినము సోమవారమగును. ఇట్లే యితర వారములను గుఱించి యెఱుఁగవలెను.*

పైని హోర అను పదము వచ్చినది. అది సంస్కృతపదము కాదు. దీని మనవారు గ్రీకుభాషలో నుండి తీసికొనినట్లు కానవచ్చుచున్నది. ఈ పదమే యింగ్లీషులో అవర్ (Hour గంట) అను పదముగ మారినది. గంటయనఁగా నహోరాత్రములలో ౨౪ వ పాలు గదా. హోరావిభాగము మన గణితస్కంధమునందు వాడుకలో లేదు. ఫలజ్యోతిషమునందున్నది. పూర్వపు ఖాల్డియా దేశమునందు నీవిభాగమును, సప్తవారక్రమమును ఉండెననియు నచ్చటినుండియే హిందువులు వారపద్ధతిని గ్రహించిరనియు, ఈ వారపద్ధతి మొదట హిందువులది కాదనియు జ్యోతిష్కుల యభిప్రాయము. †

నక్షత్రము — అశ్విన్యాది నక్షత్రములు ౨౭ అని యందఱకుఁ దెలిసిన విషయమే. ఆకాశమందలి చుక్కల యాకారమును అనుసరించి యీపేళ్లు పెట్టఁబడినవి. కాని యీ నక్షత్రసూచకములగు చుక్కలు సమానాంతరములుగ లేనందున జ్యోతిషశాస్త్రమునందు నక్షత్రమనఁగ క్రాంతివృత్తము (ఆకాశ

---

* మందాదధః క్రమేణ స్యుశ్చతుర్థా దివసాధిపాః
హోరేశాః సూర్యతనయా దధోధః క్రమశ స్తథా.

సూర్యసిద్ధాంతము, భూగోళాధ్యాయము.

† ఆర్య జ్యోతిషశాస్త్రమును జాతీయభక్తితో వ్రాసిన దీక్షిత్ [illegible] జ్యోతిష శిఖామణియనఁగు [illegible] [illegible] [illegible] అభిప్రాయము [illegible] [illegible] [illegible] ౧౩౭ [illegible]

నక్షత్రసంబంధమైన వర్జ్యము. ఈ దినమున (౨౫ మార్చి) అశ్విని ౩౫-౩౮ కు పూర్తియై, భరణి ౩౫-౩౫ కు ప్రారంభమై, మఱుదినము ౩౫-౯ కు పూర్తియైనది. రెండుదినములు కలిపి దీని వ్యాప్తి (౨౪-౨౨)+(౩౫-౯)=౫౯-౩౧. భరణియొక్క ౨/౫ వవంతుకాలము వర్జ్యము కావున (౫౯-౩౫) లో ౨/౫=౨౩-౫౦. విదియ దినము భరణి ౩౫-౩౫ కు ప్రారంభమైనది గనుక ఈ కాల మప్పటినుండి లెక్కింపవలెను. (౩౫-౩౫)+(౨౩-౫౧)=౫౯-౨౫, అనఁగా విదియదినము సూర్యుఁడు క్రుంకిన తరువాత వచ్చును. ఆనాఁడు సూర్యాస్తమయము ౩౦-౩ కి నున్నది గనుక (౫౯-౨౫) - (౩౦-౩)=౨౯-౧౮ కావున రాత్రి ౨౯-౧౮ కి వర్జ్యము వచ్చును.

ఇతర నక్షత్రములను గుఱించి యిట్లు తెలిసికొనవలెను. ఈనక్షత్రముయొక్క యున్నవవంతు చివరి గడియలు త్యాజ్యములు. ఈ విషయమున నేఱు వేఱు జ్యోతిష్కులు వేఱువేఱుగఁ జెప్పెదరు. హస్తానక్షత్రమునకు ౨౨/౩౦ వ వంతని కొందఱును, ౧౮/౩౦ వ వంతని కొందఱును చెప్పుదురు. ఇట్లే కొన్ని యితర నక్షత్రములను గురించి భిన్నాభిప్రాయములు కలవు.

సంవత్సరమునకు అధికారులు

పార్లమెంటులో పార్టీలు మారినప్పుడెల్ల మంత్రిమండలము మారినట్లు మన పంచాంగములలో ప్రతిసంవత్సరము రాజు మంత్రి మొదలగువారు మారుచుందురు. ఈయేటి యధిపతులలో ఈ క్రిందివారు ముఖ్యులు:—

రాజు—శని
మంత్రి—శుక్రుఁడు
సేనాధిపతి—గురుఁడు
మేఘాధిపతి—గురుఁడు
సస్యాధిపతి—చంద్రుఁడు
ధాన్యాధిపతి—శని

కొన్ని పంచాంగములలో నింకను పెక్కు అధికారుల పేర్లియఁబడును. దీనికర్థమేమి? వీరి కీయాధిపత్య మిచ్చినవారెవరు? వీరి కీయధికార మీయేఁడు వచ్చినదని తెలిసికొనుట యెట్లు? ఇందుకు వేఱుగ లెక్క లేదు. చైత్రశుద్ధపాడ్యమినాఁ డనఁగా చాంద్రమాన సంవత్సరాది పండుగనాఁ డేవారమో యాగ్రహము ఆ సంవత్సరమునకు రాజు. ఈయేఁట సంవత్సరాది శనివారమైనది కావున ఈయేఁటికంతకును శనియే రాజు. మేషసంక్రమణ మెప్పుడగునో, అనఁగ (అఱవవారి) సౌరసంవత్సరాదిపండుగ నేవారమునాఁడు సంభవించునో ఆవారాధిపతి మంత్రియగును. ఈయేఁడు మేషమునందు చైత్ర బ॥ ౬ శుక్రవారము (౧౯౧౭, ఏప్రియల్ ౧౩ వ తేది) నాఁడు సూర్యుఁడు ప్రవేశించినాఁడు. అదియే మేషసంక్రమణము. ఆదినముననే అఱవల సంవత్సరాది. చిత్తిరైనెల ౧ వ తేది. కావున శుక్రునకు ఈయేఁట మంత్రిపదము లభించెను. సింహమునందు సూర్యుఁ డేవారమునఁ బ్రవేశించునో ఆ వారాధిపతికి సేనాధిపత్యము వచ్చును. ఈయేఁడు సింహసంక్రాంతి శ్రావణ బ॥ ౧౦ గురువారము (౧౬ ఆగస్టు) నాఁడు తటస్థించినది. కావున గురుఁడు సేనాధిపతి. ఆర్ద్రా నక్షత్రమందు సూర్యుఁడు ప్రవేశించు వారమునకు నధిపతి మేఘాధిపతి యనఁబడును. ఈయేఁట సూర్యుఁడు ఆర్ద్రా నక్షత్రమందు ఆషాఢ శు ౨ గురువారము (జూను ౨౧) నాఁడు ప్రవేశించినాఁడు. కావున నీయేఁటికి సేనాధిపత్యముతోఁబాటు మేఘాధిపత్యముఁగూడ గురునకుఁ బ్రాప్తించినది. ఇట్లే కర్కాటసంక్రాంతి, ధనుస్సంక్రాంతియొక్క వారాధిపులు క్రమముగ సస్యాధిపతియు ధాన్యాధిపతియు నగుదురు. కర్కాటసంక్రాంతి సోమవారము (ఆషాఢ బ॥ ౧౩ జూలై ౧౬) నాఁడును ధనుస్సంక్రాంతి శనివారము (మార్గశిర శు ౧, నవంబరు ౧౫) నాఁడును సంభవించినవి. కావున చంద్రుఁడు సస్యాధిపతియు, శని ధాన్యాధిపతియు నయ్యె.

పంచాంగములలోని భేదములు

ఇట్టి పంచాంగములలోని తిథ్యాదులు సూర్యచంద్రగ్రహముల గమనమును బట్టి చేయఁబడిన యెడల నన్ని పంచాంగములలోను ఒకే విధమున నేల చూపఁబడవు? కొన్ని పంచాంగములలో నొక విధముగను, మఱికొన్ని పంచాంగములలో మఱికొన్ని విధములుగను వ్రా

ఆరోగ్యగృహము

లందు కుటుంబములోని ప్రతివారును పూర్ణారోగ్యమును గలిగియుందురు. మనల సర్వారోగ్యవంతులుగ నుంచదగినవి ఎప్పుడును సిద్ధముగనుండు వైద్యరత్న పండిత. డి. గోపాలాచార్లు, ఎ.వి.ఎస్.ఎ.ఎమ్.బి. వారి యాయుర్వేదౌషధములు.

ఆయుర్వేద గ్రంథములు.

1.	మాధవ నిదానము	3-0-0
2.	అర్కప్రకాశము	2-0-0
3.	ఆయుర్వేద పరిభాష	1-8-0
4.	రసప్రదీపిక	1-8-0
5.	పథ్యాపథ్యం	1-0-0
6.	భేషజకల్పము	1-0-0
7.	దక్షిణభారతము - ఆయుర్వేద ప్రచారము	0-8-0
8.	అధ్యక్షాభి భాషణములు	0-6-0
9.	ఆయుర్వేద ప్రశస్తి	0-6-0
10.	గడచిన నూరుసంవత్సరముల నుండి జరిగిన వైద్యాభివృద్ధి	0-6-0
11.	అగస్త్యవైద్యము	0-4-0
12.	వస్తికర్మము	0-4-0
13.	ఆయుర్వేదాంగ శల్యతంత్రము	0-4-0
14.	ఆయుర్వేద చరిత్రము	0-4-0
15.	ఆంధ్రదేశము-వైద్యసహాయము	0-1-0

జీవామృతము

ఇది సంపటుత్వము నిచ్చును. స్త్రీ పురుషు లిరువురు నిర్భయముగ వాడవచ్చును. ధీబలమునకు దీనిసాటిలేదు. పోయిన జీవసత్వములను తిరిగి తెచ్చును. శరీరమంతయు శీఘ్రముగ పునర్నిర్మాణము చేయును. సీసా 1-కి రు 3-0-0.

అమృతామలకతైలము

ఇది స్నానమునం దుపయోగించినచో శరీరమునకును మెదడుకును చలువనిచ్చును. అనుదినము దీని నుపయోగించినచో, మస్తిష్కమందు వేడివలన గలుగు ననేక యనారోగ్యములు తొలగును. ఇది కండ్లకు చలువనిచ్చును. జ్ఞాపకశక్తి నభివృద్ధి జేయును. శరీరమును సమశీతోష్ణమునందుంచును.

వెల సీసా 1-కి రు 0-12-0.

అశోకవటి

దీనికే స్త్రీలపాలిటి వరప్రసాది యనుదురు. ఋతుశూలకును, గర్భాశయ జాడ్యములకు దీనిసాటి మందు వేరు లేదు. దీని సేవించిన స్త్రీ లెందరో సంతానవంతులయిరి.

వె. సీసా 1-కి రు 0-12-0.

అబలాసంజీవిని

యౌవనస్త్రీలకు గలుగు మందు మూర్ఛలు మున్నగు మనోవికారములను మాన్పును. యథాస్థితికి దెచ్చును.

వెల సీసా 1-కి రు 1-8-0.

పై అన్నిటికిని పోస్టేజి ప్యాకింగులు ప్రత్యేకము. పెద్దఆర్డర్ల నిచ్చువారు వారికి సమీపములోనుండు రైల్వేస్టేషను పేరును వ్రాయవలెను.

ఆయుర్వేదాశ్రమము

55 ఆచారప్పన్ వీధి, మద్రాసు.

టెలిగ్రాము అడ్రెస్సు:—"పండిట్", మద్రాసు.] [కేటలాగు ఉచితముగ పంపబడును.

చూపఁబడును ? అని కొందఱ అడుగవచ్చును. ఇందుకుఁ దగినట్లు పింగళనామసంవత్సర పంచాంగములు అఱు ఇప్పుడు నాయొద్ద నున్నవి. ఆ యాఱింటిలోను సంవత్సరాది పండుగదినమునను, మరునాఁటను చూపఁబడిన తిథులు ఈ క్రిందఁ జూపుచున్నాఁడను:—

	తేది వారము తిథి
ఆంధ్రపత్రిక పంచాంగము కృష్ణాజిల్లాలోని ముక్త్యాలకు గుణింపబడినది.	మార్చి ౨౮ శ. ప్రా॥ 3-౪౮ ౨౯ ఆ. ద్వి॥ ౦-౧; తృ॥ ౫౬-౧౧
వేగాయమ్మపేట సంస్థానపంచాంగము రాజమహేంద్రవరమునకు గుణింపఁబడినది.	మార్చి ౨౮ శ. ప్రా॥ ౪-౪౬ ౨౯ ఆ. ద్వి౦-౫౯,తృ॥౫౬-౫౦
నిమ్మగడ్డవారి పంచాంగము. ఎచ్చటికి గుణించినదిలేదు. బహుశః గుంటూరు జిల్లాలోని ఒకానొక గ్రామమునకు నై యుండు.	మార్చి ౨౮ శ. ప్రా॥ 3-3౭; ద్వి॥౫౯-౫౭ ౨౯ ఆ. తృ॥ ౫౬-౪౪
శృంగేరి పంచాగము బెంగుళూరుకు గుణించినట్లు కానవచ్చుచున్నది.	మార్చి ౨౮ శ. ప్రా॥3-౨౪,ద్వి॥౫౯ ౫౦ ౨౯ ఆ. తృ॥ ౫౬-౧౨
హాళండుకో వారి డైరిపంచాగము (చెన్నపట్టణము.)	మార్చి ౨౮ శ. ప్రా॥3-౪౦,ద్వి॥౫౯-౫౩ ౨౯ ఆ. తృ॥ ౫౬-౪౦
స్వామి కన్నుగారి ౨౦౦ యేండ్ల త్ర్యంగము (ఉజ్జయినికి గుణింపఁబడినది)	మార్చి ౨౮ శ. ప్రా॥ 3-3౦,ద్వి॥౫౯-3౦ ౨౯ ఆ. తృ॥ ౫౭-౦

ఇట్లీ పంచాంగములలో నొకటి మఱియొకదానితో తిథుల ప్రారంభాంతకాలములను గురించి కలయుట లేదు. సూర్యచంద్రులగతి భూమి కంతకును సామాన్యము. సూర్యచంద్రాదులు ఆకాశమునందు నియమిత స్థలమును ఏకక్షణమున నాక్రమింతురేగాని రాజమహేంద్రమువారి కొఱకొక్కసారి, గుంటూరువారి కొఱకింకొకసారి, బందరువారి కొఱకింకొకసారి యాక్రమింతురా ? యని కొందఱ అడుగవచ్చును. అట్లు కాదు. సూర్యచంద్రాదుల గమన మందఱకును సామాన్యమే గనుక తిథు లన్నిప్రదేశములవారికిని ఏకకాలమందే పూర్తియగును. కాని తిథుల మితి యంతరాగు సూర్యోదయ కాలమునుండి లెక్కవేయు చున్నందునను, సూర్యోదయ మన్ని చోట్లను ఏకకాలమునందుఁ గాదు గనుకను వేఱువేఱు స్థలముల విషువచ్ఛాయలు (రేఖాంశములు Longitudes) ల ననుసరించి లెక్కవేయగా తిథులు వేఱు వేఱుగవచ్చును. ఒకానొక స్థలమును గుర్తుగ నుంచుకొనిన యెడల దానికిఁ బశ్చిమమునున్న స్థలముల ఆలస్యముగ సూర్యుఁ డుదయించుటయుఁ దానికిఁ దూర్పున నున్న స్థలములందుఁ ద్వరగ నుదయించుటయు సంభవించును. మనవారు లంక, ఉజ్జయిని, కురుక్షేత్రముల మీఁదుగఁ బోవు రేఖను శూన్య విషువిచ్ఛాయా మధ్య రేఖ (0°degree of Longitude) గ నెంచియుండిరి.* కావున మన జ్యోతిష్కులు మొదట ఉజ్జయినికి లెక్కవేసికొని, తరువాత తమగ్రామము ఉజ్జయినికి దూర్పున నున్నయెడల ౧౦ అంశములకు ౨ ఘటి విఘడియల (౮ మినిట్లు) వంతున కలుపుదురు. పశ్చిమమున నున్న తీసివేయుదురు. ఇట్లు వీలు ననుసరించి తూర్పున కలిపెదరు. పశ్చిమ, తీసివేయుదురు. ఇప్పటిపాశ్చాత్య జ్యోతిష్కులు గ్రీనిచ్ పట్టణపు విషువచ్ఛాయను ఆధారము చేసికొని, లెక్కచేసెదరు, దేశపటముల వ్రాసెదరు.

నిజముగా విచారించిన యెడల గ్రామగ్రామమునకు వేఱువేఱు పంచాగముండవలయును. చిన్నదిక జిల్లాకు నొక పంచాంగమైనను ఉండవలయును. అట్లయినఁగాని శ్రాద్ధాది క్రియలయందు సమ్మకము కలవారి పిండాదులు వారి వారి పూర్వులకు ముట్టనేరవు. ఒక దినము తద్దినమైన మఱియొక దినము తద్దినము పెట్టుట సంభవించును.

వేఱు వేఱు పంచాగములలో తిథులు భేదముగ వచ్చుటకు, దేశభేదముగాక మఱికొన్ని కారణములు కూడఁగలవు. కొందఱు పంచాంగకారులు సూర్యసిద్ధాంతమును అనుసరించి లెక్కలు చేయుదురు. మఱికొందఱు ఆర్యసిద్ధాంతమునుబట్టి వేయుదురు. ఇటీవల కొందఱు

* "యల్లంకోజ్జయినీ పురోపరి కురుక్షేత్రాదిదేశాన్ స్పృశత్ ... సామధ్యరేఖా స్మృతా" — భాస్కరాచార్యులు.

దృగ్గణితి పంచాంగములని, నాటికల్ అల్మనాక్ (Nautical Almanack) అను దానినిబట్టి లెక్కలువేసి పంచాంగము ప్రకటింతురు. అందలి ప్రతి విషయమును దృక్ప్రత్యయమునకు సెకనుల విభేదముకూడ లేకుండగ వచ్చును.

మన పంచాంగములు గుణించు పద్ధతి యేర్పడి యెన్నియో వందల సంవత్సరములయినది. దృక్ప్రత్యయమును బట్టి దానిని అప్పటినుండి సంస్కరించిన వారు లేరు. పాశ్చాత్యజ్యోతిషశాస్త్రము, ఒక సెకనులో నూరోవంతు కాలముకూడఁ దప్పకుండ నాకాశమునందు గ్రహాదికముల స్థానమును జూపునంత పరిపూర్ణావస్థకు వచ్చినది. కావున వారి శోధనలను గ్రహించి, మన పద్ధతిలో నిముడ్చుకొని పంచాంగాదికములు గుణించునపుడు గ్రహాదికముల స్థితులలోఁ జేయవలసిన సంస్కారములను ఏర్పాటుచేసినఁగాని మన పంచాంగములు వ్యవహారమునకుఁ బనికి వచ్చినను క్రియాకర్మలకుఁ బనికి రావని పెక్కు విద్వాంసుల, మతాభిమానుల యభిప్రాయము. వెనుకఁ గొన్ని యేండ్ల క్రింద పంచాంగ శోధనముకై పద్ధతు లేర్పఱుచుటకు పూర్వపు శ్రీ శృంగగిరి శంకరాచార్యుల వారొక సంఘమును (కమిటీని) ఏర్పాటుచేసియుండిరి. తరువాత నా సంఘమువా రింత వఱకును ఏమిచేసినది తెలియ లేదు.

స్వారాజ్యమార్గప్రతీక్ష

కనుపర్తి మార్కండేయశర్మ గారు

అహోరాత్రం నీత్వా జఠరపిఠరీపూరణకృతే
పతత్యేతత్కష్టం కథమపి కదన్నం మమ ముఖే
కదాఽకంఠం భోక్ష్యే ససుతలలనోఽహం సుఖమిహ
స్వారాజ్యం రాష్ట్రేఽస్మిన్నయనసరణిం యాస్యతి కదా.

అహో హా వస్త్రం పాత్రం శయన మశనం చాపి నిఖిలం
విదేశీయై ర్వ్యాకృష్టం బహువిధపదార్థై ర్మమ గృహమ్
కదా జీవిష్యామి స్వజనరచితై ర్వస్తుభి రహం
స్వారాజ్యం రాష్ట్రేఽస్మిన్ నయనసరణిం యాస్యతి కదా.

పఠిత్వా చాంగ్లానాం గిరమపి తయా సర్వవిషయా
నధీత్యాపన్నేయం భృశ మహహ కార్శ్యం మమ తనూః
భవిష్యంతి స్వీయా గిర ఇహ కదా వశ్యవిషయాః
స్వారాజ్యం రాష్ట్రేస్మిన్ నయనసరణిం యాస్యతి కదా.

కదా కృత్వా కస్మై రహమిహ నిజం రక్షణ మపి
ముదా సామ్రాజ్యార్థే రిపుభి రభియోత్స్యే విగతభీః
కదా ద్రక్ష్యే శూరోచితపదభుజో బాంధవగణాన్
స్వారాజ్యం రాష్ట్రేఽస్మిన్ నయనసరణిం యాస్యతి కదా.

సునోవృత్తిం హిత్వా స్వభుజబల మాశ్రిత్య పరతో
వినా తేజోభంగం దిశిదిశి చరిష్యామి సతతమ్
కదా దేశైశ్చాన్యై ర్మమ భరతభూ రేష్యతి తులాం
స్వారాజ్యం రాష్ట్రేఽస్మిన్ నయనసరణిం యాస్యతి కదా.

విశంకం వక్ష్యామః సదసి సుఖదుఃఖానినుకదా
తథా నర్తిష్యత్యేషా పునరపి కదా ముద్రణకలా
ప్రసన్నా సత్స్వాధ్యా పునరపి కదా వాఙ్మయనదీ
స్వారాజ్యం రాష్ట్రేఽస్మిన్ నయనసరణిం యాస్యతి కదా.

కదా నో నేతార శ్చిరతరపరిశ్రాంతకరణా
యథేచ్ఛం స్వీకుర్యుః సకలజనుషో విశ్రమసుఖమ్
కదా ద్రక్ష్యం త్వేవంవిధసుదిన మార్యా నిజదృశా
స్వారాజ్యం రాష్ట్రేఽస్మిన్ నయనసరణిం యాస్యతి కదా.

యదాఽజ్ఞానధ్వాంతం ప్రవిలయముపేయా జ్జనపదాత్
యదారోక్ష్య త్యంతఃకరణభువి నిస్స్వార్థవిటపీ
యదా దేశప్రీతి శ్శిశుయువతిషు స్యా దపి పరా
స్వారాజ్యం రాష్ట్రేఽస్మిన్ నయనసరణిం యాస్యతి కదా.

ప్రస్తావన

ఓమ్ నమః ప్రణవార్థాయ శుద్ధజ్ఞానైకమూర్తయే - నిర్మలాయ ప్రశాన్తాయ దక్షిణామూర్తయే నమః.

భగవల్లీలలు విచిత్రములు. సృష్టిస్థితిలయములు భగవల్లీలావిలాసములు. విశ్వప్రవృత్తికి సృష్టిస్థితిలయములు సాధనములు. విశ్వవికాసమునకు సృష్టినలె లయమును సాధనము. విశ్వమునందు నిరంతరము ప్రవృత్తి నివృత్తి మార్గము లప్రతిహతముగ దివారాత్రములవలె పర్యాప్తంబు లగుచున్నవి. ప్రవృత్తియందు నివృత్తి నివృత్తియందు ప్రవృత్తి గోచరములు. సప్తలోకములు నవగ్రహములు అసంఖ్యాకములైన తారకాగణంబులు పంచభూతంబులు జీవజాలంబులు ప్రవృత్తినివృత్తిమార్గబద్ధంబులు. పరమాణువునందును మహత్తునందును అనుక్షణమును ప్రవృత్తియును నివృత్తియును పారంపర్యముగ కలుగుచున్నవి. ప్రవృత్తికి నివృత్తికి ఆద్యంతములు లేవు. విశ్వమునందు ప్రతిపదము ప్రవృత్తికి నివృత్తికి కేంద్రస్థానమై వికసించుచున్నది. సృష్ట్యాదినుండియు ననేక గోళములు మాయమైనవి. ఖండములు జలమయము లైనవి. మహాసముద్రములు ఖండము లైనవి. లోకప్రవృత్తి నిరవధికముగ విశ్వవికాసమునకు కారణం బగుచున్నది. సృష్ట్యాదినుండియు ననేకకల్పములు మన్వంతరములు యుగములు వత్సరంబులు గతించినవి. లోకప్రవృత్తి యంతయు సర్వేశ్వరుని చిద్విలాసమునందు గోచరం బగుచున్నది. ఈ మహావిలాసంబునం దొక యేటి వృత్తాంతము పరమాణువువలె నుండును. కాని, మానవుల కిది యే మహామేరువు. మహామేరువునందువలె నణువునందును విశ్వతత్త్వము ప్రతిక్షిప్తమై విరాజిల్లుచుండును. ఒక యుగచరిత్రమునందువలె నొక వత్సరచరిత్రమునందును విశ్వలక్షణంబులు విలసితంబులై యుండును. నలనామసంవత్సరమువరకు సృష్ట్యాదినుండియు ౧౯౫౫౮౮౫౦౫౨ సంవత్సరములు ముగిసినవి.

కాలమహాస్రవంతియం దొక సంవత్సరము లీనమైనది. నల సంవత్సరము ముగిసి పింగళ సంవత్సర మారంభమైనది. నల సంవత్సరఫలము శాంతి సుఖము సంతృప్తి యని నిర్ణయింపఁబడినది. కాని, ఫలము విపరీత మైనది. సంగ్రామ దావానలము వ్యాపించినది. ప్రజాపీడ గతసంవత్సరమునందు వర్ధిల్లినది. బ్రహ్మసంవత్సర ఫలము నామసంవత్సర ఫలమును మించినది. బ్రహ్మషట్కమునందలి రెండవ సంవత్సరము నైనను లోకమున శాంతి స్థాపింపఁబడుటకు సూచనలు కనుపించుట లేదు.

శ్లో. పింగళాబ్దే త్వీతిభీతి ర్మధ్యసస్యార్ఘవృష్టయః
రాజానో విగ్రహాక్రాంతాం భుంజంతే శత్రుమేదినీం.

పింగళ సంవత్సరమునకు శని రాజు. ధాన్యాధిపతి అశ్వాధిపతి రత్నాధిపతి — ఫలము రాజక్రోధము దుర్భిక్షము అశ్వనాశము; శుక్రుఁడు మంత్రి గంధాధిపతి- ఫలము సువృష్టి భోగము ఫలవృద్ధి; గురుఁడు సేనాధిపతి మేఘాధిపతి అర్ఘాధిపతి నృపాగ్రపతి ఆజ్ఞాధిపతి—ఫలము ధర్మప్రవృత్తి సువృష్టి రోగనాశనము ప్రజాపోషణము; చంద్రుఁడు సస్యాధిపతి లోహాధిపతి వ్యవహారాధిపతి— ఫలము సస్యవృద్ధి ఫలవృద్ధి వ్యాపారవృద్ధి; బుధుఁడు రసాధిపతి ద్రవ్యాధిపతి—ఫలము రసవర్గమునకు హాని ద్రవ్యహాని; సూర్యుఁడు నీరసాధిపతి నరాధిపతి కోశాధిపతి—ఫలము ఖనిజాభివృద్ధి ద్రవ్యనాశనము.

పింగళ సంవత్సరమునకు సామాన్యఫలము సంతృప్తికరము గాదు. అశుభుఁడైన శని రాజు ధాన్యాధిపతి. శుభుఁడైన గురుఁడు సేనాధిపతి. శుక్రుఁడు మంత్రి. సామాన్యఫలము శత్రుదేశాక్రమణము సంగ్రామము అత్యర్ఘము. పింగళ సంవత్సరమునందు మహాసంగ్రామ ప్రభావము లోకవ్యాప్తము గావచ్చును. జనులు యుద్ధవ్యాధి తస్కరాదుల పీడలకు లోనగుదురు. వెలలు పెరుగును. బ్రహ్మవత్సరం బైన పింగళసంవత్సరాంతమున

నను సర్వేశ్వరుఁడు లోకక్షయకారణంబైన రౌద్రావతారంబును చాలించి సౌమ్యాకారమును వహించుఁగాత!

స్వవిషయము

కార్యారంభము సుకరము. కార్య నిర్వహణము దుష్కరము. కార్యఫలము ప్రయత్నాయత్తము దైవాధీనము. ఆంధ్రవారపత్రిక బొంబయి నగరమున కీలక సంవత్సర భాద్రపద శుద్ధ ౧౪ బుధ వాసరంబునందు జనన మొందినది. జనన కాల గ్రహస్థితి బాగుగనున్నది లేనిది కాలము నిర్ణయింపఁగలదు. పత్రికాప్రచురణారంభమునందు పేరాసలు కలిగినవి. ఆంధ్రభాషయందు విశేష వ్యాపకము గల వార్తాపత్రికను ప్రచురించుట సులభ మను నమ్మకముతో పత్రికా ప్రచురణ మారంభింపఁ బడినది. పత్రికకు ఎనిమిదేండ్లు నిండినను సంకల్పము మాత్రము సఫలము గాకున్నది. ఇతర రాష్ట్రములందు వేలకొలఁది గ్రాహకులు గల కేసరి వంగభాషి హితవాది సంజీవని గుజరాతీ మొదలగు దేశభాషా పత్రికలు గలవు. ఆంధ్రభాష దేశభాషలందు మూఁడవ భాషగ నున్నది. అయినను ఆంధ్రభాషకు విశేషమైన వ్యాపకము గల పత్రికను గనెడి భాగ్యము నేఁటికిని కలుగలేదు. ఆంధ్రవారపత్రిక అయిదేండ్లు బొంబయియందు ప్రచురింపఁబడినది. నాలుగేండ్లనుండి చెన్నపురియందు ప్రచురింపఁబడుచున్నది. పత్రికాభివృద్ధి సంతృప్తికరము గాదు. ఆంధ్రులు 220 లక్షలు కలరు. పదివేల చందాదారులు గల పత్రిక యొకటియైనను మన మాతృభాషయందు లేకుండుట విషాదకరము. మన మాతృభాష ఆ నోము నోచుకొనఁగల భాగ్య మెపుడు కలుగునో తెలియకున్నది. ఆంధ్రభాష లోపము లేకుండుట కితర దేశభాషలకుఁ గల ప్రముఖత నాంధ్రభాషకును కలుగునటు లాంధ్రలోకము పాటుపడుట ధర్మము. లోకమునందు ప్రజావికాసము భాషావికాసముపై నాధారపడియుండును. భాష వికసించినపుడు ప్రజలు ప్రాకృతస్థితిని విడిచి ప్రజ్ఞావంతులై స్వధర్మనిర్వహణమునకు తగియుందురు. ఆంధ్రులు మాతృభాషను యథాశక్తిని సేవచేసి కృతార్థులయ్యెదరుగాత!

ఆంధ్ర దైనిక పత్రిక

ఆంధ్రదైనికపత్రిక ఆనందసంవత్సర చైత్ర శుద్ధ షష్ఠి దివసంబున చెన్నపురియం దారంభింపఁబడినది. దైనికపత్రికకు మూఁడేండ్లు నిండినవి. నాల్గవ యే డారంభమైనది. దైనికపత్రిక యొక్క ఆరంభదశయందే లోకవ్యాప్తమైన మహాసంగ్రామ మేర్పడినది. యుద్ధారంభమునందు పత్రికాపాఠకుల సంఖ్య విపరీతముగ పెరిగినది. యుద్ధము పరిపాటియైనకొలఁది ప్రజలకు పత్రికా పఠనమునందుఁ గల యుత్సాహమును తగ్గినది. దైనికపత్రికవలన దేశమునకును భాషకును ఉపకృతి కలుగు నను నాశతో నాంధ్రవారపత్రికకు తోడుగ దైనికపత్రికను సయితము ప్రకటించుట కేర్పాటులు చేయఁ బడినవి. మూఁడేండ్లుగ నిరంతరాయముగ దైనికపత్రిక ప్రచురింపఁబడుచున్నది. కాని, పత్రికవలన దేశమునకు భాషకు కలిగిన ప్రయోజనము వ్యయప్రయాసముల కనురూపముగ నున్న దని తోఁచుట లేదు. ఆంగ్లవిద్యావంతుల కాంధ్రపత్రికయం దభిరుచి లేదు. జనసామాన్యమునకు విద్య లేదు. దైనికాంధ్రపత్రికాపఠనము ప్రజలకు పరిపాటి కాలేదు. విద్యావంతుల కభిమానము లేదు. ఆంగ్లపత్రికలకుఁ గల వ్యాసలేఖకులు లేఖకులు పోషకులు గ్రాహకులు పాఠకులు ఆంధ్రపత్రికలకు లేరు. పత్రికానిర్వహణము విశేషమైన వ్యయప్రయాసములతో కూడియున్నది. సకలవిషయము లాంగ్లభాషయందుండును. తంత్రీవార్తలు వ్యాసములు ఉపన్యాసములు నివేదికలు సభాకార్యక్రమములు ఆజ్ఞాపత్రములు శాసనములు శాసనసభా వ్యవహారములు సర్వ వ్యవహారములును ఆంగ్లభాషయందుండును. ఆంగ్లపత్రికలాంగ్లభాషయం దున్న విషయము నున్న విధమున కూర్చి ముద్రించును. దేశభాషల కనువాదీకరణము దుర్భరము. ఆంధ్రభాషానువాదము సులభసాధ్యమైన కార్యము కాదు. భావములు నూతనములు. పరిభాష స్వల్పము. సమర్థులైన యనువాదకులు దుర్లభులు. దేశభాషా పత్రికల కాంగ్లభాషా పత్రికలకంటెను రెట్టింపు శ్రమ గలదు. శ్రమ యధికమైనను లాభము పూజ్యము. గ్రా

వము శూన్యము. యుద్ధమువలన కాగితముల వెల మూడురెట్లు పెరిగినది. మూడురెట్లు వెల పెట్టినను కాగితములు దొరకుట లేదు. ఆంధ్రవారపత్రిక కేర్పఱచిన 15 రూప్యముల చందాయందును 10 రూప్యములు కాగితములకు వ్యయ మగుచున్నవి. పోస్టు ఖర్చులకు తక్కిన 5 రూప్యము లగుచున్నవి. తంత్రీవార్తలకై సంవత్సరమునకు 10,000 రూప్యములు వ్యయ మగుచున్నవి. ఇట్టి పరిస్థితులందు పత్రికానిర్వహణము సకలవిధముల దుర్భర మగుచున్నది. అయినను దైవానుగ్రహమువలనను ఆంధ్రదేశబాంధవుల యాదరణమువలనను పత్రిక నిర్విఘ్నముగ జరగుచున్నందులకు పత్రికానిర్వాహకులు కృతజ్ఞులు. పత్రికోపయోగమును పత్రికావ్యాపనమును అభివృద్ధి చేయు భారము వహించుచున్న యాంధ్రమహాజనులు యథాశక్తిని పత్రికాభ్యుదయమునకు సాయపడుటకు ప్రార్థితులు.

పింగళ సంవత్సరాది సంచిక

ఆంధ్రపత్రికయొక్క వ్యాపనమునకు సంవత్సరాది సంచికలు కొంతవఱకు తోడ్పడుచున్నవి. పత్రికాప్రచురణము పత్రికా నిర్వాహకులపై నాధారపడియున్నను సంవత్సరాది సంచికా ప్రచురణము భాషాభిమానుల సాహాయ్యముపై నాధారపడియున్నది. సంవత్సరాదిసంచికోపయోగమునకు భాషాభిమానుల యమూల్యము లైన వ్యాసములే సాధనములు. లేఖకుల సహాయము లేనపుడు సంవత్సరాది సంచిక నిస్సారమై నిరుపయోగ మగుచున్నది. సంవత్సరాది సంచికను సకాలమునకు మంచి వ్యాసములతో ప్రచురించుటకు ప్రతియేటను ప్రయత్నములు చేయబడుచున్నవి. ప్రయత్నము లుచితరీతిని సఫలము గాకుండుటకు విచారము కలుగుచున్నది. ఫాల్గుణ మాసాంతమువఱకును వ్యాసములు చేరుచుండుటవలన సంవత్సరాది దినమునకు సంవత్సరాదిసంచికను ప్రచురించుట దుర్లభ మగుచున్నది. వ్యవహారనిమగ్ను లైన మహాజనులకు వ్యాసములను వ్రాయుటకు తగిన యవకాశము కలుగుట కష్టము. అయినను సంచికోపయోగము సంచికాప్రచురణము వ్యాసలేఖకులపై నాధారపడియుండును. కావున, ఆంధ్రమహాజనులు శ్రద్ధ వహించి వ్యాసములను వ్రాసి పంపిన సంచికయు సంవత్సరాదిని వెలువడుటకు తగిన సాధనములు కలుగును. భాషాభిమానులు ఈ విషయమున సంచికాభివృద్ధికై సాయము చేయుటకు ప్రార్థితులు.

ఇరువదవ శతాబ్దప్రారంభమున లోకమునకు నూతనయుగ మేర్పడినది. ఆ యుగమునకు వ్యక్తిస్వాతంత్ర్యము ప్రజాస్వామ్యత్వము ఫలములుగ కలుగుచుండును. సంవత్సరాది సంచికలయందలి వ్యాసములను చదివినపుడు లోకము నావరించిన యీ భావగ్రహణము పరిస్ఫుట మగుచున్నది. ఫ్రాన్సు పరివర్తనమున నారంభమైన స్వాతంత్ర్యము సమానత్వము సౌభ్రాతృత్వము మొదలగు భావములు వర్ధమానయుగమునందు పరిపక్వము నొందుచు నానాటికి లోకమునందంతటను కలుగుచున్నవి. సకలసంస్థాపనలను అప్రతిహతముగ నాశనము చేయుచున్న మహాసంగ్రామము జగత్సభాభ్యుదయమునకు సహస్రవిధముల తోడ్పడుచున్నది. మహాసంగ్రామమువలన రాజ్యాంగభావపరిణామంబునందు ప్రబలమైన పరివర్తనం బేర్పడినది. ప్రాచీనభావము లన్నియు సమూలముగ నశించుచున్నవి. లోకరాజ్యాంగములను నూతన వాతావరణ మావహించినది. నూతన వాతావరణబలము సకలరాజ్యములందును వివిధవ్యవస్థలలోను గోచరం బగుచున్నది. రాజ్యాంగవాతావరణంబునందు కలిగిన భావపరివర్తనము భరతఖండమునందు మహాప్రవాహమునలె వ్యాపించుచున్న స్వరాజ్యాందోళనమునందు వ్యక్త మగుచున్నది. పింగళసంవత్సరాదిసంచికయందలి వ్యాసములలో స్వరాజ్యభావము ప్రముఖముగ నున్నది. లోకవికాసమునకై ప్రతియుగమునందును యుగధర్మవికాసమునకు సదృశమైన భావము లుదయించి వ్యాపించుచుండును. మహానుభావులు యుగధర్మమును గ్రహించి యుగధర్మవికాసమునకై వారి విద్యావివేకసంపదలు వినియోగించి ధన్యవాదములను బడయుదురు. మహానుభావులు ప్రతిపాదించిన భావములు కాలక్రమమున జనామోదమును బడయుచుండును. పింగళ సంవత్సరాదిసంచికయందలి వ్యాస

ములు భరతఖండమునందు క్రమవికాసమును పొందుచున్న రాజ్యాంగాందోళనమునకు నిదర్శనములుగ నున్నవి. స్థానిక స్వపరిపాలనమునకు ముఖ్యాధార మైన భాషాప్రయుక్త రాష్ట్రవిభాగవిషయము వ్యాసముల యందు చర్చింపఁబడిన ముఖ్యాంశము. వ్యాసములవలన నిప్పుడు ఆంధ్రలోకమందు వికాసమును పొందుచున్న రాజ్యాంగభావపరివర్తనము గ్రాహ్యమగుచున్నది.

పింగళసంవత్సరాది సంచికయందు 46 గద్యాత్మకములు 28 పద్యాత్మకములు మొత్తము 74 వ్యాసములు ప్రచురింపఁబడినవి. అందు 7 రాజకీయమునకు సంబంధించినవి, 6 ఆంధ్రోద్యమమునకు సంబంధించినవి, 8 భాషకు సంబంధించినవి, 47 ఇతర విషయములకు సంబంధించిన స్థానిక స్వపరిపాలనము గ్రామపంచాయతులు గ్రామవ్యవస్థలు మొదలగు విషయములు సకాలమునకు చేర కుండుటం జేసి ప్రచురింపఁ జాలనందులకు చింతిలుచున్నాము. భావభరితమైన పద్యావళియును గలదు.

చిత్రపటములు

పింగళ సంవత్సరాది సంచికయందు 109 చిత్రపటములు 7 రంగుల పటములు 8 రంగుల దేశపటములు 40 ఇతర పటములు ప్రచురింపఁబడినవి. గత సంవత్సరంబునందును మహాసంగ్రామము ముఖ్యమైన విషయము గాన యుద్ధమునకు సంబంధించిన వివిధములైన చిత్రపటములు ప్రచురింపఁబడినవి. బ్రిటిషు సామ్రాజ్యాంతర్భాగములైన వలస రాజ్యముల రంగుల చిత్రపటములు ప్రచురింపఁబడినవి.

ముఖపటము

కొన్ని మార్పులతో పరీధావిసంవత్సరాది సంచికయందు ప్రచురించిన ముఖపటమే తిరిగి ముద్రింపఁబడినది. కారణము యుద్ధము, కాగితముల కఱవు.

వందనములు

సంవత్సరాది సంచికకు అమూల్యములైన వ్యాసములను వ్రాసి మా యుద్యమమును సఫలము చేయుచు దేశాభ్యుదయమునకును భాషాభ్యుదయమునకును జాతీయవికాసమునకును తోడ్పడిన మహాజనులకు వందనశతంబులు. ప్రచురణ యోగ్యములైన చిత్రపటములను పంపిన మహాజనులకును ఇతరవిధముల సంవత్సరాది సంచికను ప్రచురించుటకు తోడ్పడిన దేశబాంధవులకును అనేక వందనంబులు. అవకాశము లేక చేరిన వ్యాసములను చిత్రపటములను సమగ్రముగ ముద్రింపఁజాలనందులకు చింతిలుచున్నాము. ప్రేషకులు మన్నించుటకు ప్రార్థితులు.

ఉపసంహారము

యుద్ధమువలన కాగితములు దొరకుట దుర్లభమైనది. ఆఱు రూప్యముల వెల గల కాగితముల రీము ఇరువది రూప్యములకు విక్రయింపఁబడుచున్నది. చిత్రఫలకములను ప్రచురించెడి కాగితముల ధర నాలుగురెట్లు పెరిగినది. ముఖపటమును ప్రచురించెడి కాగితముల ధర రంగుల ధర మూఁడురెట్లు పెరిగినది. వెల హెచ్చినను సమయానుకూలముగ కాగితములు దొరకుటయును దుర్లభమగుచున్నది. ఈ విషమదశయందు సంవత్సరాది సంచికయందలి పుటల సంఖ్య అనివార్యముగ తగ్గినందులకు ఆంధ్రమహాశయులు మన్నించుటకు ప్రార్థితులు. వ్యాసముల సంఖ్య తగ్గుటకు ప్రచురణయోగ్యములైన వ్యాసములు లేకుండుటయు నొక ముఖ్యకారణము. పాఠకమహాశయులు ప్రచురణమందుఁ గల సాధకబాధకములను గమనించి పింగళసంవత్సరాది సంచికయందుఁ గల గుణములను గ్రహించి దోషములను మన్నించుటకు ప్రార్థితులు. పింగళసంవత్సరమునందు సంగ్రామదావానలము శాంతించి లోకమునందు శాంతి స్థాపితమై, ఆంధ్రప్రపంచమునకును భరతఖండమునకును బ్రిటీషు సామ్రాజ్యమునకును లోకమునకును కామితార్థములను సర్వేశ్వరుఁ డుచితరీతి ననుగ్రహించుఁగాత!

గతసంవత్సరవృత్తాంతము

లోకచరిత్రయందు రాక్షస సంవత్సరము వలెను సంవత్సరమున నైతము లోకావృత్తమై, మహాసంగ్రామచరిత్రము ప్రముఖము. పరమేశ్వరుఁడు లోకమునందు ధర్మము లుప్తమైనపుడు ధర్మసంస్థాపనార్థమై నూతనావతారంబులను దాల్చుచు ధర్మోద్ధరణము చేయుచుండు నను గీతోపదేశంబునకు వర్తమానమహాసంగ్రామము పరమప్రమాణము. విశ్వవ్యాప్తమైన ధర్మస్వరూపగ్రహణము దుర్లభము. సృష్టియందును స్థితియందును ప్రళయమునందును ధర్మస్వరూపము భిన్నాకృతులను గోచరం బగుచుండును. లోకస్థితియందు అధర్మము ప్రబలినపుడు బలసంపదలు లోకవికాసమునకుఁ గాక లోకవినాశమునకు కారణము లగును. బలము పరహితమునకుఁ గాక పరపీడనమునకు కారణ మగును. సంపదలు సంరక్షణంబునకుఁ గాక భోగంబులకు సాధనంబు లగును. లోకమునందు ధనబలదేవతల కుచ్ఛదశ కలిగినపుడు ధర్మదేవతకు నీచదశ సంప్రాప్త మగును. నీచదశయం దున్న ధర్మదేవత నుద్ధరించి ధర్మమును స్థాపించుటకై లయము సాధనం బగుచున్నది. జననమునకు మరణము సాధనము. మరణమునకు జననము ప్రయోజనము. విశ్వపరిణామమునకై సృష్టిలయములు ఎడతెంపు లేక దివారాత్రములవలె ప్రవర్తించుచున్నవి. విశ్వేశ్వరుఁడు విశ్వవికాసమునకై ఒక యుగమునందు బ్రహ్మరూపమును ఒక యుగమునందు రుద్రరూపమును తాల్చుచుండును. విశ్వేశ్వరునకు బ్రహ్మరుద్రావతారములు భిన్నావస్థలు గాని విరుద్ధాకృతులు గావు. లోకవికాసమునకు మహాపరివర్తన మవశ్యమైనపుడు విశ్వేశ్వరుఁడు మహాసంగ్రామరూపమును దాల్చి మహాలయము చేయుచుండును.

నూతనభావోదయము

పదునెనిమిదవ శతాబ్దమునందు పాశ్చాత్యదేశములలో మహాతృష్ణ జనించినది. తృష్ణకు మితిపరిమితులు లేవు, ఆద్యంతములు లేవు. పది కోట్లు గల శ్రీమంతుఁడు నూరు కోట్ల కాసపడును. ఏకఖండాధిపతి యైన మహాచక్రవర్తి పంచఖండాధిపత్యమున కాసించును. ఈ పేరాస మహాదుఃఖపరంపరలకు కారణం బగుచున్నది. పెరిగి పెంపు పొందినట్టుండిన సామ్రాజ్యములగు బ్రిటన్ను జర్మను యూరపుఖండ ధనత్వమును సమయముచే యుద్ధప్ర మింగెను. దేశసంపదలను ప్రజాప్రాణములను సత్త్వ నష్టాపూరణంబునకై బ్రిటన్నుగాని జర్మనీగాని ప్రా యముగ వినియోగించెను. ప్రజలు కష్టనష్టములపాలైరి. కష్ట తప్తులైన ప్రజలయందలి పుణ్యము పుటము పెట్టిన బంగారమునందువలెనే తనప్రకాశము ముదిరించినది. ఆ ప్రకాశమునకు ఫలము ప్రజాస్వాతంత్ర్యోదయముగా రాబోవును.

సంరంభ కారణంబులు

పందొమ్మిదవ శతాబ్ద ప్రారంభమునందే యూరోపుఖండమునందు ప్రజాశక్తి ... బాధకమగు భావము ... పెంపొందినది. ... సమాజస్థితులు ... సమత్వము సిద్ధాంతములుగా స్థాపింపఁబడెను. పందొమ్మిదవ శతాబ్ద ప్రారంభమునందే యూరోపుఖండమునందు స్వాతంత్ర్య సమానత్వ భావములు అంకురించినవి. పాశ్చాత్య రాజ్యములందు సంఘాభిమానము గాని జాత్యభిమానము గాని మతాభిమానము గాని రాజ్యాభిమానము గాని ప్రబలలేదు. ఆ యభిమానములనే వర్తమాన మహాసంగ్రామరూపమున పరిణమించుచున్నది. ఆ యభిమానములు పోయి, ఆ సిద్ధాంతములు పరిపక్వములగుటకు వర్తమాన మహాసంగ్రామ మవశ్యమైనది. పందొమ్మిదవ శతాబ్ద ప్రారంభమున యూరోపుఖండమునం దుదయించిన మహాతృష్ణకు రాజ్యవ్యాపనము వ్యాపారవ్యాపనము ధనసమాకర్షణము పరిశ్రమల నిర్మాణము ఫలము లని నిర్ణయింపవచ్చును. ఆ ఫల ప్రాప్తికై యూరోపు రాజ్యములకు విపరీత మైన స్పర్థ యేర్పడినది. ఒక రాజ్యము వేఱొక రాజ్యమును నైశాల్యమునందును వ్యాపారమునందును సంపదలందును విజ్ఞానమునందును మించుటకు సమకట్టినది. స్పర్థయందు విజయమును పొందుటకు బల మవశ్యము. బలము ప్రజాధీనము. ప్రజాపోషణము భాగ్యాధీనము. భాగ్యములు వ్యాపారపరిశ్రమలవలన సాధ్యములు. యూరోపుఖండమునందు పందొమ్మిదవ శతాబ్దమున ప్రజాభివృద్ధి విశేషముగ కలిగినది. ప్రజాభివృద్ధికి తగిన యాహార


పదార్థములను యూరపుఖండమునందు పండించుటకు స్థలము లేదు. ప్రజలకు సహనము లేదు. ప్రజలు జీవించుటకు వాణిజ్యపరిశ్రమలు సాధనంబు లైనవి. వాణిజ్యవ్యాపనమునకును పరిశ్రమల విజృంభణమునకును విదేశవ్యాపారము పరదేశాక్రమణము ముఖ్యావశ్యకములు. విదేశవ్యాపారము వ్యాపారలోభమునకును మహాపరిశ్రమనిర్మాణము ద్రవ్యవ్రాతంబుల సంఘర్షణంబునకును కారణంబు లైనవి. వ్యాపారలోభము ద్రవ్యవ్రాతముల సంఘర్షణము ప్రజలయం దశాంతిని కలిగించినవి. ఒక దిక్కున సకలైశ్వర్యసంపన్ను లైన శ్రీమంతుల వర్గము, వేరొక దిక్కున నిరాధారు లైన వ్రాత వర్గము. పదార్థోత్పత్తికి సాధనంబు లైన ద్రవ్యవ్రాతంబులకు స్వదేశంబులందును పదార్థోత్పత్తికి సాధనం బైన సహజపదార్థలాభంబునకై విదేశంబులందును పాశ్చాత్యరాజ్యములకు సంరంభ మేర్పడినది. సంరంభమునందు విజయప్రాప్తికై పాశ్చాత్యరాజ్యములు బలముల నాయత్తము చేసినవి. వాణిజ్యసామ్రాజ్యమున కాంగ్లేయులు పరిశ్రమసామ్రాజ్యమునకు జర్మనులు ముఖ్యనాయకు లైరి. ఆంగ్లేయులు వాణిజ్యసామ్రాజ్యాధిపత్యముతో సంతృప్తిని పొంది, యూరపుఖండ నాయకత్వమున కాశపడ లేదు. జర్మనులు పరిశ్రమసామ్రాజ్యాధిపత్యముతో సంతృప్తిని పొందక, వాణిజ్యసామ్రాజ్యాధిపత్యమునకును యూరపుఖండ నాయకత్వమునకును ఆశపడిరి; ఆ యాశాప్రాప్తికై విశ్వప్రయత్నములను చేసిరి. వర్తమానమహాసంగ్రామ మా యాశల ఫలము. పరాసులు స్వలాభార్థమై పదునేడు పదునెనిమిది శతాబ్దంబులం దవలంబించిన రాజ్యతంత్రమును జర్మనులు పందొమ్మిదవ శతాబ్దమునందు స్వప్రయోజనమునకై యవలంబించిరి. లూయి నెపోలియనుల దుర్దశయే కెయిజరునకును సంప్రాప్త మగుట సహజము. పరాసుల మనోరథములవలె జర్మనుల మనోరథములును భగ్నము లగుట సహజము. కాని, పరాసుల కష్టములవలె జర్మనుల కష్టములును మానవవికాసమునకును లోకకల్యాణమునకును సాధనంబు లగుట భగవన్నిర్ణయంబు గావచ్చును. పందొమ్మిదవ శతాబ్ద మారంభమునందు పరాసుల భంగపాటుతో నారంభ మైన మానవసౌభ్రాతృత్వస్వాతంత్ర్యాంకురంబులు నూరేండ్లకు జర్మనుల భంగపాటునందు పరిపక్వ మగుట దైవనిర్ణయము. విశ్వరంగమునందు రాజులు చక్రవర్తులు రాజ్యములు జాతులు విశ్వవికాసమునకై పుట్టుట గిట్టుట ప్రకృతిధర్మము. అందు రామరావణులు ధర్మజదుర్యోధనులు విల్సను కెయిజరులు నిమిత్తమాత్రులు. ధర్మసంస్థాపనమే సకలనిమిత్తములకు పరమప్రయోజనము.

ప్రజాతంత్రవికాసము

పందొమ్మిదవ శతాబ్ద మారంభమునందు పరాసులు తమ రాజ్యమున రాజ్యాధిష్ఠాతల దురాశాదౌర్జన్యములను నిర్మూలము చేసి ప్రజాస్వామ్యత్వాంకురంబులను స్థాపించిరి. ఫ్రాన్సునందు ప్రజాస్వామ్యత్వము స్థాపిత మైనను మానవులకు సహజమైన అధికారాభిమానము ధనాభిమానము వంశాభిమానము ప్రజ్ఞాభిమానము జాతీయాభిమానము పెరిగినవే కాని తఱుగలేదు. పాశ్చాత్యులు స్వదేశములందు దురారాధ్యమైన యభిమానదేవతలను విదేశంబులం బారాధించుట కుపక్రమించిరి. పాశ్చాత్యులకు స్వదేశములందు ప్రజాధికారాభిమానము సామాన్యస్థితి, విదేశములందు నిరంకుశాధికారాభిమానము రాజభోగములు సామాన్యలక్షణములు. పందొమ్మిదవ శతాబ్ద మారంభమునందు యూరపురాజ్యములలో ప్రజాస్వామ్యత్వాంకురములు స్థాపిత మైనను నిరంకుశాధికారము నిర్మూలము కాలేదు. జర్మని ఆస్ట్రియా రుష్యా సామ్రాజ్యములు నిరంకుశరాజ్యాధికారాధీనములై పందొమ్మిదవ శతాబ్దమునందు ప్రజాస్వామ్యత్వవికాసమునకు ప్రతిబంధకములుగ నుండెను. మానవుల సోదరత్వము స్వాతంత్ర్యము సమానత్వము ధనాభిమానమునకును వంశాభిమానమునకును అధికారాభిమానమునకును ప్రతిబంధకములు.


అభిమానబలము

జాతీయ వంశాభిమానములు కెయిజరునందు మూర్తీభవించినవి. రాజాభిమానము జారునందు మూర్తీభవించినది. వివేకోదయమునకు అభిమానము ప్రబలమైన యాటంకము. రణరంగమునందు మృత్యుదేవత సన్నిధిని శౌర్యపరాక్రమముల సన్నిధిని దేశసేవా సన్నిధిని మానవప్రేమసన్నిధిని సకలవిధము లైన యభిమానములును అదృశ్యము లగుచున్నవి. రణరంగమునందు దేశసంరక్షణమునకై ప్రాణములను సమర్పించిన శూరులు రాజు లైనను భటు లైనను సమానులు. రణరంగమునందు దేశసేవకై రక్తసమ్మేళనమును చేసిన ధీరులు తెల్లవా రైనను నల్లవా రైనను సోదరులు.



ENTRANCE TO THE FOURTH ANDHRA CONFERENCE PANDAL

చతుర్థాంధ్ర మహాసభా ద్వారము



THE FOURTH ANDHRA CONFERENCE PANDAL

చతుర్థాంధ్ర మహాసభా మంటపము


సామ్రాజ్యశాసనసభా ప్రతినిధులు

THE HON Mr SRINIVASA SASTRI



గౌరవనీయులగు శ్రీనివాసశాస్త్రి గారు

THE HON RAO BAHADUR B N SARMA



గౌరవనీయులగు రావుబహదూర్ బయ్యానరసింహేశ్వర శర్మ గారు

ఆంధ్రపత్రిక

THE HON. RAO BAHADUR
Mr M RAMACHANDRA RAO PANTULU,
PRESIDENT OF
THE FOURTH ANDHRA CONFERENCE



చతుర్థాంధ్ర మహాసభాధ్యక్షులగు
ఆనరబులు రావు బహద్దరు మోచర్ల రామచంద్రరావు గారు



చతుర్థాంధ్ర మహాజనసభా ప్రతినిధులు

యము గాను సకలభేదములు సమసిపోవును. మహాసంగ్రామమువలన స్థిరవ్యవస్థ లస్థిరము లైనవి. [illegible] పరిజ్ఞాతల [illegible] [illegible] [illegible] [illegible] బడుచున్నవి. [illegible] బలము [illegible] [illegible] బలము [illegible] [illegible]. [illegible] [illegible] లగుచున్నారు. స్త్రీలు స్వాతంత్ర్యమును వడయు చున్నారు. రుష్యాయందు ప్రజాసత్తాక పాలన [illegible]. జర్మను రాజ్యాంగనిర్మాణమునందు మార్పులు కలుగ నున్నవి. అమెరికా సంయుక్తరాష్ట్రములు ధర్మసంరక్ష ణార్థమై ఆంగ్లేయులతో పాటు రణరంగమునందు చేరినవి. ఇమ్మహాపరివర్తనముకై మహావిలయ మావశ్యక మైనది. ప్రబల మైన యూరపు రాజ్యముల లయము సుగోప సూచముల లయమువలె నవోన్నతరాజ్యముల లయము మూలమున సంప్రాప్తమై ధర్మము స్థాపిత మగుట దైవ నిర్ణయము.

సంగ్రామఫలము

మహాసంగ్రామము ముగిసి శాంతి స్థాపిత మైన పుడు యూరపు రాజ్యములకు పునర్జన్మము కలుగం గలదు. ఆ జన్మమునందు శాంతిప్రద మైన లోకరాజ్య సామ్రాజ్యస్థాపనము సాధ్యము కాంగలదు. మహా సంగ్రామము రాజ్యముల నగ్నితప్తము చేసినది. ప్రజ లను కష్టతప్తులను చేసినది. కష్టతప్తు లైన ప్రజలు వివేక వంతులై భోగారాధనమును ధనారాధనమును విసర్జించి సంతసయుక్తచిత్తులు కాంగలరు. ప్రత్యేక జ్ఞానము గల స్వల్పరాజ్యములకు స్వాతంత్ర్యస్థితి కలిగిన, వర్తమాన మహాసంగ్రామమునకు చేసిన యపార మైన వ్యయము ధారపోసిన ప్రాణములు వ్యర్థము గాక సార్థక మని స్థిర పడుచున్నవి. అమెరికా సంయుక్త రాష్ట్రములు మిత్ర మండలి పక్షమున రణరంగమునకు చేరుటవలన విన యాంచిత మైన శాంతి స్థాపితమై సకలరాజ్యములకు మిత్రత్వ మేర్పడి లోకసామ్రాజ్యసమితి యేర్పడు నని విశ్వాసము కలుగుచున్నది.

లోకమునందంతటను ప్రజాస్వామ్యత్వపాలన ములు స్థాపితము లైనపుడు రాజుల దురాశల కెడ ముండదు. రాజ్యతంత్రజ్ఞుల మంత్రాంగముల కవకాశము లుండవు. బలము గల జాతుల యన్యాయాక్రమణ మునకు కారణము లుండవు. ప్రజలే ప్రజల యోగ క్షేమమునకై ప్రజలను పాలించుటకు పూనుకొన్న నపుడు సంగ్రామరూపమున ప్రజానాశనము దుర్లభ

మగును. సకల [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చేసిన [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ముగ [illegible] ధర్మ [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] ప్రతి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ముగ స్థాపించు [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

భరతఖండమునందు ప్రభావము

ఇరువదవ శతాబ్దము [illegible] [illegible] [illegible] ప్రబోధ ముదయించిన [illegible] [illegible] [illegible] [illegible] నది. [illegible] [illegible] [illegible] [illegible] నుత్తేజమును [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] విజయములు [illegible] ప్రత్యేకజ్ఞానమును బల పఱచినవి. [illegible] ప్రత్యేకజ్ఞాన [illegible] [illegible] [illegible] [illegible] ప్రత్యేకజ్ఞానమునకు [illegible] [illegible]. ప్రత్యేక జ్ఞానమువలన ప్రజలయందు ఆత్మగౌరవము ఆత్మవిశ్వా సము జనించినవి. వర్తమాన మహాసంగ్రామము ప్రజల హృదయంబులం దంకురించిన విశ్వాసాంకురంబు లను పల్లవితము జేయుచున్నది. వర్తమాన మహాసంగ్రా మమువలన భారతవర్షముయొక్క బలసంపదలు లోకము నకు వ్యక్తమైనవి. మూడుకోట్ల ప్రజల బలము లోక మున కెఱుకపడెను. 1800000 మైళ్ల విస్తీర్ణము గల దేశ సంపదలు సామ్రాజ్యపోషణమున కుపయోగపడెను. భరత వర్షము యొక్క బలసంపదలు [illegible] ప్రజలకు వర్త మానమహాసంగ్రామమువలన ప్రత్యక్షము లైనవి. బ్రిటిష సామ్రాజ్యమునందు విపత్కాలమున భారతీ యులు చూపిన త్యాగము స్వామి భక్తి [illegible] ప్రజల హృదయంబుల నాకర్షించినవి. భారతీయులు మహామాతి శయంబులు [illegible] సామ్రాజ్యవాసుల సంస్తుతులకు పాత్రము లయినవి. ఆంగ్లరాజనీతిజ్ఞులు సామ్రాజ్యము నందు భరతఖండమున కర్హస్థితిని కల్పించుట యావశ్యక మని నిర్ణయించిరి. సామ్రాజ్యాంతర్భాగములకును

బ్రిటిషు ద్వీపములకును గల రాజ్యాంగనిర్ణయంబులను మార్చవలసిన యావశ్యకమని నిర్ణయింపఁబడినది. సామ్రాజ్యభాగము నుచితరీతిని వహించిన భరతవర్షము సామ్రాజ్యలాభములను పడయుట ధర్మమని గ్రహింపఁబడినది. లండను నగరమునందు సామ్రాజ్యమహాసభ సామ్రాజ్యవ్యవహారంబులను నిర్ణయించుటకై సమావేశమైనది. సామ్రాజ్యసభయందు హైందవప్రతినిధులకు ప్రవేశము కలిగినది. సత్యేంద్ర ప్రసన్న సింహా బికనీరు మహారాజు సర్ జేమ్సు మెస్టను గారలు హైందవ ప్రతినిధులు. ఈ సందర్భములందు భారతీయులు భరతఖండమును పరాధీనస్థితినుండి తొలఁగించి సమాంశము గలదానిఁగ చేయఁ దలఁచుట ధర్మము గాని యధర్మము గాదు. గతసంవత్సరము హిందూదేశ రాజ్యాంగాందోళనమునందు స్వరాజ్యాందోళనము ప్రముఖము.

స్వరాజ్యము

లోకమునందు సకలరాజ్యములకును స్వరాజ్యము నైసర్గికము. పరాధీనపరిపాలన మస్వాభావికము. అస్వాభావికస్థితిని తొలఁగించి నైసర్గికస్థితిని ప్రసాదింపుఁడని భారతీయులు బ్రిటీషు పరిపాలకులను కోరుచున్నారు. భారతీయులు 3,000 వత్సరములుగ ప్రకాశసభ్యత కలవారుగ నుండియున్నారు. నూఱేండ్ల బ్రిటీషుపరిపాలనవలన స్వపరిపాలనా విధానమునందు శిక్షణము పొందియున్నారు. భరతఖండపరిపాలనమునకు స్వరాజ్యము గమ్యస్థానమని ఆంగ్లరాజనీతిజ్ఞులు సంబోధించియున్నారు. స్వయంవ్యక్తిత్వము ప్రత్యభిజ్ఞానము మానవకోటికి సహజస్వత్వములు. అధినివేశరాజ్యములందువలె భరతఖండమునందును స్వరాజ్యమును స్థాపించుట ధర్మమనియు పురోవృద్ధికి సాధనమనియు అవశ్యమనియు వర్తమాన మహాసంగ్రామమువలన ఆ యావశ్యకత ద్విగుణీకృతమైనదనియు భారతీయులు విన్నపము చేయుచున్నారు. స్వరాజ్యాందోళనము నతిత్వరితగతిని దేశమునందు వ్యాపింపఁజేసిన అనిబిసెంటుగారు హైందవుల కృతజ్ఞతకు పాత్రురాలు. ఇపుడు చెన్నపురి రాష్ట్రమునం దనేకమైన స్వరాజ్యసమితులు గలవు. స్వరాజ్య మచిరకాలమున స్థాపితమగుటకై స్వరాజ్యసమితుల సంఖ్య దేశమునం దంతటను మూలమూలలను హెచ్చింపఁబడుట యత్యంతావశ్యకము. ఆ యావశ్యకమును గ్రహించి దేశాభిమానులు స్వరాజ్యసిద్ధాంతమును ప్రజలకు బోధించి స్వధర్మము ననుష్ఠించెదరు గాత!

సామ్రాజ్యశాసనసభ

గతసంవత్సరవృత్తాంతము హిందూదేశచరిత్రమునందు ప్రఖ్యాతిని బడయఁగలదు. ప్రజాపక్షపాతియైన హార్డింజి ప్రభువు రాజ్యభారమును షమ్సుఫర్డు ప్రభువర్యుని వశము చేసెను. షమ్సుఫర్డు ప్రభువర్యుఁడు ఏప్రిలు 5-వ తేదిని అధికారభారమును స్వీకరించెను. క్రొత్త యెన్నికలు జరిగినవి. సామ్రాజ్యశాసనసభ నూతనాకృతిని దాల్చినది. సభయందు 67 మంది సభ్యులు గలరు. అందు ప్రజానిర్వాచితులు 27 మంది. బి. నరసింహేశ్వరశర్మ గారు శ్రీనివాసశాస్త్రి గారు కె. రంగస్వామి అయ్యంగారు మీరు అసదల్లీఖాను గారు చెన్నపురి రాష్ట్రపు ప్రతినిధులు. శ్రీ షమ్సుఫర్డు ప్రభువర్యుని యాధిపత్యము క్రింద నూతనసభ సెప్టెంబరు 5-వ తేదిని కూడినది. ఆ సమావేశమునందు రాజప్రతినిధి యుద్ధనిర్వహణమునకై హిందూదేశము చేసిన యపారమైన సహాయమును స్తుతియించెను. యుద్ధమారంభమైన తరువాత రెండు లక్షల మంది నూతనముగ సైన్యమునందు చేరిరి. 20,000 మంది యనుచరులు రణరంగములకు పోయిరి. 1,600 మంది డాక్టరులు సైన్యసహాయమునకై పోయియుండిరి. యుద్ధసహాయమునకును యుద్ధనిధికిని మహారాజులు రాజులు లక్షల కొలంది రూప్యములను దానము చేసిరి. అయినను, హిందూదేశము తగిన రీతిని యుద్ధనిర్వహణమునకై సహాయమును చేయుట లేదని ఆంగ్లాధికారాభిమానపత్రికలు ఘోషించినవి. ఈ ఘోష యుక్తము కాదని అధికారులందఱు నేకగ్రీవముగ ఖండించిరి. శ్రీ షమ్సుఫర్డు ప్రభువు భరతఖండము బ్రిటీషు సామ్రాజ్యమునకు నిక్షేపపు కుప్ప యని సామ్రాజ్యశాసనసభయందు తెలిపియుండెను. డిసెంబరు మాసమునందు ప్రజాప్రతినిధులు 19 మంది సభ్యులు యుద్ధానంతరరాజ్యాంగసంస్కరణముల విషయమై రాజప్రతినిధి కొఱకు విన్నపమును సమర్పించిరి. ఆ విన్నపమును పురస్కరించుకొనియే లక్ష్మణపురమునందుఁ గూడిన జాతీయమహాసభయు మహమ్మదీయ మహాసభయు స్వరాజ్యపుతీర్మానమును ప్రతిపాదించినవి. సామ్రాజ్య శాసనసభయందలి హైందవ ప్రతినిధుల మతము ప్రజామతము కానిచో ప్రజామత మెవరిదో తెలియకున్నది.

శాసనసభ తిరిగి సెప్టెంబరు 27-వ తేదిని సమావేశమైనది. ఆ సమయమునందు విద్యా [illegible]

నమును గుఱించి పాలకాభిప్రాయములను ప్రకటించిరి. సర్ శంకరన్ నాయరు గారు ప్రాథమికవిద్యావ్యాపి వ్యాప్తిశాసనము నుపపాదించెను. ఈ చిత్తు శాసనము విద్యాపురోవృద్ధికి ప్రతికూలమని తీవ్రఖండనము జరిగెను. శాసనసభ తిరిగి ఫిబ్రవరి 8-వ తేదిని గూడినది. ఆ సమావేశమునందు రాజప్రతినిధి హైందవస్వచ్ఛంద సైన్యనిర్మాణమును చేయుటకు పాలకులు తలపెట్టిన నిర్ణయమును తెలిపి భారతీయులకు పరమాహ్లాదమును కలిగించెను. చిరకాలమునుండి భారతీయు లభ్యర్థించుచున్న స్వచ్ఛందసేవావిధానము మహాసంగ్రామము వలన నైనను సంప్రాప్తమైనందులకు భారతీయులు రాజప్రతినిధికి కృతజ్ఞులు.

దేశాదాయవ్యయములు

మార్చిమాసాదిని గూడిన సామ్రాజ్యశాసనసభయందు సర్ విలియము మేయరుగారు ఆయవ్యయపత్రమును సమర్పించిరి. మేయరుగారి కోశనిర్ణయంబులు ప్రజలకు సంతృప్తికరముగ నున్నవి. కోశాధ్యక్షుండు దేశాదాయవ్యయముల నిర్ణయంబులను తెలుపుచు నిట్లు తన భావమును వ్యక్తీకరించెను:

"ఈ యేఁటి యాయవ్యయవ్యవస్థలందు విశేషముగ క్రొత్త పన్నులు వేయుట గోచరము. ఇయ్యది సామ్రాజ్యలాభముకొఱకుఁ గాని యొక దేశోపయోగముకొఱకుఁ గాదు. జాతీయస్వాతంత్ర్యమును ప్రజాసభ్యతను సంరక్షించుటకై చక్రవర్తి యుద్ధమునకు పూనుకొనెను. ఆ మహాసంగ్రామనిర్వహణమునకై భరతఖండ మింతవఱకు చేసిన సహాయమున కనుబంధముగ తిరిగి సహాయమును చేయఁబూనుకొంటిమి. ఇయ్యది ఈ మహాసంరంభమునందు భరతవర్షమునకుఁ గల పరమాసక్తిని తెలుపుచున్నది."

1916-17 సంగ సామ్రాజ్యాదాయము రూ. 97,20,45,000; రాష్ట్రాదాయము రూ. 47,92,65,000. ఆదాయపు మొత్తము రూ. 145,13,10,000. సామ్రాజ్యవ్యయము రూ. 88,50,75,000; రాష్ట్రవ్యయము రూ. 45,58,50,000. వ్యయపు మొత్తము రూ. 134,8,25,000. వ్యయము పోను నిలువ రూ. 10,94,85,000. అధికాదాయమునకు ముఖ్యసాధనములు, రైలుబండ్లు 6,00,00,000; నల్లమందు 1,29,90,000; ఉప్పు 1,34,70,000; కస్టమ్సు 1,33,65,000; టంకసాల 82,80,000; పోస్టు టెలిగ్రాములు 45,00,000; వడ్డీ 50,70,000; ఆదాయపు పన్ను 52,95,000. నిరుడు వేసిన క్రొత్త పన్నులవలన రూ. 7,20,00,000 ల యధికాదాయము వచ్చినది. వ్యయమునం దధికమైన మొత్తము వ్యయమైనది. అందు సైన్యాదులకై 6 కోట్ల రూప్యములధికముగ వ్యయ మైనది. సైన్యాదులకై 1914-15 సంగ రూ. 29,77,40,000, 1916-17 సంగ రూ. 38,02,50,000 వ్యయ మయినది. యుద్ధమువలన సైన్యవ్యయము రూ.8,28,10,000 హెచ్చినది. ఈ వ్యయమును పోను కేవలము సామ్రాజ్యదాయమునందు రూ. 8,55,00,000 నిలువ తేలినది. రాష్ట్రాదాయమును బట్టి రు 2,25,00,000 నిలువ తేలినది. ఈ నిలువకు కారణము రాష్ట్రములందు వ్యయమును తగ్గించుట.

గతసంవత్సరము ఇంగ్లాండునందు హిందూదేశ మంత్రి రూ 107,25,00,000 వాడుకొనుట సంభవించినది. ఇందు ముప్పది రెండు కోట్లు సామ్రాజ్యవ్యయమునకు పోను, శేషించిన ద్రవ్యమునుండి ఋణములు తీర్చుటకు 16 కోట్లు, 24 కోట్లు వెండి కొనుటకు, రైలు కర్రెన్సీ నిలువకు 29 కోట్లు వినియోగింపఁబడినవి. ఈ యధిక ద్రవ్యము ఈ క్రింది మార్గములవలన లభించినది. ప్రజలనుండి 49 కోట్లు, ... నుండి 15 కోట్లు, ... నాణెములనుండియు ... కర్రెన్సీ నిలువనుండియు 47 కోట్లు (రూప్యములు) హిందూదేశపు మంత్రి సేకరించెను. ... ద్రవ్యము హిందూదేశపు మంత్రి యాధీనమున ... సను నాణెములు 62 కోట్ల మొత్తమునకు ... యున్నవి. హిందూదేశపు మంత్రి ... నిలువయున్న ద్రవ్యమునుండి 69 కోట్ల రూప్యములు ... పత్రములను కొనుటకై వినియోగింపఁబడినవి.

క్రొత్త అప్పు : పన్నులు

భరతఖండము బ్రిటిషు సామ్రాజ్యమునకు సహాయము చేసి స్వభక్తిని నిర్వహించుటకై హిందూదేశపాలకులు 150 కోట్ల రూప్యములను అప్పుచేసి బ్రిటీషుపాలకుల కిచ్చుటకు నిశ్చయించిరి. ఈ మొత్తమును తలంచినపుడు గుండె జల్లు మనును. సంపాదనము, భాగ్యవంతము గాని హిందూదేశమునకు ఈ మొత్తము అధిక మని యనేకులకు తోచవచ్చును. ఈ మొత్తము ఒక సంవత్సరపు సామ్రాజ్యదాయమునకు రెట్టింపు అని సర్ విలియము మేయరు గారు తెలిపియుండిరి. సహాయము చేయుటకు ప్రజాప్రతినిధు లంగీకరించిరి. రాజప్రతినిధి జనవరి మాసమునందు ఈ విషయమును హిందూదేశమంత్రికి తెలిపినపుడు ప్రజాప్రతినిధులతో సంప్రతించి తెలిపియుండుట యుక్తముగ నుండియుం

...ను. సైన్యములకును ఆఫ్ఘనిస్థానుకు పడ్డవలనను ఇతరవ్యయములవలనను రాబోవు సంవత్సరము రూ. 148,23,00,000 వ్యయము కాగలదని అంచనాపు వేయఁబడినది. ఆదాయసాధనములు గత సంవత్సరము గలవే యున్నచో వ్యయమునకు తగిన ఆదాయముండ జాలదు. వ్యయమునకు తగిన రాబడి యుండుటకై రూ. 148,27,65,000 ఆదాయము కావలసి యున్నది. ఈ యధికాదాయమును పొందుటకై గవర్నమెంటువారు క్రొత్త పన్నులను వేయుటకు నిశ్చయించెను. ఆదాయపు పన్నును 4 పైసల నుండి 1 అణాకు హెచ్చించుటయు విశేషాదాయములపై ప్రత్యేకమైన పన్నును వేయుటయు అధికాదాయమును పొందు సాధనములుగ నిర్ణయింపఁబడినది. ఈ పన్నులమూలమున రెండు కోట్ల రూప్యములు రాఁగలవని యంచనా వేయఁబడినది. జనపనార యెగుమతుల మీఁదను వేయఁబడును గల 2-4-0, 0-10-0 రెట్టింపు చేయఁబడినది. అందువలన 75 లక్షల రూప్యములు రాఁగలవు. బట్టలమీఁద ఇదివఱకుఁ గల 3½ సుంకము 7½ కు హెచ్చింపఁబడినది. ఇందువలన 150 లక్షల రూప్యములు రాఁగలవు. రైలుమార్గములపై ధరలు హెచ్చుచేయఁబడినవి. ఈ క్రొత్త పన్నులవలన సమస్త మొత్తమైన కూర్పఁబడిన రూ. 148,27,65,000 లభించునని గవర్నమెంటువారు నిర్ణయించెను. క్రొత్త పన్నులను నిర్ణయించుటకై గవర్నమెంటువారు చేసిన యేర్పాటులు చాలా సంతృప్తికరములుగ నున్నవి. ఇంగ్లాండుగల శ్రీమంతులు విశేషలాభమును పొందెడి జనుల వారి వర్తకులు ప్రత్యేకలాభములను పొందెడి లాంకాషైరు వర్తకులు పన్నుల హెచ్చును అనుభవించుచున్నది.

శ్రీ ఛమ్సుఫర్డు ప్రభువు

సామ్రాజ్యశాసనసభయందు గతసంవత్సర మహాసమావేశమునందు శాసనసభలో దేశసంరక్షకబలశాసనము ప్రకటింపఁబడెను. శర్మగారు ప్రతిపాదించిన బాలభటప్రతిపాదనమును సాధ్యమగు సంశోధనలతో సభ నాయకులు గా రామోదించిరి. స్వచ్ఛందసేవకయోధులు బాలభటులు యథావిధిగ శిక్షితులై వృద్ధి పొందినచో, భారతజాతీయ యోధవర్గనిర్మాణమునకు వారు మూలస్తంభములు కాఁగలరు. రాజప్రతినిధి రాజ్యాంగసంస్కరణముల విషయమై తెలిపిన యభిప్రాయములు సదసద్వివేకపూర్ణములై యున్నవి. వార్తాపత్రికాప్రతినిధులు విన్నపములను రాజప్రతినిధి యొసంగిన సమాధానము అధికారాభిమానభరితమై అనాలోచితమై యున్నది. బంధకప్రాతము నాయకులై నాయకములు సమర్పించిన విన్నపమునకు రాజప్రతినిధి చూపిన సానుభూతి సంస్తవనీయము. దేశసంరక్షకశాసనాధారమున విరామము పొందిన బంధకప్రాతము తిరిగి ప్రచారమునకు రావచ్చునని ఛెమ్సుఫర్డు ప్రభువు తెలిపిన సమాధానమునకు భారతీయులు కృతజ్ఞులు. యువతుల సాహచర్యమువలన దేశమునకు కలుగఁగల మహాప్రయోజనమునకీ యుదంతము నిదర్శనము.

జాతీయోద్యమములు

గతసంవత్సరము లోకచరిత్రమందు జాతీయజీవనవికాసమునకు ప్రశస్తి పడయఁగలదు. యుద్ధమువలన సకలదేశములకును నూతనచైతన్యము కలిగినది. సకలజాతులందును వసంతోదయ మైనది. పురాణభావంబులు జీర్ణపర్ణంబుల రీతిని విడిపోవుచున్నవి. నూతనభావంబులు శోభాయమానంబులై పల్లవించుచున్నవి. ఈ నూతనవిలాసము ఒక జాతియందు కలదనియు ఒక జాతియందు లేదనియు నిర్ణయించుటకు వీలు లేదు. అన్ని జాతులను నవీనభావము లావరించినవి. నవీనభావముల ప్రభావము కాలక్రమమున తేజోవంతమై విరాజిల్లఁగలదు. సకలరాజ్యములందును స్వదేశాభిమానము స్వజాతీయాభిమానము పరిస్ఫుట మగుచున్నది. ఇతర రాజ్యములందు కలుగుచున్న భావపరివర్తనము హిందూదేశమునందును కలుగుచున్నది. గతసంవత్సరమునందు హిందూ మహమ్మదీయ సంఘములకు కలిగిన సంయోగము భారతజాతీయపాశబంధమును బలపఱచినది. కలకత్తాలోను లక్ష్మణపురములోను కూడిన సభలయం దుభయసంఘముల నాయకులును భేదభావము వదలి మాతృదేశారాధనము చేయుటకు నిశ్చయించిరి. మాతృదేశశుభస్థితియే యుభయసంఘంబుల శుభస్థితికి సాధనం బని విదిత మైనది. ఆ వివేకోదయము సహస్రప్రభలతో లక్ష్మణపురంబునందు కూడిన జాతీయమహాసభలో ప్రకాశించినది.

జాతీయమహాసభ

లక్ష్మణపురమునందు డిసెంబరు మాసాంతమున జాతీయమహాసభ కూడినది. వేలకొలఁది దేశభక్తులు మాతృసేవ చేయుటకై లక్ష్మణపురంబున కేఁగిరి. మాతృసేవాపరాయణు లైన భారతపుత్రులు మతభేదమును మఱచి జాతిభేదమును పరిత్యజించి భావభేదమును విడనాడి

పవిత్రహృదయములతో అమృతవాక్కులచే భక్తి భావములతో భారతమాతను సేవించి కృతార్థులైరి. స్త్రీలు పురుషులు వృద్ధులు యువజనులు హిందువులు మహమ్మదీయులు పండితులు పామరులు జాతీయప్రతి మను స్వీకరించిరి. భేదాభిప్రాయములు గల తిలకు పాలు గంధి బెజంటు బెనర్జి బాసు ఘోసు మాలవ్య సప్రు శర్మ శాస్త్రి సరోజని గార్లు మొదలగువారేకభావముతో దేశమాత నారాధించిరి. అంబికాచరణ మజుందారు గారు బ్రహ్మత్వమును వహించిరి. ఆరాధకులేకగ్రీవముగ స్వరాజ్యవరమును కోరిరి. వారు పరమపవిత్ర హృదయములతో కోరిన స్వరాజ్యవర మిట్లు తెలుపఁబడినది:

స్వపరిపాలన ప్రతిపాదనము

"భరతవర్షమునందలి మహాసంఘములు ప్రాచీనసభ్యతాలబ్ధము లగుటంజేసియు, ఆ సంఘములవారు పరిపాలనమునందును రాజ్యనీతియందును విశేష సామర్థ్యము కలిగియుండుటం జేసియు, మూడేండ్ల బ్రిటిషు పరిపాలనమునందు వారు విద్యయందును ప్రజాపరత్వమునందును వృద్ధిని పొందియుండుటవలనను, మఱియు ప్రస్తుతము గల పరిపాలనావిధానము ప్రజల యుచితాభీష్టములను నెఱవేర్పక ప్రస్తుతావసరములకును స్థితిగతులకును తగియుండక పోవుటచేతను, సత్వరముగ భరతవర్షమునకు స్వపరిపాలనము ప్రసాదించుటయే బ్రిటిషు పరిపాలనమునకు వలసంకల్పము లని తెలుపుచు, శాసనము ప్రకటన చేయుటకై మహామహుఁడు రాజరాజేంద్రుఁడు కరుణించుటకు సమయ మాసన్నమైన దని జాతీయమహాసభ యభిప్రాయపడుచున్నది.

అఖిల భారతీయ మహమ్మదీయ సంఘమువారేర్పఱిచిన సంస్కరణోపసంఘమును యావద్భారత జాతీయ మహాసభోపసంఘమును చేరి సంప్రతించి నిర్ణయించిన వ్యాసస్థలందుఁ గల సంస్కరణములను ప్రసాదించి స్వపరిపాలనమును స్థాపించుటకై నియామకం భమునకు పూనుకొనవలయు నని జాతీయ సభ కోరుచున్నది

సామ్రాజ్య నిర్మాణమునందు భరతవర్షమును పరాధీన స్థితి నుండి తొలఁగించి స్వాధీనాధికారవేశములతో సామ్రాజ్యమునందు పసభాగమును కలిగి యుండునటు లుద్ధరింపవలయును."

స్వపరిపాలనవరమును కోరుటకుఁ గల కారణము నాని యర్హత గాని పాలకుల నియామదాక్షిణ్యములు గావు. మానవులకు స్వపరిపాలనము సహజస్వత్వము. పరాధీనత యస్వాభావికము, జాతీయవికాసమునకు ప్రతికూలము. భారతీయులు చిరకాలము ప్రశాసభ్యత ననుభవించిన వంశజులు. బ్రిటీషు పరిపాలనము క్రింద నూరేండ్లు శిక్ష పొందిరి. రణరంగంబులందు శౌర్యపరాక్రమములను త్యాగమును ప్రదర్శించి గౌరవవిశ్వాసంబులకు పాత్రులైరి. మహాసంగ్రామమువలన బ్రిటీషు రాజ్యాంగపున ర్నిర్మాణ మవశ్య మాయెను. సామ్రాజ్య పునర్నిర్మాణమున భరతఖండమును పాశ్చాత్యస్థితినుండి తొలఁగించి సమభాగిగఁ జేయుట యవశ్యము, న్యాయము. ఇన్ని కారణముల యుక్తతతో క్రింద వ్రాసిన మహమ్మదీయ మహాసభయు గాఁగు స్వరాజ్య ప్రతిపాదన మాటవాణిగా పఁబడెను. ప్రకటనము కలిగిన భావైక్యము భారత జాతీయభావబోధమునకు నిదర్శనము

భారతపారిశ్రామిక మహాసభ

లక్ష్మణాపురమునందు డిసెంబరు 30-వ తేదిని 12-వ భారతపారిశ్రామికసభ కూడినది. రాయి సీతానాథ రాయి బహద్దరు గారు అగ్రాసనాధిపత్యము వహించిరి. హిందూదేశము ప్రాచీనకాలమునుండియు ప్రశస్తమైన పరిశ్రమలకు ప్రసిద్ధి గాంచినది. భారతమును సుక్రనీతిని చాణక్యుని యర్థశాస్త్రమును గాంచిన, క్రీస్తుశకమునకు పూర్వమును నేఁడును భరతఖండమునందు పరిశ్రమలు ప్రశస్తముగా నుండినవి. కాని, నేఁడున్న శిల్పాభ్యాసము మఱియు సత్త్రలాభము నకై మనదేశవ్యాపారము పాశ్చాత్య శిల్పస్థానములు స్థాపింపఁబడినవి. పాశ్చాత్యశిల్పసాధనసామగ్రి యీదేశమున భారతపరిశ్రమలు క్రమక్రమముగ శిథిలములై నాశన మొందినవి. వర్తమాన మహాసంగ్రామము పాశ్చాత్యదేశముల పరిశ్రమాభ్యుదయమునకు కొంతవఱకు విఘ్నము గల్పించినది. ఈయవసరమును గ్రహించి జపానుదేశీయులు లాభమును పొందుచున్నారు. భరతఖండమునందు ప్రజా పాలితులయందుఁ గల భేదభావమువలన, సంప్రాప్తమైన యవసరమును వినియోగించుటకు భారతీయులకు శక్తి లేకున్నది. పరిశ్రమల స్థాపన కవశ్యమైన సాధనంబులను సభాధిపతి యిట్లు నిర్ణయించెను:

1. సహజసంపదలు, 2. కర్మకారులు, 3. సాంకేతిక శాస్త్రజ్ఞానము, 4 మూలధనము, 5. యంత్రావశ్యకోపకరణములు, 6. సంవిధానము, 7. విక్రయ ప్రదేశములు, 8. రాకపోకలకు సాధనములు, 9. రాజ్య సహాయము, 10. ఉద్యోగోత్సాహకౌశలములు.

భరతఖండమునందు సహజసంపదలకు కొఱఁత లేదు. బొగ్గుగనులు లోహపుగనులు వజ్రపుగనులు బంగారు గనులు గలవు. అటవీపదార్థములు గలవు. పాడి పంటలు గలవు. జలాశయములు గలవు. కాని, వాని వికాసము బాగుగ జరుగుట లేదు. 1915-వ సంవత్సరమున 164 లక్షల టన్నుల బొగ్గు 2775 గ్యాలనుల కెరోసిను నూనె 12 లక్షల తులముల బంగారు ముత్పన్న

నైనవి. మొత్తము 15 కోట్ల రూప్యముల విలువ గల ఖనిజము లుత్పన్నము లైనవి. రాజ్యసహాయ మున్న, ఈ యుత్పత్తి పెక్కురెట్లు పెరుగుట కవకాశము గలదు. టాటాకంపెని లోహపు యంత్రాలయముల వలన గతసంవత్సరము 77 లక్షల రూప్యముల లాభము కలిగినది. దేశమునందలి సహజ సంపదలను వృద్ధి చేయుటవలన నింకి పెక్కురెట్ల లాభమును దేశము పొందుట కవకాశము గలదు. భరతఖండమునందలి కళ్లకారులకు వంశానుగత మైన నైపుణ్యము గలదు. కర్మకారులు సామాన్యముగ పాశ్చాత్యదేశములందు వలె భోగపరాయణులు గాక నిగ్రహగుణశీలురు. దేశ సంపదలను వికసింపజేయుట కవశ్యమైన జనసంఖ్య గలదు. జనులకు వంశానుగత మైన కర్మకౌశలము గలదు. ప్రజలకొరకు ప్రసిద్ధ మైన కర్మకౌశలమును దేశవికాసమునకు వినియోగపరచుటలు ఘనపూనుట పాలకులకు ధర్మము.

భరతఖండమునందు పరిశ్రమలు విరివిగ వ్యాపించుటకు రాజ్యాధికారుల సంపూర్ణ మైన సానుభూతి యావశ్యకము. పాలకులు ప్రజలు చేరి, దేశమునందు పరిశ్రమలను స్థాపించినపుడు భరతఖండము సంపద్భరితమై ప్రకాశమాన సౌభాగ్యమై ఫలప్రదమై విరాజిల్లగలదు. సభోపన్యాసమున యనీబెసెంటు తెలిపిన విధమున,

— "నాగరకులకు ధనమును మహాబలశాలి గాఢనిద్రనుండి మేల్కొంచి నట్లు భారతజాతియు మేల్కొంచి నాశబంధములను భేదించుకొని త్రిసంధ్యల మధ్యందినమునకు కాంతినివలె ననిమిష నేత్రములను ప్రజ్వలింపజేసి చిరకాల స్తంభిత దృష్టిని స్వప్రకాశాలోకనమువలన నిక సంపాదించుచున్నట్లు గోచరించుచున్నది."

భారతి గారి దేశసేవంతక్తులై వర్ధిల్లగలరు. ఈ దివ్యరూప సౌందర్యమును ప్రకటించు సామ్రాజ్యాంతర్గతమైన స్వరాజ్య దశయందే సాధ్యము.

సంఘసంస్కరణమహాసభ

బత్కళాపురమునందు బాబు జ్యోతిస్వరూపు గారి యధ్యక్షత క్రింద సంఘసంస్కరణసభ కూడినది. లోకమునందు పునరుజ్జీవన సర్వతోముఖముగ నుండును. సకలప్రయత్నములు సంఘవికాసమునకై చేయబడు చున్నవి. సంఘమునకు సాంఘికుల సంయోగసాహచర్యములు బలవికాసములను వియోగవిభేదములు దుర్బల విలయములను కలిగించుచుండును. భారతజాతీయబల వికాసములకు సంయోగసాహచర్యము లవశ్యము. ముప్పదికోట్ల భారతీయులకు సంయోగబలము కలిగి నపుడు వారు లోకమున కజేయులు. హిందూదేశమందు నిమ్నజాతుల పతితస్థితి, వితంతువుల నిర్బంధవైధవ్యము, స్త్రీల దురవస్థ, కులకార్కశ్యము, ప్రజాసౌఖ్యమునకును జాతీయబలమునకును ప్రతికూలముగ నున్నవి. రాజ్యాంగవ్యవస్థలందువలె సాంఘికవ్యవస్థలందును మానవులకు సహజ మైన స్వత్వములు గలవు. ఆ ధర్మమును గ్రహించినపుడు సంఘసంస్కరణము సులభసాధ్యము కాగలదు.

ఇతరసభలు

మద్యపాననిషేధసభకు శ్రీ. నరసింహేశ్వరశర్మ గారు అధ్యక్షులు. సప్తవ్యసనంబులందొక వ్యసనం బైన మద్యపానమును నిషేధింపవలయు నని కోరుట హిందూమహమ్మదీయ మతస్థులకు వింతగ నుండును. ఉభయమతములును మద్యపానమును నిషేధించు చున్నవి. కాని, పాశ్చాత్యనాగరకతాప్రభావమువలన మద్యపానము దేశమందు పరిపాటియగుచున్నది. మద్యపానము గౌరవచిహ్న మని యానందించెడి మహానుభావులును గలరు. నీతిబాహ్య మైన మద్యపానవ్యాపనమును నిర్మూలము చేయుట భారతీయులకు పవిత్ర మైన మతధర్మము. బ్రహ్మసమాజమహాసభకు అనిబెసెంటు గారు, ఆస్తికమహాసభకు మహారాణి సునీతిదేవి గారు, ప్రస్తవ మహాసభకు దాసుగారు, విద్యార్థిమహాసభకు సుబ్రహ్మణ్యము అయ్యరు గారు, మహమ్మదీయవిద్యాసభకు మహమ్మదు షాఫ గారు అధ్యక్షతను వహించిరి. అధ్యక్షకోపన్యాసములును సభల తీర్మానములును సకల సంఘములందును సకలవ్యవస్థలందును అఖండ మైన పరివర్తనము కలుగుచున్న దని స్పష్టపఱచుచున్నవి. సంఘములకు పరివర్తనమే చైతన్యలక్షణము. చైతన్యము లేని సంఘములు నిరర్థకములై విలయము నొందును. జాతీయవికాసమునకు విద్య సంపదలు విజ్ఞానము స్వాతంత్ర్యము సాధనములు. విశుద్ధ మైన మతము పవిత్ర మైన సంఘము ప్రబల మైన రాజ్యాంగములు జాతీయశోభ కంగములు. భారతీయులు సమగ్రవికాసమును పడయుటకై భౌతికాధ్యాత్మికవికాసములకు సమభావముతో పాటుపడి పరమార్థమును సాధించెదరు గాత !

చెన్నరాష్ట్రము

చెన్నరాష్ట్రవిస్తీర్ణము 1,41,075 చదరపుమైళ్లు

జనసంఖ్య 4,14,02,000. ముఖ్యభాషలు అరవము ఆంధ్రము మలయాళము కన్నడము ఉర్దూ. ప్రతి 1,000 మంది జనులలోను 407 మంది అరవమును, 377 మంది ఆంధ్రమును, 74 మంది మలయాళమును 37 మంది కన్నడమును, 23 మంది ఉర్దూను మాటాడుదురు. ప్రజలకు వ్యవసాయము ప్రధానవృత్తి. 100-కి 68 మంది వ్యవసాయమువలన జీవించుచున్నారు.

వ్యాపారవ్యవసాయపరిశ్రమలు

వ్యాపారపరిశ్రమల కవశ్యమైన సాధనసంపదలు విశేషముగ చెన్నరాష్ట్రమునందు లేవు. పరిశ్రమల కవశ్యమైన బొగ్గు దుర్లభము. కాని, జలబలమున పరిశ్రమలను స్థాపించుట కవకాశము గలదని పండితు లభిప్రాయపడుచున్నారు. చెన్నరాష్ట్రమందు, 1,231 కర్మాగారములు గలవు. అందు 170 కర్మాగారములు దూదిపరిశ్రమకు సంబంధించినవి. యుద్ధమువలన చెన్నరాష్ట్రవ్యాపారము 100-కి 16 వంతున తగ్గినది. గత సంవత్సరమునందు 40 కోట్ల రూప్యముల వ్యాపారము జరగినది. చెన్నరాష్ట్రమున వరి ధాన్యము 100, చోళ్లు 50, జొన్నలు 30, రాగులు 20, నూనెగింజలు 30, దూది 20 లక్షల యెకరములందు పండింపఁబడుచున్నవి.

విద్యావ్యాపనము

గతసంవత్సరము విద్యకై రూ 2,06,50,000 వ్యయము చేయఁబడినది. అందు విద్యాశాఖాధికారి నిర్వాహణము క్రింద నున్న విద్యాలయములకు 195, లేని విద్యాలయములకు 11, లక్షలు వ్యయము చేయఁబడినవి. చేసిన యధికవ్యయము రెండు లక్షలు. వ్యయాంశముల వివరము: రాష్ట్రాదాయమునుండి రు. 78,48,000, లోకలు బోర్డులు మ్యూనిసిపాలిటీల నుండి 21,68,000, జీతములు ఇతరాదాయముల నుండి 95,40,000.

గతసంవత్సరము విద్యాలయముల సంఖ్య 1250 గను విద్యార్థుల సంఖ్య 72,204 గను పెరిఁగినది. కాని, లోఁగడ సంవత్సరముకంటె వృద్ధి తగ్గినది. రాష్ట్రాదాయమునుండి ప్రాథమికమాధ్యమికవిద్యాలయములకై రూ. 54,50,000 వ్యయము చేయఁబడినది. మధ్యమ పాఠశాలలు 8 నూతనముగ స్థాపింపఁబడినవి. ప్రాథమిక పాఠశాలలందలి విద్యార్థుల సంఖ్య 11,43,995 నుండి 12,01,273 నకు పెరిఁగినది. అందు బాలికల సంఖ్య 16,500 హెచ్చినది. చెన్నరాష్ట్రమునందు సగటున విద్యకై తల 1-కి 0-7-11 వ్యయము చేయఁబడినది. ఈ వ్యయము 0-7-6 నుండి 0-7-11 కు పెరిఁగినది. మహమ్మదీయ విద్యాలయములు 886 నుండి 906 కు హెచ్చినవి. మహమ్మదీయవిద్యార్థుల సంఖ్య 100-కి 9 వంతున పెరిఁగినది.

రాష్ట్రీయశాసనసభ

గతసంవత్సరము క్రొత్త యెన్నికలు జరిగిన నూతనశాసనసభ సమావేశమైనది. ఆ సభయందు ప్రజాసేవాపరాయణులైన కేశవపిళ్ల గారికి ప్రవేశము కలుగకుండుట విచారకరము. నూతనశాసనసభాధ్యక్షుల వివరణము: ఫిబ్రవరి మాసారంభమున సర్ శివస్వామయ్యరు గారికి బదులు దివాన్ బహద్దరు రాజగోపాలాచార్యులు గారు కార్యనిర్వాహకసభ్యులుగ నియమింపఁబడిరి. శాసనసభయందు మూడుతరగతుల సభ్యులుందురు: అధికారులు, అధికారేతరనియుక్తులు; ప్రజాప్రతినిధులు. శాసనసభయందుగల 46 మంది సభ్యులలోను 21 మంది ప్రజాప్రతినిధులు; 25 గురు అధికారులు, అధికారేతరనియుక్తులు.

సభాపతి: శ్రీ పెంట్లండు ప్రభువు. కార్యనిర్వాహకసభ్యులు: సర్ అలెగ్జాండరు కార్డ్యూ గారు, ఎచ్. ఎఫ్. డబ్ల్యు. గిల్మను గారు; దివాను బహద్దరు పి. రాజగోపాలాచార్యులు గారు.

ప్రశంసార్హచితులు

1. తిరువేంగడ రంగాచార్య గారు, 2. రవకొండు బాస్త్రి వి శేషశాస్త్రిగారు, 3. ఆకెళ్ల సూర్యనారాయణరావు పంతులు గారు, 4. రావు బహద్దరు మోచర్ల రామచంద్రరావు పంతులు గారు, 5. అమంచర్ల సుబ్బకృష్ణారావు పంతులు గారు, 6. పులమాటి శివరావు గారు, 7. దివాన్ బహదూరు అగరం సుబ్బరాయలురెడ్డి గారు, 8. భవాని వేంకటగిరి అయ్యరు నరసింహ అయ్యరు గారు, 9. కసగ్రేడ్ సదాశివశెట్ గారు, 10. రావు బహదూర్ పలుట్టూరు కృష్ణ అయ్యంగారు రామానుజాచారియార్ గారు, 11. కృష్ణస్వామి రామయ్యంగారు, 12. కొచ్చర్లకోట రామచంద్ర వేంకటకృష్ణారావు పంతులు గారు, 13. రామనాథపురము రాజా శ్రీ. రాజరాజేశ్వర సేతుపతి గారు, 14. ధరాపతి రాజా వేంకటపతిరాజు గారు, 15. కృష్ణస్వామి చిదంబరనాథ మొదలియారు గారు, 16. కొలెఘట్ కుమారగణ్ కవలప్పరముప్పిల్ నాయర్ గారు, 17. యాకూబ్ హసన్ సాహెబు బహద్దూరు గారు, 18. ఖాన్ బహదూరు అహమద్ తంబి గులాం ముహిద్దీన్ అహమద్ తంబిమరక్కాయార్ సాహెబు బహదూర్ గారు, 19. గార్డెన్ ఫ్రేజర్ గారు, 20. జాన్ ఓక్షాట్ రాబిన్సన్ గారు, 21. ఎడ్వర్డ్ ఫెయిర్లెస్ బార్బర్ గారు.

ప్రభుత్వ నియోగితులు

1. సర్జను జనరలు విలియం రిచర్డు బానర్మెన్ గారు, ఐ. ఎం. ఎస్., ఎం. డి., కె. ఎచ్. ఎస్., సి. ఎస్. ఐ., 2. జేమ్సు పెప్పు [illegible] గారు, 3. వాల్టరు [illegible] ఫ్రాన్సిస్ గారు, 4 [illegible] గారు, 5. [illegible] క్లార్క్ గారు, 6. [illegible] గారు, సి. ఎస్. ఐ., 7. [illegible] ఎల్లిస్ గారు, ఐ. సి. యస్., సి. ఐ. యి., 8. [illegible] సాహేబు గారు, 9. [illegible] గారు, 10. కె. రామచంద్రరావు గారు, 11. [illegible] శేషాద్రి శ్రీనివాస అయ్యంగారు గారు, 12. [illegible] గారు, 13. [illegible] గారు, 14. [illegible] మహమ్మదలీ సాహేబు బహదూర్ గారు, 15. [illegible] గారు, డి. డి., 16. రావు బహదూరు [illegible] చెట్టి [illegible] చెట్టియార్ ముత్తయ్యచెట్టి అన్నామలై చెట్టియార్ గారు, 17. [illegible] గారు, 18. సర్ ఫ్రాన్సిస్ [illegible] ఎడ్వర్డు స్ప్రింగ్ గారు, కె. సి. ఐ. యి., 19. [illegible] బహదూర్ [illegible] సూర్యనారాయణమూర్తి నాయుడు గారు, 20. [illegible] చంద్ర [illegible] గారు, 21. [illegible] గారు, బి. సి. ఎస్., 22. [illegible] రాజా శ్రీ [illegible] కృష్ణరంగారావు బహదూరు గారు, 23. [illegible] గారు, 24. [illegible] గారు, 25. [illegible] గారు.

రాష్ట్రాదాయము

గతసంవత్సరము చెన్నరాష్ట్రాదాయము రూ. 7,90,34,000; వ్యయము రూ. 759,49,000, మిగులు 1,40,85,000. మిగులుటకు కారణము యుద్ధమువలన వ్యయాంశములను తగ్గించుట, కొన్ని శాఖలందు [illegible] కలుగుట. హిందూదేశపు మంత్రి యిత్తుపులవలన దేశాభ్యుదయమున కవశ్యమైన పనుల నాపు [illegible] సాధ్యమైనంతవరకు [illegible] గారు [illegible]. వ్యయమునందు రూ. 13, 65, 000 తగ్గింపబడినది. [illegible] రూ. 20,17,000 హెచ్చినది. [illegible] : ఆదాయమునందు మద్యము 6,82,000, అడవులు 5,50,000, ఆదాయపు పన్ను 2,85,000, ఇతరశాఖలు 5,02,000 అధికముగ నాదాయము [illegible]. గతసంవత్సరము భూమి శిస్తు [illegible] మొత్తమునందు 2,51,000 తగ్గినది. కారణము కృష్ణవరదలు, కడలూరు ప్రాంతము [illegible] గాలి వానలు. ఆ కారణములవలన కృష్ణాజిల్లా యందు 2,50,000, కర్నూలు గూడలూరు ప్రాంతములందు 77,000, మొత్తము 3,27,000 రిమిషనుగ నియ్యవలసినటు తీర్మానించేయబడినది.

గత సంవత్సర రాష్ట్ర వ్యయములు


1916-17 నికరాదాయము

	ల. వే.		ల. వే.
భూమి నీటి శిస్తు	347.69	రిజిస్ట్రేషను	25.00
స్టాంపులు	78.00	చిల్లర	15.89
మద్యము	184.50	ఇతరశాఖలు	49.17
ఆదాయపు పన్ను	28.95	అడవి	45.00
		మొత్తము.	774.20


1916-17 నికరవ్యయము

	ల. వే.		ల. వే.
పోలీసు	114.69	రిజిస్ట్రేషను	13.16
విద్య	83.45	పాలనము	15.49
వైద్యము	18.56	కోర్టులు	85 65
పారిశుద్ధ్యము	18.69	జెయిలులు	15.98
వ్యవసాయము	12.29	[illegible]	10 00
ఇతరశాఖలు	13.50	చిల్లర పనులు	6.25
పెన్షనులు	34.41	చిల్లర పనులు	29.00
అప్పును తగ్గించుట	14.60	సివిలు పనులు	20.04
ముద్రణము	2.50	సివిలు పనులు	59.50
భూమి శిస్తు	123 49	ఇతర [illegible]	41.54
అడవి	27.70	మొత్తము.	759.49


అధిక వ్యయమునందు విద్యకై 11,34,000, వైద్యసహాయమునకై 4,33,000 వినియోగింపబడెను. గతసంవత్సరము పాలకులు విద్యకై రూ. 83,45,000 వినియోగించిరి. రాబోవు సంవత్సరము విద్యకై 94,79,000 వినియోగించుటకు నిర్ణయించిరి. అధికవ్యయము 11,35,000. ఇందు ప్రాథమిక పాఠశాలలకై 4,19,000, ప్రాథమిక విద్యకై 5,50,000 వినియోగింపబడును. ఇతర శాఖలయందు వ్యయము తగ్గించినను విద్యావ్యాపకమునకై వ్యయము హెచ్చించుట సంతృప్తికరము. సర్ అలెగ్జాండరు కార్డ్యూ గారు ప్రదర్శించిన గతసంవత్సరమునందలి ఆదాయవ్యయాంశములు సంతృప్తికరముగ నున్నవి. రాబోవు సంవత్సరపు ఆదాయము 7,88,36,000, వ్యయము 7,94,61,000 అని మదింపు వేయబడినది. శాఖాధిపతులకు వ్యయము నధికముగ చూపుటయును ఆదాయమును తక్కువగ చూపుటయును ఆచారము. గతసంవత్సరమువలె రాబోవు సంవత్సరమునందును ఈ లెక్కలయందు వ్యత్యాసము కలుగుట సహజము.



THE ANDHRA PATRIKA BUILDINGS ఆంధ్రపత్రికా స్థానము



THE ANDHRA PATRIKA MACHINE ROOM ఆంధ్రపత్రికా యంత్రాలయము



THE ANDHRA PATRIKA STAFF ఆంధ్రపత్రికా కార్యనిర్వాహకులు

శాసనసభాచర్యలు

గతసంవత్సరము నవంబరు మాసాంతమునం జరిగిన శాసనసభలో 261 ప్రశ్నలడుగఁబడెను. రామచంద్రరావుగారు కృష్ణాగోదావరి జిల్లాలయందుఁగల లోపములను విమర్శింపుఁడని యుపపాదించిన తీర్మానము సర్వాంగీకారమును పడసినది. దాని ప్రయోజనము ముందు విదితము కాఁగలదు. తాలూకాబోర్డుల కనధికార సభాధ్యక్షుల నేర్పఱచుటకు పాలకు లర్ధాంగీకారము నొసంగిరి. ఫిబ్రవరిలో కూడిన సభయందు 214 ప్రశ్నలడుగఁబడినవి. రయితుల యార్థికస్థితిని విమర్శించుట కొక యుపసంఘము నేర్పఱుపవలెనను యొక తీర్మాన ముపపాదింపఁబడినది. తీర్మానము నిరాకరింపఁబడెను. మార్చి మాసమున కూడిన సభయందు 23 తీర్మానము లుపపాదింపఁబడినవి. అందొకటి నైనను పాలకుల సంపూర్ణాంగీకారమును పడయలేదు. ఏప్రిలు మాసమున కూడిన సభయందు 90 ప్రశ్నలు వేయఁబడినవి. 36 తీర్మానము లుపపాదింపఁబడినవి. తీర్మానములందాయుర్వేదపు తీర్మాన మర్ధాంగీకారమును బడసినది. జిల్లాబోర్డుల కనధికారసభాధిపతిని నియమింపుఁడని శివరావుగా రుపపాదించిన తీర్మానమును ఈ యేఁడును పాలకులు నిరాకరించిరి. సమావేశములందు వందలకొలఁది ప్రశ్నలు వేయఁబడినవి, తీర్మానము లుపపాదింపఁబడినవి. ప్రజాప్రతినిధు లుపపాదించిన తీర్మానము లుపపాదిత మైన రీతి నొకటియు సంగీకృతము కాలేదు. శాసనసభా వ్యవహారక్రమమును విమర్శించెడి వారలకు సభాధ్యక్షుఁడును అధికారులును కొన్ని సందర్భములందు దసహనమును చూపుట విదిత మగుచున్నది.

ఆంధ్రదేశము

సృష్టినిర్మాణమునందు చరాచరములకు వ్యక్తిత్వము గలదు. ప్రాణులందువలె జడములందును వ్యక్తిత్వము గోచర మగుచుండును. నదులు నగములు గ్రామములు నగరములు దేశములు ఖండములు లోకములు ప్రత్యేకలక్షణలక్షితములై వ్యక్తిత్వమును కలిగియున్నవి. విశ్వమునందు గ్రామమును బోలిన గ్రామము నగరమును బోలిన నగరము దేశమును బోలిన దేశము ఖండమును బోలిన ఖండము లేదు. లోకమునందు భరతఖండము ప్రత్యేకలక్షణలక్షితమై భారతీయుల వికాసమునకు సాధనం బగుచున్నది. భరతఖండాంతర్గతంబు లైన భూభాగంబులును ప్రత్యేకలక్షణ లక్షితంబులై [illegible] విశాల[illegible] [illegible] [illegible]గుచున్నవి. [illegible] ప్రత్యేక[illegible] [illegible] బ్రహ్మ[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చున్నవి. [illegible] దేశ[illegible] [illegible] [illegible] [illegible] న్నవి. [illegible] [illegible] [illegible] [illegible] ప్రతి[illegible] [illegible] [illegible] సంఘములకు జాతులకు ప్రత్యేకగుణశీలములు కలుగుచున్నవి. ఆంగ్లేయులకు జర్మనులకు ఫ్రాన్సులకు స్వభావగుణశీలంబులందు భేదము గలదు. సక్సనులకు [illegible] తమిళులకు ఆంధ్రులకు స్వభావగుణశీలంబులందు భేదము గలదు. ఇట్టి భేదములు దేశములకు జాతులకు వ్యక్తిత్వములను ప్రత్యేకీభవనమును కలుగఁజేయుచున్నవి.

ఆంధ్రదేశము హిందూదేశమునందు ప్రసిద్ధి గాంచిన విశాలదేశము. ఇది పురాణేతిహాసములందును శిలాశాసనములందును కీర్తింపఁబడిన యాంధ్రదేశము పురాణప్రసిద్ధంబైన ప్రాచీనదేశము. ఇందు ఋషికుల్య గోదావరి కృష్ణ తుంగభద్ర పెన్న మున్నగు సుజలపూరితంబు లైన నదులు గలవు. మహేంద్రగిరి శ్రీగిరి మున్నగు నున్నత గిరులు పర్వతంబులు గలవు. సుఫలపూరితంబు లైన ఆరామంబులు గలవు. వజ్రాదిఖనిజభరితంబు లైన ప్రదేశంబులు గలవు. సస్యభరితంబు లైన కేదారంబులు గలవు. గ్రామములతోఁ ఘలభరితంబు లైన [illegible] గలవు. మహారణ్యసంకీర్ణంబు లైన విపినంబులు గలవు. నౌకాయాత్రానుకూలంబు లైన సాగరతీరంబులు గలవు. శ్రీశైలము సింహాచలము భద్రాచలము తిరుపతి మున్నగు పుణ్యక్షేత్రంబులు గలవు. మాతృదేశాంతర్గర్భితంబు లైన ప్రకృతి సంపదలు ఆంధ్రదేశమునకు ప్రత్యేకవ్యక్తిత్వమును కల్పించుచున్నవి. ఆంధ్రదేశమునకును ఆంధ్రులకును గల ప్రత్యేక గుణశీలంబులను వికసింపఁజేసి భారతజాతీయ సౌభాగ్యంబును లోకకల్యాణంబును వ్యక్తీకరించుట ఆంధ్రోద్యమమునకు ఫలము.

ఆంధ్రోద్యమము

మానసపులకిత భావములు వాంఛలు సంకల్పములు ప్రయత్నములు మానవ[illegible]ములు వారి పరిణామప్రాప్తికై కలుగుచున్నవి. మనుజుల వాంఛలు భావములు సంకల్పములు ప్రయత్నములు దేశస్థితికి యుగధర్మమునకు పాత్రలాభమునకు తగిన రీతిని అనంతరూపములను ధరించుచు సృష్టిపరిణామమునకు సాధనంబు

గలుగుచున్నవి. స్వప్తిపురిశాసనప్రాప్తికై మతసిద్ధాంతములు సంఘసంస్కరణలు ఆర్థికసంస్థాపనలు రాజ్యాంగనిర్మాణములు ఏర్పడుచున్నవి. ఆంధ్రదేశమునందాంధ్రుల యభివృద్ధికై యేర్పడిన సకలోద్యమములును ఆంధ్రోద్యమమున కంగములు, ఉపాంగములు. ఉపాంగముల విషయము ప్రధానాంగవిషయమునకు నిదర్శనము. ఆంధ్రదేశమునందు పెక్కు మండలంబులలోను మండలసభలు సంఘసంస్కరణసభలు గ్రంథాలయసభలు గతసంవత్సరంబున జరిగినవి.

ఆంధ్రదేశసభలు

గంజాము మండలసభ శ్రీకాకుళమున కూడినది; అధ్యక్షులు గా. ఆకెళ్ల సూర్యనారాయణరావు పంతులు గారు. విశాఖపట్టణమండలసభ పార్వతీపురమున గా. పి. వేంకట సూర్య నరసింహరాజు గారి యధ్యక్షత క్రిందను, సంఘసంస్కరణసభ మహామహోపాధ్యాయ తాతా సుబ్బరాయశాస్త్రిగారి యధ్యక్షత క్రిందను, పారిశ్రామికసభ పి. టి. శ్రీనివాసయ్యంగారి యధ్యక్షత క్రిందను కూడినవి. గుడివాడయందు కృష్ణామండలసభ గుత్తి కేశవపిళ్లె గారి యధ్యక్షత క్రిందను, సాంఘికసభ గాడి రఘుపతిరావు పంతులు గారి యధ్యక్షత క్రిందను ప్రథమాంధ్రవార్తాపత్రికాసభ గా. నాగేశ్వరరావు గారి యధ్యక్షత క్రిందను, ప్రథమ నిమ్నజాత్యుద్ధరణ సభ భూపతిరాజు వేంకటపతిరాజు గారి యధ్యక్షత క్రిందను, కమ్మమహాసభ శ్రీ వెలమూడి గోపాలకృష్ణయ్య గారి యధ్యక్షత క్రిందను, ప్రథమాంధ్రనాటకమహాజన సభ దాసు మాధవరావు పంతులు గారి యధ్యక్షత క్రిందను, ఆంధ్రదేశ వైశ్యకుల మహాజనసభ చెడలువాడ చక్రధరరావు గారి యధ్యక్షత క్రిందను, మహిళాసభ కల్లేపల్లి వేంకటరమణమ్మ గారి యధ్యక్షత క్రిందను, పామర్రునందు సిద్ధయోగిమహాసభ ఎఱగుడిపాటి వేంకటాచలంపంతులు గారి యధ్యక్షత క్రిందను, సమావేశమైనవి. తెనాలియందు గుంటూరుమండల సభ గా. ఉన్నవ రామచంద్రరావు గారి యధ్యక్షత క్రిందను, సంఘసంస్కరణసభ కొండ వేంకటప్పయ్య పంతులు గారి యధ్యక్షత క్రిందను, గ్రంథాలయ సభ మిట్టపల్లి వేం. సుబ్బారావు గారి యధ్యక్షత క్రిందను, నంబూరుగ్రామమున రెడ్డిమహాసభ కే. కోటిరెడ్డి బ్యారిష్టరుగారి యధ్యక్షత క్రిందను కూడినవి. గుంటూరు నందు ఆంధ్రసాహిత్యపరిషత్తు శ్రీ రాజా మంత్రిప్రగడ భుజంగరావు బహదూరు జమీందారు గారి యధ్యక్షత క్రింద కూడినది. నెల్లూరియందు మండలసభ గా. కూర్మా వేంకటరెడ్డి నాయనుగారి యధ్యక్షత క్రింద కూడినది. ఆంధ్రగ్రంథాలయమహాసభ గా. నాగేశ్వరరావు పంతులు గారి యధ్యక్షత క్రిందను, విద్యార్థిసభ ఆనిబిసెంటమ్మ గారి యధ్యక్షత క్రిందను, మహిళాసభ కంచనపల్లి కనకమ్మ గారి యధ్యక్షత క్రిందను, ఆర్యవైశ్య మహాసభ రావు బహదూరు పైడా వేంకటచలపతి శ్రేష్ఠి గారి యధ్యక్షత క్రిందను గూడినవి. కడప మండల సభ రాజంపేటలో గా. మీర్ అసదలీ ఖాను గారి యధ్యక్షత క్రిందను, కంభమునందు కర్నూలు మండలసభ గా. కొచ్చర్లకోట వేంకటకృష్ణారావుగారి యధ్యక్షత క్రిందను, సాంఘికసభ గా. హరిసర్వోత్తమ రావుగారి యధ్యక్షత క్రిందనుకూడినవి. బళ్లారిమండలసభ ఆదోనియందు ఆనిబీసెంటమ్మ యధ్యక్షత క్రిందను, అనంతపురమండలసభ అనంతపురమున గా. ఏ. ఎస్. కృష్ణారావుగారి యధ్యక్షత క్రిందను, దత్తమండలముల సాంఘికసభ పెనుగొండయందు కోపల్లె హనుమంతరావు గారి యధ్యక్షత క్రిందను శైవమహాసభ బెజవాడయందు ఇవటూరి అయ్యన్న పంతులుగారి యధ్యక్షత క్రిందను సమావేశమైనవి. మహిళాసభ కాకినాడయందు ఆచంట రుక్మిణమ్మ గారి యధ్యక్షత క్రింద సమావేశమాయెను.

విశాఖపట్టణము గోదావరి కృష్ణా గుంటూరు నెల్లూరు కర్నూలు మండలసభలయందు ఆంధ్రరాష్ట్రప్రతీర్మాన మామోదింపఁబడినది. సంఘసంస్కరణసభలు సంఘము నుద్ధరించుటకై ప్రయత్నించుచున్నవి. గ్రంథాలయసభలు విజ్ఞానమును వ్యాపింపఁజేయుటకై సమకట్టుచున్నవి. శాఖాసభలు స్వీయసంఘోద్ధరణమునకై పాటుపడుచున్నవి. సకలోద్యమములకు ఫలము సకలసభలకు ప్రయోజనము ఆంధ్రవ్యక్తివికాసము. ఆంధ్రవ్యక్తివికాసము ఆంధ్రభాషాభివృద్ధియందును ఆంధ్రదేశాభ్యుదయమునందును ఆంధ్రప్రజాప్రబోధమునందును వ్యక్తమగుచున్నది. ఆంధ్రవ్యక్తివికాసమున కేర్పడిన యాంధ్రోద్యమలీలలు సర్వత్ర గోచరం బగుచుండును. అనంతరూపములు అనంతభావములు గల ఆంధ్రోద్యమప్రభావము ఆంధ్రమహాసభయందు గోచరం బగుచున్నది.

నాల్గవ యాంధ్రమహాసభ

నాల్గవ యాంధ్రమహాసభ నలసంవత్సర వైశాఖ శుద్ధ ౬ సోమవారంబున కాకినాడలో ప్రవేశ

నిర్మించిన సభామంటపమునందు కూడినది. సభకు 1,200 మంది ప్రతినిధులు, 3000 మంది ప్రేక్షకులు వచ్చియుండిరి. కొచ్చెర్లకోట వేంకటకృష్ణారావు బహద్దరు గారు ఆహ్వానసంఘాధ్యక్షులు. మోచెర్ల రామచంద్రరావు పంతులు గారు సభాధ్యక్షులు. ఉభయుల యుపన్యాసములును రాష్ట్రవాదమున కనుకూలములు. భాషాప్రయుక్తరాష్ట్రమునకు సంబంధించిన వారి యుపన్యాసములలోని వాక్యము లిచట నుదాహరింపఁబడినవి:

"భాషలనుబట్టి మన దేశమును ప్రత్యేకరాష్ట్రములుగా విభజించి ఆయా రాష్ట్రములకు సంపూర్ణాధికారప్రాప్తి కలుగఁజేసినఁగాని మన దేశమునందు స్వరాజ్యమును స్థాపించుటకు సాధనము కలుగదు. జనులు అన్యోన్యాభిప్రాయములను గ్రహింపఁగలుగుటకును అన్యోన్యస్నేహభావములు కలిగియుండుటకును అన్యోన్యాభిమానము చెందియుండుటకును ఈ యన్ని కారణములవలనను దృఢమైన యైక్యమును చెంది యన్యోన్యము తమ క్షేమలాభములకు పాటుపడి పని చేయుటకు ఒక్క కుటుంబము వారివలె తమ యెల్లర క్షేమమునకు పాటుపడుటకు కారణభూతమైన ముఖ్యబంధము భాషామూలకమైనది గాని యింకొకటి కాదు. ఒక్క భాష మాట్లాడువారి కుండు అనుబంధమువంటి యనుబంధము స్నేహమువంటి స్నేహము రెండు మూడు భాషలు మాటలాడువారి కుండదు. కాఁబట్టి జనుల మాతృభాషలనుబట్టి ప్రత్యేకరాష్ట్రము లేర్పఱచి ఆయా రాష్ట్రములకు స్వతంత్రాధికార మొసఁగుట దేశక్షేమమున కత్యవశ్యము. ఏ భాష మాటలాడువారికి ఆ భాష మాతృభాషగాఁ గల ప్రజలపై స్వతంత్రాధికారప్రాప్తి కలుగఁజేయుట యుచితము గాని నాలు గైదు భాషలు మాతృభాషలుగాఁ గల ప్రజల నందఱిని ఒక్క రాష్ట్రమున చేర్చి ఆ రాష్ట్రమందలి ప్రజలకు స్వతంత్రాధికార మిచ్చుట ఆ రాష్ట్రమందు ఏ భాష మాటాడువారికిని సంతోషకరముగను ఆమోదనీయముగను నుండదు. ఈ తత్త్వము ఈ న్యాయము చక్కఁగ గ్రహించి, హిందూదేశ మంతయు భాషలనుబట్టి ప్రత్యేకరాష్ట్రములుగా విభజింపఁబడుట స్వరాజ్యలాభ మలవడుటకు ముఖ్యసాధన మనియు అవసరమైన కార్య మనియు అందఱు నామోదింపక తప్పదు."—ఆహ్వానసంఘాధ్యక్షుఁడు.

"భాషాప్రయుక్త రాష్ట్రప్రభుత్వమువలన శీఘ్రముగ మహాభివృద్ధి కలుగుటయే కాక ప్రభుత్వమువారికిని ప్రజలకును అన్యోన్యమైత్రి హెచ్చును. ఇది యిటుండ తెనుఁగుభాష మాటాడువారిలో సంఘీభావమును పొందుపఱచి పురోవృద్ధికారణము లగు జాతీయాదర్శములను విస్తరింపఁజేయుటయు అట్టి భావప్రాప్తియొక్క లాభము నుపయోగపఱచుటయు ఈ యాంధ్రసభయొక్క ముఖ్యోద్దేశము లయియున్నవి. భాషివృద్ధికి ఈ కార్యనిర్వహణమే మూలాధారము. ఆంధ్రోద్యమము కేవలము స్వలాభార్థ మేర్పడినదను వాదమునకు ప్రముఖత నీయ నక్కఱలేదు. జాతీయ భావోదయమునకు భాషయొక్కయు వాఙ్మయముయొక్కయు శక్తిని గుఱించి చర్చించుట యనవసరము. విగ్రహారాధకులలో నిష్ఠ దేశగౌరవము కల్గించుచున్న హైందవ జాతీయభావమును ప్రకటింపఁగుటకు నేఁడు ముఖ్యకారణములలో నేకభాషావలంబనము కొంతవఱకు తోడ్పడుచున్నది. కాని, మన దేశ సామాన్యమున కాంగ్లేయ భాష గలిగినది. కావున దేశోద్ధారణమునకై జనబాహుళ్యములో జాతీయభావము నంకురింపఁజేయుటకు దేశభాష ముఖ్యసాధన మగుచున్నది."—సభాపతి.

ఆంధ్రరాష్ట్రపు తీర్మానమును సభ్యులు మిగుల యుత్సాహముతో చర్చించిరి. వాదప్రతివాదములు సంపూర్ణముగ జరిగినవి. ఈ క్రింది విధముగ ఆంధ్రరాష్ట్రపు తీర్మాన మంగీకరింపఁబడినది.

ఆంధ్రరాష్ట్రపు తీర్మానము

పరిపాలనాభివృద్ధిమునకును ప్రజాసౌకర్యమునకును స్వపరిపాలనాదర్శములు ఫలించుటకును తత్ఫలప్రాప్తికి అవసరమైన కార్యపద్ధతుల నాచరించుటకును సాధ్యమైనంతవఱకు రాష్ట్రనిర్మాణము భాషాప్రయుక్తపద్ధతి ననుసరించి యుండవలెను.

దేశీయసభవారు నిర్ణయించిన స్వపరిపాలనాదర్శములు ఫలించుటకును 1911-వ సంవత్సరము ఆగస్టు 25-వ తేదిని హార్డింజి ప్రభువు ప్రకటించిన రాష్ట్రీయస్వాతంత్ర్యము సార్థకమగుటకును రాష్ట్రీయపాలనావిధానము ఆ పద్ధతి ననుసరించి యుండవలయును.

కావున, ఆంధ్రమండలముల నన్నిటిని ప్రత్యేకరాష్ట్రముగ నేర్పఱచుట యుక్తము అత్యావశ్యకము. యుద్ధానంతరము సాధ్యమైనంత త్వరలో అట్టి యేర్పాటును చేయింపుఁడని ప్రభుత్వము వారిని ఆంధ్రసభవారు ప్రార్థించుచున్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయము

ఆంధ్రవిశ్వవిద్యాలయనిర్మాణావశ్యకతను గుఱించిన తీర్మానము నాంధ్రమహాసభ యేకగ్రీవముగ నాదరించినది. ఆ తీర్మానపు భావము ననుసరించియే ఫిబ్రవరి మాసమున కూడిన చెన్నపురి శాసనసభయందు భూపతిరాజు వేంకటపతిరాజు గారు ఈ క్రింది తీర్మానము నుపపాదించిరి:

"(క) యుద్ధానంతర మాంధ్రమండలములకు ప్రత్యేక విశ్వవిద్యాలయమును స్థాపించుటకై ఈ ప్రభుత్వమువారు హిందూదేశ ప్రభుత్వమువారిని ప్రోత్సహింపవలె ననియు, (ఖ) ఈలోపల ద్రవ్యోపపత్తి ననుసరించి సాహిత్యములకును శాస్త్రములకును సంబంధించిన పాఠశాలలను కళాశాలలను ఆంధ్రమండలములలో నధికముగా పెట్టవలె ననియు, ఈ సభవారు సిఫారసు చేయుచున్నారు."

ఆంధ్రవిశ్వవిద్యాలయస్థాపనావశ్యకతను గుఱించి వేంకటపతిరాజు గారు చేసిన ప్రసంగము గంభీరభావభరితమై యున్నది. "ఆంధ్రులు ప్రత్యేక విశ్వవిద్యాలయమును కేవల మభిమానము పూని కోరుట లేదు. వారి పురోవృద్ధికిది ప్రముఖసాధన మని నమ్ముచున్నారు. ప్రజా

...స్థానము కెపకెనా న్యాయపరిణామములందు ఇది అగ్రగణ్యమని చెప్పవచ్చును." అని రాజు గారు తెలిపిన భావమును నెరవేర్పగా శక్తి కొంచెమైనను లేదు. ఆంధ్రులు 1,70,00,000 కంటె. 340 లక్షల రూపాయల పన్నును చెల్లించుచున్నారు. 83,000 చదరపుమైళ్ల ప్రదేశమును ఆక్రమించుకొనియున్నారు. అయినను విద్యావ్యాపనమున ఆంధ్రదేశము వెనుకంజ వేసియున్నది. పాలకు లాంధ్రవిశ్వవిద్యాలయము దుర్లభము గాకపోయినను అచిరకాలములో సాధ్యము గాదని తెలిపిరి. విశ్వవిద్యాలయ ప్రతిపాదనమును సంహరింపజేసిరి. ఆంధ్రదేశమునందలి విద్యాస్థితి చెన్నరాష్ట్రమునందలి యితరప్రాంతములలోని విద్యాస్థితితో పోల్చినపుడు సంతృప్తికరము గాదని విశదమగుచున్నది.

చెన్నపురి రాష్ట్రమునందు గల 13659 బి. ఏ. లలోను 1650 మందియు, 3087 ఏ. ఎల్. లలోను 320 మందియు, 39 ఎం. ఎల్. లందు 4 మందియు, 392 ఎల్. టి. ఎస్. లలోను 22 మందియు, 147 ఎం. ఎస్. సి. లందును 10 మందియు ఆంధ్రులు గలరు. చెన్నపురి రాష్ట్రమునందు చెన్నపురి గాక శేషించిన మండలములందు 1,35,288 ఆంగ్లవిద్యావేత్తలు గలరు. తెలుగు జిల్లాలలో 48,043 మాత్రము గలరు. తెలుగుదేశమునందు 3 మొదటి తరగతి కళాశాలలు 8 రెండవతరగతి కళాశాలలు 49 ఉన్నత పాఠశాలలు 14,424 ప్రాథమిక పాఠశాలలు గలవు. ఇతర ప్రాంతములందు విద్యార్థుల సంఖ్యయు పాఠశాలల సంఖ్యయు అధికముగా నున్నవి. ఆంధ్రదేశమునందు దేశవిస్తీర్ణమును బట్టి ఆదాయమునకును తగినట్లు విద్య వ్యాపించుట లేదని విద్యాశాఖవారలకు తెలియుచున్నది. ఈ దుస్థితికి కారణము సౌకర్యాభావము గాని ఆంధ్రుల జడభావము గాదు.

ఆంధ్రదేశమున విద్యాలయములను వ్యాపింపజేయుటవలనను విశ్వవిద్యాలయమును స్థాపించుటవలనను తొలగవలసియున్నది. ఆంధ్రవిశ్వవిద్యాలయ స్థాపనము సులభసాధ్యము గానున్నదని వెంకటపతిరాజు గారి దానమును చర్చించుచున్న గవర్నరు గారును విద్యాశాఖాధికారులును తెలిపిన భావములు స్థిరపడియున్నవి. ఆంధ్రవిశ్వవిద్యాలయము స్వయంసహాయము మూలముననే సాధ్యము గావలసియున్నది. సత్యలింగమువంటి ధర్మాత్ములు ప్రజలు విశ్వవిద్యాలయస్థాపనము చేయుటకు సమర్థులు. విశ్వవిద్యాలయతత్త్వమును విశ్వవిద్యాలయస్వరూపమును విశాలదృష్టితో నవలోకించి నిర్ణయించుట ప్రయోజనకరము గాని హ్రస్వదృష్టితో నిర్ణయించుట ప్రయోజనకరము గాదు.

సంగ్రామము స్వారాజ్యము ఆంధ్రరాజ్యము

శ్రీకృష్ణుడు భారతసంగ్రామము ధర్మసంస్థాపనార్థము సంప్రాప్తమైనదని విజయునకుపదేశించెను. వర్తమాన మహాసంగ్రామమునకు ధర్మస్వాతంత్ర్యరక్షణార్థము బ్రిటీషు సామ్రాజ్యము అమెరికా సంయుక్తరాష్ట్రములు పూనుకొనినటులు బ్రిటీషు రాజ్యనీతిజ్ఞులు విల్సను మహాశయుడు ప్రతిపాదించిరి. బ్రిటీషు ప్రజలు ధర్మసంరక్షణార్థమై అపారమైన త్యాగమును చేయుచున్నారు. ధర్మనిర్వాహణమునకై 6000 కోట్ల రూప్యములను వ్యయము చేసిరి. లక్షలకొలది ప్రజల జీవితములను రణదేవతకు బలివెట్టిరి. మహాత్యాగమునకు పరమార్థము ధర్మసంరక్షణము గాని రాజ్యలాభము గాదు, స్వప్రయోజనము గాదు. వ్యక్తులందును జాతులందును ఆత్మోపలబ్ధికి ధర్మము సాధనము. ఆత్మోపలబ్ధికి సాధనమైన మహాధర్మస్వరూపము లనంతములు. వ్యక్తిధర్మము కుటుంబధర్మము కులధర్మము సంఘధర్మము వృత్తిధర్మము జాతిధర్మము మానవధర్మము దేవధర్మము ధర్మమునకు భిన్నస్వరూపములు. సచ్చిదానందస్వరూపమైన యాత్మకు స్వోపలబ్ధికి జీవధర్మము మానవధర్మము దేహధర్మము సాధనములు. జీవధర్మమునకు బలధర్మము మూలము. జీవజాలములు బలాబలముల ననుసరించి పరిణామము నొందుచున్నవి. బలముగల జంతువులు బలము లేని జంతువుల మూలమున వృద్ధిని పొందుచున్నవి. బలము గల మనుజులు బలము లేని మనుజుల మూలమున లాభమును పొందుచుందురు. బలము గల జాతులు బలము లేని జాతుల మూలమున సుఖపడుచున్నవి. ఈ బలధర్మము అహంకారమమకార పూరితము. కేవలము దేహధర్మమునకు సంబంధించియుండును. మనుజులు దేహధర్మరక్షణార్థమై భాగ్యదేవతను రాజ్యదేవతను బలదేవతను ఆరాధించి మత్సరగ్రస్తు లగుచుందురు. రాజ్యదేవతకు బలదేవతకు భాగ్యదేవతకు మనుజులను సంప్రీతులను చేసి ధర్మప్రవర్తకులను చేయుటకు సామర్థ్యము లేదు. దేహధర్మము భౌతికసంగతము. మనుజులు దేహధర్మవశమందు విశ్వభాగ్యానుభోగమును గాని విశ్వభ...

భోగమును గాని విశ్వరాజ్యానుభోగమును గాని పడ యంజాలరు. శివధర్మమునం దుపభోగము ప్రధానధర్మ ముగ నున్నది. పదార్థోపభోగము ముఖ్యధర్మముగ నున్నపుడు బలధర్మము ప్రధానధర్మముగ నుండును. వర్తమాన మహాసంగ్రామము బలధర్మమును నిర్మూలము చేసి జ్ఞానధర్మయుతమైన మానవధర్మమును స్థాపిం చుటకై సంప్రాప్తమైనది.

మానవధర్మము

జర్మనులు బలధర్మమును పూని ప్రజాకంటకులును లోకకంటకులును నైరి. మానవధర్మ రక్షణార్థము బల ధర్మమును నిర్మూలముచేసి నూతనధర్మమును స్థాపిం చుట యవసరమైనది. మానవుల స్వాతంత్ర్యభావము సోదరత్వభావము సమానత్వభావము జ్ఞానమువలన కలుగవలసియున్నవి. ఈ భావములు లోకవ్యాప్త మైన ప్రజాతంత్రపరిపాలనమువలననే సాధ్యము లని ఆంగ్ల మంత్రిపుంగవుడు తెలిపియుండెను. ప్రజా తంత్రపాలనములు లోకమునం దంతటను స్థాపితమైనపుడు జ్ఞానధర్మము ప్రబలును. అధికారాభిమానము జాత్యభిమా నము వంశాభిమానము కులాభిమానము ధనాభిమా నము బలాభిమానము విద్యాభిమానములనలె జ్ఞానధర్మ ము ప్రత్యేకవర్గలాభమునకును ప్రజాపీడకును కారణం బు కాజాలదు. ప్రజాసామాన్యమునందు కలిగిన ప్రబో ధము ప్రత్యేకవర్గాభిమానము పోషణమునకు ప్రతి బంధకమై జ్ఞానధర్మము స్థాపిత మగును. జ్ఞానధర్మమె మా నవధర్మము. జ్ఞానధర్మబద్ధమైన మానవసంఘములందు స్వతంత్రధర్మము వికసించును. పరరాజ్యాక్రమణము పరపీడానువర్తనము దుర్లభ మగును. ప్రజలు స్వార్థపరు లకు వారి కార్యములను సాధించుటకై నిమిత్తమాత్రు లు గాక వ్యక్తిత్వము గల కర్తలై యుందురు. మానవ వ్యవస్థలందు పశుధర్మ మైన బలధర్మము పోయి జ్ఞాన ధర్మము ప్రకాశించును. రాజ్యాంగవ్యవస్థలు సాంఘిక వ్యవస్థలు ఆర్థికవ్యవస్థలు ప్రత్యేకవర్గలాభమునకుం గాక ప్రజాలాభమున కుపచరించును. జ్ఞానధర్మోపేతమైన జీవత్వము బలధర్మోపేతమైన జీవత్వమువలె ధర్మగ్లాని కిని ప్రజాపీడకును కారణంబు గాక ధర్మసంరక్షణ మునకును ప్రజాక్షేమమునకును సాధనం బగును. జీవ క్షేత్రమునందు జ్ఞానకుసుమము వికసించి ఆనందము ఫలించి ఆత్మోపలబ్ధి కలుగును.

ఆనందఫలము ననుభవించుచున్న [illegible] గల జ్ఞానసంపన్నులైన మహానుభావులు [illegible] ప్రపంచ చరిత్రమునందు [illegible] [illegible] కులు [illegible] మహా[illegible] [illegible] ఋషులు [illegible] మహానుభా వులు. బుద్ధుడు [illegible] క్రైస్తు [illegible] మహమ్మదు [illegible] మహానుభావులు. మానవ [illegible] జ్ఞానము [illegible] ధర్మము. మానవసంఘ [illegible] జ్ఞానధర్మ మును వికసింపజేయుటకు సకలవ్యవస్థలయందును ప్రజాతంత్రమును స్థాపించుట [illegible]. ప్రజా తంత్రము రాజ్యాంగములందు స్థాపితమైన [illegible] నధికారసంరంభము [illegible]. సంఘములందు స్థాపిత మైన సమసత్వ[illegible]. [illegible] స్థాపితమైన [illegible] సామాన్య[illegible] జ్ఞానధర్మము స్థాపితమై [illegible] ధర్మము [illegible]

స్వరాజ్యము

ఈ మహాసంగ్రామసమాప్తి భారతీయులకు [illegible] సమయము. భారతీయులు [illegible] మహాత్ముల [illegible] ప్రతి [illegible]. [illegible] ప్రజాస్వామ్యము [illegible] జ్ఞానధర్మమునకు [illegible] ఉత్కృష్ట మైన [illegible] జ్ఞానధర్మమును [illegible] స్వరాజ్యస్థాపనము సాధనము. లోక వ్యాప్తమై తరుణసాధనమైన ప్రజాతంత్రము భారతీ యులకును తరుణసాధనము. ఆ తరుణసాధనమును సత్వ రముగ సమకూర్చుటకై భారతీయులు బ్రిటిషుపరిపాల కులను కోరుచున్నారు. భారతీయుల కోరికను కోరు టకు వారి ప్రాచీన సభ్యతయు వారి యుచితాభీష్ట సంసిద్ధియు [illegible] పూర్ణార్హ తయును, ముఖ్యముగ నాంగ్లేయుల [illegible]మై లోకవ్యాప్తమైన ప్రజాతంత్ర[illegible] ముఖ్యకారణం బులు. మానవధర్మ[illegible] భారతీయులందును, ఇతర రాజ్యములందువలె, స్వాతంత్ర్య స్వధర్మానుకూల మైన స్వరాజ్యస్థాపనము వలన సాధ్యము కాగలదు.

ఆంధ్రరాజ్యము

మానవులు సులభముగ జ్ఞానసంపన్నులై స్వ

అన్ని యుగములందును వివిధ దేశములందును ధర్మమును నిర్వహించుటకు పరమేశ్వరుడు భావులను

ప్రకాశించెను. సృష్ట్యాదినుండియు లబ్ధమైన విజ్ఞానమును భాషాముఖమున మనుజులు గ్రహించుచు జ్ఞానసంపన్నులగుచున్నారు. మహాపురుషుల మహోధర్మములను నిరూపించుటకు భాష ముఖ్యసాధనముగా నున్నది. ప్రాకృతసంఘములకును నాగరికసంఘములకును గల భేదమును భాషాస్థితి నిర్ణయించుచున్నది. మనుజుల శుభస్థితికి సంపదలకు విజ్ఞానమునకు భాషయే ముఖ్యసాధనము. రాజ్యమునందు ప్రజాతంత్రము ప్రబలుటకు రాజ్యవ్యవహారములు మాతృభాషా ముఖమున పర్యాప్తం బగుట ప్రకృతిధర్మము. భావములను వ్యక్తముచేయుటకు భాషయే సాధనము. మానవులు మతభావములను రాజ్యాంగవ్యవహారములను సాంఘికనియమములను కావ్యరసంబును భాగ్యసాధనంబులను గ్రహించి పరమార్థమును పడయుటకు భాషయే శరణ్యము. భాష లేని మానవసంఘము మసంభవము. ప్రజలు మాతృభాషాముఖమున సులభముగ జ్ఞానవంతులు కాఁగలరు. ప్రజాతంత్రము జయప్రదముగ నుండుటకు మాతృభాషాముఖమున వ్యవహారక్రమము పర్యాప్తం బగుట యవసరము. ప్రజల జ్ఞానము మాతృభాషపై నాధారపడినటులు వారి జీవనము మాతృదేశముపై నాధారపడియుండును.

మాతృదేశము

సుస్థిరనివాసమున కనుకూలమైన దేశము, సంఘాభివృద్ధికి కీలకము. అట్టి దేశము లేనపుడు సంఘవికాసము దుర్లభము. ప్రజల దేహవికాసమునకు దేహమును భావవికాసమునకు భాషను పరమేశ్వరుఁడు ప్రసాదించెను. పరమేశ్వరదత్తములైన భాషను దేశమును బాగుగ నుపయోగించుట ఆత్మలబ్ధికి మూలము. ఈ కారణంబునచే దేశాభిమానము భాషాభిమానము పవిత్రమైన ధర్మంబులుగ పరిగణింపఁబడుచున్నవి. దేశమాతకు భాషామతల్లికి జాతిభేదము మతభేదము కాలభేదము స్థితిభేదము లేదు. హిందువులు మహమ్మదీయులు బ్రాహ్మణులు బ్రాహ్మణేతరులు యూరోపియనులు హైందవులు శ్రీమంతులు సామాన్యులు మాతృభూమిని మాతృభాషను సమదృష్టితో సేవించి వరప్రసాదమును పడయఁగలరు. ప్రజల హృదయంబులందు సోదరభావమును సమానభావమును స్వతంత్రభావమును వర్ధిల్లఁజేయుటకు ఏకదేశవాసమునకు ఏకభాషాప్రచారమునకు ఏకభావవ్యాపనమునకు మించిన సాధనంబులు లేవు. లోకమునందు ప్రజాతంత్ర స్థాపనమునకు దేశసాహచర్యము భాషాసాహచర్యము భావసాహచర్యము సాధనములు. మహాసంగ్రామమునకు ఫలము ప్రజాతంత్రస్థాపనము. స్వరాజ్యమునకు ఫలము ప్రజాప్రాజాపత్యవికాసము. భాషాప్రయుక్తాంధ్ర రాష్ట్రమునకు ప్రయోజనము ప్రజాతంత్రవ్యాపనము.

ప్రజారాజ్యము

ప్రజాతంత్రమునందు ప్రజలకు రాజ్యమునకు అవినాభావసంబంధముకలదు రాజ్యమే ప్రజలు; ప్రజలే రాజ్యము. రాజ్యమును ప్రజలు ప్రజలకై స్థాపించి నిర్వహించెదరు. ప్రజలను రాజ్యము రక్షించి పోషించును. ప్రజావికాసమున కవశ్యమైన సకలవిషయములను రాజ్యము నియమించును. రాజ్యమును ప్రజలు నియమించెదరు. వర్తమానయుగము రాజ్యధర్మయుగము. రాజ్యధర్మయుగస్థాపనకై పాశ్చాత్యులు బలధర్మమును సాదనంబుగఁ గైకొని మానవవికాసమునకై పాటుపడిరి. ఫలము దారుణసంగ్రామము. రాజ్యాంగనిర్మాణమునకు ఫలము సుఖప్రాప్తి దుఃఖనివృత్తి. ఆ మహాఫలప్రాప్తి బలధర్మసాధ్యంబైన జీవధర్మమునందు దుర్లభము; జ్ఞానధర్మసాధ్యంబైన జీవధర్మంబునందు సులభము. జ్ఞానధర్మము విశ్వజనీనంబై మానవధర్మము స్థిరపడుటకు ప్రజాతంత్రము కీలకమై యున్నది. ప్రజాతంత్రము విశ్వవ్యాప్తంబైనపుడు బలధర్మము నశించి జ్ఞానధర్మము వికసించి ఆనందధర్మఫలము ఫలించును. బలారాధనము ధనారాధనము సుఖప్రాప్తికి దుఃఖనివృత్తికి తగిన సాధనంబులు గావనియు జ్ఞానారాధనమే సుఖప్రాప్తికి దుఃఖనివృత్తికి పరమసాధనం బనియు మహానుభావుల యనుభవము మహాజాతుల యనుభవమును స్థిరపఱచినది. మహాసంగ్రామము స్వరాజ్యము ఆంధ్రరాష్ట్రము జ్ఞానధర్మానుకూలంబైన ప్రజాతంత్రవ్యాప్తికై యవతరించినవి. జీవధర్మసంరక్షణానుకూలంబైన యాంధ్రదేశమునకు జ్ఞానధర్మప్రకాశానుకూలంబైన యాంధ్రభాషకు ప్రాచీనసభ్యతాపరిశిష్టులైన యాంధ్రులకుఁ గల సంబంధము ప్రత్యేకవ్యక్తిత్వము భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణమునకు సాధనంబులు. ఆంధ్రరాష్ట్రము ఆంధ్ర దేశభాషా ప్రజావికాసమునకును భారతజాతీయ నిర్మాణమునకును లోకసామ్రాజ్యస్థాపనమునకును తోడ్పడి యథాశక్తి దుఃఖనివృత్తికిని సుఖప్రాప్తికిని సాధనము కాఁగలదు.

విజ్ఞానవ్యాపనము - దేశభాషావశ్యకత

అమ్ము సోమయ్య గారు, బి. ఏ.

శాస్త్రంబు లాంగ్లభాషను నేర్చుకొను టెన్న
త్రాటిపై నడచెడి యాటవిద్య;
పదియేండ్లు చదివిన, భాష యన్యం బౌట
శాస్త్రపాండిత్యంబు సగము సగమె.
అరువదేం డ్లయినది యాంగ్లభాషను శాస్త్ర
పఠనంబు మొదలిడి భరతమాత;
శాస్త్రచోదితక్రియాసారంబు గ్రహియించి
పాశ్చాత్యసాహాయ్యపరత లేక,
స్వాతంత్ర్యముగ పనుల్ చక్కఁబెట్టెడివాఁడు
వేయి కొకండైన వెలసినాఁడె?
శాస్త్రముల్ నేర్పెడి సాధనంబుల నెల్ల
సమకూర్ప నొకఁ డైనఁ జాలినాఁడె!
ఏది కావలసిన నింగ్లండునకు వ్రాసి
తెప్పించుకొనుటకే దిటవు గల్గె,
ఆనర్సువాఁ డైన నద్ద మొక్కటి చేసి
చూచుకోనేరఁడు చోద్యమునకు;
ఇను మెంత యుండిన నింగ్లండునం దుండు
పట్టాలు సూదులు పడయవలసె;
సీసపుగను లున్న సీమనుండియె వచ్చు
చున్నవి పెన్సిళ్లు వన్నెమీఱి;
రబ్బరు వృక్షముల్ రంగుగాఁ బెరిగిన
పెట్రోలియమ్ గనుల్ వెలసియున్న
త్రొక్కు సైకిలు గాని తొందరగా నేఁగు
మోటారుకా రైన మొలవ దిచట;
దూది యెం తుండిన సూది రంధ్ర
దూరు దారం బైన దొరక దిచట;
ప ట్టెంత యుండిన బాలలీలల కైన
నెక్క విమానంబు నెక్కలేదు;
మూలిక లెన్నున్న ముష్టికైనను
భస్మ మొక్కటి నైన బ్రబలఁ గిచట.
ఆస్పత్రులం దున్న యౌషధంబు లవన్ని
సైన్యహాలులలోని సాధనములు
బాటలయం దున్న పట్టాలు నాఁగేల్
పైనఁ బోయెడి పొగబండ్ల నన్ని
వెలుతు రిచ్చెడు వింతవింత లైటు లన్ని
మూలలం దున్న సీసా లన్ని
మంగలి కత్తియు మరకాని చురకత్తి
చాఁకలి సోపును చాస సబ్బు
యుద్ధవీరుని చేతి యుక్కు రైఫిల్ గాని
రాజకీయవాద్యోగి వ్రాయు కలము
అచ్చొత్తుచుండెడి యక్షరంబు లన్ని
బీదసాదల యగ్గిపెట్టె లన్ని
యింక నెన్నెన్నియో యెన్నిక వస్తువుల్
వచ్చుచున్నవి గదా వసధి దాఁటి!
శాస్త్రముల్ దేశభాషలలోనఁ జదివిన
నబ్బదే యిం దొక్కటైనఁ జేయ?
శాస్త్రంబు లన్యభాషలలోనఁ జదివిన
శాస్త్రపాండిత్యంబు చక్కఁబడదు;
పాండిత్య మెంతయో ప్రబలియుండినఁ గాని
పనులలో నా తెల్వి బయలుపడదు;
శాస్త్రముల్ దేశభాషలలోనఁ జదివెడు
వేళలందున నింట వెలఁదులకును
చదువు వెలుఁగనియట్టి జనుల కంటికిని
శాస్త్రవాసన లబ్బి ఛాందసంబు
మూఢవిశ్వాసముల్ మొదలంటఁ దెగవె?
రాజ్యాంగవాదముల్ రావె వినఁగ?
స్థానికపాలనాజ్ఞానంబు జనులకు
కలుగదే దని యిప్డు పలుకఁగలరె?


పరదేశములలోన పాండిత్య మంతయు
నే భాషలలోన నెలకొనియుండు;
భాసిల్లినట్టి తత్సరిపాటులచేత
నూతన సన్నద్ధ నిత్య నొప్పారెను.
ఆంగ్ల భాషను శాస్త్ర మభ్యసించుటలోన
శిష్టులు తెల్లదొరలు కూడ
నెల్లవిధములు సవరించు నాలోన
శాస్త్రాంతేనములు దినదినము పెంపు;
శాస్త్రగ్రంథములు సాహిత్యముగఁ జేయు
కవిసమ్రాట్టులు గల్గి రెల్ల;
ఈవి యంత్రము కొలదిని నావిన్య సుగోత్రగ
కారణములన నవి గూర్చి వాగుట,
భారతశాస్త్రీయ భావంబు లారంగాఁ
నెలకొని గిరిస్యంబు గానియుంటు,
నూతన సంశయములు నిత్య నివేదించి
శాస్త్ర క్షేత్రము శ్రద్ధ నొసంగబట్టి
శాస్త్రపరిగ్రహ సాగింపుమని చెప్పు
ఆత్మానుభవ సంస్కార నుంచి దినచర్య,
... గలిగిన శాస్త్రంబు
పెద్ద ... శృంఖల సంకీర్తనలెను;
ఆంధ్రభాషను శాస్త్ర మభ్యసించిన నగి
పెట్టెలో ధనమట్లు పెంపువడయు;
వృద్ధి చేయఁగవచ్చు వృత్తులలోఁ బెట్టి
సార్థకంబుగ చూసి సలుపవచ్చు.
పాశ్చాత్యశాస్త్రాంశబాహుళ్యముద్రిత
గ్రంథ మాంధ్రంబునఁ గానఁబడదు!
ఆ ధ్రభాషను శాస్త్ర మభ్యసించెడు దృఢ
నిశ్చయం బెపుడైన నిలువఁబడిన
పరిపరిగ్రంథముల్ పరువెత్తుకొనివచ్చు
గరికిఁ దిరంబుల ఝరుల మాడ్కి;
వేసంగి నెలల్ల వివిధశాస్త్రంబుల
గ్రంథంబులం జేయు ఘనులు గలరు;
అక్కఱ నొడమూపునప్పుడ సామగ్రి
చేరు పల్లంబుల నీరువలెను;
శాస్త్రాంశముల బాగ చర్చించి గ్రహియింప
నివి చేతిపనులలో నిరవుకొల్ప
అన్యభాషల వీని నాయాసపడి నేర్చి
ధీదేహబలముల దిబ్బఁ జేర్చి
బ్రతికినన్నాళ్లును బలహీను లౌటయో
ప్యాసు శబ్దము చెవిఁ బడకమున్నె
ప్రాణంబులం బాసి బాంధవవ్యథఁ గూర్చి
దేశబలంబును దిబ్బఁజేర్చి
పోవుటయో గదా! పాలు పేది? బులు పేది?
యాత్మగౌరవ మేది? యాస లేవి?
కావునను కాలరక్షణ గావలసిన
దేశమున శాస్త్రవాసన దిటవుగాను
ప్రబలఁగోరిన మన దేశభాషలందు
శాస్త్రములఁ గలుపఁగవలె చదువరులకు.

అమృతాంజనము


సకలవ్యాధులకు సంజీవినివంటిది

TIME IS MONEY

కాలమే ధనము



ఈ కాలమున ప్రతిమానవునకును ప్రతినిముషము అమూల్య ధనమై యున్నది. ... తెలియని పగలు రాత్రి ... మనుష్యుడనేక కార్యములు ... కలసి యున్నది. ఏ కార్య ... నాచరింపవలయునో తెలిసియున్నను కాలమును ... సామాన్యముగ ... లేదు. ... ప్రతివారికి ... నియమిత కాలముల ... గడియారములయందు ... అనేకములు గలవు. ... పాటి ... ప్రకటింపదలచి యున్నాము.



... అన్నిరకముల వాచీలు, ... టయింపీసులు ... టయింపీసులు, ... 12 వర్షములనుండి ... వ్యాపారమును ... యొద్ద ... మున్నాము. ... చేయగలము. ... తెలిసినవారికి ...

WEST END
POPULAR
M. HANUMANTA RAO & CO. MADRAS
ANSONIA
SETH THOMAS


విధేయులు

యం. హనుమంతరావు & కంపెని

వాచ్ ఇంపోర్టర్సు & మేకర్సు, రామకోటి బిల్డింగ్సు

... బజారు రోడ్డు, మద్రాసు.

బ్రాంచి ఆఫీసు:—బ్యాంకిరోడ్డు, కాకినాడ.



70 సంవత్సరముల నుండి మద్రాసు నగరమునకు ప్రసిద్ధి కెక్కిన గృహము

ఘంటా న్యాయము

(చరిత్రాత్మకచిత్రగీతమాలిక)

లా. సీ. ధర్మారావు గారు, బి. ఏ.


భారతవర్షంబునం దున్న పురమతల్లి
ఎన్ని యో రాజ్యముల కెన్నఁ గన్నతల్లి
రాణ నొప్పారు సౌందర్యరంగవల్లి
నగరరాజంబు ఢిల్లి నెఱుఁగుదురు గద!
ఆ పుర మ్మింక తురకల కాఁపురమ్ము
గాక పూర్వమె, దేశానఁ గలుగు సొమ్ము
లెల్ల నితరుల చేతుల కేఁగకుండ
దేశభాషలకొఱకును దేశవృత్తు
లకును నుపయోగమై చాల లగ్గొనర్చు
కాలమందున పాలించె ఘనుఁ డొకండు.
పే రనంగపాలుఁడు, ప్రజఁ బిల్లలట్ల
నూచి కాపాడుచుండుటం జూచి పరులు
గూడ మెచ్చుచుండిరి. సిరితోడ జనులు
పలువిత మ్ముల జ్ఞానంబు గలిగి మనిరి.
కలవు నాని గుణము లనేకములు; గొప్ప
రాజు దా నని మదిని గర్వంబు లేదు;
రాజ్యమంతట పెద్ద కార్యభారంబు వలను
దాల్చుట గాని, రాజ్యంపు ధనము నెల్ల
వ్యయము సేయుచుఁ బ్రజలకు వంత కొసఁగి
గద్దెపైవాఁడను గూర్చుంట కా దటంచు
నుగిలి మఱవఁడు, తా నెంత మాన్యుఁ డైనఁ
బ్రజకు సేవ సేయంగ దైవంబు పనిచె
నంచుఁ దలఁచు, దేశంబునందు భక్తి
గలిగి ప్రజ లెల్ల దేశీయగౌరవంబు
సల్పికొనునట్టి బోధల సల్పుచుండు;
ఇంతియే కాదు, న్యాయమం దెంత పేద
యైన ధనికునితో సముఁ డంచు నెంచు;
అట్టి రాజుండఁ బ్రజకు లేనట్టి దేది?
ఐనఁ దన క్రింద నుద్యోగు లైనవారి
కెట్టి సుగుణంబు లుండుట యెందు సరసు
గాదె! అటనట పెనుముండ్లకంపలట్లు
రాజు చుట్టును నుద్యోగిరాజ యుండు
నే గదా! అట్టివంటివా రితని క్రింద
నుంటఁ గనుపెట్టి తా నెంత యుత్తముండొ
అటులు గని హా యటంచు ననంగపాలుఁ
"డకట! చింతసేయ [illegible] కుద్యోగి

గణన కాదె పవియుఁ గన్న [illegible];
అపును, రెంపు [illegible] నప్పులు [illegible] గర్గ
నొనుగనిఁ [illegible] ధగధగలి,
వారి తోడను లేక నవమొ [illegible]
గల తెఱుఁగు గిఱిగి వలనుసేయు?
వీరె న్యాయమునకు దూరులై సద్గుణ
జనుల కీడు లెన్న శక్య మగునె?
దోస ముఖ్య [illegible];
నిరపరాధి కగును పరమబాధ.
[illegible] ప్రజకుఁ గూడు కే ఘూడు,
[illegible].
[illegible] ధనికులు సేవకుల నుంచి [illegible];
[illegible] చిరకాలపు [illegible].
సేవవారు [illegible];
ధనికు [illegible] ధనము [illegible].
పలుకు [illegible] ప్రాణంబు [illegible];
[illegible] యెల్ల [illegible] యు [illegible].
అయ్యో! నా [illegible],
చెప్పలు గనుల గల్గ యాపినను [illegible].
ఇంక నాకు ప్రజల [illegible] న్యాయంబు!
చెప్పఁ [illegible]?
[illegible]
(శ్రీ)హరీ! [illegible]!— ధ్యయము."
అంచుఁ [illegible] లాత్మ [illegible]
శిల్పి [illegible]
పది దినమ్ములు [illegible].
శిల్పికారులు [illegible] సల్పినట్టి
కార్యమును [illegible],
అల బహిర్ద్వారమున [illegible]
నగర మగు [illegible] పీఠంబుఁ [illegible]
దానిపై రెండు సిగముల్ [illegible]
కండములు పెద్ద గంట నిర్మించినారు.
[illegible] కే రీతి పనిను గిల్పించినారొ!
గంట మ్రోఁగిన [illegible] ఖాగు [illegible]
సంతిపురమును బురమును నటకుఁ [illegible];
[illegible]లంటిమా? [illegible] వార

ప్రజా రక్షణ నృపుండొప్పి గ్రహము లరాచు
నెక్కడ గాంచి, భయముకలుగు నిచ్చటనే;
రాత సహాయుడుగా నొకడు కనిన మార
లచ్చట ధర్మము భ్రమ సాది నరజనము.
ఆహా! ఆ బ్రిటిషు యధికారులు కలిగిరె!
ఆ కథ నిజ తెల్పు లందినట్టి
నెట్లు నేర్చినఁ గొని వారు నేర్వఁగలరె?
... ... 'కొరతా' 'యాజంతము' లను
కొందరు ... నేర్పడ్డ గోపురములఁ
... మునియు ... వారి సూక్ష్మబుద్ధి
... పు ... గా ... నిపు ... గాడ.
... వైపున యంతయు ... గుచు నట్టి,
... మా ... ... చిప్పల కొఱగివలసెఁ
... ... తక్కువ లేక,
... ... హైన్య? మింకఁ గథకు.
సింహముల నొక్క పద్ద పటికములతి
... ... జానిపైని వ్రాసి
... ... పురవ్యాల ...
... ... చుక్కలు:
"ప్రపంచ న్యాయము పండపలసినవా రెల్ల
... ... రద్ది."
... ... ద్యోగుల కసి
... ... మక్కువంచి
న్యాయ మొందు కొంత సందడి కెసె.
* * * * *
ఇంత నొక్కనాఁ డెంత యత్యధిక మగుచు
సిట్టలును గాలు వెల్వలఁ బెట్టకుండ
మగుడుచుండంగ, నొక కాకి యుండనుండి
సింగములు పూను నెత్తిని రంగు గంటఁ
గాంచి, ఫల మెంచు ముక్కున గల బలముగఁ
... ... పై కెగసి, ... వచ్చె
తప్పునను ... లోకల దూరు పెటలు.
కొన్ని నిముసంబు లీ రీతిఁ జన్న పిదప,
ఖంగుఖంగను మ్రోఁగె నా గంట మొకటఁ;
గాని, పిదరక నిలిచెను గాక మట నె.
మట్టమధ్యాహ్న మిది యేమి పుట్టెనో యని
యూరివారును నగరిలో వారు గూడ
వచ్చి; రంతలోన నసంగపాలుఁ డచటికి
కేఁగి "గంట మ్రోఁగించినా రెవ్వ" రనిన
యాతఁ, గాక మొగిఁబోయి యవలి కేఁగె.
"ఓసి! వాఁడు కాకి యూరకే యిందఱ
నిచటికి కట్టి తెచ్చె; నెంత చేసె
నాను నిద్ర పోయె; నాదు కార్యము పోయె;
నే నిచటికి వచ్చు టేల చెపుము?
యెంగిలి తిని క్రొవ్వి యేమి చేయఁగఁ జేసి
బాగు చేసెనమ్మ పాడు కాకి"
అనుచు నంది ఆ బల హీన కాకిఁ దిట్టుచు
నుండె, దాని సూచి "యుండుఁ" డనుచుఁ
నంత చేసె: "గంట మోగగా కాలముండఁడి
యిచట నుండె, నేఁడి కాల యగుట?
సింహములు నిజంపు సింహములను బోలి
లోకమును భ్రమింప కాకి ఘనుఁడె?
కాదు, సింహము లని కాకంబు తలపోసి,
సింగములు తినంగఁ జెదరిపడిన
ముక్క లేమి యైనఁ జిక్కవా యను నాశఁ
జేరి మాఱువచ్చె నెంత; కంత
నెవడ తెల్లితెలవారు నెట్టిగా నుండిన
గింజ నెంచె మాంసఖండ మనుచు.
ఓగి మున్ను చోటఁ జేరను గాకంబు
సహజ" మంచుఁ బల్క జనులు వినఁగ:
"కోస మయ్యె నాది; మోసంబుఁ జేసితి;
కాని కోస ముల్ల ఘనుఁడ గాను.
వారి కాకి యయ్యె బ్రతివాది నే నైతిఁ;
దప్పు నాదె యంచు నొప్పికొంటి.
ఇంక మీఁద నిఁకల యే జీవి యైనఁ బా
నాస వచ్చి మోస మందకుండ
నిచట దినదినంబు నె సింగముల కోట
మాంస ముంచుచుండు మఱుఁగు మఱుఁగు.
న్యాయ మనిన నొక్క నరులకొఱకె కాదు
చిన్న జీవులకును జెందవలయు."
యనుచు నా రీతి చేయించె ననఘమూర్తి;
దైవభీతికి దాక్షిణ్యభావమునకుఁ
గోలి యనంగను నెన్నంగవలయుఁగాదె?
పులుఁగులకుఁ గూడ న్యాయంబు పొందఁజేయఁ
గలుగు, నెయ్యది? యీ సింహఘంట తప్ప!

"సృష్టి సల్పఁగంతు వెయ్యది యైనను, నరుని తుల్యమయి ... నరుఁడ నరుఁడు
అట్టి వర్తనంబె ప్రార్థనీయం బగు, వాఁడె ప్రియుఁడు జగతి పరమునకును."

NEW MEMBERS OF THE MADRAS LEGISLATIVE COUNCIL



క్రొత్త శాసనసభ — సభ్యులు

SIR ROBERT BAILEY CLEGHORN C I E, I C S
(1st Member Board of Revenue)



[illegible]
([illegible])

THE HON'BLE
MR F H W GILLMAN I C S
(Member of the Madras Executive Council)




[illegible]
([illegible])

THE HON'BLE MR P RAJAGOPALACHARIAR
(Indian member of the madras executive council)



గౌ. పి. రాజగోపాలచారి వియ్యాది యైనను, నరుని తుల్య
(చెన్నపురి కార్యనిర్వాహక సభలో ప్రణీయం బగు. వాఁడె । పిదుయుఁడె

Mr S SREENIVASA IYENGAR
(Advocate general)



ఎస్. శ్రీనివాస అయ్యంగారు
(అడ్వకేటు జనరలు)

శ్రద్ధగా శాస్త్రములనెల్లఁ జదువుకొనుచుఁ
బ్రమదమున వానిలోని సారంబుఁ గొనుచుఁ
బిన్నపెద్దలచేఁ జాల పేరు గనుచుఁ
గాలమును బుచ్చుచుండ నాకస్మికముగ
నొక్కనాఁ డేను చెలికాండ్రు నూరిబయటి
కేఁగి యందందుఁ గన్నుల కింపుఁ గూర్చు
పచ్చికబయళ్ల నెంతయు మెచ్చుకొనుచు
నిసుకతిన్నెలపై వసియించి గనుచు
నచట దాఁగిలిమూఁతల నాడుకొనుచు
నలరి సెలయేళ్లలో నీదులాడుకొనుచుఁ
బర్వతాగ్రములకుఁ జేరి పాడుకొనుచు
నంత వీతెంచు చలువ పయ్యరలఁ గనుచు
వింతవింతగఁ దోఁచు వసంతు రీతి
నబ్బురంబుగఁ గన్నుల కందికొనుచు
నుత్తమారామసీమల యొరిమఁ గనుచు
విహగపఙ్క్తి సంతతికూజితముల వినుచు
నల మయూరరాజముల నాట్యములఁ గనుచు
సంతసింపము మల్లె గుచ్ఛములఁ గనుచు
సెగడు మొల్లల వన్నెచిన్నెలను గొనుచుఁ
జెదరి యందందుఁ గదలు తుమ్మెదలఁ గనుచు
మధురఫలములఁ దినుచు సమ్మదముఁ జెనుచు
మండ, జరగిన చిత్ర మొకంటి వినుఁడు.—

మదగజేంద్రంబు సను దెంచి యెదుర నిల్చి
తనదు తొండంబుఁ జాచి ముదంబు వెలయ
రత్నహారంబు నా కంధరమున వైచె.—

అంతలో నందుఁ గూడిన యఖిలజనులు
నన్ను వేగఁబ కొంపోయి నగరమునకు
భద్రపీఠంబునం గుంచి పరమభక్తి
మంగళరవంబు లెసఁగ సామ్రాజ్యమునకుఁ
బట్టభద్రునిఁ జేసి సంప్రీతమముఁ గనిరి.—

ఔర! యా వైభవం బేమి? యా విచిత్ర
మేమి తెల్పుదు? నా భాగ్య మేమొ కాని,
రతిని మించెడు సౌందర్యవతి యొకర్తె
మురిపెములఁ జూపు ముద్దుల మోహనాంగి
చిఱునగవు మోమువమ్మని జిలుకు గుండ
వచ్చి నా చెంతఁ గూర్చుండి మచ్చికమెయి
ముచ్చటించుచు విడియంబు లిచ్చుచుండఁ
దనదు వాల్గంటి చూపులఁ దనుపుచుండ
మించు సౌఖ్యాంబునిధిని దేలించుచుండ
సేవకావలి పదసేవ సేయుచుండ,
స్వర్గవైభవ మందిన సరణి తోఁచె
నదియ నా కమరావతి యగుచుఁ దోఁచె.

నద్దియే నామోక్షపదవి [illegible] యనఁ దోఁచె.—

[illegible] మించి [illegible] లేదు!

[illegible]
[illegible] హృద్యములు [illegible]
నింక [illegible] సద్గుణ[illegible]
రత్నసింహాసనమున నారోహణంబు
నధివసించి [illegible] జనముల [illegible]
మేలుఁ గూర్చుము [illegible]
గాల [illegible] గడని [illegible]
బాహుశక్తి [illegible] నంబు [illegible]
నంతకంటకు నాయువు [illegible]గిపోయె
కేక మింటి [illegible] తెంపు [illegible]
కాల ముగుసరితై నేను నేలఁ బడుటఁ
[illegible] యెందుకు తెల్ల నా గుట్టు [illegible]
[illegible] ముల్లెలను [illegible]
[illegible]
కన్నులను విచ్చి [illegible]
[illegible]

ఏది [illegible] సౌభాగ్యగుము గాని
యేది [illegible] సామ్రాజ్యగౌరవము గాని
యొక్క క్షణ మైన నేను [illegible] యుండుటఁ గాని
పడక [illegible] యుగపడఁ గాని
దేహబద్ధము నాయందుఁ దోఁచఁ గాని
[illegible] నిద్రింపు సుఖము
పరమగురువుల [illegible] సుఖము
నెచ్చెలుల జూచి గాంచిన నిత్యసుఖము
[illegible] గనిన సుఖము
వాలు[illegible] సుఖము
పర్వతాగ్రములందుఁ గన్పడిన సుఖము
నేను దాఁగిన [illegible]లోని సుఖము
నేను గ్రోలిన యమృత[illegible]లోని సుఖము
చాల మదియించినట్టి [illegible] సుఖము
[illegible] కాంతి సుఖము
మేను పులకించు సుమనసులలోని సుఖము
[illegible]! స్వప్న[illegible] - [illegible] - సుఖము
[illegible] యోయి సుఖము
అమలఁ గనుఁగొని [illegible] లేదాయె సుఖము
చేయునది లేక [illegible] సుఖము
అంత [illegible]? కటా! [illegible] సుఖము
కాన ‘నీ స్వప్నలోకము’ లోని సుఖము
కాదు శాశ్వత మిది బూటకంపు సుఖము.

ఆంధ్రదేశప్రశంస

గాడె శ్రీజగన్నాథస్వామి గారు

శ్రీమాహేంద్రనగప్రయాగసుహిమ
చ్ఛేషాద్రిమధ్యక్షితిం
కృష్ణాగౌతమపుత్రికాముఖనదీ
తీర్థప్రపూతావనీమ్
రంభామాతృకురాదిశోభితవనాం
నానామణిభ్రాజితాం
వందే సస్యవతీం వరాంధ్రజననీం
శ్రీభారతోర్వీసుతామ్. 1

ఉ. ఆనఁ గళింగ గోదవరి
యాంతరమై యొక పేరు లేక యా
ఖ్యానపు శాతకర్ణుల స
మాశ్రితదృష్టి సమాఖ్యఁ దాల్చి యా
పైఁ గొంతకాల మ్రసిద్ధ మగు
పల్లవ రాజమహేంద్ర కాకతీ
యానృపులు పంపఁ బెంపెసఁగు
నాంధ్రము నేఁ డెటులయ్యెఁ జూడ నే? 2


సీ. ఖిల్జీ సుల్తానుని నాఁగి గెల్చి మార్చిన మేటి
శాలివాహనుఁ డెక్క నాగినాఁడొ?
గోల్కొండనగరనృపాలుర నెట్టిన
విష్ణువర్ధనుఁ డేఁడి వెడలినాఁడొ?
ఢిల్లి సుల్తానుని గొని దోర్చ్య
మౌనిగ ప్రభు వేష నోడిగినాఁడొ?
గజపతిహాయను గర్వంబుఁ దూల్చిన
యాంధ్రభోగిని డేడ కరిగినాఁడొ?
తెలుగుతీఁ బోవ మన భూమిపాలు రోలిఁ
బన్ను పుర రాష్ట్రమునఁ గొంత యస్థిరాము
రాజ్యమునఁ గొంత చేరె యాంధ్రమహా నేఁడు
తెలుఁగుపడి బెదురుచుఁ గూరుఁ గొంతవలకు. 3


ఉ. నేఁటి భరణ జనసంఖ్య మూఁడవది యై
వైశాల్యసంపత్తి సం
భారతభూస్థలంబునను నాల్గవది యై
వర్తించు నాంధ్రంబు దా
స్వాతంత్ర్యంబు నొందు టెప్పుడు! సారెల్
ప్రత్యేక రాష్ట్రంబుగాఁ
బరిపాటిన్ విభజింపఁబడ్డ యదియెట్
వర్ధిల్లఁగాఁ నేర్చునే? 4

సీ. సంఘసంస్కారంబు సల్పంగ సమకట్టు
రాజ్మందిరపురసంరంభమునను
జాతీయవిద్యాని కేతనంబును నిల్పు
బృందావనపురవిజృంభణమున
ద్రవిడాంధ్రవిభజనార్థము పనిఁబూను గుం
టూరి సదుద్యమాటోపమునను
గ్రంథాలయమ్ములఁ గల్గు లాభము చాటు
బెజవాడసముచితప్రేరణమున
సకలజనులందు నూతనోత్సాహశక్తి
యంకురించె గావున మన యాంధ్రసీమ
యభ్యుదయ మంది నిస్సంశయముగఁ బ్రబలుఁ
బాడిపంటలుఁ దక్కు సంపదలుఁ గల్గి.

సీ. కొప్రమాజు లక్ష్మణాఖ్యుఁడు వీరభద్రుండు
నీ పల్లకిని బట్టి నెమ్మి నడువ,
పీఠికాపురిరాజు వేంకటగిరిరాజు
వింజామరమ్ములు వేడ్క వీవ,
తిరుపతివేంకటేశ్వర రామకృష్ణాది
కవులు నీ మహిమంబు గణుతిసేయ,
కృష్ణాంధ్రపత్రికాధీశ్వర ప్రముఖులు
కర్పూరహారతుల్ కాన్క లొసఁగ,
ఏ౦టి వైభవ మొక్కింతి గాంచి వింకఁ
దిరుగవమ్మ దిగ్విధులు తేజ మెసఁగ;
నిన్ను భగవంతుఁ డేలెడి నిశ్చయంబు
సాంధ్రవైభవసమువేత! యాంధ్రమాత!

సీ. మల్లవిద్యలు నేర్చి బల్లిదు లగు కోడె
రామమూర్తియు బుల్సు రామయోగి,
హరికథల్ పచరించి చిరకీర్తి గన్న నా
రాయణదాసు బాలాజిదాసు,
సంగీతవిద్యావిశారదుల్ సంగమె
శమ శాస్త్రి యల వీణ రమణమూర్తి,
ఉభయసాహిత్యధుర్యు లగు వేంకటరాయ
శాస్త్రి ముఖంబ యాచార్యమాళి
ఇట్టి ప్రఖ్యాతసుతులఁ గన్నట్టి నిన్ను
చెన్న రాష్ట్రంబునను జేరి చెనఁగ నేల?
వంగదేశంబువలె స్వయంవ్యక్తి గల్గి
యవని వర్ధిల్లవమ్మ యో యాంధ్రమాత


ఇంగ్లండు & వేల్సు
ఉత్తర సముద్రము
ఐరిష్ సముద్రము
ఇంగ్లీష్ ఛానల్
ఫ్రాన్సు
యార్క్
డర్బీ
లింకన్
N GOPAUL


స్కాట్లండ్
అట్లాంటిక్. మ. స.
ఆర్క్నిదీవులు
అట్లాన్ టిక్
మహాసముద్రము
ఉత్తర సముద్రము
ఇంగ్లాండు
ఎడింబరో
N. GOPAUL & CO.

ఆద్య భారతీయ స్వపరిపాలనము

వడ్లమాని వేంకటసుబ్బరావు గారు, బి. ఏ.

రాజ్యాంగవిషయవ్యాసంగ మాసేతుశీతనగ మాధునిక భారతీయుని హృదయంబున నంటియు, తద్విగ్రహానాకుతూహల ప్రతిహతంబుగ కొన్ని వత్సరంబులనుండి కొనసాగుచుంటయు మన కెల్లరకు నాహ్లాదకరవిషయంబే కదా! అందు ప్రభుత్వోద్యోగులలో కొందఱకు హైందవులు స్వరాజ్యానర్హు లనియు ఆదినుండియు నితరుల పరిపాలనయే హైందవుల కుండె ననియు నుచితాశయము లుండుట యెంతో విషాదకరం బయినను, యథార్థ మని మన మనుకొన్న విషయమే యగును. కాని, యథార్థ చింతన మొకింత యొనర్చిన నీ యూహ నిరాధారం బగుట స్పష్ట మగును. భారతదేశచరిత్రంబు నొక్కింత నిష్పక్షపాతబుద్ధితో నవలోకించిన ప్రతిపాఠకునకు ప్రస్తుత మనర్హులుగా భావింపఁబడు నీ భారతీయులు పూర్వము కొంతకాలరాష్ట్ర పరిపాలనా కుశలులును అఖండ కృత్యానన్యరాజకీయ స్వపరిపాలనా సమర్థులు నయి యశేష శేముషీ విరాజితులుగ నుండి రనుట నిస్సంశయంబుగఁ జూడనగును. ఈ వచనంబులయందలి ప్రతిపదంబును సార్థకమయి యథార్థముగా నుండునని వ్రాసిన, కొందఱకు ఇది పరిహాసముగఁ దోఁచినఁ దోఁచును గాని, ఇయ్యదియే సత్యము.

మహమ్మదీయ యాగమనంబునకుం బూర్వము భారతీయులు స్వరాజ్యపరిపాలన మనన్యసామాన్యంబుగ సాగించి రనుట నటుండనిచ్చి, తదనంతర భారతీయ చరిత్రంబునే గాంచిన, పై వచనంబులు విపరీతార్థములుగఁ దోఁపకుండునె? ఈ భాగంబు మనకు సామాన్యలభ్యంబు లగు విషయంబుల చరిత్ర యనుట కేవలము సాహసము. అయ్యది భారతీయ చరిత్రంబు గాదు. మహమ్మదీయ నాయకుల జీవచరిత్ర, తురుష్క విజయయాత్ర, మొగలాయీల విచిత్రకృత్యకథనము అనిన సరిపోవు నగును గాని, భారతీయసాంఘికాదివిషయంబుల నామంతయు నుచ్చరింపని యీ భాగమును మన చరిత్ర యనుట హాస్యాస్పదము గాదా? అట్టి వ్యర్థచరిత్రలం జదివి, భారతీయ చరిత్రపఠన మొనర్చితి మని దురూహ నందియున్న మన కీ వాక్యంబులు చిత్రములుగాఁ గానవచ్చు ననుటకు సంశయం బుండదు. ఆ మహమ్మదీయుల పరిపాలనమున పట్టణము లెల్ల తురుష్క రాజప్రతినిధుల యధికారంబున నుండి, సర్వరాజ్యతంత్రంబులును వారల యధీనంబు లయి యుండుటచే, భారతీయ విషయంబు తిరోధాన మందుట వాస్తవమే. కాని, గ్రామంబుల చరిత్ర నవలోకించిన నెంతయో వ్యత్యాసము గాంచ నగును. వలయునప్పుడు డెల్లి ధనము నందుకొనిపోవుట యందు తప్ప, ఇతరవిషయంబులలో తురుష్క సంపర్కము గ్రామముల నంట లేదు; గ్రామస్థుల జీవితంబు లాగరితియు మార్పు లేకయే యుండెను. గుజ్జీవంశము పోయి గోరీవంశము వచ్చినను, నొకరియొకటి పోయి నరియొకటి వచ్చినను, గ్రామములందలి సర్వవ్యవహారములును యథాపూర్వపు రీతినే జరుగుచుండుటచే గ్రామములలో, పట్టణంబుల వలెఁ గాక, మార్పులు లేకుండెను. యథావిధిగ పంచాయితీలు ధర్మసంస్థాపన మహాకార్యంబును కొనసాగించుచుండెను. తురుష్క నిరంకుశప్రభుత్వ మంతయు పట్టణంబులనే యాశ్రయించెను గాని, పల్లెల నంటకుండెను. కావున మహమ్మదీయు లెంత నిరంకుశ ప్రభుత్వకాము లయినను, వా రెంత హైందవ ద్వేషులుగా తోఁచినను, ఆద్యభారతీయస్వపరిపాలనావిశేషము నాఁ బరఁగు నీ పంచాయితీవిధానము వారి దుండగముల కెడవిగాయక, స్థిరముగ నిలిచి యుండెను. ఆద్యస్థితికి హస్తిమశకాంతరంబుగ మారినను, పంచాయితీపరిపాలనము తురుష్కరాజ్యప్రాబల్యముచే రూపుమాయ లేదు. మహమ్మదీయులు నట్టి ఘోరకృత్యమున కొడిగట్టకుండుటచే మనకు సంస్తవనీయులే యనవలయును గదా!

ఇంక నట్టి పెట్టిదంపు బాధల నంగియు నిలిచియున్న స్థానిక స్వపరిపాలనావిభవంబు నీ భారతభూమియందు నిర్మూలముగఁ జేయఁ జాలిన దెయ్యదియో తర్కింపఁబూనితిమేని, హీనంగాఁ గడగళ్ళ లాభప్రద మగు మన యాంగ్లపరిపాలనవిధానమే యని ధారాళముగఁ జెప్ప నొప్పును. ప్రకృతి మీ భారతభూమి నలంకరించియున్న న్యాయస్థానములును అవసరానవసరముల నరయక సర్వవిషయంబుల జోక్యము కలుగఁజేసికొను రాష్ట్రీయోద్యోగుల నిర్మాణమును భారతీయస్థానికస్వపరిపాలనకుఁ బరమశత్రుస్వరూపము లైనవి; అనాదిమూలకమై దుర్భర మహమ్మదీయాతంకముల నుల్లంఘించి నిలిచియున్న స్వపరిపాలనవిధానము నహోగంటఁ జేయుచు నామమాత్రావశేషముగ నొనర్చుచున్నవి. ఈ యూహనే నిష్పక్షపాతమనస్కుఁడయి ఆర్. సాచ్, ఇలియట్ అను నాంగ్ల మహనీయుఁ డొకసారి యుద్ఘాటించెను:

"పూర్వకాలంబున జనులనుండి కప్పంబుల నందికొనుచు ఇతర పాలకులతో నిచ్ఛానుసారంబుగ యుద్ధముల నెఱపుచుండు ప్రభువులు దేశమును పాలించుచుండినను, గ్రామాంతరపాలనము మాత్రము జనసమితిచేతనే నిర్వహింపఁబడుచుండెను. ప్రజాసమూహముతో సమయానుసరణంబుగ నాయా గ్రామములకు వలయు వ్యవహారంబుల సరిచూచుకొనుచుండెను. * * * అట్టి ప్రజా సంఘముల స్వాతంత్ర్య మంతయు మన యాంగ్లేయప్రభుత్వమువారు నిరంకుశముగ హరించి, హైందవ స్వపరిపాలనాశక్తిని నాశనము [illegible]

రించిరి. "గ్రామసముదాయ" అను గ్రంథమున మెయిన్ దొరగారు చెప్పినయట్లు, పశ్చిమ (ప్రకృతిపురోగమనమువారివలన) హిందువులు కొంతలాభము లేకున్న, వారు నష్టములఁ గాని కొన్నింటి నంగుచున్నారు. ఇట్టి స్వాతంత్ర్యము నశించుటకు దీనివలననే గాదా మాన వులయందు దయగల్గి యనుభవింపఁగల గ్రామస్వాతంత్ర్యము నాశన మొనరించుట యాంగ్ల పాలకుల కుద్దేశము గాదు. మన యాంగ్లప్రభుత్వము హైందవుల స్వాతంత్ర్యమును నిర్మూలన మొనర్చెను."

నివృత్తిపొందినకమిషనరగు నీ వాక్యములను బట్టి చూడ, హైందవ స్థానికస్వపరిపాలనావినాశనమునకు, పరమ స్మృతీయపాలన మన్న నాంగ్లప్రభుత్వమే ముఖ్యకారణం బని చెప్పవలయును గదా! అట్టి యీ లోపంబును దీర్చుటకై కాఁబోలు, ఆంగ్లప్రభుత్వమువారు రటునటు ప్రాచీనముల స్థానిక పాలనాసంఘములను నెల కొల్పిరి. కాని, అపేక్షణీయం బగు ఫలములు గానరావు. కారణం బన్వేషింప దవ్వుగఁ బోనక్కఱ లేదు. ప్రస్తుత మీ పాలనాసంఘం బులయందు నధికారుల యొక్క మితిమీఱిన యజమానత్వముండుటం జేసి ఇవ్వని ప్రజల యాత్మాభిమానమును స్వీయపరిపాలనమును స్థాపింప వలసిన విషయంబులుగా నెన్నఁబడకున్నవి. ఇట్టి సంఘంబుల నుండఁ దగిన విశ్వాసము ప్రజల కాదిర్భవింప లేదు. నామాంతరమున వెలయుచున్న ప్రభుత్వశాఖ లని భ్రాంతి గలిగి ప్రజలు వీని నామోదింప కున్నారు. లేకున్న, నెలకొల్పఁబడి పెద్దకాలం బయినను వీనియం దనుసమ్మేళన మావశ్యకముగఁ బ్రజలకుఁ గలుగకుండు టెట్టిది? స్వపరిపాలనయందు జనుల కుండఁదగు ప్రేమము వీనియందుఁ గలుగక, ఇవి నియమము నాపాదించుటచే, ప్రాచీన స్వపరిపాలనా విషయముల వలె లాభదాయకంబులు గాక వ్యర్థము లగుచున్న వని నుడువవలసి వచ్చెను.

అక్కాలంబున నీ స్వపరిపాలనాధికారయంత్ర మెట్లుండెనో తెలియవలయు నన్న, మనకుం గల ముఖ్యాధారములు రెండు: i పురాణములు, ii సంహితలు. ఇందుఁ బురాణములలో యథార్థవిషయంబులటునటు నుండినను కవితావర్ణనలే ప్రధానముగాఁ జూడఁబడును గాన, కవీశ్వరుల యూహావిశేషంబులనుండి వాస్తవం బేదియో తెలిసికొనుట దుర్ఘటమగును. సంహితలన్ననో, అటు గాక, ఆయా కాలంబుల పాలకులకుఁ గోడ్పడ నవతరించిన వగుటచే, మనకు ప్రబలాధారంబు లయి యవివాద్యములుగా నుండును. అట్టి సంహితలను పరిశీలించి శ్రీయుత రాయబహదూర్ పండిత రాజేంద్రచంద్రశాస్త్రి, ఎమ్. ఏ., గారొకానొక వ్యాసమున నిట్లు వ్రాసిరి:—

అన్ని స్మృతులలోను 'సంవిత్ వ్యతిక్రమము' (ఒప్పుదల నతిక్రమించుట) ను గూర్చి వ్యవహారాధ్యాయమను నొక గ్రంథ విభాగ మున్నయది. అందు సంవిత్తు (ఒప్పుదల) ద్వివిధముగా నేర్పఱుపఁబడియున్నది: 1 రాజకృతసంవిత్తు, 2 సమూహకృతసంవిత్తు. రాజుచే నెన్నుకొనఁబడిన విద్వాంససమూహము రాజకృత సముదాయ మనఁబడును. అట్టి విద్వాంససమూహమునకు కర్తవ్య మగు విధిక్రమమునకే రాజకృతసంవిత్తు అను నామ మిడిరి. ఈ విద్వత్సమూహము నెన్నుకొనినప్పుడు 'స్వధర్మపాల్యతాం' (అనఁగా 'మీ మతవిధుల నిర్వర్తింపుఁడు.') అని యుచ్చరింపఁబడినను, ఈ రాజకృత సముదాయము సమయానుసరణముగ రాజకీయాధిపతులచే నగు విషయంబులను సయితము నిర్వర్తించుచుండెడిది. * * * ఆరీతి నీ రాజకృత సముదాయము పశువుల బీళ్లను జలాధారములను దేవాలయములను సమయానుసరణంబుగ సంరక్షించుచుండెడిది. ఈ సముదాయమున కొక్కని నెన్నుకొనుటకుఁ గాని అపదవినుండి యొక్కని తొలగించుటకుఁ గాని ప్రజల కావంతయు నధికారము లేకుండెను.

ఇఁక, బృహస్పతి యాజ్ఞవల్క్యుల ననుసరించి చూడ,

శ్లో॥ గ్రామశ్రేణిగణానాంచ
సంకేతః సమయక్రియా
బాధాకాలేతు సాకార్యా
ధర్మకార్యే తథైవచ.

శ్లో॥ బాధచోరభయే బాధాః
సర్వసాధారణ స్మృతాః
తత్రోపశమనం కార్యం
సర్వం నైకేన కేనచిత్.

ఆపన్నిలయములందును జనసామాన్యోపయుక్తము లగు కార్యములఁ జేయుటకును గ్రామమునందలి ప్రజలు సముదాయములుగ నేర్పడి కర్తవ్యముల నిర్వర్తించు వాడుకయుం గలదు. ఇట్టివానికి ప్రజాసముదాయము లను నామంబు వ్యవహరింపఁబడును. ఈ సముదాయములు నిర్వర్తింప నొప్పుదలవడిన విధు లెవ్వి యన, గ్రామసభలు సూఁతులు పానీయశాలాశయములు దేవాలయములు చెఱువులు తోఁటలు బాగుచేయించుట, అనాథసంస్కరణ మొనర్చుట, మతకర్మములం దోడుపడుట, క్షామసమయంబులం బ్రజలకు సాయము సేయుట లోనగునవి. ఈ సమూహము పై నుదాహరింపఁబడిన విధులను నిర్వర్తింప లిఖితరూపమున నొప్పుకొందురు. ఇదియే సమూహకృతసంవిత్తు. ఈ సమూహమునుండియే కార్యచింతకు లను పేరఁ గొందఱ నెన్నుకొనఁబడుటయుఁ గాననగును. ఈకార్యచింతకుల సంఖ్య రెంటినుండి యైదువఱకును గన్పట్టుచున్నది.

శ్లో॥ ద్వౌత్రయఃపంచవా కార్యాః
సమూహహితవాదినః
కర్తవ్యం వచనం తేషాం
గ్రామశ్రేణిగణాదిభిః.—బృహస్పతి.

అక్కాలంబున స్వల్పవిస్తీర్ణత నుండు గ్రామపరిపాలక సంఖ్య సరియగు ననియే యూహింపఁ దగును; అంతవు విశేషింపఁ బట్టణంబుల రాజకృతసమూహము వీరలకుం దోడగుటచే, వారి నిర్వహణ మన్నిగతుల సంపూర్ణముగ నుండు ననుటకు సంశయము.

ఇంక నీ కార్యచింతకులలో నెవ్వఁడయిన నక్రమప్రవర్తకుఁడుగా తోఁచినవాని కపరాధమును విధించుట, వానిని పదవినుండి తొలఁగించుట, ఇంకను ఘోరదోష ముండిన గ్రామమునకు వెలి యొనర్చుట, లోనుగాఁ గల శిక్షల నొసంగు నధికారము ప్రజలకే యుండెను. ఇట్టివి సంభవించినపు డెల్ల ఆ విషయమును పాలకున కెఱింగింప, అతఁడు దాని నంగీకరించుచుండెను. ఈ విషయమున కాత్యాయనుఁడు:

శ్లో. సాహసీ భేదకారీ చ
గణద్రవ్యవినాశకః
ఉచ్ఛేద్యాః సర్వ ఏవై తే
విఖ్యాప్యైవ నృపే భృగుః.

అనఁగా, భృగువు చెప్పినట్టు లీ ముఖ్యులలో పెద్ద ద్రోహము చేసినవాఁడును, గణద్రవ్యమును పాడుచేసినవాఁడును, సమూహములో సంతతకలహములను పుట్టించువాఁడును పదవినుండి తొలఁగింపఁబడవలయును. ఈ విషయము రాజున కెఱుక చేయవలయును.

శ్లో. పూగశ్రేణిగణాధ్యక్షాః
పురదుర్గనివాసినః
వాగ్ధిగ్దండపరిత్యాగం
ప్రకుర్యుః పాపకారిణాం
తైః కృతం యత్ స్వధర్మేణ
నిగ్రహానుగ్రహం నృణాం
తద్రాజ్ఞాప్యనుమంతవ్యం
నిసృష్టార్థా హి తే స్మృతాః.—బృహస్పతి.

అనఁగా, పూగ (వర్తకసంఘము) శ్రేణి (వ్యవహారసంఘము) గణ (ఇతరసంఘము)—వీని యధ్యక్షు లపరాధుల మందలించుట నిందించుట వెలివేయుట పురమునుండి వెడలఁగొట్టుట లోనుగాఁ గల శిక్షల విధించి, ఆ వృత్తాంతమును రాజునకు దెలియఁజేయవలయు ననియు, రా జద్దాని నంగీకరింపవలె ననియు తేట యగును.

ఇంకను నొకచోట బృహస్పతి

శ్లో. ముఖ్యైస్సహ సమూహానాం
విసంవాదో యదా భవేత్
తదా విచారయే ద్రాజా
స్వధర్మే స్థాపయేచ్చ తాన్.

అనఁగా, ముఖ్యులకును సమూహమునకును శిక్షావిధానమున విరోధాభిప్రాయ ముండినప్పుడు రాజు సంబంధమును కలుగఁజేసికొని యథారీతిని ధర్మము నడపవలయు నని తెలియఁజేయుచున్నాఁడు.

వీరమిత్రోదయమునందును సారముగ, "పూర్వోక్తకాత్యాయనవచనేన సమూహస్యైవ ముఖ్యదండనే ఽధికారస్య ప్రతిపాదితత్వాత్."

అనఁగా, ముఖ్యులు దోషయుక్తు లగునప్పుడు సమూహమువారికి వారిని శిక్షించు నధికారము గల [illegible]

పై విషయంబులంబట్టి చూడ, (గ్రామములను స్థానములలో) ఈ పురపాలకసంఘములు పురాతనకాలంబున విశేషాధికారము కలిగి, ఇప్పటి పురములందలి పాలకసంఘములకన్నఁ గొన్ని విషయములలో కష్టతరమును విపులతరమును నగు పనుల నిర్వర్తించుచుండె ననుట నిర్వివాదాంశము. ఇంకను వానివాని స్థానములలో నీ సంఘములకు సివిలు క్రిమినలు (ధన దోష) విషయములలోఁ గూడ విశేషముగ నధికార ముండెడిది; సంఘముఖ్యులను సమయము దప్రవర్తనకుఁ గాను పురము వెడలఁగొట్టఁబాలుసంగటి స్వాతంత్ర్య ముండె నని స్పష్ట మగుచున్నది. ఈ ప్రజాభిప్రాయములను నరపతి గూడ సంగీకరింపవలసెడి దనుటయు తేటయగుచున్నది. ఆహాహా! మన భారతీయ పురాతన పురపాలనా విధాన మెంత ఘన మగు విషయమో గాంచినారలు గదా! ఇట్టి విధానమునకు సమర్థు లయియున్న భారతీయులు స్వపరిపాలన కనర్హు లనుటకన్న నింకను మహత్తర మగు నింద నెద్దాని నూహింపఁగలమో యోచనచేయుఁడు. ఏవి యెన్ని విధముల నుండినయెడల గ్రామాదులకు శ్రేయోదాయక మగునో అన్ని విషయములను దురాగ్రహమింపం గాంచి, అంతలకుం దగిన యేర్పాటులు చేసుకొనిన హిందువులఁట, స్వపరిపాలనభాగ్యమున కనర్హులఁట! బాపురే సిద్ధీ! నిక్కముగ నక్కాఱింపవలసివచ్చిన, ప్రస్తుతపాలకులచే ననుభవ్యులుగా నెన్నఁబడుచున్న మనవారలును మన భూమియు నాధునిక ప్రభుత్వమున కనుసరణీయంబులు నత్యంత లాభకరంబులు నగు నాదర్శముల నొసంగుచున్న స్పష్టము. అట్టి మహాదాశయముల ననుసరించుటయే యాంగ్లప్రభుత్వమునకు మేలు గాని, ఏకారణ యకారణ హిందూవిశేషమునిమను నిరసించుట యేమి న్యాయ మగును?

ఇప్పటికి రెండువేల రెండునూర్ల సంవత్సరంబులకు పూర్వము చంద్రగుప్తుని కాలంబునను గూడ నీ స్వపరిపాలన మత్యుచ్ఛదశయం దుండె ననుటకు విదేశీయుఁ డగు మహాస్తానికునిచే వ్రాయఁబడి, అనేక చరిత్రకారులచే యథార్థముగ నెన్నఁబడుచున్న వాక్యంబులే సాక్షిభూతములుగా నున్నవి. ఆ మహనీయుని వచనంబులు: "పాలనకార్యనిర్వాహ లారు పంచాయితీలుగా నేర్పడియుండిరి. అందు మొదటి పంచాయితీవారు పారిశ్రామిక విద్యలను గూర్చియు వాని నున్నతికిం దెచ్చు విధానములను గూర్చియు పాటుపడుచుండెడివారు. రెండవ పంచాయితీవా రన్ననో, విదేశీయుల నాదరించుట వారలకుం దగు సాహాయ్య మొనరించుట వారు తమ దేశంబుల కేఁగు వేళ తోడఁ గొంత దవ్వరిగి సాగనంపుట ఒకవేళ విదేశీయుఁ డెవఁడేని యిచ్చట మరణించినచో వాని ధనమును వాని వారి కందఁజేయుట లోనుగాఁ గల పరోపకారవిషయంబులలో శ్రద్ధపుచ్చుకొనుచు భారతభూమికి గౌరవంబు నొడఁగూర్చుచుండెడివారు. మూఁడవ పంచాయితీవారు దేశమందలి యెల్లజనుల జనన మరణముల లెక్కలను చూచుచుండెడివారు. [illegible]
[illegible]

గుజరాతు [illegible] దేశము లెట్లు వృద్ధియందు చుండుచున్నవో ఆ విష యము [illegible] పలు కన్నవేళల నెలుకొనియుండుటకై యుప యుక్తము [illegible]. నాలుగవ పంచాయితీవారు వర్తకవిషయ ములను శ్రద్ధగా [illegible] చుచు, ఏయే వస్తువుల నెట్లు లెట్టు ల[illegible] కలయునో [illegible] ఎక్కడెక్కడనుండి యేయే నౌకలు సందువలయునో [illegible], వర్తకుల కన్యాయము [illegible] పెట్టక దను మాటను [illegible] వేయుచుండెడువారు. ఐదవ పంచాయితీవారు లన్న, దేశీయ [illegible] వస్తువుల [illegible] నుపయోగించుచు వానికిం దగిన ఫలం [illegible] వ్యాపారమునకు [illegible] చుండెడువారు. ఆఱవ [illegible] వారు దేశంబున విక్రీతంబులగు వస్తువులపై పన్నులను [illegible] కప్పంబుగా [illegible] గొనుచుండెడువారు. ఈ గతి నీ పంచాయితీ లన్నియు వేర్వేఱు అయినా కార్యంబులఁ బూనుచున్నను, అందఱుం [illegible] చేయవలసిన కార్యములు కొన్ని కలవు. అందు గ్రామసభ [illegible] స్థితి [illegible], [illegible] తారతమ్యంబు లెక్కుడుగ లేకుం [illegible], [illegible] స్థలములను దేవాలయములను [illegible] ప్రధానములుగా [illegible]."

[illegible] వెల [illegible] పూర్వము గూడ స్వపరి పాలన [illegible] యుండెనో స్పష్ట [illegible] ము [illegible] స్వ [illegible] యుంబల [illegible] గాక యున్యదేశ [illegible] సంగాముల [illegible] స్థాపించిన [illegible] [illegible] నొందిన [illegible] యుండుట [illegible] ! [illegible] లెక్కల [illegible] [illegible] కాలమున భారతీయుల [illegible] వేనోళ్ల [illegible], యన్యుల [illegible] యుంచినైన? [illegible] 2200 సంవ త్సరముల [illegible] నిట్టి [illegible] మొక్కటి [illegible] స్తంభీభూతు [illegible] [illegible] సంఘటి [illegible] పూర్వము, [illegible] నన్ను [illegible] విషయంబుల [illegible] ఈ [illegible] [illegible] ! [illegible] ప్రముఖ [illegible] 400 సంవత్స [illegible]. [illegible]! ఇట్టి [illegible] 2200 సంవత్సరముల [illegible] కలుగు [illegible]! [illegible]!

[illegible] ముగా [illegible] యైనను, [illegible] ఉజ్జయిని [illegible] పట్టణములందుఁ గూడ నిట్టివియే నెలకొల్పఁబడియుండెనని యను కొనుటయే సమంజసము. ఈ స్వపరిపాలన వ్యాపారము విధ్వం సము చేయఁబడు నంతవఱకు (అనఁగా క్రీ. ఖ. 180 వఱకును) నిరా ఘాటముగాఁ గొనసాగియుండెనను నటకు చరిత్రమే యాధారముగా నున్నది.

ఇంక [illegible] తర్వాత [illegible] యనంతరము గూడ భారతీయ స్వపరిపాలనము [illegible] రీతి నీ హిందూదేశము నలంకరించె ననుటకు దక్షిణహిందూదేశ సంపలి పల్లవచోళవంశ రాజుల చరిత్రంబులు గానవచ్చుచున్నవి.

వీరి [illegible] లంబున రాష్ట్ర [illegible] మండలములు కోట్టములు నాడులుగా పాలనసౌలభ్యమునకు విభజింపఁబడి యుండెను. ఇందు కొన్ని గ్రామములును గ్రామ సమూహంబులును పట్టణంబులు కొన్నియుఁ గలసి నాడు లను నామంబున వ్యవహరింపఁబడు చుండెను. ఆ కాలంబున దేశక్రి [illegible] పాలనకొఱకు [illegible] సభ నిర్మింపఁబడి యుండె [illegible] శాసనములంబట్టి యు తెలియనగును. ఈ సభల [illegible] ఇప్పటికి వేయి సంవత్సరములకు పూర్వము వ్రాయఁబడి, చెంగల్పట్టు జిల్లాలోని యుత్తర మల్లూరునందును కృష్ణాజిల్లాలోని [illegible] గ్రామమునందును గానఁగు శాసనములు జ్ఞాపకములుగా నున్నవి. ఈ శాసనములఁ బట్టి చూడఁ [illegible] కార్యనిర్వహణ సౌకర్యమునకుఁగాను కొన్ని సంఘములు [illegible]. అందు నాలుగు [illegible] ప్రముఖ [illegible] ముండుటయు స్పష్టముగఁ గానఁగును. ఈ [illegible] యథా [illegible] I [illegible] మీఁదను, II [illegible] మీఁదను, III [illegible] మీఁదను, IV న్యాయముపైని [illegible] జరుగుచున్నది. ఈ సంఘములు ప్రతిసంవత్సరము [illegible] చుండెను. ఇప్పటికి 1000 సంవత్సరములకు పూర్వము వ్రాయఁబడిన శాసనము [illegible] కాలంబున [illegible] [illegible] విషయముల నిర్మించుటకుఁ గావలసిన భూము లను [illegible] సంఘములకుఁ గలిగి యుండుటను తెలుపుచున్నది. ఇంతే కాక, [illegible] సంఘములు [illegible] సూచింపఁ బడియున్నవి. అందు [illegible] సువర్ణ [illegible] దేశమందు [illegible] నాణెముల [illegible] ప్రస్తుత టంకశాలాదు [illegible] చూచుచుండె నని రాయ బహద్దూర్ వి. వెంకయ్యగారు యూహించిరి. ఇయ్యది సరి యనఁదగు. ఏల యనిన, ఆ కాలంబున మన భారతీయదేశంబులలో వెండినాణెము లుండకుండెను. పంచవారవారీయ [illegible] సంఘము [illegible] యెల్ల సంఘముల [illegible] కార్యము [illegible] యుండెఁ గాఁబోలును.

తోలుపఁ [illegible] యుత్తరమల్లూరు శాసనమున నీ సంఘ ములకు ముఖ్యుల నెన్నుకొను విధానమంతయు విపులముగ వ్రాయఁ బడి యున్నది. ఆ శాసనంబులయందే ముఖ్యులుగా నెన్నుకొనుటకు

గల యర్హతానర్హతలు విర్చింపఁబడి యున్నవి. అంతేకాక, ఆన వారలకు కార్యనిర్వహణమందుఁ గల గౌరవమును వారి భాగముల పవిత్రతయు కూడ సూచింపఁబడియున్నవి.

ఆ యుత్తరమల్లూరు శాసనంబు ననుసరించి ప్రజ లెల్ల సంవత్సరంబున కొక్కసారి ముఖ్యుల నెన్నుకొనెదరు. ఇందు నిమిత్తము గ్రామమల్లూరు ముప్పది భాగములుగా విభజింపఁబడి యుండెను. ప్రతి విభాగంబునను ముఖ్యులుగా నెన్నుకొనఁబడుట కర్హతగల వారలను ప్రజ లేర్పఱచికొందురు. అట్టి వారలను కుటుంబ కర్హులుగా భావించి వారిలోనుండి సంఘముఖ్యుల నెన్నుకొనుచుందురు. నియమితవిస్తీర్ణము గల రాజభూమి గలవారలోను, స్వభూమిపై నిర్మించిన స్వగృహము గలవారలోను, మంత్రబ్రాహ్మణముల నేర్చి నేర్పఁగల శక్తి గలవారలోను, పై చెప్పిన భూవసతి లేకున్న నొక వేదము నొక భాష్యమును బాగుగ నేర్చినవారలోను, 35 నుండి 70 సంవత్సరముల లోపు వయసుండినవార లెల్ల కుటుంబముల కర్హులుగా భావింపఁబడుచుండెడివారు. ఇంకను, న్యాయమార్గంబున ధన మార్జించినవారును, స్వచ్ఛమగు మనస్సు గలవారును, గతించిన మూఁడు సంవత్సరములలో నొక్కసారియయిన నెన్నుకొనఁబడనివారును గూడ నీ చీటుల కర్హులుగా నెన్నఁబడుచుండిరి. ఇట్టివారల నామంబులు చీటులపై వ్రాయఁబడును. ఇట్టి చీటీయధికారము కర్హులు గానివా రెవ్వరో సూచించు ధయానహంబు [illegible]. ఒకసారి యెన్నుకొనఁబడి లెక్కలు సరిగా నీయనివారును, వారి చుట్టములలోఁ గొందఱును తిరిగి యెన్నుకొనఁబడరు. ఇంతే కాక, దుర్మార్గులును, పంచమహాపాతకములలో మొదటి నాలుఁగింటి నొనర్చినవారును, వారివారి రక్తబంధువులలో పైచెప్పిన యట్టి సంబంధములు గలవారును తిరిగి యెన్నుకొనఁబడుట కనర్హులుగా భావింపఁబడుచుండిరి.

ఈ గతిని చీటి కర్హతానర్హతలు నిరూపించిన యనంతరము ఆయా గ్రామభాగంబుల నివసించు నర్హుల పేర్లను చీటులపై వేర్వేఱుగ వ్రాసి ఆయాభాగపుఁ జీటుల నొక కట్టగాఁ గట్టి యొక కుండలో నుంచెదరు. ఇట్లు ముప్పది కట్టలను ముప్పది కుండలలో పెట్టియుంచిన యనంతరము ప్రజ లెల్ల సమావేశమయిన సభలో వాని నుంచెదరు. ఆ మహాసభకు గ్రామమునం దున్నవారందఱును తప్పక రావలయును. గ్రామపురోహితు లెల్ల నొక్కఁడయినఁ దప్పక సభ నలంకరించి యుండవలయును. అప్పు డున్న పురోహితులలో నెల్ల మిగుల వృద్ధుఁ డగు విప్రుఁడు పట్టికుండ నొకదానిని పట్టుకొని సభామధ్యంబున నిలిచి ప్రజాసమితి యంతయు చూచు నట్లు దానిని గనఁబఱుపవలెను. అంత నేమియు నెఱుఁగని యొక పసిబాలుఁ డీ ముప్పది కట్టలలో నొకదాని నాకర్షించి [illegible] చేయు, అప్పుడు వగ్గానియఁ బిలిచి చీటుల నా పట్టికకుండలో నందియుఁ జూచునట్లు పోసి బాగుగ నాడించి యా పసిబాలుని యొకటిఁ బెట్టును. ఆ బాలుఁ డా చీటులనుండి యొకదాని నెత్తి యియ్యఁ

[illegible] ఆ చీటిని వృద్ధపురోహితుఁ డందుకొని [illegible] సంగతి [illegible] పురోహితుఁడు [illegible] ఆ పేరు [illegible] ముఖ్యుల [illegible] సంఘము [illegible] ముప్పది మంది ముఖ్యు లెన్నుకొనఁబడుదురు.

ఈ ముప్పదిమంది [illegible] న్యాయ వార్షిక [illegible] లేర్పఱచి [illegible] నిర్వహించుచుండెను. [illegible] మిగిలిన సభ [illegible] వార్షిక [illegible] నియమింపఁబడుచుండె, [illegible] 12 మంది తోఁటలకును, 6 మంది చెఱువులకును [illegible] క్రమముగ [illegible] ప్రతి సంవత్సరము [illegible] కార్యములు [illegible] 360 దినములు [illegible] తిరిగి యెన్నుకొనఁబడు [illegible] దినము పని [illegible] ప్రజాసమితి [illegible] జీవింపుచుందురు. [illegible] ప్రజలకును [illegible] గింపఁబడెను. [illegible] ప్రభుత్వము [illegible]

[illegible] గ్రామ [illegible] సంస్థ [illegible] యిట్లు [illegible] సర్వాధికారము [illegible] ప్రజాసమితి [illegible] [illegible] శ్రేయోదాయకంబు [illegible] నిదర్శనము [illegible] క్షన్ (సంఘాధికారముగా నెన్నుకొనుట) లాటరీ (చీట్లు వేసి యెన్నుకొనుట) అను [illegible] మెఱుఁగుకు [illegible] కావున, ఈ [illegible] నేటి [illegible] క్రొత్తవిధానము [illegible] అంతే కాక, అర్హతానర్హతానిరూపణ [illegible] భారతీయుల [illegible] కార్యనిర్వహణ [illegible] గౌరవములు [illegible] ఎల్లప్పుడు [illegible] గ్రామ [illegible] (సంవత్సర [illegible]) ఒక్కసారి [illegible] ముఖ్యులను [illegible] 360 దినములు [illegible] సామాన్య [illegible] ఏ ముఖ్యుఁడును [illegible] ప్రజాసమితి [illegible] యుండునట్లు ప్రజ [illegible] పదవీచ్యుతి [illegible] భయంకరములుగా యుండెను. ఇట్టి సుగుణంబుల వెలయు

యుండిన పరిపాలనావిధాన మెంత శ్రేయోదాయకమును నిజగౌరవ ప్రాకటము నయి యెల్లర [illegible] నొక్క జేసి [illegible]నకే వివి[illegible] తెలిసికొనుట కష్టకార్యము కానేరదు.

పై [illegible] విధానము పురోహితులయొక్కయు వేదజ్ఞానము యొక్కయు ప్రముఖ్య [illegible] కైకొను దృష్టాంతంబు గాక మానదు. కాని, అంతమాత్రమునచే నక్కాలంబున పాలన మంతయు బ్రాహ్మణాధీనమయియే యుండెనని తలంచుట యసంగతంబు, ఏల యన, ఉత్తర[illegible] [illegible] అగ్రహార [illegible] నిట్టి బ్రాహ్మణ ప్రముఖ్య [illegible] మాయెను. [illegible] చోటుల నట్టి ప్రముఖత యుండనేరదు గదా!

ఇట్టి స్వపరిపాలనావిధానము, పెద్ద కాలంబు [illegible]యున్న యనంతరము మహమ్మదీయసంపర్కంబున కొంచెము చెదరియు సడలక నిలిచి, [illegible] యుండెను. [illegible] ఆంగ్లప్రభుత్వమువారు వచ్చిన దాదిగా ఈ [illegible] బాధ లనేకము లొక్క పెట్టున [illegible] [illegible] వీరల [illegible] ప్రస్తుతము నామమాత్రావ శేష[illegible] గ్రామములందు గానవచ్చుచున్న యీ పంచా యతీల [illegible] చేయుచున్నది. ఏ [illegible] వృద్ధినందియున్న భారతీయ స్వపరిపాల[illegible], [illegible] ఎంతరో [illegible] [illegible] నుండదు. సంగి [illegible] న్యాయస్థానము [illegible] [illegible] పంచాయతీ తీర్పులకు కిక్కురు మనక కట్టువడి యుండుట గాంచనగును. ఏల యందురా, మూడువేల సంవత్సరములనుండియు భారతీయుని పరిచయము నంది, భారతరుధిరమాంసములతో నైక్య మందియున్న యీ పంచాయతీ విధానము, నాలుగునాళ్లు పాలకులు కట్టిపెట్టినంతమాత్రమున దూర మగునా? భారతీయుల జీవనం బెల్ల స్వపరిపాలనావిషయము, వారి బుద్ధివినియోగ మెల్ల స్వపరిపాలనార్థమే. వారు పీల్చు వాయు వంతయు స్వపరిపాలనజ్ఞాన సంభరితమే. వారి మేన బ్రవ హించు రక్తమును స్వపరిపాలనాముఖ్యానుగతమే. అట్టివారలకు స్వపరిపాలన మన్న నూతన మెట్లగునో, దాని గౌరవ మేల సహజంబుగ గలుగదో, దాననే పుట్టి పెరిగియున్న భారతీయు లద్దాని కనర్హు లెట్టులో, బోధచేసికొనుట దుర్ఘట మగుచున్నది. అక్కటా! మూడువేల సంవత్సరంబులకు బూర్వమే శేముషీవిశే షంబునను స్వపరిపాలనావిధానంబునను లోకము నెల్ల నచ్చెరువున దేల్చివైచిన భారతీయులు నేటికి స్వపరిపాలన కనర్హు లయిరి! జనన మరణసంఖ్యల యావశ్యకత నంతట [illegible] బగు కాలం బున నయితము తెలిసికొనజాలిన భారతీయులు నేటికి పనికిరారైరి. వే యేల! స్వపరిపాలన విషయంబులం[illegible] [illegible] కనిపెట్ట బడుచున్న నూతనవిధానములకు [illegible] పురో[illegible] లయి యున్న భారతీయులు నేటికి నిర్గతికు లయిరి. ఇంతకన్నను చిత్రంబు లగు గూహ లే ముండునో యీశ్వరునకే యెఱుక. కాని, ఈ యూహ [illegible] నజ్ఞానజనకంబులును సత్యేతరములును నగును. భారతీ యులు స్వపరిపాలన కర్హులు. స్వపరిపాలనం [illegible] మహచ్ఛక్తి ప్రతి భారతీయునియందు నున్నది. అట్టి మహచ్ఛక్తిని నమ్మచేయక ఆంగ్లప్రభుత్వమువారు భారతభూమియం[illegible] స్వపరిపాలనము నుద్ధరించి మేలు [illegible] విశ్వాసం [illegible]!

బ్రాహ్మణయోధులు

కొణదెన బాలకృష్ణయ్యగారు

గరపను [illegible], [illegible]
[illegible] ద్వదియొంక్క [illegible]
[illegible] బ్రహహించ[illegible]
[illegible] తలంపగనే?

ఉ. [illegible] ప్రాంతభిల్లి[illegible]
[illegible], సుగ[illegible]
స్తోత్రము [illegible], యా [illegible]
[illegible] బ్రాహ్మణ[illegible]?

క. [illegible]
[illegible] బ్రాహ్మణ [illegible]
[illegible] మెచ్చియాడగా
[illegible] క్షత్రపరాక్రమంబునకా?

ఉ. [illegible] ప్రశంసావకు[illegible] విని గెల్వ గౌ
రీపతి [illegible] డెదిరింప [illegible]వార మంచు సం
తాపము చెంది [illegible] ద్ధతిజ్
చూపి పరాక్రమించ గరి [illegible] ద్రోణి [illegible]?

[illegible]. [illegible] దిప్పినట్టు [illegible] యుద్ధభూమిజ్ జరింపగా
[illegible] ఖడ్గ[illegible] కన్నులకుజ్ [illegible]
[illegible] బర్వవెట్టగా
[illegible] బ్రాహ్మణుఁ [illegible]

చ. దళపతి [illegible] నమహో[illegible] గొండవీటి [illegible]
[illegible] బోర్చి, [illegible] బంచి [illegible]
యులు మది మెచ్చ [illegible] జయంబును గాంచిన యోధు[illegible]
[illegible] తేజము [illegible]

స్వపరిపాలనము : దేశభాషలు

వల్లూరి సూర్యనారాయణరావు పంతులు గారు, బి. ఏ., బి. ఎల్., ఎల్. టి.

మనము ఆంగ్లేయప్రభుత్వము క్రింద నున్నంతవఱకు మన దేశము పరిపూర్ణస్వాతంత్ర్యము కల దని చెప్పుటకు వలనుపడదు. అట్టిది మనము ప్రస్తుతశాసనములను బట్టి కోరఁజాలము. అంతే కాక, ఆధునిక రాజ్యాంగతంత్రములను పరిశీలించినయెడల మన బ్రిటీషు పరిపాలకుల నాశ్రయించుకొనియుండిననే కాని మనము విదేశీయుల బారికి పాలగుదుము. ఇప్పటి మన స్వదేశ రాజుల ప్రభుత్వములు కూడ నశింపవచ్చును; కాబట్టి యీ బ్రిటీషు ప్రభుత్వము క్రిందనే సాధ్యమైనంతవఱకు త్వరలో కొంతవఱకైనను స్వపరిపాలనను సంపాదించుకొనవలెను. ఆంగ్లేయసామ్రాజ్యములో, మనకు స్వపరిపాలన యన నేమి? దీనిని ఇంగ్లీషులో 'హోమురూలు' అని చెప్పెదరు. దీనిని కోరినను, దీనినిగుఱించి చర్చించినను, దీనిని సంపాదించుటకు నిబంధనానుకూల రాజకీయాందోళనమును గట్టిగ జరగించినను, రాజద్రోహము కానేర దని మన హైకోర్టు లన్నియు తీర్పులను చేసియున్నవి.

"హోమురూలు" అనఁగా మన దేశము ఆంగ్లేయసామ్రాజ్యములోనే చేరియుండి, కొన్ని విషయములు తప్ప తక్కిన రాజకీయవ్యవహారము లన్నియు మన ప్రజాప్రతినిధులే నెఱవేర్చుకొనఁగల రాజ్యాంగతంత్రము.

మన యిండియాదేశమును భాషలనుబట్టి తిరిగి విభజించినయెడల, సుమారు ఇరువది రాష్ట్రము లేర్పడును. వానిలో ఆంధ్రరాష్ట్రము ఒకటిగా నుండకతప్పదు. భాషలనుబట్టి రాష్ట్రవిభాగము కానియెడల మనకు స్వపరిపాలన చేకూరకపోవుటకును, దేశభాషలో పరిపాలన జరగనియెడల అది జయప్రదముగ సాగకపోవుటకును కారణములు ముందు ఉదాహరించెదను.

ఈ దేశపు స్వపరిపాలనలో మన యాంధ్ర రాష్ట్రమునకు రాజ్యాంగతంత్ర మెట్లుండవలయును? మన గవర్నరుగారిని మూఁడు సంవత్సరముల కొకసారి జనులు ఎన్నుకొనవలెను. ఈ గడువు కాలములో ఆయన చనిపోయినఁ గాని ఏ కారణములవలన నైనను అశక్తుఁ డైనఁ గాని, ఆయనతోడ నెన్నుకొనఁబడిన వైసు గవర్నరు గారు ఆయన స్థానము నధిష్ఠించవలెను. శక్తిహీనమైన కార్యనిర్వాహకశాఖ నెప్పటికిని దేశానిష్టము గనుక దీనిని బలపఱుపవలయును. కాబట్టి గవర్నరుగారును వీరి మంత్రివర్గమును కార్యనిర్వాహకశాఖగ నేర్పాటు చేయఁబడవలెను. కాని, వీరికి [illegible] శాసనాధికారము మాత్ర ముండఁగూడదు. గవర్నరుగారు ప్రజాప్రతినిధి సంఘమున కుత్తరవాది యెన్నఁడును కాఁగూడదు. కాని, ఈ సంఘములో నుండియే ఆయన మంత్రివర్గమును, అనఁగా కార్యనిర్వాహకశాఖ నేర్పఱుపవలెను. వీరియందు నమ్మకము లేదని ఈ సంఘము వోటుచే వీరిని తొలగింపవచ్చును. గవర్నరు గారును వైసు గవర్నరుగారును ఈ ప్రతినిధి సంఘములో ఉపన్యసింపవచ్చును.

ప్రజాప్రతినిధిసంఘమునకు రెండు లక్షల జనులకు ఒక ప్రతినిధి చొప్పున వారు ఎన్నుకొనవలయును. నియామకులగు వోటువేయఁగల యోగ్యతలు క్రమక్రమముగా మార్చుచు, ఈ నియామకుల సంఖ్య హెచ్చుచుండవచ్చును. బాగుగ చదువుకొన్నవారికి మొదట నేర్పఱుపవలెను. వీరు రాజకీయజ్ఞానమును ఇంగ్లీషుభాషలోనే సంపాదించుకొన నక్కఱలేదు. వీరు ఆంధ్రములో వ్రాయఁబడిన రాజకీయ విషయములను తెలియఁజేయు గ్రంథములను వ్యాసములను చదువుకొని, శాసననిర్మాణశాఖలో ఆంధ్రభాషలోనే సమస్త విషయములను చర్చింపవచ్చును. గ్రామముల యిబ్బందులనుగుఱించి యిప్పటి మన ప్రతినిధులకంటె ఒక కరణము వేయిమడుంగులు ఎక్కువగ ప్రస్తావింపఁగలఁడు. ఒక వర్తకుఁడు తాను ఇంగ్లీషు చదువుకొనకపోయినను, ఆర్థికవిషయములను గుఱించి బాగుగ చర్చింపవచ్చును. ఇట్టి ప్రతినిధు లందఱు శాసననిర్మాణశాఖలో నుండవలెనన్న, రాష్ట్రము లన్నియు దేశభాషలనుబట్టియే యేర్పడవలసి యున్నవి. మన ప్రతినిధులను నియమించుకొను నధికారమును, జనులలో రాజకీయవిషయజ్ఞాన మభివృద్ధియైనకొలఁది, క్రమక్రమముగా 18 సంవత్సరముల వ

వయసు వచ్చిన ప్రతిపురుషుడును స్త్రీయును కూడ కలిసి ఓటు ఇవ్వవచ్చును.

ఈ సం. [illegible] భాగము ప్రజాప్రతినిధిసంఘ మున్నది యున్నది. ప్రజాప్రతినిధిసంఘము కార్య నిర్వాహక శాఖకు బద్ధమైన తనకు స్వాతంత్ర్యము నిచ్చుచు, దాని సంబంధ కార్యములలో నుండుచున్నది. ప్రజాప్రతినిధిసంఘముయొక్క తీర్మానములు బిల్లులను ఆ సంఘములోని రెండువంతుల మెంబర్లు అంగీకరించినయెడల, వానిని గవర్నరుగారు నిరాకరించుటకు వీలునుండదు. అయినను, కొన్ని క్లిష్టసమయములలో ప్రజాప్రతినిధుల సభను రద్దుచేసి, తిరిగ నూతన ప్రతినిధులను ఏర్పరచుటకు ప్రజల యాజ్ఞ నొసంగ వచ్చును.

ఈ విధముగా ఇండియాదేశమందలి ప్రతిభాగ మునందును ఆ భాగమును బట్టి యొప్పెడి రాష్ట్రమునకు రాజ్యాంగతంత్రము నేర్పాటుచేసిన యెడల, అక్కడి వ్యవహారములను శాసననిర్మాణ న్యాయాధికార శాఖల విధులను చక్కగా జరుపుటకు మొదలగు వన్నియు సామ్రాజ్యపరిపాలనను తెలియుటకు ఇంగ్లీషులోనికి తర్జుమా చేయవలసియుండవలెను. ప్రజాప్రతినిధిసంఘము లందు చర్చ యంతయు దేశభాషలలో జరుగును గాని, సామాన్యప్రజలకు రాజకీయజ్ఞానము అలవడుటకు [illegible] వారి రాజ్యపరిపాలనలో ఐక్యము కలుగ జేయవచ్చును.

సామ్రాజ్యపరిపాలనము ప్రస్తుతము ఆంగ్లేయ భాషలో జరిగినట్లు. సామ్రాజ్యశాసననిర్మాణ శాఖలో రెండు సంఘము లుండును:— (1) ప్రజా ప్రతినిధిసంఘము, (2) శిష్టసభ లేక రాష్ట్రసంఘము. మొదటిదానిలోని మెంబర్లు ప్రజలచేతనే యెన్నుకొనం బడవలయును. [illegible] ప్రజలకు ఒక్కొకనాతని నేర్పరచుకొనవచ్చును. అప్పటప్పటికి గవర్నరు జనరల్ గారు చేయు నిబంధనల ననుసరించి రెండవ సంఘమునకు రాష్ట్రీయశాసననిర్మాణశాఖలు తమలోనుండి ప్రతి నిధుల నేర్పాటుచేయవలయును. రాష్ట్రముల విస్తీర్ణమును జనసంఖ్యయు హెచ్చుతగ్గులుగా నుండును గాన, శిష్టసభలో నన్నింటికి సమానమగు ప్రజాప్రతినిధి సంఘ ములో ఎక్కువ పలుకుబడి యుండకుండుటకు, ఎంత పెద్ద రాష్ట్రమునకైనను అయిదుగురు ప్రతినిధులకంటె ఎక్కువ యుండగూడదు. డబ్బు బిల్లులు ప్రజాప్రతినిధి సంఘములో నుండియే బయలుదేరవలెను. ఆదాయవ్యయ ములకు సంబంధించిన బిల్లులను శిష్టసభవారు మార్పు జేయరాదు.

సామ్రాజ్యకార్యనిర్వాహణము గవర్నరు జనరల్ గారియందును, వారు నియమించుకొను మంత్రివర్గము వారియందును ఉండవలెను. ఆయన తన మంత్రులను తన యిష్టమువచ్చినపుడు తీసివేయ వచ్చును. ఈ మంత్రి వర్గమువారు శాసననిర్మాణశాఖయొక్క యే సంఘము లోనైనను వారిలో ఆ సంఘములో మాత్రమే యుపన్యసింప వలెను. యుద్ధము సంధులు దేశసంరక్షణ విదేశరాజ్య ములకు సంబంధించిన విషయములు—వీనిని సామ్రాజ్య శాసననిర్మాణశాఖవారు పెట్టుకొనగూడదు. బ్రిటీషు సామ్రాజ్య మంతటికిని ఒక సంయుక్తపార్లమెంటు ఏర్పడి, దానిలోనికి మన ఇండియాసామ్రాజ్యప్రతినిధులను చేర్చుకొన్నయెడల, ఈ వైవిషయములను దానికి వదలి వేయవచ్చును. అంతవరకు, మన ప్రస్తుతప్రభువులైన ఇంగ్లాండు రాజుగారును వారి పార్లమెంటువారును వానిని నెరవేర్చుచుందురు.

ఇంగ్లాండులో నున్న ప్రివీకౌన్సిలువారికి బదులు మనదేశములోనే సుప్రీము కోర్టు ఒకటి యేర్పాటు కావలెను. రాజద్రోహము మొదలగు నేరము లన్నియు జూరీయొక్క సాహాయ్యముతో విచారింపబడవలెను. నేరము మోపబడిన ప్రతిమనుష్యునకు తన దేశస్థులలో పదిమందిగురు పెద్దమనుష్యులవలన విచారింపబడగల హక్కును కలుగజేయవలెను.

పైని తెలియజేసిన రాజ్యాంగతంత్రము మనకు కావలెనని మన ప్రభువులకు మనవి చేయుటకు ప్రతి పట్టణమునను హోంరూలు లీగులు అనెడి సంఘములను ఏర్పాటుచేయవలెను. యుద్ధానంతరము, కొద్ది మార్పు లతో నైనను నవరు రాజ్యాంగతంత్రమును ఇండి యాలో కూడ నెలకొల్పనియెడల, మన సంఘము లన్నియు గొప్ప యాందోళనము చేసి, బ్రిటీషు పార్ల మెంటునకు పిటీషనులుగా మొఱపెట్టుకొనవలెను. ప్రతి గ్రామమునుండియు మహాజర్లను పార్లమెంటునకు పం పించి తీరవలయును. అనేకులగు విద్యార్థులు నను ములు బిగించి పనిచేయవలయును.

పైని వ్రాసిన స్వపరిపాలనావిధానము జర్మను

MR V RAMESAM PANTULU, Public Prosecutor



శ్రీ రా. రామేశం పంతులుగారు (పబ్లిక ప్రాసిక్యూటరు)



CUDDALUR COLLECTOR

[illegible]



K VENKATAKRISHNA RAO GARU

[illegible] వెంకటకృష్ణరావు గారు

RAO SAHIB KALAVALA KANNAN CHETTY GARU



రావుసాహెబ్ కలవల కన్నన్ శ్రేష్ఠిగారు

RAO SAHIB KALAVALA RAMANUJAM CHETTY GARU
(Sheriff of Madras)



రావుసాహెబ్ కలవల రామానుజం శ్రేష్ఠిగారు (చెన్నపట్టణ షెరీఫ్ 1917)

KOTTHURU IYYANNA CHETTY GARU



కొత్తూరు అయ్యణ్ణశ్రేష్ఠిగారు

ELURU RAMACHANDRA RAO GARU



ఏలూరు రామచంద్రరావుగారు

MR. K GOPAUL RAU




కార్ల్లకూరి గోపాలరావు గారు

SRIPADA KRISHNAMOORTY SASTRI GARU



శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి గారు

THE EMPLOYEES IN THE JUTE MILL ELLORE




ఏలూరు నారయంత్రాలయమునందలి యుద్యోగులు

Mr K. C VENKATAREDDY



[illegible]

Mr CH DHARMARAO



[illegible]

RATNAKAVI PUBLIC LIBRARY, RAJAHMUNDRY



రత్నకవి పుస్తకభాండాగారమునందలి సభ్యులు, రాజమహేంద్రవరము

ప్రదముగ జరగవలె నన్న, హోంరూలు విషయమై యెక్కువగ కృషిచేయుచున్న ఆనీబెజంటుగారే, భాషలను బట్టి యిండియాదేశమును విభజింపక తప్ప దని ఘంటాపథముగ చెప్పుచున్నారు. మన దేశములో ముఖ్యమైన భాషలు పదునాలుగింటె నెక్కువ లేవు. భాషలను బట్టి దేశమును విభాగించినయెడల ఇరువది రాష్ట్రములను, జనులకు వీలుకలుగునట్లు ఏర్పాటు చేయవచ్చును. ఈ రాష్ట్రములు, ఇండియా సామ్రాజ్యపరిపాలకులకు కొన్ని విషయములలో లోఁబడి యుండవలసి వచ్చినను, తక్కిన విషయము లన్నిటిలోను సంపూర్ణస్వాతంత్ర్యము కలిగియుండవలెనని మనవారియభిప్రాయము. అట్టి స్వాతంత్ర్యమును మన ప్రభువులు మన కిచ్చినను, దానిని మనము నిలుపుకొనుటకు కావలసిన పరికరములలో భాష ముఖ్యమైనది. ఒక రాష్ట్రములో, అనేకవర్ణములు శాఖలు మతములు మొదలగునవి గ్రుచ్చెత్తినట్లున్నను, అందఱు వాడుకొను సామాన్యభాష ఒక్కటియే యగుటచేత, ఇతరభాషలను మాట్లాడువారియందు కంటె ఒకభాషనే మాట్లాడువారికి ఒండొరులయందు ప్రేమ జనించి, వీరిలో ఐకమత్యమునకు మూలకారణము దేశభాషయే యగుచుండును. వీరి దేశచరిత్ర, వీరిలో అనుశ్రుతముగా వచ్చు సాంప్రదాయములు, ఆచారములు మొదలగునవి వీరి పూర్వగ్రంథములలో కనఁబడుచుండును. ఒక రాష్ట్రములోని జిల్లా లన్నిటిలోను, ఈ పూర్వగ్రంథములయందు జనులకు సమానాదరణ కలిగియుండును. పోతనగారి భాగవతములో రసవంతమైన పట్టులలోని పద్యములు నేఁటివఱకు మన యాంధ్రదేశమందు జగ్గయ్యపేట అనంతపురము బరహంపురము మొదలగు దూరపు పట్టణములలో కూడ అనేకులకు కంఠస్థము లై యున్నవి. మన భారతము భాగవతము రామాయణము మొదలగువానిని చదువుచుండని గ్రామము మన పదునొకండు జిల్లాలలో సామాన్యముగా లేనేలే దని చెప్పవచ్చును.

వాడుక భాష నుపయోగించునపుడు ఆయా జిల్లాల జనులలో 'యాస' భిన్నమై యుండును గాని, ఆంధ్రదేశమం దంతటను గ్రాంథికశైలిలో భేద మావంతయు కనఁబడదు. దీనిని కూడ క్రమక్రమముగా మార్పవచ్చును గాని, కొందఱు ఆధునికులు అభిప్రాయపడినట్లు ఒక్కసారిగ శైలిలో మార్పులు చేయుట గాని, మాటలాడునట్లు వ్రాయుట గాని తటస్థింపదు. అటు చేయుట కూడ భాషాభిమానుల కనుఁగవచ్చు ఐకమత్యమునకు చెఱుపు కలిగించును. మన సాంఘికాచారములు శీఘ్రకాలములో మన కిష్టమువచ్చినట్లు ఎట్లు మారజాలవో, గ్రాంథికభాష కూడ, అట్లే మనయిష్టము వచ్చినంత మాత్రముననే మారజాలదు. కాలానుసారముగ నూతనభావములు జనులలో ప్రబలినకొలఁది నాఁటి వాఙ్మయము క్రమక్రమముగ కొద్దికొద్ది మార్పులు చెందుచు వృద్ధియగుచుండును. ఇదియే సహజమైన మార్గము.

మన యిండియాదేశములో జనసామాన్యమునందు వాడుకలో నుండు ప్రతిభాషయు ప్రత్యేకప్రాంతములోనే వ్యాపించి యున్నది. ఒకభాష మాటలాడువారు అనేకస్థలములలో నున్నను, జను లందఱు దానిని వాడుక చేయు ప్రాంత మాత్రము ఒక్కచోటనే యున్నది. మన చెన్నరాజధానిలోని కన్నడపు జిల్లాలును బొంబాయి రాజధానిలోని కన్నడపు జిల్లాలును కలిసియే యున్నవి. గంజాముజిల్లాలోని ఓఢ్రభాష వాడుకలో నున్న భాగములు ఒరిస్సాదేశమునకు అంటి యున్నవి. పూర్వకాలమునందు మనదేశములో రాజ్యములు భాషలను ఆచారవ్యవహారములను బట్టి యేర్పాటు అయినట్లు కనఁబడుచున్నది:

ఉ. మాళవ కొంకణ ద్రవిడ మత్స్య పుళింద కళింగ భోజ సౌ
వీర విదేహ పాండ్య కురు బర్బర సింధు యుగంధ రాంధ్ర బం
గాళ కరూశ కేంకణ త్రిగర్త సుదేష్ణ వరాట లాట పాం
చాల నిషాద మూర్ధక సాళ్వ వశీనరులు వీర కోటలో !

భాగవతము.

కాఁబట్టి మన దేశము భాషలను బట్టి మాత్రమే విభజించినయెడల, ఇరువది రాష్ట్రములకంటె నెక్కువగ నుండుట తటస్థింపదు. అపుడు ప్రతిరాష్ట్రమునకు ప్రత్యేకవిశ్వవిద్యాలయ మేర్పడును. పాఠశాలలలోను కళాశాలలలోను జనుల సామాన్యభాషల మూలముననే విద్య నేర్పఁబడును. జనులలో సమస్తవిషయముల జ్ఞానము శీఘ్రకాలమున వ్యాపించును. వాఙ్మయ మభివృద్ధి చెందును. జనబాహుళ్యములో ఇంగ్లీషుభాష వ్యాపించుట యెంతకాలమున కైనను అసాధ్యమే గనుకను, ఆ భాషనే ముఖ్యభాషగా చదివించినయెడల మన జాతీయవ్యక్తిత్వము నశించును గనుకను, మన భాష మఱచినయెడల మనయొక్కయు మన పూర్వుల

స్కూళ్లలోను ... సాహిత్యము నాంగ్లేయమగును గనుక, రాష్ట్రములోను సామాన్యభాష ప్రధాన భాషగా నేర్పబడును. కానిలోని ప్రపంచములోను ... విజ్ఞాన సాహిత్యము గెచ్చుకొని, దానిని జనులలో వ్యాపింపజేయవలెను. రాజ్యపరిపాలనలో దేశభాషల నుపయోగించక ప్రోత్సాహపరచక న్యాయప్రయోజనములకు ... యింగ్లీషుభాషకే యొసగుచున్నాము. కాఁబట్టి ముందుగా, మన రాష్ట్రపరిపాలనలో, ఈ యింగ్లీషు భాషను తొలఁగింపవలెను. కార్యనిర్వాహక శాసన నిర్మాణ న్యాయాధికార శాఖలలో సాధ్యమైనంత వఱకు దేశభాషలనే ప్రవేశపెట్టవలెను. అప్పుడే మన రాష్ట్రప్రభుత్వము స్వజాతీయ మని చెప్పఁగలుగుదుము.

పైవానికి ఒక యాక్షేపణను కొందఱు చెప్పవచ్చును. మన యిండియాదేశములో నున్నవారు ఒకజాతిగా నేర్పడినవారైనను, వీ రందఱు ఒక ప్రభుత్వముక్రింద నే యుండుటనుబట్టి తెలుఁచు సమావేశ మగు సంస్థలను స్థాపించుచున్నారు, వీ రందఱికిని సామాన్య భాష యింగ్లీషు తప్ప మఱియేదియు లేదు గనుక రాష్ట్రపరిపాలన అట్టి సామాన్యభాషలో జరగని యెడల మనలో ఐకమత్యము గాని సామ్రాజ్యపరిపాలనము గాని కుదరదనియు కొందఱు అనుచున్నారు. రాష్ట్రపరిపాలన దేశభాషలలో జరగినంత మాత్రముచేత సామ్రాజ్యపరిపాలన మన పాలకుల భాషలో నేల జరగఁ గూడదు? మన దేశము ఆంగ్లేయులక్రింద నున్నంత వఱకు రాజభాష యగు ఇంగ్లీషే, యిండియాలో నుండు అన్ని ప్రాంతములవారికి సామ్రాజ్యపరిపాలనలో సామాన్యభాష కాక తప్పదు. కాని, పూర్వము మహమ్మదీయ కాలమునందు దేశభాషలలో నొకటైన ఉర్దూభాషవలె విదేశీయభాషయైన యీ యింగ్లీషుభాష జనులలో నెప్పటికిని వ్యాపింపనేరదు.

ఈ చర్చలో మన మహమ్మదీయసోదరుల సంగతి యేమి యని కొందఱు అడుగవచ్చును. వీరు కొన్ని రాష్ట్రములలోనే మెండుగ నున్నారు. వీరు కూడ స్వదేశభాషలను నేర్చుకొనక తప్పదు. మొత్తముమీఁద ఇది హిందూరాజ్య మనిపించుకొనవలసి యున్నది. మన మహమ్మదీయులలో చాలభాగము పూర్వము అన్యమత మవలంబించిన హిందువుల సంతానమే. ఇతర మహమ్మదీయ దేశములవారితో వీరికి సంబంధ మంతగా లేదు. ఉర్దూభాష, యిండియాదేశపు భాషలలో చేరినదే కాని పారశీక అరబ్బీ భాషల నంతగా పోలియుండ దని విన చున్నాను. ఎటులైనను, మన మహమ్మదీయులు క్రీస్తీయనులు మనకు వేఱు మతములవారైనను, హిందూ వ్యవస్థలకు వీరిని క్రమక్రమముగా లోఁబఱుఁజేయవలెను. అది శీఘ్రకాలములో సిద్ధింపకపోవచ్చును గాని, మన వారు వారి మతగ్రంథములను బాగుగ చదివి మన వేదాంతగ్రంథముల ననుసరించి వానికి వ్యాఖ్యానములు వ్రాసి వారిని మన సాంప్రదాయములోనికి చేరునట్లు చేయవలయును. ఇప్పటికే ఆంగ్లేయులు మొదలగు పాశ్చాత్యులకంటె మన మహమ్మదీయసోదరులే అన్ని విషయములలోను మనతో కలియుటకు సావకాశము లున్నవి. వీ రుభయులు జాతీయప్రభుత్వమునకు ప్రయత్నము చేయుచున్నారు. మహమ్మదీయరాష్ట్రములు మన దేశములో అక్కడక్కడ ఇదివఱకే స్థాపింపఁబడి యున్నవి. వానిలోని హిందువులు మహమ్మదీయులు కలసిమెలసి యున్నారు. అక్కడ కూడ ప్రజాప్రాతినిధ్య మేర్పడినయెడల హిందువులే మెజారిటీలో నుండుటకు సందేహము లేదు. అన్ని మతములను మన హిందూ మతము లోఁగొనుటచేత, ఇండియాలో ఎన్ని మతము లున్నను హిందువులలో ఎన్ని వర్ణము లున్నను ఎన్ని వివిధాచారము లున్నను, రాజకీయవిషయములయందు కావలసిన యైకమత్యమునకు నష్టము రానేరదు. భాష లెన్ని యున్నను, రాజ్యపరిపాలనకు అడ్డు కలుగఁజేయఁ జాలవు.

సామ్రాజ్యపరిపాలనలో కూడ ఇంగ్లీషునకు బదులు దేశభాషలలో నెక్కువ వ్యాప్తి గల హిందీ భాష నేర్పాటు చేయవచ్చు నని కొందఱు అనుచున్నారు. ఈ విషయములను గుఱించిన చర్చ ప్రస్తుత మనావశ్యకము. ఆంగ్లేయప్రభుత్వముక్రింద మన మున్నంత వఱకు ఇంగ్లీషుభాషను మన రాజభాషగా నేర్పఱచుకొనవలసి యున్నది. దీనిలోనే విదేశీయులతో వ్యవహారములు నడపవలసి యుండును. పైన వ్రాయఁబడిన సంయుక్తరాష్ట్రతంత్రము మనకు ఏర్పడిన తరువాత సామ్రాజ్యపరిపాలనలో సామాన్యదేశభాషను గుఱించి యాలోచింపవచ్చును.

ఆంధ్రోద్యమము : హైందవ జాతీయ సమస్య

చల్లా శేషగిరిరావు గారు, బి. ఏ.

ఆంధ్రోద్యమము : విహారోద్యమము

ఆంధ్రోద్యమము ప్రారంభమైన దినము సుదినము. ఉద్యమము దినదినాభివృద్ధిఁ గాంచుచున్నది. వంగవిహారరాష్ట్రవిభాగమే యాంధ్రులలో ప్రత్యేకరాష్ట్రవాంఛను ప్రజ్వలింపఁజేసెను. కాని, ప్రారంభమునుండియు ఈ కోరిక హైందవజాతీయతకు విరుద్ధము గాక సహకారిగ నుండు కోరికయే యని ఆంధ్రోద్యమవాదులు ఘంటాపథముగఁ జాటిరి. ఇదియే విహారోద్యమమునకును ఆంధ్రోద్యమమునకును గల ముఖ్యభేదము. విహారోద్యమమునందు వంగదేశీయులు విహారదేశములో ప్రవేశించి, ఉద్యోగముల నాక్రమించి తామే దిగమ్రింగి, ఆ దేశవాసులకు నష్టమును గలిగించుచున్నారను భావమే ప్రముఖత వహించినది. ఈ భావమే యుభయజాతులకును ఎడతెగని వైరుధ్యమును జనింపఁజేసినది. ఉన్నతాదర్శములమీఁద నీయుద్యమ మాధారపడని కారణముచేతనే హిందూదేశీయుల నెక్కువగ ఆకర్షించియుండలేదు. దేశీయమహాజనసభ కూడ ఉద్యోగవాంఛలోనే ప్రారంభించెను. హైందవులకు ప్రభుత్వోద్యోగములయందు సరియగు నాదరణము గనఁబడుటలేదనియు, సమానార్హతలుగల యాంగ్లేయులకును హైందవులకును దొరతనమువారుద్యోగప్రదానమునందు విభేదము చూపుచున్నారనియు, అందువలన ఐ. సి. యస్. పరీక్షలను హిందూదేశమందును ఆంగ్లేయదేశమందును ఏకకాలమందే జరుపవలయుననియు, రాష్ట్రీయశాఖలకును హైందవశాఖలకును నుండు భేదము రూపుమాపినఁగాని న్యాయము గలుగదనియు, దేశీయమహాజనసభ యనేకవత్సరములు మొఱపెట్టెను. న్యాపతి సుబ్బారావు పంతులుగారి ప్రయత్నములవలన నేర్పఱుపఁబడిన పబ్లిక్ సర్వీసు కమీషను ఈ మొఱలయొక్క ఫలితమని చెప్పవచ్చును. దేశీయమహాజనసభాదర్శములు చాలకాలము ఇంతకన్న దూరము పోలేదు. స్వాతంత్ర్యవాంఛ యప్పటి నాయకుల మనోవీథులయందుఁ గూడ గట్టలేదు. స్వల్పసంస్కరణములతోనే వారు సంతృప్తిఁ జెందుచుండిరి. దేశీయమహాజనసభాదర్శములట్లే, విహారదేశీయులు తమ రాష్ట్రవాదమునందుఁ జొప్పించిరి. దేశీయమహాజనసభ యాంగ్లేయులకున్న యుద్యోగముల నిచ్చుటను గూర్చి యెట్లు లేవగింపుఁ జూపెనో, విహారదేశీయులు గూడ అట్లే వంగదేశీయుల ప్రాబల్యమును గూర్చి తమ కంటగింపును గనఁబఱచిరి.

ఆంధ్రులు : జాతీయోద్యమము

ఆంధ్రోద్యమ మిట్టి స్వల్పపు భావాలలోఁ జిక్కుకొనలేదు. ఆంధ్రోద్యమప్రారంభమునం దిట్టి యుద్యోగవాంఛ లేదని చెప్పవలనుపడదు. ఏ రాష్ట్రమునందు రాష్ట్రపుత్రులు అధికారములు వహింపవలయునను కోరికయం దస్వాభావికత గానుపించదు. ఈ యుద్యోగవాంఛయందుఁ గూడ నున్నతాదర్శమే సమాశ్రయింపఁబడినది. దేశభాష తెలియని రాష్ట్రేతరు లుద్యోగములు వహించినయెడల, ప్రజల మనోభావములను చక్కగ గ్రహింపలేక తమ ధర్మములను న్యాయమార్గమున నిర్వహింపఁజాలరని చెప్పుచుండిరి. కావుననే ఆంధ్రదేశములో ఆంధ్రులే యుద్యోగముల నిర్వహించుట సమంజసమని యాంధ్రోద్యమనాయకులు తమ వ్యాసములలో వ్రాసిరి. కాని, ఆంధ్రమహాజనసభలో ఇట్టి యూహకైనను ఎడమిచ్చి తీరుమానములను గావింపకపోవుట యాంధ్రుల మనోనిగ్రహమునకు నిదర్శనము. ఆంధ్రులలో సాహిత్యపారిశ్రామిక విద్యల నేర్చుకొనుటకు అవకాశములను కల్పింపవలెనని మాత్రము తీరుమానములు గావింపఁబడినవి. ఆంధ్రోద్యమారంభమునకు పూర్వము హిందూదేశమునందు రాజకీయపరిస్థితు లెట్లు లున్నవో, వానివలన ఆంధ్రదేశ మెట్లు లాకర్షింపఁబడినదో గ్రహించినయెడల, ఆంధ్రోద్యమాదర్శములకు పునాది యెట్టిదో తెలిసికొనుట సులభము. వంగదేశవిభజనము దేశమునం దపూర్వమైన కలవరమును కలుగఁజేసెను. విభజనమును రద్దుగావింపవలయునని చేసిన ప్రార్థనలు విన్నపములు, పెట్టిన యర్జీలు మొఱలు, వ్యర్థము లయ్యెను. అప్పటినుండియు కాంగ్రెసు ప్రాత పద్ధతు లన్నియు జనులకు వెగటుగఁ దోఁచెను. ఈ భావము వంగదేశీయులయందు జనించి హిందూదేశమునం దంతటను క్రమ

క్రమముగ ప్రాఁకెను. కాంగ్రెసు చేయు ప్రార్థనలు భిక్షుకుని ప్రార్థన లని పిలువఁబడెను. 1906-వ సంవత్సరమునందు జరిగిన కలకత్తా మహాజనసభలో ఈ భావ ముత్కృష్టతఁ జెందెను. స్వప్రయత్నములమీఁద నాధారపడియుండుటయే జాతి యొక్క పురోభివృద్ధికి ముఖ్య మగు సాధనముగ కనుఁగొనఁబడెను. స్వప్రయత్నములు కొనసాగుటకు ప్రజలకు తమ యత్నముల ఫలితముగ గమ్యస్థాన మేర్పడి యుండుట యావశ్యకము. ఆ గమ్యస్థానము ప్రజలలో నున్నతభావముల నలవడఁజేసి, కార్యైకదీక్షను పురికొల్పు శక్తి గలిగి యుండవలెను. అట్టి మంత్రమును హిందూదేశపితామహుఁ డనఁబడిన దాదాభాయి నౌరోజీ తన యగ్రపీఠమునుండి హైందవుల కుపదేశించెను. అదియే స్వరాజ్యాదర్శము. దీని సాధనము జాతీయవిద్య, స్వదేశోద్యమము. ఈ రెండును దేశీయుల స్వప్రయత్నములమీఁదనే యాధారపడి యుండును. నౌరోజీగారి యుపదేశము దేశమునం దుద్యోగవాంఛలయెడ నిరుత్సాహమును కలిగించెను. పారిశ్రామికాభివృద్ధి దేశౌన్నత్యమునకు కారణ మని కనుఁగొనఁబడెను. ఇట్టి నూతనభావములు ఆంధ్రదేశమునందుఁ గూడ తమ ప్రభావమును గనఁబఱుపక పోలేదు. ఆంధ్రులు సహజముగ భావప్రేరితులు. అందువలన నవీనోదయము వారి మనస్సుల గాఢముగ నాటుకొనెను. ఆంధ్రయువకులు పరిశ్రమల నభ్యసించుటకై పరదేశముల కేఁగిరి. క్రొత్త క్రొత్త పరిశ్రమలు దేశమునందు తలయెత్తెను. స్వదేశవస్త్రములనే యాంగ్లవిద్యాధికులు గూడ ధరించుచుండిరి. విదేశవస్త్రధారులకు సంఘగౌరవము లేకుండెను. జాతీయవిద్యాప్రతిష్ఠాపనలు బందరునందు రాజమహేంద్రవరమునందును నెలకొల్పఁబడెను. హిందూదేశమునెడల ప్రేమయు గౌరవమును జనించెను. మాతృదేశారాధనము ప్రారంభమయ్యెను. పాశ్చాత్య నాగరకతా జనిత మోహాంబుధినుండి ఆంధ్రదేశము బయల్పడెను. నూతనజాతీయభావ మెల్లెడల వ్యాపించెను. నవీనయుగము ప్రారంభించెను. సూరతులో జాతీయవాదులకును ప్రాచీననాయకులకును గలిగిన విభేదమునవలన దేశీయమహాజనసభ భగ్నమైననాఁటినుండియు, ఆంధ్రులు దేశీయమహాజనసభయందు విముఖత జూపిరి; నిబంధనసభలో విశేషముగ జోక్యము కలుగఁజేసికొన లేదు. ఈ సభ కుపసంఘములు ఆంధ్రదేశమునందలి ముఖ్యపట్టణములలోఁ గూడ స్థాపింపఁబడలేదు. కొన్ని ప్రదేశములయందు నెలకొల్పఁబడినను, యువకు లా సంఘములలోఁ జేరియుండలేదు. అందువలన ఆ సంఘము లిప్పటికిని నామమాత్రావశిష్టములై యున్నవి. జిల్లాసభలు దేశీయమహాజనసభా నిబంధనల నంగీకరింపకయే యాంధ్రదేశములో జరపఁబడుచున్నవి. అతివాదులు మితవాదులు అను తీవ్రభేద మాంధ్రులలో నంకురింపనే లేదు. ఈ విషయము లన్నియు ఆకాలమం దాంధ్రులలోఁ గలిగిన జాతీయభావమునకు నిదర్శనములు.

ఆంధ్రోద్యమము జాతీయతకు సాధనము

ఇట్లు జాతీయభావోపేతమైన యాంధ్రదేశమునందు ఆంధ్రోద్యమబీజములు నాటుకొనినపుడు, జాతీయాదర్శములకు విరుద్ధముగ ఈ నూతనోద్యమమును ఆంధ్రులు నడపెద రనుట యసంగతము. ఆంధ్రోద్యమము జాతీయోద్యమమును సౌష్ఠవపఱచుటకు జనించినది. జాతీయోద్యమము ఆంధ్రులకు తమ దేశముపై ననురాగమును గలిగించినది. స్వదేశపరిశ్రమలు మాత్రమే జాతీయసౌష్ఠవమును కలిగింపఁజాలవు. జాతీయభావ మనిన భాషాసాంప్రదాయవిహీన మగు సర్వహిందూదేశాభిమానము కాఁజాలదు. స్వదేశోద్యమమైనను జాతీయత యైనను, ఆంగ్లేయ విద్యాధికులనే యాకర్షించినవి. జనసామాన్య మీ విషయమై యజ్ఞానదశయందే యుండెను. జాతీయభావము ఆంగ్లేయ భాషావ్యామోహవివర్జితమై యుండలేదు; జాతిస్వరూపమును మాతృభాషామూర్తిలో దర్శింపలేదు. జాతియొక్క నిజస్వరూపము స్వభాషాపోషణమునందే మూర్తీభవించినది. హిందూదేశము అనేకము లగు భాషలకును సాంప్రదాయములకును ఆటపట్టయి యున్నది. హైందవజాతీయతను బలపఱచుట యన, దేశీయమహాజనసభలో హిందూదేశవాసులలోని ఆంగ్లేయవిద్యాధికులు మాత్రము కలసి తీర్మానించుట కానేరదు. వివిధ నాగరకతలను గలిగి వివిధభాషలను మాటలాడునట్టి జాతులు తమ సాంప్రదాయముల ననుసరించి యభివృద్ధిఁ జెంది హైందవజాతికి సౌష్ఠవమును కలిగింపవలెను. ఇందులకు మాతృభాషోపయోగమే సాధనము. ఆంధ్రోద్యమము జాతీయతకు నూతనాలంకార మొసఁగినది; కృత్రిమాలంకారములను తీసివైచి సహజసౌందర్యమును ప్రసాదించినది. విహారదేశోద్యమములో

యున్నతభావములు లేవు. ఆంధ్రోద్యమము అల్పవిషయముల విసర్జించి జాతీయసాధమునకు బలమగు పునాదిని గట్టుట కారంభించినది. ఆంధ్రులే సూత్రములమీఁద ఆంధ్రోద్యమము నాధారపఱచిరో, ఆసూత్రముల నాధారపఱచుకొని హిందూదేశములోని సంఘము లన్నియు పనిచేసినఁ గాని స్వరాజ్యప్రతిష్ఠాపనము దుస్సాధ్యము.

ఆంధ్రోద్యమసూత్రములు

ఆంధ్రోద్యమసూత్రములు రానురాను వెలువడి స్ఫుటములై ప్రకాశించుచున్నవి. ఆంధ్రమహాజనసభా మంటపమునుండి వెలువడిన యగ్రాసనాధిపతుల వాక్యములయం దివి సువ్యక్త మగుట లేదు. ఇంకను శాసననిర్మాణసభ్యులు మాత్రమే మనకు గురుపీఠములు గావలయు నను విపరీతభావము మన నాయకులలో పూర్ణముగ వదలలేదు. ఇట్టి దుస్థితి ప్రాప్తించి యున్నది. స్వార్థత్యాగము ధైర్యము దూరదృక్కిత్వము ప్రాజ్ఞత కార్యపరతంత్రత జాతీయాభిమానము మొదలగు సుగుణపుంజములు గల నాయకులే [illegible] మెచ్చుటకు అలవాటుపడినఁ గాని ఈ దుర్గతి తొలఁగదు. మహారాష్ట్రవిద్వాంసు లగు శ్రీధర వేంకటేశ కేత్కారు గారి యాంధ్రదేశపర్యటనానంతరము ఆంధ్రోద్యమసూత్రములు ప్రస్ఫుటమైనవి. ఆంధ్రోద్యమసమస్య హైందవజాతీయసమస్యగ పరిణమించినది. ఆరంభమునందు ఆంధ్రోద్యమము జాతీయతకు విరుద్ధము కాఁగల దని వాదింపఁబడెను. కేత్కారుగారి యుపదేశమువలన ఆంధ్రోద్యమము జాతీయతకు ముఖ్యసాధనముగ రూపింపఁబడినది. ఆంధ్రోద్యమము ప్రత్యేకసంఘసమస్య గానే గాక, జాతీయాంతర్జాతీయసమస్యగా కూడ పరిగణింపఁబడినది. హిందూదేశమున కంతటికిని వర్తించునట్లు ముఖ్యసూత్రము లనువదింపఁబడినవి. పరిపాలన యంతయు దేశభాషలలో జరగినఁ గాని దేశీయులు పరిపాలనయందు జోక్యము కలుగఁజేసికొనరు. అపుడు గాని పరిపాలన జాతీయ మగు స్వపరిపాలన యనిపించుకొనదు. దేశభాషలలో స్వపరిపాలన జరగవలెనన్న దేశభాషలలోనే విద్య యంతయు నేర్పవలెను. వేర్వేఱు భాషల మాటలాడు సంఘములకు ప్రత్యేకవిశ్వవిద్యాలయము లేర్పఱుపఁబడవలెను. ప్రత్యేకవిశ్వవిద్యాలయము లేర్పడుటకు ఆయా భాషల ననుసరించి రాష్ట్రములు నిర్మింపఁబడవలెను. పరిపాలన జాతీయముగఁ జరుగుటకుగాను ఆంధ్రరాష్ట్రము సాధనభూత మగుచున్నది. ఆంధ్రరాష్ట్రము స్వరాజ్యస్థాపనమునకు మూలాధార మగుచున్నది. భాషాస్వరాష్ట్రవిభాగమున కంతకన్నను ప్రబలహేతువు లుండుటకు వీలు లేదు. ఆంధ్రమహాజనసభలో ఆంధ్రోద్యమసూత్రములు చక్కఁగ చర్చింపఁబడి వివరింపఁబడలేదు. ఆంధ్రోద్యమాదర్శములు బాగుగ వ్యాపించినవి. నెల్లూరు మండలమున ఆంధ్రమహాజనసభ జరుగనున్నది. అట్టిచో ఆంధ్రోద్యమసిద్ధాంతములఁ గూర్చి చర్చించి తీర్మానించుట యవసరము.

ఆంధ్రోద్యమము : సామాన్యభాష

ఆంధ్రోద్యమాదర్శములు ఒక్క సంఘమునకే గాక హైందవజాతి యంతకును వర్తించు సూత్రాధారము లగుచున్నవి, హైందవజాతీయ [illegible] కలిసి పనిచేయు భాషాధార మగు స్వపరిపాలనమును హిందూదేశమంతయు [illegible] ఆంధ్రనాయకులు పూనుకొనవలసియున్నను. ఆంధ్రోద్యమము నున్నతశిఖరమున [illegible] స్థాయి [illegible] చేయవలెను. ఆంధ్రులు భాషాధారమగు ప్రత్యేకవ్యక్తిత్వము నొకవంక బలపఱచుచున్నపుడు, భిన్నత్వము జాతైక్యతకు అడ్డము రాకుండఁ జూచుట కూడ వారి విధి. ఈ భాగములమీఁద ఆంధ్రోద్యమము నాధారపఱుప యత్నించుచున్నపుడు, ఆంధ్రులు జాతైక్యతను గూర్చి తగు సమాధానము చెప్పవలసియున్నను. ఆంధ్రభాష యాంధ్రులయైక్యమునకు [illegible] సాధనభూత మగుచున్నట్లు, సామాన్యభాష యనునది జాతైక్యతకు సాధనము కాఁగలదు. అట్టి భాషను గూర్చి చర్చించుట యాంధ్రమహాజనసభకు కర్తవ్యము. సామాన్యభాష విషయమై పలువురు పలువిధముల యభిప్రాయములు కలిగియున్నారు. కొందఱు ఆంగ్లేయభాష సామాన్యభాష గాఁగల దనియు, మఱికొందఱు హిందీభాష యగు ననియు, వేఱొకరు సంస్కృతభాష కాఁగల దనియు వాదించుచున్నారు. ఈ హైందవసమస్య విషయమై దీర్ఘముగ నాలోచించుట యవసరము. ఇది యిట్టి దని యీ వ్యాసములో నిర్ణయించుట కష్టసాధ్యము. అయినను నా యభిప్రాయమును ఆంధ్రమహాశయుల యాలోచనకై యిందు బాహిరపఱచెదను. ప్రస్తుతస్థితిగతుల ననుసరించి యెయ్యది సామాన్యభాష యగునో విమర్శించుట సమంజసము గాని, ఆంగ్లేయభాషవంటి

సాంకేతికభాషగా [illegible] సామాన్య మభ్యసింపవలెనో అది సామాన్యభాష [illegible] యనెడి యంశమును విచారించి [illegible]. [illegible], హిందూదేశము [illegible] వైవిధ్యమును [illegible] సామాన్యభాషను [illegible] సాధ్యమగునని తోచుట లేదు. [illegible] దేశమునకే సామాన్యభాషగా నుపయోగింపబడుచున్నదో, దానికే [illegible] వ్యాప్తిని కలిగించుట సుసాధ్యము. సామాన్యభాష విషయమై [illegible] మనోవృష్టియు [illegible]. [illegible] యైనను జనసామాన్యము మాతృభాషను గాక వేఱొక భాషను నేర్చుకొందురనుట యసాధ్యము. వీరి [illegible] నిమిత్తమై [illegible] కష్టించు [illegible] గలరు గనుక [illegible] గల విత్తవంతులకే సామాన్యభాష యవసరము. అట్టివారిలో పత్రికలు, విద్యార్థులు, [illegible], భాషాకోవిదులు, పండితులు, [illegible] సంస్కృతము, [illegible] వారలు [illegible]. ఆంగ్లేయభాషను [illegible]. అట్టివారిలో ఆంగ్లేయభాష సామాన్యభాష యగుటకు అవకాశము లేదు. విద్యను దేశభాషలలో [illegible], [illegible] దేశభాషలలో [illegible] వ్రాయుచుండునప్పుడు, [illegible] ఫలప్రదమగునేని, ఆంగ్లేయభాష సామాన్యభాష యగుటకు కొంతమాత్రమును అవకాశముండదు. [illegible] భాష యుత్తరహిందూస్థానమునందు విశేషముగ వ్యాప్తి చెందియున్నది, [illegible] దేశము [illegible] సంయుక్తపరగణాలయందును మాతృభాషగా [illegible]. వంగ ఉత్కల పాంచాల ఘూర్జర మహారాష్ట్ర దేశములందు [illegible] హిందూస్థానమున [illegible] హిందీభాషాప్రచారము లేదు. ఆంధ్రదేశమం దెవ [illegible], దక్షిణదేశమునందు హిందీభాషాపరిచయము [illegible]. హిందీ సంస్కృతపదభూయిష్ఠ [illegible] దక్షిణహిందూస్థానమునందు [illegible] సుగ్రాహ్యము [illegible]. [illegible] దేశమునందు హిందీ నాటకప్రదర్శనములు ప్రజలలో కలుగజేసిన యుత్సాహమే కారణము. దక్షిణదేశమున [illegible] ఆంధ్రభాష సామాన్యభాషగా పరిగణింపఁబడుచున్నది. ఆంధ్రులు దక్షిణదేశమును జయించిన కారణమున, వారి సంతతివా రనేకులు తమిళదేశమున నివాసము లేర్పఱచుకొని వసించుచున్నారు. వార లీదినము వఱకును మాతృభాషనే గృహములందు వాడుకొనుచున్నారు. వైశ్యులు రాజులు రెడ్లు కమ్మలు నాయకులు దక్షిణదేశమం దెక్కడ నివసించినను ఆంధ్రమునే వాడుచుందురు. సంగీతమాధుర్యమునకు ప్రాగ్దేశమునందు ఇటాలియనుభాష యని పేరొందిన యాంధ్రభాషనే దాక్షిణాత్యులు సంగీతమునకుపయోగించెదరు. త్యాగరాయ కృతులు, శ్యామాశాస్త్రుల కీర్తనలు, క్షేత్రయ్య పదములు మొదలగునవి యాంధ్రమునందే యున్నవి. వీనిని గానము చేయుటకు ఆంధ్రభాషాపరిచయ మవశ్యము. ఆ దేశమునందు సంస్కృతభాషను కూడ తెనుఁగు లిపిలోనే పండితులు పఠించెదరు. ఈ కారణములను బట్టి ఆంధ్రభాష దక్షిణదేశములో నిదివఱకే సామాన్యభాషగా నుపయోగింపఁబడుచున్నది. ఇంక సంస్కృతభాషను పండితులే శాస్త్రమందున్నను వాడుక భాషగా నుపయోగించుచున్నారు. నవద్వీపమునందలి విద్యార్థులు ఆంధ్రదేశపు పండితులకు సంస్కృతమునఁ దమ మనోభావములు తెలుపఁజాలియుందురు. కాని, బ్రాహ్మణేతరు లగు హిందువులను సంస్కృతభాషాభ్యసనము పూర్వకాలమునుండియు నిరుత్సాహపఱుపఁబడినది. కావున, బ్రాహ్మణేతరు లగు హిందువులకును మహమ్మదీయులకును సంస్కృతభాష సామాన్యభాష యగుట ప్రస్తుతస్థితులలో సంగతము కానేరదు. అటులనను హిందూదేశమునంతటి విశాలఖండమునకు సామాన్యభాష యొకటియే యుండుటయు కష్టసాధ్యమే. ఆంధ్రము దక్షిణహిందూస్థానమునందును, హిందీ ఉత్తరదేశమందును, సంస్కృతము పండితులయందును సామాన్యభాష లగుచున్నవి. ఈ విషయమై ఆంధ్రమహాజనులు చక్కఁగ విమర్శించుట కర్తవ్యము.

ఆంధ్రోద్యమము : స్వరాజ్యోద్యమము

రాజకీయ సంస్కరణ ముద్యోగములకొఱకై దొరతనమువారిని ప్రార్థించుటయే యంత్యమొందుచున్న దను కాలము గతించినది. దాదాభాయిగారు ఉపదేశించిన స్వరాజ్యమంత్రములో హైందవులలో నూతనాదర్శము నెలకొల్పఁబడిన దని వ్రాసియున్నాము. ఈ యాదర్శము మధ్యకాలమ్మున కొంచెము [illegible]

నను, అనిబిసెంటు గారు రాజకీయసంస్కరణములందు ప్రోక్త్యము పుచ్చుకొనిన దాదిగా తిరిగి హిందూ దేశము దంతటను మారుమ్రోగుచున్నది. స్వరాజ్యసమితి మదరాసునందు స్థాపింపఁబడి శాఖోపశాఖలు దేశము దంతటను వెదచల్లఁబడినవి. వంగమహారాష్ట్రాది దేశము లలో సమితులు వెలువడినవి. ఈ సమితులు దేశీయ మహాజనసభ కుపశాఖలుగా చేర్పఁబడినవి. ఆంధ్రులు గూడ ఈ తరుణమును పోఁగొట్టుకొనక స్వరాజ్యసమితు లను స్థాపించినారు. కార్యములు విషయమై ఆంధ్రు లుత్సాహపూరితులై యున్నారు. స్వరాజ్యవాదు లెల్లరు నైకను స్వరాజ్యపు తీరుమానమును దేశీయమహాజన సభవా రంగీకరించునట్లు చేసి, స్వపరిపాలనము యుద్ధా నంతరము హైందవులకు ప్రసాదింపఁబడుటకై విశ్వ ప్రయత్నములఁ జేయుచున్నారు. కాని, ఆంధ్రులు తము కర్తవ్య మిందువిషయమై మఱవఁగూడదు. స్వపరి పాలన దేశభాషలలో జరగుట మన యాశయము. ఇందుకై దేశములో భాషల ననుసరించి రాష్ట్రవిభా గము గావింపవలయు నని కోరుచున్నాము. అందువలన, ఆంధ్రేతర స్వరాజ్యవాదులలో ఏ [illegible]ద్వేషమును బలపఱచుట ముఖ్యకర్తవ్యము. దేశభాషలవిభాగ నాధారపడక స్వపరిపాలనము గాని హైందవజాతియత్తి గ్నాని సుస్థిరముగ నుండనేరదు. ఈ సత్యమును మహా రాష్ట్ర జాతీయవాదు లంగీకరించి యున్నారు. తిలకు బాప్టిస్టా మొదలగు మహారాష్ట్రనాయకులు తమ యుప న్యాసములలో స్పష్టపఱచి యున్నారు. డాక్టరు సుబ్ర హ్మణ్యయ్యరు గారు కూడ ఈ సత్యమునే సూచించి యున్నారు. కాని, స్వరాజ్యస్థాపనమునకు కంక ణము కట్టుకొనియున్న అనిబిసెంటు అరెండేలు మొద లగువారి కార్యక్రమమునందు దేశభాషల ప్రాబ ల్యము గానుపింపదు. జాతీయత యనిన కాంగ్రెసు నాయకుల కెట్టి యాదర్శ ముండెడిదో, అదియే వీరి మనోవీధియందు తాండవమాడుచున్నట్లు గాన్పించు చున్నది. స్వరాజ్యకాంక్షయందు దేశభాషలలో స్వపరి పాలనావిధానము జరగవలె నను దృఢాభిలాష యంత ర్లీనమై యున్నట్లు చూపట్టదు. ఇం దాశ్చర్య మేమియు లేదు. అనిబిసెంటుగా రాంగ్లేయులు. ఆంగ్లేయభాషా భిమాన మీ సిద్ధాంతమును వీరి మానసమునుండి మఱుగుపఱచి యుండవచ్చును. ఆంధ్రులు తా మేర్పఱ చిన సమితులలో ఆంధ్రోద్యమాదర్శములను ప్రస్ఫుట ముగ [illegible]ప్పించి, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] స్థాపించవలెను. [illegible] [illegible]తపసందేశమును స్వా[illegible] [illegible] వారిని [illegible] [illegible], [illegible] [illegible] [illegible]యును. దేశీయమహాజనసభలో [illegible] రాష్ట్రపు [illegible] [illegible] [illegible] ప్రయత్నములు [illegible]. [illegible] తాత్కాలికస్వరాజ్యసమునకై [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నాంగ్లేయము [illegible] స్వరాజ్య[illegible] [illegible] [illegible]. ఆంధ్రులు [illegible] సుమార్గభావ ములు దేశము [illegible] [illegible] ఆంధ్రేతరు లకు [illegible] [illegible], ఆంగ్లేయ భాష[illegible] [illegible]త్రిక [illegible] [illegible]త్రిక [illegible] స్థాపించు[illegible] [illegible]. ప్రారంభమున[illegible] ఆంధ్రో ద్యమమును [illegible] [illegible] [illegible] [illegible] "ఆంధ్ర" [illegible] ఆంగ్లేయ[illegible] పత్రిక [illegible]. [illegible] [illegible]స్వపరిపాలనా నాంధ్ర [illegible] స్వరాజ్య[illegible] [illegible] ఆంగ్లేయపత్రిక స్థాపి[illegible] [illegible] [illegible] [illegible] [illegible] లేదు.

ముగింపు

ఆంధ్రోద్యమమునకును జాతీయోద్యమమునకు గల యవినాభావసంబంధమును నాచే నైనంతవఱకు సూచించితిని. [illegible] ఆంధ్రమహాసభలో ని యన్యోన్యసంబంధమును గూర్చి [illegible]పాతముగ చర్చించి సిద్ధాంతీకరించుట కర్తవ్యము. ఆంధ్రుల యాశ యములన్నియు [illegible]యసాధనమునకై యున్నను దేశీయ మహాజనసభవా రంగీకరింతు రని నేను విశ్వసించు చున్నాను. ప్రముఖుల [illegible] [illegible] రాష్ట్ర నిర్మాణమును గూర్చి ప్రకటించియున్నది. దేశీయమహా జనసభవారు [illegible] ఆంధ్రుల యభీష్టములు నంగీక రింపకపోయినను, మనము నిరుత్సాహ [illegible]. మన యాదర్శములు [illegible] సత్యములు విశ్వా సము కలదని, వాని సఫలతకై [illegible] పట్టు దలను కార్యదీక్షను కలిగియుందుము, అవి కార్య రూపముగ సత్యములై పరిణమించక తప్పవు. ఆంధ్రుల యభీష్టములు ఫలప్రద మగుటకు భగవంతుఁ డనుగ్ర హించును గాక!

హైందవస్వపరిపాలన : ప్రాపంచికనాగరికత

పిల్లజమ్మారం గోవిందరాజు గారు, బి. ఏ.

స్వరాజ్యాందోళనము దేశము నలుమూలల వ్యాపించుచున్నది. పూర్వపు భేదములు వైమనస్యములు నశించిపోయినవి. హిందువులును మహమ్మదీయులును, అతివాదులును మితవాదులును, అందఱు నైకకంఠ్యముగా మున్నెన్నడు లేనట్లు దేశీయుల స్వరాజ్యవాంఛను ప్రపంచమునకు చాటిరి. పత్రికలు స్వరాజ్యవిషయిక చర్చలతో నిండియున్నవి. అనిబెసెంటు తిలకు గార్లు వేలకొలది ప్రజలకు స్వరాజ్యమంత్రోపదేశము గావించుచున్నారు. దేశమునందలి స్వరాజ్యసమితులును దేశీయమహాసభోపసంఘములును ప్రజలకు స్వరాజ్యతత్త్వమును బోధించుటకై సమకట్టుచున్నవి. యుద్ధానంతరము భారతీయనాయకు లింగ్లాండునకు బోయి బ్రిటీషు వారలకు హైందవప్రజల వాంఛలను స్వత్వములను తెలుపనున్నారు. హిందూదేశచరిత్రలో నూతనశకము ఆరంభింపబోవుచున్నది. మొగలాయి సామ్రాజ్యనాశనానంతరము భరతవర్షము దేశీయేతరుల పాలనకు లోనైనది. హిందూదేశపు పాలనము తిరిగి హైందవుల చేతులలోనికి రావలెనను కోర్కె యిప్పు డుదయించినది. ఈ చలనమును ఈ యుత్సాహమును క్రమమైన మార్గములలో ప్రవహింపజేసి, బలవత్తరమును నిరంతరము నగు నాందోళనమును కలిగించితిమేని, అనతికాలములోనే స్వరాజ్యస్థాపనము చేయవచ్చును. కాని, అట్టి యాందోళన మయుక్తియుక్తముగను దీర్ఘాలోచనఫలముగను నుండవలెను. ఊరక మాకు స్వరాజ్యము కావలెనన్న, లాభము లేదు. స్వరాజ్యమన నేమో, స్వరాజ్య మేల కావలెనో, లేనియెడల నష్టము లెవ్వియో, స్వరాజ్యసంపాదనవలన హిందూదేశమునకును బ్రిటీషుసామ్రాజ్యమునకును ప్రపంచమంతటికిని గలుగు లాభ మెద్దియో విపులముగను స్పష్టముగను ప్రకటింపవలెను.

అట్టి చర్చ కొంతవఱకు జరుగుచున్న దనుటకు సందేహింపపని లేదు. సామ్రాజ్యశాసనసభికులలో పందొమ్మిదుగురు దొరతనమువారి కంపిన విజ్ఞప్తివలనను, అఖిలమహమ్మదీయమండలివా రేర్పఱచిన యుపసంఘమును యావద్భారతజాతీయమహాసభోపసంఘమును చేరి సంప్రతించి నిర్ణయించిన వ్యవస్థవలనను, అనిబెసెంటు గారిచే ప్రకటితము లగు స్వరాజ్యకరపత్రములవలనను, జోసెఫ్ బాప్టిస్టా గారు తయారుచేసిన చిత్తు చట్టమువలనను, కామన్ వీలు వగైరా మొదలగు పత్రికలలో జరగుచుండు వాదములవలనను, స్వరాజ్యముయొక్క యాకారమును హిందూదేశభావిరాజ్యాంగతంత్రమును దొరతనమువారు వెంటనే ప్రసాదింపవలసిన సంస్కరణములును కొంతవఱకు నిర్ధారణమైనవి. స్వరాజ్య మేల కావలెనో, హిందూదేశమునకును బ్రిటీషుసామ్రాజ్యమునకును అట్టి స్వరాజ్యాగమమువలన కలుగు లాభము లెవ్వియో యను విషయములు సైతము విశేషచర్చకు లోనైనవి. అనిబెసెంటు గారి యుపన్యాసములు గాని మన దేశమందలి ముఖ్యమైన పత్రికలలోని వ్యాసములను గాని పరిశీలించితిమేని యిది వ్యక్తము కాగలదు. హిందూదేశము నూటయేబది యేండ్లనుండి బ్రిటీషుపాలనముక్రింద నుండియు విద్యావిషయమునను ఆర్థికస్థితియందును తోడి దేశములకంటె వెనుకబడియున్న దనియు, జపాను చైనా మొదలగు స్వతంత్రదేశము లతిత్వరితముగా నభివృద్ధి చెందుచున్న వనియు, దీనినిబట్టి చూడ హిందూదేశము గూడ స్వపరిపాలనమును పొందినగాని శీఘ్రముగా నభివృద్ధి చెందుట కవకాశము కలుగ దనియు అనిబెసెంటు గారును ఇతరు లనేకులును చాల పర్యాయములు నుడివియుండిరి. స్వరాజ్యమువలన మన దేశమునకు కలుగు లాభముల నింక ననేకములను వీరు పేర్కొనియున్నారు. హిందూదేశమునకు స్వపరిపాలన ముండెనేని, బ్రిటీషుసామ్రాజ్యాంతర్గతము లగు అధినివేశములకు పోవు హిందువు లిప్పటియట్లు నిర్లక్ష్యముగ చూడబడరు. హిందూదేశమునందు ఆత్మగౌరవమునకు భంగకరము లగు శాసనము లుండవు. ఆయుధశాసనము మాయమై పోవును. ముద్రణశాసనము రాజద్రోహసభాశాసనము హిందూదేశరక్షకశాసనము — ఇటువంటి శాసనములు ప్రజల స్వాతంత్ర్యమునకు భంగము కలుగజేయకుండును. కారణము తెలుపకయె పోలీసువారు ప్రజలను నిర్బంధావాసమునం దుంచి, దేశముయొక్క యొక కోననుండి మఱియొక కోనకు పంపరు. ఈ చర్చ యింతటితో ముగియలేదు. ఇంగ్లాండునకు కలుగు లాభములు గూడ నిదర్శనపూర్వకముగా చూపబడినవి. ఇండియా స్వతంత్రమై బ్రిటీషు సామ్రాజ్యముపట్ల నభిమానము కలిగియుండినపుడు, ప్రపంచములోనే దేశమును బ్రిటీషుసామ్రాజ్యము వైపు కన్నెత్తి చూడజాలదు. ఇండియా అస్వాతంత్ర్యస్థితియం దుండిన యెడల కలుగు నష్టములు ప్రస్తుతయుద్ధమువలన విశదీకరింపబడినవి. హైందవప్రజల రాజభక్తియందు పాలకులకు నమ్మక ముండక పోవుటచేతను, ఆయుధశాసనము మొదలుగాగల శాసనములవలనను, హైందవజనసంపద సామ్రాజ్యమునకు గొప్ప విపద్దశయం దుపకరింపలేదు. ఈ వాదమునకు అమృతబజారుపత్రికాసంపాదకు లగు మోతీలాలు ఘోషు గారు తమ వ్యాసములవలన చాల ప్రాబల్యము నిచ్చియున్నారు. ప్రాపంచికచరిత్రను బట్టి చూడ, అంతర్దేశీయమిత్రత్వమును శత్రుత్వమును అశాశ్వతము లనియు, నేడు మిత్రులుగా నున్నవారు రేపు శత్రువులు గావచ్చుననియు, అందువలన ఇంగ్లండు తన ప్రస్తుతమిత్రు లందఱును తన కెల్లప్పుడు సా

అపూర్వమైన నవలలు!　　పదిహేడు పుస్తకములు!!　　ఉత్కృష్టమైన నవలలు!!!

శ్రేష్ఠమాసము లోపల కొనువారికి తగ్గింపు వెల.

లీలా లేక సురేంద్రనగరరాణి

వెల ప్రతి 1-కి 1—0—0　　　రి. పి. చార్జి 0—9—0

ఇంతకన్న సుందరమైననవల లేదని చదువువారందరును చెప్పకతప్పదు. చదివిచూచినచో దీని మాధుర్యము తెలియును. తన కాపురుని చంపించ ననేకయుపాయములు చేసి తుదకు పట్టు వడి పరలోకవసుంగిన అంకిరెడ్డి యొక్కయు, పనివాండ్లను చెప్పి నాటక మెట్టిదుష్కృత్యములకైన నొడిగట్టుచుండు దుర్మార్గుని కొప్పయును మార్పి సన్మార్గమునకు దెచ్చిన మదనసుందరి యొక్కయు, దొంగలకు నాయకుడై సాహసకార్యంబులొనరించుచు మదనమంజరి హితోపదేశంబుల చెవియొగ్గి సజ్జనశేఖరుండైన [illegible] నమోహనునియొక్కయు (వీని నామాంతరము [illegible]) దైవవశమున దర్శించుటకై పడరానిపాట్లుపడిన లీలా [illegible] లయొక్కయు, వీరికందఱికిని శ్రేయోదాయకమైనిలిచి కావలసినసహాయమును చేయుచుండిన యోగినియొక్కయుం జరిత్రములు సుకరముగ వర్ణింపబడి యానందమును గలిగించును. ప్రతియింటనుండదగిన పుస్తకములలో నిదియు నొకటి.

మిత్రద్రోహము

వెల ప్రతి 1-కి 0—8—0　　　రి. పి. చార్జి 0—3—0

ఇది మిగుల చమత్కారమైన నేరపరిశోధకనవల. దీనను మిగులనాస్తియుండగు స్నేహితునకు మితిమీఱినధనము సంప్రాప్తమగుటను నోర్వలేనివాండై యువురకు జిక్కగా దెలిసిన (యుండు నెడ స్నేహితునకు మిగుల బరిచయముకలదని యెల్లరకు దెలిసిన) యొక సముపతిని కొండ్లాడి దారిని జంపి మాయపరిచేతులను పార్సెలుచేసి స్నేహితునకువచ్చు నెంగ్లపార్సెలులలో నొకపార్సెలుగా బంపును. మరల నెప్పటివలె నా స్నేహితునితోడనే యుండి తాను విచారించుచు తన స్నేహితునకు విరోధముగా దప్పు సాక్ష్య మిచ్చును. స్నేహితుండు బందీకృతుండగును. ఆవల నొక నేరపరిశోధకుడిచే నిరపరాధియుక్కతలన జంపినవాండు వీడని తెలిసి మిగులనాశ్చర్యమును శోకమును గలిగించును. ఇకనాకు [illegible] దీని చదివి యానందింపుడు.

మాధవరావు (అను) సహోదరవాంఛ

వెల ప్రతి 1-కి 0—4—0　　　రి. పి. చార్జి 0—2—0

తమ్ముని ప్రాణంబులు దప్పింపబ్రయత్నించిన యన్నమై నాయమ్మకు, తనయన్న తన్ను జంపవచ్చినటులను తాను రక్షింపఁబడినటులను తల్లికి జెప్ప తల్లికిని అన్నకును ద్వేషమును కల్పించును. ఆవల తమ్ముండు తన శాతనుజంపును. అన్నకది తెలిసి యా నేరము చేసినవానిని చినతల్లివలన దెలిసికొనియు, దానే చేసినటుల పోలీసులలో నొప్పుకొనును. ఆవల నిజము బయటపడితమ్ముడు చిక్కుకొనును. ఇది చిన్నదైనను మిగుల మాధుర్యమైనది. ప్రతివారు చదువదగినది.

యశోధర

వెల ప్రతి 1-కి 0—12—0　　　రి. పి. చార్జి 0—[illegible]—0

[illegible] యొక్క [illegible] కుమారిక [illegible] ఆమె [illegible] రూపంబులలో [illegible] పతివ్రతా [illegible] ఆమె [illegible] సంపన్నురాలు [illegible] తన [illegible] శాస్త్రములు [illegible] వివాహము [illegible] లేదు. [illegible] ఇంటిలో [illegible] కన్యల [illegible] యుంగరమును [illegible] మరియు [illegible]

మాయావిని జయించిన [illegible]

ఇందు [illegible] యొక్క [illegible] చెప్పబడెను. అయిన [illegible] "కలుషు [illegible]" [illegible] యుండు [illegible] వేదాంతపరులకు [illegible] దీనిందీసి [illegible] కలదు. ప్రతి 1-కి 0 10-0

గుప్తానందవల్లియను

అద్భుత జగదేకరంభ కథ

ఇందున్న సాటిలేనివవచ్చు చమత్కారకథలు కలవు. ఇందుగల కంద [illegible] గమ్యాసపరచు మరిలమైనవి. శాస్త్రోక్తమనకము, నా బంధములు అపూర్వములు. ఈ పుస్తకము [illegible] టిగాకవచ్చు నైపుణ్యకథ మిగుల [illegible] కగుబరోకరసవరితము. [illegible] లక్ష్మియను కథయు గలది. అది చదువుటకు నింపై నీతిదాయకమై నవరసభరితమై యుండును. ప్రతివారును చదివి యానందింపవలసిన కథలు నవీన నవలల శైలి ననుసరించియే యుండును.


ప్రతి 1-కి వెల 0—10—0

ఆనందబోధినీ ఆఫీసు,　　　సాహుకార్ పేట మదరాసు.

ఐరోపాఖండ యుద్ధచరిత్రము

ప్రథమ భాగము

ప్రస్తుతము ఐరోపాఖండమున జరుగుచున్న యుద్ధవర్ణనలు గల చరిత్రము



ఇందు ఈయుద్ధము జరుగుటకు గల ముఖ్యకారణములు విస్తరించి చెప్పబడియున్నవి. ఇంతియేగాక జర్మని, ఆస్ట్రియా, ఒస్ట్రేలియా, రషియా, ఫ్రాన్సు, ఇంగ్లండు, ఇటలీ, టర్కీ, వీని పూర్వచరిత్రము లిందుండుట చేత నిది ప్రతియింట నుండవలసినది. ఈ యుద్ధము జరుగకె యాపుటకై జరిగిన రాయబారములు చేసిన బ్రహ్మప్రయత్నములు, అవి విఫలంబులగుటయు, యీ విషయమై శత్రు మిత్రమండలివారి యభిప్రాయములు తెలిసికొనగోరువారి కీ గ్రంథమువలె యాథార్థముగ నుండునది యుండదు.

వెల ప్రతి 1-కి 0-8-0

ద్వితీయ భాగము

ఇందు యుద్ధారంభకాలమున జర్మనీ వార్లు బెల్జియము స్వాతంత్ర్యమును నిరాకరించి బెల్జియం లక్సెంబర్గు రాజ్యములపై దండెత్తి నాశనముచేయుట, బెల్జియనుల సాహసము, ఫ్రాన్సు రష్యాలపై దండెత్తుట, ఆ దేశసైనికులు లట్టికేగి సరిహద్దుల సంగ్రామము, గెలుచుట మొదలయిన యన్నియు నింపుకొనుటచే నందఱును చదివి తీరవలసిన గ్రంథము. ఈ రెండవభాగము నందలి విషయములు నొక్కి వ్రాసినవారికి ముఖ్యమైనది కాదు. ఇంగ్లండునందు బ్రచురింపబడు గ్రంథములు నిటీవల వృత్తాంతపత్రికలనుండి సంగ్రహించి వ్రాయబడినది కొన్ని ప్రతులే కలవు.

వెల ప్రతి 1-కి 0-12-0

పై రెండుభాగములును కలిసి కొనువారికి మాత్రము రెండుభాగములు ఒకటిగా ఇవ్వబడును.

ఈ సంవత్సరము ఆషాఢ మాసాదివఱకు అనగా శ్రీశ్రీశ్రీ అమావాస్య లోపల శ్రీలా మొదలు గాను గల పుస్తకములను కొను ఆంధ్రపత్రిక చందాదారులకు 100 కి 25 వంతున (మామూలు పావలాచొప్పున) కమీషను యివ్వబడును. ఆపై నెవరికి నియ్యబడదు గావున ఈ యదనును జాగ్రత్తసేయక ప్రతిగ్రామమునుండి ఒక్కప్రతిని తెప్పించుకొనుడు. మామూలుగ కొనువారికి కమీషను లేదు.

ఈ పైగ్రంథములు కోరువారు దిగువనియున్న నామాంకము వ్రాసికొనవలయును.

య్యాయ చేయుచుండు గని తలంపంగూడ దనియు వారు చెప్పియుండిరి. బ్రిటీషు సామ్రాజ్యమునకు భావికాలమున జపానునుండియు చైనానుండియు హాని కలుగవచ్చు నని నిరూపించిరి. జపాను పెరుగుచున్న దేశము. జనసంఖ్య అతిత్వరితముగా హెచ్చుచున్నది. కాని, నేలు దేశములకు పోద మున్న ఇంగ్లాండునకువలె వారి కధినివేశములు లేవు. ఎప్పటికైనను వారు బ్రిటీషు సామ్రాజ్యమునందలి కొన్ని భాగములను కబళించుటకు ప్రయత్నింపవచ్చును. మంగోలియను జాతివారగు జపానీయులును చీనాదేశజులును ఇకముందు కలసి యుండెదరనుట కూడ నిస్సంశయము. అప్పుడీ రెండు దేశములును కలసి (పదునైదేండ్లవారినుండి నలువదియైదేండ్లవారివఱకు లెక్కించితిమేని) పదునాలుగు కోట్ల సైనికులను యుద్ధరంగమునకు పంపగలిగియుండును. అట్టి కష్టసమయము వచ్చునపుడు హిందూదేశజు లిప్పటియట్లే అస్వతంత్రులును నిరాయుధులు నైనచో, ఇంగ్లండు ఒక కోటిన్నఱ తెల్ల సైనికులతో యుద్ధము చేయవలసి యుండును. అటుగాక, ఇండియాకును ఈజిప్టునకును స్వరాజ్య మిచ్చినచో పదునొకండు కోట్ల సైనికులను కలిగియుండును. ఇంక ననేక విధముల హైందవస్వపరిపాలనము బ్రిటీషుసామ్రాజ్యక్షేమమున కావశ్యక మని ఘోషగారు చూపియున్నారు.

కాని, ఈ వాదముల నన్నిటిని జాగరూకతతో పరీక్షించు వారి కొక విషయము తోచకమానదు. ఇంతవఱకెవరును ఏనాటను స్వతంత్రహిందూదేశమువలన ప్రపంచమున కేమైన లాభ ముండునో యుండదో ప్రశ్నించియుండ లేదు. అట్టి ప్రశ్నయొక్క యావశ్యకత ప్రత్యక్షమే. ఈ ప్రశ్నకు మన మిచ్చు ప్రత్యుత్తరమునుబట్టి, విదేశీయులు మన యుద్యమమునెడల నుదాసీనత చూపునదియు లేక యుత్సాహమును సానుభూతిని చూపునదియు నిశ్చయింపనగును. హిందూదేశజులకు స్వరాజ్యము వచ్చుటే ప్రపంచమునకు లాభ మని కొందఱుదారమనస్కులు తలంపవచ్చును. ఇంగ్లండులోని "యూనియన్ ఆఫ్ డెమాక్రటిక్ కంట్రోలు" (అంతర్దేశీయవ్యవహారములు ప్రజాధీనములు కావలె నని వాదించు సంఘము) వంటి ప్రతిష్ఠాపనలు స్వపరిపాలనము ప్రతిదేశముయొక్కయు జాతియొక్కయు స్వత్వ మనియు, ప్రపంచమునందు శాంతిస్థాపన కట్టి స్వపరిపాలన మావశ్యక మనియు వాదింపవచ్చును. కాని, ఒకటి రెండు సంస్థాపనలును పది పదునైదుగురు విశాలహృదయులును మాత్రమే గాక విదేశీయులలో ననేకులు మన యాందోళనముపట్ల సానుక్రోశులు కావలె నని కోరెదమేని, మన యుద్యమమువలన ఇంగ్లండిండియాలకే కాక ప్రపంచమంతటికి కూడ కొన్ని లాభములు చేకూరు నని ప్రదర్శింపవలసిన భారము మనపై నుండును.

అట్లు ప్రదర్శించుటలో ఇదివఱకు మన ముపయోగించుచు వచ్చిన వాదములును యుక్తులును నుపకరింపవు. మన దేశమందలి గొప్ప యుద్యోగము లన్నియు విదేశీయుల చేతులలో నున్నవనియు మనకు స్వరాజ్య మిచ్చినయెడల నవి మనకే లభించు ననియు చెప్పినచో ప్రయోజనము లేదు. మన దేశమునం దుపయోగపడుచున్న దూది బట్ట లన్నియు విదేశములనుండి [illegible] చున్న వనియు, [illegible] దేశమునందలి పరిశ్రమ [illegible] యార్థికస్థితి [illegible] స్వపరిపాలన మావశ్యక [illegible], వాదించినచో ప్రయోజనము లేదు. [illegible] యుద్యోగములు ఆంగ్లులకు గాక హైందవులకు లభించినచో ప్రపంచమున కేమి [illegible]? [illegible] హైందవులు [illegible] గాక [illegible] ప్రపంచమున కేమి లాభము? మనము స్వరాజ్యముకొఱకు ప్రయత్నించుచున్నాము. సరే కాని, [illegible] రాజకీయస్వాతంత్ర్యమునకును మాత్రమేనా? [illegible] ప్రపంచమునకు [illegible] నున్నదా? హైందవ స్వరాజ్యం [illegible] ఇంగ్లాండు-ఇండియాల సమస్య మాత్రమే కాదు. అది ప్రాపంచిక సమస్య. దాని నిర్వహణము ప్రాపంచికాభివృద్ధికి తోడ్పడును. దాని యభావము ప్రాపంచికాభ్యుదయమునకు కారణ [illegible]. [illegible] దేశ [illegible] గాను, ప్రపంచమునకు [illegible] కలుగ [illegible] దని ధైర్యముగ చెప్పవచ్చును. [illegible] ముగా నుండనోపు.

ప్రాపంచిక [illegible], అనేక యుద్ధములకును విప్లవములకును కారణ [illegible]. అదే జాతీయత. జాతీయతాశబ్ద [illegible] కష్టము. జాతీయతకు [illegible] ఆవశ్యకము. [illegible] నను నియమము లేదు. ఎన్ని భాషలు మాటలాడినను, ఎన్ని [illegible] ముల నవలంబించినను, ఒక భూభాగమునందు [illegible] ప్రజాసమూహమును ఒక జాతి యని పిలువవచ్చును. [illegible] తెలుగువారు కలరు. మహారాష్ట్రీయులు [illegible]. అరవ లున్నారు. బంగాళీ లున్నారు. [illegible] లున్నారు. కాని, [illegible] హైందవులము. భారతభూమి మన మాతృదేశము. ఈ భావము ఈ యనురాగము— ఇదియే జాతీయత. ఈ జాతీయతాభావము వేర్వేఱు కాలములందు వేర్వేఱు రూపములు దాల్చినది. ఒకప్పుడు విదేశీయుల యధీనమం దున్న దేశములకు ఈ జాతీయత స్వరాజ్యసంపాదనకు కారణభూత మయ్యెను; విడిపడియున్న భాగములను కలుపుటకు తోడయ్యెను. మరియొకప్పుడు పరపీడనకును పరరాజ్యాక్రమణమునకును అవకాశము కలుగజేసెను. పందొమ్మిదవ శతాబ్దమునందు ఇటలీ ఆస్ట్రియావారి ప్రభుత్వమునుండి విడిపోవుటకును, ఇటలీయందలి వేర్వేఱు పాలనములు గల రాష్ట్రము లన్నియు ఒకే రాజునకును లోబడుటకును ఈ జాతీయతాప్రభావమే. జర్మనీ నెపోలియను నధికారమునుండి బయల్వెడలి [illegible] జర్మనుసామ్రాజ్యముగా మాఱునపుడు కూడ ఈ జాతీయతాశక్తియే వెనుకనుండి కార్యములను నడపుచుండెను. కాని, జాతీయత యిటులే యెల్లప్పుడును ఆత్మసంరక్షణమును ఆత్మోపలబ్ధికిని మాత్రమే వినియోగపడ లేదు. ప్రజల యుద్దేశములు తృష్ణలు మనోరథములు మాఱినకొలది

జాతీయతావిధులను మాఱఁజొచ్చెను. మన దేశమును పరుల యధీనమునుండి తప్పించి స్వరాజ్యమును నెలకొల్పినంత మాత్రమున మన విద్యుక్తధర్మము నెఱవేఱనేరదు. మన దేశ మితరదేశములను తనకు పరతంత్రములుగా చేసికొనవలెను. విదేశములకు శాస్త్రనష్టము కలిగినను సరే, ధననష్టము కలిగినను సరే, జననష్టము కలిగినను సరే కాని, మన దేశస్థులు బాగుపడవలయును, ధనికులు కావలెను, తక్కిన దేశములు మన దేశమును జూచి భయపడవలెను, విజయిత కలిగి నడచుకొనవలెను. సకల ప్రాపంచిక రాజకార్య పరిష్కారము నందును మన మాట నెగ్గవలెను. మన నాగరికత తక్కిన నాగరికతలను ప్రపంచమునుండి తుడిచివేయవలెను. ఈ యభిప్రాయములు జాతీయతకు నేఁటి కర్థము నిచ్చుచున్నవి. ఇవి ప్రబలినకొలఁది ప్రపంచమునందు శాంతికి నిలువ నీడయుండదు. ప్రతిదేశమును తక్కిన దేశములను తన శత్రువులుగానే భావించుచుండును. సకలదేశములును సహృదయభావమున పరస్పరసాహాయ్య మొనరించుచు అన్యోన్యసంసర్గమువలన కలుగు లాభములను పొందుటకు బదులు, వీలగునప్పుడెల్ల ఒండొంటిని నిగ్రహించుకొనుటకే ప్రయత్నించుచుండును. ప్రస్తుతప్రాపంచికస్థితి పరికించిచూచిన, ఈ జాతీయతాస్వార్థప్రాధవమే సకల కలుగడల నెదుర్కొనుచున్నది. జర్మనులు తమ పరిజ్ఞానమును సకలదేశములు గౌరవింపవలెనని కోరుట యేల? జపాను చీనాసామ్రాజ్యపాలనములో మాటిమాటికి జోక్యము కలిగించుకొనుటేల? చీనాదేశము ఇతరదేశములయొద్ద నప్పుపుచ్చుకొనుటకు ముందు తన యనుమతిని పొందవలెనను నియమ మెందుకొఱకు? అమెరికాకు మెక్సికో మొదలగు రాష్ట్రములను తనలోఁ గలుపుకొనవలెనను కుతూహల మేల? కాన్స్టాంటినోపిలునగరమును సంపాదింపవలెనను రష్యనుల పట్టుదల కేమి కారణము?

ప్రపంచ మిప్పుడు మిక్కిలి విషమావస్థయం దున్నది. ఈ విషమావస్థనుండి తప్పించి ఆరోగ్యావస్థకు తేవలయునేని, జాతీయతామాత్రమునకు క్రొత్త వ్యాఖ్యాన మొనరింపవలెను. తన యిల్లు చక్కఁబెట్టుకొనుచు ఒరులకు సాయము సేయఁజాలునదే జాతీయత యని ప్రకటింపవలెను. ప్రతిమనుష్యుఁడును స్వార్థముకొఱకే గాక జాతికొఱకును దేశముకొఱకు నెట్లు పాటుపడవలెనో, ప్రతిజాతియు ప్రతిదేశమును అటులే తనకొఱకే కాక ప్రపంచముకొఱకు పాటుపడవలెనని బోధింపవలెను. తన స్వధర్మమును తాను నెఱవేర్చుకొనుటకు స్వాతంత్ర్యమును పరుల జోక్యము లేకుండుటయు ఆవశ్యకమైనపుడు, ఇతరదేశములకు కూడ నటులే యవి యావశ్యక మని తెలిసికొనుట న్యాయమును ధర్మము నని ప్రచురింపవలెను. ఈ నవీనజాతీయతాధర్మమును జగతమును ఉపదేశించుటకొఱకు భారతదేశమే సమర్థము. తన యాధ్యాత్మికసంపదలతో, తన సకలమతసంగమముతో, తన పుత్రుల స్వభావజనితమగు స్వార్థపరిత్యాగముతో హిందూదేశమే యీ ఘనకార్యమునకు నిస్సందేహముగా తగియున్నది. ఈ సంగతి తలఁచినపు డెల్ల అరవిందఘోషు వాక్యములు జ్ఞప్తికి రాకమానవు: "జాతీయత దైవికమును సాత్వికము నగు మతము." వేఱొకచోట: "మీకు నిజమైన నమ్మిక మున్నదా? లేక వట్టి రాజకీయాభిలాషయేనా? స్వార్థపరత్వమే ఇంకొక రూపున విశాలముగ కానవచ్చుచున్నదా? ఇతరులు మిమ్ము బాధపెట్టుచున్నటులే మీరు కూడ ఇతరులను బాధపెట్టఁగలిగియుండుటకై స్వాతంత్ర్యమును కోరుచున్నారా?" డాక్టరు ఆనందకుమారస్వామి గారొకచోట నిటులే చెప్పియుండిరి: "ప్రాపంచికసేవయందే జాతీయత సార్థక మగుచున్నది." సూక్ష్మముగా స్పష్టముగా గంభీరముగా నూతనజాతీయతావాద మీ వాక్యములయందు కానవచ్చుచున్నది.

హైందవస్వపరిపాలనవలన ప్రపంచమునకు కలుగు లాభ మీ జాతీయతావిధినిరూపణ మొక్కటియే కాదు. పూర్వము హిందూదేశము ప్రాపంచికనాగరికత కనేకవిధముల తోడ్పడెను. కాని, హిందూదేశముయొక్క విధికృత్య మంతయు నంతటితో నెఱవేఱినదని తలఁపఁబనిలేదు. ప్రాచీనభారతవర్షము ప్రాపంచిక విజ్ఞానమునకు విలువైన పొసంగియుండెనేని, నవీనభారతవర్ష మియ్యవలసిన దంతకంటె నెక్కువ కలదు. పాశ్చాత్యదేశములలో యంత్రసాహాయ్యముతో వస్తునిర్మాణము చేయుటవలన ననేక సాంఘిక సమస్య లుదయించినవి. యంత్రాగారాధికారి యొకవంక కోట్లకొలఁది ధన మార్జించుచుండఁగా, ఎవరి కష్టమువలనను నిరంతరపరిశ్రమవలనను ఆ ధన మార్జింపఁబడెనో అట్టి కూలివాండ్రు నిఱుపేదలై బాధపడుచున్నారు. ఒకవంక దివ్యసౌధములు, మనుష్యసుఖమునకు ధనమును ప్రకృతిశాస్త్రమును ఇయ్యఁగల సకల సదుపాయములు. వేఱొకవంక గుడిసెలు లేమి త్రాగుడు అపరిశుభ్రత. ఈ విపరీతార్థికభేదములును వాని వెన్నంటివచ్చు నసంతుష్టియు విప్లవములను తుదకు పాశ్చాత్యసంఘనాశనమును కలుగఁజేయునని కొందఱు సాంఘికశాస్త్రపారీణులు చెప్పుచున్నారు. యంత్రాగమమువలన ఇతరము లగు కీడులు కూడ కలుగుచున్నవి. గొప్ప పట్టణములయొక్క యంద మంతయు ఆకసమునకు పొడుచుకొనియుండు పొగగొట్టములచే పాడగుచున్నది. గాలి యంతయు పొగతోను మసితోను నిండి యపరిశుభ్రమగుచున్నది. నదీజలము రాసాయనికవస్తువిసర్జనమువలన విషతుల్యము గావింపఁబడుచున్నది. అన్నిటికంటె ముఖ్యమైనది, కార్మికుఁడు తన కల్పనాకౌశలమును చూపుట కవకాశము లేక పనియందు నిరుత్సాహి యగుచున్నాఁడు. ప్రొద్దు పొడిచినది మొదలు సాయంత్రమునకును యంత్రములను నడపుటతోనే ఒకే మోస్తరు పనిలోనే కాలము పుచ్చవలసివచ్చుటచే, విసుగు నిస్పృహ జీవితమునందు నసహ్యము జనించుచున్నవి. అఖిలమానవకోటియు సుఖింపవలెనన్న, ఈ సమస్యల కన్నిటికిని సంతుష్టికరము లగు సమాధానములు కనుఁగొనఁబడవలెను. మనుజుఁడు తాను నిర్మించిన యంత్రముల కిప్పటియట్లు బానిసగా నుండుటకు బదులు యజమానుఁడుగ నుండవలెను. యంత్రములు మనుష్యునకు సుఖము నిచ్చుచుండవలయును గాని, మానవప్రపంచముయొక్క యందమును సంతోషమును పోఁగొట్టుటకును వేలకొలఁది జీవులను నిరుత్సాహులుగా చేయుటకును

సాధనములు కాఁగూడదు. విపరీతార్థికభేదముల కిప్పటియట్లు తా వుండఁగూడదు. మనచుట్టు నొకమాఱు చూచితిమేని, పూర్వాచారములవలనను ప్రస్తుతస్థితివలనను ఈ కార్యమునకును హిందూదేశమే తగియున్నదని వెంటనే వ్యక్తమగును. జపాను చీనాలు పాశ్చాత్య సంఘముల దారినే త్రొక్కినవి. హిందూదేశము మాత్రమే పాశ్చాత్యపారిశ్రామికపద్ధతి యను సుడిగుండమునందు పడకయున్నది. పూర్వచరిత్ర దీసినచో, హిందూదేశ మనేకశతాబ్దములు పారిశ్రామిక దేశముగా నుండినను ప్రస్తుతవిషమసమస్యలవంటి సమస్యల కెన్నఁడు నెడ మీయలేదు. కావున నొకరిక్రింద కూలికిఁ గాక తనంతట తానే స్వతంత్రముగా పని చేయుటకును, తన కల్పనాశక్తిని చూపుటకును కర్మకారున కవకాశము కల్పించి, పాశ్చాత్యదేశములందు పనివాండ్రకును పెట్టుబడిదారులకును కలుగుచుండు భేదములవంటి భేదములకు నెలవు లేకుండఁ జేయు మహామార్గ మొకటి కనుఁగొను విధి మనయం దున్నది.

ఈ సాంఘికసమస్యలను రాజకీయసమస్యలను వదలి భారతీయవిజ్ఞానమువంక తిరిగితిమేని, దాని సంగ్రహణమువలనను అభివృద్ధివలనను ప్రపంచమున కెంతే మేలొనగూడునదియు విదితము కాఁగలదు. హైందవచిత్రలేఖనము హైందవశిల్పము హైందవసాహిత్యము హైందవసంగీతము ప్రపంచమునకు నేర్పవలసినది చాలఁ గలదు. పాశ్చాత్యశిల్పమునకును చిత్రలేఖనమునకును మన శిల్పమునకును చిత్రలేఖనమునకును చాల వ్యత్యాస మున్నది. పాశ్చాత్యులు చూచినది చూచినట్లే చిత్రింతురు. మన శిల్పుల పద్ధతి వేఱు. విగ్రహముయొక్క రసమును గ్రహించిన పిమ్మట ఎట్లు చిత్రించిన ఆ రసము బాగుగ వ్యక్త మగునో అట్లు చిత్రింపఁజూతురు. వారిది ప్రత్యక్షపద్ధతి. మనది మానసికపద్ధతి. మన పద్ధతి వారిదాని కెందును తీసిపోదు. అంతకంటె ఉత్కృష్టమైన దని కూడ చెప్పవచ్చును. కాని, ప్రస్తుతాధికారుల క్రింద హిందూదేశ ముండుటవలన, ఈ శిల్పములు ఈ కళలు క్రమముగా క్షీణింపవలసినవి. వారి యభిప్రాయములు వేఱు. వారి గుణాలు వేఱు. వారి యభిమానములు వేఱు. హిందూదేశస్థులు తమ దేశపాలనమును తమ చేతులలోనికి తీసికొనిననాఁడే, ఈ శిల్పములు నవజీవముతో నూతనసంపదలతో మనుష్యులకు సంతోష మొసఁగూర్చును. ప్రాపంచిక విజ్ఞానము సర్వాంగసుందరముగ నుండవలెనేని, హైందవశిల్పములును హైందవకళలును ఇతరదేశముల కళలవలెనె అభివృద్ధి బొంది మానవజీవితమునందు తమ కుచిత మగు స్థానము నొందవలెను.

మనము పేర్కొనిన కార్యములలో దేనినైనను అస్వతంత్ర హిందూదేశము చేయఁజాలదు. మహాబలవంతుని తెచ్చి కాళ్లు చేతులు కట్టివేసి, 'నీ బలమును ప్రదర్శింపు' మనిన లాభము లేదు. వాని కట్లు విప్పివేయుము. వానికి తన బలము నభివృద్ధి పొందించుకొనుటకును కార్యరూపమున చూపుటకును అవకాశము లిమ్ము. అప్పుడు నీ వతని పటుత్వమును శౌర్యమును గాంచుట చూడఁగలవు. అటులే తన స్వధర్మమును నెఱవేర్చుకొనుటకును తన జాతీయవ్యక్తిత్వమును ప్రకటించుకొనుటకును హిందూదేశమునకు స్వాతంత్ర్య ముండవలెను. అప్పుడే సార్వజనీనధర్మమునకు పరిపూర్ణత కలుగును. అప్పుడే హైందవపరిజ్ఞానము మానవజాతియును సుందరమైనదిగను సుఖదాయకముగను చేయఁగలుగును. అప్పుడే హిందూదేశము ప్రాపంచికనాగరికతకును లోకకళ్యాణమునకును తోడ్పడును.

తుంగభద్ర

రాళ్లపల్లి గోపాలకృష్ణశర్మ గారు

పాంథ! కను మల్లదే తుంగభద్ర! ఋశ్య
మూకగిరి ప్రక్క మిగుల నుప్పొంగి కోప
ఘూర్ణితాకృతియై రోజుకొనుచు లోక
మెల్ల నుద్వృత్తి కబళింప నెంచి పోలె
తరఁగనాల్కలఁ జాచుచు, దరుల నెల్ల
నప్పళించుచు దూకెడి నతిరయమున!
మందగమనకు నీ వేగ మెందుఁ గలిగె?
జడమయాత్మకు నెట్టు లీ శౌర్య మబ్బె?
ఇన్ని యేండ్లకుఁ బై నిప్పు డెట్లొ మఱచి
చూడ్కి నిగిడించి వలప్రక్కఁ జూచెఁబోలు?
చూచిమాడక మును మహోశాల మగుచు
వెల్లువారిన వీటి సాటియౌ విజయనగరి
నేఁటి దుర్దశ మనసున నాటెఁబోలు?
నాటినంతన శోకాగ్ని గాటమగుడు
నలిసి గుండియల్ నిలువు నీ రయ్యెఁబోలు?
అగుడుఁ గోపించి కాఁగాము లరయలేక
పగను సాధింపఁ గోరి ప్రపంచ మెల్ల
మ్రింగఁ బనివూని యిట్టు లుప్పొంగెఁబోలు?
శస్త్రధరయోధవీరసంచయము నిలుచు
పెద బురుజుల నూజలు గెరిగె నేఁడు;
గున్నమావుల సవటులఁ గన్న చోట్ల
నెల్ల నుమ్మెత్త లూగుచు తెగసె నేఁడు;
అతులనిత్యోత్సవపదంబులైన దేవ
తాలయముల ఖరాళి పొర్లాడె నేఁడు;
మగువగానాల గీలముల్ మలయు చోట్ల
గూబపింపా రొదలు వినఁగూడె నేఁడు;
కమ్మకస్తురి తావులు గలుగుచోట్ల
పూతిగంధంపు వాసనల్ పొదలె నేఁడు;
అశ్వరథగజవాటిక లైన చోట్ల
చెవులపోతులు నక్కలు సేరె నేఁడు;
ఆంధ్రసామ్రాజ్యలక్ష్మికి నాటుపట్టు
వ్రయ్యలై కూలి నేలపా లయ్యె నేఁడు!
ఇట్టి దశఁ జూడ మనమున నెరియకున్నె?
పలు తెలుంగుల రోస ముప్పతిలకున్నె?
ఉష్ణవారి కనులనుండి యురులకున్నె?
కాని, యొడ్డ తప్పేమియు కలుగ దిందు;
కరము మతిమాలి యామాఁడు తురకమూఁక
దాఁటనిచ్చితి, దాన నింతయును గలిగె;
పాపుపడె వీడు, నీవును పాడుపడితి;
తుంగభద్రమ్మ! యిపు డేల త్రుళ్ళిపడఁగ?

స్వరాజ్యము

భోగరాజు పట్టాభిసీతారామయ్య గారు, బి. ఏ., ఎమ్. బి., సి. ఎమ్.

పది సంవత్సరములకు పూర్వము స్వదేశోద్యమముతో ప్రారంభించి 1906-వ సంవత్సరము కలకత్తా నగరరాజమున భారతరాజ్యాంగ ప్రపితామహు డగు శ్రీ దాదాభాయి నౌరోజి గారి యాధ్యక్ష్యము క్రింద జరిగిన దేశీయ మహాజనసభయందు స్వరాజ్య ధర్మప్రకటనములో సిద్ధి నొందిన జాతీయోద్యమము రానురాను సంస్థాపనమునకు చేరువ య్యై, బహుజనాంగీకృత మై, అటులే అధికారుల యంగీకారమును బడసి, దేశీయుల కెల్ల కార్యోత్సాహమును కల్పించుచున్నది. జాతీయజీవితమునందు నేటి యాదర్శము రేపటి చరిత్రగను, నిన్నటి భావములు నేటి ప్రతిష్ఠలుగను పరిణమించుట మనము గాంచుచున్నాము. కావుననే పది సంవత్సరముల నాటి యాదర్శములు నేటి కార్యక్రమములలోని ప్రధానాంశము లగుచున్నవి. స్వదేశోద్యమమునందలి ఆ ప్రయత్నము లన్నియు నప్పటి భారతదేశచరిత్రలోని వివిధ ఘట్టములు గా నై యున్నవి. 1885 మొదలు 1906 వరకు మహాసభ ప్రజ్వలింపజేసిన సుపరిపాలనాభ్యర్థనము నడచిన దినముల స్వపరిపాలనాభ్యర్థనమునకు తావిచ్చి భారతచరిత్రలో నూతనశకమును నుపక్రమింపజేసెను.

ఈ స్వపరిపాలనము "స్వరాజ్య" నామము క్రింద ప్రజల సౌభాగ్యములను వికసింపజేసి వారి యావేశములను కార్యాచరణ మార్గమునకు త్రిప్పుచున్నది. స్వరాజ్య మను పదము కొన్నాళ్ళు భిన్నాభిప్రాయ ములకు గురియై నిందాస్పదమై యుండెనని యభిప్రాయము. కొందరు దీనిచే నా పదము ద్రోహాభావముతో నిండినది. కాని, పదప్రయోగమునందు అంతా దాని భావమే పరమ ప్రమాణము. ఎందుచేత నొక పదము అనాదరణీయ మగునో యది వేరు, భావముయొక్క యుత్కృష్టగుణములు నిలిచి యుండును. ఎప్పుడు అన్యాయము కలిగింపదో అప్పుడే యుత్కృష్ట మగు నమస్కారమును కల్పింపవలెను. స్వాతంత్ర్యము సౌభ్రాత్రము సమానత్వము కాంతివంత మున్న ఈ పదములచే సూచింపబడు భావముల యొక్క చరిత్ర యంతయు నిందులకు నిదర్శనము.

పూర్వకాలమునందును మనుష్యు లిట్టి భావములకు తమ ప్రాణములను సమర్పించిరి. ఇట్టి పదముల నుపయోగించుటయే వాని భావావేశముల నొందుట. ఆవేశమువలన కార్యసాఫల్యము గలిగి స్వరాజ్య మెప్పుడు సిద్ధించునో, అప్పుడు స్వరాజ్యపదము రాగద్వేషముల కాకరము గాక, గుణవిహీన మైన పదజాలమునందు చేరగలుగు. ఇదియే ప్రపంచధర్మము. ఒకసారి ప్రతిష్ఠాపనల రూపకముగ పరిణమించిన సిద్ధాంతములును భావములును రాజకీయాభిప్రాయములును, అటుపిమ్మట కార్యోత్సాహజనకములు గానేరవు. వివిధ శాఖలుగ గాని వివిధమతములుగ గాని స్వరూపనిర్మాణమును పొందు పరిణామావస్థయందు నేడది సజీవమై యున్న ధర్మము పిమ్మట నిర్జీవ మగును ఒకప్పుడు చరిత్రనిరూపణమునకు కారణమయి ఈశ్వరసంభూతమై యున్న తత్త్వము మనుష్యుల నోటియందు నిర్జీవ మగు మంత్రోచ్చారణముగను చరిత్రకారుని చేతియందు నిస్సార మగు చరిత్రాంశముగను మారును. కాని, పరమావధి సిద్ధించువఱకును ఎట్టి పదప్రయోగము జనుల యనురాగానురాగములను పురికొల్పునో అట్టి పదప్రయోగమే సమంజసము. పదప్రయోగచర్చ నటు లుంచి స్వరాజ్యసమస్యను పరిశీలింతము.

స్వరాజ్య మేల కావలెను?

ఈ ప్రశ్నను అడుగుట ప్రాజ్ఞతని యజ్ఞానమునే వెలిబుచ్చును. ప్రత్యుత్తర మిచ్చుట యెంతయు ననావశ్యక మైనను, వర్తమానసందర్భములను బట్టి కొంతవఱకు సమాధానమును విపులముగ చెప్పక తప్పదు.

1. భారతవర్షము అనాదినుండియు స్వరాజ్య మనుభవించిన దేశము. పాశ్చాత్యుల తరంగములచే ముంపబడి యుండలేదు. ఇప్పటికిని ప్రదేశమునందు మూడవ వంతును జనసంఖ్యయందు నాల్గవ వంతును గలిగియున్న స్వదేశసంస్థానాధీశులు వీరికి లోబడిన ప్రజలకు గాక ఒక విధమగు మిత్రవర్గములోనివారుగ భావింపబడుచున్నారు. ఆక్రమణ ప్రాంతమంతయు సమస్తపూర్వకముగ విక్టోరియారాజ్ఞి గా నంగీకరించెను. భారతవర్షముయొక్క పూర్వచరిత్రను ఆంగ్లేయులు 80 సంవత్సరముల క్రిందటివఱకు పూర్ణముగ గ్రహింపజాలక, వేదమువెనుక నీ దేశమునం దెట్టి సభ్యతయు లేనట్టు భావించెడివారు. అశోకుని వృత్తాంతమంతయు వీరి కప్పటివఱకు నగమ్యగోచరము నుండెను. చంద్రగుప్తుని పౌరప్రతినిధిప్రతిష్ఠాపనలు, శాలివాహనుని శకప్రారంభము, హర్షవర్ధనుని సామ్రాజ్యవైభవము మున్నగు భారతచరిత్రయందలి ప్రముఖవిషయములు వీరి మనస్సులయం దిప్పటికిని నాటియుండలేదు. వేలకొలది సంవత్సరము లిట్టి మహారాజకీయసాంప్రదాయముల ననుభవించిన భారతదేశము స్వరాజ్యమును గోరుట సహజమై యుండ, స్వరాజ్య మేల కావలె నని ప్రశ్నించుటకు కారణము అజ్ఞానమే కదా!

2. ప్రతిదేశమునకును స్వరాజ్యమును గోరుటయు అనుభవించుటయు, యోగ్యతాయోగ్యతలతో నిమిత్తము లేక, ప్రాతిపదికస్వత్వములలో నొకటియై యుండుటయే గాక, ప్రధానధర్మమై యున్నది. స్వధర్మోద్ధరణమునకు స్వరాజ్య మనివార్యము. కావున స్వరాజ్యము ఒక లక్ష్యమునకు సాధనము. అట్టి లక్ష్య మే దనిన, స్వధర్మనిర్వాహణమే. ప్రపంచమునందలి ప్రతిదేశమునకును నిట్టి ధర్మములు

గలవు. ఇట్టి ధర్మసమ్మేళనమే విశ్వపరిజ్ఞానమును పూరించి, రసవంతముగఁ జేయును. సామ్రాజ్యము లంతరించినను వానిచే నుద్ధరింపఁబడిన ధర్మములు పారంపర్యాభివృద్ధి నొందుచు, ఆధునికసభ్యతలకు కారణములై, వానియందు లీనమై యున్నవి. ధర్మోపదేశములను చేయు పదజాలములు సాంకేతికమాత్రము లైనను, ధర్మములు నశించియుండలేదు. పూర్వము గ్రీసు దేశము స్వేచ్ఛాస్వాతంత్ర్యభావములతో అవసామ్రాజ్యమును స్థాపించి స్వధర్మమును నిర్వహించుకొని కాలక్రమమున అంతరించినది. కాని, యవనుల స్వాతంత్ర్యాదర్శము రోమనుల శిక్షావిధానములయందు సజీవమై యుండెను. స్వేచ్ఛ మార్పున కనుకూల్యము, శిక్ష స్థావరత్వమున కనుకూలము. సభ్యతాభివృద్ధికి వర్తమానమునందు భూతము యొక్క నిలుపుదలయు, వర్తమానము భవిష్యత్తుగ మారుటయు ఆవశ్యకము. ప్రపంచచరిత్రయందుఁ గనుపించు వర్తమానభూతభవిష్యత్తుల సమ్మేళనము యవనుల స్వేచ్ఛాధర్మమునకును రోమనుల శిక్షాధర్మమునకును గల సమ్మేళనమువలననే సంభవ్యము కాఁగలదు. గ్రీసు రోము సామ్రాజ్యములు నశించినను, వాని ధర్మములు ఇప్పటికిని సజీవములై యున్నవి. అటులే ప్రాచీనసభ్యత కలిగిన భారతవర్షమున కెట్టి యిక్కట్లు సంభవించినను, అది స్వధర్మమును గోల్పోయియుండలేదు. కాని, అట్టి ధర్మసంస్థాపనమునకు పరాధీనమునందు తగిన సౌకర్యము లుండఁజాలవు. ఇట్టి సౌకర్యసంపాదనమునకే స్వరాజ్య మావశ్యకము.

8. కావుననే రాజకీయమహావేత్త లెల్లరు ప్రతిదేశమునకును స్వరాజ్య ముండవలెనని నుడివిరి.

I కాంటను శాస్త్రజ్ఞుఁడు 'ప్రతిదేశమునకును స్వరాజ్యము లేకయే ప్రపంచమునం దెల్ల శాంతి యుండఁజాల' దని వ్రాసెను.

II ఆంగ్లేయప్రధానమంత్రి యగు కేంబెల్ బానర్ మెన్ 'సుపరిపాలనము స్వపరిపాలనమునకు ప్రత్యామ్నాయము గానేర' దని నుడివెను.

III హాబ్సు అను శాస్త్రవేత్త యీ విషయమును గూర్చియే యిట్లు వ్రాసియుండెను 'పర దేశులలో నుండెడి పరిపాలనము ఎంత జయవంత మైనది కాకపోయినను, దీనికిని సదయాత్మక మగు నిరంకుశప్రభుత్వమునకును పోలిక లేదు. ఇతరులనుండి నిరంతరము ఉపకారమును పొందుటకంటె స్వయంకృత మగు అపకారమును అనుభవించు అవకాశమునే మేలుగ దలంతుము. ఏల యన, సాటివాఁ డని మన మనుకొనఁదగిన యనుష్యునినుండి మనము తిరిగి వానికియ్యఁగలిగినదానికంటె నెక్కువ ప్రయోజనమును పొందుటవలన అనురాగనటనయు నిజముగ గహాస్యాసూయతలయు జనించుటకు వీలు గలుగును. ఉపకారములు పొందుటవలన లోఁబడియుండవలసి వచ్చును. లోఁబడియుండుట హానిసతనము.'

IV ఈ క్రింది యభిప్రాయము వార్తాపత్రికానాయకులలో నొక్క రగు నెవిన్సను గారిది: 'మనుష్యునియొక్క వ్యక్తిత్వము ప్రత్యేక లేనప్పుడు దేశమునందలి భద్రత యెంత పరిపూర్ణముగ నున్న ను సౌఖ్యసత్ప్రవర్తనములు [illegible] నష్టమునకు కారణము. సుపరిపాలనముకన్న స్వపరిపాలనమే మేలు. స్వపరిపాలన వస్త్ర లిప్పు [illegible] గాని దేశమునకుఁ గాని బాహ్యముగాఁ [illegible] నిర్దుష్ట [illegible] యులచే ఎంత గ్రుడ్డిగా నైనను ఎంత వ్యర్థముగా నైనను అట్టి నిర్దుష్టత కొలఁది పాలింపబడుట యెక్కువ [illegible].'

V లార్డ్ అను [illegible] శాస్త్రవేత్తయొక్క అభిప్రాయము దిగువ నుదాహరింపఁబడినది: 'మనుష్య లందరును ప్రకృతిసిద్ధ స్వేచ్ఛయు సమానత్వమును స్వాతంత్ర్యమును గలవారు [illegible] నెవరికైనను వారి సమ్మతి లేకయే వారి కుండునట్టి హక్కులను తీసి వేయరాదు.'

VI స్వీఫ్టు అనునాతని [illegible] పరిపాలనము సేయుట [illegible] [illegible] వ్రాసి యుండెను.

4. స్వరాజ్యము [illegible] [illegible] 1600 [illegible] నుండి [illegible] [illegible] [illegible] [illegible] ఇదివఱకు నుడివినటుల [illegible] సాధనము.

ఇప్పుడు

సుపరిపాలనమా ?

అని ప్రశ్నించవచ్చును. స్వపరిపాలనము లేకయే సుపరిపాలన మెట్లు లభింపఁగల దని శాస్త్రవేత్త లడుగుదురు. [illegible] [illegible] [illegible] [illegible] 81 సంవత్సరములనుండి పాలకుల న్యాయబుద్ధికి [illegible] బాధకములు వెలిసి, వాని నివారణమునకు ప్రయత్నించుచున్నను [illegible] ప్రయోజనము లభింపదయ్యె. ప్రాథమిక విద్య యింకను నిర్బంధోచిత మగు విధానమున సంస్కరింపఁబడి యుండలేదు. [illegible] యులకు [illegible] సైనికోద్యోగములు గాని సైనిక నీతి గాని సంప్రాప్త మగు నవకాశములు లేవు. నౌకోద్యోగము లన్న నెట్టివో [illegible] మెఱుఁగము. విద్యావిధానము [illegible] [illegible] క్రింద నుండకపోవుటచే, దేశాభిమానమును గాని [illegible] గాని హెచ్చరించుటకు సాధనము గాకున్నది. వార్తాపత్రికలకును వక్తలకును సభలకును సభ్యతగల దేశములలో నుండఁదగిన స్వాతంత్ర్యములు సంకుచితములు చేయఁబడినవి. దేశీయులు [illegible] లగుటకు హక్కు లగుపడగ పొందుచున్నారు. న్యాయపరిపాలనము కార్యనిర్వాహకాధికారులనుండి తప్పింపుఁ డను మొఱ వ్యర్థ మయినది. స్థానిక స్వపరిపాలనము నామమాత్రావశిష్ట మై నిర్జీవముగ నున్నది. అనాదినుండియు ప్రజల ప్రతినిధిప్రతిష్ఠాపనలకు మూలాధారముగ

మున్న గ్రామపంచాయితీలు రూపుమాసినవి. సివిల్ ఉద్యోగముల విషయమై ఖుల్లమగు భారతీయులు ప్రవేశించుటకు అమితములగు నంతరాయములు కల్పింపఁబడినవి. పలస రాజ్యములలో మనము మెలగఁదగినవారము గాము, లేదా కూలీలవలె చూడఁబడుచున్నాము. పర రాజ్యములలో భారతీయులు ఆత్మగౌరవరహితులుగ బాధింపఁబడు చున్నారు. దేశీయవృత్తులు చేతిపనులు నశించినవి. దేశభాషలు గౌరవహీనము లయినవి. విద్యాబోధనము పరిపాలనము దేశీయులకు తెలియని పరభాషలోఁ గావింపఁబడుచున్నవి. నశించిన పరిశ్రమలను పునరుద్ధరించు స్వాతంత్ర్యము మనకు లేకున్నది. రాజ్యాంగమునందు గాక విదేశములనుండి వచ్చిన కంపెనీల చేతులలో పెద్ద పనుల నుంచుటచే, ప్రతిసంవత్సరము దేశమునకు ద్రవ్యనష్టము గలుగుచున్నది. పయోవృద్ధులగు నుద్యోగుల యనుభవజ్ఞానములు దేశమునకు దుష్ప్రాప్యము లగుచున్నవి. దేశము యొక్క ఆవశ్యకతలలో ఒకటైన నైనను నిర్ణయించు నధికారము ప్రజలకు ప్రదానము చేసినది లేదు. శాసనసభల తీర్మానములు దొరతనమువారికి సూచనలు మాత్రమేగాని విధాయకములు గావు. ఇట్టి దోషములను తొలఁగించి యనుకూల సంస్కరింపఁ బ్రయత్నించుటకు నెన్నియో చిక్కులు పుట్టెను.

అధికారివర్గముయొక్క సంబంధము

అప్పటినుండియు అధికారవర్గమువారు తాము చిరకాలమునుండి యనుభవించుచున్న స్వాతంత్ర్యస్వామ్యములను సంపూర్ణముగ వదలుకొనుటకు నిచ్ఛయించకుండఁగోరుదురు. పరిపాలన వారి చేతులలో నున్నంతకాలము ప్రజల యభీష్టములు వారి యంతరంగికమనోభావములు నారి హృదయప్రవృత్తులు పరిపాలకులకు అగోచరములుగానే యుండును. ఎంతటి ప్రభువు నడుమనున్నట్లు, భారతీయుల మనస్తత్వమును వీరు గ్రహింపఁజాలరు. ఈ దేశమును గూర్చి వ్రాయు వారి గ్రంథములను పాశ్చాత్యులు (కొం) యొకటి గలదు. ఆ లోపమునకు పాశ్చాత్యులకు దుస్సాధ్యము. "పాశ్చాత్యసభ్యత" యను సామ్యసంబంధములు తప్పక భారతీయులపై కొనపడదగిన నగరసామ్యములలో నొకటి యగు జర్మనీని గూర్చి మాన్సియర్ జార్జిస్ బార్డోస్ అను ఫ్రెంచి గ్రంథకర్త "జర్మన్ ఎనిగ్మా" యను గ్రంథమున నిట్లు వ్రాసియున్నాడు: "జర్మనీని గూర్చి సరియైన యభిప్రాయమును గలిగియుండుటకు మనచే నెన్ని నిర్దుష్టప్రయత్నములు గావింపఁబడినను, ఆ దేశమును గూర్చి మనకు లేశమైనను తెలియదు. మనలను గూర్చి యా దేశమునకును తెలియదు." అనేక విషయముల నైక్యభావములు గలిగియున్న ఫ్రాన్సు జర్మనీ దేశముల నడుమనే అట్టి యంతరము లున్నపుడు, ప్రాక్పాశ్చాత్య సభ్యతలకు ప్రతినిధులుగ భావింపఁదగిన ఆంగ్లేయ భరత దేశముల నడుమ నుండు నంతరములు ఇంకను వేయి మడుంగులు గదా!

సుపరిపాలనముయొక్క లక్షణద్వయము

ప్రతి రాష్ట్రపాలనమునందును పరిపాలనము రెండు విధములగు కార్యములను నిర్వహింపవలసియుండును: (1) పన్నులను వసూలు చేసి దేశమునందు శాంతిని నెలకొల్పుట, (2) ప్రజాక్షేమకర మగు కార్యములను గావించుట. అధికారవర్గమువారు మొదటి తరగతికి చెందిన పోలీసు విధులనే సంపూర్ణముగ చేయఁగలరు కాని, రెండవ తరగతికి చెందినవానిని ప్రజలకు సంతృప్తికరముగ నిర్వహింపఁజాలరు. ప్రజాక్షేమమునకుఁ గావింపఁదగిన కార్యములు వారి యార్థిక సాంఘిక మతాచారాది విషయములకు చెందియుండఁగలవు. దేశమునందలి చిత్రకళలను పోషింపవలసియుండును. ప్రాచీనపరిజ్ఞానవ్యాప్తిని గావింపవలెను. ధర్మప్రతిష్ఠాపనల పరిపాలనమును పూనుకొనవలెను. అన్నిటికంటె ముఖ్యముగా రాజులు దేశభాషలకు ఆనాఁటి భోజ కృష్ణదేవరాయాదులవలె పోషణకర్తలుగ నుండి, ప్రజల యజ్ఞానాంధకారమును తొలఁగింపవలెను. ప్రజాసేవాశాఖకు చెందిన ఇట్టి పరిపాలనావిధికృత్యములకు పాశ్చాత్యాధికారవర్గమునకు చెందిన యుద్యోగులు అనర్హులు. మఱియొక విషయము గలదు. ప్రజాసేవ నభిలషించు నధికారులు ప్రజల మనోరథములను గుర్తెఱుఁగఁగలిగియుండుటయే కాక, వారి కుత్తరవాదులుగఁ గూడ నుండవలెను. ఉద్యోగుల ప్రవర్తనము వారి యామోదమునకును వారి నిందకును పాత్రము కాఁదగియుండును. ఉద్యోగుల సంతృప్తి కంటెటికిని బీజము ప్రజల వక్షక్షేత్రములందే నాటవలెను. ఇం తేల? ఉద్యోగులు ప్రజల కింకరులుగ నుండవలెను. అట్లు గాక, ఉద్యోగులు దేశభాషలు దెలిసిన దేశీయులైనను అట్టి భాషాజ్ఞానము లేని పాశ్చాత్యులైనను, వారు తమ హోదాకును తమ యున్నతపదవికిని తమ వేతనాభివృద్ధికిని తమ ప్రవర్తన యామోదమునకును తచ్ఛిహ్నమగు గిరుదులకును లేక పైయధికారుల యభీష్టములనే గమనించుచుండినపుడు, ప్రజలకు వీరు నౌకర్లు గాక యజమానులుగ నుండి, అందుచే వారును వీరును భిన్నముఖస్థులై, భిన్నమార్గావలంబకులై పరస్పరవిశ్వాసము లేకుండ నుందురు. స్వరాజ్యప్రాప్తివలన మాత్రమే దేశములు మాటునంటివలెకు ఈ స్థితి సంస్కరింపఁబడఁజాలదు. స్వరాజ్యమూలమున ప్రజాక్షేమకర మగు సంస్కరణములకు వలయు నట్టి దేశ మంత్రియు ప్రజాప్రతినిధు లగు నుద్యోగులయందే యుండఁగలదు. ఆ స్థితి వచ్చువఱకు అధికారవర్గమువలన పరిపాలనయందలి రెండవ తరగతికి చెందిన కార్యనిర్వహణము మిక్కిలి యసంతృప్తికరముగనే యుండక తప్పదు.

అధికారివర్గము — ప్రజాభ్యుదయనిరోధనము

అధిరాజ్యములలో విదేశపరిపాలన మంతయు దేశీయప్రజల యనుమతిమీఁదనే యాధారపడియుండవలె నని రాజకీయసిద్ధాంతమొకటి గలదు. భారతవర్షమునందు ఆంగ్లేయరాజ్యముయొక్క పుట్టువు పూర్వోత్తరము లెట్టివైనను, రానురాను తమ పరిపాలనమును ప్రజాభీష్టమను గట్టి పునాదిమీఁద నిర్మింపవలె నను కుతూహలమును పాలకులు వ్రాఁతలమూలమునను ప్రకటనల మూలమునను కరించియున్నారు. అట్లు తాము చేయుచున్నా మనియు,

పాలనము దేశమునందలి జనసామాన్యమున కంతటికి నంగీకారముగ నున్న దనియు, ఇటీవల దేశమును సంక్షోభపఱచుచున్న స్వరాజ్యోద్యమము స్వలాభాపేక్షు లగు కొలఁదిమంది యాంగ్లేయ విద్యాధికులచే సృజింపఁబడిన దనియు వీరు గర్వపడుచున్నారు. ప్రజల యంగీకార మనునపుడు ఆ ప్రజాకోటికి తమ యనంగీకారమును దెలుపుటకు కూడ స్వాతంత్ర్య ముండఁగల దనుట సహేతుకము. అనఁగా, ప్రజలకు యుక్తాయుక్తవిచక్షణ కొంతవఱకుఁ గల దని తేలుచున్నది. కొంతవఱకుఁ గల యీ వివేకము కాలక్రమమున వృద్ధి పొందఁగలదు. పరిపాలనము సుపరిపాలనమే యయి ప్రజల విద్యాబుద్ధుల యభివృద్ధికి నిరంతరప్రయత్నములు గావింపఁబడునపుడు, మంచిచెడ్డలను గుర్తెఱుఁగఁగల యీ వివేకము కూడ నిరంతర మెక్కువ యుత్కృష్టము కాఁగలదు. ఇట్టి వివేకమునకు ఒకప్పుడు మంచిగా తోఁచిన స్థితి మరియొకప్పుడు భిన్నముగ కనఁబడవచ్చును. ఒకప్పుడు దేశమునందు శాంతియు భద్రతయు ప్రబలియున్నంత మాత్రముననే సంతసించిన మనస్సు, ఇప్పుడు గ్రామపంచాయతీలు పఠనమందిరములు పుస్తకాలయములు గ్రామములయందు రోడ్లు ప్రజావబోధకమగు నుపన్యాసములు పల్లెలయందు వైద్యసాహాయ్యము పరపతిసంఘములు మున్నగు నూతనప్రతిష్ఠలను గోరుచున్నది. కోరిక లీడేరనికొలఁది, అసంతృప్తి హెచ్చుటకు అవకాశము లుండును. ఆంగ్లేయవిద్యావంతు లగు నాయకులును ప్రజలును పరిపాలనమునందలి యొకటే విధమగు లోపములను నివారింపఁ బ్రయత్నించునపుడు, వీ రెల్లరి దేశసేవాప్రయత్నములును ఏకోన్ముఖ మయి 'సామాన్యప్రజలు' 'విద్యావంతులు' అను విచక్షణ నిరాధార మగుచుండును. ఈ యవస్థయే ఇప్పుడు సంభవించినది. 30 సంవత్సరములనుండి దేశీయమహాసభచేఁ గావింపఁబడుచున్న సంస్కరణప్రయత్నములందు 'ప్రజాసామాన్యమునకును' 'విద్యావంతులకును' పరస్పరవిరోధమును కల్పించున దొక్కటియు లేదు. ఇది యిట్లుండ, పాలకులచేఁ గావింపఁబడు సంస్కరణములే 'విద్యావంతుల'కు అప్పుడప్పుడు ఒక పెద్ద యుద్యోగము నిచ్చి వారిని సంతృప్తిపఱచు ప్రయత్నములతోఁ గూడియున్నవి. ఇట్టి యల్పసంస్కరణములవలన మన నాయకుల దృష్టి మఱుఁగయిన యెడల ఇప్పటి స్వరాజ్యోద్యమమే యుత్పత్తి యయ్యెడిది కాదు. ఎప్పుడు తాము జనసామాన్యముయొక్క యోగక్షేమములకు వలయు మార్పులకై 30 సంవత్సరము లవిచ్ఛిన్నముగ ప్రయత్నించినను అవి లభింప నేరకుండెనో, అప్పుడు 'విద్యావంతు' లగు నాయకులు తమ దృక్పథమును మార్చి భిన్నమార్గావలంబకు లైరి. ప్రజాక్షేమకర్తల మనుకొను పాలకుల పరిపాలనా సిద్ధాంతములు ఆమూలాగ్రముగ విమర్శింపఁబడి అందలి లోపములు ప్రకటింపఁబడినవి. పరిపాలనమునందు కావలసినది ప్రజల క్షేమమును గోరుచున్నా మనెడి యాత్మసంతుష్టియే కాదు. ప్రజాక్షేమకర మగు కార్యములను గావించుటకుఁ గాను ప్రజలకు పాలకు లుత్తరవాదు లను విశ్వాసము ప్రజల మనంబు లందుఁ గలిగింపవలెను. అధికారవర్గమువారు ఇట్టి విశ్వాసమును గలిగించను లేదు, కలిగింప నుద్దేశింపను లేదు. యుక్తవయసు రాని పిల్లవాని నెట్లు తండ్రి సంరక్షించునో అటులే భాగ్యశీలురగు నెల్లరను శాశ్వతముగ సప్రాప్తవ్యవహారులుగ నధికారవర్గము భావించుచుండుట లోకవిదితము. “తప్పులో తప్పక తప్పు ఇతరుల కుత్తరవాదులు కారనెడి యాత్మజ్ఞానము పరిపాలనమునకు పరిపూర్ణమైన గుణము కానేరదు.” అని మహావేత్తయగు మిల్లు చెప్పియున్నాఁడు. ఈ విధము మి ట్లుండ, పితృపాలనమునం గుంటికి యను నాత్మజ్ఞానము ప్రజల స్వయంసాహాయ్యమున కెంతవఱకు తోడ్పడునో గమనింపుము. పాలకుల పరిపూర్ణాధికారమే ప్రజల భద్రతకు కారణ మగుచున్నది. సామ్రాజ్యము యొక్క బాధ్యత యెల్ల వారిచే నిర్వహింపఁబడుచున్నది. సామ్రాజ్యముయొక్క విరోధులే దేశముయొక్క విరోధులు. సామ్రాజ్యముయొక్క రక్షణవిధానమే దేశముయొక్క సంరక్షణమునకు పరమ సాధనము. దేశసంరక్షణము దేశపరిపాలనము దేశసేవ — ఇం తేల? — దేశాభిమానము మున్నగు భావములను బాహ్యములుగ ప్రజల మనోభావములకు దూరీకృతములు గావింపఁబడినవి. ఇట్టి సందర్భమున,

ప్రజలు స్వపరిపాలన కర్హులా?

అను ప్రశ్నను వేయుట యెంత యసంబద్ధమో తేటపడఁ గలదు. ప్రజాప్రతినిధులచే పరిపాలనము గావించు ప్రతిష్ఠాపనలు దేశమునందు క్రమముగ రీతిని లేకుండుటచేతనే అట్టి పరిపాలనము గావించు నభ్యాసమును పటుత్వమును ప్రజలకు లభింపకున్నది. అవకాశముల లేమినిబట్టి అనర్హతఁ గూడ కొంతవఱకు దప్ప దనుకొన్నదను. ఈ యనర్హతను తగ్గించు టెట్లు? అధికారవర్గముచే ప్రజాపాలనము గావించుటవలననా, లేక ప్రజాప్రతినిధి ప్రతిష్ఠాపనలను నెలకొల్పుటవలననా? “స్వాతంత్ర్యమునకు తగిన యోగ్యత ప్రజలకుఁ గలదా యను విషయమును నిర్ణయించుటకు ప్రమాణ మొద్ది యనిన, వారల కింకను ఎక్కువ స్వాతంత్ర్యము నొసంగుటయే” అని రిపన్ ప్రభువు నుడివియున్నాఁడు. “స్వపరిపాలనమును గావించు నర్హత యనఁగా తప్పులు చేసి దిద్దుకొనుటకు స్వాతంత్ర్య ముండుటయే” యని నెవిన్సన్ వ్రాసియున్నాఁడు. బాధ్యత మనపై నున్నప్పుడు, క్రిందుమీఁదు లయి ఎద్దియో యొకవిధమున కార్యసాధనమును గావించుకొనఁగలము. అట్లు గాక, అధికారవర్గముపై నిరంతరము ఆధారపడియున్నపుడు, ఇంతకుముందు నేను చెప్పినట్లు, మన ప్రయత్నము తగ్గిన కొలఁది మన పరాధీనతయు, మన దాస్యభావమును, మన నిస్సహాయత్వమును, మన యసమానత్వమును, మన నీచదశయును మిక్కుటమగును. అంతే కాని, అధికారవర్గపు పరిపాలన నిర్దుష్టముగ నుండఁజాలదు. నెవిన్సన్ చెప్పినట్లు “ఉద్యోగస్థుల పరిపాలనము సామాన్యముగ చెడియుండును. ఏల యనిన, వారు తమ పదవిని మిక్కిలి ప్రముఖము చేయుదురు, జీవితమునందలి కష్టసుఖములకంటె ఉద్యోగముయొక్క దినక్రమమును ఎక్కువగ పాటింతురు; తమ చుట్టు నుండు నిజమును తమ మామూలు స్థితిగతులకు సంక్షోభకారణముగ భావింతురు. ఎంత నిర్దుష్ట మగు అధికారవర్గముక్రింద నైనను, పౌరులు తమకు గౌరవభంగకర మగు వ్యక్తిత్వలోపమును అనుభ

గలుగును." ఇట్లు గాక, "అధికారవర్గముచే గావింపబడు పరిపాలనము ప్రజాప్రతినిధులచే జరుగుచుండిన, నిరంకుశప్రభుత్వము ప్రజానుమతుల మైన కొలది, ఇట్టి పరిపాలనావిధానముయొక్క యయోగ్యతయు అధికమగు చుండును. వీలయినంత ప్రజలకు కార్యస్వాతంత్ర్యము సామ్రాజ్యమునందలి యితరభాగములవలె నొసంగబడిన నాడే దేశమునకు నిజమైన శ్రేయస్సు గలుగును." అని హోలాండ్ గారు చెప్పినారు. ఈ వాక్యములు నెవిన్సన్ గారి పై వాక్యమును గూడ బలపరచు అనుభవానుగుణ్యముగ నున్నవని మన దేశచరిత్రయే స్పష్టపరచుచున్నది.

ఒక ప్రశ్నము ఈ విషయమై జరుగుచున్న ప్రస్తావమున సిద్ధాంతముగ వచ్చెను. నిజముగ భారతీయులు స్వరాజ్యప్రాప్తి కర్హులా యను విషయమును నాలోచింపుము. మన యర్హతయటుండ, ఆంగ్లేయులు మన దేశమును బాగుగ పరిపాలించుటకు అర్హులా యని కూడ నిర్ణయింపవలసియున్నది. ఆంగ్లేయసామ్రాజ్యమునందు చెప్పదగిన అనేక దోషములు కలవని తెలియుచున్నవి. వీరిలో మంత్రివర్గము నకు చెందిన పరిపాలనము నిర్వహించు శాఖవారిని పంపిన మార్గములను గాని లేదా తనిఖీదారుల మార్గములను గాని ఎద్దిరొరా యొకపథ మును ఎట్టి కలహముల పదభ్రష్టులుగ చేయుటకు ప్రయత్నించుచును. వారియొక్క కార్యనిర్వహణము సూచించు సముద్రదేశములను పరిపాలనాయోగ్యతను తీర్పుటకు మనమెందుకుఁ బోవలయును? వారు పటవ్యాప్తపై నధికారమును నిర్వహించుచున్నను వీరిని వారు దూషించు చున్నారు. కావున, సిల్ నన్హల్ ప్రాంతము నుండి వారును, వారి యొక్క రాజకీయము నెరవేరునో లేదో యనుచు, ఉభయులును స్వపరిపాలనకు అర్హులై గాని యున్నారు. కాని, ఆంగ్లేయుల యోగ్యతను సంశయించు మనము మాత్రము అప్రసిద్ధులము కదా!

మన యర్హత యటుండ, ఆంగ్లేయులు మనకు స్వాతంత్ర్యము నొసంగుటకు తగిన యర్హత కలిగియున్నారా యను ప్రశ్నను గూడ నాలోచింపవలసియున్నది. మీరు కలుగజేయవలసిన స్వాతంత్ర్యము నొసంగుటయందు అపనమ్మకముతో వెనుకంజ వేయువారుగనే యున్నారు. ఒకప్పుడు అమెరికాయను ద్వీపములకును కానడాకును, అంతకు పూర్వము అమెరికాకును స్వాతంత్ర్యము నొసంగుటకు మిక్కిలి సందేహించిరి. అమెరికా సంయుక్తరాష్ట్రములలోని వివిధ భాగములను విడిచి వేసినచో వినాశము గలదని బర్నార్డ్ వ్రాసిన వ్రాతయు, వీనికి స్వాతంత్ర్యము నిచ్చినచో అమెరికా యంతయు రక్తసముద్ర మగునని 1765 లో ఆటిస్ వ్రాసినదియు ఎంత యసత్యమో ఇప్పుడు మన మందఱము తెలిసికొనుచున్నాము. ఈ విషయమును 1772 లో ఆంగ్లేయులు గమనించినచో, ఇప్పటికి అమెరికా బ్రిటిషు సామ్రాజ్యములో నొక గొప్ప వలస దేశముగ నుండెడిది. అటులే అరబ్బాని యను దీవులకు 1858 లోను, కనడాకు 1840 లోను స్వాతంత్ర్యము నొసంగునప్పు డెల్ల ఆంగ్లేయరాజ్యాంగధురీణులు తమ యసమ్మతిని చూపుచునే యుండలేదు. ఐర్లాండుయొక్క స్థితిని మన కండ్లముందర గనె మనము చూచుచున్నాము. స్పైను అధీనమున 400 సం. లు నిరర్థకముగ నున్న ఫిలిప్పైను ద్వీపములకు అమెరికనులు 20 సంవత్సరములలో కొంచెమించుమించుగ పరిపూర్ణస్వాతంత్ర్యము నియ్యనై యున్నారు. కావున గమనింపవలసినది మన యర్హతకాదు. పాలకులయొక్క సద్బుద్ధియును విశాలదృష్టియు ఉదారభావము లెట్టివి యని ప్రశ్నింపవలసి వచ్చుచున్నది.

1832-వ సం. నకు పూర్వము ఇంగ్లాండుయొక్క స్థితి తెలిసికొనియున్నవారు. 1916 లో భారతీయులు స్వరాజ్యార్హులా యని ప్రశ్నింపరు. సైమన్ డి మాంటుఫర్డు ఇంగ్లాండునందు పార్లమెంటును స్థాపింపకపూర్వము, రోసనులు ఆంగిలులు శాక్సనులు జూట్లు డేనులు నార్మనులు పిట్లు స్కాట్లు మున్నగువారి దండయాత్రలకు లోబడి దుర్గవస్థయందున్న దేశము పార్లమెంటు స్థాపనకు అర్హమౌనా యని ఇప్పు డెవరైన ప్రశ్నింతురా? అర్హతకు ఆద్యంతములు లేవు. స్వరాజ్యమును ప్రారంభించుటకు కాలాతీతదోషముండును గాని అకాలదోష ముండనేరదు.

భారతవర్షముయొక్క ప్రాచీనసభ్యతను గమనించినచో పాశ్చాత్యదేశములు అనాగరికదశయందున్న కాలములోనే వేలకొలది సంవత్సరములు మన దేశము సభ్యత నొందియుండెననియు ప్రజాప్రతినిధిప్రతిష్ఠాపనలు గలిగియుండెననియు స్పష్టపడుచు నిదర్శనము లనేకములు గలవు. గ్రామపంచాయతీ లుండుట, గ్రామములను వివిధప్రాంతములుగ విభాగించుట, వానికి ప్రతినిధులను చీట్ల వలన పౌరసభలో నెన్నుకొనుచుండుట, పట్టణములందు చంద్రగుప్తుని కాలములో పురపాలకసంఘము లుండుట, అవి వివిధ శాఖలుగ విభజింపబడి విధులను విధులను నెరవేర్చుచుండుట, పూర్వము గ్రామములవారిని రాజు దశరథుని ప్రేరణ ననుసరించి ప్రజ లెన్నుకొనిన కాల ముండుట, నాలుగు సంవత్సరముల క్రిందట గ్రామాధి కారిని గ్రామస్థులే యెన్నుకొనుచుండెడి యాచారము గలుగుట మున్నగు నిదర్శనములు మన దేశచరిత్రజ్ఞులకు స్పష్టముగ తెలిసిన యంశములే. చాణక్యుని యర్థశాస్త్రమును చదివినచో, ఇట్టి నిదర్శనము లసంఖ్యాకములుగ వెల్లడి యగును. అంధునకు దృష్టి యెట్లు లభించును? చరిత్రను చదువనప్పుడు దేశముయొక్క యోగ్యతాయోగ్యతలు ఎట్లు తెలియగలవు? అర్హతా సంశయాతీతమైయుండినచో,

స్వరాజ్య మెన్నడు లభింపగలదు?

అని కొందఱు అడుగుదు రేమో? ఇప్పుడే. కాలయాపనకు అవకాశము లేదు, కారణమును లేదు. మంచి కార్యమునకు ఎంత త్వరలో పూనుకొనిన, అంత శ్రేయస్కరము. 'శుభస్య శీఘ్రమ్' అనునది లోకోక్తి కదా! ఒక్క మన దేశమునందే కాదు, ఈ ప్రశ్న కలవరము కలుగఁజేయుచున్నది. ప్రపంచచరిత్ర యంతయు స్వరాజ్యప్రాప్తి కిది తరుణమని ఘోషించుచున్నది. ఐరోపా ఆసియా ఖండములలోని వివిధ దేశములు గతశతాబ్దమునందును ఈ శతాబ్దమునందును ఇట్టి స్వాతంత్ర్యమును బడసినవి.

ఐరోపాదేశములలో నెద్దానికిని 1789 లో నుండిన రాజకీయ లక్షణములు 1815 లో నుండియుండలేదు. కార్యాచరణమం దెట్లు

శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయము

1111 సుల్తాన్‌బజార్, హైదరాబాదు. 1.

R V S CHANDRA MOULISWARA PRASAD BAHADUR



ఆర్. వి. ఎస్. చంద్రమౌళీశ్వర ప్రసాద్ బహద్దరు గారు



[illegible]

H H The ZAMINDAR OF SALUR



సాలూరు జమీందారుగారు

THE LATE Mr VANGA JAGANNADHA RAO Bar at Law



కీర్తిశేషులైన వంగా జగన్నాథరావుగారు, బారిష్టరు

SRIYUTA POTAPRAGGADA SRIRAMULU GARU




శ్రీయుత పోతాప్రగ్గడ శ్రీరాములు పంతులుగారు

NAGALINGAM NUNDAYYA GARU



నాగలింగం నందయ్యగారు

THE LATE MR GOPINATH VENKATAKAVI



కీర్తిశేషులైన గోపీనాథ వేంకటకవి గారు

THE LATE MR P JAGANNADHA RAJU



కీర్తిశేషులైన పెనుమత్స జగన్నాథరాజుగారు

దొరతనమువారు గ్రామపంచాయితీలను గురించి పట్టుదలతో పనిచేయక యక్కడక్కడ స్వల్పముగా మాత్రము పనిచేయుచున్నారు. కాని, కొలదికాలములో గ్రామపంచాయితీలను గురించి తామే యొక బిల్లును తయారుచేయుదు మని మద్రాసు దొరతనమువారు తెలియజేసినారు. ఆ బిల్లయినను గ్రామవ్యవహారముల నన్నిటిని గ్రామపంచాయితీలు చేసికొనునట్లు నియమించు నని యందిఱి యాశ. కాని, యీనడుమ గ్రామపంచాయితీలను గురించి మా. టి. రంగాచారి గారు మిక్కిలి యాలోచనలో నొక బిల్లును తయారుచేసి చెన్నపురి దొరతనమువారి శాసనసభలో ప్రవేశపెట్టుటకు పంపగా దొరతనమువారు ఏ కారణముచేతనో గాని ప్రవేశపెట్టుటకే యంగీకరించినారు కారు. దీనివల్ల గవర్నమెంటువారు గ్రామపంచాయితీలను గురించి యుదారస్వభావులుగా నున్నా రని యెంచుటకు నవకాశము తేరున్నది. బిల్లును ప్రవేశపెట్టుట కంగీకరింపక పోవుటకు దొరతనము వారి కధికారము లే దనియే పత్రికాముఖమున వ్రాయబడినది. అది యెట్లున్నను, రంగాచారి గారి బిల్లును చదివి చూచినచో, వారు పంచాయితీలను గురించి మొదటినుండియు శ్రమపడి చరిత్రలు చూచి ప్రాంత శాసనములయందలి పెక్కు ప్రమాదములను చదివి యిప్పటి స్థితి గతులను బట్టి బిల్లు తయారుచేసి రని తెలియును. ఆ బిల్లును అందు కుపోద్ఘాతముగా మద్రాసు పార్లమెంటు సభలో ఆయన చెప్పిన యుపన్యాసమును అడయారు దివ్యజ్ఞానప్రకటనసంఘమువారివద్ద దొరకును. రంగాచారి గారి బిల్లులో, గ్రామమునకు స్వతంత్రపరిపాలనకు అవసరమయిన అన్ని బాపతుల యధికారములును గ్రామపంచాయితీల కిచ్చుటకే యేర్పాటుచేయబడినది. పంచాయితీల సభ్యులును అధ్యక్షుడును ఎన్నుకొనబడవలెనని. గ్రామమునసబు ప్రజలయెన్నికపైని తప్ప అధ్యక్షుడుగా నుండుటకు వీలు లేదు. తన యుద్యోగమునుబట్టి గ్రామ మునసబు పంచాయితీలో సభ్యుడుగా మాత్రము ఉండవచ్చును. గ్రామములో నెవరును తమ పంచాయితీలలో సభ్యులుగా ప్రజ లెన్నుకొన్న వెనుక తాము పంచాయితీలో నుండ మని యనుటకు వీలు లేదు. తగిన కారణములపైనే సభ్యత్వము తప్పును గాని కారణము లేకుండ నెవరైనను తమ పని యక్కఱలే దను నెడల 25 రూపాయిలు జరిమానా యిచ్చుకోవలసియున్నది. ఒక పర్యాయము సభ్యత్వము వచ్చిన వెనుక 3 సంవత్సరము లుండి తిరిగి వెంటనే 3 సంవత్సరములవఱకు నుండ నక్కఱలేదు. పంచాయితీలు గ్రామపంచాయతీ లనియు జిల్లా పంచాయితీ లనియు విభజన చేయబడినది.

గ్రామపంచాయితీలకు అన్ని బాపతుల పనులు నప్పజెప్పక [illegible] నిర్ణ యింపబడినది. సాధారణముగా లోకల్ బోర్డు ఆక్టుక్రింద తాలూకా బోర్డులు యూనియనులు చేయుచున్న పనులు గాక, (1) చిల్లర పంటకాలువలను గ్రామములలోని పంటనీటి యాధారములను బాగు చేసి సరియైన స్థితిలో నుంచి యావశ్యకమయిన మరమ్మతులు చేయించుట (2) గ్రామసరిహద్దులలో నున్న చిల్లర యడవి బాపతు చెట్లు పగయిరాలను జాగ్రత్త చేయుచుండుట (3) ఆ యడవి ప్రదేశముల పై అధికారము చెలాయించుట (4) సంతలు ఏటిబాటలు సరిగా నడపించుట (5) క్షామదినములలో గ్రామమున సౌకర్యపరిహారణకు ఏర్పాట్లు గ్రామస్థులచేత స్వయముగా చేయించుట అందుకొఱకు పై యధికారులు నియమించెడి పైకములు సరిగా ఖర్చుపెట్టునట్లు చేయుట (6) వ్యవసాయదారులకు వ్యవసాయమునిమిత్తము ఋణము లిప్పించుట (7) గ్రామపోలీసును గ్రామములోని చిల్లర నౌకరులను సరిగా నడచునట్లు కనిపెట్టి వారిచేత యుక్తమయిన పని చేయించుట (8) గ్రామ నివేశనస్థలములు కళ్లములు మొదలగు గ్రామ సామాన్యపు సొత్తులను జాగ్రత్తపఱచి యన్యాక్రాంతము కాకుండ చూచుట (9) గ్రామ ధర్మాదాయపు ఏర్పాట్లను సరిగా నడపించుట. (10) గ్రామము లోని రయితుల కష్టనష్టములు కనిపెట్టి వారి కావలసిన కచ్చ వలసిన విస్తులలోను పన్నులలోను అవసరమయిన తగ్గింపు చేయుటకు రెవిన్యూ యధికారులకు సిఫారసు చేయుట — మొదలగు ప్రజల పరిశుభ్రత క్షేమము సౌఖ్యము సౌకర్యములకు అవసరములగు యన్ని పనులను చేయుటకై గ్రామపంచాయితీల కధికార మిచ్చు నట్లు నిర్ణయింపబడినది. గ్రామపంచాయితీలను నిలుపుచేయుట రద్దు చేయుట మొదలగు నధికారములు డిస్ట్రిక్టు మున్సబు సబ్ జడ్జీ గార్ల కియ్యబడినవి. రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లకు అవసరమయిన యధి కారము నీయబడలేదు గాని, అవసరముగా గ్రామ పంచాయితీల పనుల కడ్డు కలుగునట్లు చేయుటకు వీలు లేకుండ నిరూపింపబడినది. రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు మొదలగు పెద్ద యధికారులవలె గ్రామ పంచాయితీల పనిపాట్లు పరిశీలించవలెను గాని, వారి రిపోర్టును డిస్ట్రిక్టు బోర్డువారికి పంపవలెను. అందుపైని అవసరమగు మొదల డిస్ట్రిక్టు బోర్డువారే చర్య చేయుదురు. గ్రామపంచాయితీలకు నేరము క్రిమినలు రెవిన్యూ ఫారెస్టు పోలీసు అధికారములు గ్రామావశ్యకత లను బట్టి యిచ్చుటకు నిర్ణయింపబడినది. సివిలు వ్యవహారములలో ప్రస్తుతపు 1889-వ సంవత్సరపు ఆక్టునకు ఆక్షేపణగా చెప్ప సంశయ ములను సవరణచేసి అధికారము పంచాయితీలకు మార్చబడినది. ముఖ్య ముగా గ్రామపంచాయితీలు విచారణ చేయదగిన వ్యాజ్యములు మున్సబుకోర్టులలో దాఖలు చేయగూడ దని చేయబడిన నిర్ణయము గమనింపదగియున్నది. గ్రామపంచాయితీల సివిలు వ్యవహారములపై డిస్ట్రిక్టు మున్సబులకు సబ్ జడ్జీలకు అధికార మియ్యబడినది. సాధా రణముగా 100 రూపాయిలవఱకున్ను ఉభయకక్షుల యనుమతిపై నెంతవఱకయినను, పంచాయితీలకు విచారణాధికార మియ్యబడినది. వ్యాజ్యములకు రూపాయి 1-కి 6 దమ్మిడీలచొప్పున కోర్టుఫీజు ఫండు [illegible] నియమింపబడిన. [illegible] 20 [illegible] 12 [illegible] 10 [illegible] పంచాయితీ [illegible] బోర్డులలో [illegible] గ్రామములు, వ్యవసాయములు [illegible] అడవి ప్రదేశములు [illegible] మొదలగువానికి [illegible] [illegible] జిల్లాలలో [illegible] ఇట్టి [illegible] గ్రామ [illegible] [illegible] జిల్లాలో [illegible] బోర్డులు, మ్యునిసిపల్ [illegible] [illegible] స్వాతంత్ర్యము [illegible] పంచాయితీల [illegible] గ్రామపంచాయితీల [illegible] ప్రజ [illegible] ప్రయత్నములు [illegible] గ్రామపంచాయితీల [illegible] మార్గములు [illegible].

౩

ప్రస్తుతము హిందూదేశములో రాజ్యాంగసంస్కరణ ఉద్యమము ప్రాబల్యము వహించుచున్నది. దేశము పరిపాలన అను రెండు పక్షములు [illegible] ప్రతి [illegible] సామ్రాజ్య స్థిరత్వమునకును దేశము స్వపరిపాలన [illegible] పూర్తిగా బోధ పడుచున్నది. స్వపరిపాలనా సామ్రాజ్యమునకు అనుగుణమైన కృషి చేయు సాధనముల [illegible] యన్ని తెగలవారును [illegible] భేదములను [illegible] ఏకదీక్షగా పనిచేయ నిశ్చయించినారు. దేశములోని యన్ని భేదములు సంహరించినట్లు నాయకులు [illegible] గంభీరముగా పలుకుచున్నారు. గతించిన డిసెం బరు నెలలో లక్నో నగరమున జరిగిన దేశీయమహాసభ యధ్యక్షుండగు మా. అంబికాచరణ మజుందారు గారున్ను [illegible]

[illegible] స్వపరిపాలన [illegible] యున్నదనుటయే గాక, [illegible] స్వపరిపాలన [illegible] అందకు [illegible] దేశనాయకులందరు నేక గ్రీవముగ [illegible] 10 సంవత్సరముల [illegible] దేశనాయకులలో [illegible] కలిగిన [illegible] 7,8 సంవత్సరములనుండి [illegible] దేశములో ముఖ్యముగ [illegible] కొందరు వ్యక్తులకును [illegible] కలిగిన వైమనస్యములు [illegible] చేరి, [illegible] నాయకు [illegible] సభలో సమన్వయించి, [illegible] లేకుండ స్వపరిపాలనము [illegible] దేశమునకు [illegible] తీర్మానము చేసిరి. దేశమం [illegible] స్వపరిపాలన [illegible] స్వపరిపాలనకు [illegible] గ్రామ పరిపాలన సంఘములు సరిగా [illegible] నాయకు లంగీకరిం [illegible] ప్రస్తుతస్థితిని [illegible] సంస్థానములలో [illegible]. కనుక నాయకులు [illegible] గ్రామసంఘములను నిర్మించుకొనుటకు పట్టు [illegible] పని [illegible] చేయు [illegible] పనులు [illegible] ప్రయత్నించవలెను. [illegible] ప్రస్తుత [illegible] స్వరాజ్యసమితు లను [illegible] గ్రామములలో సంఘములను [illegible] లలో గ్రామ [illegible] ముఖ్య [illegible] నెలకొల్పవలెనని [illegible]. స్వరాజ్యసమితులు ప్రతిపట్టణములలో [illegible] ప్రతి గ్రామములలో [illegible] నెలకొల్పబడవలెను. [illegible] పట్టణములలో సంఘసభ్యులు [illegible] గ్రామములకు వెళ్లి గ్రామస్థులకు స్వపరిపాలన [illegible] చెప్ప [illegible] అట్టి సంఘములు ఈ క్రింది పనులు ప్రస్తుతము చేయవలెను. (1) అనారోగ్యకారణములను [illegible] వ్యాధులు [illegible] టు. (2) గ్రామ [illegible] జరుగుచున్న [illegible] న్యాయములను [illegible] పద్ధతుల [illegible] తెలియచేయుచు న్యాయము [illegible]. (3) గ్రామములలో విద్యాభివృద్ధికి తగిన మార్గముల [illegible] గ్రామములలో [illegible] ధనసహా [illegible] విద్యాభివృద్ధి [illegible] మార్గములు చూచి వానికి తగిన సహాయము చేయుట. (4) గ్రామములలోని [illegible] వారి [illegible] రాత్రిపాఠశాలలు [illegible] విద్యాభ్యాసము [illegible] ప్రత్యేక పాఠశాలలు స్థాపించు నేర్పాట్లు చేయుట, లేక [illegible] బోర్డువారిచేత నెలకొల్పబడియున్న గ్రామ పాఠశాలలలో [illegible] రాత్రివేళలకు విద్యాభ్యాసమునకు గ్రామస్థుల ధన సహాయముతో బోర్డువారి యనుమతిపైని జరుగు నేర్పాట్లు చేయుట. (5) గ్రామములలో నపరిశుద్ధముగా నుండు స్థలములను బాగుచేయించుట. (6) గ్రామతటాకములలో నపరిశుద్ధముగానున్న పనులు చేయకుండ జూచి గ్రామార్యోగ్యవిషయమున తాము చెప్పినట్లు వినని వారిని దోషస్థులుగా నెంచి పై యధికారులకు రిపోర్టుచేసి శిక్ష వేయించుట. (7) గ్రామములలో ధర్మపు నేర్పాట్లు చేయుట. (8) అధికారులు గ్రామమునకు వచ్చినపుడు గ్రామస్థితిగతులను సరిగా వారికి తెలియబఱచి తాము చేయుచున్న పనులను వారికి కనబఱచి గ్రామాభివృద్ధికొఱకు కావలసిన పనులు చేయించుటకు వారిచే దొరతనమువారికి వ్రాయించుట. ఈ మొదలయిన పనులు గ్రామసంఘములు సరిగా చేయుచున్న వంటివి పట్టణములలో నున్న స్వరాజ్య సమితిసభ్యులలో ఒక్కొక రొక్కొక నెల గ్రామములకు వెళ్లి తనిఖీ చేయుచుండవలెను. ఈ యేర్పాట్లు చేయుటకు ప్రజలు [illegible] తామే ప్రకారము సంఘములుగా కూడవలెనో ఆని [illegible] గారు స్వపరిపాలనమును గుఱించి వ్రాసిన చిన్న పుస్తకములో తెలియజేసియున్నారు. జిల్లా సమితికి లోబడి [illegible] సమితు లేర్పాటు చేయవలెను. ఇట్లు చేసినయెడల క్రమక్రమముగా గ్రామాభివృద్ధి జరగును. గ్రామాభివృద్ధి కొంత [illegible] జరుగుచుండుటను కనిపెట్టినతోడనే దొరతనమువారు ఈ సంఘముల నంగీకరించి యిప్పుడు తా నంగీకరింపని రంగాచారి గారి బిల్లుకంటె బిల్లును తామే ప్రవేశపెట్టి తామే పూనికతో పని చేయుదురు. కనుక ప్రజలు లేమంటి తాము చేయదగిన పని యెక్కువదై ముఖ్యమయి యున్నది. దేశనాయకులు స్వపరిపాలనము విషయము [illegible] పని పట్టణములలోకంటె పల్లెలలో నధికముగా నున్నది. [illegible] పట్టణములయందు పురపాలక సంఘము లనియు చిన్న [illegible] యూనియను లనియు [illegible] స్వపరిపాలనసంఘము లను పేరు వహించిన సంఘము లున్నవి. వానికి [illegible] నున్నంతవఱకు [illegible] పనిచేయ గలిగిన [illegible], అవి యిప్పటికంటె నభివృద్ధి నందియుండును. వాని నభివృద్ధి [illegible] నాయకులు చెప్పెడి యంశములను [illegible]. గ్రామములయందు మాత్రము పూర్వమునుండి యుండిన సంఘము లంతరించినవి. గ్రామములలోని వ్యవహారము లన్నియు [illegible] సంఘము చేతిక్రింద నుండినవి. ఒక్కొక్కటి [illegible] గవర్నమెంటు వ్యవహారశాఖ క్రిందికి తీసికొనబడి గ్రామము [illegible] చేయబడిన ముక్కలవలె నున్నవి. కనుక మన నాయకులు గ్రామాభివృద్ధిని గుఱించి చేసెడి ప్రయత్నముతే నిజముగా స్వపరిపాలనయందలి ప్రథమ సోపానము లని యోచింపవలసియున్నది. మూర్లే ప్రభువు వంటి [illegible] పేరు పొందిన రాజనీతిజ్ఞులు మన దేశమున స్వపరిపాలనాప్రయత్నములందు క్రిందినుండి మీదికి పనిచేయవలసి యున్న దనియు, ఇదివఱకు చేయబడుచున్న పను లన్నియు పొరబడి మీదనుండి ప్రారంభింపబడుచు వచ్చినవనియు తెలియజేసి యున్నారు. కనుక గ్రామముల నభివృద్ధి చేసి గ్రామసంఘములను నెలకొల్పి వానిచేత పని చేయించి వానిని పరిపాలనలోని ప్రథమస్థానములుగా మార్చినప్పుడే హిందూదేశస్వపరిపాలనము జయప్రదముగా ప్రారంభింపబడును.

If you only know your future ?

You can direct all your efforts along right lines and attain your ambition.

You can laugh at your present difficulties and execute the boldest plans of your active brain and thereby gain your goal.

You can be cautious in certain events and free yourself from worry and anxiety and make your life hopeful and pleasant.

You can, in short, take the direct road to success, wealth and fame.

Every man has latent powers in him which, if properly directed, would lead the way to wealth and happiness.

But, how to know it ?

Consult: our gifted clairvoyant about your future. No Horoscope is required. You can consult in person or by post regarding your profession, business, health, friends, enemies, journeys, marriages, court matters, speculations and questions of any kind.

Particulars required when consulting by Post.

Name in full —questions in detail

Present age —

Colour of hair and eyes.—

The exact time of writing the letter —

Terms:-Every question Re. one only

(1). Yearly reading, (2). General reading, (3). Complete life reading (4) Birth time, date and year——special charges on application to:—

American Mystic Studio,

14, Peria Naiyakaran Street,

Sowcarpet, MADRAS

88
64

నీ భవిష్యత్తుమాత్రము

తెలిసికొంటివా ?

సరియైన మార్గముల వెంట నీ శక్తి నంతయు నడిపి నీ కార్యసిద్ధిని బొందుదువు.

ఇప్పటి నీ చిక్కులను గురించి నవ్వెదవు. మెలకువ గల నీ బుద్ధిచే వచ్చిన నీ వ్యూహముల వల్ల కార్యమును సాధింతువు.

కొన్ని విషయములలో నీవు జాగ్రత్తపడ గలవు. మనోవ్యాకులత గండాగోళముల నుండి తొలగించుకొన గలవు.

నేరుగా ధనము, అదృష్టము, కీర్తి నీకేర్పడు మార్గముల నందువు.

ప్రతిమానవునకు స్వాభావికమయిన శక్తులు కొన్ని గలవు. వాటిని క్రమమార్గమునకు నీవు త్రిప్పినచో అదృష్టము ఆరోగ్యములు నిన్ను పట్టుకొనును.

అది యెట్లు తెలియును?

మా ప్రాచ్య గుప్త శాస్త్రజ్ఞాని నీ భవిష్యత్తును చెప్పగలడు. జాతక మవసరములేదు. నీవు స్వయముగాగాని, వ్యాపారము, ఆరోగ్యము, స్నేహితులు, శత్రువులు, ప్రయాణము, వివాహము, కోర్టువ్యవహారములు, సాహసకృత్యములు, ఇది యెట్టిదైనను గురించి తెలిసికొన తలచిన స్వయముగా గాని యుత్తరప్రత్యుత్తరముల ద్వారా గాని నీవు సంప్రదింపవచ్చును.

పోస్టుద్వారా సంప్రదించుటకు పంపవలసిన విశేషములు.

పూర్తియైన పేరు, ప్రస్తుత వయస్సు, కండ్లు వెంట్రుకల యొక్క రంగు ఉత్తరము వ్రాయునప్పటి సరియైన కాలము.

ఫీజులు. ప్రశ్న 1-కి రు 1—0—0.

1. సంవత్సర ఫలము 2. సాధారణ ఫలము 3. సంపూర్ణ ఫలము; 4. జన్మకాలము, తేది, సంవత్సరము తెలిపిన వ్రాయుటకు ప్రత్యేకచార్జీలు దరఖాస్తుపైని తెలుపగలము.

అమెరికా దేశపు మిస్టిక్ స్టూడియో.

14, పెరియనాయకరన్ వీధి, సౌకారుపేట

మద్రాసు.

ITALIAN WOMEN CARRYING WAR MATERIAL UP THE [illegible]




[illegible]

RUMANIAN GENERALS

రుమేనియా సేనాధ్యక్షులు

GENERAL PETROVICI



GENERAL KULKA



GENERAL EVERESCUE



GENERAL GEORGESCUE



సామాన్యభాష

శ్రీనేతలు విశేష జాగరూకతతో ప్రశ్నకు వెనుదీయక యే దీనిని నిర్వచించిరి గాని, వారీ నిర్వచనము చేయు సమయమునందు, ఈ సామాన్యభాషావశ్యకత నింతగా మనసునకు దగులునట్లు చేసిన ప్రస్తుతాంశములు వారికి పూర్తిగా స్ఫురణయై యుండినట్లు తోచదు. సామాన్యభాష లేనందున భరత ఖండమునకును భారతీయులకును కలిగినట్టియు కలుగనున్నట్టియు నష్టములను తొలగించుటకై కదా నేను కోరునది సామాన్యభాష యుండవలెననుట! (ధార్మిక సాంఘిక రాజకీయములైన సర్వ విషయములందును, భారతీయులచే నుపయోగింపబడునదియే సామాన్యభాష యని యనేకులచే నిర్వచింపబడినది.) సామాన్యభాష లేకపోవుట మనకు నష్టమేమియు లేకున్నచో, అది యెందుకని లోపమనుకొన నేల? దానిని తొలగించుకొనుటకై విశ్వప్రయత్నములు చేయ నేల? ఇట్టి యనిష్టములను భారతీయులనుభవించియున్నారు, అనుభవించుచున్నారు.

తల యెత్తుకొని యున్నంతవరకును ఇంక గొన్ని కష్టములు కొనసాగునవి కదా! సంఘాభ్యుదయమునకు మూలకారణమగు నైకమత్యము, సామాన్యభాష లేక కలుగజాలదో? నిలువజాలదో?—ఈ విచారణవలన నేదైన సామాన్యభాష యుండవలెననునంతవఱకు నిర్ణయమగును గాని, ఆ భాష యిది యని నిశ్చయించుటకు, ఐకమత్య పదార్థమును మనము పూర్తిగ విచారింపక తీరదు. ఐకమత్యమనగ నొక్క మనసు కలిగియుండుట. అనగా నందఱు నేకాభిప్రాయము గలవారై ధార్మిక సాంఘిక రాజకీయ సంబంధమైన వ్యాపారములయందు కలసి పాటుపడుట. కలియందు సమష్టిలో మాత్రమే శక్తి గలదను లోకోక్తి ప్రకారము సంఘాభ్యుదయ రూపకమైన ఫలము నందుటకిదియె ముఖ్యాధారము. భారతీయుల పూర్వస్థితి ప్రకారము, సాంఘిక రాజకీయ విషయములును ధార్మికములే—అనగా మతాంతర్భూతములే. అందువలననే మన ధర్మశాస్త్రములయందు ఆచారకాండ వ్యవహారకాండ ప్రాయశ్చిత్తకాండ యను మూడు విభాగములు ఏర్పడినవి. కాని, పరదేశీయులును మహమ్మదీయులును పరభాషీయులును ఆంగ్లేయులు మన దేశమునకు వచ్చినప్పటినుండియు ధార్మిక సాంఘిక విషయములు రాజకీయములకంటె భిన్నములగుట సంభవించినది. రాజకీయ వ్యాపారములయందు దానికనుకూలముగా ఆంగ్ల భాషయే సామాన్యభాషగ నియమింపబడినది; ధార్మిక సాంఘికములయందు గీర్వాణ భాషయే సామాన్యభాషగ నున్నది. లేదా, నాటి బ్రాహ్మణ ప్రతీకరణము లెక్కింపబడు (...) యనుష్ఠాన ప్రాయశ్చిత్త ... వఱకు ఆంగ్ల భాషయే మున్నది. అన్ని రాజకీయ న్యాయసభలయందును కోర్టుల కష్టార్జిత ధనమును వ్యయము చేయుచున్న యుభయపక్షములవారును నిర్వాణులై ... వారి వ్యవహారము ఆంగ్ల భాషయందే జరుపబడుచున్నవి. ఇట్లే అగ్నిష్టోమాది కర్మలు మొదలు స్నానసంకల్పమువఱకు అన్నిటను గీర్వాణ భాషయే సామాన్యభాషగ నుపయోగింపబడుచున్నది. కావున మనకిప్పుడు సామాన్యభాషకై వెనుకబోవ రెండు సామాన్యభాషలు ప్రస్తుతానుభవములో నున్నట్లు మనకు తెలియుచున్నది. ప్రస్తుతము రెండును సామాన్యభాషలు కావనుట యెవరి వశము?

లేక, సామాన్యభాష యనగా, ఇంగ్లాండునందు ఇంగ్లీషును ఫ్రాన్సునందు ఫ్రెంచిభాషయును ఇల్లు మొదలు రాజసభలవఱకు చర్చయందును అన్ని విషయములయందును సామాన్యముగా వాడబడుచున్నట్లు, గృహములయందును అన్ని మతవిషయములయందును అన్ని రాజ్యాంగ విషయములయందును సామాన్యముగ వాడబడదగినదిగనే యుండవలెనని యందుమా? అది కోరదగినదియే గాని, ఎన్నటికిని నెరవేర్పదగినది గాదు. ఏల యన, (1) భారతీయులందఱును తమ వనుకొనుచున్న ఋగ్వేదాది పురాణాంతమగు సర్వగ్రంథజా

నుండును. గీర్వాణభాషయందుండుటచేతను (2) రాను రాను ఆంగ్లేయవిద్వాంసుల భాషావిమర్శనము లన్నియు భాషాంతరములందు గీర్వాణవాఙ్మయమునందు గల గౌరవము నశింపఁజేయుటచేతను సంస్కృతేతర భాష వాఙ్మయములందె విస్తరించిన నానాశాస్త్రవిషయములయందు సామాన్యభాషగ నంగీకరింపఁబడదు. ప్రస్తుతము గృహ ములయందు మాటాడఁబడుచున్న యాంధ్రాదిదేశ భాషలు మాత్రముగ మఱచి, అనితరమైన భాషను వాడుట యతి కష్టసాధ్యము. ఇట్లు విచారింపఁగా, బుధజనవి ద్యాస్వతంత్ర విషయములే గదా? నేఁడు దాంగ్లభాష సామాన్యభాషగ నంగీకరింపఁబడియె యున్నది. ఈ విచారణయొక్క ఫలితార్థము, అనఁగా ఫ్రాన్సు మొద లగు దేశములలోవలె సమస్తవిషయములయందును సామాన్యముగా నంగీకరింపఁబడవలసి నొక్క భాషయే యుండవలెననుట వ్యర్థప్రయాస యనుటయే.

ఇఁక మనము సామాన్యభాష లేదనుకొన నేల? అట్టిదాని క్రొత్తగ నేర్పఱుప ప్రయత్న మేల? సామాన్యభాష నిమిత్తము వ్యాసములు వ్రాయుచున్న వారి యభిప్రాయప్రకారము సామాన్యభాషచే నెర వేర్పఁబడవలసిన పనులు ఆంగ్ల ఫ్రెంచి దేశములలో వలె నొక్కభాషచే గాక ఆంగ్లగీర్వాణభాషల రెంటి చేతను నిర్వర్తింపఁబడుచున్నవి. కావున సామాన్యభాషా వశ్యకతను గూర్చి వ్యాసకర్తల యూహాలను విడిచి నిలువ నాధారము లేక పోవలసివచ్చును. ఇఁక నాంగ్లగీర్వాణ భాషలకంటె నితరమైన మఱియొక భాషను సామాన్య ముగఁ గోరువారి యాలోచనలను గూర్చి మనము విచా రింపఁ బని లేదు. పైని యున్న, ఇదివఱకు మనము చేసిన విచారణవలన మూఁడు సామాన్యభాషలును మన దేశ భాషయును మన కనుభవసిద్ధ మగుచుండఁగా నేఁటికి సామాన్యభాష గానలె నన్న, క్లేశ గౌరవముకన్న వేఱే మున్నది? గీర్వాణేతరభాష మతవిషయములయందు సామాన్యభాషగ నంగీకరింపఁబడ దనుటను గుఱించి యిదివఱకు విచారించియే యున్నాము. ఇఁక మనకు సామాన్యభాష గాఁదగునది దేనియో కావలెనని మనము కోరిన దేదియో నిశ్చయించుటకు పూర్వము మనము విచారింపవలసిన విషయములు మఱికొన్ని యున్నవి. సామాన్యభాషావసరవాదులు తమ యభిలాషానుసార ముగ నన్నియుక్తులఁ జెప్పినను, సామాన్యభాషాకృత్య విచారణచే దానిని నిర్వచింపఁ బ్రయత్నించిరే కాని, అది లేనందున మనకు కలుగు ననిష్టములను స్పష్ట ముగా నిశ్చయించినవారు గారు. ఇదియే ఈ విషయ మునందుఁ గలుగు భిన్నాభిప్రాయముల ప్రకారము:—

జర్మని మొదలగు నన్ని దేశములయందును విద్వాం సులకు గౌరవపాత్రమై భారతీయుల కెల్లరకు నైహి కాముష్మికసుఖసాధనమైన జ్ఞానమున కాధార మగు గీర్వాణభాష విద్వత్సామాన్యభాషగా నుండక మానదు. ఆంతరరాజ్యాంగతంత్రములయందైనను భారతీయులకు పూర్ణస్వాతంత్ర్య మబ్బువఱకు నాంగ్ల భాష రాజకీయసామాన్యభాషగ నుండకతీరదు. అందు వలననే గీర్వాణభాష రాజభాషగా నేర్పడి, తిర్వాతి సర్వజనసామాన్యభాష యగు పుణ్యకాలము (అది యెంతదూర మున్నదో యూహింపఁజాలము గాని) వచ్చువఱకును మనకు సామాన్యభాషలు రెండుగనే యుండును. అనఁగా నొకటి విద్వత్సామాన్యభాష, రెండ వది రాజపురుషసామాన్యభాష. అంతే కాని, మనకు సర్వసామాన్యభాష లేదు. అనఁగా సర్వజనులచేతను సర్వవిషయములయందును సామాన్యముగ వాడఁబడు భాష లేదు. ఈ లేమియే మనకు సర్వానిష్టహేతువు. ఈ లోపము నెట్లయిన తీర్చుకొనుట యావశ్యకమే గాని, వీనిలో దేనిని విడుచుట మనకు సాధ్యము? ఇట్లు రెంటిని విడువఁజాలని మనకు సామాన్యభాషను గుఱించి చేయు విచారణయే వ్యర్థప్రయాస యనవచ్చును. ఈ విషయమును నిర్విచారముగ కాలము పుచ్చుటయే కర్తవ్య మనవచ్చును. కాని, అట్టి సామాన్యభాష లేనందున మన మనుభవించు కష్టములు తప్పవు గదా. కాఁబట్టి, ఆ కష్టము లెవ్వి? వానిని తొలఁగించుకొనుట కీ రెంటిలో నేదైన నొకటి మనకు తోడ్పడఁగలిగినచో దానికి ప్రస్తు తము సామాన్యభాషాపదవి నిచ్చి మన కష్టముల తొలఁ గించుకొనుట యుక్తము. అంతే కాని, అతిలిత మా నుచు అరటియాకులోఁ గాని భుజింప నన్నట్లు మనము కోరు భాష సామాన్యభాష యగువఱకు, సామాన్య భాష లేనందున కలుగుచున్న కష్టము లనుభవింపవలె ననుట యుక్తియుక్తము గాదు.

ఏ కారణముచే నైనను, ఆంగ్లోద్యోగులు మన కాంగ్లభాషను నేర్పుట కంగీకరించుచున్నారు. మన యనుమతితో పనిలేకయే యిది కొంతవఱకు సామాన్య భాషాపదవియం దధికృత మైనది.

మన విషమదశకు కారణము పారతంత్ర్యమే

ఆంతర రాజ్యాంగతంత్రములయందుం బూర్తిగ పరాధీనవృత్తుల నుగాఁ జేసి, మన సంపదను గలిగి స్వైశ్వర్యమును మన దేశాభ్యుదయమునకై యుపయోగించుకొనలేకున్నాము. మన సంతతికి మన కభీష్టమైన విద్యను మన యనుకూలము గాగు రీతులను నేర్పించఁ జాలకున్నాము. మన దేశమును, ఆస్తి ప్రాణముల మానధనములను, రక్షించుకొనుటకు స్వాతంత్ర్యము లేకయున్నాము. మన వర్తకమును మన యనుకూలము ననుసరించు చేసికొనుట కధికారము లేదు. వేయేల? ఆంగ్లోద్యోగు లెట్లు నిర్ణయింతురో యట్లే ప్రజ లుండుట సంభవించుచున్నది. ఇట్టి యనిష్టములను తొలఁగించుకొని ప్రపంచమునందలి యితర నాగరిక దేశములతో సమానమైన గౌరవము నందుటయే కదా మన యభీప్సితము. ఇందునకు ముఖ్యసాధనములే స్వరాజ్యసమితులు. వీని వ్యాపార మంతయు నాంగ్లభాషయందు క్రమముగా [illegible] జే కదా ప్రభువులకు దెలియు ననెడి యాస! ఆంగ్ల రాజనీతిరహస్యము లాంగ్లభాషాపాండితి లేక గ్రహింపఁ గలవి యగునా? దేశభక్తప్రవరు లగు దాదాభాయి నౌరోజీ బాలగంగాధర తిలకు మొదలగువారు ప్రస్తుత మాంగ్ల నీతికోవిదులు చూపఁ జూచుచున్న క్రొత్త దారుల రహస్యములు నాంగ్లభాషా సాహాయ్యముచేతనే గదా కనుఁగొనఁ గలిగియున్నారు. దేశభాషయందును గీర్వాణభాషయందును విద్వాంసులైనవారు ఎంత మేధావంతులైనను వారికి ఆంగ్లనీతి నానుపూర్వికముగా గ్రహించుటకుఁ దగిన యవకాశములు లేవు. ఆంగ్లభాషయందు నిపుణులు గానివారైనను శాసననిర్మాణసభలయందుఁ గాని రాజకీయకార్యస్థానములయందుఁ గాని, అధికృతు లగుట కర్హులు కాకున్నారు. వేయేల? ఏయే రాజ్యతంత్రములు ప్రజలచే పూర్ణస్వాతంత్ర్యముతో నిర్వహింపఁబడవలసినవో అట్టు నిర్వహింపఁబడని వగునో [illegible] లగునో, అవి యన్నియు నాంగ్లభాషయందే జరుపఁబడుచున్నవి. ఆంగ్లరాజ్యతంత్రజ్ఞులును ఆంగ్లరాజనీతిజ్ఞులును అగు మన దేశభక్తులు దేశక్షేమమునకై తమ జీవితముల నర్పించుచుండ, వారికి మన మెంత మాత్రము తోడ్పడఁజాలకున్నాము. ఇందువలననే ఆంగ్లోద్యోగుల చండశాసనములను మన మెంత ఖండించుచున్నను, వారు తమ శాసనము [illegible] సామాన్యముగ జరపి [illegible] సునాయాసముగ [illegible] ధానము చేయుచున్నారు. [illegible] మును ఆంగ్లభాషను పూర్తిగ వ్యాపింప [illegible] నుండి తప్పు; మన దేశభక్తులకు [illegible] [illegible] లేనందున ఆంగ్లభాషా పాండిత్యము [illegible] కల్గినవారలు ఆంగ్లనీతిరహస్యములను [illegible]. భరతఖండము స్వారాజ్యమును [illegible] దనుట కెన్నటికిని నోచదు. ఇప్పుడు మన దేశమునకు పట్టిన దురవస్థ యేమి? ఇప్పుడు మనల పాలించు నుద్యోగులను బంపుచున్న ఇంగ్లాండువారు మన [illegible] [illegible] ప్రతినిధులను [illegible]. అట్టి [illegible] ఇంగ్లాండు [illegible] [illegible] గోచర మగుచున్నను [illegible] లేదు. [illegible] పల్లవాసి [illegible] చేయునని [illegible]. [illegible] సహాయ్యముగా [illegible] వలెను. ఆంగ్లోద్యోగులు తమ శాసనము ప్ర[illegible] కట్టి లోపమును [illegible] స్థాపితము చేయుచు, దేశభక్తులను [illegible] పాలుచేయుచున్నారు. [illegible] మొదలుపెట్టు కొనుటకుగాను [illegible] కలుగకున్నది. ఆంగ్లోద్యోగులు విద్యార్థుల నిర్బంధము లేర్పరచుచు, ఆంగ్లభాషాజ్ఞానము పూర్తిగ వ్యాపించుటకు ప్రతిబంధకు లగుచున్నారు. వా రిట్లు చేయుటకు కారణము వారి యాంగ్లభాషాభిమానమై యుండును. ఇట్టి కష్టములు తొలఁగించుకొనుట కైనను స్వారాజ్యసంపాదన కైనను మనకు తోడ్పడఁగల సామాన్యభాష యాంగ్లభాష యగును. మరియొక సామాన్యభాషకై యోచించుట [illegible] సాధనము గాని యెంతమాత్రము ఫలకారి కానేరదు. కావున నే నిర్బంధమును లేని యా ఆంగ్లభాషను పూర్తిగ వ్యాపింపఁ జేయుఁడు. ఆంగ్లనీతిరహస్యములు వెల్లడిగాఁ గలవు. దేశభక్తుల సంఖ్య [illegible]. ఆంగ్లసామ్రాజ్యము క్రింద స్వారాజ్య పదవి నందఁ బ్రయత్నింపుఁడు.

రాఁబోవు విశ్వవిద్యాలయములు

బులుసు లక్ష్మణమూర్తి గారు, బి. ఏ.

ఈ శీర్షికను చూడఁగానే నేనేమియో మిక్కిలి యుత్కృష్టమైన విషయమును గూర్చి వ్రాయఁబోవుచున్నానని తలంచి పాఠకులు. నేను వ్రాయఁబోవు సంగతులు సామాన్యములగు సంగతులే యని ఈ వ్యాసము చదివిన వెనుక తెలియఁగలరు. పూర్వము మన నడతలు మన జీవనము మన వ్యవహారము లెట్లుండినప్పటికిని మన మందఱము విద్యాశూన్యుల మనియు, పిచ్చి నమ్మకములు గలవార మనియు పాశ్చాత్యులు మన కొఱకు వ్రాసిరి. ఆ సత్యాసత్యములు నేను పరిశీలింపఁ దలంచుకొనలేదు గాని, మన కీ ముద్ర వైచిన తర్వాత నా పిచ్చి నమ్మకములను పోఁగొట్టి మనల నుద్ధరించుటకు మనయందలి అజ్ఞానాంధకారమును తొలఁగించుటకుఁ బ్రసాదింపఁబడిన పాశ్చాత్యవిద్యావిధానమువలన మన మెంతవఱకు బాగుపడితిమో యని చూపుటయే ఈ వ్యాసముయొక్క ముఖ్యోద్దేశము. ఈ యంశమును గూర్చి వ్రాయుటకు నేను తగిన సమర్థుఁడను గాను, దీనిం జేయవలసిన సాధనసామగ్రి యంతయు నాదగ్గఱ నున్నది కాని నేను వ్రాయఁదలంచుకొనలేదు. ఇదివఱకు అయిదు విశ్వవిద్యాలయములు ఉండెను. క్రొత్తగా నొకటి స్థాపింపఁబడినది. మరి యొకటి రెండు దృష్టిపథమునం గనుచున్నవి. ఇట్టి తరుణమందు ఇదివఱకున్నవాని వలన మనకు కలిగిన లాభనష్టములను గూర్చి కొంచెము ముచ్చటించిన యెడల, మందప్రజ్ఞుఁడనగు నాయందలి గౌరవముచేఁ గాకున్నను, విషయముయొక్క ప్రముఖతను బట్టి నేను వ్రాసిన వ్యాసమునందలి సత్యాసత్యములను గ్రహించి దేశనాయకులు మనకు రాఁబోవు విద్యాలయములు ఇప్పటివానికంటె హెచ్చు లాభకరములుగ నుండునట్లు ప్రయత్నించెదరను నమ్మకముతో వ్రాయఁబోవుచున్నాను.

మన పూర్వపు స్థితిగతులను మన ప్రస్తుతస్థితిగతులను పోల్చిచూచిన యెడల నాకు తెలిసినంతవఱకు మన ప్రస్తుతావస్థలు మంచికి మాఱిన ట్లగపడుచున్నవి. ఆంగ్లరాజ్యమునకు మునుపు ప్రజలలో నొక భాగము తప్ప తక్కినవా రందఱు విద్యాశూన్యులై మూఢభక్తిపరాయణులై యుండినప్పటికిని జనులు మతాభిలాష గలవారుగను దైవభీతి గలవారుగను రాజభక్తులుగను ఉండియుండిరి గదా! దైవకృపవల్ల మనకు ఆంగ్లప్రభుత్వము సంభవించినది. పాలకులు మన కనేకలాభము లొనగూర్చిరి. వానిలో ముఖ్యమైనది విద్యాదానము. వారు మనలను విద్యావంతులుగ చేయుటకు దేశమునందు ఐదు విశ్వవిద్యాలయములను స్థాపించిరి; నలుగడలను ఎలిమెంటరీ స్కూలు మొదలు ఉత్తమ విద్యాశాలలవఱకును గల రకరకములైన పాఠశాలలను స్థాపించిరి. బియ్యేలు యమ్మేలు బియ్యెల్లు యమ్‌యల్లు డాక్టర్లు ఇంజనీర్లు మొదలగు విద్యావంతు లనేకు లుత్తీర్ణులైరి. దేశమునందు శాస్త్రజ్ఞాన మభివృద్ధి యైనది. దీనికంతకును మనము మన ప్రభుత్వమువారికి కృతజ్ఞులముగా నుండవలసినదియే గదా.

మనకు మన పాలకులు అట్టి విద్యావిధాన మొనగూర్చిరి. ఇంతకన్న శ్రేష్ఠతర మగునది లేదా? ప్రస్తుతవిద్యవలన మనకు కలిగిన లాభము లెవ్వి? నష్టము లేమైన నున్నవా యనునది తరువాత విచారింపవలసిన యంశము. పాశ్చాత్యవిద్యావిధాన మలవడి యేఁబది వత్సరములకు పైఁబడినది. ఇంతకాల మయినప్పటికి దేశీయులలో నిజమైన శాస్త్రజ్ఞులు ప్రతిభాధురంధరులు ఎంతమంది బయలుదేఱిరి? మహానుభావులగు ఒకరిద్దఱి నామములు దక్క మరేవియైనను మనకు స్ఫురించుచున్నవా? వీరికైనను ప్రభుత్వ విద్యాలయములవలన కలిగిన సాహాయ్య మెంత యనిన, పూజ్యమనియే గదా చెప్పవలసియున్నది. ముప్పదికోట్లకు పైఁబడిన జనసముదాయ మెక్కడ? ముగ్గురు నిజమైన శాస్త్రజ్ఞు లెక్కడ? ఈ లెక్కనుబట్టి చూచిన మనకు కావలసినంత యభివృద్ధి కల్గుటకు ఎన్ని శతాబ్దములు గడవవలసియున్నది?

మరియు ఇప్పటి విద్యావిధానము మనల నందఱిని నౌకరీకి తగిన కూలివాండ్రనుగ మార్చివేయుచున్న

దనవచ్చునా? మనకు వీరు చెప్పు రాసాయనికశాస్త్రము పదార్థవిజ్ఞానశాస్త్రము వేదాంతశాస్త్రము మొదలగున వన్నియు మన యనుదినజీవితమునకు కొంతవఱకు మన కక్కఱకు వచ్చు మన్న వి యన, అణుమాత్ర మైనను లే దనియే గదా చెప్పవలసియున్నది. వనికిరాని దానిని గుఱించి నెత్తురు నీరుచేసికొని పాటుపడుట యేల? పాటుపడినచో పనికివచ్చునదై యుండవలయును, లేనిచో మానవలెను. మనకు నౌకరీ తప్ప గత్యంతరము లేదు గదా; అందుకొఱకు తగిన విద్యాప్రదానమే గదా మన కబ్బుచున్నది. ఎంతకాలము మన మీ యధోగతిలో నుండవలసినది. "చేయి కలము పట్టుకొని, చేత దస్తరము పట్టుకొని" అని హైందవమాతలు తమ తనయులను దీవించుచుండు దీవనలు నేఁటికి గదా ఫలించినవి. ఈ యుద్యోగములైనను పుష్కలముగా మనకు లభించుచున్నవా? నాకు తెలిసినంతవఱకు సర్కారులో మనకు విశేషముగా దొరకునవి క్రిందిపదుసైనులు రాయస్యముల నౌకరీలే గదా. కళాశాలలలో ఎంతమందికి ఉన్న తోద్యోగములు లభించినవి? ఉన్న తోద్యోగములకు మనము పనికిరామా? మన కబ్బుచుండు విద్యావిధానమున్న తోద్యోగములకు పనికిరాదా? పనికివచ్చినచో అట్టి పనిమాలిన జేల యియ్యవలెను? ఉన్న తోద్యోగములు చేయుటకు కావలసినంతమంది శ్వేతముఖులను ప్రభుత్వమువారు నేఁటివఱకు తెచ్చుకొనుచు నేయున్నారు. స్వల్పోద్యోగములకు శ్వేతముఖులు రారు. అవి తప్ప వేఱే మనకు గతి లేదు. అట్టి స్థితిలో వారికి కావలసిన వారినిగ తయారు చేయుటకొఱకు కుపచరించు విద్యావిధానము గాక వేఱే కొలాస్తరు విద్య యెన్నటికైనవా రిత్తురా? ఇయ్యవలదందురా? ఇయ్యవలెనన్నను ఇంతలో నది సాధ్యమా? సాధ్య మనినను వాగ్దానము లేనప్పుడు నమ్మువా రెవ్వరు? నిజముగా ఆలోచించిన మన విద్యాలయములు సర్కారునకు కావలసిన గుమస్తాలుగ మనలను తయారుచేయుట కుపయోగపడుచున్న వని చెప్పనగును.

విద్యావిధానమును గుఱించి యిది చాలును. ఇట్టి విద్యవలన కలిగిన లాభము లేవి యనగ, ప్రజలలో నొక స్వల్పభాగమునకు ఏదో యొకమోస్తరు విద్య యబ్బుటయు, అందువలన కొంత మిడిమిడి శాస్త్రజ్ఞానమును దాని పర్యవసానముగ కొంత మెట్ట వేదాంతమును అలవడుటయు. నిజముగా ఇవి లాభము లేనైనను, ఇవి తప్ప వేఱే లాభము లేవియు లే వని [illegible]

ప్రస్తుతము మన [illegible] విద్యావిధానము వలన మన కెంత [illegible] కలుగుచున్నదో ఆలోచింతము [illegible] మొదట [illegible] ఆరోగ్యము. [illegible] గల విద్యావిధానము మన బుద్ధి వికసింపఁజేయు నది గ నున్నను మన శరీరమును [illegible] ఉన్నది. అట్టి [illegible] గదా! మేధస్సునకు సర్వకాలసర్వావస్థలయందును [illegible] విశ్రాంతము లేదు గదా! [illegible] పరీక్షలను గుఱించి [illegible] విద్యార్థి [illegible] ప్రతి పల్లెలోను [illegible] యున్నది. [illegible] శరీరవ్యాయామము [illegible] విద్యావిధానములో స్థానభ్రష్టమై యున్నది [illegible] ఎంతమంది [illegible] పరీక్షల భయముచేతను వారి [illegible] పర్యవసానముచేతను [illegible] పిచ్చి [illegible] లేక [illegible] అజీర్ణముచేతను [illegible] బాధలుపడుచు [illegible] ఆరోగ్యము [illegible] లేదా? మన విద్యార్థులకు [illegible] ఫల్గానికి [illegible] శక్తి చాలదు గదా! రైలుస్టేషనునుండియు [illegible] ఇండ్లకు నడచిపోలేనివా రెంద ఱున్నారు? చూడుఁడు, అన్యదేశములందు యున్నతవిద్య లభిలషించి అంగసౌష్ఠవమును శరీరపటుత్వమును పూర్తిగ కలవారై చేసికొని తిరిగివచ్చు విద్యార్థులకును ఇక్కడనే గుంటపుఱ్ఱలు పూయుచు [illegible] ఎంత తారతమ్య మున్నదో? కలకలలాడుచుండి తేజస్సు మూర్తీభవించినట్లు యనునట్లు ఆ ముఖము లేవి? కిర్జీవ ప్రతిమల వలెను మన మేల? అయ్యా, విద్యావలంబనము చాలించుకొని అమ్మ గారి [illegible] సౌఖ్యముగా కాపురముచేయు కాలము వచ్చునరికి అన్నియు ఉడిగిపోయి, అజీర్ణవ్యాధితోనో అతిమూత్రవ్యాధితోనో బాధపడుచుందురు. అకాలమరణముల పాలగుచుండువా రెంద ఱున్నారో ఆలోచించు

[illegible] విద్యార్థులు తెలుసుకొని ధర్మమునందు నుండో
గ్రంథములు గావలసినంతవరకు బాగు తెలుసుకొని తిరుగుచుండగా
మనయొక్క బిడ్డలే మనకు ప్రతికూలత్వము లేనివా
రని చెప్పుకొనుచుందురు లేదా? హిందూసామ్రాజ్యవాదులు గలరన్నచో
ఇట్టి [illegible] సౌఖ్యము [illegible] మాత్మికే గొనుటకే. వేగు
నను మన ముందఱను హిందువులమే గాని, హిందూమత
సంబంధమైన రహస్యములు మనకు నేతవఱకు తెలి
యును? మన తెలివి లేని మన మతమునందలి
సత్కృతులు నాకు నగ్గుచున్న గదా! ఏమీ హిందూ
మత మంత పునాది లేనిదా? పెక్కువేలేండ్లకు
ముందు భారతభూమిలో నెలకొత్తి నానాటికి వృద్ధి
గాంచి దేశదేశములకు నలుగడల నల్లిబిల్లిగ వ్యాపించి
అనేకము లన్యమతముల దాడికి లొంగిపోనిదై యెంత
మందికిరో రాజాధిరాజులును మహాచార్యులును విశ్వ
ప్రయత్నములు చేసి దాని నిర్మూలింపం బ్రయత్నించినను
నాశనమొందక విఫలమనోరథులం జేయంజాలిన హిందూ
మతము పునాది లేనిదని నమ్మునా? కాదందుమా?
అట్లయినచో, మన యవిజ్ఞానమునకు కారణ మేమి?
పాశ్చాత్యవిద్యావిధానము హిందూమతములోని తత్త్వ
లను బోధించుచున్నదా? లేదు. మరియెట్టిదియు
లేదు. కాని, మన విద్యావిధానములో మన హిందూ
మతమునకు స్థానమే లేదు గనుక నట్టి యాతనలో బడి
నేర్చుకొనువారికి మతమును నేమాయీ తెలియదు.
కావుననే మతవిషయములో మనకు గొప్ప యన
ర్థము వాటిల్లినది. ఈ లోపమును బోగొట్టి శీర్ణ
మైన హిందూమతమును పునరుద్ధారణ చేయందలంచియే
అనేకులీతరుణమున పర్యాప్తము ప్రబలప్రయత్నములు సలిపి
హిందూమతమునకు కొదిపెరగైదు పరమపవిత్రస్థానమై
వెలయుచున్న వారణాసియందు శ్రీగంగాభవాని
సాన్నిధ్యంబున హిందూవిశ్వవిద్యాలయము నెలకొల్పం
బడినది గదా! దాని యుద్దేశములు పూర్తిగా కొనసాగు
నట్లు భక్తవత్సలుండగు ఆ విశ్వనాథుం డనుగ్రహించుం
గాక!

మరియు పాశ్చాత్యవిద్యావిధానముచే మనకు
వాటిల్లిన దురవస్థలలో మరియొకటి యేమనగా, మన
దేశమునం దున్న గురుశుశ్రూష మొదలంట నశించుట.
మన పూర్వులు గురువుల యాశ్రమములకుం జని వారి
ననుసరించి సమయోచితముగ వారికి పనిపాటలు చేసి వారి
మనసున కెక్కి వారివలన నుచితముగ విద్య నేర్చి అఖండ
పాండిత్యమును సంపాదించుచుండెడివారు. సర్వకాల
సర్వావస్థలయందును గురువే వారికి తోడు నీడ; గురువే వా
రికి దైవము. మరి గురువో యన్న, తన శిష్యులకు సర్వవిధ
ముల మార్గదర్శకుడుగ నుండి వారిని పెడత్రోవలం
బోవనీక సర్వదా సన్మార్గమునం బోవుచుండున ట్లొనర్చు
చుండెడివాడు. ఇప్పుడో ఈ విధాన మంతయు మారి
నది. అంతయు ద్రవ్యార్జనమునకు మార్గముగా పరి
గణింపబడినది. మన ప్రస్తుతపాఠశాలలో నియమిత
కాలమునందు తప్ప మరియెప్పుడును గురువు దర్శనమే
లేదు. ఇక ఆ గంటయందైనను అంతయు కట్టుపెత్త
నమే గాని మరియొకటి లేదు. ఇట్లు వ్రాయుటచే నీనాటి
యిప్పటివారిలో సన్మార్గదర్శకు లగు గురువులు లేరని
కాదు. అట్టివారు మిగుల స్వల్పము గనుక గురుశిష్య సమ్మే
ళనము కలలోనైనను లేదు. మిక్కుటముగ అధికారు
లందఱికి విద్యార్థులందు సహజమైన ప్రేమ తక్కువ. ఇట్టి
స్థితిలో ఏ విద్యార్థికి గురుభక్తి యలవడును? గురుశిష్యుల
కుండవలసిన ప్రేమానుబంధము ఇక్కాలమున మందున
కైన లేదు. ఈనడుమ కొందఱు గురువులకును శిష్యుల
కును పోట్లాటలు జరగిన వనియు, వారిని వీరును వీరిని
వారును రచ్చల కీడ్వెడలంచినారనియు చదివిన మనవా
రందఱికిని ఇప్పటి యీ విద్యావిధానముయొక్క మంచి
చెడ్డలు చెప్పకయే బోధపడంగలవు.

ఈ యనర్థము లన్నియు చాల వేమో యను
నట్లు ఈ మధ్యకాలములోనే మరియొక గొప్ప యన
ర్థము వాటిల్లినది. అందువల్ల మనము చెప్పరాని కష్ట
ములకు పాల్పడుచున్నాము. అది యేదన, రాజద్రో
హము! పూర్వకాలమునుండియు మన దేశము రాజ
భక్తికి ప్రసిద్ధికెక్కినది. మన కేదైన సుగుణ మున్న దని
యొప్పుకొన్న యెడల అది రాజభక్తియే యని చెప్పక
తీరదు. హిందువుల ప్రతిరక్తనాళమునందును ప్రసరించు
చుండునది రాజభక్తి గాదని యే సన్మానవుడు డనం
గలడు? హిందువులకు రాజే దైవము. "నావిష్ణుః
పృథివీపతిః" అను నార్యోక్తి మనలో నుద్భవించినది
గదా! అట్టి మనయందు, రాజభక్తిపరాయణుల మగు
మనయందు, ప్రభువుకొఱకు ప్రాణములను త్యజింప
జాలిన స్వార్థత్యాగుల మగు మనయందు, రాజద్రోహ
మనునది యొకటి యున్నదని ఇటీవల కొందఱు మహా
త్ములచే కనుపెట్టంబడియె. మాకు కీ మచ్చ దెచ్చిపెట్టి
వీరు తమ జన్మములను సార్థకము చేయందలంచు

రేమో? మరియు ఈ రాజద్రోహులు విద్యావంతులై లోనా యుండు. ఈ మాట సత్యమైనయెడల ఈ [illegible] ద్రోహము పెరుచుట విద్యచేత నెప్పుడగును. [illegible] ద్రోహము నుత్పత్తిచేయు [illegible] విషయము నట్లుం గని ప్రజలను రాజద్రోహులుగా [illegible] ప్రభుత్వమువా రిచ్చిన దైనను [illegible] ముమ్మాటికిని మంచిదికాదు. ప్రభుత్వమువారిచే అయిన విశ్వవిద్యాలయములు ఇదివరకే స్థాపింపఁ బడినవి. వానివల్ల ఈ యుద్దేశము నెరవేరిన [illegible] వారిన్నియెడల ఇంకమునుముందు వారియ్యఁబోవు విద్యా లయములు ఇప్పటివానిని బోలినవై యుండగూడదు. వానియందు మన కొనసాగింపఁ విద్యావిధానము నూతనపక్షమి ననుసరించి యుండవలయును. [illegible] నో చదువరులారా! ఇట్టి [illegible] మనకు [illegible] విశ్వవిద్యాలయములు [illegible] విద్యావిధానము పూర్తిగ [illegible] నడువలసియున్న దని మనము మన ప్రభుత్వమువారికి [illegible] యున్నది. [illegible]మైనను ఆ [illegible] గదా! ఎంత మంచి ప్రభుత్వమువారైనను, వారికి మనయెడల ఎంత సదుద్దేశము లున్నను, మనకు [illegible] మనము చెప్పనిది వారి కెట్లు తెలియును? పాలకులు ప్రజల [illegible] తెలిసియుండిన వారు [illegible] యోగ్యమును పూర్తిగ తెలిసికొన[illegible], ఈ కష్టము ద్విగుణీకృతమై యుండ[illegible] లేకపోయినను మనము నిరాశ చెందవలదు. [illegible] లేదు. ఏలన, మన ప్రభుత్వమువారు మాయొద్ది యవ్యాజప్రేమచే మనము చెప్పుకొను [illegible] విను టకు చెవి యొగ్గియున్నారు. మన యభివృద్ధి [illegible] వలసిన దంతయు గదా వారి యుద్దేశము. అట్టి సదుద్దే శముతోనే గదా వారు మనకు ఇదివరకు [illegible] విశ్వవిద్యాలయము లిచ్చినారు. ఇంకను [illegible] ఇయ్యఁబోవుచున్నారు. ఇదివరకు వారిచ్చినవి [illegible] లోపభూయిష్ఠములుగా నున్న వనుట నిస్సందేహము. ఆ లోపములను మనము వారికి [illegible] వారు మన కియ్యఁబోవువానియందు ఈ లోపములను సంప్రతించుకొనుచుందురు. ఇంతేగాక, ఇదివరకు ఇచ్చిన వానిలోఁ గూడ లోపములను తీసివేయుదురు. ఈ కార్యము కొనసాగుటకు ప్రజలు ప్రభుత్వమువారిక తోడ్పడవలయును. లేనిచో ఫలము లేదు.

[illegible] విశ్వవిద్యాలయములు [illegible] [illegible] ఆస్తా [illegible] విశ్వవిద్యాలయ [illegible] విధముల [illegible] విద్య [illegible] విద్యకును [illegible] గలుగు [illegible] స్త్రీ [illegible] చెయుటకు [illegible] విద్య [illegible] ప్రోత్సాహ [illegible].

[illegible] విద్యా [illegible] ప్రభుత్వ [illegible] ? ఈ [illegible] ? [illegible] ! మనకు [illegible] విశ్వ విద్యాలయము [illegible] సర్వవిధముల [illegible] అభివృద్ధి [illegible] ప్రభుత్వమువారిక [illegible] యములను మనము చేయవలసియున్నది. ఆ ప్రయ త్నములు [illegible] తరుణము [illegible] చెప్పవలెను [illegible] లేదు. చే [illegible] కాలిన [illegible] ఆకు [illegible] లాభము లేదు. [illegible] గవర్న[illegible] [illegible] మన [illegible] భయము లేదు. [illegible] మనకు పూర్తిగ [illegible] మన [illegible] తరుణమున [illegible] వారికి తెలియఁబఱచి మనకు వా రియ్యఁబోవునవి మనకు పనికివచ్చునవిగ చేసికొందు మనెడి నమ్మకముతో విరమించుచున్నాఁడను.

స్వరాజ్యగీతము

వింజమూరి రంగాచార్యులు గారు

వేసవి ముగిసి నాగాలు కాంచ కడచిన శీతము చిక్కి ప్రకృతి
సంతోషమునంది గ్రీష్మము మొలకెత్తి సంతసమై నవమై. 1

కాలు గ్రమ్మిన మంచు తెరలను—నీలునీలుగఁ జేయు నాగుని
యరుణ రాగము లోకసంబున—నలమి వస నించెన్. 2

ఎందరు ప్రాంతులు గూడఁ గిన్నెల—పంటవృగఁ జిగురింప నయ్యెడ
మొలకలెత్తెను కోర్కు—లట్టుల—మొలచె నన తెలుపన్. 3

అరుణ రాగము లోకసంబున—నరుణపల్లవములు జనించున
నలర గగనమునందు గాఢ భూ—తలమునా సులగాంచెన్. 4

చిన్న కొలఁది నవ శక్తిపుష్పము—గ్రన్నఁ బువ్వుల నిమసనించెను
భావిఫలముల గని, తెలుపెడు—పల్లి విపులంచెన్. 5

మూడుచివురులు మానవుల పెనవలఁ—జిగురించిన కండములతో
కోవెలలు స్వాతంత్ర్యగీతము—కూత లాగుచుఁ బాడెన్. 6

సౌశీల్యములందు శైత్యము—భాగ్యమై సౌఖ్యమును గొలువు
పంచగోలంగని సిగ్గు కత్తులు—నిండఁ జెలువొందెన్. 7

II

అపరిమాశ్నిధిఁ గ్రుంకిలిడి తా—నపరి వచ్చెడి లోకబాంధవుఁ
డంచు నానందమ్ము తోడ పికసంచె గాఢపు కళల్. 8

అంతకంటకు సకలమైన గి—గంబరంబులు తెలివి నొందెను;
నగలఁ గ్రమ్మిన నిక్క గీకట—కదలఁ బాఱెన్. 9

సౌమము విరియ వసంత పుష్పముగ—లసుమ విరియఁగ లోకబంధుఁడు
ప్రాచికన్నియ తిలక రాగము—బ్రోచెఁ బూర్వగిరిన్. 10

విన్నువీథిని అంతకంటకు—ఉన్న గిని దీపించి రవి ప్ర
భాసకాంతుల నెల్ల లోకము—వెల్లివిరియించెన్. 11

ఆ వసంతోత్సాహవేగము—ఆ శుభైకప్రభాత రాగము
ఉల్లములఁ బ్రేమైకభావము—పల్లవించె నవన్. 12

చెన్ను మీఱెడి యొక్క శే విరి—గిన్నె యందున మధువు గ్రోలెను
తేఁటి యుల్లాసంబునం దన—బోటిఁ గూడి తమిన్. 13

పట్టుజాలని తినకమునఁ దా—బెట్టెఁ గోయిల తోఁడు కొమ్మను
పల్లవంపువిడెంబు నల్లము—పల్లవము లెత్తెన్. 14

పొంగిపొరలెడి ప్రేమ మృగ మపు—డంగనను నటమేసి యిడెద
ర్శాంబరమ్ములు హృదయమునఁ గాం—క్షాంబరము లాదవన్. 15

పాడె సంగళగీతములు వా—యౌడె తా సుముహూర్తవేళను
కలకలపు సందడు లు మీ అంగ—ఖగములాబ్జముఖుల్. 16

ఆ జగత్కల్యాణ మొదవెడి—కోజననను స్వాతంత్ర్యమారుత
సలరుట్టుతలు లూని యాశీ—స్సులను దయ నించెన్. 17

III

పంచప్రాణమ్ములును దినమై—నుంచి చిర మత్యంతభక్తిని
కొలిచి నిలిచిన కొమ్మ కోర్కు—లు—కూర్మిఁ జూడోకయే. 18

అంతరాగం బంకురింప వ—సంతవైభవవేళ వశమై
చానకటు సామె నొసంగిన—శంకరుని మాడ్కిన్. 19

హిందుదేశము నాంగ్లదేశము—ఇనుఁడు భ్రమంకని రాష్ట్రమందు స
మానగౌరవ మిచ్చి ప్రోచు న—నూనదయ మెఱయన్. 20

ఆ సుహాకల్యాణఫలమున—నవతరించెద రతులవీరకు
మారులును విఖ్యాముల నన్నిటి—మీఱు నాయకులున్. 21

శాంతి! శాంతి! జగాన కెల్ల న—నంతవైభవ ముల్లసిల్లెడు;
పూర్వపశ్చిమనాగరకత ల—పూర్వమైత్రి గనున్. 22

ఎల్ల లోకము లొక్క యిల్లయి—కల్ల ఖేదము లెల్ల కల్లయి
చల్ల నగు శ్రీ జార్జి రాజ్యం—బల్ల స్వర్గ మగున్. 23

మంగళము! శుభమంగళము! జయ—మంగళము! మా భరతమాతకు!
మంగళము! సామ్రాజ్యలక్ష్మికి—మంగళము గాతన్! 24

నగరియు ప్రధానపుణ్యక్షేత్రములును దేశమంతటను వ్యాపించియుండుటకు సాధనముగ వీనిని స్థాపించి యుండిరి:

"అయోధ్యా మధురామాయా కాశీ కాంచీ హ్యవంతికా
పురీ ద్వారావతీ చైవ సప్తైతా మోక్షదాయకాః."

హిందూమతస్థాపకుఁడగు శ్రీ శంకరాచార్యులును దేశమంతటిని సమగ్రదృష్టితోఁ గాంచి తన మఠములను నాలుగు తీర్థక్షేత్రములను దేశమందలి నాలుగు కొనలయందును స్థాపించి యున్నాఁడు:

ఉత్తరమున	బదరీకేదారనాథము
దక్షిణమున	రామేశ్వరము
పడమట	ద్వారక
తూర్పున	జగన్నాథము

ఈ నాలుగును శంకరాచార్యుని యాధ్యాత్మికసామ్రాజ్యము నకు రాజధానులై దేశము నంతటిని వాని యాధ్యాత్మభూమి యగు భారతవర్షముగ మార్చినవి.

ఈ కలిసే కన ప్రధానపుణ్యతీర్థములు వైష్ణవశైవారాధనాలయములు దేశమందలి యన్ని భాగముల నావరించి యున్నవి. దృష్టాంతముగ కొన్నిటిని మాత్రము పేర్కొనెదను:

ఉత్తరమున బృందావనము, హరిద్వారము, మధుర, ఉజ్జయిని,
తూర్పున భువనేశ్వరము, గయ, కాశి, [illegible] రామేశ్వరము;
దక్షిణమున ధనుష్కోటి, పంప, శ్రీశైలము,
పడమట [illegible] తిరుపతి, నాసిక, [illegible]

ఇంకను పెక్కుగలవు. వీనిని వేలకొలఁది భారతీయులు దినమును స్మరించుచుందురు. ఇట్టి మా దేశభక్తియే హిందువుల ప్రత్యేకజాతీయతయు. చిన్నలనక పెద్దలనక కీడలనక కలవారనక, తీర్థసేవలు పూర్వము అందఱికిని విధులై యుండెను. నేర్పడ, భారతవర్షపు భూగోళశాస్త్రీకస్వరూపము ప్రజలయందు ప్రతిష్ఠితమై యుండెను. ఇట్లు హిందువులే కాక, బౌద్ధధర్మాచార్యులును, రాజులును సమగ్రదేశాభిమానమును స్థిరీకరించి, బుద్ధుని ముఖ్యశిష్యులగు 'అస్థిభాగము'లకై కట్టించిన విహారములవలనను చైత్యములవలనను ధర్మప్రకటనస్తంభములవలనను దేశారాధనను ప్రజలందు వ్యాపింపఁజేసి రని చెప్పఁగలము. ఢిల్లీ తిరుహూతు సంకస మొదలగు చోట్ల నున్న స్తంభములును, విహారము నాసిక అజంటా ఎల్లోరా కార్లి కన్హేరి భజభేద్స ఉదయగిరి భాగ మొదలగు తావులందలి గుహలును, మాణిక్యాల శారనాథము సంచి అమరావతి మున్నగు స్థలములఁ గల స్తూపములును దీనికి నిదర్శనములు. పాలీగ్రంథములు మాచినయెడల, లెక్కలేనన్ని బౌద్ధపుణ్యతీర్థములు పావనక్షేత్రములు దేశము నలుమూలలనిట్లు సులభముగ గ్రహింపఁగలము. వానిని దర్శించుటను మతధర్మముగ పాటించు ప్రజలకు దేశాభిమానమును వేఱుగ బోధింపవలయునా?

[illegible] భారతీయ [illegible] లు [illegible] దేశ [illegible] స్వాతంత్ర్య [illegible] దా [illegible] [illegible] శాస్త్ర [illegible] [illegible] [illegible] [illegible] లను. [illegible] శాస్త్ర [illegible] సూత్ర [illegible] [illegible] మొదలగు [illegible] గ్రంథములును, [illegible] [illegible] సింధు [illegible] దేశము నుండి [illegible] ములును, తూర్పు దేశము లగు వంగ [illegible] [illegible] కళింగ దేశములనుండి వస్త్రములును, [illegible] దక్షిణ భాగము కలన [illegible] సౌందర్య [illegible] మహేంద్ర ప్రముఖపర్వతముల [illegible] ముత్యములును; పెక్కు [illegible] నుండి [illegible] సుగంధ ద్రవ్యములను [illegible] [illegible] శాస్త్ర [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సామ్రాజ్య మును స్థాపించ [illegible] [illegible] [illegible] [illegible] పెక్కు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సామ్రాజ్య [illegible] ప్రముఖ [illegible] [illegible] [illegible] ముల [illegible] [illegible] [illegible] ఐతరేయబ్రాహ్మణము తైత్తిరీయారణ్యకము శతపథబ్రాహ్మణము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] బ్రాహ్మణము మున్నగు గ్రంథము [illegible] లెక్కలేనన్ని వాక్యములును, ప్రజలయందలి దేశాభిమానము [illegible] [illegible] సంకుచితమై పోకుండ—సాధ్యమైనంత సమగ్రవ్యాప్తి గాంచుటకు [illegible] [illegible] వచ్చినవి.

[illegible] యిట్టి సంకల్పములతోఁ గాక, యథార్థరాజ్యవ్యాప్తిని చేయుచుండిరో తెలుపుటకొకక్క దృష్టాంతము మాత్రము మాతము ఐతరేయబ్రాహ్మణము (VIII. 4, 1) నని ట్లున్నది: "పరమోన్నతదశ నందిన చక్రవర్తిత్వమునకు దిశాంతము వ్యాపించిన రాజ్య ముండవలయును. అది యేయడ్డును లేక సర్వత్ర వ్యాపించిన రాష్ట్రముగ నుండవలెను. సముద్రపర్యంతము దేశమంతయు ఒక్క రాజ్యమై ఒక్క పరిపాలనవిధానమున వఱ్ఱువలయును." ఇట్టి రాజ్యసామ్రాజ్యపరిపాలనను ప్రత్యేకముగా సాధించిన రాజుల పేరు

[illegible] గానమగుచు.

[illegible] బోధ [illegible] నాధ [illegible] మహోత్కృష్టింపఁ [illegible] యను లేని [illegible] నెడ [illegible] భూగోళశాస్త్రి [illegible] ధర్మ ప్రచారకుల [illegible] రాజ్య [illegible] దేశ [illegible] వ్యాపించియున్న [illegible] మూర్తిని [illegible] దర్శింపఁ [illegible]లము. [illegible] ప్రపంచమే [illegible] హైందవపదోధనా [illegible] లుండఁబోవు. [illegible] ప్రకర్షము [illegible] [illegible] ఆత్మార్పణ [illegible] ద్వేషమును [illegible] నిగిడ [illegible] ప్రచారము [illegible] [illegible] తొలఁగి, [illegible] సాధన చేయు [illegible] స్వదేశమాతృ [illegible] [illegible]! [illegible] దీ [illegible], మాత్కృ[illegible] [illegible] దీ [illegible]; [illegible] [illegible] దీ [illegible], [illegible] [illegible] దీ [illegible], [illegible] తేదే [illegible]

ధ్యానించిన సర్వైశ్వర్యయాకారముల ననంతరూపములు దాల్చి ఈ భారతమాత ప్రత్యక్షము కాఁగలదు. ప్రతిభారతీయుఁడును ఈ దేవియొక్క ప్రతిబింబమే. ఈ దేవి యునికిని దెల్పుటకు ప్రహ్లాదుని వాక్కులను కొలఁది మార్పులతో స్మరింతుముగాక!

"కల దంభోనిధిలోన గాలిఁ గల దాకాశంబునం గుంభినిం
గల దగ్నిన్ దిశలం బగళ్ల నిశలన్ ఖద్యోతచంద్రాత్మలం
గల దోంకారమునం ద్రిమూర్తులఁ ద్రిలింగవ్యక్తులం దంతటం
గల దీ భారతమాత వెదకంగా నేల నీయాయెడన్?"

కావున, ఓ భారతసూనులారా! ఈ మన దేశమాత తన గర్భమునఁ దాల్చిన ప్రతిబ్రాహ్మణుఁడును మన సోదరుఁడే, ప్రతి వైశ్యుఁడును మన యనుజుఁడే, ప్రతి క్షత్రియుఁడును మన భ్రాతృసత్తముఁడే, ప్రతిశూద్రుఁడును మన సహజన్ముఁడే, ప్రతి విస్నజాతుఁడను మన లమ్ముఁడే, ప్రతిముసల్మానును మన యనుజన్ముఁడే, ప్రతి క్రైస్తవుఁడును మన భ్రాతయే, ప్రతి యైరోపీయుఁడును మన యన్నించు నన్నయే— అని యుచ్చైస్స్వనమున గానము చేయుఁడు. అందఱును జేరి జాతిద్వేష మతద్వేష వర్ణద్వేష శాఖాద్వేషములను బొఱఁద్రోల ఈ దేశమాతను ఈ పావనమూర్తిని ఈ భారతిని త్రింశత్కోటికలకంఠనినాదముతోఁ గీర్తింపుఁడు.

"తనుహృద్భాషల సఖ్యమున్ శ్రవణమున్ దాసత్వమున్ వందనార్చనముల్ సేవయు నాత్మలో నెఱుకయున్ సంకీర్తనల్ చింతనం
బను నీ తొమ్మిది భక్తిమార్గముల సర్వాత్మన్ హరిన్ నమ్మి స
జ్జనులై యుండుట భద్రమంచుఁ దలఁతున్ స్వాతంత్ర్యవాంఛాపరుల్"

అని ఘోషించు దేశభక్తాగ్రగణ్యులగు అభినవ ప్రహ్లాదుల బోధల నాలకించి, భారతమాతృదర్శనముం జేసి, ఆ పావనమూర్తి పూజలకుం గడంగుఁడు.

ఆంధ్రమాతృవిలాపము

ఉదయగుంట శివరామయ్య గారు

ఆంధ్రరాష్ట్రంబు మున్నాలు గవస్థలం దుంచుఁ
గలఁచుచున్నా రీ సదస్యులెల్ల;
ఆంధ్రవిశ్వవిద్యాలయంబును బెట్టఁ
దలఁచుచున్నా రీ సదస్యులెల్ల,
స్థాపింప నాంగ్లవృత్తాంతపత్రిక నొండు
దలఁచుచున్నా రీ సదస్యులెల్ల;
సంస్కృతగోష్ఠి [illegible] సభ్యగ వారింపఁ
దలఁచుచున్నా రీ సదస్యులెల్ల—
అనుదినం దీ కార్యములు సేసి యామిలియుతను
[illegible] వారిని [illegible]
[illegible]ములు సేయఁగా నొల్ల రాంధ్రు లకట!
నదరు సభ గూడఁ జదువుదు రాంగ్లము.　　౧

సీ. దేశభాషలఁ బట్టి దేశంబు విడఁ జించు
టతిముఖ్యమని పల్కు నట్టివారు
దేశభాషలలోన దేశపాలన సేయు
టతిముఖ్యమని పల్కు నట్టివారు
దేశీయులకు విద్య దేశభాషలఁ జెప్పు
టతిముఖ్యమని పల్కు నట్టివారు
దేశీయసభలలో దేశభాషల వాడు
టతిముఖ్యమని పల్కు నట్టివారు
నైన యాంధ్రులే సిగ్గఱి యాంధ్రసభల
మాతృభాషాభిమానంబు మఱచి చెసి
యన్యభాషలయం దుపన్యాసములను
నిచ్చుచుండంగ నితరుల నెన్న నేల?

సీ. నాటకీయములందు రాజత్ప్రతిభ లేచు
వంగదేశీయులు వఱలుచుండ,
అఖిలపారిశ్రామికాసక్తచిత్తులై
పారశీకులు పెంపు వడయుచుండ,
కార్యనిర్వాహణదక్షతఁ జెలంగ మరాటు
లభివృద్ధి గాంచి పెల్లలరుచుండ,
విద్యావినయశీలురై యుద్యోగవంతులై
యఱవ లభ్యున్నతి నందుచుండ,
అట్టి దొక్కటియును లేక యాంధ్రు లొక్క
సభలు జరపుటతోడనే సంతసించి
తమ పనులు దీఱె నని మదిఁ దలఁతు రక్కట
వారి దుస్థితి నెన్నంగ వశమె నాకు?

ప్రస్తుత విద్యాపద్ధతి

వల్లూరి వెంకటరామారావు గారు, బి. ఏ., బి. ఎల్.

దేశాభివృద్ధికి ముఖ్యసాధనము విద్యయే. ఇప్పుడు హిందూదేశమున విద్యావ్యాప్తికొఱకు ప్రజలును ప్రభుత్వమువారును కూడ కుతూహలముతో పనిచేయుచున్నారు. కీర్తిశేషులయిన గోకలే మహానుభావుఁడు సామ్రాజ్యశాసనసభలో ప్రవేశపెట్టిన నిర్బంధవిద్యాశాసనము అప్పటికి త్రోసివేయఁబడినను, ఆయన నాటిన విద్యాబీజములు మొలకలెత్తి దేశమంతటను విజృంభించుచున్నవి. జార్జి చక్రవర్తి పట్టాభిషేక మహోత్సవసమయమున నొసంగిన విరాళమును హార్డింజి ప్రభువు ప్రతిసంవత్సరము విద్యకగుచున్న ఖర్చును వృద్ధిచేయించుటయు, ఇప్పటి మన రాజప్రతినిధి విద్యావిషయమున విశేషాతురతను వెలిపుచ్చుచు నిచ్చిన గంభీరోపన్యాసములును, వారణాసి పాటలీపుత్ర నగరములలో స్థాపింపఁబడుచున్న నూతన విశ్వవిద్యాలయములును, మన విద్యాభివృద్ధిని సూచించుచున్నవి. కాని, ప్రస్తుతవిద్యాపద్ధతిలో పెక్కు లోపములు గలవు. అవి సవరణ కావలసియున్నవి.

15 సంవత్సరముల పూర్వముకంటె ఇప్పుడు బాలుర విద్యకయ్యెడు ఖర్చు విశేషముగా పెరిగినది. స్కూలు జీతములు కొన్ని తరగతులకు రెండు రెట్లును, కొన్ని తరగతులకు మూఁడు రెట్లును వృద్ధి చేయఁబడినవి. ఈ దినములలో భాగ్యవంతులకే విద్యావలంబనము సుసాధ్యము కాని, బీదవాండ్రకు బహుకష్టముగాఁ గాన్పించుచున్నది. ఉన్నతవిద్య ధనవంతులకే కాని బీదలకు నుద్దేశింపఁబడలేదన్నట్లు కనఁబడుచున్నది. ఒక బాలుఁడు బి. ఏ. పరీక్షయందు కృతార్థుఁడగుసరికి, అనఁగా విద్య ప్రారంభించినది మొదలు 15 సంవత్సరములకు కావలసిన ఖర్చు 1,316 రూపాయ లగునని గాక్ లా యను నొక హూణదేశస్థుఁడు లెక్కకట్టెను. ఈ మొత్తము చాల తక్కువ యనియు, ఈ మొత్తముతో నింగ్లాండు దేశమున బి. ఏ. పరీక్షవఱకు చదువుకొనుటకు సాధ్యమే కాదనియు, ఇక్కడ విద్య నేర్పుక యగుటకల్ల బి. ఏ. లు సయితము తపాల బంట్రోతులుగను రైల్వే పోర్టరులుగను నుండి గడుపుకొనుచున్నారని సూచించుచున్నా రనియు లా గారు వాదించియున్నారు. కాని, ఇంగ్లాండు దేశముయొక్కయు హిందూదేశముయొక్కయు పరిస్థితులలో విశేషవ్యత్యాసము కలదను విషయమును లా గారు మఱచియుండవచ్చును. బి. ఏ. లు తపాల బంట్రోతులుగను రైల్వే పోర్టరులుగను నుండుటను గుఱించి లా గారు పొరపడినారని వేఱె చెప్ప నక్కఱలేదు. గాక్ లా గారు లెక్కవేసిన 1,316 రూపాయల మొత్తమునకు తబ్సీలు క్రింద తెలియఁజేయఁబడినది.

		రు.
11 సంవత్సరములకు స్కూలు జీతములు	...	380
స్కూలు పుస్తకములు	...	70
4 సంవత్సరములకు కాలేజి జీతములు	...	384
కాలేజి పుస్తకములు	...	100
రైలు వగైరా ఖర్చులు	...	[illegible]
పరీక్షాదుల ఖర్చులు	...	72
మొత్తము		1316

ఈ మొత్తములో బాలు రన్నవస్త్రములకు పెట్టు ఖర్చులను చేర్చలేదు. అనవసరపు ఖర్చులను అట్టిపెట్టి లెక్కించలేదు. బాలుఁడు ఎఫ్. ఏ., బి. ఏ. తరగతులలో చదువుచుండు నాలుగు సంవత్సరములలోను అంతయు 800 రూపాయలు ఖర్చగుననియు 120 రూపాయలు పుస్తకములకు ఖర్చగుననియు సాధారణముగా నీ మొత్తములకంటె నెక్కువ ఖర్చు అగుచున్నది.

ఈ మొత్తముల బాలుర విద్యాభ్యాసమునకై యగు వ్యయము చూపించినను, నెలకు 100 రూపాయల ఆదాయముగల గృహస్థుఁడు తనబాలునికి పూర్తిగ విద్య నేర్పుటకు శక్తి చాలదు. బాలుర విద్యనిమిత్తము అనేకులు అప్పులపాలగుచున్నారు. ఇప్పటికే చాలమంది విద్యార్థులు ఎఫ్. ఏ., బి. ఏ. లకు చదువుచున్నారు. కాని, విద్య యొక్క వ్యయము తగ్గింపవలెనని గవర్నమెంటువారికి ప్రజలు ప్రయత్నములు జరుపుచున్నవారము, 1912వ సంవత్సరమున గాక్ లా గారు చెప్పియున్నారు. ఉన్నతవిద్య జనసామాన్యమునకు లభించవలెనని యిచ్చగల మహానుభావులు కొరుచున్నారు. స్కూలు కాలేజి జీతములు సాధ్యమైనంతవఱకు తగ్గించి చాలమంది బాలుర కున్నతవిద్యాభ్యాసము చేయుటకు అవకాశము కలిగించుట ప్రజాశ్రేయస్కరము.

ప్రస్తుతవిద్యాపద్ధతుల ప్రకారము ఒక బాలుఁడు బి. ఏ. పరీక్షయం దుత్తీర్ణుఁడగుసరికి 15 సంవత్సరములు పట్టుచున్నది. బాలుఁడు ప్రతిపరీక్షయందును తప్పక కృతార్థుఁడయ్యెనని బి. ఏ. అగునప్పటికి 20 సంవత్సరముల వయస్సు గలవాఁ డగుచున్నాఁడు. అటుపిమ్మట వైద్యము చదువుకొన్నను ఇంజనీరింగు కాలేజిలో ప్రవేశించినను మరి యైదారు సంవత్సరములకుఁ గాని చదువు పూర్తి కాదు. అప్పటికి బాలుని వయస్సు 25 సంవత్సరముల యీడు వచ్చును. మన హిందూదేశములో మనుష్యుని జీవితకాలము సగటున 45 సంవత్సరములు మాత్రమే. విద్యాలయములలో చదువు పూర్తిచేసికొని గృహస్థాశ్రమము ప్రవేశించుసరికి బాలునకు సగము జీవితకాలము గడచుచున్నది. 30 సంవత్సరముల క్రిందట 12 సంవత్సరముల వయస్సు గల బాలుఁడు మెట్రికుల్యేషను పరీక్షయందు కృతార్థుఁ డగుట కవకాశముండెను. ఆ పద్ధతి ప్రకారము చదువుకొని పరీక్షలు పూర్తిచేసినవా రిప్పటికిని కొందఱు జీవించియే యున్నారు. వారికంటె ఈ నవీనపద్ధతుల ప్రకారము విద్య నేర్చినవా రెక్కువ బుద్ధిమంతు లగుచున్నారని చెప్పుటకు వీలు లేదు. ఇంగ్లాండు దేశములో 21, 22 సంవత్సరముల వయస్సు వచ్చెడి సరికి బాలుఁడు [illegible]

క్రొత్తగా [illegible] నెలకు 500 [illegible] లు [illegible] గ్రంథములు [illegible] చున్నారట. [illegible] కష్టపడి [illegible] ఇంగ్లాండు దేశమునకు వెళ్లి [illegible] సంపాదించిన [illegible] కాలము [illegible] ముండెను. అక్కడ [illegible] గాని [illegible] గాని [illegible] లున్నయెడల అక్కడ [illegible] నెంత కాలము ముండెడిది. ఇప్పటి నియమముల ప్రకారము [illegible] 15 సంవత్సరముల [illegible] యెడల [illegible] మెట్రిక్యులేషను పరీక్షకు వెళ్లుటకే [illegible]. [illegible] నీతిమార్గమును [illegible] గురించి పాఠశాలలలో [illegible] కాలమును వృద్ధి చేసిన [illegible] ప్రయోజన మొందెను.

[illegible] బాలుర పరీక్షలకు [illegible] గ్రంథములు [illegible] గా నున్నవి. [illegible] కఠినముగా నున్నవి. అప్పటి పరీక్షలు [illegible] విద్యార్థులు [illegible] కష్టపడు [illegible] చున్నారు. పరీక్షలకు [illegible] గ్రంథములు [illegible] చున్నారు. [illegible] దృష్టి [illegible] గ్రంథబాహుళ్యము [illegible] జ్ఞానాభివృద్ధి [illegible] కలుగుచున్నది. [illegible] పుస్తకములు గాక, [illegible] గ్రంథములు [illegible] సంపాదించుటకు [illegible] గ్రంథములు [illegible] మిక్కిలి తెలివి గల [illegible]. కాని, సామాన్య [illegible] బాలుర సంగతియేమి యని చెప్పఁబడదు.

[illegible] ముగా [illegible] బాలురు చదువవలసిన గ్రంథములు విశేషముగా నుండుటచేతను బాల్యావస్థలోనే వీరు బలహీనులగుటకు కారణ మగుచున్నది. అన్యగ్రామములకు వెళ్లి భోజనాది సదుపాయములు లేక పోవుటవల్ల కూడ బాలురు కృశించి పోవుచున్నారు. ఇప్పుడిప్పుడు పాఠశాలలకు సంబంధముగ భోజనగృహములు (హాస్టలులు) అక్కడక్కడ కట్టుచున్నారు గాని, [illegible] విద్యార్థులు భోజనము [illegible] బసల [illegible] లోను మిగుల కష్టపడుచున్నారు. విద్యకై కష్టపడి [illegible] పూర్తిచేసికొని [illegible] వ్యవహారములలో ప్రవేశించు సరికి చాలమంది బాలురు బలహీనులయి రోగపీడితులయి యేపని గాని పట్టుదలతో చేయుటకు శక్తి లేక యున్నారు. [illegible] శాలలలో బాలుర ఆరోగ్యస్థితిని బాగు పఱచుటకు సరియైన ప్రయత్నములు జరుగుచుండుట లేదు. బాలుర [illegible] దేహారోగ్యమును సరిగా నుంచుకొని బలమును వృద్ధి చేసికొనుటకు తగు వ్యాయామము లేదు. వారమున కొక దినము మాత్రము వ్యాయామము నేర్పఱచినయెడల, దానివలన ప్రయోజన మేమియు నుండఁబోదు. ప్రతిదినమును విడవక ప్రతిబాలుఁడు దేహారోగ్యమున కుపయుక్తమయిన వ్యాయామము చేయునట్లు ఉపాధ్యాయులు ఏర్పాటు చేయవలెను.

ఇప్పటి పాఠశాలలలో బాలురకు నేర్పఁబడుచున్న విషయములు పాఠశాల విడిచిన తరువాత వారి కెంత మాత్రము నుపయోగకరములు గాఁబాలవు. బాల్యావస్థలోనే ప్రతిబాలుఁడును మతాభిమానమును దేశాభిమానమును కలవాఁడయి ధర్మమార్గానువర్తి కావలెను. చిన్న వయసులో సుగుణము లలవడనియెడల, వయసు ముదిరిన తరువాత సుగుణసంపద కలుగుట యరుదు. క్రింది తరగతులలో నిప్పుడు బాలురకు ధర్మము గాని మతము గాని దేశాభిమానము గాని బోధింపఁబడుట లేదు. ప్రస్తుతము బాలురు నేర్చుకొను విషయములవలన వారు నీతిమార్గానువర్తులగుటకుఁ గాని దైవభక్తాగ్రేసరు లగుటకుఁ గాని దేశాభిమాను లగుటకుఁ గాని యెంత మాత్రమును అవకాశము లేదు. మన హిందూదేశములో నీ సుగుణములు కలవా రనేకులు గలరు గాని, వా రట్లగుటకు కారణాంతరములు గలవు. జర్మనీ మొదలగు కొన్ని పెద్ద దేశములందు క్రింది తరగతులలో బాలురకు ముఖ్యముగా ధర్మ మత దేశచారిత్ర సంబంధము లగు విషయములనే నేర్పుచున్నారు. ఆ ప్రకారముగానే యీ దేశములో కూడ విద్యాపద్ధతి మాఱవలెను, బాలుర పఠనమున కేర్పఱచు గ్రంథములు మన ధర్మశాస్త్రములందును మన పూర్వచరిత్రలందును బాలుర కభిమానమును కలుగఁజేయునవిగా నుండవలెను.

నాటకరచనయందు షేక్స్పియరు రెండు విషయములలో నెక్కుడు శ్రద్ధ వహించును. నాటకమున కంతకును ఇతివృత్తమును పాత్రపోషణమును ముఖ్యమైనవి. ఈ రెండు భాగములందును అద్భుత మైన శక్తి గలదు. కావుననే, అతని రూపకములు రసభరితము లగు టయు, ఈ కవి నాటకకర్తల కందఱకును చక్రవర్తి యని పేరు సంపాదించుటయు సమకూడినవి. ఈ రెండును గాక, మఱియొక [illegible] యితనియందు లేకపోలేదు. కాళిదాసాదిమహాకవుల [illegible] [illegible] కవితాచమత్కృతి యను మహామంత్రశక్తి ఇతని యం[illegible] [illegible] యున్నది గాని, అది కావ్యరచనకు [illegible] గాన ప్రస్తుతము [illegible] [illegible] [illegible]. ఈ నాటకములందు [illegible] [illegible] [illegible] చెప్పఁజాలము. కథ ప్రఖ్యాతి మైనను గా[illegible] [illegible] [illegible] గా చేయుటచే ఈ నాటకములు షేక్స్పి యరుచే [illegible] కల్పింపఁబడిన వనియే [illegible]. కథాసందర్భమును చూచి పాత్రముల [illegible]. క్రమముగా కథ పరిపక్వ మగుటయు, దాని ననుసరించి పాత్రముల స్వభావములు మాఱుటయు చూచెదము. మొట్టమొదటి నుండియు కథాభాగమునకును పాత్రపోషణ మునకును పరస్పరసంబంధము [illegible]. చిత్రాంగికి సారంగధరుని యందు ప్రేమ యున్న [illegible]. రాజనరేంద్రుఁడు వేటకు పోవుటచేతనే కదా ఆమె [illegible] వికల మగుటయు మదన [illegible] నోర్వఁజాలకపోవుటయు ఘోరపాపమునకు సాహసించు టయు సంభవించినవి. ఇట్టిదేమియు గాక, కథాభాగము వేఱు గాను పాత్రపోషణము వేఱుగాను [illegible], తీర్థమునకు తీర్థము ప్రసాదమునకు ప్రసాద [illegible] [illegible]. పాత్రపోషణ మనఁగా నెట్టిదో మన గ్రంథకర్తలకు చాలమందికి దుర్జ్ఞేయము; వట్టివర్ణన [illegible] వారి యభిప్రాయము. ప్రబంధములు [illegible] ప్రాచీనకవులు రాజులయం దే సుగుణములు వర్ణించిరో అవియే ప్రతికథానాయకునియందును [illegible] [illegible]. మొదటినుండి తుదవఱకు ఒకని గుణములే కవి వర్ణించినచో అందు రస ముండదు. వ్యంజనయే కావ్య మునకు [illegible]. ఒక పాత్రము చేయు కార్యములను బట్టియు, [illegible] స్థలములందును ఆ పురుషుఁడు కాని స్త్రీ కాని [illegible] పలుకులను బట్టియు [illegible] పురుషుని గాని స్త్రీని గాని గూర్చి [illegible] కవ[illegible] ముం[illegible]. అంతే కాక, ప్రతి కథా నాయకుఁడును [illegible] యని [illegible] [illegible] [illegible]

వ్యక్తివాదము

ఆర్థికజీవితమునందు వ్యక్తియే ప్రధాన మని చెప్పునది వ్యక్తివాదము. సాంఘికదుస్థితికి వ్యక్తి వాగమే కారణ మని యూహింపఁదగి యున్నది. వీరిచే వక్కాణింపఁబడిన ప్రస్తుత కాలపు సాంఘికస్థితిలోని లోపములను మన మాలోచింతము. దారిద్ర్య మెల్లెడలను దేశము నావరించియున్న దనియు, మనుష్యజీవితమునం దుండెడి మంచి నెల్లను నశింపఁజేయఁ జాలినంత చెడుగు సాధనములు బీదవారియం దున్న వనియు, అనారోగ్యకరము లగు నావాసము లెల్లెడలను వృద్ధి యగుచున్న వనియు, ప్రతి యార్థికశాస్త్రజ్ఞునకును, ఆర్థికశాస్త్రజ్ఞున కన నేల, వివేచన గల ప్రతి మనుజునకును తోఁచక తప్పదు. ఇప్పటి కాలపు పనివారిది నిక్కముగా దుర్దశయే. ఎచ్చట చూచినను వీరి స్థితి యవమానకర మైనదిగను దుర్నీతికర మైనదిగను నున్నది. వీ రందఱు నితరుల యధీనమునం దున్నవార లే కాని, వారికి స్వాతంత్ర్య మెంత మాత్రమును లేదు. వీరిని జనులు హేయముగ చూచుటయే కాని గౌరవార్హులుగ నెంచుట లేదు. ఇతరులు వీరి నెక్కడ చూచినను నీచులుగ చూచి యవమానపఱచుచుండుటయే కాని వీరును మానవజన్మ మెత్తుటచే మనతో సమానులే యని యెంచుట లేదు. వీరి బాగునకై యూరక మాటలను చెప్పుటయే కాని యెట్టి ప్రయత్నములను చేయుట లేదు. వారి వార్ధక్యమునకు వీలుపడునట్లు కూడఁబెట్టుకొనుటకైనను తగిన కూలి నైన నిచ్చుట లేదు. వారు బల ముడుగునంత నే తినుటకు తిండియు త్రాగుటకు నీరును లేక మలమల మాడి చావవలసినవారై యున్నారు. వారికి కూలి నెక్కువగా నిచ్చినను వారు ప్రస్తుతపు స్థితిని బట్టి కూడఁబెట్టుకొనునంత దూరాలోచన గలవారుగా కూడ లేరు. వీరి కిచ్చిన కూలి యథమపక్షము సద్వినియోగపఱుపఁబడుట యైనను లేదు. వీరు తమ డబ్బును కల్లు త్రాగుట మొదలగు దుర్వ్యసనములకు వినియోగపఱచుచున్నారే కాని, ఉచిత మైన వ్యయములు చేసికొనుట లేదు. కూలివారల స్థితి యట్లుండనిండు.

ద్రవ్యవంతు లన్ననో, పని చేయక సోమరితనమును వృద్ధిచేసికొనుచు, నీతి ననుసరించిన పథములు త్రొక్కక మిన్నును మన్నను గానక మదాంధులై స్వలాభమును పరుల లాభమును గూడ నాలోచింపక గర్వమున విఱ్ఱవీగుచున్నారు. ద్రవ్యవంతులకును బీదలకును నడుమ నింకొక తరగతి గలదు. వీ రెంతవఱకు తమ లాభము నాలోచించుచున్నారో కాని ఇతరుల లాభము నాలోచించువారు కారు. ఇతరు లెట్టి పాట్లు పడుచున్నను, యెట్టి యవస్థలకు లోనైయున్నను, యెట్టి స్థితిగతులకు పాలైయున్నను వీరు సంబంధము కలుగఁజేసికొనరు. తమ సామీప్యమున తమ సమక్షమున నెట్టి దుర్నీతికరము లైన సంగతులు గాని ఘోరకృత్యములు గాని జరుగుచున్నను, వీ రా వైపున కైనను తిరిగి చూడరు. వీ రెల్లప్పుడు తృప్తి చెందకున్నను సౌఖ్యములై యున్నట్లు కన్పించుటకు యత్నించుచు, ఇతరుల కనేకులకు హానికరమే యైనను తమ స్వలాభమునే యాలోచించి పొట్ట వేదాంతమును బోధించుచున్నారు. నిక్కముగా బీదవారికి సహిత మొక గ్రుడ్డి గవ్వ నైనను నీయరు. ఇట్లు ఈ మూఁడు తరగతులయం దుండు లోపములను చెప్పినంత మాత్రముననే ఆయా జాతుల యందు నీతిపరు లగునట్టియు దయార్ద్రహృదయు లగునట్టియు గుణవంతు లైనట్టియు మహనీయులు లే రని యర్థము కాదు. సామాన్యముగా నట్టివారి సంఖ్య యత్యల్పము. అరు దనియే చెప్పవచ్చును.

స్వలాభమును కోరినంతనే వీరు ధర్మప్రవర్తన ననుసరించుట లే దని యర్థము కాదు. ఎంత స్వలాభమును కోరు మనుజుఁ డైనను, కొన్ని విషయములలో మాత్ర మితరులతోఁ గలసి పనిచేయక తప్పదు. ప్రతి మనుజుఁడును తన పొట్టకై తాను పాటుపడవలయును. అట్లు పాటుపడునపు డితరులతో కలసి పనిచేయవలె నని వీరు చెప్పుచున్నారు.


ఈ పై చెప్పిన సామాజికావస్థనే సమష్టివాదులు వ్యక్తివాద మనుచున్నారు. ఇట్టి సాంఘికవిధానము మనుష్యస్వాతంత్ర్యము ననుసరించిన ఫలితము కా దనియు కాలానుగుణ్యములు గాని కొన్ని పూర్వుల యాచారముల ననుసరించుటచేఁ గల్గిన దనియు ఈ సమష్టివాదులు నమ్ముచున్నారు. ఇందలి లోపము లన్నిటికిని జనులకు వర్తకమునం దున్న పరస్పర స్పర్థయు నిజసంపదయు కారణము లని వీ రూహించి యున్నారు. నిజసంపద యనఁగ వారివారి సొత్తులయందు వారివారికిఁ గల హక్కు. ఇది ప్రస్తుతకాలమునందు

నిరాఘాటముగ నున్నది. ఈ లోపముల నన్నిటిని నివారించుటకును ప్రస్తుతసామాజిక సంపద్విభాగమును బాగుపఱచుటకును జనుల కెక్కువ సౌఖ్యము నిచ్చుటకును శ్రమతో పాటు సంపద నుత్పాదించుట కవశ్యమగు భూమియు మూలధనమును కూడ సమాజమునం దున్న జను లందఱకు నుపయోగకర మగునట్లు ప్రజల యధీనమునం దుంచుట వీరి యుద్దేశము. ప్రభుత్వ మంతయు ప్రజల హస్తగతమై యుండవలయు నని ఈ వాదము బహిరంగముగా చాటుచున్నది, నిర్వచనార్హత్వ సంపాదనమునకు ఆస్తి యవశ్య మని చెప్పెడి ప్రస్తుత పద్ధతులను ప్రతిపక్షము చేయుచున్నది. ఈ యెన్నికలయందు కల్పనాశక్త్యుత్పాదితంబులై నట్టియు లోకానుభవమునం దెన్నడును ఎచటను పనికివచ్చినట్లు పరిగణింపఁబడనట్టియు [illegible] తంత్ర్యపు హక్కు [illegible] ముఖ్యనము [illegible] ములచే నడుపఁబడునట్టి [illegible]

[illegible] మునను నివసించెడి జనుల లోకానుభవమే యెన్నికలయందు వారివారి కర్హత్వ మియ్యఁగల దని కూడ ఈ వాదులు ప్రకటించుచున్నారు. కావున, ఈ వాదుల ప్రభుత్వము క్రింద విశాలతమమైన రాజకీయ స్వాతంత్ర్యము జనుల కబ్బఁగలదు. ఈ విధముగా ప్రతి వ్యక్తితోఁ గలసి సంఘమునం దుండెడి శ్రమయొక్కయు కూలియొక్కయు అవస్థలను గూర్చియు సాంఘికధర్మములను గూర్చియు అంటియుండెడి జనులస్థితిని గూర్చియు ఆలోచించెడి ప్రభుత్వమునకు పురుషానుభవసాహాయ్యము లెంత యవశ్యములో స్త్రీల యనుభవమును సాహాయ్యమును నంత యవశ్యము లే యని ఈవాదుల యుద్దేశము. సమష్టివాదము ప్రబలమైన కొలఁది దేశమునం దుండెడి శక్తిసామర్థ్యములు వృద్ధి నొందఁగల వనియు అట్టివాని నుపయోగించుటకు తగు నవకాశములు మెండుగా నుండు ననియు అట్టి యుపయోగమువలనఁ గల్గెడి లాభము లనేకము లనియు అవి జనులకు హృదయరంజకముగా మెప్పు గల్గింపఁగల వనియు ఈ వాదు లభిప్రాయపడుచున్నారు. అప్పుడే వస్తూత్పాదనాసామగ్రి చక్కఁబడఁగలదు. అప్పుడే వస్తూత్పత్తి తేలిక యగును, దేశాభ్యుదయము హెచ్చఁగలదు. అప్పుడే శక్తిసామర్థ్యము లుపయోగకరములైన పనులయందు వినియోగింపఁబడఁగలవు. పని చేయలేనివారి సంఖ్య తప్పక తగ్గఁగలదు. ఇదంతయు దేశాభివృద్ధి కప్పుడే సాహాయ్యము కాఁగలదు.

ప్రజాప్రభుత్వ మవశ్య మని చెప్పినంతనే దూరదృష్టి లేనట్టియు గుణగ్రహణత్వమునందు కొంత లోపము కలిగినట్టియు ప్రతికక్షులు కొందఱీ వాదమును అరాజకుల వాదమును నొకటిగనే గ్రహించి దీనిని తూలనాడుచున్నారు. అట్టి యూహ కేవలము దురూహ యని నేను తలంచుచున్నాఁడను. రాజ్యము సంఘమునకు బాధాకర మనెడి స్పెన్సరు మొదలగు తత్త్వజ్ఞులచే ననువాదింపఁబడిన వ్యక్తివాదమునకును అరాజకుల వాదమునకును కొంతవఱకు సంబంధము కలదు; కాని ఈ సమష్టి వాదమునకును అరాజకుల వాదమునకును ఎంత [illegible]మును సంబంధము లేదు. అరాజకులకు రాజ్య [illegible]శ్యకము. అట్టి రాజ్యాంగ మవశ్యమైనను అందలి సభికు లందఱును సంఘోపయుక్తమైన ధర్మమార్గము నవలంబించెడి నీతిజ్ఞులుగా నుండవలయును. అది గాక, అరాజకవాదతత్త్వమునకు మనుజుని నిసర్గసుస్వభావ మవశ్యము. సమష్టి వాదమునకో, జనులలో నొకరితో నొకరు కలసి మెలసి యుండవలె ననెడి సంఘీభావ మవశ్యము. ఇట్టి సంఘీభావమును పునాదిగా నుంచుకొని గట్టిముగా కట్టఁబడినది సమష్టివాదప్రాసాదము. ఇంతే కాక, ప్రపంచమునం దెల్లెడలను, ఈ రెండు వాదములును వేఱువేఱుగా నెన్నఁబడుచున్నవి; ఒక వాద మింకొక వాదముయొక్క యభివృద్ధి కడ్డు కలిగించుచున్నది. ఈ రెండు వాదముల కిన్ని భేదము లున్నను రెంటిని కలుపుట మిక్కిలి చిత్రముగా నున్నది. ప్రస్తుతపు సామాజికస్థితిని నిందించుచు మార్పులను నిరూపించెడి ప్రతికక్షుల వేర్వేఱు వాదముల నన్నిటిని ఒకే యనుమానదృష్టితో చూచుచు వానియందలి భేదాభేదములను విచక్షణ చేయకుండుటయే ఇట్టి కలగలుపునకు కారణముగా నూహింపవలసియున్నది.

ఇది యటుండ నిచ్చి, వీరి యభిప్రాయముల నాలోచింతము. సాంఘికలోపముల నన్నిటిని నివారించుటకును ప్రస్తుతపు సామాజికసంపదయొక్క విభాగమును బాగుపఱచుటకును జనుల కెక్కువ సౌఖ్యము నిచ్చుటకును శ్రమతో పాటు సంపద నుత్పాదించుట కవశ్యమగు భూమియు మూలధనమును సమాజమునం [illegible]



[illegible]


సంఖ్యా తప్పక అగ్గం
స్వదేశీ సాహాయ్యం




కార్సోప్రస్థమునందు ఇటలీసైన్యములు దుర్గమ కాంతారమునందు ఆస్ట్రియనులను దాకుట కుపక్రమించుట




రాత్రి వెన్నెలయందు జర్మను కందకములను నాక్రమించుకొనుటకై యాంగ్లసైన్యములు ప్రయత్నించుట




సముద్రతలమునందు జలాంతర్గామి ఇంధనమును (పెట్రోలు) పైకొనెడి విధము
నీటియందు దాచిన పెట్రోలును నింపుచున్నది



తేలే నావాశ్రయమునందు మరమ్మత్తు చేయబడుచున్న యుద్ధనౌక



పట్టణమందు నాశనము ... క్రైస్తవ దేవాలయము



... గుహయందు ...
... కొనిపోవుచున్న ... వారు



ఫ్రెంచి సైన్యమునకు పట్టుపడిన జర్మను యోధులు శరణాగతులగుట

లందఱకు నుపయోగకర మగునట్లు [illegible] మునం దుంచవలయు నని ఈ సమష్టివా[illegible] నుద్దేశించి యున్నారు. తక్కిన [illegible] మాత్రము వీరు భిన్నాభిప్రాయులై యున్నారు. [illegible] యధీనము క్రింద నుంచుట యను [illegible] నపుడు వీరి యభిప్రాయములు వేర్వేఱుగా [illegible]: (1) రాజ్యాంగమువారి యధీనము క్రింద [illegible] నని కొందఱును (2) ఆయా స్థలములయం [illegible] జనుల యధీనమునం దుండవలయు నని కొందఱును (3) ఎవరి యధీనమునం దున్నను నిజసంపద య[illegible] దని మరికొందఱును (4) అసమాన భావత్వమునకు సందియ్యకుండునట్లు కొన్ని వస్తువులయందు [illegible] యుండిన నుండవచ్చు నని పూరియన్ [illegible] కొందఱును అభిప్రాయపడుచున్నారు.

పిమ్మట మొత్తముగా నుత్పాదింపబడిన [illegible] యంతయు నెట్లు విభాగింపబడవలె ననెడి [illegible] నందును వీరు భిన్నాభిప్రాయులై యే యున్నారు. [illegible] తమ శక్తివలన నెంతకు పాత్రు [illegible] వారి భాగ మని సైమనును అతని శిష్యులును [illegible]. ఎవరి కెంత యవశ్యమో అంతంత [illegible] వలయు నని పూరియరును అతని శిష్యులును వచించిరి. లూయీ బ్లాంకును [illegible] శక్తిసా[illegible] ర్థ్యవివక్ష చేయకయే, అవసరా[illegible] చేయకయే అందఱకును సమానముగా [illegible] నని యుద్దేశపడిరి. ఈ [illegible] భిప్రాయములను [illegible] కా వని చూపవచ్చును. వీరి యభిప్రాయముల [illegible] దోషములు [illegible]గా [illegible].

రామచిలుక పుట్టు[illegible] కోడిపిల్ల బయలు వెడలుటకు [illegible] నెంత యవసరమో, [illegible] యభి[illegible] సరణలోనికి వచ్చుటకు [illegible] సర మని [illegible]చుచున్నది. ఇట్టి [illegible] మార్పు తేర్పఱుపబడక [illegible] కాని, [illegible] తమ జీవనములు గడపుకొనువారి [illegible] యనవ సర మగుటచేతను, శ్రమ యన్న [illegible] ధనికులు కష్టపడవలసివచ్చుటచేతను, వారి [illegible] నవలంబింపక పూర్వము దేశ [illegible] కాఁగలదు. ఈ ధనికులు శ్రమపడ లేకుండుటచేతను పని వారికి ధనసాహాయ్యము లేకుండుటచేతను ఉభయు

[illegible] కష్టపడి పనులు చేయు[illegible] మానిరి. అం [illegible] దొంగ [illegible] కష్టమే కాని [illegible] యూస్థి [illegible] గ్యాగము వారి యధీనమునకు కష్టము [illegible] [illegible] చేసిన కొన్ని [illegible] తప్పిం [illegible] విషయమును [illegible] యున్నది. [illegible] గాని తెలివి గాని [illegible] గాని, పుత్రులకు సంభ [illegible] విశ [illegible] వహించియుండ, [illegible] సమా[illegible]త్వమును [illegible] ఇట్టి వారి [illegible] యం [illegible] వారికుండు [illegible] కుండ [illegible] సమానత్వము గలుగుచున్నది. అసమానత్వమున [illegible] సమానత్వమును [illegible] [illegible] కాఁగలదు.

[illegible] నిజసంపద[illegible]ను పూర్తిగా తీసివేయ [illegible] మున్నారు. దూరదృష్టితో నా లోచించినచో, ఇయ్యది సాధ్యమా కోరఁదగినదా యని [illegible]. నిజసంపద యుండుటవల [illegible] శక్తి యుండుట. [illegible] నేను యధికారి నగుదు నని [illegible] నా [illegible] నేనేది [illegible]. అట్లు లేదేని, నేను [illegible] పంచిపెట్టవలసి వచ్చినచో, నాయం [illegible]. కాని, [illegible] సమాధానముగా [illegible] తమ మేలు మాత్రమే [illegible] పరోపకారార్థమై వీరు [illegible] వెనుదీయు రనియు అయ్యది మనుజ స్వభావ మనియు సమష్టివాదు లందురు. అట్లయ్యును, దేశమున కెంత యవసరమో యంత మాత్రమే జను

అసాధ్యమగును. మిక్కిలి నేర్పుగా, సామ్యముగ నుండు సత్త్వియు సునోహరమును లగునట్టియు వినోదికరముగా నుండు స్త్రీయు పవిత్రమైనదియు నగునట్టియు వస్తు స్థల మున్నాయందురు. అందువలన అనేక శాస్త్రములు కల్పింపబడి యున్నవి. కావున, సిద్ధపరుపబడిన కొనిసి చేయు యత్నించుట యొకమూల కిరిష్టమే కాని లాభమును కలుగఁజేయదని యనిరి. ఇట్లు కాక, ఫూరియరు చెప్పునట్లు క్రొత్తదియగు వస్త్రమును గొనుచు నుంచుచు వస్తురో, అసమానత్వము సంభవింపక మానదు. అప్పుడు ప్రయత్నము లన్నియు నిష్ఫలము లగును.

ఇక సోషలిస్టుల విభాగపు పద్ధతులను విచారింతము. "వారి వారి శక్తి సామర్థ్యములవలన వెనరెవరికెంత కు ప్రాప్తి లగునుకో వారి వారి కంతంత" యని సైమను గారి యభిప్రాయము. వారివారి ప్రసమాణముగు నొసఁగు సహాయసేవకులవలన తెలివి గలవారగు ఎక్కువ సంపదను తెలివి తక్కువవారగు తక్కువ సంపదను ప్రాప్తు లగుదురు. అందును అసమాన భావమున్నదియున్నది. అసమానత్వము తీసివేయ నెంచినవారీ వాదము లయత్నమా యేమిటి! కావున, ఈ విభాగ పద్ధతి బాగుండలేదు.

ఇట్లు కాక, ఫ్యూరియరు చెప్పిన ట్లవసరము ప్రకారముగా చేయుదమనిన నో, దేశమునందు వివిధ కోరికలున్న సంపద నెవరును యాచించుచున్న కొనవలసి వచ్చుచున్నది. ఇయ్యది కలుగుచుండ, అవసరములు వృద్ధిగాక యుండునా? ప్రతివారును మంచి యుండ సిద్ధపడ యత్నించుదురు. ప్రతివారును చక్కని విలువ గల బట్టలను కట్ట నిచ్ఛ గలవారు లగుదురు. మనుష్యుల వాంఛ నియమము లేనిది. ప్రాత వాంఛలు ఫలించుచుండ, క్రొత్త వాంఛ లుద్భవిల్లుచుండును. అట్టి వాంఛలు వృద్ధి నొందునే కాని దేశ మార్థికాభ్యుదయమును పొందఁజాలదు. అందువలన నీ పద్ధతి సాధ్యమగునా యని తలఁచవలసివచ్చినది.

ఈ పద్ధతి నవలంబించుటకై లూయీ బ్లాంకు చెప్పినట్లు సంఘమే సంపదను సమానముగా భాగించ మన్నచో ప్రజ్ఞావంతు లని బీదవా రని భేద మాత్రమే నుండదుగా, లోకమునందు గల జను లందఱును దరిద్రులై పోవలసియుండును. దేశమునందలి కొండల నన్నిటిని పగులఁగొట్టి లోయలు గల జలప్రదేశములను పల్లపు ప్రదేశములను తదితర ప్రదేశములతో పాటు సమానమైన స్థితి గలవిగా చేయఁ బ్రయత్నించుటయుం గొంత యనుభవమును తెలివిని వినియోగింపవలెనో ఇంతకును సంఘమే యనుభవమును తెలివిని వినియోగింప వలసియుండును. ఇయ్యది యెవరికిని సాధ్యమైనదిగా తోఁచదు.

పైని పేర్కొనఁబడిన వారు లందఱును కొంత కాలము శ్రద్ధ వహించి పనిచేసిరి గాని వారి యభిప్రాయము లన్నియు నసాధ్యము లగుటం జేసి తమ యత్నము లన్నియు వ్యర్థములుగా నెంచి వారు తమ వాదములను వదలియున్నారు. వీరి వాదములను వదలి పెట్టినను, ఈ వాదము పూర్తిగా నశించియుండలేదు. ఇందు కొన్ని లోపములను చక్కఁబఱచి కారల్ మార్క్సను వాఁడు వాదమును వృద్ధిచేసెను. ప్రస్తుతము దేశములందెల్లెడలను వ్యాపించియున్న వాద మితఁడు పరిష్కరించినదే. తమయొక్క కృతజ్ఞతను తెలుప నెంచి ఈ వాదావలంబకులు లీ వాదమునకు "మార్క్సిసమ్" అని పేరు పెట్టియున్నారు. దీనినే మనము సంఘవాద మని పిలువవచ్చును. ఇంగ్లీషున దీనిని "కమ్యూనిజమ్" అని పేరు గలదు.

ఈ మార్క్సు జర్మను దేశపు జ్యూమతస్థుఁడు. ఇతఁడు గొప్ప వేదాంతియు శాస్త్రవేత్తయు నగు వాఁడు గాదు. ఇతని తెలివి యత్యద్భుత మైనది. 1818-వ సంవత్సరమున నితఁడు జన్మించెను. 1841-వ సంవత్సరమున నితఁడు తన విద్యను పూర్ణము చేసికొనెను. ఆ మరుసటి సంవత్సరమే ప్రష్యను దేశపు ప్రజాప్రాతినిధ్యపు రాజకీయాందోళనాబ్ధియందు తానును యాత్ర చేయ మొదలిడెను. ఇతఁడు పిచ్చిపిచ్చి మోహపు కోరికలు గలవాఁడు. సాంఘిక పరిణామమును గూర్చి తన గురువుల యొద్ద చాలవఱకు నేర్చుకొనెను. ఏ విధానపు పరిణామమునకు దేశచరిత్రయే ముఖ్య మని ఇతఁడు గట్టిగా తెలిపెను. అందువలన నతని చుట్టు నున్న దేశీయుల స్థితిని కన్నారఁ గాంచెను. దేశ మెల్లడలను దుర్భర మైన దరిద్రావస్థయం దున్నట్లు కనుఁగొనెను. తన దేశమును వదలి ప్యారిసు నగరమునకు పోయి యచట సమష్టివాదులను కలసికొనెను. అటు పిమ్మట ఇతఁడు తన వాదమును బయల్పఱచెను. ఆదర్శ మాత్రములుగా నుండు ప్రతిపద్ధతిని ఇతఁడు వదలి పెట్టెను. ఇతఁడు కనిపెట్టిన క్రొత్త పద్ధతి యేమియు లేదు. ఇతఁడు సమష్టివాదపు ముఖ్య చుట్టును తిరుగుచు

చున్న రెల్లును గడ్డిని ఊపించెటి రాళ్లను రప్పలను పెకలించి, దానికి చక్కని కుదురు కట్టి, [illegible] పోసి ఆ మొక్కను వృద్ధి చేసెను. [illegible] మొదలుపెట్టబడిన వాదమును [illegible] వాదమైనదిగను మనఃకల్పితముగను [illegible] యనిశ్చితము లైన విషయముల [illegible] ఈ వాదమునకు కొంత రూపిచ్చెను.

వీరి యుద్దేశములు

వస్తూత్పాదనమందు జనులు [illegible] శ్రమ [illegible] వస్తువుయొక్క విలువకు కారణ మని వీరి యుద్దేశము. అందువలన వస్తూత్పాదనకై [illegible] పాటుపడు వారు శ్రమపడి పనిచేయునట్టి పనివారే [illegible], కొన్ని కారణములవలన వీరు కష్టపడి [illegible] యుత్పాదన చేసిన సంపదను వీరనుభవింపక ఇతరు లనుభవించు [illegible] స్థించుచున్నది. వీరి కష్టఫలమును కష్టపడక [illegible] కూర్చున్నవార లనుభవించుట [illegible]. "కష్టీ ఫలీ" యను నార్యోక్తి [illegible] బద్ధ [illegible]. [illegible] దుచే పనిచేసి కష్టపడి [illegible] లైరి. పని చేయనివారు ధనికు లైరి. ఆ ధనికుల [illegible] స్వాధీను లైరి. వీరి స్వాతంత్ర్య [illegible]. ఇట్టి దుస్థితి చిరకాల [illegible] గారి యూహ. మొత్తముమీద [illegible] చేయవలసిన కాల మాసన్న [illegible]. [illegible] పనిచేయుట కుత్పాదింపబడిన వస్తువు [illegible] కును సమాన మైన యాజమాన్య [illegible] రము. కావున, ప్రస్తుతపు [illegible] కాలము సమీపించినది. ఇట్టి [illegible] మనవసరము. [illegible] భావము తప్పక [illegible] వచ్చును. [illegible] పని చేసిన, ఆ పనికి తగిన [illegible] వచ్చును. ప్రతి మను [illegible] యత్నించి యెక్కువ పని చేయును. [illegible] వృద్ధి చెందును. ఇదియే మార్క్సు గారి వాదము. ఇదియే మార్క్సునము లేక సంఘవాదము.

[illegible] లోపములు

[illegible] లోపము [illegible]. [illegible] వస్తువు యొక్క విలువ [illegible] సి ఆ వస్తువు [illegible] విలువ [illegible] మును [illegible] స్థిరముగ [illegible]. [illegible] సును [illegible] తెలిసియే యున్నది.

మొత్తముమీద [illegible] కలసి [illegible] వలసిన కాలము సమీపించుచున్న దని [illegible] యున్నారు. [illegible] విషయములయందును నిజము [illegible] తెల్లనివును [illegible] విష [illegible]. వీరి విభాగపు పద్ధతులు [illegible] ఇట్టి లోపములు [illegible] యున్నవి.

ప్రస్తుత కాలపు [illegible] ములను [illegible] యున్నారు. ఈ వాద [illegible] విష [illegible] మాత్రము [illegible] యున్నారు. సంపద [illegible] కవసర మగు [illegible] జనుల [illegible] స్వాధీనత [illegible] ను ఈ వాదులు [illegible], సహజముగా [illegible] వచ్చుచున్న గుణములను [illegible] యున్నారు. [illegible] సమాన భావము [illegible] యసాధ్య మని [illegible] యున్నారు. కొంతవఱకైనను సమాన [illegible] సంపదను [illegible] మువారు ప్రయత్నించుచున్నారు. ప్రస్తుత కాలపు [illegible] సంపదను [illegible] వస్తూత్పాదనకై పాటుపడు [illegible]. [illegible] గల్గిన [illegible] చిత్రమైన [illegible] గల్గినగాని వీరి వాదము ఫలించునట్లు గాన్పింపదు.

అ మృ తాం జ న ము

తలనొప్పి, [illegible] నొప్పి, [illegible] పడిశెమును పోగొట్టుటకు ప్రఖ్యాతి జెందినది.

రాజా తోడరుమల్లు

ఉగ్గిరాల సూర్యప్రకాశరావు గారు, బి. ఏ.

అక్బరు చక్రవర్తియొక్క రాజ్యపాలనమునకును ఆతని నిల [illegible] కొనసాగించిన నానావిధ సంస్కారములకును సహాయభూతుడైన [illegible] ముఖ్యుడగు రాజా తోడరుమల్లుని బాల్యావస్థను గూర్చి మనకు స్పష్టముగ తెలుపగలిగిన యాధారములు లేవు. తోడరుమల్లు క్షత్రియజాతివాడని. పంజా[illegible] చెప్పుకొనుచున్నను, [illegible] గుంటలి [illegible] గ్రామమున [illegible] లాహోరు [illegible] తండ్రి [illegible] తోడరుమల్లు బాల్యము [illegible] కష్టముల [illegible] తోడరుమల్లు [illegible] తండ్రి మృతి [illegible] ప్రపంచవ్యవహార మార్గముల [illegible] ఇంటినుండి [illegible] తల్లి ఈ యొక [illegible] గొప్పశాస్త్రముయొక్క [illegible] స్థానములను [illegible] ములను సర్వనిధుల [illegible] మల్లు బాల్యమున దరిద్రములో మునిగి [illegible] కాలము గడుపుచుండెను. [illegible] పుత్రుని [illegible] కావలయు [illegible] పల్లె [illegible] ముని అంతరించి [illegible] సేతుయ [illegible] ప్రజ్వరిల్లి [illegible] బాల్య [illegible] సౌభాగ్య [illegible] బాలు [illegible] స్థితికి [illegible] వలన అపూర్వబాలుడను ప్రఖ్యాతిని వహించగలిగెను. [illegible] కలిగిన [illegible] ములను గొని ఆ బాలుడు స్వగ్రామమునుండి బయలుదేరి గొప్ప [illegible] మనోరథముతో పాదచారియై ఢిల్లీనగరమునకు [illegible] దుండ, గ్రామము పొలిమేరలలో నొకడిని చుట్టుకొని యొక [illegible] కంట బడెను. అప్పుడా సర్పము పై నొక [illegible] పట్టి [illegible] ప్రాణి [illegible] పోయెను. తన యెదురుగ వచ్చుచున్న యొక బ్రాహ్మణుడా జీవసర్పముపై నా పుండపమ్ముక [illegible] ప్రాలుటను చూచి, అది మంచి శకున మనియు నన శాస్త్రములు నిజ మయ్యె నేని అట్టి శకున మైనవాడు రాజ్యమేలు వని గాని గొప్ప [illegible] మంత్రి యగు [illegible] గాని [illegible]

యున్న పనియు [illegible] తోడరుమల్లును సంతోషపఱచెను. పదునైదు దినములనాటికి నా బాలుడు [illegible] ఢిల్లీ చేరి, చేత ద్రవ్యము [illegible] లేక యొక [illegible] మున ప్రవేశించెను. అప్పటి [illegible] ధ్యాను [illegible] దగు [illegible] భాగమునకు కొందఱు లేఖకులు కావలసియు [illegible] తోడరుమల్లున కదృష్టదినము ప్రారంభమై [illegible] వెంటనే అతనియొద్ద నొక లేఖకుడుగ నియమింపబడెను. తోడరుమల్లునకు పనియందుగల విరామము లేని శ్రద్ధను జాగరూకతను [illegible] భాగము [illegible] కనిపెట్టి, అతనిని స్వీయ [illegible] వర్గమున చేర్చుకొనెను. ఈ నూతనపదవియందు తోడరుమల్లు [illegible] పూర్తిముగ గ్రహించి [illegible] వ్యవహారవిష [illegible] సంపాదించుచుండెను, [illegible] లేఖకు [illegible] నిని [illegible] ప్రతిపత్తియును గార్చియు అదు [illegible] నొక విజ్ఞానసర్వస్వముగ భావింపదొడగెను. ఒక సంవత్సర [illegible] తోడరుమల్లుని గ్రహణశక్తియు మేధాకలనయు [illegible] స్పష్టములై, వాని కతడు మెచ్చి తోడరుమల్లునకు [illegible] బంగారు [illegible] తోడరుమల్లునకు [illegible] కాలమున నా మంత్రిత్వపదవిదే లక్ష్య మగుటకు హేతు [illegible] అప్పటినుండియు చక్రవర్తి [illegible] నమ్మకము కుదురు [illegible] సేవకవర్గములోని [illegible] తోడరుమల్లుని [illegible] శక్తిసంపన్నులకును [illegible] స్వీయభృత్యకోటిలో చేర్చుకొనెను.

చక్రవర్తిసన్నిధిని మసలుచుండువాడగుటచే తోడరుమల్లు [illegible] నిలువుటంగీని వగలి [illegible] సభ్యునివలె [illegible] మూలను [illegible] బందులచు ధరించి కలము పట్టిన చేతితో [illegible] చక్రవర్తి పరివారముతో [illegible] సవారిచేయ నారం భించెను. అతని పరిశీలనమును గ్రహణశక్తియు అత్యద్భుతము లగుట వలన, [illegible] వ్యవహారములను [illegible] గ్రహింపగలిగెను. చక్రవర్తి దండు వెడలినపుడు ప్రతి వ్యవహారమును గంధర్వకోలాహలముగ నుండుటచే నొక మనుష్యుని కనుగొనుటకు కొన్ని వారములు నెలలు పట్టుచుండెను. ఈ యాత్రల [illegible] విస్తారధనము వ్యయ మగుచున్నను, పరివారమునకు కావలయు భోజనాదిద్రవ్యములను గ్రామములందు కొల్లగొనుచు నడిమివారా ధనమును హరించి పేద రయితుల కందని [illegible] వారికి హింసలు పెట్టుచున్నారని యతడు శీఘ్రముగ గ్రహిం చెను. ఈ యక్రమములను తోడరుమల్లు సహింపలేక [illegible] ప్రతి [illegible] కావలయు [illegible] చేయింపవలె [illegible]

గగిన చోట బజారులు పెట్టించి సరకులను క్రయ మైన వెలకు విక్రయింప నేర్పాట్లు చేసెను. ఆ విక్రేతలకు [illegible] ధనసాహాయ్యము చేసి క్రయ మైన లెక్కల నుంచుచుండుటవలన, చక్రవర్తి సైన్యములకొరకు [illegible] నియమితులను కొల్లగొట్టి యేడ్పించు పద్ధతి యచిరకాలమున నామమాత్రావశిష్ట మయ్యెను.

ఇట్టి యసమానప్రజ్ఞాధురంధరుని సైన్యపుణ్యమును అప్రతిహత మనోదార్ఢ్యమును సేనాగంధదశయందే గోచరమగుచుండగా, వాని నక్బరు మెచ్చి అతని [illegible] యోగ్యమున కదనముగ సేనాధిపత్యమును గూడ నొసంగెను. మొగలాయి సేనలలో ధీరులును సమర్థులునైన బహదరు ఖాను అలీకులీ బేగ్ అను నిద్దఱు సేనాధిపతులు రాజద్రోహులై తిరుగబడి అయోధ్యా ప్రాంతములయందు చెలరేగి యల్లరి చేయుచుండ, వారిని శిక్షించుటకు మీరు ముయిజులు ముల్కును విశ్వాసపాత్రుండైన తోడరుమల్లును అక్బరు నియోగించెను. మీరు ముయిజులు ముల్కు అగ్ని సన్నిభుండైనను [illegible] తోడరుమల్లు అజ్యమువంటివాడై యగుటచేత, దూరదృష్టియు [illegible] ప్రయత్నములను లేకుండె వారిరువురును బహదరు ఖానుని దుర్భేద్య [illegible] ఓపరమును ముట్టడించిరి. బహదుర్ ఖాను [illegible] వెడలి రాగానే రాష్ట్రీయసైన్యములు పలాయితము లైనను, శౌర్యవంతుండగు తోడరుమల్లు స్థిరముగ నిలిచి ఎదుర్కొనుటవలన, మొదట జయోత్సాహులైన రాజద్రోహులు భగ్నాశయులై చక్రవర్తి క్షమాపణమును వేడుకొనిరి. ఈ ప్రార్థనయు రాష్ట్రీయ సైన్యములు మొదట పరాజయము నందెనన్న వార్తయు ఏకకాలమున తెలియుటవలన, అక్బరు తన సహజౌదార్యబుద్ధితో [illegible] లైన శత్రువులను క్షమించి తన సేనానులను వెనుకకు రప్పించెను.

చిత్తూరు సూరతు రణథంబూరు ముట్టడులలో తోడరుమల్లు సేనాధిపతిగ నుండెను. ఆ సమయములందతడు విశ్రాంతి నెఱుంగక సేనలలో నెవరికిని విశ్రాంతి కలుగనీయలేదు. తన యుపాయములను పన్నుగడలవలనను జయము సర్వత్ర సాధ్యమై, అతడు సగర్వుడును నిపుణుడును నగు సేనాని యను ప్రఖ్యాతిని సంపాదించెను. చక్రవర్తి సంతుష్టుండై అతనిని వెంటనే స్వతంత్ర సేనాధిపతిగ నియమించి గూర్జరదేశమును జయించుటకు పంపెను. ఆ కార్యమును కూడ అతడు జయప్రదముగను సత్వరముగను ముగించుటవలన చక్రవర్తి అతనిని బీహారు రాజ్యమును జయించుటకు నియమించెను. అంతవఱకును పోరాడుచున్న మన్సూరు ఖాను ధైర్యము గల సేనానియైనను శాంతస్వభావుండగుటవలన, దండయాత్రను నిష్కర్షముగ నడపలేకపోయెను. సేనలలో కట్టుబాటులు లేక సైన్యమంతయు వశము తప్పి ప్రవర్తింప సాగెను. సైనికులును వారి నాయకులును యథేచ్ఛావిహారులై కేళీక్రీడాసక్తులై కాలము గడపుచుండిరి. ఇట్టి యసందర్భ సమయమున కఠినమార్గముల నవలంబించి కార్యానుకూల్యము గావించుటకు రాజా తోడరుమల్లే యర్హుండని అక్బరు నమ్మియుండెను. అతడు రణరంగమున [illegible]

[illegible] యుండుట తెలియగనివారగుట చే, తోడరుమల్లు [illegible] నిగ్రహములవలన వారు [illegible] లయిరి. తోడరుమల్లుని [illegible] ప్రతిపక్షులు [illegible]. [illegible] చక్రవర్తుల నాటి [illegible] విజ్ఞ [illegible] కార్యము [illegible] మద కారి [illegible] సింహాతేజుని యాజ్ఞల [illegible] నడవసాగిరి. తోడరుమల్లు [illegible] శక్తిసామర్థ్యములను [illegible] ఖానుని కుండె [illegible] సేనాధిపత్యము నుంచి తాను [illegible] భాగమునకు మాత్రమే నాయకుండుగ నుండ నంగీకరించెను. సైన్య మంతయు వశీకృతమైన వెనుక కడా [illegible] ముట్టడించి అప్పు [illegible] నను కోలుపోకుండ దానిని వశపఱచుకొనెను. అప్పుడు దీనికి సంతసించి [illegible] పతాకముతో [illegible] కొనిపోవుటకు స్వాతంత్ర్య [illegible] ముఖ్యసేనానిగ నియమించి బంగాళా [illegible] మైన [illegible] దండయాత్ర కేగు చున్న సైన్యమున [illegible] ముఖ్యసేనాధిపత్యము [illegible] చేసికొనెను. [illegible] సైన్యమునకు [illegible] ఖానుండు [illegible] నుండి యుద్ధము చేయు [illegible] పడెను. అప్పుడు చక్రవర్తి [illegible] వచ్చుచుండెను [illegible] తాను [illegible] మొదట [illegible] నూగకుండ, పిమ్మట [illegible] ముఖ్యసైన్యములను నడిపించుచు వచ్చి నడుచు శిబిర [illegible] పిడుగువలె [illegible] వానిపై బడి రణరంగమున వానిని [illegible] నను. [illegible] మరణవార్త వినినంతనే [illegible] నున్న సేనలు [illegible] దిందిసను, [illegible] నిశ్చలస్థానము [illegible] యుద్ధభూమియం దుంటను స్వారి [illegible] ప్రతివానిని [illegible] స్థైర్యోత్సాహములవలన వారి [illegible] ప్రశంసించెను. ఆ సైన్యము లుద్రేకముతో శత్రువుల [illegible] మొదలుపెట్టి, [illegible] ఖానుని ముందు [illegible] సద్భావ్యములు [illegible]. దావూదు [illegible] సంధి [illegible]. ఈ దండయాత్రవలన కలుగు చున్న శ్రమలను కష్టములను [illegible] కొందఱు నాయకులు సంధి కంగీకరించినను, తలపెట్టిన కార్యమును సంపూర్ణముగ కొనసాగించుటయే ప్రధానముగ నెంచిన తోడరుమల్లు అట్టి సంధిని సమ్మతింపక దానిని నిరాకరించి దావూదు [illegible] నిలిచియుండువాడు [illegible] శీఘ్రకాలముననే సురల [illegible] కలిగించు ననియు స్వల్పప్రయత్నముచే ఆ దవాగ్నిని నిశ్శేషముగ [illegible] ననియు వాదించెను. అతని యాక్షేపణములను వారు [illegible] సంధి గావించి సంతోషముతో నుత్సవములు గావించిరి. తోడరుమల్లు [illegible] [illegible] మగిలి చక్రవర్తికి భద్రజాతిగజముల [illegible] సమర్పించి దండయాత్ర చరిత్రమును సాకల్యముగ [illegible] చెను. [illegible] భారతి [illegible] [illegible]

తోడరుమల్లు కోశపరిపాలనమును సంస్కరింపఁబూని ప్రతి స్వల్ప విషయమునందును తన బుద్ధిని చొఱనిచ్చెను. అతఁ డూహించిన రీతిని దావూద్ఖాను వెంటనే తన చేసిన సంధిని లక్ష్యపెట్టక చక్రవర్తిపై తిరుగఁబడెను. ఖాన్ ఖానానుయొక్క మరణమువలన అఫ్ఘను లందఱును తిరుగఁబడిరి. ఆ కలహము నణఁగఁద్రొక్కుటకు చక్రవర్తి ఖాన్ జిహానును ముఖ్యసేనాధిపతిగ నియమించి తోడరుమల్లు నతనికి సహాయముగ నంపెను. బంగాళాదేశమందలి రాష్ట్రీయ సైన్యములు వెనుకటి దండయాత్రలో దొరకిన దోపిడి ధనము మూలమున సుఖభోగులై దౌర్బల్యము నొందియుండుటవలన, జాగరూకుఁడై పనిగొను తోడరుమల్లువంటి సేనాధిపతి క్రింద నుండుటకు వారు సమ్మతింపరైరి. కొందఱుద్యోగులు వ్యాధిగ్రస్తులుగ నుండిరి. ఇలిగులు క్వాజిల్బాష్ (ఖాన్ జహానున కిది పరిహాసనామము) నాయకత్వము నంగీకరింప మనిరి. సేన లన్నియు తోడరుమల్లుని యాజ్ఞకు బద్ధములై యుండెను. సైన్యమున కంతకును రాష్ట్రకోశమునుండి క్రమముగ వేతనముల నిప్పించెను. పగతి నేర్పఱిచిన ధారాళవ్యాపారమునకు వార [illegible] ప్రేరేపింప నారంభించిరి. ఇంతియ కాక, ఇవకు సహాయము చేయ నుద్యుక్తుఁడై యున్న దయార్ద్రహృదయుఁడగు సేనాధిపతి దొరకుటకు [illegible]. [illegible] అష్టానాదారణమును పాటింపక, అసమర్థు లగు నుద్యోగివులను తొలఁగించి అనుభవశాలురైనవారి నందఱను నియమించుటవలన దండయాత్రకు సమర్థ సైన్యము నతఁడు సిద్ధము చేయఁగల్గెను. [illegible] తోడ్పడినందున దావూదు గొప్ప ప్రయత్నములతో [illegible] శించెను. గాని నణఁచుట కక్బరు స్వయముగ బంగాళమునకు పోవ నిశ్చయించెను. రాజధానినుండి చక్రవర్తి కొన్ని ప్రయాణముల దూరము ప్రయాణము సాగించినప్పటికి ఖాన్ జహాను తోడరుమల్లులు పంపిన వార్తావహుఁ డొకఁ డెదురై దావూ [illegible] చక్రవర్తి [illegible] నుంచెను. యుద్ధము జరిగెను, వారు గెల్చిరి. కాలాపహాడ్ అను [illegible] డును జానీ దను [illegible] యుద్ధనిపుణులును గాయములు గొని పలాయితులైరి. దావూదును తోడరుమల్లు వెన్నంటి తఱుముచుండ తప్పించుకొని పారిపోవ యత్నించెను. ఎదిరి దావూదుని గుఱ్ఱము బురద ప్రదేశమున చిక్కుకొనఁగ, తోడరుమల్లుని కతఁడు వశుఁడయ్యెను. ఖాన్ జహానునెదుట దావూదును నిలువఁబెట్టి, "నీ చేసిన సంధియు నీ ప్రమాణములు నేమయ్యె" నని తోడరుమల్లడుగ, "నేను ఖాన్ ఖానానునితో సంధి చేసితి" నని దావూదు తిరస్కారభావముగ ప్రత్యుత్తర మిచ్చెను, "నీవు గుఱ్ఱమును దిగుము నేను నీ బుద్ధికి మిష్టాగోష్ఠిని కొంచెము సల్పి యింకొక సంధి గావింతు" మని రెను. వాని కుత్సితద్రోహస్వభావముల నెఱిఁగిన ఖాన్ జహాను వాని దేహమునకును రాజద్రోహపూరిత శిరమునకును సంబంధమును వదలింప నాజ్ఞాపించెను. దావూదు [illegible] వాని కళేబరమును వధ్యస్తంభమున ప్రేలాడఁ గట్టించిరి. జయశీలుఁడైన తోడరుమల్లు చక్రవర్తి యాస్థానమునకు వచ్చి పెక్కు సత్కారముల నందుకొనెను. ఆవశ్యక మగు కార్యమునకు నైపుణ్యమును సహస

భావమును జతగూర్చి వ్యవహరింపనేర్చిన తోడరుమల్లు రాజధాని కేఁగినతోడనే, బంగాళారాజ్యపు సైన్యమునందు అసంతుష్టి ప్రజ్వరిల్లి వారందఱును మరల తిరుగఁబడిరి. తమ కుట్రకు కొంత యాధారము నుండుటకు కాబూలునందున్న అక్బరు సోదరుఁడగు మహమ్మదు హకీమునకు వారాహ్వానము నంపిరి. తూర్పు దిశను బంగాళారాజ్యము నేలుచున్న చక్రవర్తియొక్క ప్రతినిధిపై తిరుగఁబడి ఆ సైన్యములను పాఱఁద్రోలిరి. పశ్చిమమున మహమ్మదు హకీము కాబూలునుండి బయలుదేరి సింధునదీతీరము చేరెను. ఇట్టి ప్రమాదస్థితియం దక్బరు సజాతీయు లగు ముసల్మానులను నమ్మఁజాలక బంగాళమును నిర్జించుటకు తోడరుమల్లును [illegible] మహమ్మదు హకీము నెదుర్కొనుటకు మాన్సింగును నియోగించెను. తన జాతివా రిట్లు ద్రోహులై తిరుగఁబడిన [illegible] ప్రమాదసమయమునం దీ యిరువురు హిందూవీరులును చక్రవర్తియెడల రాజభక్తిపూరితులై విశ్వాసముతో నిలిచియుండిరి. ఎవ్వరి సాహసవిశ్వాసములచేత అక్బరు గొప్ప యుద్ధములలో గెలుపొందెనో, అట్టి సజాతీయప్రభువులు చక్రవర్తిపై ధ్వజమెత్తి బంగాళా రాజ్యవ్యవహారముల నాందోళనస్థితిఁ దెచ్చిరి. శత్రువులపై [illegible] తుపాకిగుండు విలువయు రాష్ట్రీయకోశమునుండి నిష్కారణముగ వ్యయము గాకున్నదని కార్యదక్షుఁడగు తోడరుమల్లు చింతించి జాగరూకుఁడై సంచరించుచు తన వివేకమును వివేచనమును విక్రమమును [illegible] గావించెను. స్వప్రయోజనపరులైన వారు చిరకాలము స్థిరబుద్ధితో నిల్చియుండ రని అతనికి తెలియుట [illegible] కోటను పట్టుకొనుట కతఁడు ప్రయత్నించి దాని చుట్టును [illegible] వ్యూహము నేర్పఱచి యుక్తసమయము [illegible]. కలహములలో [illegible] నారంభించు [illegible] యత్నించిననను దానివలన ప్రయోజనము లేదయ్యె. చక్రవర్తిపై తిరుగఁబడిన సైన్యములయందు [illegible] ప్రజ్వరిల్లఁజేసి ఉత్సాహజనకము లగు [illegible] సైన్యమునకు భోజనాది సామగ్రు లందకుండ [illegible]. ఈ చొప్పున నాలుగు మాసములు గడచినప్పటికి పలువురు నాయకులకు [illegible] ద్వేషబుద్ధి యంకురించి యంతఃకలహము లారంభమయ్యెను. నాయకుల మని విఱ్ఱవీఁగుచుండెడివా రంతట తోడరుమల్లు నెదుర్కొని పోరాడుటకు దుర్బలులైరి. అప్పుడు తోడరుమల్లు తన దుర్గమునుండి బయలువెడలి బంగాళాదేశమును మరల జయింప నారంభించి కొలఁది కాలముననే విస్తారప్రాంతములను [illegible] లేకుండ బలపర్చి [illegible] కలహము నణఁగఁద్రొక్కి ప్రశాంతి నెలకొలుపఁ జాలెను. ఆ వంక వ్యవహారమును చక్కఁబఱచునప్పటికి మీర్జా [illegible] ఆమె [illegible] ఇబ్రాహీము ఘూర్జరదేశమున కలహము నారంభించుటవలన చక్రవర్తి తోడరుమల్లు నచ్చటికి పంపెను. అతివేగముగ నూ

రత్తు భగోచి చెంపనీగ పట్టణములను దాడిచే పట్టజ చేసుకొనినప్పటికి మీర్జా అజీజు కోకా స్థానమున పాలకుఁడుగ నిచ్చిన వజీరు ఖానుని కలహము లాడెంచి రను వార్త తెలియవచ్చెను. వీరా వేశముతో ముట్టడించుచున్న యా సైన్యమును తోడరుమల్లు సాహసముతో ఖండించి వాండ్రను నెరోదివంతె నగలుపట్లు చేసి, అంతట విశకక వెంబడించి భరోచిపట్టణము వెలుపలకు పాఱఁద్రోలి, ఊరి యాడకుండ వాండ్రను తఱుముచుఁబోవ్చెను. తుదకు వాండ్రు నిలిచి చెంది పోరాటమునకు సిద్ధము కాఁగా, తోడరుమల్లు వారిని వడగండ్లవానవలె నిర్మూలము చేసి, వారి యశ్వ సైన్యభాగము నొకదానిని వశపఱచుకొనెను. వర్షపాతమువలె నారాచములు కురియించుచుండిన యా గుఱ్ఱపు రౌతులను పరీక్షింప, వారు పురుషవేషములలో నున్న స్త్రీ లని తెలియనయ్యె. అంతట తోడరుమల్లు వారిని వెంటఁగొని రాజధానికి వచ్చి బంగాళారాజ్యమును జయించిన సంతోషముచే చక్రవర్తికి తన యింట గొప్ప విందు గావించెను. ఆ సమయమున తోడరుమల్లు మందిరద్వారము ముందు గా యాఁడు రౌతులు చక్రవర్తికి స్వాగత మొసఁగ, అత్యాశ్చర్యమునుగ్నఁ డాయెను. బంగాళమున చేసిన సుమహత్కార్యములకు మెచ్చి చక్రవర్తి యాతనిని తన రాష్ట్రమున బడా వజీరుగ నియమించెను.

వీరులుని మహబత్తానంగరము పశ్చిమపు కొల్లలలోని కొండ జాతులవారి ధాటికి రాష్ట్రీయసైన్యములు చెదరి చీకాకునొందఁ, ఆ పర్వతములనుండి తోడరుమల్లు మెఱపువలె ప్రాఁకె ధూర్తులగు వాఘనులను పాదాక్రాంతులఁ గావించి వారు చక్రవర్తి క్షమాపణమును సంధిని వేఁడ కొనునట్లు చేసెను.


సేనాధిపత్యలక్షణములం దక్బరు సైన్యమున తోడరుమల్లగ్రగణ్యుఁడై యుండినను, ప్రధానసేనానిగా నుండుట కాతఁ డెప్పుడును సమ్మతింపఁ డయ్యెను. మనుష్యసంహార మతనికి లేశమును కిట్టకున్నను, కార్యోపక్రమమునం దరిఁదా జంకుట నెఱుంగఁడు. అతని స్వార్థపరిత్యాగము లోకోత్తి యయ్యెను. రక్తబిందువును చూచినతోడనే గుండె ఝల్లు మను వారికి కూడ యుద్ధావేశమువలన భయదాక్షిణ్యము లదృశ్యములై కోపోద్రేకమే ప్రధానమై బిగియ వారి మనోభూమి నాక్రమించి పాలించుచుండును. తాను గెలిచిన యుద్ధము లసమానము లని తోడరుమల్లు ఎన్నఁడును గర్వపడలేదు. ప్రశాంతిని పరిపాలనధర్మములను నిలుపుట పరిపాలకులకు విధి యని తలఁచి, అతఁడు యుద్ధమున కీయకొనెను. చిరకాలమునుండి యీ దేశమునం దపరూపమై యున్న వ్యవహారసామ్యమును నిలుపుటకు దృఢపరిపాలనము గావలయు నని యతఁడు నమ్మియుండెను. స్వలాభాపేక్షు లయి స్వల్పదృష్టిపీడితు లయిన సామాన్యప్రభువుల పరిపాలనవలన ప్రజాక్షేమమునకు వలయు భద్ర మసాధ్య మని గుర్తెఱిఁగి భిన్నజాతులవారి నొక్క రాజన్యత్వమ్ములఁ గావించి వారిని రాష్ట్రాభిమానపూరితులఁ జేయుట కతఁడు పాటుపడెను. ఘోరఘోర యుద్ధముల మధ్యమున తగులుకొని, నిలుకడ లేక సేనలతో నిత్యము దండయాత్రలు సలుపుచున్న సమయమందు సయితము నతఁడు రాష్ట్రముయొక్క శాసనార్థికఘనర్ని ర్మాణమును గుఱించి యాలోచన చేయుచుండెడివాఁడు. అతని స్థిరకీర్తి నవియే నిలుపఁగలిగెను.

అబుల్ ఫజల్ వ్రాసినట్లు స్వలాభాపేక్ష యతని మనస్సునకు దూరమగుటచేత, రాష్ట్రవ్యవహారాభివృద్ధి కతఁ డెక్కువ కాలము వినియోగింపఁగలిగెను. అతనికి పూర్వము మహమ్మదీయులు, తాము జయించి యేలుచుండిన హిందూదేశపు భాగములందు పురాతనహిందూపరిపాలనావిధములను తృణీకరించి, స్వశాస్త్రధర్మముల చొప్పున పరిపాలించుచుండిరి. మహమ్మదీయ శాస్త్ర సిద్ధాంతము చొప్పున, ఇతరప్రజ లాగతము నైన నవలంబింపవలెను, లేక సంహరింపఁబడవలయును. వారిలో పండితు లగువారు దయాపూర్వకముగ వీని కొక ప్రతీకారము నేర్పఱచి దుర్భరమైన తల పన్నును విధించిరి. దానిని ప్రతివాఁడును నమ్రతతో సంతోషపూర్వకముగ చెల్లింపవలయును. దానిని వసూలు చేయుటకు వచ్చిన సుంకరి యా పన్ను చెల్లించువాని ముఖముపై నిష్కారణముగ నుమిసినను వాఁడు చెదమొగము పెట్టక కుపితుఁడు గాక వినయముతో సంసిద్ధుఁడుగ నుండవలయును. మతద్రోహులను పరిమార్చుటవలన పుణ్యలోకప్రాప్తి యగు ననెడి నమ్మకము మహమ్మదీయులయందు ప్రబలియుండుటచేత వారు కొంతవఱకు దేశీయులను మృగయావినోదులు మృగములను పరిమార్చునట్లు వధించుచుండిరి. దండెత్తి వచ్చిన మహమ్మదీయులు జయించిన మండలములందు పరిపాలన మనునది లేకుండె ననియే చెప్పవచ్చును. తాము పాలించుటకు నియమింపఁబడిన రాజ్య భాగములకు పాలకులు క్రమక్రమముగ స్వతంత్రరాజులుగ నేర్పడి యథేచ్ఛముగ నేలుచుండిరి. న్యాయసమ్మత మైన పరిపాలనము దేశమునందు నెలకొల్పుటకు వారు లేశ మైనను ప్రయత్నింపరయ్యె. రాజు భూమికి నామమాత్రప్రభు వై దాని యాదాయమున తనకు రావలసిన భాగముకన్న నెక్కువ పొందఁజాలకుండెను. దేశ మంతయు స్వల్పసేనాధిపసంస్థానములుగ విభజింపఁబడి వారిలో గర్వోన్నతు లగువారు తమ్ము తాము రాజుతో సమానులుగ నెన్నికొనుచు యథేచ్ఛముగ నిర్లక్ష్యముతో వ్యవహరించుచుండిరి. ఢిల్లీని జయించిన వెనుక అక్బరు సయితము పూర్వపద్ధతులనే కొంత కాలమువఱకు అవలంబింపవలసినవాఁడై కడు ప్రయాసపడి దానినితో క్రమపద్ధతి నేర్పఱుపఁగలిగెను. మహమ్మదీయ జైత్రయాత్రలవలన దేశమునం దల్లకల్లోలము తప్ప స్వస్థత లేకుండెను. అక్బరు తన దిగ్విజయముతో సంతుష్టుఁడై యూరకుండ నొల్లక యుత్తమ రాజ్యధర్మములను నిర్వర్తింపఁబూని ప్రేమాసౌహార్దములచే భేదభావములను ప్రజలయం దంతరింపఁజేసి రాజు భగవదంశాసంభూతుఁ డని నిరూపింపఁ బ్రయత్నించుచుండ, అట్టి వానికి సమానసంకల్పు లైన తోడరుమల్లు మంత్రిగాను అబుల్ ఫజల్ సఖుఁడుగను లభ్య మగు భాగ్య మబ్బెను. ఈశ్వరసంకల్పము చొప్పున నీ దేశమందు సమావేశు లైన హిందూ


మహమ్మదీయులకు నిజమైన సఖ్యమును కొసంగించి సమానోద్దేశములతో నాటుపడి వారు వర్ధమానులగుటకు కలయు సహాయముల నా ముఖ్యపహను సర్వదా రోజించుచుండిరి. జాతిన్రపజ్ఞలు వికసించుటకు సాధనము లేర్పడుటవలన సాంఘిక రాజకీయ పునర్నిర్మాణము కాఁగల దను సంతోషముతో హిందువు లుప్పొంగసాగిరి. తమ ప్రశస్తనతను అక్బరు తిరస్కరించుచున్నాఁ డని మహమ్మదీయులు వగచుచు అతఁడు తలపెట్టిన సంస్కారముల కడ్డము వచ్చుచుండిరి. కలహముల నణఁగఁద్రొక్కి దేశమును స్వాస్థ్యమానము గావించిన తోడరుమల్లు రాజకీయవ్యవహారశాఖలలో ప్రతివిషయమునను కడు జాగరూకుఁడై ప్రవర్తించుచుండెను. అఱువది గజముల పొడవు గలిగి ఇనుప యుంగరములతో నతుకఁబడిన వెదురు కఱ్ఱల కొలుసులను పట్టించి అతఁడు దేశ మంతయు సర్వే చేయించెను. తనస్మాలమున ప్రతి భూస్వామియొక్క హక్కులను బాధ్యతలను నిర్ణయింపఁగల లిఖితాధారములును, ప్రజల యాచారములను అభిప్రాయములను తెలియఁగల సాధనములును ఏర్పడెను. రోశము సైన్యము సత్రము బాటలు కల్వలు వర్తకము వృత్తులు — వేయేల? ప్రభుత్వమునకు కలయు ప్రతి వ్యవహారశాఖను గూర్చియు అతఁడు నుత్తరువులను జారీచేయించెను. అతఁ డేర్పఱచిన రివిన్యూపద్ధతి స్వల్పభేదములతో నిప్పటికిని నిలిచియున్నది. మహమ్మదీయులు ఫలసాయమున పదిక వంతు పన్ను చెల్లించుచుండిరి. అధికారుల యభిప్రాయము ననుసరించి పట్టి శిస్తును నిర్ణయించి కొన్ని సంవత్సరములవఱకు దానిని మార్పు లేకుండ చెల్లించు పద్ధతిని తోడరుమల్లు లేర్పఱచెను. భూమిని మూఁడు విధములుగ విభజించి యొక్కొక్క తరగతి కొక్కొక్క నిర్ణీతమగు మొత్తమును గైకొనుచుండిరి. పంటభాగము మూఁడవవంతు మొదలు పదునైదవవంతువఱకు మారుచు సగటున నాలవ పాలు నుండి ఫీగాకు పగి సీర్లకు మించకుండెను. శిస్తు నిర్ణయింపక పూర్వము నిర్ణయ విధానములకును కూలిపనులకును రయితునకు ధారాళముగ ముజరా లిచ్చుచుండిరి. అక్బరు కాలమునఁ గూడ మండలాధికారి రయితులకు నైసర్గిక స్నేహభావమును చూపుట కుత్తరువు లుండెను. వఱదలు అతివృష్టి అనావృష్టి — ఈ మొదలైనవానివలన పంటలకు నష్టము సంభవించిన యెడల బాకీ సిస్తును మానుట కరని కధికారము ఫీయఁబడెను. అతఁడు రయితులకు సర్వవిధముల సహాయ మొనర్చి విత్తనములకు గింజల నిచ్చి ధనసాహాయ్యము గూడ చేయుచుండెను. దేశ మంతయు పండ్రెండు భాగములుగను, ప్రతిభాగము కొన్ని సర్కారులుగను, ప్రతి సర్కారు కొన్ని పరగణాలుగను, ప్రతి పరగణా కొన్ని గ్రామములుగను విభజింపఁబడెను. ఒక "కరూరుగాము" (ఒకరూపాయకు నలుపది దాములు) రెవిన్యూ వసూలు కాఁగల ప్రతి పరగణాకు నొక "కరూరా" నియమింపఁబడి, అతనిపై తనిఖీ కొక అమీ లుండెడి వాఁడు. ప్రతి పరగణాలో వేఱువేఱు పనులు చేయుటకు చిన్న యుద్యోగియు లుండిరి. ఇప్పటివలెనే ఆ కాలమునందును విశ్వాసము నమ్మకము న్యాయదృష్టి గల యుద్యోగులు దొరకుట దుర్లభముగ నుండెను. సరియైన లెక్కలను వ్రాయించి కఠినముగ వానిని పరీక్షింపించుటవలన తోడరుమల్లు తన యేర్పాటులను సవ్యముగ నడుపఁగలిగెను. దీనితో పాటు తప్పు చేసినవారిని కఠినముగ శిక్షించుటవలన వ్యవహారము కట్టుదిట్టమై పొదుకొనెను. తాను శ్రమపడి యేర్పాటు చేసిన పద్ధతి లంచగొండులైన యధికారుల కుట్రలవలన భగ్నమగుట కతఁడు సహింపఁజాలఁ డయ్యె. తాను సమముగ నేర్పఱచిన పన్నుల వసూలుకొఱకు దృఢనిశ్చయుఁడై పాటుపడి చరితార్థుఁ డయ్యెను. అతఁడు మార్చిన సిస్తు నేర్పఱచి, అది కొన్ని యేండ్లవఱకు మార్పఁబడ దను నమ్మకము ప్రజలయందు కుదురుటవలన వారు శ్రమ కోర్చి భూమి నెక్కుడు ఫలవంతముఁ గావింపఁదొడఁగిరి. అన్యాయముగ రాగల నను భయము ప్రజలకు లేకపోవుటచేతను సంపాదించుకొనిన ద్రవ్యమును సొత్తును తాము అనుభవింపఁగల మను నమ్మకము ప్రబలుటవలనను తోడరుమల్లు తలపెట్టిన ప్రతి కార్యమును నిర్విఘ్నమై అతని శ్రమ కనుకూలఫలము గానఁబడుచుండెను. భూమి పన్నువలని రాబడి కోట్లకొలఁది రూపాయలకే యిముడించెను. జాతిని మతమును భాషను పాటింపక ప్రజ లందఱకు నేకశాసనము లనే నిర్మింపఁజేయుటకలు వారి నడవడులు తలఁపులు బాలకులకు నేర్పించి, వారి నన్యోన్యానురాగముతో నివసింపఁజేసిరి. ఈ పద్ధతుల నాచరణమునకు తెచ్చుటకై న్యాయగాంభీర్యమును తొలఁగించి, దేశప్రజలలోనుండి యేర్పఱుపఁబడిన క్షత్రియసైన్య మావశ్యకమయ్యెను. ఇది సులభసాధ్యము కాదు. ఆస్థానోద్యోగియులు దీనికి విముఖులుగ నుండిరి. అక్బరు మాత్రము చలింపక తోడరుమల్లునకు సహాయుఁడై అతని సంకల్పము నెఱవేర్చుటకు తోడ్పడెను. అశ్వసైన్యమునందలి ప్రతి గుఱ్ఱమునకు ముద్రను వేయించి పూర్వమువలె నొక్క గుఱ్ఱమునే రెండు మూఁడు పర్యాయములు లెక్కకుఁ గొని కమ్ముట నసాధ్యముఁ గావించెను. సైన్యమున కంటకులను జీతములు రాష్ట్రీయకోశమునుండి చెల్లించుటవలన సామంతుల గాంభీర్యమునకు రాఁగల చిచ్చు తొలఁగించెను. నూతనసమయమునకు సిద్ధపడునట్లు దండనాయకులను సైనికులను శృంగారించి సిద్ధముచేయు పద్ధతియు నవలంబించెను. టంకసాలను స్థాపించి రాష్ట్రమున కంతకు నొక్క నాణెము నేర్పఱచెను. అక్బరు సమర్థబుద్ధివలన దేశమున బానిసవృత్తి తొలఁగింపఁబడెను. అట్లు విముక్తులు గావల్లని బానిసలను నెల జీతగాండ్రుగ నియమించి వారిని తన శిష్యు లని పిలుచుచుండెను.

వ్యవహారికపు పత్రము లన్నియు పార్సీభాషలో వ్రాయవలె నని తోడరుమల్లు శాసించుటవలన హిందువులు పార్సీభాష నేర్చుకొనిరి. దాని మూలమున వారి కున్నతోద్యోగములు సుకరము లయ్యెను. హిందీపార్సీభాషల సమ్మేళనమువలన "ఉర్దూ" అను నూత్నభాషాభాగ మేర్పడి అది యిప్పుడు సర్వత్ర వ్యాపించి యందఱకు సమానభాష కాఁదగిన స్థితికి వచ్చుచున్నది.

తోడరుమల్లు కాశ్మీర రాజ్యమునుండి తిరిగి వచ్చుచుండ, మతావేశము గల యొక తురుష్కుఁ డతనిని కత్తితో బొమ్మపై పొడిచినందున కృశించియున్న యతఁడు వెంటనే దేహము చాలించెను. అప్పు డతనికొఱకు దేవత లొక దివ్యవిమానమును పంపి అతని



కోటమీదను నలుదిక్కులకును తిరుగునటు లేర్పాటును జేసిన సుర్వంగములు



టాంకుయొక్క నిర్మాణమును, మరలను తెలిపెడి శాఖాపటము



ఆంగ్లేయులు నూతనముగ నిర్మించిన 'టాంకు' అను సాయుధశక్తిమైన మోటారుబండ్లు. ఇవి జర్మనులకు విభ్రమము గలిగించినవి. కొన్ని సమయములందు వాని సందర్శనమాత్రమున జర్మనులు శరణాగతులైరి.



కవచరక్షితమైన టాంకు మోటరుచే జర్మనులకు దెబ్బ గా నెదిరించుటకు ఎకల్పుట

పవిత్రాత్మను స్వర్గమునకుఁ గొనిపోయి రని హిందువులు నమ్ముచున్నారు. అతని విచారకరచునగణమునకు చక్రవర్తి మిక్కిలి పరితపించెను. తోడరుమల్లు స్వమతాభిమానము గలవాఁడు. స్వమతవిషయమును గురించి యతఁ డెప్పుడును నెవని విప్పి మాటాడలేదు. అతనికి స్వమతపక్షపాతము మెండని యితరులు పరిహసించినను గాని మాఱు చెప్పి యెఱుఁగఁడు. ఒకసారి చక్రవర్తితో కలసి అజిమీరు నుండి పంజాబునకు పోవునపుడు ప్రయాణపు తొందరలో అతఁడు తన దేవతార్చనను మఱచిపోయెను. ఒక వేళ గాని యెవరైన తస్కరించి యుండవచ్చును. నిత్యము దేవతార్చనము చేయకుండ లౌకిక వ్యాపారమును జరపనివాఁ డగుటచేత రెండు మూడు దినము లతఁ డుపవాసములు చేసి అబుల్ ఫజల్ బీరబలులు చేసిన యెగతాళిని పాటింపఁడయ్యెను. శత్రులు స్వలాభాధికారకాంక్ష ప్రబలియున్న లోకమధ్యమున స్వార్థనాశమే ప్రధానలక్ష్యముగ నెంచి ఈశ్వరప్రేరితము లైన కార్యముల నెల్ల విధిగ నిర్వహించుచు పురాతన ఋషివర్గములోనివానివలె తోడరుమల్లు జీవయాత్రను ముగించెను. అట్టి మహనీయునకు జన్మస్థాన మైన భరతఖండము పవిత్రభూమి కాకుండునా?

వంగదేశాధీశు పుత్త్రి

అధికారుల సూర్యనారాయణరావు గారు, బి. ఏ.

తేజ మానసీమ రాజిల
రాజపుత్త్రిఁ బల్కె నిట్లని:
"జాగుసేయకు పడవ నడుపుము
జాలరీ నేఁగ!" 1

* * * *

"ఎవరు మీరా? రిపు డేమి కారణ
మిట్లు త్వరపడుచున్నవారలు?
కరము చీఁకటి ట్లనుగు, నీరము
వెఱపుఁ గొలుపదొకో? 2
గాలి యుద్రేకముగ వీఁచెడు,
కలుగుచున్నది భయము నెమ్మది,
శీఘ్రగమనం బివ్విధంబున
చేయుఁ గత మేమియా?" 3

* * * *

"అంగదేశపు మంగళాంగుఁడు,
వంగదేశాధీశు సుత యీ
యంగనామణి; పడినవారల
మంగభవు శారిన్! 4
కాలుఁగఁ జేసెను తలఁపు కలుగఁగ,
వెలయఁ దోడ్కొని యరుగుదెంచితిఁ;
తఱిమియుండిరి మూఁడు దినములు
తండ్రి పంపు భటుల్. 5
మక్కు వంతయు నిమ్మపై నడి
చిక్కకుంటిని రాజభటులకు;
చిక్కితిమి, నను గోయకుందురె
ముక్క ముక్కలుగా? 6
వాయువేగముతోడ రౌతులు
వారునమ్ముల వచ్చుచుండిరి;
చేటు గూడెను మాకు నాగి
చోటు చేరినచో. 7
పదము జాడల గుర్తుపట్టిన,
ప్రాణములపై నాస లే దిఁక;
ప్రాణనాథుని నన్నుఁ జంపిన,
పడఁతి గతి యేమియా?" 8
జాలరియు భాషించు నిట్లని:
"జాగుసేయను రాజపుత్త్రిక!

ధనము వనమునఁ గోరి రా దీ
తరుణి నెంచి సుమీ. 9
సుందరం బగు బాల యాపద
నొందఁగూడదు; భంగసంఘము
హోరారు మని మిన్నంటినను నే
నోడఁ గడపెదను." 10

* * * *

ఘోరముగ గర్జించె మేఘము,
హోరు మని ఘోషించె వాహిని,
మేర మీఱిన యురవడిని నది
పారె ఘోరముగా! 11
సాగుచుండఁగ చీకటయ్యెను,
వీచుచుండెను వాయు వుగ్రత;
సోఁకుచుండె నిరాశ, నెమ్మది
నేఁచె విహ్వలత. 12
అల్లుకొనె గాఢాంధకారము,
అప్పు లున్న ఫలంబు వాసెను;
నీకరాయుధకనచధరు లై
నీరభంగు లంతి, 13
వారువంగులు స్వారి సేయుచు
చేరుచుండిరి తీర మల్లన;
పలుకు నిట్టని పాటలాధరి
భయము గదురంగా: 14
"మాటిఁ గలిసిన, సాహసంబున
నింటి రోషము నెదురుకొనియెద;
కంట మంటలు గ్రక్క జనకుని
కంటఁ బడఁజాల! 15
త్వరితగమనము సాగని మ్మిఁక
మరణ మైనను నెక్కుడీయక"
అనుచుఁ బల్కెను; ఓడ నడచెను
అలల మధ్యమునన్. 16
తీర మొంతయు భయము నొసఁగెను,
నీరు మరిమరి భీతిఁ గొల్పెను,
వారి నంగుఁ దుపాను చుట్టెను
దారి లేకుండ! 17
మేర మీఱి చలించు నీరము
మీఱుచుండిరి పడవ గడపుచు,
తీరమునఁ గల తండ్రి రోషము
మాఱె దుఃఖముగా. 18
ఘోర మైన నిరాశ నొందుచు
హోరు మనెడి తుపాను నందున
క్రూరకర్ముఁడు కాంచఁగల్గెను
కూర్మి పుత్రికను. 19
ప్రాణనాయకు నొక్క కరమునఁ
బట్టి, వేఱొక కరముచే నిజ
రక్షణార్థము వేఁడు తరుణీ
రత్నమును గాంచెన్. 20

* * * *

"రమ్ము మరలి మదీయభాగ్యము!
రమ్ము రమ్మా భీతి రాపగ
గడచి క్షమియించెదను నీ విభు,
కరుణ నినుఁ జూతున్. 21
పుత్రికా! నా జీవరత్నమ!
పుత్రికా! నా భాగ్యరాశీ!
సత్వరము ర" మ్మంచు జనకుఁడు
చాల పలవించెన్. 22
"సింహ ప్రేముడి నిన్నుఁ జూచెద,
తిరిగి రమ్మా కూర్మి పట్టీ!"

* * * *

తిరిగి వచ్చుట, సాయ మిచ్చుట,
పరఁగె దుర్లభ మై. 23
తుంగభంగము లాహ్వోద్ధతిఁ
జెంగలించుచు రంగ మొనరిచె,
కెంగ పొగిగొనె సంతరంగము
ప్రియుల కయ్యెడలన్. 24

* * * *

ఓడ యిట్టటు బూఁగె, జలములు
కూడె వడివడి, నీరు ముక్కుల
కూఁతు క్రుంగెను, చూచు జనకుని
గుండె లవియంగా! 25

కర్మము

శ్రీ విక్రమదేవవర్మ గారు

కర్మము చేయ నక్కఱలే దని కొందఱును, కర్మము ఫలగత మగుటవలన నెట్టిదానినైన నాచరింపవచ్చు నని మఱికొందఱును, కర్మమును విడిచినం గాని ముక్తి చేకూర దని వేఱొక కొందఱును తలంచు నీ కాలమున, దాని స్వరూపస్వభావావశ్యకముల నిట వ్రాయుట యనుచితము గాదు కదా.

కర్మ మనఁగా కరణము, కృత్యము, కార్యము లేక పని. అది యనాది. యనియును తత్ఫలభోగముకొఱకే జీవుఁ డనేకజన్మము లెత్తుచు సుఖదుఃఖముల ననుభవించుచుండు ననియును కర్మఫలము నాశమయినం గాని మోక్షము లభింప దనియును కొందఱు మతాచార్యులు నుడివిరి. "కర్మణా బధ్యతే జంతు ర్విద్యయా చ విముచ్యతే." "జాతస్య హి ధ్రువో మృత్యు ర్ధ్రువం జన్మ మృతస్య చ." దేని మొదలు మనకుం దెలియదో, దాని ననాది యందుము.

కర్త యగు జీవుని ప్రప్రథమోత్పత్తిసమయమున కర్మ ముండుట యసంభవము. కనుక కర్మము జన్మపరంపరకును సుఖదుఃఖములకును కారణము గా దనియును జీవునకు జన్మపరంపర లే దనియును కొందఱు మతాచార్యుల మతము.

ఈ లోకంబున కొందఱు సర్వసుఖంబుల ననుభవించుచుండుటయును, కొంద ఱనేకదుఃఖములం గుందుచుండుటయును, కొందఱు దోషు లదండితులుగా నుండుటయును, కొందఱు నిర్దోషులు దండితు లగుచుండుటయును మన మెఱుంగుదుము. ఇందులకు కారణము సర్వేశ్వరుని యుద్దేశ మని కాని, జీవుని స్వప్రయోజకత్వ మని కాని, హఠాత్సంభవ మని కాని చెప్పుట సమంజసము గాదు. సర్వేశ్వరు నుద్దేశమే యనినచో, నిష్పక్షపాతియును సర్వసముఁడు నగు నాతఁ డొక జీవునకు సుఖములను మఱొక జీవునకు దుఃఖములను కలిగించునా? జీవుని స్వప్రయోజకత్వమే యనినచో, జీవుఁడు దుఃఖమునే యెఱుంగకుండ నుండవలయును. హఠాత్సంభవమే యనినచో, అది యట్లేల కావలెను? మఱొక విధముగా నేల కాగాదు? కాఁబట్టి యిట్టివానిని కారణము లనరాదు.

ప్రత్యేకజీవుఁ డీ లోకంబున కాయక్లేశ మొందుచుండుటయే సర్వేశ్వరోద్దేశ మయినట్లును, భాగ్యవంతులు సైతము దేహారోగ్యము కొఱకు వ్యాయామము సలుపవలసియుండుట యందులకు తార్కాణ మయినట్లును నొకానొకరు వ్రాసిరి. స్వీయకాయారోగ్యముకొఱకుఁ బ్రాతఃకాలముననో సాయంసమయముననో భాగ్యవంతులు స్వేచ్ఛగా చేయు వ్యాయామమును "నిన్న నొకమెతుకయినను కంటఁ బడలేదు కదా! నేఁ డయినం బడునో? పడదో?" అను బెంగతో సూర్యోదయప్రభృతి సూర్యాస్తమయపర్యంతమును కూలికై కష్ట పడువారల పరిశ్రమముతోడ పోల్చి, సర్వసౌఖ్యసంధాతయును సంగళ విధాతయు నగు సర్వేశ్వరుని యుద్దేశము జీవులు కష్టముల ననుభవించుటయే యని సిద్ధాంతీకరింపఁ బూనుకొనుట యతిసాహసము గాదా?

జీవుఁడు కర్మకర్తృత్వాధికారమును కలిగి, తత్ఫలము నవశ్యం బనుభవించును. శ్రీకృష్ణభగవానులు పార్థునకు గీతాశాస్త్ర మంతయు నుపదేశించి, "దీనిని లెస్సగా నాలోచించుకొని, నీ యిచ్ఛకు వచ్చునట్లు చేయుము." ["విమృశ్యైతదశేషేణ యథేచ్ఛసి తథా కురు."] అని పలుకుటవలన జీవునకు కర్మకర్తృత్వాధికార ముండుట నిశ్చయము. కర్మఫలదాతృత్వాధికారము మాత్రము సర్వేశ్వరునిది. ప్రతి కర్మమునకును ఫల ముండుట స్వభావసిద్ధము.

జీవులు ప్రప్రథమమున నిష్కర్ములుగానే కలిగి, స్వేచ్ఛానుసారముగా పుణ్యపాపకర్మముల నాచరింగుచు సంసారపంకిలాఖాతంబునం జిక్కుకొనిరి. పరోపకారకార్యము పుణ్యకర్మ మనుటయును పరాపకారకార్యము పాపకర్మ మనుటయును సమస్తాస్తికమతసమ్మతము. ["పరోపకారః పుణ్యాయ పాపాయ పరపీడనం."] అట్లయినను, వేదోక్తము లగు సత్యసంభాషణ సంధ్యావందనాదులు పుణ్యకర్మము లనియును మఱి యాచరణీయము లనియును ["సత్యం వద.", "అహరహ స్సంధ్యా ముపాసీతా."], వేదనిందితము లగు నసత్యభాషణ మద్యపానాదులు పాపకర్మము లనియును మఱి త్యాజ్యము లనియును ["నానృతం వదేత్, నసురాం పిబేత్."], ఏతద్దేశీయాస్తికమతాచార్యు లందఱు నైకకంఠ్యముగా వక్కాణించియున్నారు.

విధికృత్యము లోకదృష్టికి దారుణము లయినను, అవి పాపకృత్యములు గానేరవు. శూరుఁడు ధర్మయుద్ధమున వైరిని చంపుట, కడుపునుండి స్వాభావికముగా వెలుపలకు వచ్చుటకు వలనుపడనంత స్థూలముగా పెరిఁగిన శిశువును వైద్యుఁడు శస్త్రముచేత చంపి వెలికిఁ దీయుట, నరహంతకునకు మరణదండనమును విధించుట మొదలగు నవి దారుణకృత్యములే యయినను, విధికృత్యము లగుటం జేసి పాపకృత్యములు గా వని తెలియందగును.

నరుం డెట్టి పని నొనర్పక సోమరియై కాలక్షేపము సేయుచుండునట్లు లార్షమతము బోధించుచున్న దని యన్యమతావలంబు లెల్లో కొంద ఱజ్ఞు లందురు. అట్లనుట సరి కాదు. పనులను తప్పకొనర్చుచు నీ లోకంబున నూఱేండ్లు మనవలె ననియును, తన పనుల యందు అపేక్ష గలవాఁడు సంసిద్ధి నొందు ననియు నార్షమతము సుస్పష్టముగా బోధించుచున్నది. [శ్రుతిః. "కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేచ్ఛతం సమాః." శ్లో. "స్వే స్వే కర్మ ణ్యభి

గు స్సంసిద్ధిం లభతే నరః."] కనుక తెలియనివారల పలుకుల నటుండనిత్తము.

పుణ్యకర్మములు వర్ణములకును ఆశ్రమములకును దగునట్లు నిత్యములుగాను నైమిత్తికములుగాను విభజింపఁబడియున్నవి. నిత్యకర్మములనఁగా ననుదినమును చేయఁదగినవి. నైమిత్తికకర్మములనఁగా నిమిత్తము కలుగునపుడె యాచరింపఁదగినవి. విహితకర్మముల నాచరించుటయును నిందితకర్మముల నాచరింపకుండుటయును విధి. కావున, విహితము లయిన కర్మముల నాచరింపకున్నను, నిందితము లయినవాని నొనర్చినను జీవున కధోగతి కలుగును. ["అకుర్వ న్విహితంకర్మ నిందితంచ సమాచరన్, ప్రసజ్జం శ్చేంద్రియార్థేషు నరః పతనమృచ్ఛతి."] ఇట్టి పుణ్యపాపకర్మముల ఫలము ప్రారబ్ధముగాను సంచితముగాను ఆగామిగాను నేర్పడును. ప్రారబ్ధమనఁగా గతజన్మములయందు ఆచరించిన కర్మముల ఫలము. సంచిత మనఁగా నీ జన్మమున నిప్పటి కార్జించియున్న కర్మముల ఫలము. ఆగామి యనఁగా నీ జన్మమునను భావిజన్మములయందును ఆర్జింపఁబోయెడి కర్మముల ఫలము. పుణ్యకర్మముల ఫలము స్వర్గాదిలోకంబులం బొందించి, తదంతంబునందు మరల నీ లోకంబున నుత్కృష్టజన్మంబును సుఖంబులను కలిగించును. ["క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి."] పాపకర్మముల ఫలము రౌరవాదినరకంబులం బొందించి, తదంతంబునందు మరల నీ లోకంబున నికృష్టజన్మంబును దుఃఖంబులను కలిగించును. అట్లే పుణ్య పాప మిశ్రకర్మముల ఫలము సామాన్యజన్మంబును సుఖదుఃఖ మిశ్రత్వంబును కలిగించును. ఇట్లు కర్మముల ఫలము జన్మపరంపరనే కలిగించుచుండుటవలన జీవులకు జన్మరాహిత్యమును నిత్యసుఖమును గోరకుట దుర్లభంబు. మఱి కర్మఫలబంధమోక్ష మెట్లు కలుగును? పాదంబున గ్రుచ్చుకొన్న కంటకంబును వేఱొక కంటకంబుచేతనే తీయునట్లు చిరకాలంబునుండి యవిచ్ఛిన్నముగా నున్న కర్మఫలబంధమును కర్మాచరణముచేతనే యూడఁదీయవలె నని మన పుస్తకము లుద్ఘోషించుచున్నవి. అయినను, కర్మాచరణమువలన కర్మఫలాభివృద్ధి యగుచునే యుండుటం బట్టి యకర్మముచేత అనఁగా కర్మత్యాగముచేత కర్మఫలము కలుగకుండు నని కొందఱనుచున్నారు. కాని, అది సాధ్యమా? ఎన్నటికిని గాదు. మనము మన మనస్సుచేతనో వాక్కుచేతనో యింద్రియములచేతనో ప్రతిక్షణమును నేదయిన నొక పనిని తప్పక చేయుచుండుటయును, పనులను చేయకుండు మేని మనకు శరీరయాత్రయైనను సిద్ధింపకుండుటయును, జగమంతయు పనులతోడనే ప్రవర్తిల్లుచుండుటయును మనకు బాగుగా తెలియును. ["నహి కశ్చిత్ క్షణమపి జాతు తిష్ఠ త్యకర్మకృత్.", "నియతం కురుకర్మత్వం కర్మజ్యాయో హ్యకర్మణః, శరీరయాత్రాऽపిచతే నప్రసిద్ధ్యే దకర్మణః." "ప్రవృత్తి లక్షణంకర్మ."] కాఁబట్టి బంధమోక్షముకొఱకు ఫలమును మాత్ర మపేక్షింపక కర్మములను సలుపుచునే యుండవలెను. అట్లు చేయుచున్నచో కర్మబంధవిముక్తి యెట్లగు ననిన, అందులకు గ్రంథస్థ ముదాహరణపూర్వకముగా నిట్లు వ్రాయఁబడెను: ఒకనికి పైతృకసంపత్తి వేయి రూపాయలు గలవు. అతఁ డింతదనుక నార్జించి నిలువగా నుంచుకొన్నవి యింకొక వేయి రూపాయలు. మఱియు నాతనికి సాంవత్సరికాదాయ మొక వేయి. ఇట్లుండ, అతండు తనకు ఘనము లేకుండఁ జేసికొనవలె నన్నచో, ఏమి చేయవలెను? తన రాఁబడిని వదలుకొని, ఇంతదనుక తనయొద్ద నిలువగా నున్న విత్తమును వెచ్చింపవలసి యుండును గదా. పాఠకులారా! పైతృకమును ప్రారబ్ధముతోడను, ఇంతదాఁక నిలువగా నున్న ధనము సంచితముతోడను, రాఁబడి నాగామితోడను పోల్పందగు. పుణ్యపాపఫలరహితకర్మములనే చేయుచుండుటవలన నాగామి కలుగదు. అనుభవించుచుండుటవలన ప్రారబ్ధమును సంచితమును తఱుఁగును. ["నాభుక్తం క్షీయతే కర్మ."] ఇట్లు కొంతకాలమునకు కర్మశూన్యమయి, బంధవిముక్తి సంభవించును. కోరికలతోడనే పనులను చేయఁబూనినచో కోరికలకును కామ్యకర్మాచరణమునకును మితి యుండదు. అందువలన బంధవిముక్తి గాదు. కావున కామ్యకర్మాచరణ మనుచితము. ["అయుక్తః కామకారేణ ఫలే సక్తో నిబధ్యతే."] ఫలము నపేక్షింపక మన మాచరించు విధికృత్యముల ఫలములు మనకు చెందవు. మన మనస్సునకట్టి స్వాతంత్ర్యము గలదు. ["మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః."] తెన్నగా నాలోచింపఁగా, అకర్మ మనునపుడు కర్మత్యాగ మనుటకంటె త్యక్తఫలకర్మ మనుటయే యుక్తియుక్తము.

ఏదేని యొక పనియందు మనస్సును లగ్నము సేయకుండుమేని, అది సాధారణముగా దుష్కార్యాచరణమునందే ప్రవర్తించుచుండును. కనుక బుద్ధిమంతులు సర్వదా పుణ్యకర్మసాధనచింతనమునే చేయుచు తత్ఫలమాత్రమును కోరకుందురు. ["యుక్తః కర్మఫలం త్యక్త్వా శాంతి మాప్నోతి నైష్ఠికీం.", "అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మకరోతియః, ససన్న్యాసీచ యోగీచ ననిరగ్ని ర్నచాక్రియః."]

ప్రకృతివలన సత్త్వరజస్తమోగుణములు కలిగెను. ["సత్త్వం రజస్తమ ఇతి గుణాః ప్రకృతిసంభవాః."] అందు జ్ఞానకారణం బయిన సత్త్వగుణమాహాత్మ్యంబుచేత నిష్కామ్యకర్మములను, లోభకారణం బయిన రజోగుణమహిమంబుచేత కామ్యకర్మములను, ప్రమాదమోహాదికారణం బయిన తమోగుణప్రభావంబుచేత దుష్కర్మములను నరుండు సేయుచుండును ["సత్త్వా త్సంజాయతే జ్ఞానం రజసో లోభ ఏవచ, ప్రమాదమోహౌ తమసో భవతోऽజ్ఞాన మేవచ."] కాఁబట్టి ప్రపంచమునందు సత్త్వగుణము నలవరించుకొన సర్వదా ప్రయత్నించుట యావశ్యకము.

నిష్కామ్యకర్మాచరణముచేత చిత్తశుద్ధి కలుగు ననియును ["కర్మణాచిత్తశుద్ధిః."], చిత్తశుద్ధి కలుగుటవలన జ్ఞానము లభించు ననియును, జ్ఞానముం బట్టి మోక్ష మనియును ధీమంతు లందురు. ["శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పర స్సంయతేంద్రియః, జ్ఞానం లబ్ధ్వా పరాం శాంతి మచిరే ణాऽధిగచ్ఛతి."] ఇందు జడరూపకకర్మమును సలుపుచుండుటవలన చిద్రూపకజ్ఞాన మెట్లు సిద్ధించు ననుసందేహము

కొందఱికి తోఁపవచ్చును. విజ్ఞులారా! ప్రారబ్ధసంచితకర్మదోషము వలన కలిగిన యజ్ఞానము జ్ఞానము నావరించియుండును. ["అజ్ఞానేనావృతం జ్ఞానం తేన ముహ్యంతి జంతవః."] అనుభవముచేత తద్దోషము క్షయించుటవలనను నిష్కామ్యకర్మాచరణముచే నింక నట్టి దోషము జనింపకుండుటవలనను క్రమక్రమముగా జ్ఞాన మభివృద్ధిం జెందు నని తెలియవలయు.

"అవశ్య మనుభోక్తవ్యం కృతం కర్మ శుభాఽశుభం." అనఁగా నొనర్పఁబడిన సుకర్మదుష్కర్మముల ఫలము ననుభవించియే తీరవలెను. "జ్ఞానాగ్ని స్సర్వకర్మాణి భస్మసా త్కురుతే తథా." అనఁగా జ్ఞానాగ్ని యన్ని కర్మములను నశింపఁజేయును. ఉపరిలిఖిత వాక్యద్వయమునకు వైరభావ మున్నట్లు తోఁచుచున్నను, నిజముగా నట్టిది లేదు. ఏల యనఁగా, అనుభవమువలన ప్రారబ్ధసంచితకర్మఫలము క్షీణించుచు నాగామికర్మఫలోత్పత్తి కాకుండునప్పుడే జ్ఞానోదయ మగును. జ్ఞానాగ్ని యనుటవలన అభివృద్ధి నొందిన జ్ఞాన మనుట స్పష్టము. కనుక సంపూర్ణజ్ఞానము గలవానికి కర్మబంధ ముండదని నచో నెట్టి విప్రతిపత్తియు నుండదు.

ఆర్యులారా! పైని వ్రాయఁబడిన వ్యాసమువలన మనము ఫలాపేక్షను విడిచి సంతోషమును సత్కర్మములనే చేయుచుండవలె నని యేర్పడెను గదా. మన క్షేమముకొఱకును దేశక్షేమముకొఱకును మన మటువంటి కర్మములనే నిరంతరము నాచరించుచుండుటకు మనకు మనస్థైర్యమును దేహదార్ఢ్యమును భగవంతుఁడు ప్రసాదించు గాక!

అస్తమయము

కోపల్లె శివకామేశ్వరరాయకవి గారు

పగటి నడకల బడలిన మొగ మొకింత
చెన్ను దఱుఁగంగ గృహమును జేరవచ్చు
మగని కెదు రేఁగుఁ జెంగావి మడుఁగు గట్టి
వారుణీదిక్సతీమణి ప్రమద మలర. ౧

తే. అర్ఘ్యపాద్యంబు లొసఁగిన నవి గ్రహించి
కనుఁగ దుమ్ము గ్రమ్మిన పాదకమలములను,
తజ్జలము రాగమునఁ బొల్చెఁ దత్క్షణంబ,
రాగసంకలితంబు సర్వంబు నచట! ౨

తే. ప్రియుఁడు ప్రియురాలి ప్రణయంపుఁ జెయిదములకు
నలరు నత్తఱిఁ, గించిదుష్ణానలమ్ము
పొంతఁ గల మంచుగడ్డయవోలె కరిన
తను విడిచి ప్రణయపయోనిధాన మయ్యె. ౩

తే. దుర్నిరీక్ష్యంపు తైక్ష్ణ్యంబుఁ గ్రోచికొనఁగ
వాడిపోయిన తల లెత్తె వ్రతతు లెల్ల,
మలయపవనుండు మెలమెల్ల మసలుచుండె,
పసుల కాపరి యింపుగాఁ బాడుచుండె. ౪

తే. అల లొకటితో నొకటి ముచ్చటాడికొనుచు
మరులు గొలుపు శ్రవఃపేయమాణకలని
నాదపీయూషరసనిధానంబు లయ్యె,
మొగ్గ లెల్లను విచ్చి ప్రమోద మొసఁగె. ౫

తే. ఆఁకటిని బట్టఁగాలేక యుంటి కంటి
కరిగెఁ బసు లెల్ల క్రుంఘఁ బ్రణయంపుఁ దీఁగ
వాడ; నిప్పుగు బలు పొంది ప్రబలు లీవ
గూర్పఁగ శకుంతదంపతుల్ గూండ్లఁ జేరె. ౬

తే. గాయకులు కవు ల్వాహినీతోయములఁ
బట్టఁ బులినతలంబులఁ బవ్వళించి
ప్రకృతిరామణీయకముచే భావ మలగ,
పాడిరి కవన ల్లిరి పరవశు లయి ౭

తే. కావి వలిపెము లట్టి మైఁ దావి ప్రబ్బ
చందన మలంది, వేణిఁ బువ్వులు దురిమి
పగటి బడలిక నడతెంచు భర్త సేవఁ
దీర్ప నెదు రేఁగు పూఁబోండ్ల తియ్యఁదనము. ౮

తే. శమితపఃయుక్తై బ్రాహ్మణు ల్సర్వసృష్టి
చిత్రములను బ్రహ్మానందచిద్విలాస
ములను దెలుపఁ దత్కర్త సమ్ముఖముకొఱకు
ధ్యాననిలుతిఁ జూపించు నేత్రద్వయంబు. ౯

తే. బగము తఱి జూచి ప్రణయమజ్జనము సేయు
తగవు గాంచి పడంతి హ స్తమును బూని
చిఱునగవు నెమ్మొగమ్మునఁ జిందులాడ
తగవుమైఁ జేరె నినుఁడా సంధ్యాగృహమ్ము. ౧౦

విశ్వనాథనాయకుఁడు — రాజభక్తి

వెన్నెలకంటి అప్పారావు గారు

ఆంధ్ర సోదరులారా! మన రాజధాని యందలి మధుర మండలమునకు ముఖ్య పట్టణ మగు మధురాపురి నొక్కమాఱు సందర్శింపుఁడు. ప్రస్తుత మా పట్టణము మన రాజధానియందు రెండవ పట్టణమై సకల సౌభాగ్యశోభితంబై ద్రవిడదేశమధ్యంబున నలరారుచున్నది. ఆ పురియందు మండలన్యాయాధిపతి యెచ్చో న్యాయవిచారణ చేయుచున్నవాఁడో గమనింపుఁడు. మండలాధికారి మొదలగు నుద్యోగస్థు లెందు కచ్చేరీలు చేయుచున్నవారో తిలకింపుఁడు. ప్రభుత్వోద్యోగులు సభలు చేయుటచేతనే కాక పట్టణంబున కెల్ల శోభ నిచ్చు సౌధరాజంబు లెవ్వియో విలోకింపుఁడు. అయ్యవి జగద్విఖ్యాతంబు లగు తిరుమల నాయకుని సౌధరాజంబు లని తమలో కొందఱకు తెలియవచ్చును. ఒక్క సౌధనిర్మాణముచేతనే కాక, అనేక విశేష గుణంబులచే తమిళరాష్ట్రమునందు వన్నెయు వాసియు ఖ్యాతియు, భూతియు గడించి నేఁటివఱకును దాక్షిణాత్యుల స్తోత్రములకు పాత్రుఁ డైన తిరుమలనాయకుఁడు ఆంధ్రుఁడు. ఇతఁడు మధురరాజ్యమును అసదృశముగ పరిపాలనం బొనర్చి కీర్తిశేషుం డయ్యె. ఈతని కుమారులగు చొక్కనాథుఁడును ముద్దళగిరియు కామేశ్వరకవిని తమ యాస్థానమునం దుంచుకొని సత్యభామాసాంత్వనమను గ్రంథమునకు కృతిపతు లై ఆంధ్రభాషోద్ధారకులైరి. 'రామేశ్వరమునకు సమీపమున నుండు మధుర యేడ? ఆ రాజ్యమును ఆంధ్రరాజులు పరిపాలించు టేడ?' అని పాఠకులు సందేహింపవచ్చును. అది యెట్లో తెలుపుటకే యీ చిన్ని వ్యాసమును వ్రాయుచున్నాఁడ.

శూరులను చూచిన నా డెంద ముప్పొంగును. వారి చెయిదములు తిలకించిన గగుర్పాటు కలుగును. వారి గుణస్తోత్రంబులు వినుచుండిన పరవశత్వము కల్గును. ఇంత యేల? వీరారాధనయే సకలదురితవిమోచనమునకును ధర్మసాధనంబునకును మార్గం బని పలుమాఱు తలఁచెద. అసాధారణప్రజ్ఞ కలవాఁడే ధీరుఁడు. వాని చేష్టలు వింతగొల్పునవిగా నుండును. అందుచేత వానికి లోపములు గూడ నుండవచ్చును. ఉన్న నేమి? సర్వేశ్వరుఁడు తన యంశలలో నొక్కదానిని గాని పెక్కింటిని గాని అత్యున్నతస్థితియందు వీనిలో మూర్తీభవించునట్లు చేయుటచే వీరారాధన కర్హుఁ డగుచున్నాఁడు. ఎట్టి యసాధారణగుణగణముచే నొప్పారువాఁ డైనను ఒక దేశపు శూరాగ్రేసరుఁ డు మఱియొక దేశస్థునకు ఆరాధనార్హుఁడు కాకపోవచ్చును. నెపోలియన్ చక్రవర్తి గాని బిస్మార్కు రాజధురంధరుఁడు కాని ఆంగ్లులకు పూజార్హుఁడు కాఁజాలఁడు. ఆంగ్లు లారాధింపఁదగినవారు షేక్స్పియరు నెల్సన్ విల్లింగ్టన్ మొదలగువారు. ఈ కారణముచే నాంధ్రవీరుల గుణగాన మన నాకు మహోత్సాహజనకముగ నుండును. ఇయ్యదియే ఆంధ్రమాతృస్తవ మని కూడ నేను భావించువాఁడ. తన పుత్త్రుని మాహాత్మ్యమును పొగడుట కినుటకంటె జననికి సంతస మెద్దానిచే నధికముగ కల్గును? నాగమ్మనాయకుఁ డను నొక గాజుల బలిజకులస్థుఁడు శ్రీమన్మహారాజాధిరాజ రాజపరమేశ్వర మూరురాయరగండ శ్రీ కృష్ణరాయలకు కుడిభుజం బై అతని దిగ్విజయయాత్రలందు కుడు సహాయభూతుఁడై అతని మన్ననలకు పాత్రుఁడై అతని ముఖ్యసేనానులలో నొక్కఁడుగ నుండి అతని కాలముననే కాక సదాశివరామరాయల కాలమునఁ గూడ సామర్థ్యము కల సేనాని యని పేరు వహించెను. ఇతఁడో యీతని పూర్వులో మధ్యాంధ్రదేశమునుండి దక్షిణదేశమునకు వలసపోయి యచ్చట తమ యపారప్రజ్ఞచే శూరాగ్రేసరులై మహాసేనానులై, రాజనీతి ధురంధరులై విజయనగర సామ్రాజ్యమును కంటికి రెప్పవలె కాపాడి ఆంధ్ర నామమునకు మఱింత విఖ్యాతి కలిగించిరి. దురదృష్టవశముచే మన నాగమ్మనాయకుని వంశస్థు లిప్పుడు మధురరాజ్యము నేలు భాగ్యము లేకపోయినను ఇతని కుమారుఁడగు విశ్వనాథనాయకునిచే వసతు లేర్పఱుపఁబడిన కమ్మవారు మొదలగువా రనేకులు ఇప్పటికిని సుస్థిరముగ నివాసము లేర్పఱచుకొని తమిళుల మధ్యమున నివసించుచున్నవారు. వారిలో కొంద ఱిప్పటికిని జమీందారులై యున్నారు. ప్రస్తుతపు మైసూరు రాజ్యమునకన్న మిన్నగ

నుండవలసిన మధురరాజ్యమును దాని నేలు వంశమును నశించినను, మధురరాజ్యసంస్థాపనాచార్యుని చారిత్రము మాత్రము నశించినది కాదు. అది చెన్నపురియందలి ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారముయొక్క సొరగులలో దాఁగియున్నది. ఆ చారిత్రమును చదువునప్పు డెట్టి యాంధ్రున కైనను ఇట్టి మహావీరులా ఆంధ్రనామమునకు కీర్తి తెచ్చినది యని తోఁపకపోదు.

నాగమ్మనాయకునకు చాల కాలమువఱకు సంతానము లేమింజేసి చివరకు కాశీవిశ్వనాథుని సేవించుటచే నైన తనకు మనోరథసిద్ధి యగు నని తలఁచి కాశి చేరి అందు ధర్మపత్నీసహితంబుగ కొంత కాల ముండెను. ఆ మహానుభావుఁడు సాక్షాత్కరించెనో యనునట్లు తన యర్ధాంగికి గర్భిణీసూచనలు గన్పట్టెను. ఆ మహానుభావుని మహిమచే కలిగినవాఁడు గనుక తమ కుమారునకు విశ్వనాథుఁ డని నామకరణము చేసిరి. ఇతని జనన మెప్పుడో మనకు స్పష్టముగ తెలియదు. కాని, ఇతఁడు పదునాఱు పదునెనిమిది వత్సరము లగునప్పటికి కృష్ణరాయల యల్లుఁ డగు అళియ రామరాజు (1541—1565) నిరంకుశముగను దేదీప్యమానముగను పరిపాలించుచుండుటవలనను, విశ్వనాథనాయకుఁడు క్రీ. శ. 1559-వ సంవత్సరమున మధురమండలమునకు పరిపాలకుఁడుగ నియమింపఁబడినట్లు చరిత్రకారులు నిర్ధారణ చేయుటవలనను, ఇతఁడు 1530-1540 సంవత్సరముల మధ్యమున జనించియుండవచ్చు నని మనము నిర్ధారణ చేయవచ్చును. ఎట్లైయినను, ఇతఁడు చిన్న ప్రాయముననే మధురమండలమునకు పరిపాలకుఁడుగ నియమింపఁబడె ననుట నిశ్చయము. ఇతఁడు బాల్యమునుండిన రామరాయల యాస్థానమునందు చనువు మెయి ప్రవర్తించుచుండుటచేత, ఇతని ధైర్యస్థైర్యాది గుణము లన్నియు విద్యానగరమునందే కాక పలుచోట్ల ప్రశంసాపాత్రము లయ్యెను. ఇట్లుండ, విజయనగరమునందు మహానవమి విజయదశమి దివసములలో ప్రతివత్సరమును మహోత్సవములు పెక్కులు జరుగుచుండుటవలన కర్ణాటసామ్రాజ్యవైభవ మంతయు ఆ దినములందే చూడఁదగినదిగా నుండెను. విజయనగరసామ్రాజ్యమునందలి యాచారము ననుసరించియే నేఁటికిని మైసూరునందు దసరా యుత్సవములు మహావైభవముతో జరుగుచున్నవి. ఈ యుత్సవములలో నాకాలమున నొక మహిషమును వధించుట గొప్ప వేడుకగా భావింపఁబడుచుండెను. విజయదశమికి ముందు దినములలో రాయలవారు బంధుసమేతముగా విజయనగరపరిసరారణ్యములం దాఖేటము సల్పి ఒక గొప్ప మహిషమును సజీవముగా పట్టుచుండెడివారు. అదియే విజయదశమినాఁడు వధింపఁబడు జంతువు. ఆ మృగము ఒకే దెబ్బచే వధింపఁబడవలె ననియు, అట్లు దాని మెడ ఒక దెబ్బచే తెగకపోయెనేని అది సామ్రాజ్యవినాశమునకు కారణ మనియు సర్వజనుల నమ్మకము. ఈ వత్సరము వేఁటయందు చిక్కిన దున్నపోతు అతిబలాఢ్యమైనందున దాని మెడ నొక్క వ్రేటున నఱకు నారు రాజ్యమునందు కలరా యని మంత్రు లాదిగ సర్వజనులును సందియ మందసాగిరి. ఈ సందియము నివారించుటకై రాయలవా రొక గొప్ప సభ చేయఁగా, విశ్వనాథుఁడు తప్ప ఆ పనికి మఱియొకఁ డర్హుఁడు కాఁడని సభవారు నిర్ణయించిరి. ఈ సందర్భమునందే కాఁబోలు కాంచీపురనివాసుఁ డగు "ఆర్యనాయక ముదలి" యను నొక జ్యోతిషుఁడు ప్రాముఖ్యమునకు వచ్చి తరువాత విశ్వనాథునకు కుడిభుజం బై మహాసేనాధిపతిగ దక్షిణహిందూస్థానమం దంతటను మహావిఖ్యాతి గాంచినవాఁడు! అప్పుడు రామరాజు విశ్వనాథుని పిలిచి "నీవు బాలుఁడవుగ నున్నావే, నీ వీ కార్యమును నెఱవేర్పఁగలవా?" యని యడిగినప్పుడాతఁడు "నే నీ కార్యమును నెఱవేర్పఁజాలనేని దేవిని తృప్తిపఱచుటకై నన్నే బలిగా నిచ్చి మన పట్టణంబునకు రానుండు కీడును తొలఁగింపుఁడు" అని ప్రత్యుత్తర మిచ్చెను. రాయలవారి యాయుధాగారము తాను ప్రవేశించుటకును అందు తాను కోరెడు ఖడ్గమును తాను తీసికొనుటకును సెల వొసంగుఁ డని ప్రార్థించెను. అందులకు రామరా జియ్యకొనెను. ఆయుధాగారమునుండి రెండు మూరల పొడవును ఎనిమి దంగుళముల వెడల్పును గల ఖడ్గమును గైకొని పురజనులును మంత్రివర్గమును, రాజబృందమును హాహారవంబులు సేయుచుండ అర్ధరాత్రమువేళ మహిషకంఠము నొక్క వ్రేటున తెగనఱికి రాయల యనుగ్రహమునకును పురజనుల స్తోత్రములకును మఱింత పాత్రుఁ డయ్యెను. ఇట్లితఁడు దినదినప్రవర్ధమానముగ కీర్తిప్రదీపకుఁ డగుచుండ, ఇతని జనకుఁ డగు నాగమ్మ

నాయకుఁడు మఱియొక విధముగ మధురయందు ప్రఖ్యాతుఁ డగుచుండెను. తంజావూరు రాజగు 'వీర సేగరచోళన్' అను నతఁ డక్రమముగ మధురరాజగు 'చంద్రసేగరపాండ్యన్' అను రాజును తఱిమివేసి అతని రాజ్య మాక్రమించుకొనుటచే, మధురరాజు రాజరాజగు విజయనగరరాయలవారికి తనయెడ జరగిన యన్యాయమును గుఱించి మొఱ్ఱ లిడుకొనఁగా, తంజావూరు రాజును శిక్షించుటకును మధురరాజ్యమును మధురరాజున కిప్పించుటకును రాయలవారు మొదట నాగమ్మ నాయకుని మధురకు సేనాపతిగా పంపిరి. నాగమ్మ రామరాజు నుత్తరువును శిరసా వహించి కృతకృత్యుఁడై మధురరాజ్యమును చంద్రశేఖరపాండ్యన కిప్పించి తాను విచారణకర్తగను దక్షిణమున విజయనగరసామ్రాజ్యప్రతినిధిగను నుండెను. చంద్రశేఖరపాండ్యన్ నాగమ్మ తృష్ణాగ్నికి ఇంధనమై కృశించుచుండ, అది కార్చిచ్చయి మండసాగెను. విద్యానగరసామ్రాజ్యవైభవము కూడ నాగమ్మ నేత్రములకు తాళినది కాదు. స్వశక్తియందును స్వబలమునందును అతనికి విశ్వాసము గాఢమయ్యెను. తన యేకపుత్త్రుఁడు రాజధానియం దున్నవాఁ డనియు అందుచే నతనికి కీడు నాటిల్లవచ్చు ననియు కూడ అతనికి తోఁపదయ్యె. "వినాశకాలే విపరీతబుద్ధి" యనునది తని కిప్పుడు పూర్ణముగ వర్తించెను. 20,000 కాల్బలమును 20,000 అశ్వభటులను 6,000 ఏనుఁగులను ఆయత్తపఱచుకొని రాయల సైన్యమునే మార్కొనుటకు సంసిద్ధుఁ డాయెను. నాగమ్మనాయకుని ద్రోహాలోచన లెట్లో రామరాయలకు తెలియఁగనే, అతఁడు క్రోధనిర్దళితమనస్కుండై క్రోధారుణనేత్రుండై ముఖ్యమంత్రులయొక్కయు ముఖ్యసేనానులయొక్కయు సభ యొక్కటి కావించి "సేనానులారా! కృతఘ్నుఁడును రాజద్రోహియు నగు నాగమ్మనాయకుని తల తెచ్చువారు మీలో నొక్కరైన లేరా?" యని ప్రశ్నింప, సభవా రందఱు నొకరి మొగము నొకరు చూచుకొనసాగిరి. ఏల యన, నాగమ్మనాయకుఁ డసాధారణప్రజ్ఞ కలవాఁడు; వానిని జయించుట కసాధారణప్రజ్ఞ కలవాఁడే కావలెను. అప్పుడు సభ నలంకరించియుండు విశ్వనాథనాయకుఁడు లేచి "స్వామీ! తాము నాకు సెలవిచ్చినచో నేను దానిని తెచ్చి తమ పాదములకడ నునిచెద" నని ప్రత్యుత్తర మిచ్చెను. అప్పుడు రామరాజు "నీవు పోయి మీ తండ్రితో చేరెదవా?" యని ప్రశ్నించెను. దానికి విశ్వనాథుఁడు నిర్భయముగ "ఏలినవారి యుప్పు తినుచున్న నాకు తమ సేవకన్న నెక్కుడెద్దియు లేదు. నా జనకుని శిక్షించుట నాకు కడు ఘోరమైన కార్యము కావచ్చును కాని, నా జనకుని మీఁది ప్రేమకన్న తమ సేవయే యధికమని నేను భావించువాఁడ. కనుక తమ యాజ్ఞమేరకు ప్రవర్తించువాఁడ" నని జవాబిచ్చెను. విశ్వనాథుని యీ పలుకులు విని సభవా రందఱు నివ్వెఱపాటు చెందిరి. విశ్వనాథుఁడు తనకు వలసిన సేన లన్నియు కూర్చుకొని తండ్రి మీఁదికి దండు వెడలెను. తన సుతుఁడు తనపైకి దండెత్తి వచ్చుచున్నాఁ డను వార్త వినిన దాదిగ నాగమ్మనాయకుఁడు తన కోటను మఱింత బలపఱచుకొని కుమారు నెదుర్కొనుట కాయత్తుఁ డయ్యెను. మధురలో జనకసుతుల కిద్దఱకును ఘోరసంగరం బయ్యె. చివరకు జనకుఁడు సుతుని చేతిలో సజీవముగ చిక్కువడియె. జనకుని విజయనగరమునకు కొనివచ్చి రాయల పాదముల మీఁద పడవైవ, రామరాజు విశ్వనాథుఁడు చూపిన యీ రాజభక్తికి తృప్తినొందక, అతని సింకను పరీక్షించి చూడవలె నని తలఁచి కాఁబోలు తన ప్రతిజ్ఞానుసారముగ నాగమ్మ తల త్రెంపఁబడవలె ననియు ఆ కార్యము విశ్వనాథుఁడే చేయవలె ననియు నాజ్ఞాపించెను. ఈ వార్త వినిన తరువాత విశ్వనాథుని మనసెంత తత్తఱపాటు నొందెనో విశ్వనాథుని జనని హృదయ మెంత యాకులత చెందెనో పురజనులు రామరాజు నెంత కరినముగ దూఱిరో, పాఠకులారా, మీరిప్పు డూహింపఁగలరా? ఇంతటి కరినపరీక్ష యూరపు ఖండమునందలి పూర్వకాలపు రోమనులందును స్పార్టనులందును గానవచ్చునేమో కాని మఱియొక జాతియందు కానరాదని తోఁచెడిని. ఈ కరినపరీక్షకును విశ్వనాథుఁడు వెనుదీసినవాఁడు కాఁడు. ఏలినవారి చిత్తానుసారము ప్రవర్తించుటకు సంసిద్ధుఁడై పురజను లందఱు విలోకించుచుండ నొక నియమితదివసమున తండ్రి తలఁ ద్రెంచుటకు వధ్యస్థానమున కేతెంచెను. విశ్వనాథుఁడు ఖడ్గ మెత్తి నఱుకఁబోవునప్పుడు రామరాజు విశ్వనాథుని వారించి అతని రాజభక్తికి మెచ్చుకొని అతనిని మధురరాజ్యపాలకుఁడుగ నియమిం

కేసరియొక్క రత్నత్రయములు



“కేసరికుటీరం” ఆయుర్వేద ఔషధశాల

బందరువీధి, మద్రాసు.

కోరినవారికి మా పెద్ద క్యేటలాగు ఉచితముగా పంపబడును.

చెను. ఇది క్రీస్తుశకము 1559-వ సంవత్సరమున జరగి యుండవచ్చును. ఇది మొదలు ఇతని వంశజులు మధుర రాజ్యమును దాదాపు 200 సంవత్సరములు నిరుపమానముగ పరిపాలించి ప్రజారంజకులైరి. ఈ వంశములో విశ్వనాథుని తరువాత మిక్కిలి ప్రఖ్యాతిం గాంచిన తిరుమలనాయకుడు (1623-1659) మధురను పరిపాలించు నప్పటికి దాని విస్తీర్ణము 37,037 చదరపు మైళ్ళయి యుండెను. ఇంతటి రాజ్యమును స్థాపించినవాడే కాక విశ్వనాథుడు పెక్కు కారణములచే కడు ప్రఖ్యాతుండుగ నుండెను. ఇతని దేహబల మత్యద్భుత మనుటకు లకు పైని వివరింపబడిన మహిషవధయే చాలినను, ఇంకను పెక్కు లున్నట్లు తోచెడిని. పంచపాండ్య లను రాజులను ముష్టియుద్ధములో నొక్కమాటుగ నోడించినట్లు వ్రాయబడియుండుటను చూడ, ఇతం డసాధారణ శరీరబలము కలవాం డని రూఢిగ చెప్పవచ్చును. ఇతని శరీరబలమునకు తోడు బుద్ధిబల మధికముగ నుంటచే, ఇతనిని శూరశిఖామణి యనియే కాక రాజకార్యధురంధరుం డని కూడ చెప్పవలసియున్నది. ఇతండు తన తండ్రిని పట్టుకొనుట కితరులను పోనీయక తానే బయలువెడలి జనకుని ప్రాణములను కాపాడుట ఉత్తమ రాజనీతి యని చరిత్రకారు లుద్ఘోషించుచున్నారు. దక్షిణహిందూస్థానమున పాళెగార్ల నేర్పాటు మొదట నితండే చేసినట్లు చరిత్రకారులు వ్రాసియున్నారు. ఇది సామాన్య మైన పని కాదు. తాను తమిళుల మధ్యమున నివసింపవలసియుండుటచే తాను స్వజనమునే నమ్మి వారినే పాళెగారులుగా నేర్పాటుచేసి, వారు తనకు రాజ్యభారమును వహించుటయందు సహాయులుగ నుండునట్లు చేసెను. ఇట్లగుటచేం తమిళులలో పాళెగార్లు లేరని కాదు. వారిలో కూడ రాజభక్తిచూపిన వారు పాళెగాండ్లైరనుటకు సందియము లేదు. కాని, మొత్తముమీంద విశ్వనాథుని కాలముననే చాలమంది యాంధ్రులు దక్షిణమున కేగి తమిళుల మధ్యమున వసతు లేర్పఱచుకొని రనుటకు ప్రాచ్యలిఖితపుస్తక భాండాగారమందుండెడు వ్రాతపత్రములే సాక్ష్యమిచ్చుచున్నవి. కనుక విశ్వనాథుని కాల మాంధ్రులకు పవిత్ర మైనది. ఇది వారి వలస కాలము. స్వస్థానముతోడను స్వజీవనముతోడను అసంతృప్తి జనించి, ఖ్యాతియు భూతియు సంపాదింపవలెనను కుతూహలము కలిగినం గాని, ఏ జాతియు స్వస్థానములను వదలదు; వలసపోదు. స్వస్థానములను వదలుట యిప్పటికిని మన యాంధ్రదేశమున మిక్కిలి యగౌరవముగ భావింపఁబడుచున్నది. ఉత్తరమునుండి చెన్నపురి కేగుటయే కష్టముగ భావింతురు. కాని, విశ్వనాథుని కాలమున మాత్ర మాంధ్రుల కధికచలనము కలిగినట్లు చరిత్ర యుద్ఘోషించుచున్నది. ఇట్టి కాలమునే శూరుల కాలమని కూడ చెప్ప నొప్పును. ఈ మన కాలమున కాఱు వత్సరములకే కర్ణాటరాజ్యము పికాపిక లాయె కదా. దీనికి కారణము లెయ్యవి? ఒక జాతియొక్క శౌర్యాది గుణములు నశించినం గాని వారి రాజ్యము నశింప దని కదా పాశ్చాత్యుల సిద్ధాంతము. నాపై వర్ణనకును విజయనగరసామ్రాజ్యవినాశమునకును పరస్పరవిరోధములు కాన్పించుచున్నవి. చరిత్రపరిశోధకులు దీనికి సమాధాన మిత్తురుగాక. పాళెగాగుల పద్ధతి నేర్పాటు చేయుటయే కాక, విశ్వనాథుడు మఱియు పెక్కు ఘనకార్యములు చేసెను. ఇతండే శ్రీరంగదేవాలయమును గట్టించెను. "విశంగ" దేశములోని దొంగల నణంచెను. మధురరాజ్యములోని యడవుల నఱికించి భూములను సాగునకు యోగ్యపఱచి స్వజనమున కిప్పించెను. వ్యవసాయము వృద్ధిపఱచెను. రాజ్యమును చక్కగ పరిపాలించెను. ఇట్లితం డనన్యసామాన్యపరాక్రముం డైన రాజకార్యధురంధరుండై రాజభక్తుండై 13సంవత్సరముల 26 దివసములు మధురరాజ్య మేలి కీర్తిశేషుం డయ్యెను. ఇతడు సామాన్యజనులు చేయంజాలని కార్యములు పెక్కులు చేసెను. ఇట్లసాధారణకార్యములు చేయుట కితనిని పురికొల్పిన దెద్ది? అయ్యది రాజభక్తి గాని సామ్రాజ్యభక్తి గాని యని చెప్ప నొప్పును. ఇవి రెండును కానిచో వీరదేవతయే వీని నిట్టి కార్యములు చేయం బురికొల్పె నని యందమా? అట్లనుటకు వీలుపడదు. ఏల యన, ఇతని వంశస్థుం డగు తిరుమలనాయకుడు విద్యానగరసామ్రాజ్యము వినాశ మైన నూరు వత్సరముల తరువాత కూడ తాను రాయల భృత్యుండ ననియే చెప్పుకొనుచుండె నట! ఈ కాలమున విశ్వనాథుని పోలినవాం డుండెనేని, వాండు మహాదేశభక్తుండై వర్థిల్లు ననుటకు సందియ మేమి? ఈ కాలమున దేశభక్తి యెట్లు యువకులను స్వార్థత్యాగులుగ చేయుచున్నదో ఆ కాలమున రాజభక్తియు నట్లే యువకులచే సాహస కార్యములను చేయించియుండ నోపును.

కొండవీడు

చామర్తి రాజశేఖరరావు గారు

"పుట్టుగ దేశమం దొక యిదీయ రాజ్యంబు నా దిది జన్మభూమి, నేఁ
బుట్టిన దేశ మిద్దియని పొంగక ప్రాణము గల్గు నెవ్వఁడై?"

సీ. "పరరాజ్యపరదుర్గపరవైభవశ్రీలఁ
గొనకొని విడనాడు కొండవీడు,
పరిపంథిరాజన్యబలముల బంధించు
కొమరు మించిన ప్రోలు కొండవీడు,
ముగురు రాజులకును మోహంబు పుట్టించు
గుఱుతైన యురిత్రాడు కొండవీడు;
చటులవిక్రమకళాసాహసం బొనరించు
కటకాంతములకుఁ గూడు కొండవీడు;
జగదభోఘోటభపాలసంతి పరసవీర
భటనటానేకహాటకప్రకటగంధ
సింధురాహవహాహాశ్రీలఁ దనరు
దుర్గ్మ నపరావతికి జోడు కొండవీడు." — శ్రీనాథుడు

కాలపురుషుని పట్టాచమత్కారములు అవాఙ్మానసగోచరములు. అత్యాశ్చర్యగర్భితములు. అనంతపరిణామకారణములు. క్షణక్షణసంచలితములు. కొన్ని చిరకాలానుగతములైన యుత్తమవస్తువు లుత్తరక్షణమున నాశనము లగుచున్నవి. అనేక సంవత్సరముల నుండి మహోన్నతదశ ననుభవించిన మహానగరములును సుత్కృష్టసామ్రాజ్యములును నిరంతరైశ్వర్యములును కొలఁది కాలములో శిథిలములై నామమాత్రావశిష్టములై యున్నవి. శత్రుదుర్గమములై బలిష్ఠదుర్గములు నాశనదేవత పాలఁబడినవి. అయినను, సుప్రసిద్ధములైన యా సామ్రాజ్యములును ఆ యున్నతదుర్గములును చరిత్రలందు సజీవములై ప్రతిదేశభక్తుని హృదయమునందును సుస్థిరములై పరదేశయాత్రికులకు నేత్రానందకరములై సర్వజనులకును దర్శనీయములై మాతృదేశమునకు కళాభరణములై దక్షిణహిందూస్థానములోని యాంధ్రుల సామ్రాజ్యవిస్తారమును ఆంధ్రుల యుద్ధశాస్త్రనైపుణ్యమును ఆంధ్రుల రాజవిద్యావిశేషమును ఆంధ్రుల శిల్పకళాదక్షత్వమును ప్రపంచమునకు వేనోళ్లఁ జాటుచు ప్రస్తుతకాలమున తమ యున్నతిని గోలుపోయిన యాంధ్రులు నైతము మొకా నొకప్పు డత్యున్నతిని గలవారలనియు మహైశ్వర్యసంపన్నులనియు నుద్ఘోషించుచున్నవి. మఱియు సుప్రసిద్ధచరిత్రాత్మకములైన యట్టి పవిత్రప్రదేశములు క్షాత్రతేజఃపూరితులైన మన పూర్వుల పరాక్రమపౌరుషముల కాలవాలము లనియు స్వరాజ్యరక్షణము సందర్భమునఁ దమత్తులైన యనేకవీరయోధు లిట్టి స్థలములను రణరంగములుగాఁ జేసికొని శత్రుసైన్యమధ్యమునందు వీరవిహారము సల్పి వీరస్వర్గము నందఁగాని రనియు తెలియుటతోడనే ఏ యాంధ్రుఁడు పులకాంకితగాత్రుఁడు కాఁడు? స్వమతస్వరాజ్యసంరక్షణార్థమై ప్రాణము లర్పించిన యా వీరశిఖామణులచే పరమపావనములైన యా మహాదుర్గములనే యాంధ్రుఁడు దర్శింపకుండును? అహో! ఎన్ని శతాబ్దములు గడచినను కాలక్రమమున శిథిలము లయ్యును నెల్లింటి మాహాత్మ్యమును గోలుపోయినను చూపరుల హృదయముల నాకర్షించుకొనుచు వారి నాశ్చర్యపరవశులుగాఁ జేయుచు నా యున్నతశిఖరప్రాకారము లెంత శక్తిమంతములై యుండునో మన మూహింపఁజాలము. ప్రపంచములోని యట్టి సుప్రసిద్ధప్రదేశములు శిథిలము లయ్యెనని తలంపరాదు. అవి నామమాత్రము శిథిలములు. వానియందు నశింపని యొక యద్భుతశక్తి యున్నది. ఆ యద్భుతశక్తికి చలనము లేదు. సర్వకాల సర్వావస్థలయందు నది సుస్థిరమై యుండును. అదియే ప్రాణము. ఆ ప్రాణము అజరామరము. అట్లని చెప్పుటకు కొండవీటి దుర్గమే ప్రబలనిదర్శనము.

కొండవీటి దుర్గము ప్రస్తుతపు గుంటూరు మండలములో నున్నది. ఈ దుర్గము దక్షిణహిందూదేశమందలి యున్నతపర్వతదుర్గములలో నొకటి; మహాబలాఢ్యమై మిక్కిలి విఖ్యాతి చెందియున్నది. ఆ దుర్గమున్నతస్థితిలో నున్నపుడు సప్తప్రాకారములచేతను అనేకవిధము లగు పిట్టగోడలచేతను పరివృతమై అసం

ఖ్యాతు లగు సైనికులచే పరిరక్షింపఁబడుచు శాత్రవ భయంకరమై గుండెదిగులు పుట్టించుచుండెడిది. కోట చుట్టును నగాధ మగు కందకము పరివీరులకు భీతి గొలు పుచుండును. పర్వతోన్నత ప్రదేశములయందు బురు జులు నిర్మింపఁబడి, అందుండి బందూకులను గాల్చుట కును శత్రుసైన్యములతో పోరాడుటకును తగిన యేర్పా టులు చేయఁబడియున్నవి. యుద్ధసమయములందును సురక్షితము కాని సమయములందును కోటలోనివారు బురుజులపై నిలువఁబడి శత్రువుల రాకను పరీక్షించు చుందురు. ఈ దుర్గ మొక పర్వతముపై నిర్మింపఁబడు టచే మఱింత బలిష్ఠమై యభేద్యతరమై యున్నది.

పదునాలుగవ శతాబ్ద మారంభమున బగ ద్విఖ్యాత మగు నోరుగల్లు సామ్రాజ్య మస్తమించిన తరువాత కొండవీటి పాలకుఁ డగు పోలయ వేమారెడ్డి యను నతఁడు స్వతంత్రుఁడై ఈ దుర్గమును నిర్మించి చుట్టుపట్టుల నున్న యనేక సామంతరాజ్యములను జయించి యొక ప్రత్యేకరాజ్యమును స్థాపించెను. ఈ దుర్గమూలముననే యతని సంతతివారు తమ రాజ్యపు సరిహద్దుల నింకను వృద్ధిచేసి షాకనాటిసీమ నంతయును నూఱు సంవత్సరములవఱకవిచ్ఛిన్నముగా పరిపాలించిరి. వారు పాలించు కాలమున వారి ఖడ్గధాటికి కడ్డు లేక పోయెను. ఈ దుర్గముయొక్క బలమును చూచియే వారు రాజ్యవిస్తారము గావించుకొనిరి. పరరాజులు వారి దినదినాభివృద్ధిని గాంచి యసూయపడినను కొండ వీటి దుర్గనిర్మాణముయొక్క సామర్థ్యమును దుర్గము లోని బురుజులను బందూకులను గాంచి తమతమ యాస లను విడువవలసినవారైరి. ఇట్లు దాదాపుగా నొక శతాబ్దము గడచిన తరువాత, పదునాలుగు వందల యేఁబది నాలుగవ సంవత్సరమున నుత్కలదేశాధీశ్వరు లగు కటకరాజు లా దుర్గరహస్యములను గూఢచారుల వలన నెఱింగి యా దుర్గమును స్వాధీనపఱచుకొనిరి. అప్పటినుండి పదునేనువందల పదునేనువఱకును వారి స్వాధీనములోనే యుండెను. పిమ్మట విజయనగరా ధీశ్వరుఁ డగు కృష్ణరాయ లా దుర్గముయొక్క విఖ్యాతి చరిత్రమును విని దాని నెట్లయిన జయింపవలయు నని సకలసేనాసమేతుఁడై కొండవీటిని ముట్టడించెను. ఆ యుద్ధములో దుర్గాధిపతి యగు వీరభద్రగజపతి చూపిం చిన పరాక్రమ మద్వితీయము. కృష్ణదేవరాయలు తమ మీఁదికి దండెత్తి వచ్చుచున్నాఁడని వినినతోడనే గజ పతియు అతని ముఖ్యసేనాపతులును నాయులను మార్గ ములోనే యెదిరికట్టినను, పాఱఁ దోలఁబాలక ఈ దుర్గము నే శరణ్యము చేసికొని యతిఘోరముగా పోరిరి. నిరం తరవిజయాంకుఁ డగు కృష్ణదేవరాయలు సైత మశేష సేనాపరివృతుఁడైనను కొండవీటి దుర్గమును రెండు నెలలు తీవ్రముగా ముట్టడింప వలసివచ్చెను. ఆ ముట్టడి యందు విజయనగరసైన్యమునకు చాల నష్టము కలి గెను. ఆ యుద్ధమునందు కొండవీటిలోని శూరశిఖా మణు లనేకులు స్వరాజ్యరక్షణార్థమై వీరశయనము నొందిరి.

అట్లు కృష్ణరాయలు దిగ్విజయ మొనర్చి విజయ నగరాభిముఖుఁడై వెడలిపోవుచు కొండవీటి దుర్గమున కొక పాలకుని నియమించెను. ఎట్లయినను కొంత కాలము గడచిన తరువాత నా దుర్గము మరల రెడ్ల పరిపాలనలోనికి వచ్చెను. వారు మునుపటివలె స్వతం త్రులు గారు. కొంతకాలము విజయనగరరాజులకు లోఁ బడి కప్పము గట్టుచుండిరనియు అటు పిదప నామమాత్రము పారతంత్ర్యమున నున్నను క్రమక్రమముగ కేవల స్వతం త్రప్రభువులవలె వర్తించిరనియు చరిత్రవలన తెలియు చున్నది. మరికొంత కాలమునకు కొండవీటి సీమ యొల్లింటి యున్నతస్థితిని సహింపఁజాలక చుట్టుపట్టుల నున్న రాజులకు హృదయశల్యమై భయము కలిగించుటచే వా రందఱు నేకమై శత్రువు లగు రెడ్డి ప్రభువులను సాధింపవలయు నని యెత్తివచ్చి యా దుర్గమును నాశ నము చేసిరి. అంతటితో సకలసౌభాగ్యసంపన్నమై ఆంధ్రవీరుల నిర్వక్రపరాక్రమమునకు తావలమై కోటల తోడను పేటలతోడను విస్తరిల్లి విఖ్యాతమై యాంధ్ర విజయధ్వజమునకు నిలయమై 'సకలశ్రీయుత కొండ వీటిగిరిసామ్రాజ్య' మని వాసికెక్కిన యా మహాపట్టణ ఖ్యాతి యానాటితో నస్తమించి శిథిలమై శిలావశి ష్టమై ప్రస్తుతము ప్రశాంతభావము వహించియున్నది.

శిథిలీభూత మైన యీ దుర్గమునందలి విశేష మేదియో కాని దానిని చూచుట కనేకజనులు వచ్చుచు పోవుచుందురు. ఇప్పు డచ్చట రమణీయ మంది రములు గాని, సుందరమందిరారామములు గాని, స్నిగ్ధ ములైన చలువరాళ్ల సోపానములు గాని, అద్దాల మేడలు గాని, పూర్వము రాజకుమారులు సాయం సమయములఁ బోవుచుండు విహారభూములు గాని లేవు. ఫిరంగు లమర్పఁబడు నున్నతము లైన బురుజులును,

సప్తప్రాకారములును, పర్వతశిఖరములను గలుపు పిట్టగోడలును నవశిష్టములై యుండి భీతి గొలుపుచుండునే కాని వెనుకటివలె దర్శనీయములై యుండలేదు. దుర్గము చుట్టు నావరించుకొని నిరంతరజలపూర్ణమైన కందకమును, కందకము నెల్లపుడు జలపూర్ణము చేయు నొక పెద్ద తటాకమును, తటాకమున కనతిదూరమున నున్న రాజభటుల గృహములును, ఆ గృహసమీపస్థములైన యశ్వశాలలును, అచ్చటనే నిర్మింపఁబడిన గజశాలలును, గజశాలల కొక కొంత దూరమున కట్టఁబడిన యాయుధాగారములును, ఆయుధాగారములకడ నున్న కారాగృహములును కాన్పించవు. గృహరాజు మేడ నాశనమయ్యెను. దుర్గముమీఁద నచ్చటచ్చట కట్టఁబడిన దేవాలయములు శిథిలము లగుచున్నవి. రాతితో గట్టిముగాఁ గట్టఁబడిన నేతికొట్టును ధాన్యపు కొట్టును ధనాగారమును మాత్రము చూడవచ్చును గాని శీర్ణదశయం దున్నవి. దుర్గానికిఁ బైనున్న మంత్రులును గూర్చుండు కొలువుకూటము నాశన మైనది. ఆ కొలువుకూటము మున్న తత్శిఖరమున నుండుటచేత నచటికి సులభముగా పోఁగలుగుటకై నిర్మింపఁబడియున్న శిలాసోపానము లొకానొక కాలమున కోట ముట్టడింపఁబడినపుడు చెక్కివేయఁబడుటచేత నా గుఱుతులు మాత్రము కాన్పింపఁగలవు. దుర్గప్రదేశ మంతయు కఠినకంటకశిలామయమై నికుంజపుంజములచే కప్పఁబడి దట్టమైన లతాసులచే నల్లిబిల్లిగా నల్లుకొనఁబడిన వివిధవృక్షజాతుల మూలమున గాలివీలు లేనిదై, ఒక మహారణ్యమువలె భీతావహమై యుండును. దుర్గమునకు చుట్టు నున్న సింహద్వారములును చిన్నచిన్న దేవాలయములును సగము కూలి పడియున్న గృహములును గుహలు గూబలు రాపులుఁగులు మొదలగు పక్షులకు నావాసములై గబ్బిలముల పెంటలచేతను మేఁతకొఱకై తిరుగుచుండు పశ్వాదుల పేఁడచేతను నావరింపఁబడి దుర్గంధము గొట్టుచుండును. ఇట్లసహ్యకరమై ముండ్లపొదలతోడను గచ్చపొదలతోడను పరివృతమై దుర్గంధమయమై క్రూరజంతువులకు నివాసయోగ్యమైన యీ పురాతనదుర్గమునకు ప్రేక్షకులు వేనవేలు వచ్చుట కేమో యొక మహాకారణ ముండవలయును. అందు నేత్రానందకరములైన మనోహరవస్తుసముదాయములైన నుండవలయును. ఏమియు లేకున్నయెడల ఆ దుర్గమధ్యమున నాకర్షకయంత్రమైన నుండితీరవలయును.

ఒకానొక సమయమున సకలైశ్వర్యములకు నిలయములై సర్వవిధముల నగ్రగణ్యములై పరమపవిత్రవంతములైన పురాతనప్రదేశములను చూచి తన పూర్వుల నాగరికతయు వారి గొప్పతనమును గ్రహింపవలయు నని సామాన్యమానవులకు సైత మభిలాష కలుగుచుండును. అట్లు కలుగకుండిన పక్షమున నది మానవభావము కానేరదు. తాము ప్రస్తుత మనుభవించు నైశ్వర్యము గాని నాగరికత గాని, వేయేల, సర్వస్వమును బ్రాచీను లుదారహృదయులై యిచ్చినదియే కాని వేఱొండు గాదు. కావున, ప్రాచీనులు దేశరక్షణార్థమై చేసిన మహాకార్యములను కీర్తింపకుండుటయు వారొనర్చిన సంస్థాపనలను దర్శింపకుండుటయు నెంతయు దోషకారణము. మనదేశముయొక్క పురోభివృద్ధి మన గతదినముల ఘనకార్యముమీఁదనే యాధారపడి యుండును. మనము నిక్కమైన దేశభక్తులము గావలె నన్న పక్షమునను మన యాలోచనములు సఫలీకృతములు కావలె నన్నను మన పూర్వుల రాజ్యవిస్తారమును గూర్చియు వారి యుద్యమములను గూర్చియు బాగుగా చదివి వారికి కృతజ్ఞులమై యుండవలయును. కావుననె మహాభాగుఁడొకఁడు 'ఏలుబడి గలవారి చరితలు గుర్తించుచుండవలయు' నని యొక విధిసూత్రము[illegible]ది. సుప్రసిద్ధచరిత్రాత్మకములైన పురాతన ప్రదేశములు దర్శించుటవలన మన లోకజ్ఞాన మభివృద్ధి చెందును. అప్పుడే మనదేశమునకు మేలు చేయఁగలవారమగుదుము. అట్లని పురాతనమైన ప్రతి యల్పప్రదేశమును దర్శించుచుండుటవలన విసుగు పుట్టకపోదు. కాని, కొండవీటి దుర్గ మట్టిది గాదు. అది చరిత్రప్రసిద్ధమైనది, అన్యమతాక్రాంత ఆర్యధర్మ రక్షణార్థమై కంకణము గట్టుకొని యార్యోద్ధారణమున నద్వితీయదీక్ష వహించి నిర్వహించినది. విదేశయాత్రికులు సైతము మా ప్రదేశమును పలుమారు సందర్శించి తమతమ భాషలయందు విచ్చలవిడిగా మెచ్చుకొని యున్నారు. 'అది యెట్టి నగరము? అది సాకినాటిసీమకంతకును రాజధానియై 'పంచరాజ్యపరదుర్గపరవైభవశ్రీల'ను జయించిన యొక విఖ్యాతనగరము. అది యెట్టి స్థలము? పరాక్రమవంతులైన వీరయోధులు స్వరాజ్యరక్షణార్థమై ప్రాణము లర్పించుచు తమ వీరరక్తముచే నలంకరించిన స్థలము. అది యెట్టి ప్రదేశము? అనపోతరెడ్డి వీరభద్రగజపతి లక్ష్మీపతిరాజు మొదలగు సేనాపతులు

వీరవిహారము గావించిన పవిత్రప్రదేశము ' అని తమలో తామే ప్రశ్నించుకొని చరిత్రజ్ఞానమువలన సంగతిసందర్భముల నెఱింగి విజాతీయులు సైతము పులకాంకితగాత్రు లగుచుండ, మాతృదేశాభిమాను లెంత యుప్పొంగుదురో యూహింపఁ దరము గాదు. వా రా పర్వతముపై విహరించు సమయమున ప్రత్యున్నతశిఖరమును ప్రతివృక్షమును వారికి ప్రత్యుత్తర మిచ్చుచుండును. 'ఈ కుండిన నగరముననందే భగవదంశసంభూతుఁ డైన కృష్ణుఁడు రుక్మిణీదేవిని శిశుపాలుని బారినుండి తప్పించెను; ఈ దుర్గముమీఁదనే కృష్ణదేవరాయలు విజయనగరసామ్రాజ్యమునకు పునాది వేయుచు విజయస్తంభము స్థాపించినాఁడు; ఇచ్చటనే మహావీరయోధు లనేకులకు వీరస్వర్గద్వారములు తెఱువఁబడినవి ' యని యుప్పొంగు పౌరుషవంతుఁడును, ఇచ్చటనే యనేక రాజనీతిపారంగతులు జనసమ్మతముగా పరిపాలించి ఖ్యాతివడసి రని రాజ్యతంత్రజ్ఞుఁడును, 'పూర్వకాలమున నీ దుర్గములోని రమ్యహర్మ్యములందే మహాకవు లైన యెఱ్ఱాప్రెగడ శ్రీనాథుఁడు తమ కవితామృతరసమును ప్రవహింపఁజేసి' రని కవీశ్వరుఁడును, అచ్చటి దేవాలయముల చెక్కడపుఁ బనులనుచూచి యాశ్చర్యపడి 'ప్రాచీనకాలమునందు సైతము శిల్పకళాపారీణులు గల' రని యానంద మొందు శిల్పియును, ఆ కొండమీఁది చిటికొనలను పచ్చపచ్చని పచ్చిక బయళ్ళను వృక్షలతాదులను గాంచి సంతోషపారవశ్యముఁ నొందు తెలుంగని ప్రకృతితత్త్వజ్ఞుఁడును, 'ఈ పర్వతముపై ననేకవిధము లైన వనమూలికలు లభింపఁగల' వని సంతసించు భిషగ్వరుఁడును, ఆ యున్నతగిరిమీఁద నుండు శాసనములును అచ్చటచ్చట నేలత్రవ్వినపుడు దొరికిన బంగారు నాణెములును దుర్గనిర్మాణమును గాంచి 'చరిత్రసాధనమున కివి యాధారభూతము' లని యానందించు చరిత్రకారుఁడును, వేయేల? ప్రతి మానవుఁడును, కొండవీటి దుర్గమును చూడవలయు నని యభిలషించుచుండును. అచ్చటి మనోహరవస్తువుల నెన్ని మాఱులు చూచినను తనివి తీరదు. అచ్చటి కొండకొనలును పిట్టగోడలును నల్లరాళ్ళచే నిర్మింపఁబడిన యున్నతప్రాకారములు మొదలగు ప్రాచీననిర్మాణములును మరిమరి చూచినను విసువు పుట్టకుండుటయే కాక చూపఱుల హృదయముల నాకర్షించుచుండుటచే, చూచినవారు సైతము పలుమాఱు లచటికి పోవుట కలదు.

ప్రస్తుత మీ కొండవీటి దుర్గమును చూడఁబోవు వారికి, ఉత్తరముననుండి దక్షిణమునకు వ్యాపించి యున్న మహోన్నతపర్వతశిఖరముల నొండొంటిని గలుపుచు అతి బలిష్ఠముగ కట్టఁబడి శిథిలము లైన దుర్గప్రాకారము లగపడును. పర్వత మెక్కుటకు సులభముగా నుండునట్లు మెట్లును, కొంత దూరము పోయిన తరువాత విశాలసమప్రదేశములును అందచ్చటచ్చట కాలిబాటలును గాన్పించును. మెట్లెక్కుచున్నప్పుడు ఇరువంకల పెరిగి పెనవేసికొన్న నానావిధ వృక్షజాలము లున్నవి. వానిలో కొన్ని కురువిందలు శిరీషములు, సామాన్యముగా మనుష్యులు కని విని యెఱుఁగని యనేక విధము లైన మహీరుహములు, పెక్కులు గలవు. అతిమృదులము లైన శిరీషకుసుమము లెండ కెండి నేల రాలి పాదములకు మెత్తఁగా తగులును. వాడిన పండుటాకులును వసివాడిన కుసుమములును అప్పుడప్పుడే వికసించి పరిమళములు వెదఁజల్లు నితరజాతిపుష్పములును పండియు పండని సీతాఫలములును నేరేండ్లు మొదలగు పండ్లజాతులును బాటకిరువంకల నుండి బాటసారుల యాయాసము దీర్చి సంతసము కలుగఁజేయును. అట్లు పోవుచున్న కొలఁదిని శిల్పకళానైపుణ్యమును చూపు దుర్గసింహద్వార మగపడును. ఇట్లు కొంత దూరము పోయిన పిమ్మట విశాలమైన యొక సమప్రదేశము పచ్చికతో నిండి కనుపండువు చేయును. ఆ ప్రదేశమునందు రాజకుమారు లాడుకొని రని యొక ప్రతీతి కలదు. కొండమీఁదికి పోయి చూచినచో నైశాన్యభాగమున కొండక్రింద నొక పల్లపు ప్రదేశమును, దానికి చుట్టు నుండు రెండు గుట్టలను గలుపు మట్టికోటయు కాన్పించును. ఆ ప్రదేశమున పూర్వము పుట్టకోట యను నొక పట్టణము కలదనియు అందే రుక్మిణీదేవి జనించె ననియు అచ్చటి జను లనుకొనుచుందురు. ఇంకను చూచుచు పోవుచున్న యెడల అచ్చటచ్చట చిన్నచిన్న దేవాలయములు గాన్పించును. పూర్వము ఒక్కొక్క రాజసేథు కొక్కొక్క దేవాలయ ముండెడిదట! ఆ సమీపప్రదేశమున నుత్తమరాజమార్గము కల దని యొక సమప్రదేశమును చూపింతురు గాని అది నాగజెముడు కంపలతోడను ముండ్లతోడను గప్పఁబడి క్రూరసర్పములకు నిలయమా యని భీతి గొలుపుచుండును. ఇఁక కొంచెము ముందునకు వేసి దూరమున నుండి కనఁబడు మరియొక సింహద్వారము

లోనికి దృష్టి సారించిన పక్షమున అచ్చట నొక మహానది యున్నట్లు తోఁచును. కాని, ఆ ద్వార మత్యున్నత శిఖరముపై నుండుటచే భూప్రదేశము కానరాక యనంత మగు కేవలాకాశమే దృష్టిగోచర మగుచుండు నట్లు తోఁచును. ప్రస్తుతము రహదారి బంగాళా యున్నచోట గృహరాజు మేడ యను పేర ప్రసిద్ధికెక్కిన యొక సుందరరాజమందిరము కల దని ప్రతీతి గలదు. అచ్చట సమీపముననే దుర్గాధీశుని కొలువుకూట మగపడును. మఱికొంత దూరమున నేతికొట్టును ధాన్యపుకొట్టును ధనాగారమును గాన్పించును. నేతికొట్టులోని యంతర్భాగము మనోహరసుధాలేపనము చేయఁబడి యతిస్నిగ్ధమై యిప్పుడే కట్టఁబడిన ట్లుండును. అం దేకాలమును మధుర మైన శీతలనిర్మలోదకము స్నానపానయోగ్యమై యుండును. ఆ చుట్టుపట్టులనే యీ పర్వతమార్గమున కత్యావశ్యకము లైన బావులు చెలువులు మొదలగు జలాశయము లున్నవి. అచ్చట నతివిశాలమై చాల లోఁతై వెన్నెలచే నింపఁబడిన యొక పెద్ద గోయి కలదు. అదియే యీ దుర్గమునకు ముఖ్యతటాక మనియు అందలి జలమే యగడ్తలోనికి ప్రవహించు ననియు చక్కఁగా పరీక్షించినయెడల తెలిసికొనవచ్చును. ఇంకను నిచటినుండి కొండ క్రింద నున్న కోట యంతర్భాగములకు పోయినయెడల అక్కడ రమణీయదేవాలయమును, దాని కెదురుగా నేకశిలాస్తంభమును, దానిపై విశాలమైన యొక రాతితొట్టియు కాన్పించును. దానిని పూర్వము అఖండముగా నుపయోగించి రని చెప్పుదురు. ఆ దేవాలయములోని చెక్కడపుఁ బని యతిప్రశంసాపాత్రమై కను రమణీయమై బంగారు నగల మీఁగి నగిషీవలె నెంతయు వర్ణనీయమై ఆ కాలములోని శిల్పుల చాకచక్యమును ప్రకటించుచున్నది. కేవలము తొలిచిన శిలలు స్తంభములవలె నిలువఁబెట్టఁబడి బంగారు పూఁతపూసిన యిత్తడిరేకులచే పొదుగఁబడి యున్నవి. బహుకాల మగుటచేత సువర్ణచ్ఛాయ మాసిపోయినను, మెఱుఁగుఁజాయలు విడంబించుచునే యున్నవి. ఆ యిత్తడిరేకుల చెక్కడనమును మనోహరమై యమూల్యమైన యీ బంగారు పూఁతయు చూచిన తోడనే పూర్వకాలమున నాంధ్రు లెంత యైశ్వర్యవంతులో తేటతెల్ల మగుచున్నది. ఈ యాలయద్వారము మీఁద అచ్యుతదేవరాయల కాలమున కొండవీటిలో ప్రభుత్వము చేసిన రామయామాత్యభాస్కరుని గూర్చిన యొక సీసపద్యము చెక్కఁబడియున్నది. ఈ యాలయము చాల పురాతన మనియు రెడ్ల ప్రభుత్వమునాఁటనే నిర్మింపఁబడిన దనియు నాటుధారలవలనను శిలాశాసనములవలనను తెలియుచున్నది.

కాని, లోకప్రసిద్ధ మైన యొక కట్టుకథను బట్టి చూడ ఆ దేవాలయ మొక బ్రాహ్మణునిచే రెడ్లప్రభుత్వము సంపూర్తిగా స్థాపింపఁబడిన తరువాత నిర్మింపఁబడిన దని తెలుచున్నది. ఆ బ్రాహ్మణుఁడు కొండవీటి దుర్గరహస్యములను తెలిసి తెలుపుటకును రెడ్డిప్రభువులను నాశనము చేయుటకును తగిన ప్రయత్నములు గావించుటకై గోల్కొండ నవాబుచే పంపఁబడినవాఁ డనియు అతఁడీ యాలయమును నిర్మించి యాలయగర్భమున నొకకత్తుల బావిని నిర్మించి బుద్ధికుశలతచే శ్రీకృష్ణుని మురళీనాదము వినవచ్చునట్లు సృష్టించి రాజవంశజుల నందఱి నా కత్తుల బావిలో నొక మాయోపాయముచేత పడఁద్రోయించె ననియు ఆ యుత్తరక్షణముననే నవాబు సైనికులు దుర్గమును ముట్టడించి స్వాధీనపఱచుకొని కొల్లగొట్టి రనియు అంతటితో నా మహానగరము నాశనమైన దనియు ఆ పురజను లనుకొనుచుందురు.

ఎట్లయినను, ప్రస్తుతకాలమునాఁటికి కొండవీటి యున్నతస్థితి తొలఁగిపోయినది. పరమపవిత్ర మగు నా గోపీనాథస్వామి యాలయము మసీదుగా మాఱిపోయినది. రమణీయరాజప్రాసాదములు ప్రమదావనములు మొదలగునవి యన్నియు భూదేవతకు బలియై కంటకరూపమునను శిలారూపమునను గాన్పించుచు నిక్కంపు దేశాభిమానికి కన్నీరు దెచ్చుచున్నవి. ఆ విధముగ ఆ దుర్గము శిథిల మైనను కొల్లింటి రామణీయకమునకు వన్నె తఱుఁగలేదు. ఆ ప్రదేశ మంతయు ధీరమై గంభీరమై అత్యంతప్రశాంతమై హృదయాహ్లాదకరమై యుండును. ఇప్పుడిప్పుడు చరిత్రజ్ఞానసంపన్ను లైన యాంధ్రు లట్టి పవిత్రభూములయందు భక్తిశ్రద్ధలు చూపుచుండుట చూడ వారు తమ జాతీయనామమును తమ పూర్వుల యశస్సును గానము చేయుచుండి రనియు, సుప్రసిద్ధ చరిత్రాత్మకము లైన యీ భూములను పుణ్యప్రదములుగ భావించుకొనుచుండుట చూడ దేశాభిమానమను పరమపవిత్రధర్మమును గౌరవించుచుండి రనియు విస్పష్టమై, జాతీయోద్యమములకు నాయకు లైన మహాపురుషుల యంతరంగములనుండి యుత్సాహతరంగము లుత్తుంగములై గగనచుంబితములై దేశసేవాసక్తి యను

శీకరోత్కరములను దిగంతములకు వెదఁజల్లుచున్నవి. మరియు మాతృదేశసేవాపరాయణులకు సాహసోత్సాహములును ప్రాచీనుల నాగరికతను తెలిసికొనవలయునని ప్రయత్నించు చరిత్రకారులకు చరిత్రజ్ఞానమును ప్రకృతివైచిత్ర్యములను గూర్చి వర్ణించి గానముచేయఁదలఁచిన కవులకును గాయకులకును తగు ప్రకృతితత్త్వజ్ఞతయు నొసంగి యత్యంతప్రభావమున తేజరిల్లుచు నీకొండవీటిదుర్గము దక్షిణహిందూస్థానమునకు కీర్తి తెచ్చుచున్నది. ఎంతటి కఠినహృదయుఁడైనను ఎంతటి మాతృదేశాభిమానహీనుఁడైనను, ఎంతటి యనాగరికుఁడైనను, ఎంతటి విద్యాగంధము లేనివాఁడైనను, గంభీరము లైన యీ పర్వతదుర్గప్రదేశములను చూచి దాని చరిత్రమును గూర్చి విన్నయెడల, అతని హృదయము దేశభక్తిపూరితమై యుప్పొంగక మానదు. అయినను ప్రపంచములోని సమస్తపర్వతదుర్గములకును అరణ్యప్రదేశములకును ఇట్టి యద్భుతశక్తి కలదో లేదో మనము నిరూపింపఁజాలము గాని, ఏ స్థలములు వీరశిఖామణుల పాదఘట్టనములచే పవిత్రవంతము లైనవో ఏ ప్రదేశములు దూరవివిక్తము లైనను మాతృదేశభక్తుల వీరరక్తధారలచే నలంకరింపఁబడి వీరస్వర్గద్వారములకు శిలాసోపానము లైనవో ఏ యుత్కృష్టభూములు ప్రతిపల్లెయందును పద్యరూపమున గానము చేయఁబడుచున్నవో ఏ పురాతన దుర్గములు ప్రతిసంవత్సరమును పుణ్యతీర్థములవలె దర్శింపఁబడి పూజింపఁ [illegible]వో ఏ చుట్టుపట్టులయందు వీరారాధనము గావింపఁ [illegible] మనస్సంతోషకరములు; ప్రాతస్స్మరణీయ [illegible]

భారతరక్షణ సైన్యోద్యోగము

డాక్టరు డి. ఎస్. అవధానిగారు, ఎల్. సి. పి. & ఎస్.

ఇల్లను నూతిలోనఁ బడి
యింతకు నంతకు వీరివారితో
కల్లల పొల్లులన్ బలికి
కయ్యములన్ నడపించి యాయువుల్
చెల్లఁగ సంచరించెద రి
సీ! యిది యేటి ఘనంబు? కీర్తి వ
ర్ధిల్లఁగ ధీరులై నిలిచి
తీర్పఁడు మాతృఋణంబు భారతుల్! 1

శా. ఏమే కాచితి మిన్నినాళ్లు, నిపుడే
దీ చూత, మీ రింక మీ
మీ మానంబులు శూరతల్ వొలయ భూ
మిన్ గాచికొం—డంచు మీ
భూమీశుల్ పణ మొడ్డినార; లరులన్
బోఁద్రోల పైకొందురో?
ఏమో మా పని గా దటం చనదలై
హిందూజనుల్ సిల్తురో? 2

మ. ఒక వే యేఁడులు దీను లయ్యు మనవా
గొక్కుమ్మడిన్ గీతలో
నొక యధ్యాయము విన్న మాత్రమున నో
హో భీరులున్ ధీరులై
సకలోర్వీగణరంగభీకరమహా
శౌర్యప్రతాపప్రతి
ష్ఠకు పాత్రంబులు గారె బద్ధకటివ
స్త్రక్షిప్రయాణార్థులై? 3

చ. కలిగెడి లాభముల్ పురుష
కారము కల్గక కల్గ, పూరకే
కలిగిన కల్మికిన్ ముదము
కల్గదు, కల్గిన నట్టి కల్మియున్
నిలువదు, దీని భావ మిది,
నిక్కముగా వివరించి భారతుల్
చలము బలమ్మునున్ ధనము
సర్వము ధర్మపరంబు చేయరే? 4

శా. ఇన్నాళ్లెట్టులు గాగ, నాల మది యె
న్నే భంగులన్ మాలె; మా
పున్నెం బాయెను, నిద్ర మేల్కొనుఁడు! రే
పో మాపో రానున్న వె
న్నెన్నో; యన్నిటికిన్ సహించి మన యీ
హిందూస్థలిన్ కాచికో
రన్నా! యన్నియు దానితోఁ గలవు, నీ
రా యర్థ మూహింపుఁడీ. 5

మ. పరమార్థంబును పట్టివీడగ లక్షు
ప్రారంభసంరంభివై,
పౌరుషుల్ మోసగ పుట్ట నాడవు
సీ! పో చాలు చాలయ్యా, సం
గర కాంక్షాహితశత్రుసాన్నిధిక ఖ
డ్గస్ఫార రోచుల్ దిగం
తరముల్ నిండె! నిఁకేమి సెకుఁ గల సం
తర్బుద్ధి నూహింపుమా. 6

ఉ. క్రొవ్వులులట్ల భారతు ల
కుంఠితశౌర్యులు, మున్ను యుద్ధముల్
సల్పిరి; సంగరం బనఁగ చా వన
జంకరు; వారు సిద్ధసం
కల్పులు, వారి బీజములఁ
గల్గిన సంతతి మృత్యుభీతులై
యుల్పులు నైరి నేఁటి; కది
యంతయు మాఱగఁజేయు మన్మరో! 7

సీ. నాఁ డెన్నఁడో కాదు నేఁ డిదే చూపుఁ డం
చర్జనుం డుద్భవం బందవలదె!
నాఁ డెన్నఁడో కాదు నేఁడిదే కనుఁ డంచు
నభిమన్యుఁ డాజిలో నాఁగవలదె?
నాఁ డెన్నఁడో కాదు నేఁడు కన్గొనుఁ డంచు
బ్రహ్మనాయుఁడు ప్రబలవలదె?
నాఁ డెన్నఁడో కాదు నేఁడు భారతమాత
కుంతీమతల్లి యై కుములవలదె?
నాఁటి పోటులు నేఁటికి నాటఁబోవు,
నాఁడు నేఁడును నేఁడై వాడిమూఁడ
నీరు నా రన కెల్లరు వీరు లౌచు
భరతమాతను నేఁడు కాపాడరయ్య! 8


సీ. టోపి తీయించి జరీ పాగ పెట్టించి
నావు సార్జిప్రభునాయకులకు;
మహా సిపాయిలకు సిరాసు కిల్మీచేత
నిరపాన ముక్కు పెట్టించినావు;
మహా నాయకులచేత జర్మనుపోనవిడం
నాటకముల్ దెలిపించినావు;
అన్నింట నేన యై యవసానము నద్ది
సామ్రాజ్య మాంసంగా జూలినావు;
భారతీయబలప్రతాపంబ! నేఁడు
మిత్రమాంకలి శత్రుల మిత్తి కాచు
పేరుపెంపును గాంచితి పృథివిలోన!
నీవు నీ యిల్లు కాచికో నేరవాకా?

అమృతాంజనము


దగ్గును తగ్గించి, జెణుకులను భేదించి, కీళ్లపోట్లను బోగొట్టి, తలనొప్పులను తక్షణమే మాన్పును




జర్మనులు వారి ఆకాశయానములను శత్రువులనుండి సంరక్షించుటకై జలాంతర్గాములను సహాయముగ బంపుచుండిరి ఆకాశవిమానముల జాడ తెలిసినవెంటనే అన్వేషక మెరుపు దీపములు నౌకలనుండి ఆకాశంబునకు ప్రసరించెను దీపములు ప్రసరించిన దిశకు జలాంతర్గాములు పోయి శత్రుసంహారము జేయసమకట్టును కాని నాటన నున్న సంహారనౌక జలాంతర్గామి పనను పట్టించును



ఒక జెప్లిను మహావిమానము తగులబడుచు నాకసమునుండి సముద్రములోపడి పడునప్పుడు
మహాజ్యోతివలె వెలుంగుచు పడుటను ఈచిత్రపటము తెలుపుచున్నది





సౌఖ్యతత్త్వము

కాంచనపల్లి కనకమ్మ గారు

ప్రపంచంబున భాగ్యవంతులు విశేషముగ సౌఖ్యము ననుభవించుచున్నా రను భ్రాంతి ప్రబలముగ నున్నది. దివ్యహర్మ్యములం దుండి అశేషభోగముల తేలియాడుచు ప్రసిద్ధిం జెందిన పురుషులకు దురదృష్టకాలంబు మొదలిడినంతనే సౌఖ్య మనునది ఱెక్కలు లేచి యె పక్షికంటె బహువేగముగ పరుగిడుచుండును. అల్పపాటు కాలములో భాగ్యములు వమ్మగుచున్నవి. పేరు ప్రతిష్ఠలు పాడగుచున్నవి. భోగములు విలయము చెందుచున్నవి. భోగభాగ్యములు క్షణభంగురములు గాని సౌఖ్య మట్టిది కాదు. అయ్యది శాశ్వతం బైనది. అయ్యది భయమువలన చలింపదు. అగ్నివలన దహింపఁబడదు. ఎట్టి సాగర మైనను దానిని ముంచ లేదు. వాస్తవ మైన సౌఖ్యము త్రుటిలో మాయమై పోవు మిథ్య కానేరదు. సౌఖ్యము కేవలబాహ్య మైనది కాదు. అయ్యది విషయములందు వసించునది కాదు; ద్రవ్యము ననుసరించియుండునదియు కాదు. అయ్యది గుణమును మూర్తిసత్త్వమును స్థిరముగా నొందియుండును. ధర్మమైన సన్మార్గమున జంకు లేక ధైర్యముతో నభిముఖముగా నిలిచినను సంకటపుటయందు సౌఖ్యముండును గాని అధర్మమైన ప్రలోభం జనువారు అపరిమిత మైన ధనవంతు లైనను సుఖము చెంద నేరరు.

సౌఖ్యమును న్యాయప్రవర్తనము మనుజులకు సహజమైన గుణములు. మోసము వాస్తవులకు క్రూరత్వము మనుష్యులకు అస్వాభావికములు. సౌఖ్యము యొక్క సారము న్యాయమును సద్భావము సత్యవాక్సంధత్వము. నిజ మైన సౌఖ్యము నభిలషించువారు న్యాయమార్గ మవలంబింపవలెను; భూతదయ గలిగి సత్యమునే పలుకుచుండవలయును. చెడు త్రోవలం ద్రొక్కినక్షణంబున సౌఖ్యంబు ఱెక్కలు కట్టుకొని యెగిరిపోవును.

మానవు లందఱు ఐహికవిషయములం దగు లొక్కని ధనమువలన సౌఖ్య మబ్బు నను భ్రమం జెంది కేవలధనమునుండి సౌఖ్యమును లాగవలయు ననియు ఆనందమును పిండవలయు ననియు అనేకవిధంబుల ప్రయత్నము లొనరించుచున్నారు; తా మన్వేషించు సౌఖ్యము ఎక్కడను గాక తమయందుగలదను జ్ఞానము లేక పరితపించుచున్నారు. సౌఖ్య మొక మానసికావస్థ. అది యొక ప్రధాన మైన తత్త్వము. ఆ తత్త్వము నెఱుంగనివారలు సౌఖ్యము నొందఁజాలరు. తనయందుండు దైవిక మైన యత్యుత్తమ మగు స్వభావము ననుసరించి ప్రవర్తించినం గాని, ఎవరును సౌఖ్యమును చెందఁగాలరను తత్త్వమును గుర్తెఱుంగఁజాలకుండుటయే, ప్రపంచమందలి సకల పాపమునకు దుఃఖమునకు మూలకారణము. పశుప్రకృతి ననుసరించి జీవితముం గడపువారెవరును సౌఖ్యముగ నుండఁజాలరు. మానవునియందుండు సద్గుణమే (భగవంతుఁడే) అతనిని సుఖవంతునిఁగ చేయఁగలిగిన సంభావ్య మైన వస్తువు.

మన క్షేమమును గోరి వెన్నంటి వచ్చెడు దేవదూతభంగి, మనకు తోడ్పడునది యై అంతరమై ఆత్మిక మై శ్రేష్ఠమై, మనకు కలిగెడు సద్భావములకు అనుమతియు దుర్భావములకు అనంగీకారమును తెలియంబఱచెడు భగవత్కళ (అంతరాత్మ) మనయందు కలదని అందఱు మొఱింగిన విషయమే. నిత్యమై నిశ్చల మైన యీ ప్రబోధమునకు లంచ మిచ్చి యంగీకారమును గైకొని దుష్ట మైన సుఖసముద్రంబున మునుఁగవలయు నని పురుషులును స్త్రీలును పరిపరి విధంబుల ప్రయత్నము లొనరించిరి గాని, అవి యన్నియు నిష్ఫలము లయ్యెను. అన్ని యుగములలోను మానవులు అంతరాత్మ ప్రబోధమును నిరాకరించిరి. త ట్లొనరించినపు డెల్ల అంత

జీవాత్మయొక్క బాధాకరమైన చీవాట్లనుండి తప్పించుకొనుటకు సాధ్యమైనట్టి మార్గముల నన్నింటిని మానవులు ప్రయత్నించిరి. కాని, ఎట్టి నివారిణయు ప్రక్షేపణయు దాని హాస్య నణఁపఁజాలకుండెను. దాని పని యది యొనరించుచునే యుండును.

"యేన కేనాప్యుపాయేన ప్రసిద్ధః పురుషో భవేత్" అను న్యాయము ననుసరించి అనుదినము పాపములు సలుపుచు, అప్పుడప్పుడు భగవంతుని ప్రార్థించినంత మాత్రమున నాపాపములు పాయిపోవునని పల్కుచు, పాపకార్యముల నొనరించు మహానుభావుల నాగరికతవలన ప్రపంచమునఁ దెక్కువ హానులే సంభవిల్లుచున్నవి. నిర్మలమైన యంతఃకరణము పరిశుద్ధమైన జీవితము పావనమైన యాత్మసుఖత్యాగము భూతదయ మైత్రి యనసూయ ఉత్తమమైన సుఖానుభవమునకు అత్యావశ్యకములు. సహృదయము సుశీలమైన వాక్కు పరోపకారము సౌజన్యము ఉపచారము ప్రోత్సాహము విహితకర్మాచరణము లోకసేవ దయ భక్తి — ఇవన్నియు సౌఖ్యసంధాయకములు. లోకమునకు లాభకరముగ నుండునదియె సౌఖ్యము.

సౌఖ్యము ఆరోగ్యమును బుద్ధిస్థైర్యమును స్నేహమును సూచించును. అసౌఖ్యము అనారోగ్యమును అస్థైర్యమును ద్వేషమును కనఁబఱచును. మానవజాతియొక్క స్వాభావికమైన స్థితి సౌఖ్యస్థితి. బాధ దుఃఖము అతృప్తి కేవలము అన్యములు, విపరీతములు. మానవజీవిత మొక దివ్యమైన మధురగీతమును పోలియున్నది. ఆ మధురస్వరమునకు ఎట్టి కలఁత కలిగినను అయ్యది యస్వాభావిక మగును. శ్రుతివిరుద్ధ మగును. జీవితము దుఃఖభాజన మగును.

ప్రేమాభావనలయొక్క యంశము ప్రతిధ్వని ప్రతిబింబము సౌఖ్యము. అన్యజనము లైన ద్రవ్యాదుల నాశ్రయించుకొని యుండదు. స్వప్రయోజనము నందే స్థిరత్వము నొందిన యత్యాశ గల భావన మానసిక సౌఖ్యము నెప్పుడును కలుగఁజేయఁజాలదు.

ఉపకారము భూతదయ ఆత్మసుఖత్యాగము మొదలగు భావబీజములను నాటిన, సంతృప్తి స్నేహము సౌఖ్యము పంటపండును. ఆత్మసుఖైకపరత్వము సౌఖ్యము కలసియుండఁజాలవు. రెంటికిని బద్ధవైషమ్యము గలదు. లోభ ముండిన తావున సౌఖ్యసంబంధము లైన సంతుష్టి శాంతి నిర్మలత ప్రేమ యుండఁజాలవు.

న్యాయమై పరిశుద్ధమై సాధుహితమై యోగ్యమై ప్రయోజనకరమైన మార్గ మవలంబించిన జీవనమే సౌఖ్యప్రదము. ఇతరమార్గ మెద్దియు సుఖకరము కాదు.

భారతమాతృ ప్రశంస

దొంతంసెట్టి నాగేశ్వరరావు గారు

కాళిదాసుం డిట్టి కైత చెప్పునఁ, రవీంద్రనాథుండు వా పేరు నిల్పె;
భోజభూపతికీర్తి పొంగుచున్న దటంచు, సిరికాపురపతి పేరు నిల్పె;
సత్యభామాదేవి శౌర్యబలముఁ జూపి, తారావధూటి యూసేసు నిల్పె;
భీమసేను బలంబు విస్తృతిఁ జూపి, బల్విడి రామమూర్తి యా పేరు నిల్పె;
మొల్ల కీర్తిని నిలుపఁగా మోద మలర,
సతి సరోజిని వనుదెంచె చక్కఁగాను;
వీరి నందఱఁ గంటివి వీరమాత!
భాగ్య మే మనవచ్చునే? భరతమాత!

సుఖజీవనము : వరశుల్కము

వెలిపండి చూడికుపంతమ్మ గారు

ఈ లోకమునఁ గాని పరలోకమునఁ గాని మనుజులు కోరున దంతయు నొక్కమాటలో చెప్పవచ్చును. అది "సుఖము". సుఖము శాశ్వతసుఖ మనియు తాత్కాలికసుఖ మనియు రెండువిధములు. శాశ్వతసుఖము శాశ్వతానందదాయకుఁ డగు పరమేశ్వరునితో నెడతెగని సంబంధమును కలిగియుండుటవలననే కలుగును. అదియే మానవజీవితాదర్శము. తాత్కాలిక సౌఖ్యము గూడ ఇరుతెఱంగులు. అందొకటి శాశ్వతసుఖమునకు ప్రతిబంధకము. వేఱొకటి శాశ్వతసుఖమునకు సహకారి. అక్రమప్రవర్తనమున ప్రతిబంధక తాత్కాలిక సౌఖ్య మొనగూడును. క్రమప్రవర్తనవలన సహకారి తాత్కాలిక సౌఖ్య మలవడును. క్రమప్రవర్తన యనఁగా ధర్మప్రవర్తన. మన మీ ప్రపంచమం దనుసరింపవలసిన న్యాయానువర్తన క్రమప్రవర్తన యనఁబడును. ఇట్టి ప్రవర్తనవలన కలుగు ప్రాపంచికసుఖము తాత్కాలికమే యైనను, శాశ్వతసుఖమును పొందుటకు సహకారి యగుటచే లబ్ధనీయమే. ఇట్టి ప్రాపంచికసుఖమును ముఖ్యముగా మనుజులు తమ గృహమున పొందవలసియున్నది. గృహస్థునకును గృహిణికిని గల యన్యోన్యానురాగమువలననే యిట్టి సౌఖ్యము వృద్ధి యగును. అన్యోన్యానురాగాభావమువలన సౌఖ్యమునకు మాఱుగా దుఃఖమే కలుగును. ఇట్టి యన్యోన్యానురాగాభావమునకు కారణమగు లోపములలో ముఖ్యమైనవి రెండు. అందు మొదటిది భార్యల విద్యావిహీనత. రెండవది వివాహపు టంగడియందు వధూవరుల క్రయవ్యాపారము. ఇటీవల దేశమున విరివిగా వ్యాపించుచున్న స్త్రీవిద్యాభివృద్ధి ప్రయత్నమువలన మొదటి లోపము కొంత తగ్గుచున్నది. కాని, ఏమి కాలకర్మమో కాని పురుషులయందు విద్యాభివృద్ధి యగుచున్న కొలఁదిని రెండవ లోపము ఒక్కప్రక్కన పెచ్చు పెరుఁగుచున్నది. ఈ రెండవ లోపమునకు శుల్క మని పేరు. ఇది కన్యాశుల్క మనియు వరశుల్క మనియు ఇరుప్రక్కలను కలిగియున్నది. కన్యాశుల్క మనునది విద్యావిహీనులలోను పల్లె గ్రామములయందును గానవచ్చును. ఇది సాధారణముగా వృద్ధపురుషుల వివాహసంబంధమున బయలువెడలును. కాని, వరశుల్క మన్ననో విద్యాధికులలోను బస్తీలయందును ప్రబలుచున్నది. ఇదియు యౌవనపురుషుల వివాహసంబంధమున బయలువెడలుచున్నది. ఇప్పు డెచ్చట విన్నను వరశుల్కపిశాచము చేయు ఘోరకృత్యములే ఎక్కువగా కానవచ్చుచున్నవి. ఈ పిశాచము పంజాబు దేశమునందును బంగాళా దేశమునందును దక్షిణదేశమునందును పెక్కు రాజ్యములను నిశ్చలముగా స్థాపించి, ఇప్పుడు మన తెలుఁగుదేశముమీఁదికి గాడివెడలుచున్నది. ఈ పిశాచముయొక్క కేళి కొంచె ముందుగా వచ్చి మనలో కొందఱిని కబళించుకొనకమునుపే, ఈ పిశాచము పుట్టుచ్చుటచే చేసిన పనులలో కొన్నిటి నిచ్చట తెలిపెదను. ఈ పిశాచమునకు వెఱచి పంజాబు దేశమునందు తలిదండ్రులు కొందఱు తమ కాఁడుబిడ్డలు పుట్టిన వెంటనే గొంతుకలలో వడ్లగింజలను వేసి వారిని చేతులార చంపుకొనుచున్నారట! బంగాళా దేశమునందలి స్నేహలతాదేవి చరిత్ర ఎందఱెఱుఁగినదే. ఆమెవలెనే ఇటీవల నచ్చట ఈ వరశుల్కపిశాచమునకు వెఱచి పదుగురు ఆత్మహత్య గావించుకొనియున్నారఁట. స్నేహలతాదేవియొక్క స్మరణచిహ్నముగ బంగాళాదేశమున నొకచోట బాలురకు పాదకందుకఖేలనా (ఫుట్ బాల్) బహుమతి యొకటి యేర్పఱుపఁబడియున్నది. ఆ బహుమతిని పడయుటకై, వరశుల్కము గ్రహింపమని శపథము చేయు విద్యార్థులు మాత్రమే ప్రయత్నింపవచ్చును. దక్షిణదేశమున నొక గ్రామమున విద్యాధికుఁడైన యల్లుఁ డొకఁడు వివాహము మొదలు పునస్సంధాన మగువఱకును కొన్ని వేల రూపాయిలను మామగారివద్దనుండి యప్పుడప్పుడు పీడించి తీసికొనినను చాలక తీరక, పునస్సంధానసమయమున మఱికొన్ని వేల రూపాయిల నిచ్చినఁ గాని పీటలమీఁద కూర్చుండ నని మూర్ఖపుపట్టు పట్టుటచే, మామగారు విసుగుచెంది అల్లునకు సిగ్గు వచ్చుటకై, తన మనస్సులోని కోపసంక్షోభముచే తనవంటవాని నా పీటలమీఁద కూర్చుండఁబెట్టి అల్లుఁడగుటనే యాజ్ఞాపించెనఁట! అందునకు అల్లుని పక్షమువారు కోపగించుకొనిరి. ఊరిపెద్దలు కొందఱు కొంత పంచాయితీని జరుపగ పిమ్మట శుభకార్యము యథాసిద్ధిగా జరిగెను. ఈ వరశుల్కపిశాచము మన తెలుఁగుదేశమును గూడ నాక్రమించుకొన్నది. ఈ నడుమ కృష్ణామండలములో నొకచోట వివాహమునకు ప్రయత్నము లన్నియు జరుపఁబడి, వివాహము ప్రారంభింపఁబడి, వరునియొక్క మెడలో తాళి కట్టఁబోవు సమయమున కన్యపక్షమువారలలో నొకరు ఆనాఁడు కోరుకొన్న వరశుల్కము గుఱించి మాటవరసను ప్రస్తావించిరఁట. అంతే క్రమక్రమముగా ఆ విషయమై చర్చ ప్రబలి వరశుల్కముగ నిచ్చుటకేర్పఱచుకొన్న భూమికిని ధనమునకును ఖరారునామా దస్తావేజు వ్రాయించి రిజిష్టరు చేయింపనిదే గాని పెండ్లికొడుకు కన్య మెడలో మంగళసూత్రము కట్టుటకు వీలులేదనెనట! ఆ నిమిషముననే రిజిష్టరీ చేయించుటకు సాధ్యము గామిచే ఆ వివాహ మప్పటికి కాఁకపోయెను. అహో! ఈ వరశుల్కపిశాచము ఎందఱెందఱు లక్షాధికారులను భిక్షకారులుగ చేయుచున్నది! ఎందఱి ప్రాణములను గొనుచున్నది! ఎందఱి మనస్సులందు దుఃఖమును విసుగును జనింపఁజేయుచున్నది! వివాహమంత్రములయందు గనకమువలన ధర్మపత్ని యనుపేరు మాఱుగా ధనపత్ని యని చెప్పవలసివచ్చును. ధర్మముకొఱకై చేసికొనిన పత్ని గాక ధనముకొఱకై చేసికొనిన పత్ని యగుటచే ధనపత్ని గాక ధర్మపత్ని యెట్లగును? మన దేశమునకును మన సాంఘికజీవనమునకును గొప్ప కళంకమును దెచ్చి, అనేక కుటుంబములకు తీరని వ్యధలు తెచ్చిపెట్టుచున్న ఈ పిశాచమునకు సహాకారులైన ద్రోహులు పెద్దలు మనలోఁ గలరు. వారి నిదె అని సంహరించినఁ గాని ఈ పిశాచముయొక్క పని పడఁపలేము. ఆ యుగ్రులు గ్రామముల పూర్వాచారమను పేర మృత్యువువలెనె తిరుగుచున్నారు. వారలకు నాదరించు నిర్బంధాతిబాల్యవివాహము, గర్భిణికాని పేరు శాఖాభేదము. వీరల్లు నేమఁగున్న నష్టమంత మంతని చెప్పలేము. వీరిని నిర్మూలించుటకై యనేక సంఘసంస్కరణసభలయందు గంభీరోపన్యాసము లియ్యఁబడుచున్నవి. అయినను, పూర్వాచారబలము చూచుకొని ఈ పిశాచానుచరులు విజృంభించుచున్నారు. నిర్బంధాతిబాల్యవివాహపు టాచారమువలన ఆఁడుబిడ్డలను గనిన తలిదండ్రులు వేగముగ తమ పిల్లలను ఎవరికో యొకరికి కట్టిపెట్టవలసిన నిర్బంధము నుండుటచే, మగపిల్లలను గనిన తలిదండ్రులు ఇదే సమయ మనుకొని దయాదాక్షిణ్యములు వీడి ఆత్మగౌరవమును

మఱచి కిరాతులై వరశుల్కమునకై బేరమాడుచున్నారు. ఇక శాఖాభేదమువలన వివాహమునకు తగిన వరులు బహుస్వల్పసంఖ్య గలవారగుటచేఁ గూడ వారలు తలిదండ్రులు కొమ్మెక్కి కూర్చుండి తమ శాఖలోని బాలికల తలిదండ్రులను ఊరించుచున్నారు. కావున, వరశుల్కపిశాచమునకు నంగడిగాండ్రగు నీ పూర్వాచారద్రోహుల నిద్దఱిని పరిమార్చినఁ గాని యా పిశాచముయొక్క బలమును తగ్గింపలేము. ఈ యిరువురు ద్రోహులను పూర్తిగ పరిమార్చుటయు సామాన్యమైన పని గాదు. ప్రస్తుతము వీరి రెక్కలు కొంచెము కొంచెముగ విఱుగఁగొట్టవలసియున్నది. అనఁగా వివాహ మన్న నేమో యెఱుఁగని కేవల బాల్యముననే తొందరపడి వివాహము చేయక, యౌవనారంభచిహ్నములు గలిగిన తరువాత బాలికకు అనిష్టుఁడైనవానికి మాత్రము గాక, తల్లిదండ్రులు బాగుగ ఆలోచించి తమకు తోఁచిన మంచి సంబంధమును చూచి వివాహము చేయుట యుచితము. ప్రస్తుతపు మన సాంఘికనాగరికతను బట్టి పాశ్చాత్యులలోవలె వయసు మీఱిన తరువాత యువతులే స్వయముగా తలిదండ్రులను ధిక్కరించి యిచ్చవచ్చినవారిని వివాహము చేసికొనుట సాధ్యముగా కనఁబడదు. మన దేశపు వివాహాచారమునకును, పాశ్చాత్యుల వివాహాచారమునకును ముఖ్యమైన భేద మొకటి గలదు. మన దేశమున వివాహ మాడినవారిని ప్రేమింతురు; వారి దేశమున ప్రేమించినవారిని వివాహ మాడుదురు. సాంఘికస్థితిగతులను బట్టి ఇట్టి భేదము స్వాభావికముగా నేర్పడుచున్నది. మన దేశమున ప్రేమ జనింపకముందే వివాహ మగుచున్నది. అచ్చట ప్రేమ జనించునంతటి యౌవనము వచ్చిన తరువాతనే వివాహ మగుచున్నది. మరియు నచ్చటి స్త్రీలు స్వేచ్ఛగా నలుగురిలో తిరుగుటకు అవకాశ ముండుటచేతను ఇచ్చటివలె శాఖానిర్బంధము లంతగా లేకుండుటచేతను తమ ప్రేమను ఉపయోగపఱచుకొని తమ కిష్టులైనవారిని వివాహమాడుటకు వీలగుచున్నది. కాని, ఇచ్చటనో మన సాంఘికనాగరికతను బట్టి యట్టి యవకాశములు లేనిచో, మన స్త్రీలలో ప్రేమ జనించు వయస్సు వచ్చు పర్యంతము వివాహము కాకుండ నుంచఁగలిగితిమేని, ఆ ప్రేమ వ్యర్థ మగుటయే గాక ఒకవేళ తాము కోరిన పురుషులను తలిదండ్రులు తమకు వివాహము చేయనియెడల కొన్ని దురవస్థలను ప్రాప్తింపవచ్చును. పుత్రికలు తలిదండ్రులకు మనఃక్షోభమును కలిగింపవచ్చును. అది గాక, యౌవనదశయందు మొట్టమొదట సాధారణముగా కలుగు కామవిషయికప్రేమ చాల కాలము నిలువదు. అందువలననే పాశ్చాత్యులలో భార్యాభర్తలు అప్పుడప్పుడు తమ వివాహబంధములను గత్తుపఱచుకొని తిరిగి వేఱొక వివాహ మాడుచున్నారు. కాని, మన దేశముననో భార్యాభర్తలు కయ్యమాడుకొని ఎన్ని గృహకల్లోలములను కలిగించుకొన్నను, ఆ కయ్యములు శాశ్వతములు గాక, భార్య మంచితనమువలన భర్త బాగై తిరిగి సంసారములు సుఖదాయకము లగుచున్నవి. ఏది యెట్లున్నను, మన దేశపు సాంఘికనాగరికతను బట్టి పాశ్చాత్యస్త్రీల కున్న ప్రేమ నుపయోగపఱచు నవకాశములను మన సంఘములోనికి తేలేనంతవఱకును, మన బాలికలను వివాహము లేకుండ విశేషకాల ముంచలేము. అయినను తగిన విద్య నభ్యసించుటకును శరీరదార్ఢ్య మేర్పడుటకును, వీలగునట్లు కొంత యుక్తవయస్సు వచ్చువఱకు నుంచవచ్చును. విశేషముగ తొందరపడి తమ యాస్తి నమ్ముకొని యప్పులపాలై కిరాతుఁడును కృతఘ్నుఁడును నగు తనమీఁదనే సవారిచేయఁబూనువాఁడును అగు నొక యల్లునిఁ గొనుటకై ప్రయత్నింపవలసిన యవసరమును తగ్గించుకొనవచ్చును. ఇక రెండవ ద్రోహి యగు శాఖాభేదము, ఆంగ్లేయవిద్యార్జనగౌరవమను నొక భ్రాంతి తనకు తోడు కాఁగా, అంతశ్శాఖలను సైతము సంకుచింపఱచి, చుట్టుపట్ల నున్న ధాన్యము నంతను తానే కొని తన బొక్కసమున నిడుకొని ధాన్యము గలవారు వేఱొకరు లేమిచే, కఱవు కాలమున విశేషలాభమును రమ్మని యాశ గల షాహుకారు వలె, ఒక్కొక్క శాఖలోని బాలుర తల్లిదండ్రులను మోమోటము లేని కిరాతకులుగ చేయుచున్నది. కావున, అన్నిటికన్న మిన్నగ నీ శాఖాభేదముయొక్క రెక్కలను త్రుంచివేయుటకై ప్రయత్నింపవలెను. ఈ యిరువురు ద్రోహులను అశక్తులుగ చేసినంత మాత్రమున, వరశుల్కపిశాచము నిర్మూల మగు నని తలంపఁజనదు. దీనిని పూర్తిగ నిర్మూలించుటకు సాధనము బాలురలోను వారిని గన్న తలిదండ్రుల లోను నున్నది. బాలురు స్నేహితులవలె వరశుల్కపిశాచనిర్మూలనాసక్తిచే తమ ప్రాణములను బలిగా నియ్యవలసిన యవసరము లేకున్నను, దృఢమనస్కులై మోమోటమునకు వరశుల్కమును గొనుట తుచ్ఛముగా నెంచి, గాని గ్రహింప మని హృదయపూర్వకముగ శపథము చేసికొనవలెను. ఇట్లు వివాహమును పవిత్రధర్మముగ చేయుటచే గృహమున నిజమైన సౌఖ్యము నెంపొందించి, మానవునకు సౌఖ్యజీవన మొనగూడును. అట్టి సౌఖ్యజీవనమే జీవితాదర్శమగు శాశ్వతసౌఖ్యమునకు సహకారి. దీనిని బాగుగా గ్రహింపక, విద్యాధికులు సైతము కొందఱు కసాయివాండ్రవలె, నిర్దాక్షిణ్యముగ మామలను పీడించి వారిని ఋణబాధాసాగరమున ముంచి, మనోవ్యథలను కల్పించి, తమ మాన్యగౌరవమును గోలుపోయి, ధనమును లాగికొని, ధనమే ముఖ్య మగుటచే భార్యలయందు తగిన గౌరవము లేక సంసారముల నంగడి వ్యాపారములుగ మార్చుచున్నారు. ధనమే ముఖ్యమైనప్పుడు భార్యలయందు నిజమైన ప్రేమ యుండుట యసంభవము. అట్టిచోట పవిత్రమైన గృహసౌఖ్య మెట్లుండును?

మొట్టమొదట నీ వరశుల్కము "కట్నము" లేక "దక్షిణ" యను పేరుతో న్యాయమైనదిగానే యుండెను. కాని, కన్యాదాత ప్రీతిపూర్వకముగా తన శక్తిని బట్టి యిచ్చెడి యీ మామూలు వరదక్షిణ రానురాను, తక్కిన యన్ని మామూళ్లవలెనే గట్టిగా పాతుకొని, నిర్బంధమైన యొక సిస్తుగా నేర్పడినది. మరియు మామగారు తన కన్న కూఁతుమీఁది ప్రేమచే అల్లుని ననేకవిధముల బహూకరించుట సహజమై యున్నది. ఎంత కటిక దరిద్రుఁడైనను, తన కూఁతురు అల్లుఁడు తన యింటికి వచ్చినప్పుడు అనిర్వాచ్యమైన యానందముతో తాను పస్తుండియైనను, తనకు శక్తి కొలఁది ఏదో ఘనముగా సంతోషపెట్టుటకు ప్రయత్నించును. పైని చెప్పినట్లు ఎప్పటివిన "మామూలు" నట్లు పెరుగుచు సాధ్యమైనదానికంటె ఎక్కువగా అపేక్షించుచుండుటచే, అల్లుఁ డెంతటివాఁడైనను తనకు బాకీ యున్నట్లు సిగ్గు లేక శుల్కమునకై పీడించుచున్నాఁడు. విద్యాధికులైన బాలురకు ఇది యెంత యవమానకరముగ నుండవలయును! కావున సుఖజీవనమునకు వేరుపురుగైన వరశుల్కపిశాచమును నిర్మూలించుటకై నిర్బంధాతిబాల్యవివాహముయొక్కయు శాఖాభేదముయొక్కయు రెక్కలను విరుచుచు, దానికితోడు బాలురు తాము తుచ్ఛమైన వరశుల్కమును గ్రహింప మని శపథము చేసికొనవలెను. ఇట్టి పవిత్రశపథాచరణమునకై బాలురను వారి తలిదండ్రులను విశేషప్రోత్సాహ మియ్యవలసినవారు స్త్రీలే యైయున్నారు. కావున ధర్మస్వరూపుఁ డగు పరమేశ్వరుఁడు స్త్రీల కట్టి జ్ఞానమును శక్తిని ప్రసాదించునుగాక!

కన్యాశుల్క - వరశుల్కములు

కిళాంబి వేంకటవరదాచార్యులు గారు

మనుష్యుఁడు తన కుటుంబపోషణకై యెట్టి హీనవృత్తి నైన నవలంబించి ధనమును సంపాదించి దారపుత్రాదులను పోషించుకొనవచ్చును గాని, తాను కన్న యాఁడుబిడ్డ నమ్ముకొని యా ధనమువలన జీవింపఁదలఁచుటకన్న పాపకృత్యము వేఱొండు లేదనియు, కన్యావిక్రేతకును గోమాంసము నమ్ము కటికవానికిని భేద మించుకైన లేదనియు ధర్మశాస్త్రములు చెప్పుచున్నవి. కటికవానికైన నొకప్పుడు కరుణ యుండును గాని కన్యావిక్రయుల కెన్నఁడును దయ యుండదని వారి కృత్యములవలననే తెలియుచున్నది. ఆఁడుబిడ్డ పుట్టినది మొదలు తద్విక్రయమూలమున తా మైశ్వర్యవంతులు గావలయు నను పేరాసతో వారిని పెంచి, వారి కొక్కొక చోటు నైఁబడిన కొలఁది అను కొక వందయో పండ్రెన్న అయిదో రూప్యములు లధికముగా లభింపఁగల వను సమాలోచనతో నుండి, తాము కోరిన ధనము నొసంగు వరుల నన్వేషించెదరు. శరీరము రోగపడుటవలనఁ గాని ఏదేని యుత్సాహలోపమునఁ గాని దారిద్ర్యమువలనఁ గాని ఎంత ప్రయత్నించినను తనకు కన్య నిచ్చువారు లేక, తన కాఁపురముండు నింటినో తన యల్పభాగ్యమునో యమ్ముకొని యైన వివాహ మాడవలయు ననియు వివాహ మైన పిమ్మట భార్యాభర్తల మే దేశముననైన పొట్టపోసికొని యైన జీవింపవచ్చు ననియు నిశ్చయించుకొని, తన కుంటి కొంపగోడల నమ్ముకొని యా ధనమును చేత నుంచుకొని వచ్చిన పేటకబ్రహ్మచారి గాని, లేక యదివఱ కిరుగురు ముగురు భార్యల వియోగమును పొంది వార్ధక్యదశయందు తనకు గంజి యైన కాచి పోయు దిక్కు లేక యల్లాడు సామాన్యధనము గల లేక సంపన్నుఁ డగు వృద్ధుఁ గాని, ఇంకె మఱియెట్టివాఁ డైనను గాని వచ్చి పిల్లను జేరఁబూడి తుదకు తాము కోరిన ధనం బిచ్చెద నన్నంతే మాత్రమున సంతృప్తహృదయు లయ్యెదరు. వరుఁ డెట్టివాఁ డనియు వాని శక్తి యెట్టి దనియు వీని సంబంధమువలన తమ బిడ్డకు సుఖం బెట్లుండునో యనియు నించుక మాత్రము యోచింపకయే, కోరిన ధనం బిచ్చు వరుఁడు లభించినందులకై కడు సంతోషించుచు స్వార్థపరులై వానివలన సంపూర్ణముగ ధనమును లాగికొని వానిని బుక్కాఫకీరు చేసి తమ కూఁతుల నిచ్చి వివాహం బొనర్చుచుందురు. పిమ్మట కొంత కాలమున కట్టి యాఁడుబిడ్డలు పెద్దవారై యత్తవారింటికి కరిగి, అట కడుపు నిండ కూడైనను పెట్ట సమర్థత లేని భర్తలతో కాఁపురము సేయుచు తగిన కూటికిని గుడ్డకును గూడ లోపము గలిగి సకలకష్టములను పొందుచు (అత్తగారు మొదలగువా రున్న యెడ) తమ తల్లిదండ్రులు తమపై నోలి పుచ్చుకొనిరని యత్తయు నాఁడుబిడ్డలును మాటిమాటికిని దెప్పుచు నాడు దుర్భాషలకు లోలోన కుళ్లుచు ఆఁకలిచే కాలుచిచ్చువలె సంపించుచుండు కడుపు మంట తీర్చుటకై పలుమఱు జలంబులఁ ద్రావుచు తమ యీ కష్టములకు కారణభూతు లగు తల్లిదండ్రుల ప్రాణములకుం బడి పలుమారు శపించుచు సుఖం బనునది యెఱుంగక భర్తలతో పాటు కాలమును గడపుచుందురు. ఈ సందర్భమున సంపన్ను లగు వృద్ధవరుల పెండ్లాడిన జవరాండ్రు తిండివస్త్రములకు లోపము లేకయున్నను సంసారసుఖంబు లేమిని మనస్సుఖం బెఱుంగక నిరుత్సాహలై యుందురు. ఇట్లు తమ యాఁడుబిడ్డలు కష్టములపా లగుటను కన్నులార చూచుచున్నను నిర్దయు లగు నా కన్యావిక్రేత లొకప్పుడైన తమ బిడ్డల కష్టములను గూర్చి మనంబుల నైన జాలి పొందుదురా? లేదు. "అయ్యో! దుర్మార్గు లగు కన్యావిక్రేతలారా! మీ రాఁడుబిడ్డలను గడు గారాబముతో పెంచి వారి కన్నవస్త్రములకు లోపము లేని యనుకూలు లగు వరులం గూర్చి వివాహం బొనర్పక స్వార్థపరు లగుచు బంగారువంటి బిడ్డలను ధనముకొఱకు మీ రిష్టము వచ్చిన వరుల కమ్ముకొని, వారి నప్పులపాలు చేసి యమ్మిన సొమ్ముతో నిప్పుల వాండ్రమ్ముకొని పోవ కతా దరిద్రులై మీ బిడ్డలు నల్లఁగ్రుంగుచు దీనులై యున్నవస్త్రముల కల్లాడుచుండఁగా మీ కన్నులార చూచుచుండునపుడు మీ కెట్లు సహింప నోర్చునో? మీ ప్రాణములకుం బడి దూషించు మీ బిడ్డలను మీ రోదార్చుటకు మీకు నో రెట్లు వచ్చును? మీ చేయు నిట్టి ఘోరపాతకమును గూర్చి ఘోరనరకములపాలు గాకుండ నా నరకదండనాధికారితో నేమి సమాధానమును చెప్పి తప్పించుకొనఁ జూచుచున్నారు? ఇట్టి నరమాంసవిక్రేతల పాతకంబులకు విమోచనం బెట్లు గలుగు? కన్యావిక్రయ మను నది నరమాంసవిక్రయ మని యర్థము. అట్టి నరమాంస విక్రయము లధోగతిపా లగుదురనియు వారి పాపమునకు నిష్కృతి లేదనియు ఘంటాపథముగ చెప్పుచుండు శాస్త్రములను త్రోసిపుచ్చి పరహానికి జంకక కేవలము స్వార్థపరులై మీ రిట్టి దుర్న్యయకార్యముల నొనర్చి శాస్త్రద్రోహులు దేశద్రోహులు నగుచున్నారు. ఇట్లు సేయుట మానవధర్మము గాదు. మీ పొట్టలకై యిట్టి దుష్కార్యముల నొనర్చి మహాపాతకములను మూటగట్టుకొనుటకంటె ప్రతిదినమును పది యిండ్లకరిగి, బిచ్చమెత్తినచో గాని వలన మీ కిహపరహాని లేక యుండును గదా! ఎల్ల జన్మములలో నుత్కృష్టం బగు మానవజన్మం బెత్తియు వివేకజ్ఞానంబులు గలిగి దైవానుగ్రహమునకు పాత్రు లగుటకు ప్రయత్నించుటకు బదు లిట్టి దుష్కార్యము లొనర్చి మీ రీ భూమికి భారమగుటయా మీ జన్మఫలము? మీ కెంత దారిద్ర్య

ములలో నున్నను మీ యాడుబిడ్డల ననుకూలవరుల కిచ్చి కన్యాదాన మొనర్చినచో మీ కెంత పుణ్యాతిశయ మొదవును?" అని వివేకు లగువా రెంత నీతిని బోధించి నిందించినను, అవి వారి మనంబుల నాటక, ఒకరిని చూచి మరియొక రీ పనినే యవలంబించి చేయుచున్నారు. అయినను కఠినాత్ము లగు వీరు కన్యావిక్రయమున సంపాదించిన ధనమును ఎక్కడ [illegible] యైన సంపన్ను లగుచున్నారా? లేదు, లేదు! అట్టి కన్యాశుల్కద్రవ్యమును దాచి, యెన్నడింత ధనం బెఱుంగనివారగుటను కన్నులు చెదరి నిర్వ్యాజపడి యుపానందముతో నుబ్బొంగి వివేకశూన్యులై ఆ పాపద్రవ్యమును వడ్డికి వేసి [illegible] వర్తకమున పెట్టియో వృద్ధిచేసి మహాసంపన్నులము గావలయునను పేరాసతో అట్టి వ్యాపారముల నుపయోగించి గండ [illegible] పెట్టియు, అనతికాల సామాన్యసంసారం బగుటచే మంచి భోజన [illegible] ములను గొరి పప్పులు పాళెముల క్రింద వెచ్చపెట్టియు, చేలి [illegible] చెల్లిన వెనుక "ఎప్పటి రాగుల కాటన్నా" యనునట్లు తామును కూతుళ్లతో పాటే దారిద్ర్య మనుభవించు చుండ వారిని సలుపు [illegible] చూచుచున్నారము. ఇట్టి కన్యాశుల్కమను ఘోరకృత్య [illegible] ఆడుబిడ్డలకు [illegible] మంచి [illegible] దుర్దశయు. అట్లు [illegible] కలుగుటచే వారి దాంపత్యము విముఖ మైనదే యైనయెడ [illegible] బుట్టువారికి [illegible] కలిగియుండ కట్టి వా [illegible] ప్రవేశించుచుండును. ఈ కన్యాశుల్కవివాహములలో నొకప్పు డనుకూలదాంపత్యమే కుదిరినను, వారు సుఖజీవనము లేక [illegible] కలసినవారై యుందురు. ఎట్లయిన నీ కన్యాశుల్కమను దురాచారము ఆడుబిడ్డలకు ప్రాణసంకటమై వారి సంతోషసుఖంబులకు భంగము కలిగించునదియై పరిణమించుటం జేసి దేశమునకు హానికరముగా కన్పట్టుచున్నది. ఈ దురాచారము చాల కాలమునుండి వ్యాపించి పెక్కువంశ [illegible] చెడిపోవుచున్నారు. [illegible] నాలకులు [illegible] యూరోపాగ [illegible] నాడుబిడ్డలు [illegible] కాలమునుండి [illegible] స్త్రీ [illegible] స్త్రీలలో [illegible] విద్యాధికులు పైలుదేఱి పెక్కు సంఘములు నేర్పఱచి యందీ దురాచారములను మాన్పుటకై మంచి పట్టుదలతో బోధింపు చొచ్చిరి. రానురాను, తా మెంత లేమిడిగా నున్నను తమ కన్యలకు సంపన్నులను గోర్చుచుండిరి విద్యాధికు లగు పెల్లలును కొందరు [illegible] విద్య నభ్యసించుచుండి కన్యలును [illegible] దారిద్ర్యమును [illegible] ట్టి యీ దురాచారమునకు పాల్పడ బ్రయత్నించు యజమానుల నెదిరించి ఇట్టి వివాహముల కంగీకరింపకుండుటవలనను, దేశమం దన్ని చోట్లను రాజకీయవిద్య వ్యాపించిన కొలందిని ప్రజాసంఘముల యందు కొంచెము కొంచెముగా నాగరకత పొడసూపుచుండుట వలనను కన్యాశుల్కవివాహ మను దురాచారము కొంతవఱకు తగ్గిపోవుచున్నది. ఇట్టి దురాచారము తగ్గిపోవుటకు ప్రారంభమైన కొలందిని "పులిమీఁద పుట్ర" యనునట్లు దీనికి ప్రతిగా

సంఘములో వరశుల్క మను మరియొక దురాచారము పుట్టి పుట్టిన తోడనే కలివలె మన భారతీయులలో పెక్కుచోట్ల ప్రబలముగ వ్యాపించి పెక్కుమంది భాగ్యవంతులను నిరుపేదలుగా చేయుచు, దేశౌన్నత్యంబునకు భంగమును కలిగించుచున్నది. సంపన్ను లగువారు తమ యాడుబిడ్డలకు మంచి వరులను గూర్చి వివాహం బొనర్చి తమ బిడ్డలకొఱకును తమ యల్లుండ్రపైఁ గల ప్రేమనుబట్టియు తమకుఁ గల కొలఁదిని సంతోషముతో నల్లుండ్రకు కొన్ని కానుక లిచ్చుట చాల కాలమునుండి లోకాచారమై యున్న స్థితిలో, ఇప్పు డట్లు గాక యాడుబిడ్డలకు కొంచె మనుకూలము లగు సంబంధములను చేయవలయు నని ప్రయత్నించినయెడ కట్నములను నిర్ణయించి యా ప్రకారము ముందుగా ముంగుగా [illegible] గాని యా సంబంధ మంగీకరింపబడుట లేదు. [illegible] యాడుబిడ్డలను వసతి వాడుకలు గల వరుల [illegible] తమ బిడ్డ లన్నవస్త్రముల కల్లాడకుండ సుఖింప [illegible] ఉంచుట యుండదటికని సామాన్యధర్మమే కదా! అట్టి [illegible] వరశుల్క [illegible] ధనవంతు లగువారికి నొక రిద్దఱు [illegible] వివాహంబు లొనర్చుటకును లక్ష్యము లేకున్నను, [illegible] కట్నము గాక సముద్రమువలె [illegible] సామాన్యులాడుబిడ్డలు పుట్టినను [illegible] కొని కృశీభూతు లగు చుండ, "పిల్లికి చెలగాట మెలుకకు ప్రాణసంకటము" యనునట్లు మగబిడ్డలు గలవారు వారి శక్తికి మించిన వరకట్నములను గోరుచు మరింత కృశీభూతులను చేయుచున్నారు. ఈ వరకట్న మనునది యాడుబిడ్డలు గన్న గృహస్థుల [illegible] బయలుదేఱిన పెనుభూత మని చెప్పవచ్చును. ఈ భూతము వారిని బట్టి [illegible] పిప్పిచేయుచున్నది. ఇందు, బ్రాహ్మణులు మాత్రమే తమ యాడుబిడ్డలు రజస్వల లైనం గులములో వెలి యగుదు మను భీతిచే నీ వరశుల్క [illegible] మునకు చిక్కి నిక్కలుపడ మన్నా రని యనినచో, అట్లుగాక రజస్వలావివాహముల నొనర్చు [illegible] వర్ణములవారు గూడ నిట్లే చిక్కులుపడు చున్నారు. ఇక్కాలమున మగబిడ్డలు గన్న కొలఁదిపాటి స్థితిమంతు [illegible] మిగుల [illegible] చున్నారు. ఆడుబిడ్డలు గన్న సామాన్యులకు ప్రాణగండమై [illegible] పుట్టుచున్నవి. ఈ దురాచారమహిమ [illegible] గాని, సంపన్నులను సామాన్యులను తుదకు సంఘసంస్కరణాభిలాషు లగు సంస్కర్తలను గూడ మోహపెట్టి యజ్ఞానులను చేయుచున్నది. ఈ దురాచార మెప్పుడు నశించునో తెలియకున్నది? ఇదివఱకు సంఘసంస్కర్తల [illegible] పెట్టుకొని యిట్టి దురాచారముల నెల్ల నిర్మూలముగ [illegible] ప్రయత్నించుచు సంఘసంస్కరణ సభలలో నున్న [illegible] బద్ధిష్టించి యీ దురాచారమును నిర్మూలము చేయవలయు నని గంభీరముగా దీర్ఘోపన్యాసములను చెప్పుచుండు గొప్ప సంస్కర్తలు విద్యావంతులు ధనవంతులు నగు గొప్ప గృహస్థులు కూడ నీ విషయమై దురాశను పొంది మనసున కపటంబు పెట్టి తమ యాడుబిడ్డల వివాహములను గూర్చి ముచ్చటించునపు డీ వరశుల్క గ్రహణము గొప్ప దురాచారములలో చేరిన దని వాదించుచు, తాము బిడ్డ నియ్యఁదలఁచిన వరుల కీ సంస్కరణమును గూర్చి బాగుగ

బోధించి వారి మనంబులను ద్రిప్ప మహోపాయముగా నిట్టి గొప్పవారు బిడ్డలను వరకట్నముల నియ్యకయే రాజకీయవిద్యలందు గొప్ప పరీక్షల నిచ్చి యున్నతోద్యోగముల కర్హులైయున్న భాగ్యవంతుల కిచ్చి వివాహంబు లొనర్చుచుండుటయు, విద్యార్థులకు తమ తమ బిడ్డల వివాహములకు మాత్రము వల్ల నియ్యఁదలఁచినవా రనభిజాత్యులైనను వారి సంబంధ మంగీకరించి వారితో బెట్టుగా మాట్లాడి వారివలన పరమరహస్యముగ విశేషమైన వరకట్నములను ముందుగనే రొక్కరూపముగ లాఁగుటయు లేక స్థిరరూపమైన కట్నమగునెడల వివాహమునకు పూర్వమే వధువు పేర రిజిస్టరిపత్రములు వ్రాయించుకొనుటయు, తాము పెండ్లికి తరలివచ్చుట కగు కర్చు లన్నియు నిర్బంధించి కన్యాదాతలవలన ముందే చెల్లించుకొని వివాహంబుల కరుగుటయు కడుంగడు శోచనీయముగ నున్నది. ఒకరి విషయమై యెన్ని యైనం జెప్పవచ్చును, అవి స్వవిషయమునం గూడ నెల్ల వలయు నని పట్టుదల యుండుట యెంతటివారికో కాని సమకూడదు. మరియు నిట్టివారు ధనమున కాశించి యనభిజాత్యుల సంబంధ మొనరించితి మనియు, బంధువు లెవ్వ రేమనుకొనుచుండిరో యనియు సిగ్గు నొందుటకు బదులు, మేము శాఖాభేదము నెంచక యితర శాఖలతోఁ గూడ సంబంధములను గలిపి నూతనసంస్కారముల నెలకొల్పితి మని బడాయిలు చెప్పుకొనుట మరింత యాశ్చర్యకరముగా నుండక మానదు. మరియు నీ కపటసంస్కర్తల పన్నుగడల నెఱింగినవారు కొన్ని 'అయ్యా? మీవంటి సంఘసంస్కర్తలే యిట్లు కక్కుర్తికి లోఁబడి వరకట్నము లంగీకరించు పుచ్చుకొన్న పుడు తక్కిన మూఢులు మిమ్ము ప్రమాణముగా చూచుకొని యీ దురాచారమును మరింత వృద్ధి చేయరా?' యని యడిగినచో, తా మట్టి దురాచార మవలంబింపలే దనియు, కన్యాప్రదాతలు సంపన్ను లగుటచే తమ యాదాయమును బట్టి తమ యాఁడుబిడ్డలకు కొంత యాస్తి నిచ్చిరే కాని యీ విషయమై తమ బలవంతమేమియు లేదనియు అట్లు ప్రేమతో తమ కన్యలకు సంతుష్టిగా నిచ్చినదానిని తాము నిరాకరించుట మర్యాద గా దనియు చెప్పుచు, సమాధానము చెప్పెదరు. ఇంతకును సర్వసంగపరిత్యాగు లగు యతులకుఁ గూడ ధనమందాశ యుండ, ఇట్టి యాశ యీ మెఱుమెప్పుల సంస్కర్తలకు మాత్రమేల యుండకపోవును? సంఘసంస్కరణసభలయం దెన్ని యైనం జెప్పవచ్చును గాని, తా మొకరికి చెప్పిన రీతిగా తా మాచరించుచు క్రియాశూరు లగుట కెంతటివారు గాఁగలరు? అట్టి క్రియాశూరత్వము ఈశ్వరచంద్రవిద్యాసాగరుఁడు కందుకూరి వీరేశలింగంపంతులు మొదలగు మహానుభావులకే కాక ఈ కపటసంస్కర్తల కెట్లు చెల్లును? అయినను ప్రపంచజ్ఞాన మెఱుంగని పరమమూఢు లొనరించు నిట్టి దుష్కార్యములను నివారించుటకు బదులు, సంస్కర్తల మని పేరు పెట్టుకొని డంబముగా తిరుగు పెద్ద మనుష్యులు గూడ కక్కుర్తికి లోనై యిట్టి దురాచారములనే యవలంబించుటవలన సామాన్యు లందఱును వీరినే ప్రమాణముగా తీసికొని తాము నట్లేల చేయఁగూడ దని యీ దుష్కార్యములను బలపఱచుట కవకాశము గలుగుచున్నది. నాఁటినుండి యీ వరకట్నములు ప్రబలినకొలఁదిని 100 మొదలు 4, 5 వందల రూపాయల వఱకుఁ గాయము వచ్చుచున్నవి, పట్టణములలో మనుగడకై వారములలో చేసికొని రాజకీయ యగు నింగ్లీషులో 1 మొదలు 6-వ తరగతిలోపుగా చదువుచుండు విద్యార్థుల తల్లిదండ్రులును, తమ మగబిడ్డల కెవ్వరైన పిల్ల నిచ్చెద మని వచ్చినచో ముందుగా వరకట్నముల నెంత యిచ్చెద రని యడుగువారు కొందఱును, ఇపుడు మా కుమారునకు వివాహము చేయ మని కొందఱును గర్వముగా పలుకుచున్నారు. ఈ విషయమై కేవల భాగ్యవంతులకును భాగ్యవంతుల బిడ్డలకును నేమియు తెలియకున్నను, దేశపరిస్థితులం జదువు నూతనసంస్కారములయందు ప్రేమ గలిగి రాజకీయవిద్యాభ్యాసకులై యున్న కేసరీదుల వంటి తగుదుమందు విద్యార్థులు కూడ నేల మూఢు లగుచున్నారో తెలియకున్నది. వారు ప్రాపంచికులు ముందరి పిల్లజుట్లు మాత్రమే సంస్కరించుకొని కాఁబోలు. అయ్యో! వీరి తెలివితేటలింతటితోనే ప్రకాశించెను, ఇఁక నెక్కడి సంస్కారము! అట్లు గాదు. ఈ దురాచారము విషయమై సజ్జనులకన్న వారలకే పట్టుదల యుండవలయును. మన దేశ మిదివఱకే యనేకదురాచారములచే చెడి కడు హీనస్థితిలో నుండుట యెంతటికని తెలిసిన విషయమే కదా! బహుసంపన్నులైనట్టి లేక రాజకీయాభ్యాసకులైనట్టి మనుజులారా! భాగ్యవంతులను గూడ బీదలతో సమానముగా దారిద్ర్యమును ననుభవింపఁజేయు నీ వరకట్నము లనుగునట్టి పెద్ద లగు మీ తల్లిదండ్రుల నావేశించి కన్యాదాతలను బట్టి పీడింపవద్దు, భాగ్యవంతుల యొక్కయు సామాన్యుల యొక్కయు బహుకుటుంబముల నప్పుల పాలు చేసి నిఱుపేదలం గావించి నాశము చేయుటం బట్టి దేశమునకు కరిష్టము సంభవించుచున్నది. మీరును యీ విషయమై మంచి పట్టుదల గలిగి యిట్టి పిశాచమును పారఁద్రోలఁ బ్రయత్నింపకున్నచో, ఇది ముందుముందు మీరును నాఁడుబిడ్డలం గనినప్పుడు మిమ్ముఁ గూడ నిట్లే దరిద్రులం గావింపఁగలదు. ఈ దురాచారము మీ మూలముననే మీ నిమిత్తముగనే వ్యాపించుచున్నది గావున దేశాభివృద్ధికరు లగు దీనిని నివారించి దేశమునకు క్షేమం బొనర్చుటకు మీకన్న సమర్థు లెవరును లేరు. ఈ విషయమై మీలో మీరు బాగుగ నాలోచించుకొనుఁడు. ఒక సామాన్యభాగ్యవంతుఁడు తన నలుగురు కొమార్తెలకును మంచి వరుల సమకూర్పవలయు నని తలఁచినచో, భాగ్యవంతుని పుత్రుని గాని, పేదవాఁడైనను రాజకీయ విద్యలలో గొప్ప పరీక్షలనిచ్చి మంచి గొప్ప యుద్యోగములను పొందఁదగియున్నవానిని గాని వరునిఁగా గోరి, వారి తల్లిదండ్రులు కోరిన వరకట్నములను ముడుపులను చెల్లించియు వారు కోరిన లాంఛనముల నన్నిటిని జరపియు నొక పుత్రిక వివాహమును చేయువాఁడు తన రెండవ మూడవ నాల్గవ కుమార్తెలను గూడ నట్లే మంచి వరులకు వరకట్నముల నిచ్చియే కదా వివాహములు చేయవలయును? అట్టివాఁ డొక కొమార్తె వివాహముతో తన యాస్తి కొంతయును తక్కిన కొమార్తెల వివాహములతో తక్కిన యాస్తి సంపూర్ణముగను పోఁగొట్టు

కొనవలసివచ్చుటచే, తన మగబిడ్డల వివాహముల కంతకు రెట్టిగా వరదక్షిణలను పొంది నష్టపూర్తి చేసికొనవచ్చు ననునూహతో, ముందుగా తన కొమార్తెలకు విశేషముగా ద్రవ్యమును కట్నపెట్టి వివాహముల నొనర్చి పిమ్మట నప్పుల పాలై తన మగబిడ్డల వివాహములకు కన్యాశుల్కముల నిచ్చుకొనవలసినంత దుస్థితికి రావలసివచ్చుచున్నది. అట్లు గాక, వరకట్నముల నీయ జాలని పట్టు పట్టినవారు తన వృద్ధుబిడ్డల నెవరి బీదలకో యే నిరక్షరకుక్షులకో యిచ్చి వివాహం బొనర్చి వారి కష్టములను చూచి సహింపఁజాలక మనోదుఃఖములో కృశింపవలసి వచ్చుచున్నది. ఇట్లీ యీ దురాచారము పరంపరగా వ్యాపించి యుండుటవలన చాలమంది సంపన్నులప్పులపాలై తమకున్న వసతివాడుకలను పోఁగొట్టుకొని హీనస్థితికి వచ్చుచుండుటను చూచుచుండియు, ఎక్కువవారైన నీ దురాచారమును మాన్పఁ బ్రయత్నించుట లేదు. ఈ వరకట్నము లనునవి గొప్ప మర్యాదలలో చేరినవని కొందఱు మూర్ఖులు వాదించుచుందురు గాని, నిజముగా యోచించినచో నీ దురాచారముకన్న నీచమైనది వేఱొకటి లేదు. ఇది సంఘక్షేమమునకు భంగమును గలిగించునదియు కడు నీచమైనదియు దోషమైనదియు నై యున్నది. కన్య నమ్ముకొనిన సొమ్ము దోషమని నమ్ముకొనిన నంతయే గొప్ప పని పెద్దలు చెప్పుదురు. మరియు వరశుల్కరూపముగా విక్రయింపఁబడిన వరుఁడు కర్మశాస్త్రమును బట్టి తన మాతృపితృకర్మముల కర్హుఁడు గాఁడనియు, వాఁడు చేయు కర్మములు వాని పితరులకు చెందవనియు కర్మశాస్త్రవేత్తలు యుక్తియుక్తముగ చెప్పుచున్నారు. అదియునుం గాక, తన బిడ్డల సుఖజీవనమును గోరి తనకు పిల్ల నిచ్చిన యత్తవారును సుఖజీవనము గలిగి యుండవలయు నని కోరుట వరుల కుత్తమధర్మము గాని, వారి సంపదలను దివాలా చేసి వారల హీనస్థితిని పొందునటు నుంచి దని యోచించుట ధర్మము గాదు. పురుషుఁడై స్వశక్తిచే నెంతయు ప్రయోజకత్వమువలన ధనమును సంపాదింపఁగలవాఁడు గాని యిట్లొరుల ధనముల కాశించుట పౌరుషంబు గాదు. ఇట్లు చెప్పుటవలన నాఁడుబిడ్డలకు పుట్టింటివారేమియు నీయనక్కఱ లేదని కాదు. ప్రతివారును తమ స్థితిగతులను బట్టి తమ యాఁడుబిడ్డలకు వివాహకాలమందును పిమ్మట వారు కాఁపురములకు వచ్చునపుడును అత్తవారింట నుండునపుడును గూడ వారికి నగలు నాణెములు ధనములు ధాన్యములు మొదలగువాని నిచ్చుట ధర్మమే కాని, ఇట్లాఁడుబిడ్డల సుఖమునకై వరశుల్కముల నిచ్చి వరులం గొని వివాహం బొనరించి తా నప్పులపాలై దానిచెడిపోవుటయు కేవల మన్యాయము గదా! ఈ విషయమై సంఘసంస్కర్తలకన్న ముందు ముఖ్యముగా బాధ్యులగు మా వంటి వరులే పట్టుపట్టి వరకట్నముల నంగీకరింపకున్న నీ లోకపీడ పూర్తిగా తొలఁగిపోవును. ధనాశ గల పెద్దలకును కపటసంస్కర్తలకును గాని బుద్ధి వచ్చునటుల సందియము లేదు. ఏ యన్న వివాహమునందు వరుఁడు వరకట్నము నంగీకరింపక తనకుం దగిన కన్నియను మాత్రమే యంగీకరించినపుడు వరకట్నము లను పేరే నశింపఁగలదు. కావున నీ విషయమై దేశాభివృద్ధియు స్వకులాభివృద్ధియు కోరి ప్రతివరుఁడును ఈ దురాచారమును మాన్పఁబూనుకొని వరకట్నములను నిరసించి, ఈ రూపముగా సంఘమును సంస్కరించి సంఘక్షేమ మాచరించి శాశ్వతకీర్తి సంపాదింతురుగాక!

కొబ్బరిచెట్టు

పెండ్యాల చిన వేంకటసుబ్రహ్మణ్యము గారు

కాశోరమున పీడఁ గనరుచుఁ గొసరి
కొసరి పోసినయట్టి కాలువ నీరు జలముఁ
ద్రావి భావమునందుఁ దద్దయుఁ బ్రీతి
నంది యాదిన మేలు స్వాతంత్ర్యంబునందు
నేమాత్రమును? నీ వెరిగిన పిదపఁ
బొందలేవు తాల్మి మై భూరిభారంబుఁ
దలపైన నిడుకొని తీయఁగని ప్రేమ
నల సుధారసధార నదలించునట్టి
చపలచేతఁ జెలువొందు జలముమైఁ గొలఁగు
నందారి మంచేత రానంద మొందఁ
గ్రంసుగఁ బ్రజ కిచ్చి క్రాలుచు నుండి
విల మేలును మఱువ రెప్పుడు సజ్జనులు


ఇంటి దాసను లెన్న నింటను గుడిసె
గుడ్డనుఁ జాతిని ద్రోవఁ ద్రొక్కుఱు
జా ళత్యఁబుణనము నొప్పుచుం డటుల
వ్యజనితానము విన్న వేష్టకై కెను
భారవి దైన యా భారవి పల్కు
లోనర నీ ఫలసామ్య మొందెను నక్కతఁ
స్వతుఁ దైన యా ఘనుం డెసలేసియట్టి
కీర్తిగాయముచేత క్షితి నుండెగల్గె
క్షితిజాతవర! నీదు జీవితం బెల్ల
ప్రజల మేలునకు నై వ్యయపెట్టుచుంటి
వింతచే నెకదా యిల నీదు స్నేహ
మన్నచోఁ దల కిడి మన్నింత్రు జనులు!

Mr NEVILLE CHAMBERLAIN



నెవిల్లీ ఛేంబరులేన్ ఫ్రెంచి సేనాధ్యక్షులుగారు

SIR DOUGLAS HAIG



సర్ డగ్లసు హేగు ఆంగ్ల సేనాధ్యక్షుఁడు

General CADORNA Italian Commander in chief




జనరలు కడోర్నా ఇటలీదేశపు సేనాధ్యక్షుఁడు

RUMANIAN GENERALS

రుమేనియా సేనానులు

GENERL T PROPOVIX



జనరల్ టి. ప్రొపొవిక్స్

[illegible]RL K[illegible]



[illegible]

GENERL EVERESCUE



జనరల్ ఎవరెస్కూ

GENERL GEORGESCUL



జనరల్ జార్జెస్కూ

MR M NICOLAS PASHITCH
(Servian Prime Minister)



ఎమ్. నికలస్ పాషీచి (సర్వియా ప్రధానమంత్రి)

GENERAL BRUSHILOFF
(Russian Commander)




..రలు బ్రసిలాఫ్ (రష్యను సేనానాయకుడు)

GENERAL LECHITSKY
(The Captor of Stanislau)



జనరలు లెచిట్ స్కి (స్టానిస్లాను పట్టుకొనిన రష్యనుయోధుడు)

GENERAL SAKHAROFF
(The Captor of Brody)



జనరలు సఖరాఫ్ (బ్రాడీనిపట్టుకొనిన రష్యనుయోధుడు)

LIEFTENANT SIR A J MURRAY
(The Turki antagonist in Egypt)




లెఫ్టె నెంటు సర్ ఎ. జె. ముర్రె
(ఈజిప్టునందలి తురుష్క ప్రతిపక్షుడు)

GENERAL TOWNSHEND



జనరలు టౌ న్స్హెండు

CAPTAIN CHARLEFSRYATT



కెప్టెను చార్లెస్ ఫ్రయట్

GENERAL FERDINAND FOCH



జనరలు ఫెర్డినాండు ఫోచి

అతిబాల్యవివాహము

చింతమనేని భావయ్య గారు

పూర్వ మొకప్పుడు ప్రపంచమందలి యన్ని దేశములకంటె సర్వవిషయములందు నగ్రేసరత్వము వహించిన మన హిందూదేశమును దిగ్భ్రమింపజేయుచున్న యతిబాల్యవివాహ మను మహాపిశాచము సకల బాధించుచున్నది. అతిబాల్యవివాహము శాస్త్రవిరుద్ధమును దేశానర్థకమును ఘోరకల్మషమును మహాభయంకరమును ననుట కావంతయు సందియము లేదు. ఈ బాల్యవివాహములు మధ్యకాలమునుండియు మిగుల ప్రబలియుండుటచేత మన మనస్సులు బండబారి వీని కాఠిన్యము నించుకైన తలంపక మనము సర్వసామాన్యముగా చూచుచున్నాము. చీమనైనను హింసించుట కొప్పుకొనని మన హృదయములు గూడ మనుష్యులను పీడించుచున్న యీ దురాచారపిశాచమును గాంచి నివారింపక నిరర్థకమై యూరకున్నవి. ఇట్టి క్రూరకాఠిన్యమునకు కారణము మనవారి యవివేకము తప్ప మరేదియు కానబడదు. లేశమైనను జ్ఞానము కలిగియుండని పసితనమందు ఎవరి కంతటికో యొక స్త్రీకి పురుషుని పురుషుని కొక స్త్రీని సంఘటించుటకన్న వేఱొక పాప మున్నదా? తల్లిదండ్రులు తమ బిడ్డ వివాహము వీక్షింపకయే మృతి చెందెద మేమో యనెడి భయముచేతను, కన్యాశుల్కముల కాసపడియు శైశవదశయందే తమ పిల్లలకు పెండ్లిండ్లు చేయు ఘోరకిల్బిషమున కొడిగట్టుచున్నారు. తల్లిదండ్రులు మూఢ మని యజ్ఞాను లగు తమ సంతతులకు బలవంతముగా పసివయందే వివాహ మొనరించుటచేత వారెదిగి విద్యావిశారదులై జ్ఞానవంతులైన పిమ్మట వారిలో వారికి కలహములు ప్రబలి వారి జీవితపర్యంతము దుఃఖసముద్రమున మునిగి తేలుటను మనము కన్నులారం గాంచుచున్నాము గదా. అతిబాల్యవివాహములు చేయుటవలన ఇంక ననేకవిధముల హాని కలుగుచున్నది. అందు మొదటిది విధవల వృద్ధి మితిమీరిపోవుట. కారణమేమనగా, శైశవదశయందు మరణించువా రెక్కువ. అంతకన్న తక్కువగా బాల్యదశయందును, అంతకంటె తక్కువగా యౌవనప్రాయమందును, అంతకంటె తక్కువగా ముసలితనమునను మరణింతురు. ఈ విషయము జననమరణముల లెక్కలను చూచిన తెలియగలదు. భగవంతుని సృష్టి ప్రతిమానవునకును స్వానుభవముచేతనే నిదే రీతి యని తెలియుచున్నది. ఇందుల కొక చిన్న నిదర్శనమును గూర్చెదను. ఒక మామిడిచెట్టున కెంత పూత పూచునో అంతయు కాయలు కానేరవు. ప్రప్రథమమున పుష్పములే యతివిస్తారముగా రాలిపోవును. దానికంటె తక్కువగా పిందెలును, అంతకన్న తక్కువగా కాయలును, అంతకన్న తక్కువగా పండుబారిన కాయలును రాలిపోవును. మామిడి మొదలగు పండ్లు గాని మనుష్యప్రాణులు గాని వయోధిక్యము పొందు కొలది దార్ఢ్యత్వము గాంచుచుండుటచేత, శీతాతపవాతంబులవలన కల్గు నుపద్రవంబులు వాని నంతగా బాధింపజాలవు. బాలకులు కోమలాంగు లగుటచేత శీతాతపవాతంబులవలన కల్గు బాధలను సహింపలేరు. ఇట్టి కారణముచేతనే పసితనమందు పిల్లలు విస్తారముగా మృతి నొందుచుందురు. పరమపావనంబైన మన భరతఖండంబున కిట్టి దుర్దశ గలుగుటకు కారణము లనేకము లుండవచ్చును గాని, ముఖ్యకారణము మాత్ర మతిబాల్యవివాహమే యని తేలుచున్నది. ఈ పిశాచమును మన మింతవఱకు సర్వసామాన్యముగా చూతుమేని అంతపర్యంతము భారతీయులకు సౌఖ్యము కలుగనేరదు. ఓ దేశీయులారా! మహాభయంకర మగు నీ పిశాచమును పారద్రోలవలయు ననిన, 'నాకెందుకు నీకెందుకు' యను సందియమును విడనాడి సంఘములలో చేరి అమానుషమైన కార్యదీక్షతో అనుపమానమైన దేశాభిమానముతో పనిచేయవలయును. అట్టివారి పవిత్రజీవితమే చిరస్మరణీయము.

భర్తలు మరణించిన యనంతరము బాలికల నెట్టి కట్టుదిట్టములలో నెట్టినను, ఎట్టి కష్టములకు లోబఱచినను, అందము లెన్ని విధముల చెఱచినను, శిరోముండనము జేసినను, వారిని తిన్నగా నుంచుట కష్టసాధ్యమే. కనుక సర్వమును పరిత్యజించితి నని పైకి చెప్పుకొనెడి మహావేదాంతులు గూడ కామవికారమునకు లొంగి అకార్యములకు లోబడుచున్నారు. మఱికొందఱు స్త్రీలు సాహసించి యింటిలోని ధనము మొదలగు సామగ్రులను చేకొని యేదో యొక పట్టణమున కేగి వేశ్యావృత్తి నవలంబించి యుభయకులంబుల వారికిని తలవంపులు తెచ్చుటయు కానవచ్చుచున్నది. మఱియు, అట్టివారి వివాహసమయంబున వినియోగింపబడిన యాప్తబంధుల ద్రవ్యము వ్యర్థమై పోవుచున్నది.

బాల్యమందే పిల్లలకు పెండ్లిండ్లు చేయుటచేత, ఎండిపోయిన శరీరంబులతో దుర్బలులును కృశులునై ఎముకలు బైట పడి కన్నులు లోపలికి పీకుకొనిపోయి [illegible] కొంతదినములలో ముదిరిపోయి యకాల వృద్ధత్వమును పొందుచున్నారు.

మఱికొందఱు స్త్రీలు దుర్బలులై రోగపీడితులై యారోగ్య మెట్టిదో యెఱుంగక [illegible] జన్మించినది మొదలు మరణపర్యంతము రోగపీడితులై యుండవలసి వచ్చుచున్నది.

తల్లిదండ్రులే పసివారగుటచేత వారు తమ సంతానమునకు తగు రీతిని శిక్షణము గఱపలేకయున్నారు. మఱియు నీ బాలవధూవరులు కాపురము చేయునప్పుడు గృహకృత్యములను సరిగా నెఱవేర్చుకొనలేకపోవుచున్నారు.

ఓ భారతపుత్రులారా! సుమారు తొమ్మిది పది లక్షల మంది బాలవితంతువుల ఘోరరోదనము వినబడుచున్న మన భరతఖండమునుండి [illegible] నేమి యాశ్చర్యము? వారి [illegible]. హా! దైవమా! వారి కష్టములను తలంచినంత మాత్రమున నెంతటి కఠినహృదయులకైనను కన్నుల నీరు గ్రమ్ముచున్నది గదా! సంతానోత్పత్తికై యేర్పఱచిన న్యాయమార్గమగు వివాహంబును తల్లిదండ్రులు పసితనమందే చేయు ఘోరకిల్బిషమున కొడిగట్టుటచేత గదా, మన దేశమున వితంతువుల సంఖ్య మితి మీఱిపోవుట. ఓ దేశీయులారా! మన దేశ మందియు వ్యభిచారములతోడను తార్పుడుకత్తెలతోడను భ్రూణహత్యలతోను శిశుహత్యలతోను కుళ్లిపోవుచున్నది. తగిన చికిత్స యొనర్పక యుపేక్షించినచో

మంచి చోట్లు కూడ మన్నగుచున్నవి. జారవృత్తియందు ప్రవేశించిన విలంపువుల సహవాసముచేత పండువంటి కాపురములను చేయు స్త్రీలు కూడ పాడైపోవుచున్నారు. తాఁ [illegible] కోఁతి వనమెల్లఁ జెఱచు నన్న లోకోక్తి యూరక పోవునా?

మనలో విద్యావంతు లగు కొందఱు సంఘసంస్కర్తలు ప్రతి పట్టణములోను, పల్లెలలోను సంస్కరణసంఘముల నేర్పఱచి యే యున్నారు. ప్రతిసంవత్సరము జిల్లా సభలలో పాటు సంఘ సంస్కరణసభలు జరుపుచునే యున్నారు. గంభీరోపన్యాసములు చేయుచునే యున్నారు. ఒక్క నెట్టున ఘోరకలిగా తీర్మానములను [illegible] యున్నారు. వాక్యపరలి మెండు. కార్యపరతి స్వల్పము. తీర్మానములు [illegible] ఆచరణకు తెచ్చుట అంతే శూన్యము. [illegible] నడిచెద మన్న కాలు సాగదు. ధైర్యము [illegible] వారికి కొంచ ఉద్యమ వచ్చుచున్నారు. వీరికి ఒక కన్ను గ్రుడ్డి. ఒక చెవి వినుపింపదు ఒక చెయ్యి పని చేయులేదు. ఒక కాలు నడవదు. ఆ గ్రుడ్డి కన్ను తాను చూడకపోయిన నూనెఁగాని చూడఁగలిగినదానిని [illegible] చూడనియ్యదు. ఆ వినలేని చెవి వినఁగలిగినదానిని విననియ్యదు. ఆ చేతఁగాని చెయ్యి చేతనైనదానిని చేయనియ్యదు. నడవలేని కాలు నడవఁగలదానిని నడువనియ్యదు. ఇట్లు [illegible] పనికిరాక పడియుండినవో [illegible] స్త్రీలు అజ్ఞానులై [illegible] కాక, [illegible] కన్నింటికి నడ్డమై నిలుచుచున్నారు.

ఈ పురుషులను కని పెంచు తల్లులు మూఢురాండ్రు. వివాహము [illegible] వారి సుఖదుఃఖము [illegible] భార్యలు [illegible]. [illegible] ముసలులు [illegible]. పెద్దల [illegible] హృదయమున జ్ఞానబీజాంకురము [illegible] ప్రథమ [illegible] తల్లి. అట్టి [illegible] మాతృకాలు [illegible] [illegible] భార్యలు [illegible] మున [illegible]. దానిని బట్టి [illegible] ధైర్యసాహససత్యాది సద్గుణములు విలయమొందక [illegible] వైశిష్ట్యము [illegible] విద్య నేర్పినప్పుడు [illegible], [illegible] వారి మొద [illegible]. ఆ భార్యలు [illegible] జాతి [illegible] పొందిన [illegible]. వారి సాంగత్యము [illegible] విద్య యందేమంటిని సమయమున పురుషులకు లభింపుటచే, తల్లులు వారి హృదయమున శైశవమున నాటిన చాదస్యాంకురములకు ఆ భార్యలు [illegible] పోసి యెరువు పెట్టి వానిని గొప్ప వృక్షములను చేయుదురు.

[illegible] నిదర్శనమును చూపెదను. గాఢాంధకారబంధుర మగు పెద్ద యింటియందు నూనె లేని ప్రమిదలోని దీపపు కాంతి ఎంత వెలుతురు నిచ్చును? [illegible] దీపప్రకాశము పోరి పోరి తుద కంధకారమున నడంగిపోవును. అటులే పురుషులు నేర్చిన విద్యకు అనుగుణముగా [illegible] ప్రక్కలను అన్ని వైపులను తల్లి అక్కచెల్లెండ్రు భార్య మొదలగు వారి యజ్ఞానాంధకారము క్రమ్మి దానిని క్రమ్ముకొనుచుండ, వీరి జ్ఞానప్రకాశము పోరి పోరి తుదకు దానితో నైక్యభావమును చెందును. అజ్ఞానముతో ధైర్యము ఉత్సాహము వ్యాయామ మొదలగు గుణములు మాయమై పిఱికితనము లజ్జ మొదలగు దుర్గుణము లేర్పడెను. ఈ కారణమును బట్టియే మన విద్యావంతులు [illegible] తెలిసినదానిని చెప్పుటకును చెప్పినదానిని చేసి [illegible] ధైర్యసాహసములు చాలక వెనుదీయుచున్నారు. స్త్రీ [illegible] దాస్యములో మునింగియుండుటకు కారణము విద్య లేమియే. స్త్రీ [illegible] విద్య నశ్యసించిన నీ మాధ్యము [illegible].

అజ్ఞాను లగు పురుషులు కొందఱు స్త్రీని వివాహమాడుట విషయసుఖకాంక్షలను దీర్చుకొనుటకు మాత్రమే యని తలఁచుచున్నారే గాని, ఈశ్వరనియమమును [illegible] మానవధర్మముల నెల్ల నెఱవేర్చుకొనుటకు [illegible] గ్రహించి యామెను సహధర్మచారిణిగా చేసికొని పరమార్థమును గూడ పొందవలయు నని భావించుట లేదు. ఇంక స్త్రీ లన్ననో, తాము పురుషులను వివాహమగుట సుఖస్వభోగభాగ్యముల ననుభవించుటకే యని తలంచి యవి కొఱఁతలైనప్పుడు పతులను నిందించుచు విషణ్ణహృదయలై యుండురే కాని, పతియే యిహలోకమైన దనియు లోకయాత్రయం దతనికి కలిగెడి కష్టసుఖములకు తామును సహభాగినులై వానిని సంతోష పూర్వకముగా ననుభవించుచు పతి [illegible] సమస్త స్త్రీధర్మములను నిర్వర్తించుకొనుచు [illegible] యను పవిత్రనామ [illegible] లేరు. ఇందునకు కారణము [illegible] బాల్య [illegible] నేను చెప్పవలయునా?

అతిబాల్యవివాహము [illegible] మూలమై యున్నది. [illegible] అతిబాల్య వివాహములవలన మనలో శరీరబలము [illegible] ధైర్యసాహసాది సద్గుణము లణఁగెంటి [illegible] స్త్రీలు [illegible] దాస్యములో పడి యున్నారు. మనదేశ [illegible] అంధకారబంధురమై యున్నది. [illegible] మన వివాహమును [illegible] ధైర్యసాహసములు [illegible] దీర్ఘాయుష్మంతులము గావలయు ననిన, [illegible] సత్యశౌచాసద్గుణముల [illegible] కావలయు ననిన, మన [illegible] సకలదోషములకు మూలమైన అతిబాల్యవివాహమును [illegible] మానవలయును. మన స్త్రీలకు విద్యాసంస్కారము [illegible]. స్త్రీలు విద్యావతులైన [illegible] నిలుచుటకు [illegible] దొరకదు. స్త్రీలు విద్యావతు లగుట వలన వారి సంతానము విద్యావంతము గుణవంతమును నగును. అప్పుడు బాలవితంతువుల యేడ్పు లుండవు. అప్పు డెచ్చట చూచిన సంతోషసౌఖ్యములు రాజ్యము చేయుచుండును.

దేశకాలపాత్రముల ననుసరించి చూచినయెడల 25 సంవత్సరములకు పురుషునకును 16 సంవత్సరములకు స్త్రీకిని వివాహము చేయుట యుత్తమము. రెండవది 20 సంవత్సరములకు పురుషునకు 14 సంవత్సరములకు స్త్రీకిని వివాహము చేయుట మధ్యమము. మన దేశము క్రమక్రమముగా నెట్లు క్షీణించినదో అట్లే యభివృద్ధి నొందవలయును. ఒక్క నెట్టున నభివృద్ధి చెందవలయు ననిన, ఎవ్వరికిని సాధ్యము గాదు. ఇట్లు చేసికొనుచు పోయినయెడల క్రమముగా కొన్ని తరముల కుత్తమబ్రహ్మచర్యము చేయు శక్తి కల్గు ననుట స్పష్టము, నిజము, యథార్థము.

ii. కొణకంచి లక్ష్మమ్మగారు

మన దేశమం దిప్పటికిని నాగరికతను తెలిసి నడచుకొనువారు నూటికి పదియంది కూడ కనఁబడకున్నారు. జనులు పూర్వాచారపరాయణులై పూర్వపద్ధతులనే యనుసరించుచు, తమకు తెలిసిన కొన్ని కార్యములు చేయఁగూడనివై యున్నను వానిని వదలక యాచరించుచునే యున్నారు. సాధారణముగా వా రాచరించు కార్యము లన్నియు ముఖ్యముగా మానవలసినవే యయి యున్నవి గాని, ఒక్క కార్యము మాత్రము విడువక తమ కనుభవమై తమ కన్నుల యెదుట నెన్నియో పర్యాయములు జరిగి విఫలమైనను, దానిని వారు విడువక యాచరించుచున్నారు. ఆ కార్యమే మనఁగా "బాల్యవివాహము". బాలికలకు తమ్ము తాము తెలిసికొనునంతటి వయసు రాకమునుపే "అష్టవర్షా భవేత్ కన్యా" అని శాస్త్రప్రకారము ఎనిమిది సంవత్సరములలోపల వివాహ మొనరించిన కన్యాదానఫల మొందెద మని తలఁచి, వారికి వివాహము గావించెదరు. ఆబాలికలకు వైధవ్యము ప్రాప్తించెనేని, వారి తలిదండ్రులు వారిని తమ జీవితకాల మంతయు చూచి దుఃఖించుచుందురు. వారు దుఃఖపడుటయే కాక, తుదకు జనులచే పడరాని మాటలు పడి వానిని సహింపలేక పడరాని పాట్లుకూడ పడెదరు. విధవ యైన బాలికను శాస్త్రరీతిగా చేయవలసిన కార్యములు చేయక తమయింట నుంచుకొన్నచో ప్రజలు వారిని నిందించుటే కాక, వారికి కులహీనత కలిగిన దని వారిని బంధువులు తమయిండ్లకు రానీయరు. ఇది గాక, ఆ బాలిక తాను వరించిన పురుషునకు సరిపడక కష్టపడుచుండినప్పుడు తలిదండ్రుల దుఃఖమునకు మితి యుండదు. ఇఁక, 'బాలికకు యుక్తవయసు వచ్చిన తర్వాత తాను తెలిసికొని తనకు ప్రియుఁడగు వరుని తాను పెండ్లిచేసికొనుట యుక్తము. అట్టి సందర్భములలో [illegible] కల్గిన కష్టములకు మన ముత్తాదులము గా' మని చెప్పినచో, కొందఱు 'మన పెద్దలు [illegible] యీ పనుల సేగ్ప అచిరారి'యని యడుగెదరు. మన పెద్ద లెంతకాలా బాల్యవివాహాచారము ననుసరించిరో విచారింతము. మన పెద్దలు పూర్వము జపతపాదులు వేదాధ్యయనము చేసికొనుచు భరతఖండమున సుఖించుచుండిన నప్పుడు, మహమ్మదీయు లతిక్రూరులై మన హిందూదేవాలయములను పాడుచేయుచు విగ్రహములను భిన్నము చేయుచు మన మతములను భ్రష్టీకరించుచు ప్రబలులై మెలఁగుచుండిరి. అట్టి సమయమున మన భారతీయులు వారి నెదుర్కొనుటకు శక్తి చాలకుండెను; కాఁబట్టి వారికి భయపడవలసియుండెను. మహమ్మదీయు లీ భారత దేశమును పాడుచేయుటయే కాక, హిందూబాలికల నపహరించుచు వారిని తమ భార్యలుగా చేసికొనుచుండిరి. మహమ్మదీయులు, వివాహము లైన బాలికల నపహరించినచో వారి భర్తలు [illegible] రక్షింతురని, వివాహము గాని బాలికలనే యపహరించుచుండిరి. వారి బాధలు జూచి వారి బాధ కోర్వలేక మన పెద్దలు చిన్నతనమునందే తమ బాలికలకు వివాహములు చేయుచుండిరి. వారు దైవికముగా పతివిహీన లైరని, వారిని మూలవేషములు వేయించి కాషాయ వస్త్రములను ధరింపఁజేసి గృహములయందు [illegible]ములు చేయుటకు తగినవారినిగా నుంచుచుండిరి. అట్టి బాలవితంతువులు సభలకు రాఁగూడదనుచే తా మీ ప్రపంచమున [illegible] దురదృష్టవతులై యుండి ప్రపంచికాశ లన్నియు త్యజించి మరణమునకు వేచియుండెడివారు. కావున, ఆంధ్రయువకులారా, మీ రిక నైనను మన బాలికలు వలసినంత సౌఖ్యము పొందఁగోరుచుండు దృష్టులై పూర్వపద్ధతుల నవలంబింపక, అవసరమైన క్రొత్త పద్ధతుల ననుసరించి, మన బాలికలను యుక్తవయసు గలవారుగా వృద్ధిఁబొందునట్లు లోచింపుఁడు. వారికి యుక్తవయసు ప్రాప్తించునంతవరకు, అనఁగా తమకు శక్తి గలవారగునప్పుడే, విద్యాభ్యాసము చేసి వారు పూర్తిగా విద్యయందు కృతార్థులగునట్లు వారిని పాఠశాలలకు సంపుఁడు. వారికి చిన్నతనమునందే వివాహములు చేయక, వారు తమకు తామే వరించుకొనగువారిని వరించునట్లు వారి కోర్కె ప్రకారము వివాహములు గావింపవలెను. మన మాలాగు బాలికల యిష్టానుసారము చేసినను ఎందరో విధవ లై మన హిందూసంఘములో [illegible] లేదా యని యెవరైన చెప్పఁబోవుదురేమో! వారిని [illegible] విడవలెనని సూచింపఁబడుచున్నది. మనకు సాధ్యమగునంతవరకు మంచి కార్యములు చేసి మనకు నిర్ణయింపఁబడిన ప్రయోగము [illegible] లేక జరపిన పిదప కలిగెడి గుణములకు మన మేమి చేయఁగల్గుదుము? మన శక్తి ననుసరించి యెంత [illegible] చేయఁగలుగుదుమో అంతవఱకు చేసిన పిదప కలిగిన ఫలమునకు వారి విధి యని చెప్పవలసినదే కాని, వానిని గుఱించి చింతించుట మిక్కిలి యవివేకము. విధిప్రకారము జరుగు కార్యములకు మనము కష్టపడినను నివృత్తిగా [illegible] యని మీ రూహింపలేరా? మనకు మేర మీఱి జరుగు కార్యములకు మన పెద్దల పని తెలిసికొనుఁడు. ఆంధ్రయువకులారా, ఇఁకను మన బాలికలయందు నిర్దయను చేయక వారికొఱకు [illegible] బుద్ధిమంతులను చేయుటకై ప్రయత్నించుదురు గాక! [illegible] తోడ్పడుదురు గాక!

హైందవ స్త్రీలు: దేశసేవ

ఎమ్. ఎస్. కమల గారు

ఇప్పుడు మన సోదరులు చేయు దేశాభివృద్ధి కారకము లగు ప్రయత్నములు ఫలోన్ముఖము లగుచున్నవా లేవా? లేకపోయినయెడల కారణము లేమి? —అని సాధారణముగా మన దేశాభివృద్ధిని గూర్చి యాలోచించు ప్రతిమనుజునకును తట్టకపోదు.

మనవారు చేయు ప్రయత్నము లన్నియు ఫలవంతము లగుట లేదు. ఒకప్పుడైనను, అవి యంత తృప్తికరముగా లేవు. దీనికి ముఖ్యకారణము మన, దేశీయ రాజకీయ సాంఘిక నైతిక విషయములలో చేయు యత్నములు స్త్రీసాహాయ్యము లేక సంపూర్ణజయము గాంచజాలవు. పురుషులు ప్రత్యేకించి చేయు దేశసేవ లాభకారి కాదు, అటులనే, స్త్రీలు తమంతట దాము చేయు పనులును జయప్రదములు కాజాలవు. ఏదేశము స్త్రీపురుషు లిద్దరును సోదరసోదరీన్యాయమున దేశసేవకై కంకణము కట్టుకొని స్వేచ్ఛాచిత్తమున స్వార్థపరిత్యాగత నవలంబించి కష్టములను ఓర్చి పనిచేయుదురో, ఆ దేశము తప్పక ముందునకు వచ్చు ననుటకు సందేహము లేదు. కనుక దేశసేవకు స్త్రీపురుషవివక్ష యనవసరము.

ప్రస్తుతము జనసామాన్యములో స్త్రీలు దేశసేవకు అర్హులుగా పరిగణింపబడుట లేదు. వారి స్థితిగతులు చాల సంతోషదాయకముగాను తృప్తికరముగాను నున్నవని చాలమంది యభిప్రాయపడుచున్నారు. కాని, కొంచెము ఆలోచించి చూచినయెడల నిజస్థితి తెలియకపోదు. దేశహితమును గోరు కొన్ని కార్యములు స్త్రీలే కాని పురుషులు చేయనేలేరు. సర్వేశ్వరుడు స్త్రీలను దేశీయధర్మనిర్మాతలనుగా చేసియున్నాడు. మాతృత్వవిధిని వనితలే నెరవేర్పవలసి యున్నారు. దీనితోపాటు కష్టసుఖములను శ్రమలను సంతోషమును వారనుభవించుచున్నారు. మంచి సంతానమును గని దేశసేవ కర్పించుట స్త్రీల విధి. ఇట్లు సద్గుణసంపన్నులగు పురుషులను సాధన లగు స్త్రీలకు హిందూమాతృపూజకై సమర్పించు మహాద్భాగ్యము స్త్రీలకే దక్కెను. అయినను, ఇట్టి సేవ పెక్కుచిక్కులతోను చాల కష్టములతోను నిండియున్నది. స్త్రీ [illegible] దేశసేవయందు ఎంతమంది తమ ప్రాణములను [illegible] నిర్లక్ష్యము [illegible] కాదా! [illegible] సంవత్సరముల వయసు మధ్యనున్న వారిలో 1000 మందికి, పురుషులకంటె స్త్రీలు 323 మంది ఎక్కువగా చనిపోవుచున్నారని తెలియుచున్నది. [illegible] ఎంత విచారకరమైన సంగతి? ఇట్టి [illegible] స్వార్థత్యాగబుద్ధితో ప్రాణములపై లక్ష్యము లేక, ఇట్టి మహా దేశసేవను [illegible] సమాన ముగ [illegible] ప్రపంచము [illegible] స్త్రీ లెంత గర్హ్యులుగా [illegible] చున్నారు? విశేష [illegible] గాని [illegible] గాని [illegible] గాని పొందకయే వారు [illegible] చున్నారు. ఏకోపాఖ్యా[illegible] జాతిరాజ్యమున యుద్ధము చేయు [illegible], [illegible] యుద్ధసామగ్రి [illegible] యుద్ధభటులు [illegible] సేవా[illegible] ప్రశంసనీయులు. వారి ఆయుధములా లేవు; ప్రోత్సాహమా సున్న; తగిన గౌరవమా శూన్యము. కటకటా! "ఉపకారికి నపకారము" అను మాట యిచ్చట ప్రత్యక్షముగా నుదాహరింపబడుచున్నది. యుద్ధభటులు సృష్టిని నాశనము చేయుచున్నారు; స్త్రీ లన్ననో సృష్టిని పెంపొందించుచున్నారు. ఇంతకంటెను మహత్తరమైన కార్యములను చేయుటకు స్త్రీలే ముఖ్యులు. తమ సౌకర్యసంతోషమును నానావిధముల పోషించి

వారు దృఢశరీరు లై దేహబలసంపన్ను లైన తరువాత 'మాతృదేశసేవ చేసి మీ జన్మములను పవిత్రతమములుగా చేసికొం' డని మాతృదీవనతో వారిని పంపు వారు నారీరత్నములే కదా? ఇట్టి ఘన మగు జనసేవాస్వభావమును స్త్రీలే గుర్తెఱుంగి యున్నారు. ఇఁక పురుషుల మాట చెప్ప నేల? ఈ రీతిగా పురుషులు దేశోన్నత్యమునకు చేయు ప్రయత్నములు స్త్రీలు దేశమున కొసఁగు సంతానముచే సఫలీకృతములు చేయఁబడుచున్నవి.

కిను, హిందూదేశములో వివాహమును మాతృత్వమును ముఖ్యముగా గమనింపఁదగియున్నవి. ఇచ్చట 1000 మంది పురుషులకు, 954 మంది స్త్రీ లున్నారు. ఇట్టి స్థితిలో, ఆరోగ్యము గల శిశువులు కలుగుటకు వివాహము [illegible] ప్రకృతిశాస్త్రమును [illegible] 13, 17 సంవత్సరముల మధ్యముఁ గల్గు మాతృత్వము సత్సంతానము [illegible] చెప్పుచున్నవి. బాల్యవివాహములిఁక [illegible]. అవి మన దేశపు యువజనుల [illegible] నిగ్రహమునకు [illegible] చెప్పుచున్నవి.

ఇఁక స్త్రీల విద్యను గూర్చి [illegible] చెప్పిన [illegible]. ఎక్కడనో వెతకి చూచినఁ గాని సరియైన విద్యాధిక లగు స్త్రీలు కానరారు. [illegible] మూఢత విస్తారముగా నావరించుకొనియున్నది. ప్రపంచ విషయములు వారికి [illegible] తెలియవు; [illegible] విషయికజ్ఞాన మావంతయు లేదు. ఈ కారణముచే స్త్రీలు తమ సోదరులకు సహాయము చేయుటకు [illegible] [illegible] దేశోద్ధారణప్రయత్నమునకును స్త్రీలు మార్గనిరోధకులుగా నున్నారు. మన స్త్రీలకున్నతవిద్య అత్యంతావశ్యకము. వారు పురుషులతోఁ బాటు దేశసేవ చేయవలయునెడల, వారు స్వాతంత్ర్యజీవనము నడపవలయునెడల, వారిలోని మహద్గుణములు దేశోన్నత్యమునకు దారి చూపవలయునెడల, వారి కున్నతవిద్య నొసఁగి వారల యంతశ్శక్తులను ప్రకాశవంతములుగా చేయవలయును. ఆ రీతిగా చేసినయెడల, వారు పురుషుల కుత్తమసహాయము నొనర్చెదరు.

ఒకసారి మన దేశస్త్రీల చరిత్రములను చూచిన యెడల, [illegible] గోచరింపకపోదు. పతిని దైవముగను మానమే ధనముగను పరిగణించుకొనుటలో హిందూస్త్రీలకు వారే సాటి. చిన్ననాఁటనుండియు వ్రతనియమములలో పెరిగి, ఉపవాసవ్రతముల నాచరించి ఈ విధముగా [illegible] త్యాగసుగుణమును [illegible] ప్రపంచమున [illegible] హిందూస్త్రీలే తగినవారు. శత్రువులు [illegible] నాక్రమించినప్పుడు, తమ మగవారు ప్రాణములపై [illegible] సిరస్వర్గముఁ [illegible] ప్రాణములను శత్రువుల యధీన [illegible] సమయము [illegible], [illegible] స్త్రీలు [illegible] ప్రకటించి మాతృకను [illegible]. ఏ స్త్రీ [illegible] ధర్మవనము [illegible] యందుఁ గూలఁగలదు? ఏ స్త్రీ దేశ [illegible] శత్రువుల [illegible]? ఏ స్త్రీ సకల [illegible] ముల [illegible]? హైందవస్త్రీ తప్పు. ఇట్టి [illegible] చెప్పి [illegible] వ్యాసమును విపులము చేయుట యనవసరము. అవి యెల్లరకుఁ దెలిసినవే.

ఇప్పుడు స్త్రీల విషయమై కొంచెము ఆలోచింతము. వారు తమ పూర్వుల కెంత మాత్రమును తీసిపోరు. [illegible] వారు తమ సర్వస్వమును [illegible] హిందూదేశమునకు పూర్వపు టున్నత్యము [illegible] యత్నించుచున్నారు. వారి [illegible] శ్లాఘనీయము; వారి సద్గుణములు వర్ణనీయములు. ఇప్పుడు బొంబాయి రాజ్యమునందలి స్త్రీలు ఎన్ని విధములతో పాటుపడి సంఘసేవ చేసి దేశసేవ చేసి తమ పురుషులకు సహాయము చేయుట మిక్కిలి ప్రశంసనీయము. లేక శాంతితో యథి కీర్తి నొంది స్త్రీల బలాతిశయములను లోకమునకు చాటుచు తారాబాయి హిందూలోకము యొక్క కృతజ్ఞతకు పాత్రురా లైనది.

వంగదేశము మొదలగు దేశముల స్త్రీలు మిగుల విద్యావతులయి, దేశసేవ సేయ సమకట్టుచున్నారు. ధీకౌశలమునఁ గూడ స్త్రీలు ప్రవీణలని చెప్పక చెప్పుచు సరసకవిత్వమును మృదుమధుర వాక్కులతో వెలయింపఁ జేయుచు నాగరక ప్రపంచ మంతటను విఖ్యాతి గాంచిన శ్రీమతి సరోజినీదేవి గారిని చూచి యే దేశము గర్వము నొందకుండును?

ఇఁక మన యాంధ్రస్త్రీలఁ గూర్చి కొంచెము యోచింతము. పూర్వచారిత్రములు కొంచెము చదివి చూచిన యెడల, ఆంధ్రస్త్రీలు ఏ విషయములోను తక్కిన హిందూదేశపు సోదరీమణులకుఁ దీసిపోరని తేటతెల్లము కాఁగలదు. ఆంధ్రదేశమున సద్గుణగరిష్ఠలై వన్నెకెక్కిన స్త్రీరత్నము లుండిరి, ధీకౌశలమును బాటు నారీమణు లుండిరి; శౌర్యాదిసద్గుణసంపన్నలైన చాన లుండిరి, సరసకవిత్వముతో సద్గ్రంథములు వ్రాసిన సతీతిలకము లుండిరి. వీరిని చూచి యిప్పటికిని ఆంధ్రమాత గర్వపడుచుండును. మొల్ల, రంగమాంబ మొదలగు వారు వ్రాసిన గ్రంథరాజములు చదివి మనసార సంతోషింపని మానవుఁ డెవ్వఁడు? పదలాలిత్యమునం దేమి కవితాచమత్కృతియం దేమి రసపోషణమునం దేమి, వేయేల, అన్ని విషయములలోను వారు ఆంధ్రభాషాసేవ చేసి చిరకీర్తిని సంపాదించిరి. మరి తమ పురుషులు రణరంగమునుండి శత్రువులకు వెన్నిచ్చి యింటికి పారి వచ్చినప్పుడు వారిలో ధైర్యము నెలకొల్పి, దేశసేవకంటె ప్రాణము లెక్కువ గా దను బుద్ధిని వారికి కలుగఁ జేసినది ఆంధ్రవనితారత్నములే కదా!

"పగరకు వెన్నిచ్చినచో
నగరే నీ మగతనంబు? నలుగురిలోనన్
ముగు రాఁడువార మైతిమి,
వగ చేటికి జలకమాడ వచ్చిన చోటన్?"

అని బుద్ధిచెప్పిన వీరమాత ఆంధ్రమాతృగర్భసంజాతయే కదా! ఇంకను బొబ్బిలికోటలు ఫ్రెంచివారి చేతులలోఁ బడనున్న తఱి తమ పురుషులు ధైర్యస్థైర్యములతోఁ బోరాడి వీరస్వర్గమును నిశ్చింతముగా చూరగొనుటకు రాజస్త్రీలు తమ ప్రాణములను సంతోషపూర్వకముగా సమర్పింపలేదా? తమ పురుషుల యిష్టానుసారము వారిచేత తమ శిరచ్ఛేదము చేయించుకొనిరి గాదె? ఇంతే గాక, బొబ్బిలికోటలోని స్త్రీలు కొందఱు శత్రుసైన్యముతోఁ బోరి పగరం దునుమాడి వన్నెకెక్కిరి. కాని, ఇప్పుడు ఆంధ్రదేశము పూర్వపు ఔన్నత్యమునుండి కొంచెము పడిపోయినది. అట్టి వీరమాతలు కానరారు. విద్య విరివిగా వ్యాపింపలేదు. విద్యావతు లగు స్త్రీలు చాల తక్కువ. అయినను, ఇప్పు[illegible] నూతనావేశ మొకటి [illegible]న్నది. నూతనాదర్శములు జనుల మనముల నాకర్షించుచున్నవి. ఆంధ్రదేశము ప్రముఖము కాఁదగు సమయ మాసన్నమగుచున్నది. ముందుముందు, ఆంధ్రదేశము మహత్తరమైన స్థాన మాక్రమింపనున్నది. కనుక సమయమునకుఁ దగిన సాధనములు తప్పక వచ్చు నని నమ్మకము కలుగుచున్నది. అట్టి యభివృద్ధి చిహ్నములు దేశమం దంతటను వ్యాపించి రాఁబోవు శుభమును సూచించుచున్నవి.

ఇట్టి శుభస్థితులు హిందూదేశమం దంతటను కానవచ్చుచున్నవి. స్త్రీల [illegible]న్నత్యమునతో దేశాభ్యుదయము సమీపించుచున్నది. కనుక దేశభక్తు లెల్లరును స్త్రీజనుల కున్నతవిద్య గఱపి వారిని దేశసేవకు అర్హులనుగా చేసినయెడల, దేశౌన్నత్యము కరతలామలక మగును.

నగలు

జి. ఏ. రామమూర్తి గారు

లేడి సతులందు మోము నెత్తుకొని తిరుగ
నిజవరోరూపములకు వన్నియ నొసంగ
పట్టు మని నాల్గు నగలైనఁ బెట్టుకొనఁగ
లేవు గద! యంచు వగచె దేలే? లతాంగి!

సజ్జనంబులు మెచ్చ యశంబు హెచ్చ
విద్యయును వివేకసంపద వినయవృత్తి
సాధనము లౌను గాని తుచ్ఛంబు లైన
నగలు నాణెంబులును సాధనంబు లగునె?

నగలు తలకెక్కు మీకు నీ నగలు చూడ
నగల తలకెక్కు ఋణము లీ నగలతోడ
అలిక సుఖంబె సుగిఁ దప్పులందుఁ బడిన?
ఎంగు కీ నాంచు నగలు పూర్ణేందువదన!

నాగరం బెన్నటికిని విన్నాణ మిడదు
దండకంకులు కూడ సౌందర్య మిడవు
కట్టు కాసుల పేరైనఁ గాని యాస్లె
ఎన్ని నగలైన నవి రాళ్లు నిస్లె సుమ్మి.

చోరులు హరింపఁజాలని సొగసు నగలు
ధనము లేకయె దొరకు ముద్దనుకు నగలు
నిరుపమానప్రభల నీను నీటు నగలు
రోజుగు తెచ్చితి నివియె నీకొలకు తరుణి!

కాంత! యీ భూషణముల బంగారమెల్ల
విద్య యను మాఱు చేసిన వెలయు మండు
చేతగాఁ దల్ల వాగ్భూషణేత సుమ్మ
తాల్పనగువారు కనఁ ధన్యలోకులు సుమ్ము

నాగరం బాదిగాఁ గల్గు నగలకన్న
వేయి మడుఁగులై యీ నగ వెలయుచుండు
శిరమున ధరింపవలయు నీ చిట్టినగను
పడతి! యీ నగనే పతిభక్తి యంద్రు.

తెల్ల పోగల దుద్దులు తెల్లఁబోవ
వీనుదోయికి కమ్మని విందు గాఁగ
భువిని వెలుఁగొందు నీ కర్ణభూషణ మొనగు
సదుపదేశశ్రవణ మండ్రు చాన దీని!

ధగధగ వెలుంగు మంచి ముత్యాలనత్తు
తెల్ల హాడి ముక్కుపుడకయు తేజ మిడవు
నీదు నాసాగ్రమున దీని నిలుపుకొనుము
కోపరాహిత్య మీ నగ కుందరదన!

మంచి తాంబూలగంధంబు మసలు గంద
సత్యవాగ్గంధ మన్న ముజ్జగము లరుగు
కాన నీ నోరు సత్యవాక్యముల కెపుడు
నెలవు సేయుము, విన రాణింతు వబల!

కట్టుకాసుల పేగ్గున్న కంటెకన్న
నానుకన్నను ముక్కాలి నాణె మయిన
దీ సుకన్యను నెల్లప్పు హ్రాకమ గందుఁ
గాల్పుచూ దీని నే భ్రాతచయ మటంద్రు.

దండకంకులకన్న నందంబు నీకును
కంకణంబులకన్న చక్కఁదన మొసఁగుఁ
ముగగు లుంగరములకన్న మురిపె మొసఁగు
దాల్పు మీ హస్తభూషణ దాన మిదియె.

పిడికిఁట నడంగు నీ చిన్ని హస్తమునకును
అల్ల నువ్వులవడ్డాణ మంద మిడునె.
ఇంటి పనిపాటులను నిర్వహించు పట్ల
నడుము వంచుటయే యంద మిడును గాని.

కాల్గ కండెలు కడియముల్ గజ్జియలును
గొలుసులను పట్టె బరువునే గూర్చుఁ గాని
న్యాయపథవర్తనం బను నగ పితాన
నీయ వందంబు నీ నగఁ బాయ కెపుడు.

నెలఁత! యొక్కొక్క నగనె వర్ణింప నేల?
నీ కొసంగెదఁ గొను మిదే నిలువుతొడుగు
తనివి దీరంగ నీ మేనఁ దాల్పు మింక
తెరవ! యీ నిలువుతొడుగునే తృప్తి యంద్రు.

ఈ నగల నెల్లపుడు దాల్చ దేని మగువ!
సార్థకత్వంబు పొందు నీ జన్మ మవని!
స్వర్గపద మౌను నీ కీ ప్రపంచ మెల్ల!
నిహపరసుఖంబు లొసఁగు నీ కీశ్వరుండు!

స్త్రీవిద్యా సంస్కరణము

(శ్రీ) [illegible] వేంకటలక్ష్మమ్మ గారు


విద్యాప్రదనులకు వలయు జ్ఞానము నొసంగు పత్రికా గ్రంథము లన్నియు సామాన్యముగా ఆంగ్లభాషయందే యుండుటయు, వీరు మాతృభాషయందు పఠించు గ్రంథము లన్నియు [illegible] ములు కాక అక్షరజ్ఞానము మాత్రమే [illegible] పెట్టిక [illegible] గొప్పదను [illegible] కలుగుచున్నందున, మాతృభాష [illegible] మిన కడుంగ్రొక్కబడి యున్నది. ఇట్టి విధముగ [illegible] భాష యా [illegible] గ్రొక్కబడుచున్న [illegible] స్త్రీవిద్య [illegible] స్థితియం దున్నది. స్త్రీవిద్య హైన్యస్థితిని పొందుట కిది యొక ముఖ్య [illegible] ము. ప్రస్తుత మాంగ్లభాష మనకు సామాన్యభాషగా పరిగణింపం బడు చున్నది. ఇది మనము కావలయు నని కోరి తెచ్చుకొనిన సామా న్యభాష. గాకపోయినను, ప్రభుత్వమువా [illegible] ప్రోత్సాహ [illegible] మన హిందూదేశ [illegible] వ్యాపించి చదువు సామాన్య భాషవలె వాడబడుచున్నది. కాని, ఇది పరదేశభాష [illegible] సామాన్యభాషగా నుండుట కంతగా పనికి రాదు. ప్రస్తుత [illegible] లో, స్త్రీలయం దేమి పురుషులయం దేమి, ఆంగ్లభాషా [illegible] జ్ఞానము నార్జింపవలె నను [illegible] ఉత్సాహము లేకపోయిన [illegible] వాడిచినను అతని [illegible] చక్కగా చేయలేకపోయినను, పదో నాలుగో [illegible] ముక్కలు నేర్చుకొని మాటకు సగము ఆంగ్లపదములు [illegible] గించుటయు [illegible] స్త్రీ [illegible] విద్యనభ్యసించి [illegible] ఇంటియందు, గొదిదుల [illegible] అశాస్త్రీయముగా [illegible] వారు మహారాణి భాషాభ్యాసము [illegible] ఇంగ్లీషు భాషాప్రయోగమే! ఇందువలన చక్కగా మాతృ భాష యంతరించుచున్నది. ఉదాహరణముగా [illegible] మొదలగు ఆంగ్లభాషాభిజ్ఞుల [illegible] అన్నియు నింగ్లీషుతోనే [illegible] ఇది విద్యాభివృద్ధి [illegible] గాదు సుడీ! ఇందువలన మాతృభాష [illegible] జ్ఞానము తగ్గుచున్నదే కాని, విద్యాభివృద్ధి యగుట లేదు. [illegible] లుగ వే రెండు [illegible] ఇంగ్లీషు భాష [illegible] భాష కాదు. ఇట్టి యింగ్లీషు భాషకై ప్రాకులాడి [illegible] మునిపోవుటకన్న [illegible] దేశభాషల నభివృద్ధిపఱచి [illegible] గా విద్యోపార్జనము చేసినచో మిగుల జ్ఞానాభివృద్ధి కాగలదు. మాతృ భాషయందలి జ్ఞానము నార్జించి పిదప [illegible] జ్ఞానము నార్జింపవలయును కాని ముందే పరభాషామూలకముగా జ్ఞానము సంపాదింపవలెనను [illegible] హాస్యాస్పదము. కావున హిందూ [illegible] దేశ [illegible] మాతృభాషాభివృద్ధికై పలువిధముల ప్రయత్నిం చుచు స్త్రీవిద్యాభివృద్ధికని దేశాభివృద్ధికని తోడ్పడెదరు గాక!

సామాన్యముగా మన స్త్రీలకు [illegible] విద్యయందు జ్ఞానప్ర బోధకము [illegible] గ్రంథము లెవ్వియు నంతగా నిర్ణయింపబడుటలే దనిరయం, అట్టి జ్ఞానము కలుగుటకు తగిన గ్రంథములు మాత్రమే నిర్ణ యింపబడగ వలెను [illegible] వ్రాసితిని గదా! ఆపాఠశాలలయం దట్టి గ్రంథము లను [illegible] వలయును. వైదిక పౌరాణిక స్త్రీలగు గార్గి మైత్రేయి [illegible] దమయంతి చంద్రమతి ద్రౌపతి మొదలగు సతీశిరోమణుల పవిత్రచారిత్రములను సులభశైలియందు మాతృభాషలో చిన్న చిన్న [illegible] రచించి బాలికలకు చిన్న తరగతులయందే పఠనీయ గ్రంథములుగా నిర్ణయించి బోధింపవలయును. అందువలన నవి వారికి [illegible] గా [illegible] పడుటయే గాక చిన్నతనమునుండియు జ్ఞాన మల [illegible] ఐతిహాసికకాలపు స్త్రీలగు అహల్యాబాయి రాణీ [illegible] మొదలగు పతివ్రతాతిలకము లగు సూరనారీ [illegible] డాక్టరు ఆనందీబాయి జోసీ రమాబాయి [illegible] తోరూదత్తు మొదలగు విదుషీ [illegible] లయిన పవిత్రనారీ [illegible] చారిత్రములను సులభముగా తెలియునట్లు గ్రంథ [illegible] బోధింపవలయును. అట్లు బోధించుటచే గల్గు జ్ఞానము [illegible] అన్నారిరత్నములకుఁ దెలిసే [illegible] సంచరింప [illegible] బాలికల హృదయములయం దుద్భవిం [illegible] అప్పటినుండియు వారు సత్ప్రవర్తనము గలిగి విద్యాభిలా [illegible] లుకొనుటకు ప్రయత్నింతురు.


[illegible] సంస్కరణము పూర్తి కాలేదు. జ్ఞానయుక్త [illegible] మన తెలుగుభాషయందు లేవు. సంస్కృత [illegible] మొదలగు స్వదేశభాషలయందును ఇంగ్లీషు మొద [illegible] లయందును విస్తారముగాఁ గలవు. ఏకదేశ మగు [illegible] నందే స్వతంత్రవ్యక్తి గల 20 భాషలు గలవు. [illegible] అన్నియు పాఠశాలలయందు నేర్పుటకు ప్రారంభించినచో [illegible] ద్వారా విద్యను గ్రహించునప్పటికే వీరు [illegible] విద్య నభ్యసించుటకు తగిన వయస్సు మీఱిపోవును. [illegible] విద్య నభ్యసింపు మెప్పుడు? శాస్త్రాదివిద్యల [illegible] నెప్పుడు? భాషాపరిజ్ఞానమును గలిగి విదుషీమణులై [illegible] గ్రంథములందలి జ్ఞానసారమును గ్రోలు టెప్పుడు? కావున అన్ని [illegible] విద్య నభ్యసించి జ్ఞానము నార్జించుద మన్న నది [illegible] మువలె నత్యంతాభావమే కాని వేఱొండు గాదు. [illegible] నేయే భాషలు విద్యాశాలలయందు నిర్ణయింపఁబడ



యూరోపియను విద్యావతులు యుద్ధమునకై నానావిధముల సహాయము చేయుట




రోమేనియా రాజ కుటుంబము



ఫ్రెంచి వాలంటీయరులు



ఆంగ్లసైనికుఁడు జర్మను యోధుని పొడుట




పరాసువారి పెద్దఫిరంగి



ప్యారిసులో క్రొత్తగ తయారు చేయబడిన షెల్



పెద్ద షెల్లుచాటున సైనికుడు దాగియుండుట



కందకములలో ముండ్లతీగలపై పక్షి గూడు కట్టుకొని యుండుట



ఫ్రాన్సు రంగమునందు ఇటీవల యుద్ధము చేసిన హైందవ అశ్వికులు

వలయును? (1) మాతృభాష (2) సంస్కృతము (3) ఇంగ్లీసుభాష.

(1) మాతృభాష.—ఏ రాష్ట్రీయుల కా రాష్ట్రమునందలి వారి స్వభాషను, అనఁగా ఆంధ్రులకు ఆంధ్రభాషను మహారాష్ట్రులకు మహారాష్ట్రభాషను వంగదేశీయులకు వంగభాషను ఇట్లే అయా రాష్ట్రములవారికి వారివారి మాతృభాషలను ప్రథమభాషగా నిర్ణయింపవలయును. సాధ్యమగు భాషేతరగ్రంథముల నీ మాతృభాష లోనికి భాషాంతరీకరింపవలయును. అట్లగుటవలన బాలికలకు విద్యాభ్యాసమునం దుత్సాహము కల్గి విద్యయందు మిక్కిలి పూజ్యభావము దయించు ననుట కించుకయు సందియము లేదు. అందువలన వారు త్వరితముగా జ్ఞానవతులు కాఁగలరు?

2. కొలిమినుండి సాగగొట్టుటకై తీసిన ఉక్కుతునుక.
3. జలయంత్రమునందు 12 అంగుళముల షెల్లునకై సాగదీయుట.
4. మూతిని సన్నముగ జేసి యంత్రమునుండి షెల్లును తీయుట.
5. షెల్లుయొక్క యంగమును ముఖమును చేయువిధము.
6. 12 అంగుళముల షెల్లుపీఠమును సమస్థితియం దుంచుట.
7. షెల్లుయొక్క లోభాగమునకు వార్నిషు చేయుట.
8. గాలి నాపుటకు రాగిమూతిని బిగించుట.

ష్రాప్నెలు షెల్లులకు గుల్లలను నిర్మించుట ప్రయాసముతో గూడినదియును ప్రమాదముతో గూడినదియును నైన పనియని ఇచట ముద్రించిన చిత్రపటమువలన దెలియుచున్నది. పనివాండ్రు అగ్నిముఖమున ఇనుప రవ్వలు ఎగురుచుండగ బని జేయుచుందురు. కన్నులకును కంఠమునకును నపాయము గలుగకుండుటకై కంటి జోడులను ఊపిరి గొట్టములను వాడుదురు. ష్రాపునెలును 1784 సంవత్సరమునందు హెన్రిష్రాపునెలు పేరుగల బ్రిటీషు సైనికోద్యోగి నిర్మించెను. ష్రాపునెలు షెల్లులు సైనికుల గుంపులపై నుపయోగింపబడును. షెల్లునందు గుండ్లు విశేషముగనుండును. గురిపెట్టిన స్థలమునకు సామీప్యమునగాని పైభాగమునగాని పగులునట్లు లేర్పాటుచేయబడును. షెల్లుప్రేలి నలుదిశలను వ్యాపించి ప్రాణహాని జేయును. పదునెనిమిది రతులుతూగెడి బ్రిటిషు ష్రాపునెలునందు 375 గుండ్లుండును. షెల్లు 3500 గజముల దూరముపోయి పగిలినపుడు 250 గజముల పొడవును 30 గజముల వెడలుపును గలిగి 7500 చదరపు గజముల ప్రదేశము నాక్రమించుకొనును. ష్రాపునెలు ప్రేలినపుడు తలకు గాయములు పడకుండుటకై ఫ్రెంచి సైన్యమునందు సైనికులు ఉక్కుటోపీలను దాల్చుచున్నారు. ఆకాశయానవినాశమునకై ఫిరంగులందు ష్రాపునెలు షెల్లులు వాడబడుచున్నవి.



ఆగ్నేయగోళములను బరీక్షించుట

రాజ్యాంగ పరిజ్ఞానము

దుగ్గిరాల వేంకటసుబ్బయ్య గారు

సీ. ఇలను గల చెమ్మ నెల్లను నిముడ్చి పీల్చి
యవని కసు సారవంతమై యలరుకొఱకు
వర్ష ధారలఁ గురిసెడి పగిది నెపుడు
రాజు పన్నులు గొనవలె ప్రజలకడను.—ఆర్థికచరిత్ర

మానవదేహమునకు పెక్కు భిన్నాంగము లున్నట్లే, జాతీయజీవనశరీరమునకును బహువిధప్రతీకము లావశ్యకము. అందు సాంఘికరాజ్యాంగములు ప్రముఖము లైనవి. నైతిక రాజ్యాంగాదులు కొంత సంఘ మున్నప్పుడే ఆ సంఘప్రచారమునకె ఆ సంఘపురోభివృద్ధికే పరికల్పితములు. సోదరపోషణాదులతో నిముడియున్న వ్యక్తిత్వమును దాటి భార్య బిడ్డలు అను సాంఘిక సంబంధమును పొల్గొన్నప్పుడే, పెక్కు బాధ్యతలకు నెక్కాలో [illegible]నలకు పెక్కు కష్టములకు చిక్కవలసివచ్చును. ఈ సాంఘికవ్య మునందలి మహత్తరధర్మములను గంభీరసాధనలను పోనుపోను, స్వీకరించి యాచరించుచున్న కొలఁది సౌఖ్యప్రపంచమున కేంద్రస్థాన మలంకరింపఁగలము. ఇంత ప్రముఖ మగు సాంఘికమునకంటె రాజ్యాంగమే ముఖ్య మైనదని శ్రేష్ఠ మైనదని పొడకట్టుచున్నది. ఈ రెంటి తారతమ్యములను కొలఁదిగ విచారింతము. మానవనైసర్గికమును బట్టి సాంఘికశక్తి సంఘటింపవచ్చును, లేకపోవచ్చును. కొంత శక్తిని త్రిపుటీకరించి [illegible] వచ్చును. సాంఘికశక్తి యట్లు గాక, స్వర్గ మునను [illegible]. సాంఘికశాసనము. ప్రభుశక్తి [illegible]. ప్రాచీనకాలమున శయనమునుండి లేచిన దాది ప్రతివానికిని సాంఘికసాంప్రదాయములను నిబంధనలందును [illegible] కొలఁదినో గొప్పనో ప్రవేశము కల్గియుండును. రాజ్యాంగమం దట్లు గాక, కాటికి ముక్కాలువంతుకంటె పెక్కుమంది మనవారలు దూరముగ తొలఁగి యుండుటచే, చేఁతలు ముప్పు తెచ్చి పెట్టుకొనుచున్నారము. మన జీవితమునకు నూతనచైత న్యమును హృదయవాంఛలకు నూతనవికాసమును నొసంగున దేది? స్వేచ్ఛ. ఈ స్వేచ్ఛామూలముననే, నూతనోజ్జీవనసాధనవిధానములు సుఖసంతోషములు ప్రాప్తింపఁగలవు. ప్రతివానిని హృదయ రాజ్యమునందు భూతలస్వర్గమును సందర్శించుచు ధన్యుఁ డగుచుండ వచ్చును. సృష్టికర్త పుట్టువుతోడనే మనుష్యుల కేమి, పశుపక్షిపిపీలి కాదుల కేమి, యమూల్య స్వేచ్ఛాధనమును దయచేసియున్నాఁడు. అల్పజంతువుల స్వేచ్ఛ అధికజంతువుల యధీన మైనట్లే, అజ్ఞానుల స్వేచ్ఛాస్వాతంత్ర్యములు జ్ఞానజ్యోతిచే ప్రజ్వరిల్లు వస్వవ్యక్తుల వశ మగుట ప్రకృతిస్వభావము. స్వేచ్ఛ సాంఘికస్వేచ్ఛ రాజకస్వేచ్ఛ యని రెండు విధములు. సాంఘికస్వేచ్ఛ జనసామాన్యుల సౌభాగ్యమువల్లను స్వవిమర్శనవల్లను అనుభవమువల్లను అలవడఁగలదు. రాజకస్వేచ్ఛ రాజకీయగ్రంథపఠనముచేతను ప్రపంచచరిత్రవిచారణచేతను కొంత వఱకు మాత్రమే యుదయించును. ఆ స్వేచ్ఛను రేకలను పరిజ్ఞాన మనియే చెప్పవలసివచ్చును. “ప్రభువులతో పోరాటము కత్తులతో చెరలాట” మన్నట్లు మా హక్కులను మాకు దయచేయుఁడని మొరపెట్టిననే కొన్ని చోట్ల మాకును గ్యాదలు [illegible]లవు. స్వాతంత్ర్యసము పార్జనము విశేషకష్టసాధ్య మైనను మానవయంత్రమునకు సిద్ధి లేని సాధన [illegible] ఘటించే తప్పదు. దేశీయులు రాజకచైతన్యమును సంపూర్ణముగ కల్గియున్నప్పుడే జనసామాన్యపు హృదయధర్మముల స్వాతంత్ర్యబీజ ములు బాగుగ నాటుకొన్నప్పుడే, మనుజుడకు మూలసూత్రము లగు ప్రాతిపదికస్వాతంత్ర్యములను నిక్కముగ ప్రతిష్ఠింపఁగలరు. తప్పక సాధింపకొనఁగలరు. విదేశీయులు ప్రభువు లైనను రెండు న్యాయైక [illegible]లు లైనను, కొంత స్వేచ్ఛాభిప్రాయ ముండుట సహజము. ప్రభుత్వము వారిని కొలువడిన తన స్వక్రమ మగు హక్కుల నడుగ నైకొనుటకు మొట్టమొదట ధైర్యసాహసములు లేకున్నను, రాజకీయజ్ఞానానుభవ మైనకొలఁది, అన్యదేశరాజ్యప్రకృతులను పరిశీలించిన కొలఁది, ఆత్మ విశ్వాసము బలమైన కొలఁది, అధైర్యము సంకోచభావములు పటాపంచలై, నిగూఢముగ నున్న స్వాతంత్ర్యేచ్ఛ వికసితమై పెన్నుదన్నుచు, వాంఛాసాఫల్యతకు ప్రోత్సహింపఁగలదు. వ్యక్తివికాసము స్వాతంత్ర్య బలసంజనితము. స్వాతంత్ర్యాలోద్ధరణము వ్యక్తివికాససమాశ్రయము. మంచి తెలివితేటలు గలవాఁడే స్వాధికారములను గాంచఁగల్గును. తన కోరిక ప్రకారము సంచరించుటకు స్వాతంత్ర్య మున్నప్పుడే బుద్ధి యభి వృద్ధి నొందును. స్వాతంత్ర్యాగ్రహము నైసర్గిక మగు నౌన్నత్యప్రతిబంధ కము. పంజరబద్ధ మగు శుకమునకు స్వేచ్ఛాసంకలితప్రవృత్తి యెక్కడిది? కారాగృహబద్ధుఁ డగు నిర్వక్రపరాక్రమచక్రవర్తి కలితచిత్తున కాత్మబలవ్యక్తీకరణశక్తి యెక్కడిది? వాని శీఘ్రవికాసమునకు సావకాశ మెక్కడిది? ఉన్నను లాభ మేమి? నివురు గప్పిన నిప్పు మాడ్కి బూదియందడఁగిన బంగారుమాడ్కి నిష్ప్రయోజకము కాదే? విదేశములలో సాంఘికశక్తియే మిక్కుటము. కాని, మన దేశములో రాజ్యాంగమున కున్న ఖరతరప్రభావము మఱి దేనికిని లేదు. రాజక శాసనమూలమున స్వాతంత్ర్యము నిరుద్ధ మగునట్లు సాంఘికసంబంధ మున సగభాగ మైన కానేరదు. దేశపరరక్షకశాసనమునో పత్రికా శాసనమునో ప్రయోగించి అచ్చట సుపన్యాస మొసంగరాదని కాని ఆ పత్రికను ప్రచురింపఁగూడదని కాని యాజ్ఞాపించిన లోఁ బడితీరవలెను. మనకు వ్యతిరేకముగ ప్రాయుచున్న మదరాసు మెయిలును

గెల్పింపఁగానే యనియు స్వరాజ్యమునకై మొనర్పవలె ననియు కన్యావరశుల్కము నిరాకరింపఁగోరె ననియు దేశభాషాభివృద్ధి నెవి దేశభాషాపత్రికలు లేక. దొరుకఁ బెట్టినను గ్రంథములు పెట్టుచున్నను సహాయోపకరణములుగా అంకెలుగా ప్రకటించుచున్నను వాసిగాని పుస్తకములు వేలు, పత్రికలు వేలు ఆచరణ మేలు. అయినను అందఱు నొక్క రీతిగనే వర్తింపరు గాని అంత మన భారతీయులకు, వారిలో నాంధ్రులకు, కలసిమెలసి ఘనకార్యములు గావించెడి యలవాటు తప్ప చాల కాలమైనది. ప్రభుత్వాధికారులందఱు శాసనములను తలఁదాల్చి అమలులోఁ బెట్టవలసినదే. ప్రజలందఱు శాసనము నామోదింపవలసినదే. రాజకీయవిజ్ఞాన మెఱుంగని సంఘములో జీవకళ సంపూర్ణముగ నున్నట్టు భావింపవలదు. కొందఱికేని వ్యావహారికజ్ఞానము ప్రతివాఁడును కల్గియున్నచో, కొంపలు మందలంటఁ గూల్చెడి యీ దుర్వ్యాజములగు వ్యాజ్యములు హెచ్చుపెరుఁగునా? పొట్టకూటికై ఎలుకమీఁద పిల్లిని పిల్లిమీఁద నెలుకను ఎక్కించుచు మందభాగ్యులగు రైతుల నోళ్లలో మన్నుగొట్టెడి యీ ప్రయివేటు ప్లీడర్లు కావలసివచ్చెనా? ఏ క్రయపత్రము వ్రాయించుకొనుటకో కరణము కొంపముట్టు వాళ్లు పలుకునట్లు పలుకుచు చెప్పినట్లు చేయుచు మనము కాక ముడుపులప్పటప్పటికి పెట్టుచు నోము చెల్లి తిరుగవలసివచ్చునా? గ్రామమునకు లంచగొండ్లు మండగములకు పైయధికారులకు తెల్పనాయకుని నైర్యము లేక ఏమి మాటలాడిన నేమి మూఁడునో యని వాణిఁ బడి యుండవలసివచ్చునా? ప్రతి సామాన్యోద్యోగస్థునకు నెల నెల మామూలుగ కానుకలు మూటగట్టుకొని వెళ్లి సమర్పింపవలసివచ్చునా? వారి యనుగ్రహమునకు నిరీక్షింపవలసివచ్చునా? ఈ మున్నులు చెల్లించుటకు నాల్గు రూపాయల జీతము గల నాయకునకుఁ గూడ నెత్తికెక్కెను.—ఇవన్నియు రాజకీయజ్ఞానము లేని వారి నేర్పనా కావే? ఇవంతయు ప్రజలయొక్క లోపమే, ప్రజల యజ్ఞానమే. ఏ డిపార్టుమెంటున కే హక్కులు గలవో, ఏ యధికారి కే యధికారము లున్నవో, ఎట్లు ప్రవర్తింపవలయునో, ఇయ్యవి యెల్ల నెప్పటికప్పుడు దేశభాషల ద్వారా ప్రచురించుచు సౌఖ్య మొనగూర్చుచుండిన, అధికారులయొక్క హక్కులను గాని తమ హక్కులను గాని కాసువీసమేని కనుఁగొనని లోపము ప్రజలదే కాదా? మన విద్యాధికులకు కూడ పారతంత్ర్యమం దున్న యాసక్తి భక్తి రక్తి స్వదేశ స్వాధికార స్వాభిమానములం దిసుమంతయు లేకున్నది. గ్రామపంచాయితీలు యూనియనులు మునిసిపాలిటీలు తాలూకా బోర్డులు డిస్ట్రిక్టు బోర్డులు మొదలగు స్థానికప్రతిష్ఠాపనల విషయమునందైన కొంత పరిజ్ఞానమును పరిచయమును గడింపవలసియున్నది. రాష్ట్రీయశాసనసభ ఇండియా సామ్రాజ్యశాసనసభ లన నేమో ఎంతమంది మన ప్రతినిధు లున్నారో వారు మన కేమి సౌకర్యములను కల్పించుచున్నారో ప్రీవీ కౌన్సిలన నేమో ఈ మొదలగు సంగతులు సంగ్రహముగ నైనను పల్లెటూళ్ల విద్యావంతులకు కూడ తెలిసియుండవలెను. పాలితపాలకుల ప్రధానధర్మము లెవ్వియో అన్యోన్యసంబంధ మెంతవఱకుఁ గలదో ప్రాచీనహైందవరాజుల పరిపాలనమునకు ప్రకృతాంగ్లేయపరిపాలనమునకు భేద మేమియో పాశ్చాత్యరాజ్యపద్ధతు లెట్లున్నవో క్లుప్తముగనైనను గ్రహించియుండుట యత్యంతావశ్యకము.

మా దేశమునందలి ప్రాచీన గ్రామములు!

మన పూర్వికుల వ్యావహారికప్రజ్ఞ యనుపమానము. ఆ మహర్షుల గాథలకు ఆ గ్రంథ సంఘములకు ఆ పరాక్రమ విజృంభణములకు నీళ్లువోయి నేఁటికిని పడరాని పాటులు పడిన మనవారు గ్రామ పంచాయితీ సభలను పరిత్యజించిరా? ప్రతి గ్రామమునను పెద్దమనుష్యులు వ్యవహారధర్మములం దారితేఱినవారు గ్రామములోని సర్వవ్యవహారములను న్యాయముగను నిష్పక్షపాతముగను స్వీకరించి భగవత్సాక్షికముగఁ దీర్చుచు, ఎవరికిని స్త్రీకిని హక్కులకును భంగము గాకుండ ఏ కలతలు ఏ చేతఁగాని చిల్లర చేష్టలు లేకుండ గ్రామస్థులందఱు నొక్క యమము గూడ నడపలేదా? ఇప్పటివలె కోర్టులు ప్లీడర్లు తప్పుడు సాక్ష్యములు మితిమీఱి యున్నవా? ఈ వ్యాజ్యముల మూలమున ఇల్లు గుల్లయై న్యాయము సున్నయై మానమర్యాదలు మాయమై పోవ, 'ఎందుకీ వ్యాజ్యమూ వచ్చెరా? భగవంతుఁడా!' యని వందురువా రెందఱు లేరు? ఈ వ్యాజ్యములవలన ధన మంతయు మన్నులో పోసికొన్నట్లగుచున్నది. ప్రతి గ్రామమున నొక్క పంచాయితీ సభను స్థాపించుట, ఆ గ్రామప్రముఖు లుద్యమించి మాతృదేవతాపాదసన్నిధానమున తమ దేశక్షేమానకార్యములను కానుకలను సమర్పించి దీవనలను పడయరాదా? మాతృస్వరూపిని సత్కార్యపుష్పమాలచే నలంకరించి పూజింపరాదా? స్వరాజ్యసౌధారోహణమునకు ప్రథమసోపానమగు పంచాయితీ సభల ప్రతిపల్లెయందును బయల్వెడలునట్లు ప్రయత్నపడుట ఆస్తికులకు దేశాభిమానుల ముఖ్యకర్తవ్యము. మొన్న మొన్ననే వెలువడిన యూనియను పంచాయితీ చట్ట మెంతవఱకు కుపకరించునో చూడవలసియున్నది.

విదేశీయుల రాజకీయచైతన్యము

విదేశములలో రాజకీయజ్ఞానము దుర్గ్రాహ్యములగు నయినను నానాఁటికి హెచ్చుపెరుఁగుచున్నది. పాశ్చాత్యదేశములలో రాజకీయధర్మములు నిబంధనలు రాచబాటలై యున్నవి. ఆ దేశీయులకి ప్రభుత్వాంగములను నన్నను వినుమన్నను ఉచ్చరించుటకు సంకోచము లేనే లేదు. అట్టి యూరపాలనావశ్యకత కల్గినప్పుడు పాకీవాఁ డేమి కూలివాఁ డేమి ధనికుఁ డేమి దరిద్రుఁ డేమి ప్రతివాఁడును నొకకంఠమై నొకఁడై ముందంజ వేయుచు వెనుదీయక కొంతకొంత సంబంధమును పొల్గొందురు. గ్రీసు రోము ఇంగ్లాండు అమెరికా మొదలగు దేశములవారు తమ హక్కులకై స్వాతంత్ర్యమునకై పెక్కుసార్లు పోరాటము లొనర్చియున్నారు. అందు పూర్ణముగ నెగ్గియున్నారు. ఆ దేశీయులు సంపూర్ణ మగు హక్కులను గల్గియున్నారు. రాజ్యాంగయంత్రము ప్రజలకు వ్యతిరేకముగ నెప్పుడు తిరుగనేరదు. ప్రతి కూలివాఁడు సయితము పత్రికల ననుదినము తప్పక చదువుచుండును.

ఆ దేశములందలి పత్రికలకు పరిపూర్ణస్వాతంత్ర్యము కలదు. విద్యార్థుల కధికతరసౌలభ్యములు కలవు. బీదలకు తగు సాహాయ్యసంపత్తి కలదు. శిల్పసంగతులకు ప్రబలప్రోత్సాహములు కలవు. పారిశ్రామికులకు ధనాగారములు తక్కువ వడ్డీతో ధనసాహాయ్య మొసగును. వే యేల? ఆ దేశముల రాజకీయపరిస్థితు లన్నియు దేశౌన్నత్యమునకు పట్టుకొమ్మలై ప్రజాసౌకర్యములకు మార్గదర్శకములుగ నున్నవి. అమెరికాలో నధ్యక్షుని యెన్నికకు నాల్గు మాసములు ముందుగనే, ఆబాలగోపాలము ఉత్సవములు ఊరేగింపులు ఉపన్యాసములు మొదలగువానితో మునిగి తేలుచుందురట. కారణ మేమి? వారికి రాజకీయమం దున్న ప్రేమయే. వారికి రాజకీయ విద్య వెన్నతో పెట్టినట్టు కన్పట్టుచున్నది.

హిందూదేశస్థితి — మన విధులు

ఆధునిక భారతీయ రాజ్యాంగపద్ధతులు మిగుల క్లిష్టముగ నున్నవి. మన పౌరుషశక్తులు విజృంభించుటకు కాయుధమును చేబట్టరాదు. విద్యయందా, వివిధదేశములకంటె వెనుకబడియున్నారము. పరిశ్రమలయందా, మూలబడియున్నారము. ఆర్థికముగా, వ్యర్థులముగ నున్నారము. అందుచే సమస్తనాగరిక దేశీయులచేతను హేయముగను చులకనగను గాంచబడుచున్నారము. పౌరుష శక్తులు లేకనా? వక్తృత్వధర్మ మెఱుంగకనా? బుద్ధివైశద్యము లేకనా? ప్రావీణ్యము లేకనా? కాదు, కాదు. మరెందుచేత? సారవంతమగు దేశము లేకనా? కాదు. ఇంగ్లాండు జర్మనీ ఫ్రాన్సు మున్నగు దేశములలో నేటికి కఱువదియుండి విద్యావంతు లుండ, సరస్వతీమహాదేవికి పుట్టినిల్లగు హిందూదేశమున పట్టిపట్టి వ్రాలు చేయువారితో సయితము నేటికి [illegible]? సంవత్సరమున కొక్కొక యింగ్లీషువానికి 750 రూప్యము లాదాయము వచ్చుట నటుంచి, అన్నిటియందు నధమదశలో నున్న రష్యనునకు 150 రూప్యములు వచ్చుచుండ, సకల సస్యపరిశోభిత మగు భారత సామ్రాజ్యనివాసునకు 20 రూపాయలా యాదాయము? ఏ మిది! ఈ యిరువది రూపాయలతో సంవత్సరము [illegible] నెలలో [illegible] కాలము గడపవలసినదేనా? హా! భారతమాతా! నీ తనయుల కీ దశ యెట్లు తొలంగునో [illegible] తెల్పెదవా!

కొన్ని విధుల నిట వివరించుచున్నాడ:

1. స్వాతంత్ర్య సంగతులకు మూలమగు [illegible] సంపాదనమునకై సత్కార్యదీక్షను నిశ్చలభావములను కలిగియుండవలెను. హోంరూలు లీగులను స్థాపింపవలెను.

2. స్వరాజ్య [illegible] బ్యము నభిలషించుచున్నామో [illegible] లెప్పుడో మనకు ప్రకృతము [illegible] కావశ్యకమగు గుర్తెఱుంగవలయును.

3. రాజకీయ జ్ఞానమును సంపాదించుకొనుటకై [illegible] దినపత్రిక రాజ్యాంగతంత్రము [illegible] గ్రంథములను తెప్పించుకొని యనుదినము చదువవలయును.

4. [illegible] గ్రామములలో [illegible] స్థాపింప బ్రయత్నింపవలెను.

5. ఆత్మగౌరవమును [illegible] చుండవలయును.

ముఖ్యముగ [illegible] కలుగవలయును. ఇంకను రాజ్యాంగ సంస్కారములను [illegible] మాందోళనము ప్రతి పల్లెలోను ప్రతి గ్రామములోను [illegible] చినచో, కొన్ని సౌకర్యములను ప్రభుత్వమువారు అప్పుడు దయచేయగలరని నా విశ్వాసము.

తే. జనుల [illegible] సొంత
యెంతయును దయ నా [illegible]
వాస్తవం బగు తండ్రిగా [illegible]
జన్మమునకును సార్థకము [illegible] లైరి. —ఆంధ్రపత్రిక

అబలా విలాపము

ఒడమగుంట శివరామయ్యగారు

ఆలేవలు వ్యవహరించుటరాదే కానిచో
తెన్నుగా రాజ్యంబు లేలు టెట్లు?
కాంతలు చదువుకొని కడు చెడ్డ దైనచో
సభలలో వాదముల్ సలుపు టెట్లు?
వ్యాయామ మబలల కర్హమే కాకున్న
అరివర్గముల నణుమాడు టెట్లు?
చెలులకు పరిణయస్వేచ్ఛయే లేకున్న
వలచిన ప్రియులను బడయు టెట్లు?
బ్రహ్మచర్యాధికారమే భావలకును
అవని లేకున్న యోగినీలోక మెట్లు
సంభవించెను తొల్లింటి సతుల కెల్ల?
ధర్మబుద్ధిని గనరె సధర్ములార!

పెండ్లాడగా వచ్చు వెలదిపై వెలదిని,
ధవుడు డిల్లినను గోరదగదు ధవుని,
స్వేచ్ఛ నుండగవచ్చు కొట్టవట్టియు వీడ,
గట్టిపట్టుట కైన స్వేచ్ఛ లేదు,
పురుషుడు వచ్చు పలు భావలను గూడ
సఖుల జూడగ నైన సతికి తగదు;
అపహరింపగవచ్చు వ్యక్తిస్వాతంత్ర్యత
స్త్రీయసమ్మత స్వాతంత్ర్యత వేడజనదు,
ఇట్టి యన్యాయ మెందైన నిలువ గలదె?
పొందరానట్టి యధికారములను పొంది
పొగులజేయుదు రీ లోకంబు పురుషు లుండ
తగిన యధికారములె పొందదగరె చెలులు?

బ్రహ్మోపాసన

[illegible]

ప్రాచీనుడగు మనుష్యుడు పుడమిపై నెన్నడుండెనో నాడే బ్రహ్మోపాసనకు మూలబీజ మేర్పడియెను. ఈశ్వరునిచే సృజింపబడి యీశ్వరునిచే సంరక్షింపబడుచున్నను, తిర్యగ్జంతువులును పశు పక్షి కీటకములును తమ జన్మకారణుని తమ సంరక్షకుని గ్రహించి భజింపలేకయున్నవి. కాని మనుష్యుని స్థితి యట్టిది గాదు. మనుజుడు తన్ను పుట్టించి పోషించుచున్న భగవంతుని దెలిసికొనగల బుద్ధిసంపదను బడసియున్నాడు. సృష్టి నంతయు తన జ్ఞానచక్షువులచే బరిశీలించి సృష్టికర్త గలడని యతడు నిర్ధారణ చేసియున్నాడు. అంతటితో నాగకుండక తత్కర్తయొక్క గుణాతిశయముల గ్రహించి మతించి యానందించుచున్నాడు. ఆహా! యేమి మానవుని సౌభాగ్యము! పరమేశ్వరుడు మనుష్యసంతానమున కొసంగిన వరాలిక[illegible]లలో నెల్ల నియ్యదియే యత్యంతశ్రేష్ఠ మైనది. ఈశ్వరుని గ్రహించి యుపాసించెడు నధికారమును బొందినవాడగుటచేతనే మనుజుడు సృష్టికి శిరోభూషణమై వెలయుచున్నాడు.

అవస్థాత్రయము

సకల[illegible] బ్రహ్మతత్త్వనిర్ణయమునందును బ్రహ్మోపాసనయందును మనుష్యుడు క్రమక్రమముగా [illegible]చున్నాడు. పృథ్విపై నుదయింపగనే మహాశక్తివంతము లగు భూతములు మనుష్యునికి [illegible] గాన్పించెను. తన ప్రచండ కరణజాలముచే [illegible] సమస్తపదార్థములను [illegible]జేయుచు సూర్యుడు వెల్గుచుండెను. సకల[illegible] [illegible] [illegible] [illegible] సమయమున ఘుంఘుమారవ[illegible] [illegible] [illegible] చలింపజేయునంతటి తీవ్రతతో వాయువు వీచుచుండెను. సమస్త సస్యాభివృద్ధికిని ముఖ్యావశ్యకమైన వర్షము [illegible] దేశమంతయు వఱదలతో నిండిపోవునట్లు మేఘజాలములు కుంభవృష్టిని గురియుచుండెను. మహాబలోపేతము లగు నీ భూతములను గాంచిన నేవాడు భయాకులచిత్తుడు గాకుండును? వరిం[illegible] గాకుండును? ఈ సూర్యాదులతో మైత్రిని సాధించినగాని తన జీవనము గడవదని [illegible]యెంచినవాడై దేవతలనుగా భావించి మనుష్యుడు వానిని పూజింపదొడంగెను. ఫలపుష్పాది ద్రవ్యములే గాక తాను ప్రీతితో భుజించెడు సాధుజంతువుల నయితము [illegible] దేవతల కర్పించుచుండెను. ఈ చందమున గానుకలచే దేవతల సంతోషపెట్టుచు తా సుఖముగా జీవింపగల్గునట్లు పాడిపంటల దయసేయుమని యద్దేవతల వేడికొనుచు మనుజుడు ధర్మజీవనముయొక్క ప్రథమావస్థను గడపెను. తమ శరీరసౌఖ్యమునకై కోర్కెల వరములనే కోరుచు పూజల సల్పెడు మనుష్యులు నేడును లేకపోలేదు. అయి

నను దేహాత్మవ్యతిరేకమైన [illegible] సౌఖ్యము [illegible] గల దని గ్రహించి [illegible] [illegible] బుద్ధిమంతులు [illegible].

[illegible] [illegible] [illegible] నధిష్ఠానదై [illegible] [illegible] [illegible] మనుష్యుడు కాలక్రమమున [illegible]. ఈ [illegible] బ్రహ్మ [illegible] పేర మన యుపనిషత్తుల [illegible] దెలుపబడుచున్నది.

"[illegible] [illegible] [illegible] [illegible] [illegible] - [illegible] [illegible] [illegible] [illegible] [illegible]."

[illegible] బ్రహ్మకు సకల[illegible] [illegible]డనియే కాక [illegible] [illegible] [illegible] న్యాయకారి యనియు [illegible] [illegible] మనుష్యుడు [illegible] గ్రహించెను. గ్రహించి [illegible] [illegible] సమారాధించి [illegible] [illegible] [illegible] [illegible] సౌఖ్యముతో [illegible] [illegible] వలంచుచుండిన కాలము [illegible]. ఆముష్మిక సౌఖ్యములకొఱకు బరితపించు కాలము వచ్చినది. [illegible] [illegible] ఆధ్యాత్మిక సౌఖ్యము ? పరమేశ్వరుడే [illegible] [illegible] [illegible]. అందుచేతనే మనుష్యుడు పరబ్రహ్మమును "నన్ను [illegible] చేయుము. నన్ను [illegible] చేయుము. నన్ను జ్ఞానవంతుని చేయుము" అని ప్రార్థింప నారంభించెను.

ఈ యవస్థను [illegible] [illegible] యుత్తమావస్థను మానవుడు గ్రహించెను. [illegible] [illegible] ప్రార్థనములకును [illegible] లేదు. [illegible] [illegible] యుండదు. [illegible] [illegible] యుండదు. [illegible] [illegible] [illegible] ప్రార్థించుటకు అవకాశము కనిపింపదు. బ్రహ్మమే [illegible] వాంఛితార్థము. పరమేశ్వరునితోడి సాంగత్యమే పరమేశ్వరునితోడి సంభాషణమే సర్వకాలము పరమేశ్వరునియందు వాసమే [illegible] [illegible]. ఇట్టి బ్రహ్మోపలబ్ధియే సకలభజనసాధనములయొక్కయు [illegible] లక్ష్యము. ఇదియే [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పురాణములు [illegible] [illegible]. ఏ మానవుడు గాని యిట్టి యున్నతపదవిని హఠాత్తుగా [illegible]. ఈశ్వర దర్శన లాభమును [illegible] [illegible]యొక్క గాని ఋషిసత్తముల యొక్క గాని చరిత్రల బరిశీలించితిమేని పూర్వోక్తము లయిన త్రివిధావస్థలును [illegible]. సంఘములయొక్కయు జాతుల యొక్కయు జీవనమునందే కాక సాధారణముగా [illegible]

యొక్క యాధ్యాత్మిక జీవనమునందును నీ యవస్థాత్రయము కల్గుచుండును. ధర్మజీవనము యొక్క ప్రారంభ కాలమునందు మనుజుని స్వభావము సామాన్యముగా లౌకిక సౌఖ్యముల చేతనే యాకర్షింపఁబడును. జ్ఞానవృద్ధియు వివేకమును గలిగిన కొలఁది నైహిక సౌఖ్యములకంటె యిచ్ఛ తగ్గి యాముష్మిక సౌఖ్యములందు ప్రేమ హెచ్చును. ఆధ్యాత్మిక సౌఖ్యానుభవ మతిశయించిన కొలఁది పరమేశ్వరునితోడి నిరంతర సహవాసాభిలాష జనించును. తన యిచ్ఛ యేదియో యీశ్వరేచ్ఛ యేదియో తానెవరో యీశ్వరుఁ డెవరో తెలుపని మేరకు నయితము వీలు గాకుండునంతగా బ్రహ్మైక్యమును పొంద భక్తుఁడు వాంఛించును. ఈ యైక్యమునకు నేపాటి భంగము సంభవించినను అతఁడు పట్టరాని దుఃఖము ననుభవించును.

త్రివిధ భావములు

ధర్మజీవనము యొక్క పరమలక్ష్యమైన యీ బ్రహ్మోపలబ్ధి యందు మువ్విధములైన భావములు కలవు. ఆత్మ మూఁడు ప్రకారములయిన వ్యాపారముల నలుపుచుండును. ఆత్మ చింతించును, భావించును, సంకల్పించును. ఒక్క యాత్మయే యీ కార్యముల నెల్లఁ జేయుచున్నను చేసెడు కార్యమును బట్టి యొకప్పుడు బుద్ధి యనియు, వేఱొకప్పుడు హృదయ మనియు, మఱియొకప్పుడు ఇచ్ఛ యనియు, నామములఁ బొందుచున్నది. సకలప్రకృతియందును ననంతమైన జ్ఞాన మంతర్నిహితమై యున్నది. మనుష్యుఁడు తన బుద్ధిసాహాయ్యముచే నీ జ్ఞానధనమును గ్రహించుటకై నిరంతరకృషి సలుపుచున్నాఁడు. అనఁగా జ్ఞానస్వరూపియై సృష్టియందు దాఁగియున్న యీశ్వరుని పొంద యత్నించుచున్నాఁడు. తన గర్భమున నఖండసచ్చిదానందరూపునిఁ దాల్చియున్న కారణముచేతనే విశ్వ మింత శోభాయమానమై విరాజిల్లుచున్నది.

ఈ చందముననే మనుజుఁడు తన హృదయమూలమున నిజ జననీజనకులను సోదరాదిబంధువర్గమును ప్రేమించుచున్నాఁడు. స్వదేశస్థులను వారి మొదలు పరదేశస్థులయెడను ననురాగమును జూపఁగల్గుచున్నాఁడు. ప్రకృతిసౌందర్యమును గని యాశ్చర్యనిమగ్నుఁ డగుచున్నాఁడు. 'వసుధైక కుటుంబక' మ్మను సూక్తికి సాక్షిభూతులై వెలుఁగు మహాత్ములు నయితము ప్రపంచమున లేకపోలేదు. ఇఁక నంతరాత్మోపదేశము నాలకించి కష్టసాధ్యములగు సుకార్యముల నిర్వహించి యనంగళిత నోబలమును గనపఱచువారును గలరు. మనుష్యుఁడు తన యిచ్ఛాశక్తి యొక్క సాహాయ్యముచే సృష్టియందుఁ గల శుభేచ్ఛను గ్రహించుచున్నాఁడు. ప్రతి విజ్ఞానశాస్త్రజ్ఞుఁడును తన్ను ప్రకృతి మోసపుచ్చ దనియెడు దృఢవిశ్వాసమును గల్గి వర్తించుచున్నాఁడు. సత్యస్వరూపుఁ డీశ్వరుఁ డని యెఱుంగక యెంత సత్యపరిజ్ఞానమును బడసినను శివస్వరూపుఁ డీశ్వరుఁ డని యెఱుంగక యెన్ని సత్కార్యములఁ గావించినను ప్రేమస్వరూపి యీశ్వరుఁ డని యెఱుంగక యెంత ప్రేమను విస్తరింపఁ జేసినను మనుష్యుఁడు బ్రహ్మసాక్షాత్కారమును గాంచఁజాలఁడు. మతమునకును నీతికిని గల భేద మిచటనే యభివ్యక్తమగుచున్నది. సత్యమే శివమే సౌందర్యమే బ్రహ్మస్వరూప మని గ్రహించిన యుత్తముఁడే ఈ ప్రపంచమునందు సకలవ్యాపారములను బ్రహ్మమయముగా నెఱుంగును. సర్వత్ర సన్నిహితుఁడై యున్న సత్యగర్భుఁడే పరబ్రహ్మ మని గ్రహించుటయే, సర్వప్రకారములను సర్వలోకములను ప్రేమభావనచే పరబ్రహ్మ మని భక్తిశ్రద్ధల నారాధించుటయే, నిఖిల సత్కార్యప్రేరకుఁడై యున్నవాని నంగీకరించుటయే పరబ్రహ్మ మని యెఱింగి యదనుగుణముగా ప్రవర్తించుటయే, యథార్థమైన యుపాసన. సర్వవ్యాపకుఁడై సర్వప్రదేశములందును సర్వకార్యములందును దృశ్యమానుఁడై కలసియున్న పరబ్రహ్మమును మనుష్యుఁ డొక్కానొక దారువునందో శిలయందో మానవమూర్తియందో బంధితునిఁ జేసి భక్తిజ్ఞానకర్మయోగముల పరమార్థము నెఱుంగక విరోధమును వాటిల్లఁ జేయుచున్నాఁడు. అందునకు హరిభట్టారక ప్రణీతమైన [illegible] గ్రంథమునందలి యీ క్రింది వాక్యములు సాక్ష్య మిచ్చుచున్నవి:

"[illegible] యోగంబును భక్తియోగంబును జ్ఞానయోగంబును ధ్యానయోగంబు నను యోగంబులు ముక్తిప్రాప్తికరములై నాల్గువిధములఁ బరఁగుచుండు, నందు సాధన [illegible] జాతకర్మ నామకరణ అన్నప్రాశన ఉపనయన వేదవ్రత స్నాతక వివాహ పంచమహాయజ్ఞ వైశ్వదేవ మాసశ్రాద్ధిక నైమిత్తిక శ్రాద్ధ కామ్యకర్మ పుత్రేష్టి దర్శపూర్ణమాస అగ్నిష్టోమాది కర్మాచరణంబు కర్మయోగంబు, శిలా దారు లోహాదులచే గాదిఁ గల్పితంబులై ప్రతిమాదులయందు బుద్ధి [illegible] నావాహించి [illegible] షోడశోపచారంబున స్నాన వస్త్ర యజ్ఞోపవీత ఆభరణ గంధ పుష్ప ధూప దీప నైవేద్య తాంబూలాద్యుపచారంబులు [illegible] సమర్పించి స్తుతిపూర్వకంబుగఁ బ్రదక్షిణ నమస్కారంబు లాచరింపక [illegible] నిత్యము ప్రత్యహంబును నాచార్య [illegible] భక్తిశ్రద్ధల కైంకర్యసమేతంబగు [illegible] భక్తియోగంబు, [illegible] సంసారంబున [illegible] రాగులయందుఁ [illegible] దురితార్హంబు [illegible] ధ్యానయోగంబు నగు."

నిర్గుణుఁడును నిష్క్రియుఁడును నగు పరబ్రహ్మయొక్క యుపాసన మెట్లు మనుష్యులను ప్రసన్నవిముఖులనుగాఁ జేసెనో యట్లే దేశకాలబద్ధమై విగ్రహారాధనమైన భక్తియోగమునకు విపరీతార్థమును గల్పించి ధర్మసంగ్రామమునందు మతము ముడివడునట్లు చేసెను.

సాధన యొక్క యావశ్యకత

మన జీవనమునందలి ప్రతి వ్యాపారము చేయఁదగినది గాక జీవితము యొక్క సకలవ్యాపారములును నాధ్యాత్మికోన్నతికై తోడుపడుటచేతనే నానావిధసాధనల యొక్క యావశ్యకత యేర్పడినది. కుటుంబ కార్యముల నేమి, సాంఘిక వ్యాపారముల నేమి, రాజకీయ లౌకిక వ్యవహారముల నేమి, సలుపునప్పుడు మనము సాధారణముగా నీశ్వరచింతను మఱచి వర్తించెదము. అందుచే తగిన సాధనమార్గముల నవలంబించి ధర్మాగ్ని సర్వకాలసర్వావస్థలయందును మన మానసక్షేత్రముల

జ్వలించునట్లు చేయవలసియున్నది. చంద్రదర్శనముచే జలధి యుప్పొంగునట్లు ప్రతిదినమును నీశ్వరసందర్శనముచే మన హృదయము గూడ నంతోషపారవశ్యమున నుప్పొంగుటకై ప్రతిదినమునందును నీశ్వరోపాసనకై కొంతకాలమును నిర్ణయించి యుంచవలయును. పరబ్రహ్మము యొక్క నామమును తెలిసి జపించుచుండుటయు మిగుల ప్రయోజనకరము. గృహమున జరుగు సకలశుభాశుభకార్యసమయము లందును పరమేశ్వరుని స్మరించుట లాభదాయకము. అప్పుడప్పుడు నిర్జనప్రదేశమున కరిగి యాత్మచింతనమున గాలము గడపుటయు నత్యంతోపయోగకరము. ఈ సాధనోపాయములలో నెల్ల పూర్ణాంగ బ్రహ్మోపాసన యగ్రగణ్యము.

పూర్ణాంగోపాసన

పూర్ణాంగ బ్రహ్మోపాసనయందు నాల్గు ముఖ్యభాగములు గలవు: 1. ఉద్బోధనము 2. ఆరాధనము 3. ధ్యానము 4. ప్రార్థనము.

1. ఉద్బోధనము:—నియమితకాలమునందు మనము ఈశ్వరోపాసనకై యొకచోటం జేరినను మనస్సు తఱచుగ నుపాసనమునకు సిద్ధమై యుండదు. అంతకుముందు కార్యము చేయుచుండిన కార్యజాలము నందే తగిలియుండును. అందుకొఱకే మన మనస్సును బ్రహ్మోన్ముఖము చేయవలసిన యావశ్యకత గలదు. చాంచల్యశీలమైన మన చిత్తము నీశ్వరాయత్తము చేయుటకై గావించు ప్రయత్నమునకే యుద్బోధన మని పేరు. ఇయ్యది శాస్త్రపాఠముచే గాని సత్ప్రసంగముచే గాని స్తోత్రపఠనముచే గాని పద్యపఠనముచే గాని సంకీర్తనముచే గాని నెఱవేర్చవచ్చును. సామాజికోపాసనాసమయము లందు ఆచార్యుండు సామాన్యముగా వేదోక్తమగు నొక మహావాక్యము నాధారము చేసికొని చిన్నప్రసంగము గావించి యుపాసకుల నీశ్వరపరాయణులం జేయును.

2. ఆరాధనము:—పరబ్రహ్మము యొక్క స్వరూపావళియందలి యొకొక్క స్వరూపమును గూర్చి భక్తిసహితముగా జింతించుటయే యారాధనము. బ్రహ్మస్వరూపనిర్ణయము చేయుటకై అనేక బ్రాహ్మసాధకులు విశేషముగా గృషిచేసి యున్నారు. అమ్మహానీయుల తపఃప్రభావముచేతను నిజసాధనములచేతను అన్నిటికంటె మిన్నగా నీశ్వరానుగ్రహవిశేషముచేత నాత్మానందదాయక మగు బ్రహ్మస్వరూపనిర్ణయము చేయబడినది. సత్స్వరూపము లెల్ల నీ వాక్యమునం దిముడ్చబడినవి: "సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ ఆనందరూప మమృతం యద్విభాతి శాంతం శివ మద్వైతం శుద్ధ మపాపవిద్ధమ్."

ఈ యారాధనామంత్రమునందు ప్రాచీన నవీన బ్రాహ్మసాధకుల సాధనసంపత్తి యంతయు నిమిడియున్న దని చెప్పవచ్చును. తమ యాత్మప్రదేశముల నుదయించిన ధర్మపిపాసను తీర్చగల వాక్యరత్నములను ప్రాచీన మహర్షులనుండి గ్రహించి వాని నెల్ల నీ మంత్రరూపమున నొక యమూల్యహారముగా నాధునికసాధకులు గూర్చియున్నారు. 'సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ' యను భాగము తైత్తిరీయోపనిషత్తునుండియు, 'ఆనందరూప మమృతం యద్విభాతి' యను భాగము ముండకోపనిషత్తునుండియు, 'శాంతం శివ మద్వైతమ్' అను భాగము మాండూక్యోపనిషత్తునుండియు 'శుద్ధ మపాపవిద్ధమ్' అనునది ఈశోపనిషత్తునుండియు గైకొనబడినవి. ఉపనిషత్తులనియెడు మహోపుష్పవనమున ప్రవేశించి దేవేంద్రనాథాది సాధకభృంగములు ఈ యారాధనమంత్రామృతమును సంపాదించిరి. ఈ మహామంత్రమునందు బ్రహ్మస్వరూపము చక్కగా వర్ణింపబడినది. సకలచేతనాచేతనవస్తుసముదాయముయొక్క స్థితికి మూలాధారుం డనియు, చిన్మయుం డనియు, ఆద్యంతరహితుం డనియు, అనంతకల్యాణగుణాకరుం డనియు, సకలవిశ్వక్షేమంకరుం డనియు, శాంతినిలయుం డనియు, అద్వయుం డనియు, పరమపవిత్రుం డనియు, ఆనందస్వరూప యనియు బ్రహ్మ మీమంత్రమున నుతింపబడియున్నాడు. నిశ్చలచిత్తులమై, నిర్మలమనస్కులమై, వ్యాకులహృదయులమై యిట్టి యారాధనము చేయు నెవ్వాడు భక్తిమాధుర్యము నాస్వాదింపక యుండ నేర్చును?

ధ్యానము

హృదయపూర్వకమైన యారాధనముచే బ్రహ్మసాక్షాత్కారమును పొందిన సాధకుండు తద్బ్రహ్మానందమునందే తన మనస్సును నిలిపియుంచుకొన నభిలషించుట యస్వాభావికము గాదు కదా! ఝంఝానిలాదులతో నద్దమునై వలయాకారమున దిరుగుచు క్రమక్రమముగా లిద్దర్భముం జేరుచు పుంగ్రోలుచు నిశ్శబ్దమై యందే నిమగ్నమై యుండెడు సాధువువలె భక్తుండు బ్రహ్మస్వరూపచింతనక్రియాలోలుండై బాహ్యప్రపంచమును మఱచి తన్మయతను జెందియుండును. ఇదియే ధ్యానము.

ప్రార్థనము

సకలసద్గుణసంపన్నుం డగు పరమేశ్వరుని సాంగత్యసామీప్యము ననుభవించుచున్నపుడు సాధకుండు తన అయోగ్యతను అహంకారమును అపవిత్రతను గుర్తించును. కామక్రోధాదిశత్రుగణము తన హృదయదుర్గమును నాశము చేసికొన్న సంగతిని దెలిసికొనును. దుఃఖసంతాపతప్తమైన నా హృదయ మెన్నడు సచ్చింతాసంపూర్ణ మగునా యని యానేదనమును పొంద నారంభించును. వినయభావము హెచ్చును. దుఃఖాశ్రువులు కన్నులనుండి రాలంబోవుచుండును. పశ్చాత్తాపతప్తహృదయముతో దీనవదనముతో వినయవినమితశిరస్సుతో ముకుళితహస్తములతో నతండు ప్రయత్నముతోనే "అసతో మా సద్గమయ, తమసో మా జ్యోతిర్గమయ, మృత్యోర్మా౽మృతం గమయ, ఆవిరావీర్మ ఏధి రుద్ర యత్తే దక్షిణం ముఖం తేన మాం పాహి నిత్యమ్" అని ప్రార్థింప మొదలిడును.

'పరమేశ్వరా! అసద్వస్తువులనుండి నన్ను సద్వస్తువును పొందింపుము. అంధకారమునుండి నన్ను వెలుగును పొందింపుము. మృత్యావస్థనుండి నన్ను అమృతావస్థను పొందింపుము. ఓ స్వప్రకాశుండా! నీవు నా ముందర ప్రకాశింపుము. నీ ప్రసన్నముఖముచే నన్ను సర్వదా కాపాడుము."

ఆముష్మికచింతను వీడిచి ఐహికసుఖసాధనాపరాయణులమై యుండెడు మన కిట్టి పూర్ణాంగోపాసన యమోఘలాభప్రద

జేయఁగల దనుటకు లేశమైనను సంశయము లేదు. ఉద్బోధనముచే హృదయము బ్రహ్మోన్ముఖ మగును. ఆరాధనధ్యానములచే విశ్వాసము బలపడును. బ్రహ్మానురాగ మతిశయించును. ప్రార్థనముచే నహంభావ మడంగును. ఆత్మసమర్పణబుద్ధి యుదయించును. బ్రహ్మవిశ్వాసమును బడసి బ్రహ్మానురాగమును సంపాదించి బ్రహ్మసేవయందుఁ బ్రవేశింపఁ గల్గితిమేని, ఇఁక మనకు వాంఛనీయ మే ముండఁ గలదు? ఇంతే ధర్మజీవనముయొక్క సారసంపత్తియు ఘనీభవించి యున్న దని నుడువనగును.

ద్వివిధోపాసన

జన్మసాఫల్యహేతుభూతము లగు ఈశ్వరవిశ్వాసము ఈశ్వరభక్తి ఈశ్వరసేవాభిరతిని గలిగింపఁగల యీ యుపాసనను సకలజనులును ననుష్ఠింపవలయు నని వేఱుగఁ జెప్పనక్కఱలేదు. స్త్రీలును పురుషులును నీ యుపాసనాలాభమును బడయవలసి యున్నది. ప్రతి మనుష్యుఁడును దా నొంటరిగా బ్రహ్మము నుపాసించుటయే కాక యితరులతోఁ గూడఁ గలసి యుపాసింపవలసి యున్నది. అందుచే బ్రహ్మోపాసన ద్వివిధము 1. వ్యక్తిగతము 2. సామాజికము. వ్యక్తిగతోపాసనయొక్క ప్రయోజనమును వెల్లడించు మహాపురుషు లనేకుల మనము గాంచియున్నారము. అయినను నిట్టి యుపాసనయందు ప్రమాదములు లేకపోలేదు. ఈ లోపముల కెల్ల సామాజికోపాసన మహౌషధము. సామాజికోపాసనయందే కుటుంబోపాసన గూడ నిమిడి యున్నట్లు మనము తెలిసికొనవలయును. ఒంటిమై నుపాసించు నపుడు మనుష్యుఁడు సహజముగా తనకును నీశ్వరునికిని గల సంబంధమునే చూచుకొనును. అందుచే స్వార్థపరుఁడై యుండును. స్వకుటుంబమువారితో నేమి స్వసాంఘికులతో నేమి కలసి యుపాసించునపుడు పెద్ద కుటుంబములో పెద్ద సంఘములోఁ దా నొక వ్యక్తి నను సంగతిని స్పష్టముగా నతఁడు గ్రహించును. కుటుంబముయొక్క క్షేమముతోడను సంఘముయొక్క క్షేమముతోడను తన క్షేమము గూడ నవిచ్ఛేద్యసంబంధము గల దన్న యంశమును గుర్తించును. స్వార్థబుద్ధికి యుపాసనయందు నవకాశము లేదు. తనవలె పాపపంకిలమునఁ బడి కొట్టుకొనుచున్న వారి స్థితిగతులఁ గాంచుటచే నతఁడు నాశాపూరితహృదయుఁ డగును. సాధుపురుషుల సాంగత్యముచే ధర్మజీవనాభివృద్ధికి సాయపడు ననేకనూతనసాధనముల నెఱుంగుచుండును. సాధుసంగసంబుచే సకలార్థసాధనం బగుట పెద్దల ప్రోక్తి గదియు మహోపాయ మనుటకు సంశయ మేమి? ఉపాసనచే గృహము భూతలస్వర్గ మగును. సంసారము ప్రేమశాంత్యాదులకు నిలయమై రాజిల్లును.

ఉపసంహారము

బ్రహ్మోపాసన మనుష్యునికి స్వాభావికము. తనయునికి తల్లిపై ప్రేమ యెట్లు సహజమో, నదికి సముద్రగామి యగుట యెట్లు సహజమో, తీగకు తరువు నల్లుకొనుట యెట్లు సహజమో, ఆ చందముననే జీవాత్మకుఁ బరమాత్మునిఁ జేరుటయు సహజము. యుగయుగాంతరములనుండి యెన్నియో నాస్తికవాదములు ప్రపంచమున బయలువెడలెను. కాని, యవి మానవప్రకృతికి సహజమైన యీశ్వరవిశ్వాసవృత్తిని నశింపఁజేయఁజాల వయ్యెను. మానవుఁడు భగవంతుని విడిచి యుండఁజాలఁడు. లోకమున కష్టము లనేకములు. దుఃఖము లపరిమితములు. ప్రలోభనములు మెండు. ఆశాభంగము లనంతములు. రోగపరిగణములకు మితి లేదు. ఇట్టి నానావిధావస్థలకు నిలయమై యున్న ప్రపంచమున దయామయుఁ డగు పరమేశ్వరుని యాశ్రయము లేక సుఖముగా నెవ్వఁడు జీవింపఁగల్గును? ఉత్తుంగతరంగసంక్షోభితమైన మహాసముద్రమునందుఁ బ్రయాణము చేయు నావికులు ద్వీపమును జేరి నిర్భయులై శాంతచిత్తులై యుండు విధమున సంసారసాగరమున బహువిధదుఃఖములకు గురియై తల్లడిల్లెడు మనుష్యుఁ డీశ్వరపాదారవిందముల నాశ్రయించి స్వస్థచిత్తుఁడై సౌఖ్యానందముల ననుభవించుచున్నాఁడు. అత్యావశ్యకముచే నుపాసన మెల్లప్పుడు సకలమానవులకును నవశ్యకర్తవ్యము. ఉపాసనాప్రభావముచే మనుష్యుఁడు నిర్భయుఁ డగును; నిరుత్సాహి యుత్సాహపూరితుఁ డగును; దుఃఖాత్ముఁడు సంతుష్టస్వాంతుఁ డగును. ఉపాసనాబలముచే గృహజీవనము పవిత్ర మగును. ఆనందపూరిత మగును. ఇఁక మన జాతీయజీవనమునం దీ యాధ్యాత్మికోపాసన ప్రవేశించెనేని మన జాతియొక్క మహాభాగ్య మే మని వర్ణింపఁగలము? స్వర్గసుఖప్రదమైన యీ యుపాసనను వ్యక్తిగతజీవనమునందును కుటుంబజీవనమునందును జాతీయజీవనమునందును వ్యాపింపఁజేసి కొనుటయే బ్రహ్మసమాజముయొక్క పరమోద్దేశము.

ఎత్తిపోతల నీటిధారలు

విష్ణుభట్ల సూర్యనారాయణ గారు

ఈ ధారలు గుంటూరు జిల్లాలోని తుమ్మురుకోటకు పడమటిగా నున్నవి. నీటిధారల క్రింద నగు చిన్నివాగు అచటి జనులచేత చంద్రవంక యని పిలువబడుచున్నది. ఈ ధారలను మాత్ర మెత్తిపోతల ధారలని యందురు. దీనినే 1797-వ సం. న "యడ్లపా" డని పిలుచుచున్నట్లు డాక్టరు హైనను నొక యాంగ్లేయుడు వ్రాసియున్నాడు. ఏది యెట్లున్నను, ఎత్తిపోసినట్టుగా నీ ధారలు చూపరులకు కన్పట్టుటచేత దీనిని ఎత్తిపోతల ధారలని జనులు పిలుచుచున్నా రనుటయే సమంజసముగా నున్నది. వర్షాకాలమున నీ చుట్టుపట్టులకు, మిక్కిలి కష్టముగానుండి నప్పు డచ్చటికి పోవుటకు వీలు లే దని తెలియవచ్చును. ఆ కాలమునం దీ నాల్గు ధారలు నొకటిగా కలసి సుమారు రమారమి డెబ్బది యారు గజముల వెడల్పు గల్గియుండును. ఈ చిత్రపటములు మాత్రము జ్యేష్ఠమాసాంతమున తీయబడినవి. వర్షాకాలములో నీధారలవలనం గలిగెడి ధ్వని మిక్కిలి గొప్పదై సముద్రపు హోరుతో సమానముగా నుండి రెండు మైళ్లవఱకును వినంబడంగలదు. ఇచటి తుమ్మురుకోటనుండి పోయెడు త్రోవలో నెచటు చూచినను అగుపించు యీత చెట్లు మెండుగ దొరకును. సామాన్యముగా నిచటి జనులు యీతకెలను కలుముచ్చులుగా వాడుదురు. ఈ సెలయేటియొద్ద నెల్ల కాలములయందును తుమ్మెదలు ఝుంకారము చేయుచు, ఆ ధారయొద్దకు సామాన్యముగా జనులను రానియ్యవు. తుమ్మెదలచట మెండుగా నుండుటకు కారణముగా నొక చిన్న గాథ కలదు. త్రిమూర్తులలో నొకఁడైన విష్ణుమూర్తి యచటి చెంచుస్త్రీ నొకతెను మోహించి యామెతో నచట కొన్ని రాత్రులు గడపె ననియు, ఆ సంగతి లక్ష్మికి తెలియరాగా ఆమె కసూయ చెంగి తుమ్మెదల రూపమును ధరించి యచటి కెవరిని రానియ్యకుండె ననియు, అచటి జనులు వాడుకగా చెప్పుకొందురు.



1 ధారలు తెల్పెడి నాలుగు. ఇందులో చూర్పున నున్నది సుమారు ఎనుబదియడుగుల ఎత్తును పది గజముల వెడల్పును గలిగియున్నది


ఈ ధారలను చక్కఁగా వర్ణింప నా తరము కాదు. వీనినే 1797-వ సంవత్సరమున దర్శింపఁబోయిన డాక్టరు హైనను తన భాషలో బహుచక్కఁగా వర్ణించియున్నాఁడు. ఆ వర్ణననే నేను తెలిసినయినట్లు తెనుఁగున నిచ్చుచున్నాను:


"తుమ్మురుకోటకు రెండు మైళ్ల దూరమున, దక్షిణమునుండి యుత్తరముగా నున్న గుట్టలపైనుండి క్రిందికి పడెడు నీటిధార ప్రవాహము, ఈ గుంటూరు జిల్లాలోని ప్రశస్తమైన యంశములలో నొకటియై చూపరుల కెంతయు కాంతినొసంగునదై కన్నులకు విందుగా నున్నది. ఈ స్థలమునకు నేను పులుల భయమువలన వాగులయొక్కయు వృక్షములయొక్కయు సాహాయ్యముతో వెళ్లియుంటిని. కాని, వేసవిలో నచట పులుల జాడ లేవియు కనిపించి యుండలేదు...."

"ఇచటి మార్గము నున్నని బండలతో నిండియుండుట యిరుప్రక్కల ముళ్లకంపలు కలిగియుండుటవలన అచటికి వెళ్ల నిశ్చయించెడి వారలకు నిరుత్సాహమును కలిగింపఁజేయును. ఈ మార్గమున పోను పోను ఈ గుట్టయొక్క ముఖమున నొప్పుచు శిల్పులచే తీర్పఁబడినట్లు తోఁచెడి చిన్న వనమొకటి కనఁబడును. ఈ యెద్దున నున్న స్థలము చక్కఁగా నిర్మింపఁబడిన వానికంటెను చక్కఁగా నుండి దీని సహజసౌందర్యమును తెలుపుచున్నది."


"ఈ నదిని సెలయేటిని ఇచటివారలు 'యడ్లపా'డని పిలుతురు. ఈ నది దక్షిణమునుండి యుత్తరమునకు ప్రవహించుచున్నది. ఈ నదియొక్క రెండు ప్రక్కలనె యీ నది గుట్టయొక్క శిఖరమునుండి క్రిందికి ధారగా పడుచున్నది. అచటినుండి పడమరగా ప్రవహించి ఆఱు మైళ్ల దూరమున కృష్ణానదిలో పడుచున్నది.

"ఈ స్థలముయొక్క సహజసౌందర్యమును తగినట్లు నేను వర్ణింపలేనని నాకు భయము వేయుచున్నది. చక్కని పద్మ, సల్ల


ఐర్లండు
N. GOPAUL. 10


N.GOPAUL

యేటి కొక విధమైన కీని మున్నది. స్వచ్ఛమైన నురగుతో తెల్లనై ఇంద్రధనుస్సులచే చుట్టుకొనఁబడి అతి రమ్యమై గభీరమై చూపఱ మనమున కొక విధమైన భయము కల్గించు ధ్వని కల్గి నిర్మానుష్యమైన ప్రదేశమున అనేక వృక్షచ్ఛాయలక్రింద అనేక దేవాలయముల మధ్యమున కొండ శిఖరమున సహజముగా నిర్మింపఁబడిన చక్కని రాతిప్రదేశమునుండి క్రిందికి ధారగా పడుచు నిరాధారగా కన్పట్టెడి యా జలయోఘము మిక్కిలి విచిత్రముగా నుండక తప్పదు. ఇచటి శిఖరమునుండి సుమారు నూట యిరువది యడుగుల నిడుపు గల్గి డొన్నెవలె నున్న యొక కుండము లోనిక దాదాపు ఎనుబదియడుగుల



2 ధారలు పడెడి కుండము పైనుండి పడెడు [illegible] లోనికి [illegible]
ఈ కుండము సుమారు [illegible] అడుగుల లోతు గల్గి యున్నది.

యెత్తునుండి పడుచున్నది. [illegible] గల్గి నిన్న గోడలు నిలువుగా [illegible] చక్కఁగా గృహాని [illegible] చేయుట కవశ్యమైన వాస్తుశాస్త్ర [illegible] నిర్మింపఁబడినట్లు [illegible] అని [illegible] యముగా నున్నవి. [illegible] ధారలు పడెడి [illegible] నున్న గోడలు నిలువుగా నున్నవి. అందు పడుగు [illegible] నున్న కొన్ని [illegible] శిల్పి [illegible] గా [illegible] నిచ్చుచున్నవి. …… ఈ [illegible] మనసునకే యానందమై [illegible]

"నేను [illegible] వెళ్ళిన సమయమున నా [illegible] ప్రదేశమున [illegible] లేకయున్నవి గాని, [illegible] మిక్కుటముగా లేవు. నగిలో పూర్తిగా [illegible] లేదు. [illegible] దక్కిన మార్గ మిరుకు [illegible] గనుముల [illegible] నీ రున్నది. [illegible] నీరు లేదు. [illegible] దిగా నీ రుండకుటచేత నేను [illegible] కల్గినది. ఈ ప్రక్క కొన్ని హిందూ దేవాలయము లున్నవి. అందు [illegible] మాత్రము మిక్కిలి పుణ్యప్రద మైనది. …… ఇచట నున్న చక్కని దేవాలయములయందు కట్టడపు చక్కఁదన మెంత మాత్రమును లేదు."



3. కుండము నిండి తరువాత నది ప్రవహించెడి మార్గము.

జలాంతర్గాములు

తేకుమళ్ల వెంకోజీ గారు

ఈ నవీనయుగమందు ప్రకృతిశాస్త్రజ్ఞాన మత్యద్భుతముగా వికాసము చెందియున్నది. అత్యంతోపయోగకరము లగు నానావిధచిత్రవిచిత్రయంత్రశతంబులు నిర్మింపఁబడియున్నవి. దేశకాలముల ధిక్కరించు సుసాధనములు వేనవేలు నెలకొల్పఁబడినవి. మానవుఁడు తన యద్భుతమేధాశక్తిచే భూతముల నెల్ల జయించి నిరంకుశాధికారమును నెలకొల్పి వానిచే తన కిష్టమగు సేవను చేయించుకొనుచున్నాఁడు.

ప్రస్తుతము జరుగుచున్న ఘోరసంగ్రామమందు ఈ మేధాశక్తి ప్రస్ఫుటితమగుచున్నది. పూర్వకాలమున యుద్ధములు పగలు జరిగి రాత్రి యగుటతోడనే ఆపఁబడుచుండెను. ఈ సంగ్రామములో రాత్రి యుద్ధములు కూడ ప్రారంభింపఁబడెను.

పెక్కు యుద్ధనౌకలను నిర్మింప కోట్లకొలది ధనము కావలసియున్నది. అట్టి మహాబలవంతములగు యుద్ధనౌకలను ముంచుటకు శత్రువులు చాలక పెద్ద ప్రయత్నము చేయవలె నని యూహించి వీరికి కనఁబడకుండ నుపయోగింపఁబడు నట్లుండవలె నని పెద్ద యుద్ధనౌకలపై పోవుటకు సముద్రమునందు మునిగి ప్రయాణము చేయు నావలు కావలసివచ్చెను. ఇట్టి యాలోచన మమెరికాయందు జరిగిన యుద్ధము (Civil War of Independance) లో కలిగెను. అప్పుడు 1775-వ సం. న అమెరికాదేశపు ప్రకృతిశాస్త్రజ్ఞుఁ డగు బుష్నెల్ అనునాతఁ డిట్టి నావ కనిపెట్టెను. దీనిని జలాంతర్గామి యందురు. ప్రస్తుత ముపయోగములో నుండు వానికం టె అంత యంతగా నుపయోగకరముగా లేకపోయినను ఇవి మార్గదర్శకము లైన వని చెప్పవచ్చును.


దీనియందు సౌకర్యము లేమియు లేవు. ఒక్కఁడు మాత్ర మందుండి నడుపుటకు వీలు కలదు. వాఁడైనను, అరగంటకంటె నెక్కుడు కాల మందు జీవించియుండలేఁడు. ఆకారము తాఁబేటి చిప్పను బోలి యుండెను. కదుపుటకు మరలచే నమర్పఁబడిన తెడ్లు మాత్రము గలవు. ఇది యంతయు కఱ్ఱతో నిర్మింపఁబడెను. ఇంత కష్టపడి నిర్మించినను ఆ పరిశోధకుని దురదృష్టవశమున అది నిరుపయోగ మయ్యెను.

అయినను చిత్రమే కాని, ప్రకృతిశాస్త్రజ్ఞులు ప్రతిఫలమును గోరకయే పరిశోధనలయందు తమ యుత్సాహమును కనఁబఱచుచు, తమ జీవితములను ధారపోయుదురు. యూరోపున కంటకముగా జనించిన నెపోలియను ప్రోత్సాహమున 1801-వ సం.లో ఫౌల్టను అను పరాసుదేశపు శాస్త్రజ్ఞుఁడీ జలాంతర్గామియందు కొన్ని మార్పులు చేసి యింకొకదానిని నిర్మించెను.

మొదట నీటిలోపల దీనిని అంతగా భేదము గాన్పింపదు. అసలు నావను పేవలను వేయించెను. నీటిలోపల దీని నడకయు అంత వడిగా లేదు.

వీనిని చేతులతో నడుపుటను మాని యంత్రసాహాయ్యముచే మొట్టమొదట 1868-వ సం. న చార్లెస్సు బౌన్సు ఒక జలాంతర్గామిని నిర్మించి నడపించెను. పూర్వపువానికంటె నిది కొంచెము పొడుగుగను నడిమికొలతే యెక్కువగను నుండెను.

ఈ సమయముననే 'డేవిడ్' యను పేర చిన్న జలాంతర్గాములమెరికాయందు నిర్మింపఁబడి, రెండుమూడు పెద్ద యుద్ధనౌకలను ముంచుటయందు సహాయము గావించెను. కాలము గడచిన కొలఁది ఈ జలాంతర్గాములందు మార్పులు చేయఁబడెను. అమెరికావారి సంయుక్తరాష్ట్రములలో నొకటి సహాయము చేసినందువలన, హాలెండు దేశపు శాస్త్రజ్ఞుఁ డగు హాలండను మహాశయుఁడను నిను బుద్ధికౌశల్యమును బట్టి రెండు జలాంతర్గాములను నిర్మించెను. అందు హాలండు జలాంతర్గామియే మెప్పు వడసెను.



అ. ద్విముఖకటకము
ఆ. కాంతి దర్పణములు
ఇ. సూక్ష్మదర్శిని (గాజు) భూతద్దర్పణము

ఈ హాలండు పద్ధతికన్న నెక్కుడుగా మార్పులను చెంది చాల సౌకర్యములను కలిగిన జలాంతర్గాములిప్పు డుపయోగింపఁబడుచున్నవి. కాని, యుద్ధమందు వాని రహస్యములు విరోధులకు తెలియఁగూడదు. కావున, వారు యుద్ధములో నుపయోగించుచున్న జలాంతర్గాముల నిర్మాణము నెవరికిని తెలియఁజేయుటలేదు. కాని, యీ జలాంతర్గాములను గూర్చి వివరించి యున్న, హాలండు జలాంతర్గామిని పరిశీలించినచో మన కంతయు విశదమగును.

పైకి చూచుట కది యొక పెద్ద పలకల చుట్టవలె కాన్పించును. నడుమ పైభాగమున గోపురమువలె ఒక గొట్టముండును. జలాంతర్గామి నీటిలో మునిఁగియున్నప్పుడు ఈ గొట్టము మాత్రము మన కగపడును. నలు వైపులను ఏమేమి నావలు వచ్చుచున్నవో

లోన కూర్చున్నవానికి తెలుపు యంత్రము పెరిస్కోపునం దమర్పం బడినది. చుట్టు నున్న వస్తువులనుండి కిరణములు "అ" అను గ్వియుంభకటకముపై పడి దానిక వక్రీభవనము (Refraction) వలన సంగమ కిరణములుగా (Convergent Rays) మారి లోన సమాంతరముగా (Parallel) నమర్పంబడిన సమతలదర్పణములవలన (Plane Mirrors) పరావృత్తమై (Reflected) 'ఇ' అను సూక్ష్మ దర్శని (Microscope) యందు పెద్దవిగ కాన్పించును. ఇందుచే చుట్టు ప్రక్కలందలి యుద్ధనౌక లుండు స్థలముల నవలీలగ కనుంగొనవచ్చును.

ఈ జలాంతర్గామియం దున్న యంత్రబలముచే లోన నున్న టార్పెడోను కావలసిన వడితో వదలుదురు. యుద్ధనౌక యీ టార్పెడోచే బ్రద్దలుకొట్టంబడును. వైరుల యభీష్టము నెఱవేఱును.

జలాంతర్గామియొక్క లోపలి భాగములను పరిశీలింతము. ముందు భాగమున టార్పెడో యుంచు గొట్టమున్నది. ప్రథమమున ఒక టార్పెడో యుండినను ప్రస్తుతము 5, 6 టార్పెడోలను కూడ ఈ జలాంతర్గామిలో నాంచియుంచవచ్చును. చివరను దీని నడుపు యంత్రమును (Propeller) ప్రక్కను తెడ్లును కలవు.


Tanks) జలాంతర్గామి నీటిలో మునుగుటకును తేలుటకును నివి సహాయపడును.

మూడవది "సహాయభూరము లగు తేలిక తొట్టెలు" (Auxiliary Ballast Tanks) జలాంతర్గామిలో నుండవలసినదా రక్కగు నను బరువు కావలసినయెడల నివి సహాయపడును.

నాల్గవవి "గ్యాసు తొట్టెలు" (Gasoline Tanks) వీని యందు జలాంతర్గామిలోని యంత్రము పనిచేయుటకు వలయు పరికరము లుండును.

ఇంతకు మించిన యంత్రము లేవియు నిందు లేవు. ఈ తొట్టెలన్నియు జలాంతర్గామిలోపలి భాగమున పైనను ప్రక్కలయందును నమర్పంబడినవి.

అసలు పై భాగమున ఉక్కుకొట్టము కాక రెండు కన్నములు గలవు. వీని ద్వారమున వలయు సామానులను తెత్తురు. సాధారణముగా నివి మూయంబడియుండును. చుట్టును చాల చిల్లులు గలవు. అవి గట్టి యద్దములతో చిత్రముగాను అనపాయకరముగాను నమర్పంబడినవి. వీనిద్వారమున జనము సాధారణముగ చూడంగలరు.



1. గాలిమెప్పి 2 టార్పెడో 3 టార్పెడోలు కొట్టుగొట్టము 4 గ్యాసుతొట్టె 5 విద్యుత్ ఘంటమాల 6. ముఖ్యతేలిక ... 9 గ్యాసుయంత్రము 10 విద్యుత్ మోటారు 11. చొక్కాము 12 నావుచక్రము 13. సుక్కాని 14 ... 17 లోనుండి వెలుపలకు మనుష్యులు వచ్చుద్వారము 18 లోపల మనుష్యులుండు గది ... 21 ముందు ... పదార్థము లుంచుచోటు.

ఈ జలాంతర్గామి నడ్డముగా కోసిన ట్లున్నయెడల, ఈ ప్రక్క వివరింపంబడిన పటమువలె కాన్పించును.

లోపలి భాగ మంతయు గుండ్రముగా నుండును. చుట్టును వేయంబడిన రేకులు నడుమ $\frac{8}{20}$ అంగుళమును చివరలయందు $\frac{7}{20}$ అంగుళమును దళసరి కలిగియుండును. ఇది మొత్తమునకు 63 అడుగుల 4 అంగుళముల పొడవును, 11 అడుగుల 9 అంగుళముల నడిమి కొలతయు 122 టన్నుల బరువును కలిగియుండును. ఉదక వేగము (Water Pressure)చే ప్రక్కలు బ్రద్దలు కాకుండుటకు రేకులు 18 అంగుళముల దూరమున తాపడము చేయంబడినవి.

ఈ జలాంతర్గామియం దమర్పంబడిన తొట్టెలను నదిభాగములుగా విభజింపవచ్చును. మొదటివి "ముందువెనుకల తొట్టెలు" (Forward and After end Tanks) ఇట్టివి క్రమముగా నడుపుటకు వీనిని నింపవలెను.

రెండవవి "ముఖ్యమైన తేలిక తొట్టెలు" (Main Ballast

శివసముద్రము ఆనకట్టలు గట్టియా నీటిని ...గించుచున్నారు.

ఈ జల...ద్రము దగ్గఱ కావేరి రమారమి 400 మోటారు మెత్తునుండి ప్రవహించును. అంత యెత్తు వలన ప్రవహించెడి నదికి అమితమైన శక్తి యుండును. ఆ శక్తిని ఉపయోగించి యేపని నైనను చేయవచ్చును. అంత యెత్తునుండి పడెడి నీటి క్రింద రాళ్లు బ్రద్దలగును; చెట్లు విఱిగి పడును. తెలివితేటలతో నుపయోగించిన యెడల ప్రజల కుపయోగకరము లగు పనులను చేయవచ్చును. ఇప్పుడు ప్రతివస్తువు యంత్రసహాయమువలన తయారగుచున్నది. బియ్యము బట్టలు నూనె పప్పు పిండి మున్నగునవి యన్నియు మరలలో తయారగుట మన కనుభవమే. ఈ మరల లనేకవిధములుగ పనిచేయుచున్నవి. కొన్ని చేతిమరలు అనగా చేతులతో త్రిప్పి

ఱు) కాలసి యున్నది. ఇంకను ననేకోపయోగములకు గలయము వాయువుగు పెడసముగలను లోన గాచియుంచబడును. లోన నివసించువారి కే మాత్రమును కష్టము లేకుండునట్లు విద్యుచ్ఛక్తి విసనకఱ్ఱలును దీపములును లోనం గలవు. దుర్వాయువు పోగ నెంగిలగు నెట్టి పదార్థము లన్నియు జలాంతర్గామి యడుగు భాగమునకు గొట్టము గ్వారా తీసికొనిపోబడి అచ్చట సముద్రములో విడిచిపెట్టం బడును.

ఈ జలాంతర్గాములయొక్క నడక (Speed) తేలికశక్తి (Buoyancy) మున్నగువానిని తెలుపు యంత్రము లిందు కలవు. వీ రచ్చట నుండినను స్థలమును నిశ్చయించు యంత్రములును నావికుల దిక్సూచికలును (Mariner's Compasses) ఇందుం గలవు. లోన నుండువారల కోడ సంభాషణము టెలిఫోను ద్వారా జరుగును. నడుచున ఈ జలాంతర్గాములు గంటకు 22, 23 మైళ్ల చొప్పున నీటిలో పోవును.

ప్రకృతిశాస్త్రము దినదినమును నభివృద్ధి పొందును. ఈ జలాంతర్గాములకు గూండు మైక్రొఫోను అను యంత్రము తగుల్పం బడును. ఇది చుట్టుప్రక్కల నగు ధ్వని నంతటిని లోనికి వినబడునట్లు చేయును.

నూతనముగ జలాంతర్గాములు కట్టు పద్ధతిని వాని వర్ణనను తెలిసికొంటిమి. కాని నవేసముల వారిచు ఎట్లు దినదినం దభివృద్ధి బొందినదో యొకసారి పరికింపవలెను.

దేశముపేరు	సంవత్సరము	బరువు టన్నులు	నడక మైళ్లు (గంటకు)	గొట్టములు
బ్రిటను	1902 (నెం 3 ను)	122	25 మొ 28 వరకు	1
	1909 (D 1)	604	50–54	3
ఫ్రాన్సు	1901 (ఫ్రాన్సిస్కు)	139	36	3
	1910 (Q 74)	810	45 -50	
రష్యా	1904 (డెల్ఫిన్)	200	25 28	4
	1909 (క్రైమను)	500	45	4
అమెరికా	1898 (హాలండు)	74	25	1
	1910 (సీలు)	425	45–50	6
ఇటలీ	1894 (డెల్ఫిన్)	107	28	1
	1908 (ఫోకా)	230	50	2

ఈ ప్రకారం మాయా సంవత్సరములలో నానా దేశము లీ విషయములం దభివృద్ధి పొందినవి. ఈ యుద్ధసమయములో నభివృద్ధి యపారముగ జరిగినది. జర్మను రాజులు 1909-వ సం. న 604 టన్నుల బరువు గల జలాంతర్గామిని నిర్మించిరి. ప్రస్తుతి మందులను 2,000 టన్నుల జలాంతర్గాములను నిర్మించుచున్నారు.

ప్రకృతిశాస్త్రము నందు నేర్పరులు డా లు సీ జర్మనీవారు 5,000 టన్నుల బరువు గల జలాంతర్గామిని గూడ నిర్మింపం గలిగిరట.

ఎన్నండీ యుద్ధము ముగిసి, మన యాంగ్లేయ సామ్రాజ్య మభివృద్ధినొందిన లిని చెంది ప్రపంచమం దెల్లెడలను శాంతిని ప్రజ్వరిల్లఁజేయునో కదా!

నీతివిధులు

బొండాడ సూర్యనారాయణ గారు

1775-వ సంవత్సరమున బుష్నెల్లను వా డొకటి, ఫుల్టను వా బుద్ధి పుట్టించి కట్టి దీనిని జలాంతర్గాములుగ నిర్మించవలయునని యెంచెను. ప్రస్తుతము మన యుపయోగములకు వచ్చుట కగు, యుండదు గాను అంతే యుపయోగకరముగా మార్గదర్శకము లైన వని చెప్పవచ్చును.

దీనియందు సౌకర్యము లేమియుం గనరావు. ఖ్యానికండై నెక్కువయుండి లోని కిటికీలకు వీలు లేదు. వానిని, అంతకంటె నెక్కువ కాల మందు జీవించియుండలేం. ఆకారము తాబేటి చిప్పవలె యుండెను. నడపుటకు మనిషిచే నమర్పఁబడిన తెడ్లు మాత్రము గలవు. ఇది యంతయు కఱ్ఱతో నిర్మింపం బడెను. ఇంత కష్టపడి నిర్మించిన ఆ పరిశోధకుని దురదృష్టవశమున అది నిరుపయోగ మయ్యెను.

అయినను చిత్రమా కాని, ప్రకృతిశాస్త్రజ్ఞులు ప్రతిఫలము గోరకయే పరిశోధనలయందు తమ యుత్సాహమును కనఁబఱచుచు, తమ జీవితములను ధారపోయుదురు. యూరోపున కంతటికిని గాఢముగను నెపోలియను ప్రోత్సాహమున 1801-వ సం. లో ఫుల్టను నను అమెరికాదేశపు శాస్త్రజ్ఞుం డీ జలాంతర్గామియందు కొన్ని మార్పులు చేసి యింకొక దానిని నిర్మించెను.

సాంకం గల శక్తి లేకయున్న,
ధనమును మించిన వ్యయము నొనర్పకుము,
వార్ధకమున నీదు వ్యయములకొఱకు
కరుణవయున్న ధనమును గడియించి
నిలువ చేయక కొంత నిలుపుకొనుము;
అప్పు తీర్పంగ జెల్లింపఁగల శక్తి లేని ఋ
ణంబులు చేయం గష్టంబు లగును,
పాపనాశములోనం బడి చిక్కు లొందక,
ధైర్యవంతుండ వయి దాని గెలువు,
సన్మార్గసిద్ధికి సజ్జనసహవాస
భాషణంబులు ప్రాపు వాస్తవముగ;
సన్మార్గవర్తికి స్వల్పలాభంబుతోం
దనయందలి లభియించు ధనముకలిమి
తృప్తి గలుగును జగమంగు నీ దగు
నడవడికం గీడు జనంబువలనం
బుద్ధిమతు సుగుణ, తలపోసి చూడంగ
సత్య నీకతంబునం గల్గు నిశ్చయముగ,
యీ కలిగి మహిలోన మెలంగుచో
నింద లేమి చేయు!
జలాంతర్గామిని ప్రతిదినచర్యల
మన కగపడును; దేవు నెన్నకొనుము.

కావేరి దాఁటు – నీటి ద్వారా మెఱుపు

వేమూరి విశ్వనాథశర్మ గారు, ఎమ్. ఏ.

వాస్తుశాస్త్రము భౌతికశాస్త్రములలో నొకటి. వాస్తు శాస్త్రజ్ఞులను ఇంగ్లీషు భాషలో "ఇంజనీరు" లందురు. వీరి కృత్యములు కొన్ని అత్యద్భుతములు. నిశ్చయముగా సముద్రమునకు చెలియలికట్ట వేయఁదగిన వారు వీరే. నేల మట్టమున పారెడి కృష్ణా గోదావరుల నీరు వ్యర్థము గాకుండ ఆనకట్టలు గట్టి డెల్టా భూములను అమరకము చేయుటకు సాధ్యము చేసిరి. కాని, యన్ని నదులును నేలపారున ప్రవహింపవు. కొన్ని నదులు ప్రవాహమధ్యమున ఎత్తయిన కొండల మీఁదనుండి దుముకును. ఇట్టి నదులకు ఆనకట్టలు గట్టుట సులభము గాదు. రాతిభూముల గుండ ప్రవహించుటవలన పడవ లాడుటకును లాయకుగావు. ఇట్టి నదులయొక్క నీరు వ్యర్థముగ సముద్రమును చేరవలసినదేనా? మైసూరు చెన్నరాష్ట్రముల గుండ ప్రవహించెడి కావేరీనది మొట్టమొదట కొండలమీఁదుగ నుఱికి మన రాజధానిలో నేలపారుగ ప్రవహించుచున్నది. నేలమట్టమున ప్రవహించుటచేతనే మన రాజధానిలో కావేరికి ఆనకట్టలు గట్టి తంజావూరు తిరుచినాపల్లి డెల్టా భూములు ఫలవంతములు చేయఁబడినవి. అయితే మైసూరు రాష్ట్రపు ప్రజలు కావేరీఫలితము నెట్లు పొందుచున్నారని యడుగవచ్చును. మైసూరు సంస్థానమునకు కావేరి యెట్లుపయోగించునదియు ఇంచుక వ్రాసెదను. ఎత్తయిన కొండలనుండి నిరంతరము ఏనుఁగుతొండముల వలె ప్రవహించు నదులయొక్క వైభవము వర్ణనీయము. సృష్టియందిట్టి ప్రకృతిసౌందర్యముఁ జూచి యానందించుటకే లక్షలకొలఁది జను లచ్చటికి యాత్రలు సలుపుచుందురు. అమెరికాదేశములో "నయాగ్రా" యను నదియొక టిట్టిది గలదు. ఇది 1400 అడుగుల వెడల్పున 162 అడుగుల యెత్తుననుండి ప్రవహించును. ఇట్టివి రెండు పాయలు గలవు. వీని సౌందర్యమును జూచుటకై సాలునకు 12 లక్షలమంది యాత్రికు లచ్చటికి వెళ్లుచుందురఁట!

కాని, మైసూరు దర్బారువారు యాత్రికుల సందర్శనముతో తృప్తిఁ జెందక ఏయే ప్రదేశముల నెట్టులా నీటి నుపయోగింపవలెనో తగిన యుపపత్తులను కల్పించిరి. కావేరీనది కూర్గు రాష్ట్రములోని పడమటి కనుమలలోఁ బుట్టి మైసూరు రాజ్యములోనికిఁ జొచ్చి 170 మైళ్లు ప్రవహించిన తరువాత రెండు పాయలుగా చీలుటవలన శివసముద్ర మను నొక చిన్న లంక యేర్పడినది. ఈ లంక దగ్గఱనే నది రెండు చోట్ల నెత్తయిన ప్రదేశములనుండి ప్రవహించుచున్నది. శివసముద్రము దాఁటిన తరువాత రెండు పాయలు తిరిగి యేకమై కనుమల మధ్యము గుండ సేలము జిల్లాలోనికి వచ్చి పడును. ఈ కనుమల మధ్యమున నదియొక్క వెడల్పు కొన్ని యడుగులు మాత్ర ముండును. అందుచేత నీ ప్రదేశమునకు "మేకదాఁటు" అను పేరు వచ్చినది. శివసముద్రమునకు పైభాగమున నదికి 12 ఆనకట్టలు గట్టి యా నీటిని అమరకమున కుపయోగించుచున్నారు.

శివసముద్రము దగ్గఱ కావేరి రమారమి 400 అడుగుల యెత్తునుండి ప్రవహించును. అంత యెత్తునుండి ప్రవహించెడి నదికి అమితమైన శక్తి యుండును. ఈ శక్తిని ఉపయోగించి యేపని నైనను చేయవచ్చును. అంత యెత్తునుండి పడెడి నీటి క్రింద రాళ్లు బ్రద్ద లగును; చెట్లు విఱిగి పడును. తెలివి తేటలతో నుపయోగించిన యెడల ప్రజల కుపయోగకరము లగు పనులను చేయవచ్చును. ఇప్పుడు ప్రతివస్తువు యంత్రసహాయమువలన తయా రగుచున్నది. బియ్యము బట్టలు నూనె పప్పు పిండి మున్నగునవి యన్నియు మరలలో తయా రగుట మన కనుభవమే. ఈ మరల లనేకవిధములుగ పనిచేయుచున్నవి. కొన్ని చేతిమరలు అనఁగా చేతులతో త్రిప్పి

నడుపునవి. ఆవిరివలన నడపఁబడునవి కొన్ని. కిరసనాయిలు మఱలు మరికొన్ని. విద్యుచ్ఛక్తి నుపయోగించి నడుపునవి కొన్ని. ఈ మఱ లన్నియు నడుచుటకు ముఖ్యాధారము పనిచేయఁగల శక్తి యని తేటపడును.

ఇంజనులు బయలుదేఱక పూర్వము పాశ్చాత్యులు కష్టమయిన కార్యము లన్నియు గుఱ్ఱములచే చేయించెడివారు. అందుచేత నే పని నైనను చేయుటకుఁ గావలసిన దార్ఢ్యమును గుఱ్ఱముయొక్క సామర్థ్యముతోఁ బోల్చెడివారు. ఒక్క నిమిషము కాలములో 33,000 పౌనుల బరువును అడుగెత్తు లేపుటకుఁ గావలసిన బలమునకు "అశ్వశక్తి" (Horse-power) యని పేరు. ఇప్పుడు ఇంజనుల సత్తువ కొలుచుటకుఁ గూడ అశ్వశక్తియే వాడఁబడుచున్నది. ఐదు అశ్వశక్తుల యింజను అనఁగా నొక నిముసములో 5 గుఱ్ఱములు చేయఁగల పనిని ఈ యింజను ఒక్కటియు నదేకాలములో చేయఁగల దని యర్థము. ఇట్లు వేలకొలఁది యశ్వశక్తులు గల యింజనులు కూడఁ గలవు.

కావేరినుండి దుమికెడి నీటిని మైసూరు దర్బారువారు "విద్యుచ్ఛక్తిని" ఉత్పత్తి చేయుటకై యుపయోగించుచున్నారు. విద్యుత్తును బుట్టించుటకు కొన్ని యింజనులు పనిచేయవలెను. ఎత్తయిన ప్రదేశమునుండి ప్రవహించెడి కావేరి నీరు పడుటవలన ఈ యింజనులు తిరుగును. ఇవి తిరిగిన కొలఁది విద్యుత్తు ఉత్పన్నమగును. ఇంజనులను త్రిప్పుటకు నదియొక్క నీటి నంతటి నుపయోగించుట యసంభవము, అసాధ్యము. అందుచేత నదికి ఎగుదల నొక యానకట్ట వేసి చిన్న చిన్న కాలువలు తీసి వానిలోనుండి వచ్చెడి నీటిని పెద్ద గొట్టముల గుండ ప్రవహింపఁజేయుదురు. ఈ నీరు ఇంజనులమీఁద పడి వానిని త్రిప్పుచుండును. ఇవి తిరుగుటవలన విద్యుత్తు ఉత్పన్నమగును. ఇచ్చట నుత్పన్నమయిన విద్యుచ్ఛక్తిని తంతువుల ద్వారా కావలసిన చోట్లకుఁ దీసికొనిపోయి యుపయోగపఱచెదరు.

1894, 1898 సంవత్సరములలో మైసూరు దర్బారువారు విద్యుత్తును తయారు చేయవలె ననెడి యుద్దేశముతో ఇంజనీర్లను రావించి సంప్రతించిరి. కాని, యప్పట్లో వారి యుద్యమము సఫలము కాలేదు. అప్పుడు మైసూరు రాష్ట్రములోని పరిశ్రమ లన్నియు కోలారులోని బంగారు గనులును ఆవిరియంత్రములనే యాధారము చేసికొని నెఱవేర్పఁబడుచుండెను. ఇప్పటికిని మన రాజ్యములో మిల్లు లన్నియు రైళ్లవలె ఆవిరితోనే నడపఁబడుచున్నవి.

1899-వ సంవత్సరములో మైసూరు దివానుగానున్న శేషాద్రి అయ్యరు గారు పట్టుపట్టి "కాంబెల్" "ఫోర్బ్స" మొదలగు ఇంజనీర్లతో సంప్రతించి విద్యుత్తును తయారు చేయుటకు గట్టి ప్రయత్నము చేసిరి. కోలారులోని బంగారు గనులను కొలుసకు తీసికొన్న మైలరు కంపెనివారును మైసూరు రాష్ట్రమునం దితర పరిశ్రమలలో పనిచేయుచున్న యంత్రశాలాధికారులును ఆవిరి మానివేసి విద్యుత్తుతోనే తమ యింజనులను నడపెద మని వాగ్దానము చేసి శేషాద్రి అయ్యరు గారిని ప్రోత్సాహపఱచిరి. నదియొక్క ప్రవాహమును బట్టి 90,000 అశ్వశక్తులు గల విద్యుత్తు ఉత్పన్నమగునని ఇంజనీర్లు రిపోర్టు చేయఁగా, 5,000 అశ్వశక్తులు మాత్రమే తయారుచేయుటకు శేషాద్రి అయ్యరు గారు ప్లాను వేసికొని యా పని నెఱవేర్చుటకు 43 లక్షల రూపాయలను విదేశ కంపెనీలకు కంట్రాక్టుగా నిచ్చెను. కాని తయారగునప్పటికి నికరముగ 4,000 అశ్వముల శక్తి మాత్రమే నిలిచెను.

క్రమముగా నెక్కువ యింజనులను పెట్టి యెక్కువ శక్తిని తయారు చేయుట కారంభించిరి. మొదట ననుకొనినంతకంటె సర్కారునకు ఎక్కువ లాభము రా నారంభించెను. యంత్రశాలాధికారులు తమ యొడంబడిక ప్రకారము కావలసినంత విద్యుత్తు నియ్యవలసిన దని దర్బారువారి నొత్తిడిచేయసాగిరి. వారికి కావలసినంత శక్తి నియ్యఁజాలకపోవుటచేత దర్బారునకు వరుంబడి తగ్గసాగెను. వేసవిలో నీరు తగ్గుటవలన కావలసినంత విద్యుత్తును తయారు చేయుటకు వీలు లేకుండెను. అందుచేత విశ్వేశ్వరయ్య గారి హయాంమున కన్నంబాడి

యను ప్రదేశములో నొక పెద్ద యానకట్ట వేసి నీటి నాపి మరి రెండు ఇంజనులు తగిలించి యెక్కువ విద్యుత్తును తయారు చేయుచున్నారు.

ఈ క్రొత్త యానకట్టయొక్క యెత్తు పదిగర్భము 60 అడుగులును, ఇరుప్రక్కలను 25 అడుగులును ప్రస్తుతము గలదు. ప్రస్తుతము నాలుగు ప్రదేశములలో విద్యుచ్ఛక్తి యుత్పన్న మగుచున్నది. మొదటి మూడింజనుల క్రింద 9,321 అశ్వశక్తులును నాల్గవదాని క్రింద 5,000 అశ్వశక్తులును తయా రగుచున్నవి. ఇవి గాక మరియొక ప్రతిష్ఠాపన సిద్ధ మగుచున్నది. దీని మీఁద నిదివఱకే 48,902 రూపాయలు వ్యయ మైనవి.

ఎత్తయిన ప్రదేశములనుండి ప్రవహించెడి నీటి నుపయోగించి మెఱుపును సృష్టించి వ్యాపారసౌకర్యములకు ఉపపత్తి కలుగఁజేయుటకు మన దేశములో నిదియే ప్రథమప్రతిష్ఠాపనము. దీనిని జూచి యిటీవల బొంబై సిమ్లా మొదలగు రెండు మూఁడు నగరములలో నిట్టి ప్రతిష్ఠాపనలను స్థాపించిరి. కాని, యగ్రస్థానము మైసూరు దర్బారువారికే చెందును.

శివసముద్రము దగ్గఱ తయారైన విద్యుచ్ఛక్తి 90 మైళ్లి దూరములో నున్న కోలారు బంగారు గనులయందును బెంగుళూరు మైసూరు నగరముల యందును అనేకవిధముల నుపయోగింపఁబడుచున్నది. మైసూరు బెంగుళూరు పట్టణములలో దూదిమఱలు నేతయంత్రములు నూనెమఱలు వడ్లమఱలు అవి యివి యను నేల యంత్రసహాయమున తయారు చేయఁబడు సరకు లన్నియు విద్యుచ్ఛక్తి మూలముననే చేయఁబడుచున్నవి. అచ్చట ఆవిరితో నడచెడి యంత్రములు లేవు. ఇది గాక, మైసూరు బెంగుళూరుల వీథులలో కూడ మెఱుపు దీపములే కాని నూనె దీపములు గాని గ్యాసు లైట్లు గాని లేవు. ఇంకమీఁద బెంగుళూరులో ట్రాంబండ్లు కూడ నీ శక్తిచేతనే నడపఁబడును.

ఈ యుద్యమమువలన మైసూరు దర్బారువారికి ఏ విధమయిన నష్టమును కలుగక పోవుటయే కాక స్వల్పకాలములోనే పెట్టుబడి యంతయు వచ్చి ప్రతిసంవత్సరము లక్షలకొలఁది సొమ్ము నికరాదాయముగ వచ్చుచున్న దని యీక్రింది తఖ్తీలవలన తెలియఁగలదు:

1916-వ సంవత్సరము జూను నెల ఆఖరుకు ఈ యుద్యమము మొదలుపెట్టి 14 సంవత్సరము లైనవి. మొట్టమొదటినుండి, యీ 14

సంవత్సరములలో పెట్టిన పెట్టుబడి రూపాయలు	1,07,46,390
ఈ 14 సం. లలో కర్చులతో కూడిన ఆదాయము	2,35,78,311
పెట్టుబడి తాలూకు వడ్డీ యంత్రముల యఱుగుదల జీతములు కూలీ మొదలగు కర్చులు	1,17,85,716
నికరాదాయము	1,17,92,595

అనఁగా ఈ యుద్యమమువలన మైసూరు రాష్ట్రజులకు అనేకసౌకర్యములును పరిశ్రమాభివృద్ధియు కలుగుటయే కాక సర్కారువారికి సాలుసరు రమారమి యెనిమిదిన్నఱ లక్షల రూపాయము వచ్చుచున్నది.

పుష్పాంజలి

బహుళప్రబంధవనముల - విహరింపఁగఁ గాంచినాఁడ విస్మృతసుకవి
స్పృహణీయచరిత సౌరభ - మహిఁ బుష్పాంజలి గ్రహింప రండిటు సుముఖుల్.

చిరకాలముగ రాజసభలలో వెలుఁగుచుచు మహా భట్టారకకంఠ పరిష్కృతములై యుండిన కావ్య భూషణములు కాలవిపర్యయముచేఁ జెదరి రత్నములు లేచిపోఁగా లక్కయు మెఱుఁగారిన సీమతళుకు రేకులును మాత్రమే యప్పుడప్పుడు గోచరించుచున్నవి. భూమిఁ ద్రవ్వఁగా నెప్పుడో నశించి పూఁడిన దేవాలయపు ఘంటయో దీపికయో లభించునప్పుడువోలె నీ క్రింది యంశము లించుక మాత్ర నద్భుతశోకక్రోధాది భావములు పుట్టింపఁగల వనియుఁ దెగిపోయిన లూతాతంతువులతోఁ బట మల్లనేర్చు చరిత్రకారులకుఁ జిత్రవర్ణముల ఘటింపఁ జాలు ననియుఁ గాలవైచిత్రిచే విస్మృతిసాగరమగ్నము లయ్యుఁ దేలిన భగ్నవాగ్రత్నశకలముల నిందుఁ బ్రచురింప సాహసించితిమి. పూర్వాపరవిభాగమున కనుకూలింపమియు వస్తులాఘవమును నెలంచి వీని నీ యాంధ్రపత్రిక సంవత్సరాది సంచికలో వెల్లడింపఁ గోడంగితిమి. విరుద్ధాభిప్రాయములును బ్రమాదములును జూపఁదలఁచువారీ పత్రికకే వ్రాయుదురని వారిఁ బ్రార్థించెదము. చరిత్రకారులకనుకూలముగా నిశ్చయార్థ సందేహార్థములను విస్పష్టముగా సూచించుచు సమసంక్షిప్తవిస్తృతముగా నాంధ్రగీర్వాణకర్ణాటద్రవిడవాఙ్మయ సంబంధి విషయములును దేశచరిత్రవస్తుకాంశములును గ్రింద విస్తరింపఁబూనెదము.

పుష్పిక 1.—— శ్యామలాదండకము

సర్వమంగళావతారప్రశంసగా శ్యామలాదండకమును గ్రహింతము. అది యాబాలగోపాలము చదివి పఠించి తత్కర్త యని ప్రసిద్ధివడసిన కాళిదాసుని మఱి కొంత కొనియాడుచున్నారము గదా! ఒకానొక ప్రాంతప్రతి కొట్టకొనలో

"ధరాధీశో ధరాధీశో ధారాయాం ధనదోపమః
బభార రాజ్యం భోజాఖ్యో దానమానైశ్చ పండితాన్
మ్లేచ్ఛాన్ నష్టోదయ ద్వీరో ద్వారకాయాం విరాజితం
శంకరాచార్యగురూణాం స్వం మోషిత్వా పరిదూషిణః
లోకాష్టిరససంఖ్యాక (923) శకాబ్దే పూర్ణిమాతిథౌ
శ్రావణే మాసి విప్రేభ్యః కవిభ్యో వ్యతరన్ ముదా
గ్రామాన్ సోమోద్భవాతీరే శతం, సో గిరశ్రియః
సరస్వతీకంఠభూషాం సరసాలంకృతిం కృతిం
ప్రాణైష్ట కీర్తికాయస్య ప్రాయశ్చిత్తస్య నిర్మితాం
జయతాం అద్యశో నిత్య మాచంద్రార్కం ద్యభూషణః
మహాదేవద్విజ శ్రేష్ఠో మహాకాలస్య పూజకః
పురాంతక స్తస్య పుత్రః పురారేః కృపయాఽభవత్
శ్యామలాయాః ప్రసాదాచ్చ శ్యామలాదండకం వ్యధాత్
వాగ్దేవీ యస్య వశ్యాఽభూ ద్వ్యాచో వాచస్పతే రివ
తస్మై గ్రామాన్ శతం మహా చ్ఛ్రీప్రాకారసవేదినః."

అని యున్నది. ధారాధీశుఁడగు భోజుఁడు ద్వారకాపురమున దూఱ శంకరాచార్యుల పరిద్రవ్యమును హరించిన మ్లేచ్ఛులఁ గొట్టెదోలి క్రీ. శ. 1001 లో సోమోద్భవా (నర్మదా) తీరమున నగ్రహారశతమును దానము చేసి సరస్వతీకంఠాభరణ మను నలంకారశాస్త్రగ్రంథమును రచించెను. అప్పుడు మహాకాలదేవాలయపూజకబ్రాహ్మణుఁడగు మహాదేవుని పుత్త్రుఁడు పురాంతకుఁ డను కవి శ్యామలాదండకమును రచింప భోజుఁ డతని కగ్రహారశతమును శిప్రా (నర్మదా) తీరముననే యొసఁగినట్లు తెలియుచున్నది. ఈ యంశము తంజాపురినివాసులును గీర్వాణభాషాపండితులు నగు టి. ఎస్. కుప్పుస్వామిశాస్త్రులవారు "ఆర్యధర్మ" మను ద్రావిడపత్రికలోఁ బ్రచురింపఁగా దానిలోనుండి యుద్ధరించితిమి.

పుష్పిక 2.—— కవిభల్లటుఁడు

ఆంధ్రశబ్దచింతామణిలోఁ దద్గ్రంథకర్త కవిభల్లటునిఁ జేర్కొనియున్నాఁడు. కవిభల్లటుఁడు సంస్కృత భాషలోఁ బదమంజరియు గణమంజరియు నను నిఘంటు

WILLIAM CAVENDISH Governor General of Canada



విలియము కావిన్డిషు ప్రభువు కనడా దేశపు గవర్నరు జనరలు

GENERAL SIR MACKINSON WOOD
(Director General of Recruiting)



జనరలు సర్ మాకిన్సను వుడ్డు. సైన్యనిర్మాణకుడు

MR HUGES MINISTER OF AUSTRALIA



హ్యూజెసు, (ఆస్ట్రేలియామంత్రి)

LORD ROBERT CECIL
Under Secretary for Foreign affairs



రాబర్టు సిసిల్ ప్రభువు (విదేశాంగమంత్రి)

GENERAL POLIVANOFF
Russian New Minister of war



జనరలు పలివనాఫ్ క్రొత్తరష్యాను యుద్ధాంగ మంత్రి

PRESIDENT RUSSIAN DUMA



ప్రెసిడెంటు రష్యాని డ్యూమా

ESSAD PASHA



ఇస్సదు పాషా

HUSSAIN THE 1st MECCA SULTAN



మొదటి హుస్సేను (మక్కా-సుల్తాను)

వులు రచించి వాని మొదలను గడపటను క్రింది శ్లోకములు గూర్చియున్నాఁడు.

"లక్ష్మీ ర్బుద్ధనృపాలేన యం ప్రాప్తా కవిభల్లటం
తేన కావ్యదృశా ప్రోక్తా సప్రాసా పదపంక్తికి."

"ఇతి శ్రీమద్దాక్షారామ (భీమ) నాథ వరప్రసాదలబ్ధ సకల భాషాకవితానిర్వాహక కవిభల్లటవిరచితా గణమంజరీ సమాప్తా."

పై శ్లోకములోఁ బేర్కొనఁబడిన బుద్ధనృపాలుఁడు గోనబుద్ధనృపాలుఁ డగునేని దాక్షారామప్రాంతనివాసి యగు భల్లటుఁడు నన్నయభట్టునకుఁ దరువాతివాఁడు కావలసివచ్చును. ఆంధ్రశబ్దచింతామణి నన్నయభట్ట కృతము కాదను ననేక బాధకములు చూపిన పిదప దీనిని సహితము సూచింపఁదగును.

మఱియొక భల్లటకవి ప్రతాపరుద్రుని సభలో నుండినట్లు శృంగారశేఖరుఁ డను కవి యభియభూషణ మను గ్రంథమున నిట్లు చెప్పుచున్నాఁడు.

"ఇతీవ కథయామాస సిరిభల్లటదేంకః
ఆలోక్య శుక్రసంప్రోక్తసమ్మతిం గురుశేఖః
ప్రతాపరుద్రదేవస్య సన్నిధౌ సర్వశాస్త్రవిత్."

ఈ వీరభల్లటుఁడు నాట్యశాస్త్రమునఁ బేరుఁ బ్రసిద్ధుఁ డైనట్లు పై గ్రంథమునఁ జెప్పఁబడినది. చాళుక్య భల్లాళసేవణకాకతీయాదిరాజులు సంగీతనాట్యశాస్త్రములలోఁ బ్రామాణిక గ్రంథములు రచించియు రచింపఁ జేసియు నున్నారనుట మనకు హర్షశోకములఁ గలిగింపక తప్పదు. గణపతికి గజసేనాపతి యగు జాయ దండాధినాథుఁడు నృత్తరత్నావళి యతిమనోజ్ఞముగా రచించియున్నాఁడు. ఈ విషయము ముందుముందు గాను వచ్చును.

పుష్పిక 3.—వెల్లంకి తాతంభట్టు

ఇతఁడు శ్రీనాథునకుఁ దరువాతఁ బెద్దనామాత్యునకుఁ బూర్వ ముండినవాఁడు. ఇతఁడు ఛందోదర్పణము కావ్యచింతామణి మొదలగునవి రచించెను. ఇతని పాండిత్యాతిశయ మిట్టిదని యెఱుఁగఁగోరువారు ఛందోదర్పణము మొదట నుద్ధృత మగు క్రింది పద్యములను జూడుఁడు.

సీ. ఏ కవి నిర్మించె నీ శబ్దశాస్త్రప
ద్ధతియెల్లఁ గవుల చింతామణి గను?
నే కవి చెప్పె ననేకపురాణకల్ప
బంధురసంతేపభాగవతము?
నే కవి రచియించె నెల్లభాషలు నతి
ప్రకటనిర్భరమతిప్రౌఢి మెఱసి?
యే కవి చెప్పె సుహితశసంపదయుతమై
వాగనుశాసనాదిసుకస్తుతయము?
నతఁడు వెల్లంకి తాతంబుహోయశోగ్ర
గణ్యుఁ డౌ లక్షణకవిముఖ్యార్థనాథుఁ
డంబరాశాన కాళవిఖ్యాతచక్ర
వాళశైలాంతరావాప్తకీలనుఁడు.

సీ. కర్ణాటకటకభూకాంతసభాంతర
గల్పకవీశ్వరకవుల హాళి!
గరపతిసంసదఖర్వవిద్యాగర్వ
తార్కిక కులదనుభూపసాళి!
యుశ్వసాదమహేంద్రగాస్థానశాస్త్రీ
వర్యగామ్రుడుగుపదసం!
మూళి వేశ్వరసదోమధ్యమాస్థాయి కా
లంకారిక కుయూరలలిమేఘ!
మనుమ నిన్ను వనీపకు లహోరాహం
సరసగంభీరవాగ్వధి సన్నుతింతు
రబ్బధీమణిరామ! శిష్యసనిలము
తర్కగోగ్యి (?) వెల్లంకి తాతకవి!

పై పద్యములలోఁ దాతప్ప నరపతిగజపత్యశ్వపతిసంస్థానములనే కాక మూళివేశ్వరుని సభలోను బ్రఖ్యాతుఁడై కవిత్వన్యాయవ్యాకరణాలంకారశాస్త్రములలో నసమానుఁ డనియు సంక్షేపభాగవతకర్తయనియు సూచింపఁబడుచున్నది.

పుష్పిక 4.—సంస్కృతవసుచరిత్రము

"వసుచరిత్రాదికావ్యశ్రీశబనకాన్నృపప్రాపితానేకరత్నాక్షివృందః" అని రామరాజభూషణుఁడు గణనగాఁ గ్రహించుకొనిన వసుచరిత్ర సంస్కృతద్రవిడ కర్ణాట భాషలలో ననువదింపఁబడియె నన్న నాంధ్రులకు మేలిమి తెచ్చునుగదా! అరవమున నెన్నఁడో తిమ్మారెడ్డి ప్రేరింపఁగా నేదో విధముగా నిది యనువాదము గావింపఁబడియె. సంస్కృతమున నప్పయదీక్షితుల శిష్యుఁ డగు కాళహస్తికవి సాధ్యమైనంతఁ బ్రౌఢముగా రచించె.

ఈ కవి రామరాజభూషణుని పేరెత్తక తిరుమలరాయని సంశావళియు నాశ్వాసాద్యంతపద్యములను వదలినం గూర వరవేశ సాస్కృతము తెలుగునకు మూలగ్రంథ ముగా నేమో యని మనము గాని యాంధ్రికవిస్తోత్ర మును తెనుగు పద్యమునకు సరియగు శ్లోకమును గూడి యుండుట కాక కాళహస్తికవి యప్పయదీక్షితులవారి శిష్యుఁడగుటచే రామరాజభూషణునకుఁ దరువాతివాఁ డగుటయుఁ గారణంబులుగా నాంధ్రగ్రంథమే మూల మని కింతోక్తిగాఁ జెప్పవచ్చును. ఇయ్యది కాంచి పురీశ్వరి యగు కామాక్షీదేవి కంకిత మీయఁబడెను. కవి స్తోత్రపద్యములను "నానాసూన" "ప్రమోహంద దేశ" "ఆ... ల్లి" మొదలగు పద్యములకు గీర్వాణభాషాను వాదముకు నుదాహరించెదము.

1. ... కన్యాం కవితాం ... లౌక నయ... వాటితా నా ...
నూ వాహం ... ణాస్యరచయ ... ...
యాస్యానంద ... గుణా ...
తేం నా ... కాం పూరయ ద్విత్రుతాం॥

2. వాల్మీకి ... దాస
దండప్రహ్ల ... ఘా
పల్లన్మయూరం ... వింర
... ణా .

ఆంధ్రికవి ...

3. వాక్యా ... కుండ ... శ్రీ
నా ... లిసాల నేషు
... మాధ యది భాష ... నాన్ని ...
కావ్యప్రపంచ ... మాననీయః.

ఆంధ్రములో లేని పద్యము

4. శ్రీదక్షిణామూర్త్యపరావతారం
శ్రీకంఠభాష్యాంబుధిపూర్ణచంద్రం
అ... రా పప్పయాదీక్షితేంద్రం
విద్యాగురుం సంప్రణుతం భ...

5. సాంగ సకలప్రసూనకుసుమే సర్వాత్మనో పేతు తే
మా ... విచిం ... గంధఫలికా మాన్యాలిపస్ఫూర్తిభిః
నానా ... ము పేత్య సః ... సౌ ... యోగా ద్యశా
... ద్వి ... కిసటలీం సంప్రాప కం ... యోః.

6. ... ంతి సని ... లిసయో ... ం హిమాంభః కథం
... బుద్ధ ... క్రకుచరో ... లాంశు నామ్నా స్థలం
ఆ... ంతి చలాసుమా ... కిం ... ంతాని...
... స్యా ... ల్లక పటీ ... కిం తుకం.
... సముల్ల సే
ప ... యలా ... కం ... యం పటీ ... సనీ ... ం.

7. ... వద ... కాలా కానాధ ... ంతే
... ప్ర ... పగ ... దుగోప
... యమ ... త్రి ... కిహా ... నీ ...
... వను ... న ... ం.

ఆశ్వాసాద్యంత పద్యములు

శ్లో. కామా ... దేవి ... య ... కోటి
కాంచీపురేశ్వ ... నీ ... కా
కాం ... కచూ ... కలి ... భా నా
క ... తం ... కావ్య మిదం ... యం.

గ. ఇతి శ్రీకామాక్షి ... కాళహస్తి కవి ... చరిత్ర ... కావ్యే.

అత్యద్భుత మైన సినీమా నగరము

విస్సా అప్పారావు గారు ఎం. ఏ., ఎల్. టి.

ఉత్తర అమెరికా ఖండమందు యునైటెడ్ స్టేట్సు అను సంయుక్తపరగణాలు ఒక ప్రసిద్ధ మైన దేశము. ఈ దేశమునకు పశ్చిమమున కేలిఫోర్నియా అను ఒక పరగణా కలదు. ఇది పసిఫిక్ మహాసముద్ర తీరస్థము, జపానుదేశమునకు దగ్గఱ. మనము ఆ దేశమునకు పోవలెనన్న ఇండియను మహాసముద్రమునుండి పసిఫికు మహాసముద్రమునకు పోయి అది దాటి కేలిఫోర్నియాకు సులభముగా వెళ్లవచ్చును. అందు సేన్ ఫెర్నాండో అను లోయయొక్క మధ్యభాగమున ఒక యత్యద్భుత మైన పట్టణము గలదు. ఇందలి చిత్రములు ప్రపంచమునందు మఱెక్కడను చూడఁజాలము. దీని పేరు యూనివర్సల్ సిటీ. ఇది యొక మ్యునిసిపాలిటీ. వినోదార్థము మన మందఱము చూచి యానందించు సినిమటోగ్రాఫు బొమ్మలను (వీనినే బయోగ్రాఫు బయోస్కోపు సినీమా యని యందురు.) తయారు చేయుటయే ఇక్కడివా రందఱకు పని. ఈ పట్టణమునకు సామ్యము ఇదే కాని మఱియొకటి లేదు. దీనిని అమెరికావారు 1915-వ సం. మార్చి నెలలో స్థాపించినారు. ఈ పట్టణమును పోయి చూచువారికి తాము చూచునది యంతయు నిజమే యని తోఁచును గాని ఒక కథకు అనుగుణ మైన నాటకప్రదర్శన మని సందేహ మొంత మాత్రమును గలుగదు. గొప్ప విశాల మైన నాటకరంగము లగు వీథులయందలి చూపఱు మని తోఁపదు. ఇరువదియవ శతాబ్దమునందలి గొప్ప నాగరికత గల జగజ్జెట్టులు గూడ అక్కడికి పోయినప్పుడు నిజ మను భ్రాంతిచే దగాపడుచున్నారు. దీనిని మాయాకల్పిత నగరము లేదా నాటకనగరము అని పిలువవచ్చును.

ఈ పట్టణపు వీథులయందు పోవునపుడు అద్భుత కల్పనాకథలయందు చెప్పఁబడిన పట్టణమా అని తోఁచును గాని సాధారణ మని తోఁపదు. నేఁడు చూచిన వీథి మఱునాటికి ఉండదు. ఇప్పుడు చూచిన యిల్లు ఉత్తరక్షణమున మాఱిపోవును. ఫలానా వీథి అందు ఫలానా యిల్లు అని గుర్తించుట కెంత మాత్రమును వీలు లేదు. అక్కడి యిండ్లు కేవలము మన్ను ఇటుకరాయి సున్నములతో కాక కఱ్ఱబల్లలు కాకితపుటట్టలు వెదురుతడికలు మొదలైనవానితో కూడ ఇష్టము వచ్చినట్లు మార్చుకొనుటకు వీలుగా కట్టఁబడియున్నవి. కొన్ని వేల సంవత్సరముల క్రిందట ప్రఖ్యాతి గాంచిన ట్రోయి బేబిలోను హస్తినాపురము మొదలైన పట్టణములవలె ఒకనాఁడును, మఱియొకనాఁడు లండను పేరిసు న్యూయార్కు మొదలగు మహాపట్టణరాజములవలెను ఈ వింత నగరము రంగులు మార్చుచుండును. దేశదేశములయందలి వివిధ వీథులవంటి వీథులను అక్కడ మచ్చునకొకటి యేర్పాటుచేయఁబడి యున్నవి. రాజమందిరమువలె కన్పట్టు గానిని బజారులు పురాణములవలెఁ గాని గొప్ప శిల్పశాలలవలెఁ గాని చర్చిలవలెఁ గాని యుద్ధపు కర్మాగారమువలెఁ గాని, కొండలు గుహలు గూడి భయాలోచనలు నలుపు సహస్రప్రదేశములవలెఁ గాని ఇష్టానుసారముగా 12 గంటలలో అక్కడివారు మార్పఁగలరు. అక్కడి గ్రామాధికారులు కార్యనిర్వాహణమునకొఱకు నియమింపఁబడిన మండలము నాలుగు దిక్కులకు నాలుగు విధములుగా విభజింపఁబడెను. ఒక ముఖమున ప్రవేశించి మఱియొక భాగమున వెలువడునప్పుడు ఒక యింటినుండి కేవలవిరుద్ధ మైన మఱియొక యింటిలోనికి వచ్చినట్లు భ్రాంతి పొందించును. క్రొత్తవారికి భయోత్పాదమును కల్పించును.

1913, 1914 సంవత్సరములలో ఈ పట్టణమును నిర్మాణము చేసి 1915 లో నాటకులు సూత్రధారులు అధికారులు మొదలైనవారు ప్రవేశించినారు. పట్టణము ఇప్పటికిని పూర్తి గాలేదు. ఎప్పటికి కాఁగలదో చెప్పుట కష్టము. చేయవలసిన క్రొత్త యేర్పాటులకును వింత కట్టడములకును మితి లేకున్నది. సర్వసాధారణ మైన యన్ని పట్టణములయందువలెనే దీనియందును పోలీసు న్యాయాధికారులు ఉపాధ్యాయులు మొదలైన యన్ని శాఖలవారును ఉన్నారు. కాని, వీరు చేయు పనులు తదితర పట్టణములయందలివానివలె నిజము గాదు. నాటక మని యిదివఱలోనే చెప్పఁబడియున్నది గదా.

కావలె నన్నచో విశ్వవ్యాప్తిని లేఁగల మూలమునను కిరసనాయిల్ గాలిని నిర్మలోదకమును గొట్టముల ద్వారాను సిద్ధపఱచియున్నారు. ఈ కిరసనాయిల్

గాలి అగ్నిని పుట్టించుటకును గృహములు వెలిగించుటకును ఉపయోగింపఁబడును. ఆ పట్టణము చుట్టు నొక పెద్ద వీధి గలదు. అది యాఱు మైళ్లు పొడవు. ఇక్కడి వీధులు మన దేశమందలి వీధులవలెఁ గాక, అతి శుభ్రముగాను గోతులు లేక, యెట్లును దుమ్ము గురకుండునట్లును జాగ్రత్తతో కాపాడఁబడును.

అడవి జంతువులను బయాస్కోపులో చూచుట, నక్కను ఆటలోవలె సింహము పెద్దపులి మొదలైన వానిని స్వాధీనపఱచుకొనిన వానిలయొక్కయు వాని సానులయొక్కయు దినచర్యలను చూచుట, సీనిమాటోగ్రాఫు చూచినవా రందఱకును సర్వసాధారణమై యున్నది. అట్టి క్రూరమృగములు కలసిమెలసి అద్భుత చర్యలు నిజముగా జరపినారా యని ఆశ్చర్య మందఱకును కలుగక మానదు. ముమ్మాటికిని నిజమే కాని, అం దెంత మాత్రమును అసత్యము లేదు. అన్ని విధములైన యడవి మృగములను ఇతరమృగములను రకరకముల కుక్కలను పిల్లులను గుఱ్ఱములను పిట్టలను పావురములను చేపలను మొసళ్లను అన్ని విధములైన జంతుకోటిని కథానుసారముగా పనికివచ్చుటకు ఈ వింతనగరమువారు చేర్చి యున్నారు. వీని నన్నిఁటి నొక యావరణయందు వేఱువేఱు దొడ్లలో క్షేమముగా జాగ్రత్తపఱచియున్నారు. మదరాసులోని పీపిల్సు పార్కువంటి దానినిగా దీనిని భావింపవచ్చును. దీనిని 'జూ' యని యందురు, లేక జంతుప్రదర్శనశాల యనవచ్చును.

అమెరికాఖండమందు ఎఱ్ఱ యిండియనులు అను నిమ్నజాతివారు గలరు. వారు నాగరికులు కారు. వారి చర్యలు పద్ధతులు కనులు సినిమా ద్వారా ప్రపంచమునకు విదితపఱచుకొఱకు ఆ తెగవారిని కొందఱిని ఈ నగరమునందు ఒకమూల నివసింపఁజేసినారు. వారు వారి యిష్టానుసారము పనులను చేసికొనుచు జీవనము వెళ్లఁబుచ్చుచుందురు. నిమ్నజాత్యుద్ధరణము నాగరికుల కందఱకు కర్తవ్యమైనను ఇక్కడ కావలసిన పని వేఱు గనుక ఎప్పటి స్థితిలోనే వారి నుంచియున్నారు.

ఆ పట్టణమందలి నటులు, అనేకదేశములయందలి వారివలె అభినయింపవలసియుండును గాన, ఏ కథకు అనుకూలమైన వేషము ఆ కథకు వేయవలసియుండును గాన, ఆఁడవాండ్రకు మగవారికి పిల్లలకు కావలసిన దుస్తులు ఎన్ని రకములు కావలసియుండునో చదువరులే ఊహింతురుగాక. ఈ బట్టలను సిద్ధపఱచుటకుఁగాను దేశదేశములందలి వింతవింత రకముల చీరలు రవికెలు గౌనులు పయిజామాలు మొదలైనవి కుట్టుటకు నేర్పరులైన పనివారు రెండువేలమంది ఇక్కడ నున్నారు. ఈ దుస్తులను జాగ్రత్తపెట్టుటకును వేషములు వేసికొనుటకును 500 గదులు ఏర్పాటు చేయఁబడియున్నవి. ఈ గదులకు అగ్నిభయ మెన్నఁడు కలనైన లేకుండుటకై గట్టి యేర్పాటు ఆ గదులకు కట్టుటయందే చేసియున్నారు. పాశ్చాత్యులకు ఈ బట్టలు కట్టుటలో రోజున కొక మార్పు వచ్చుచుండును గనుక ఫేషనుకు విరుద్ధము గాకుండ దుస్తులు ఎప్పటికప్పుడు మార్చుచుందురు. ఇది బహుబుద్ధికుశలతయు ప్రపంచజ్ఞానమును కలిగినవారి సహాయమున జరుపఁబడును. ఇదియే కాదు, ఏ విషయమునైనను సంపూర్ణులే దానికి నియమింపఁబడి కార్యనిర్వాహము చేయుచుందురు.

ఈ యద్భుతమైన పట్టణమునందు నాలుగు ఫర్లాంగుల పొడవుగల స్థలము గలదు. అది బాగుగా చదును సేయఁబడి అతిశుభ్రముగా నుంచఁబడును. ఇది సాము గరిడీలు మొదలైన వ్యాయామములు సాధారణముగా చేయువారికై ఏర్పఱుపఁబడినది. అందు అన్ని రకముల యాటలును సర్కసు మొదలైనవియును ఆడుటకు తగిన యేర్పాటులు చేయఁబడియున్నవి. ఇంతే కాక, అవసరమైనయెడల రోమ్ అను పురాతన నగరమందలి కొలీజయమ్ అను దానివలె నన్నఁగాని పెద్ద నగర యేర్పాటు చేయవలసినఁ గాని లేదా హిందూరాజులయొక్కయు పాదుషాలయొక్కయు దర్బారుల నలంకరింపవలెనన్నఁగాని వీలగునట్లు కూడ నిది యేర్పఱుపఁబడి యున్నది.

ఈ పట్టణము సినిమా బొమ్మ నాటకములను స్వభావవిరుద్ధము గాకుండునట్లు ప్రపంచ విదితము జేయుటకై నియమించఁబడినదని చెప్పఁబడియున్నది. ఇందు సర్వవిషయములను గుఱించిన యేర్పాటులును గావలయును గదా. పైన ఉదాహరించిన నాలుగు విషయములయొక్క యేర్పాటుల పరిమాణ మెంతటిదో, అనఁగా అతివిపుల మనియు బహుకష్టసాధ్య మనియు చదువరులు గ్రహించియే యుందురు. ఇట్టి విషయము లెన్నియో యున్నప్పుడు వారు చేయవలసిన యేర్పాటులకు మితి యుండునా? వాని నన్నిటిని గుఱించియు ఇక్కడ వ్రాయుట కవకాశము లేదు. ఊహాను బట్టి

యాలోచింపఁదగినదియే కాని వేఱు గాదు.

ఇది యొక గొప్ప పట్టణ మని వ్రాసి యుంటిమి గదా. దీని కా పేరు తగునా? దాని నిజ మేమి? అను సందేహము కలుగక మానదు. నిశ్చయముచేత ఇది యొక గొప్ప సినిమా నాటకపు కంపెనీవారు ప్రదర్శనమునకు వీలుగా చేసికొన్న యొక గొప్ప నాటకశాల. సాధారణశాలలు ఒక యింటిలోనే యిమిడియుండును. అందు ఎప్పుడును ఒక్కొక నాటకమునే యాడుచుందురు. నాటకమును రాత్రియందే యాడుదురు. కాని, ఈ కంపెనీవారి నాటకములు రాత్రింబగళ్లనక ఎల్లప్పుడును అనేకములు ప్రదర్శింపఁబడుచుండును. కొన్ని యిండ్లలోను కొన్ని వీధులలోను ఆడఁబడును. నాటకశాలలో సీను లెంత యేర్పఱచియుంచినను నిజమైనవి కానందున తృప్తిని కలుగఁజేయఁజాలవు. అందుచేత సాధ్యమైనంతవఱకు ఈ కంపెనీవారు అట్టి సీనులు నిజముగా ఉన్నచోటికి పోయి ఆడుచుందురు. ఇందుకు యేర్పాటుగా నుండవలసిన సకలసన్నాహవిశేషములను తయారు చేయుట మరమ్మతులు చేయుట మొదలైన కార్యములకు కూడ పరాపేక్ష లేకుండ వారే యేర్పాటులు చేసికొనియున్నారు. ఇవి యన్నియును ఒక యావరణయందే యిమిడ్చియున్నారు. అందుచేత ఈ సన్నాహమున కంతటికిని వారికి 4000 ఎకరముల నేల కావలసివచ్చినది. అనఁగా ఈ నాటకశాల $2\frac{1}{2}$ మైళ్ళ చదరము కలిగియున్నది. ఎంత గొప్ప కంపెనియో ఆలోచింపుఁడు. లోనికి పోయినచో నేల వైశాల్యమును బట్టియు నాటకుల చర్యలను బట్టియు వివిధవస్తుప్రదర్శనశాలలను బట్టియు అనేక కర్మాగారములను బట్టియు ఈ కంపెనీ గొప్ప పట్టణ మను భ్రాంతిని కలుగఁజేయుచు. కాని, మన మందఱము పోయి కాపురముండుటకు వీలు లేదు. మదరాసునందలి స్పెన్సర్ ఓక్సు మొదలైన కంపెనీలను మనము పూర్తిగా చూచినచో కొంతవఱకు ఈ కంపెనీయొక్క స్థితి అవగాహన కాఁగలదు. కాని, పోలిక మిక్కిలి దూరము.

ఈ సినిమా కంపెనీలు అమెరికా దేశమునందు మిక్కిలి వ్యాపించియున్నవి. అందులో కేలిఫోర్నియా పరగణాయందు ఎక్కువ. ఈ కంపెనీవారి నాటకనగరమునకు నాలుగు క్రోసుల దూరములో లాజ్ ఏన్‌గిలేస్ అను పేరు గల యొక నిజమైన గొప్ప పట్టణ మున్నది. అక్కడ ఇట్టి చిన్నచిన్న కంపెనీలు చాలఁ గలవు. ఫ్రాన్సు ఇంగ్లాండు జర్మను మొదలగు దేశములయందు ఇట్టి కంపెనీలు కలవు. ఇవి యన్నియును పట్టణమధ్యమునందే యేర్పఱుపఁబడియున్నవి. వీథులలో నాటకము లాడునప్పుడు అనేకాటంకములు కలుగుచున్నవి. అట్టి యాటంకము లెంతమాత్రమును లేకుండుటకై యూనివర్సల్ కంపెనీవారు ఒక పట్టణమును వేఱే తాము నిర్మించుకొనియున్నారు. ఇది ప్రపంచమునందలి యన్ని కంపెనీలకంటెను పెద్దది. ఈ కంపెనీకి అధికారులు అనఁగా లాభనష్టములను వహించువారు కొందఱు గలరు. వీరు సాధారణముగా నాలుగు కోట్ల రూపాయములు పెట్టుబడి పెట్టి వ్యాపారమును చేయుచున్నారు. ఎంత వ్యాపారమో ఎంత లాభము గలుగునో ఆలోచింపుఁడు. వీరు ఆడించు నాటకములకు సహాయులుగా ఉండుటకు ఏ కారణముచేత నైనను రోజునకు 20,000 మంది కావలెనని మాడరన్ రివ్యూ పత్రికయందు 'నిరుపమచంద్రగుప్త' గారు వ్రాసియున్నారు. ఈయన మన దేశమువాఁడే. ఆ కంపెనిలో అసిస్టెంటు ప్రొడ్యూసరు పని చేయుచున్నాఁడు. ఈ కంపెనీవారి తరఫున 26 గురు పెద్ద యుద్యోగస్థులు ప్రొడ్యూసర్సు అనువా రున్నారు. వీరికి సినిమా నాటకములను తయారు చేయించుట ముఖ్యమైన పని. మనము వారిని సూత్రధారులుగా చెప్పవచ్చును. వారియొద్ద ఒక్కొక్కరికి ఒకరిద్దఱు అసిస్టెంటు ప్రొడ్యూసర్సు అనఁగా సహాయసూత్రధారులుందురు. ఈ సూత్రధారు లందఱు ఒక్కొక విషయమునందు పరిపూర్ణులు. ఒకరికి ఆఫ్రికాఖండవాసుల చర్యలు స్థితిగతులు బాగుగా తెలిసి, అట్టివారు నాటకమునకు కావలసియుండిన వారిని తయారు చేసి తగిన యేర్పాటులను చేయఁగల సామర్థ్యము ఉండును. మన హిందూదేశస్థుల దినచర్యలు ప్రదర్శింపుటకును సహాయకుఁడుగాను 'నిరుపమచంద్రగుప్త' గా రేర్పఱుపఁబడియున్నారు. ఇటులే ఒక్కొకరు ఒక్కొక దేశవిషయము తెలిసినవారు. ఒక సూత్రధారుని క్రింద సాధారణముగా 20 మంది నాటకులు యేర్పడియుందురు. ఒక్కొకసారి అవసరమునుబట్టి అంతకంటె యెక్కువమంది కావలసినప్పుడు ఇతర గ్రామములనుండి సుప్రసిద్ధులగు నటులను ఎంత ద్రవ్యమైన ఇచ్చి పిలిపింతురు. మేరీ పిక్‌ఫర్డు అను నామెను వారమునకు 6,000 రూపాయిల నొసఁగి అవసరమైనప్పుడు తీసికొనివచ్చుచుందురఁట. ఈమె మిక్కిలి

సుప్రసిద్ధురాలు.

ఈ కంపెనివారు ధనవ్యయము చేసి ప్రఖ్యాతుల చేత సర్వజనసమ్మతిని బడసి అద్భుతచర్యలతోఁ గూడిన నాటకములను కథలను వ్రాయించుచుందురు. ఆ వ్రాఁత ప్రతులను సూత్రధారున కిత్తురు. వాని కావలసిన ధనమును సామగ్రి నిచ్చెదరు. తక్కిన పనులు అనఁగా పాత్రల నెన్నిక వారికి అభ్యాసము చేయించుట మొదలైనవి సూత్రధారులే చూచుకొనిన విధి. అధికారుల కేమియు జోక్యము లేదు. సిద్ధమైన తరువాత నాటకమును ఆడింతురు. అప్పుడు ఎదుట చూపరు లెవ్వరు నుండరు. ఈ సూత్రధారుఁడును నాటకమును ఫోటోగ్రాపు తీయువారును మాత్ర ముందురు. నటులు మాటలాడవలసిన యవసరము లేదు. చేష్టలు ప్రధానము. పెదవులు, ముఖవిన్యాసలు సంభాషించుచుండుఁ గాని ఒప్పవు. కాని మాటలాడుచున్నటు లభినయించుచుందురు. ఈ నాటకమంతయు క్రమముగ ఫోటోగ్రాపు తీయఁబడును. ఈ ఛాయాపటములు తీయు యంత్రములు మన మిప్పుడు చూచుచున్న వానివలెఁ గాక కొంత మార్పు గలిగియుండును. ఈ యంత్రమునకు ఉపయోగించు ప్లేట్లు సెల్యులాయిడ్ అను వస్తువుతో చేయఁబడును. ఇది కాలక అగ్గిపెట్టెలకుఁ గాను ఉపయోగింపఁబడుచున్నది. దీనిగుండా గాజువలెనే ఆవలనుండి అవలకు చూడవచ్చును. ఈ సెల్యులాయిడ్ బద్దెగా చేయఁబడి చుట్ట చుట్టబడుగా ఏర్పాటు చేయఁబడి యుండును. ఇది సాధారణముగా 1½ అంగుళము వెడల్పు ఉండును. దానిమీఁద వరుసగా చిన్న చిన్న ఫోటోగ్రాపులు సెకనుకు 16 చొప్పున తీయఁబడును. ఈ 16 ను ఒకటి యగు సెకనులో ఇమిడియుండును. గంటకు 60 నిమిషములు, నిమిషమునకు 60 సెకనులు గదా. (3600×16) 51, 600 సుమారు గంటకు 50 వేల ఫోటోగ్రాపులు తీయఁబడుచున్నవి. అందుకు కొన్ని వేల (3600) అంగుళముల సెల్యులాయిడ్ బద్దె కావలసియుండును. ఒక్కొక చుట్ట 1000 అడుగుల పొడవును సాధారణముగా దాఁటియుండదు తక్కువ యుండవచ్చును. 1000 అడుగుల బద్దె 15 నిమిషములలో సాధారణముగా ప్రదర్శింపఁబడుచున్నది. గుబద్దెను ద్రావకములలో దోహదము చేసి మామూలు ఛాయాపటములవలె తయారు చేయుదురు. ఈ బద్దెచుట్టను రీల్ అందురు. తయారయిన తరువాత బయాస్కోపు ప్రదర్శనము చేసి చూచి చెడిపోయిన బద్దెను కాల్చివేసి క్రొత్త బద్దెమీఁద తయారు చేయుదురు. ఇట్లు సిద్ధమైన సూత్రధారులు కంపెని యధికారుల కిచ్చెదరు. వారు ఎన్ని యార్డర్లు ఉండునో అన్ని కాపీలు తయారు చేయించి ఏ దేశమున ఎవరికి ఎన్ని కావలెనో, వానిని కావలె నన్నవారికి రవానా చేయుదురు. ఇట్టి చుట్టలను సంగ్రహించి ఈ బయాస్కోపు ప్రదర్శనము జీవనముగా చేసికొన్నవారికి అద్దెకుఁ గాని క్రయమునకుఁ గాని పంపుటకుఁగాను మన దేశమందు బొంబాయిలో కంపెనిలు ఏర్పడియున్నవి.

ఈ సినిమా బొమ్మ నాటకములను చూచుటకై జనులకుఁ గల యాసక్తి యింతంత యని చెప్ప నలవి కాదు. సర్వజనసామాన్యముగను బొమ్మ లన్న మిక్కిలి యాసక్తి. నాటకములు కథలు అన్న చెప్ప నక్కఱయే లేదు. అందుచేత బొమ్మలు నాటకములు కథలు కలసి ఒక్కమాఱు కంటికి గోచరమగు నన్న వారికి బొమ్మ నాటకములయందు కలిగెడి ప్రీతి యింతి యుండునా? ఇండియాకు ప్రతిదినముగా అట్టి నాటకములను చూడఁబోవు జనుల సంఖ్యయే నిదర్శనము. సాయంకాలమందు మదరాసు మౌంటురోడ్డువద్ద నిలువఁబడి చూచినయెడల ఈ సంగతి ప్రత్యక్షముగా కనఁబడును. ఈ నాటకములవలని యుపయోగములు ఎన్నియో కలవు. నానాదేశములయందు ఎల్లప్పుడును అనేకకారణములచేత పుట్టినట్టి సర్వమనోభావములు అనఁగా శృంగారము భయానకము కరుణ మొదలైనవి ప్రత్యక్షముగా దృగ్గోచరమగుచుండును. మఱియును ఎల్ల దేశములవారిని వారి స్వభావములను వారి జీవనమును అందలి చిత్రమైన పద్ధతులను బుద్ధిశాలులచేత క్రొత్తగా కనుపెట్టఁబడినట్టి యంత్రములను ఇంకను ననేకసంగతులను ఎక్కడ నున్నవారికి అక్కడనే విదేశములు పోయి చూడ నవసరము లేకుండనే తెలుపుటయందు మిక్కిలి యుపయోగపడుచున్నవి. ఇవి ఎంత సుబోధకములో ఎంత సులభసాధ్యములో ఆలోచింపుఁడు. ఇట్టివి అమెరికా యూరోపా ఖండములయందు మిక్కిలి వ్యాపించియున్నవి. అక్కడి ప్రతి స్కూలులోను ఇట్టి యంత్రము ఒకటి కలదఁట. తద్ద్వారా కుఱ్ఱవాండ్రకు కావలసిన సర్వవిషయములను నేర్పుచున్నారఁట. మన దేశమందు అట్టివానియెడల జనసామాన్యమున కభిరుచి విశేషముగా కలిగి దేశాభివృద్ధికి తోడ్పడునుగాక!

అరబ్బుల ప్రాచీనాధిక్యము

హెచ్. మహబూబ్ మియ్యా గారు

అరాబియా దేశమందు మహమ్మదీయమతము పుట్టక మునుపు పర్షియా దేశవాసు లగు మేజియన్సు అను జాతివారు ప్రాగ్దేశము లన్నింటిలో తమ మతమును వ్యాపింపజేయుటకు యను నంత ప్రబలులై యుండిరి. వీరి కగ్నిపూజ ప్రధానగణ్యమగు మతధర్మమై యుండెను. ఈజిప్టు దేశవాసులు గాఢభక్తియుతము లగు వైరాగ్యాచారములలో మునిగియుండిరి. గ్రీసు మొదలగు పశ్చిమ దేశములలో క్రైస్తవమతము వ్యాపించియుండె నని పేరే కాని ఆ దేశములు వర్ణింపరాని హేయము లగు సంఘదురాచారములకు నెలవులై యుండినవి. ఆసియా ఆఫ్రికా ఐరోపా ఖండములలోని యనేక దేశము లట్లు నాగరికతాతిమిరములో మునిగియుండగా, ఆ యజ్ఞానాంధకారం బడంగింపం బుట్టిన మార్తాండతేజంబో యనునట్లు మక్కాపురములో ఇస్లామ్ మతము జననమొందెను. అప్రతిహత మగు నా మహమ్మదీయ శక్తి పైకొన్నంతనే దేశములలోని సంఘదురాచారములను దుష్ప్రభుత్వములను అజ్ఞానమును క్రమముగ రూపుమాపివేసినవి. అరబ్బులు వాఙ్మయమునను తత్త్వ పదార్థవిజ్ఞాన రసాయన వైద్య జ్యోతిష గణితాది శాస్త్రములందును అమూల్యము లగు ననేకనవీన విషయములను కనుపెట్టి ఆయా శాస్త్రముల నభివృద్ధి నొందించి ప్రపంచమునకు, ముఖ్యముగా ఐరోపా ఖండమునకు, నిరుపమానోపకృతిని సలిపి శాశ్వత కీర్తి గడించిరి. ప్రాగ్దేశములో కనిపెట్టిన యక్షరములను ప్రాతను పశ్చిమఖండములోనికి మొట్టమొదట ప్రవేశపెట్టినది అరబ్బులే. అట్టి సూక్ష్మగ్రాహు లగు నరబ్బులు ప్రాగ్దేశములందలి విద్యల నన్నింటిని గ్రహించి వానిని స్వశక్తిచేత పెంపొందించి ఐరోపా ఖండములోనికి ప్రవేశపెట్టిరి.

అరాబియా రాజ్యము సకలవిద్యాశోభితమై తేజరిల్లుచుండినపుడు విద్యాగంధవిహీనమై క్రుంగియుండిన పాశ్చాత్యలాటిన్ రాజ్యములో కొందఱు పండితులు బయలుదేఱి అరబ్బీ భాషలో వ్రాయబడియుండిన శాస్త్ర గ్రంథములను క్రమముగా లాటిన్‌లోనికి భాషాంతరీకరణ మొనర్పసాగిరి. తర్వాత లాటిన్ భాషలోని గ్రంథములు ప్రకృతభాషలోనికి తర్జుమా చేయబడినవి. పోలిమి యూక్లిడు మొదలగు పండితవర్యుల గ్రంథములు భాషాంతరీకరణములే.

నవరసములం జిప్పిలు పద్యకావ్యములను అద్భుతకల్పితకథాసంచయమును పశ్చిమఖండవాసులకు నేర్పినది అరబ్బులే. లక్షలకొలది అద్భుతనవలలను మించిపోచున్న యూరోపియనులు తమ కా మార్గమును చూపిన యరబ్బుల కెంతో కృతజ్ఞతను చూపవలసియున్నారు. ఇస్లాముమతస్థాపనమునకు ముందెంతో కాలమునుండి అరబ్బులు నవరసములం జిప్పిలు పద్యకావ్యములను పాఠకులం బరవశత్వము నొందించు అద్భుతకల్పితకథలను వ్రాయుచుండినవారు. ఇందుకు తార్కాణ మిప్పుడనేకభాషలలోనికి పరివర్తనము చేయబడి వేనోళ్ల పొగడబడుచున్న "అరేబియన్ నైట్సు" కథలే.

అరబ్బు లేకచ్ఛత్రాధిపత్యమున తుర్కీ ఫ్రాన్సు స్పెయిన్ మొదలగు దేశముల నేలుచుండినపుడు క్రీ. శ. 1214-వ సంవత్సరములో రోజర్ బేకన్ అను సుప్రతిభ మేధాసంపన్నుం డొకండు పుట్టెను. అతడు గ్రీకు లాటిన్, అరబ్బీ భాషలలో నఖండపాండిత్య మార్జించి స్పెయిన్ దేశములో నుండు అరబ్బీ విశ్వవిద్యాలయములలో చదివి అరబ్బీ శాస్త్రగ్రంథములను గ్రీకు లాటిన్ భాషలలోనికి తర్జుమా చేసెను. అతడు భాషాంతరీకరణ మొనర్చిన గ్రంథములలో


తత్త్వ, పదార్థవిజ్ఞాన శాస్త్రములు ప్రధానములు. 17-వ శతాబ్దములోనివాఁడైన ఆంగ్లపండితుఁడగు బేకన్ ప్రభువు ఆంగ్లములోనికి భాషాంతర మొనర్చినది పైఁజెప్పిన బేకన్ పండితుని గ్రంథములే. పండిత బేకన్ ప్రభుని తత్త్వశాస్త్ర మన్న ప్రామాణికము గదా! ఇఁక దానికి మూలము లగు నరబ్బీ గ్రంథకర్తల జ్ఞానౌన్నత్యము నెంత యని కొనియాడనగును?

స్పెయిన్ దేశపు అరబ్బీ విశ్వవిద్యాలయము లాకాలపు యూరోపియనులకు జ్ఞానదాయిను లగు కల్పతరువులై యుండిన వన్న నతిశయోక్తి కానేరదు. వివిధ దేశముల నుండియు క్రైస్తవవిద్యార్థులు వేనవేలుగా వచ్చి ఆయరబ్బీ పాఠశాలలో విద్య గఱచి పోవుచుండిరి. 'పీటర్ ది వెనరబిల్' అను క్రైస్తవగురువును క్రైస్తవ పీఠాధిపతి యగు రెండవ 'సిల్వెస్టర్' అనునతఁడును ఈ విశ్వవిద్యాలయపు శిష్యులే. క్రీ. శ. 15-వ శతాబ్దమంతమువఱకు ఇంగ్లాండు ఫ్రాన్సు ఇటలీదేశములలో జ్ఞాన మించుకేనియు సంపాదించియుండిన ప్రతివాఁడును తన విద్య నేదో యొక విధమున అరబ్బులనుండి గ్రహించినవాఁడే యైయుండెను, రసాయనశాస్త్రము పూర్తిగా నరబ్బులు నిర్మించిన శాస్త్రమే యని చెప్పవచ్చును. జంతు శాక ఖనిజ పదార్థములను వారు సంపూర్ణముగా విభజించి వాని గుణాగుణములను నిర్ధారణ చేసిరి. వాయువు అగ్ని భూమి జలము వీనిని పరీక్షించి వాని సర్వగుణములను నిశ్చయించిరి. క్షారికములయొక్కయు ద్రావకములయొక్కయు సజాతీయ విజాతీయ గుణములను కనిపెట్టిరి; అనేకవస్తువులను సులభముగా భస్మము చేయు మార్గములను కనిపెట్టిరి; వానినుండి తైలములను తీయు మార్గములను కనిపెట్టిరి; అనేకవిషంపు ముల గుణములను తెలిసి వానిని విఱచు వానితో అమృతతుల్యము లగు నౌషధములను తయారు చేసిరి; పాదరసమును చంపు విధము దాని సకలగుణములు దాని యుపయోగములు కనిపెట్టిరి. వైద్యశాస్త్రములో నిరంతర కృషి సలిపి అరబ్బు లనేక ఘోర వ్యాధులకు నమోఘము లగు నౌషధములను చేయు విధములను కనిపెట్టిరి. ప్రాగ్దేశములందలి యమూల్యము లగు వనమూలికలను యూరోపులోనికి ప్రవేశపెట్టిరి. నేవల్చిన చింతపండు లవంగపట్ట సునాముఖి (తంగేడు) కర్పూరము పిసిని యూరోపులోనికి ప్రవేశపెట్టినది అరబ్బులే. ఇప్పటి వస్తువులు చేరని యాంగ్లేయౌషధము లరుదు. అరబ్బుల ప్రవేశమునకు ముందు యూరోపుఖండవాసులకు చక్కెర యన నేమో తెలియకుండెను. అరబ్బులచటి చెఱకులను పండించి చక్కెర తయారు చేసినపుడు పాశ్చాత్యు లాశ్చర్య మొందిరి. అంతకు మున్ను తేనె తప్ప నే యితర మధురపదార్థమును వారికి తెలియకుండెను. ఆ తేనెయు నతిప్రియ మగుటచే ధనికులకే కాని బీదల కలభ్యమై యుండెను.


వ్యాధిలక్షణములను తెలుపు శాస్త్రపరిశోధనములో నరబ్బులు నేఁటి పాశ్చాత్య యితరదేశస్థులను మించిరేమో. ప్రతి వ్యాధికి దాని లక్షణములను గల కారణములను వ్రాసి నివారించు నౌషధరాజములను సూచు కనిపెట్టిరి. వా రమితజయము పొందిన చర్మవ్యాధు లందే. వారు మశూచి తట్టువ్యాధులను పరీక్షించి వానికి తగు చికిత్సలను కనుఁగొనిరి. హృద్రోగములయొక్కయు కంఠరోగములయొక్కయు స్వభావములను తుదముట్ట గ్రహించి వానిని మాన్పు మందులను కనిపెట్టిరి.

గణితశాస్త్రమునందు బీజగణితమును కనిపెట్టినది అరబ్బులే. వీరు దశాంశగణితమును యూరోపులోనికి చేర్చినటియు వారే.


ఇఁక జ్యోతిషశాస్త్రమునకు వారిచే కనిపెట్టఁబడిన 'రమల్' జ్యోతిషము జగత్ప్రసిద్ధము.




రుమీా ద్వారము



కేసరబాగ్ లో ద్వారము



ఛత్తర్ మందిరము



మహానజఫ్ ద్వారము




దిల్ కుష్ ఉద్యానవనము

Lord RONALDSHAY
GOVERNOR OF BENGAL



రొనాల్డ్షే ప్రభువు
([illegible])

BABU [illegible]



[illegible]

ఒకతెవై యేడ్చుచుండెదు శుకమ యేల?

(ఏ యాంగ్లేయకవి కవితాఛాయ)

తాపీ ధర్మారావు గారు బి. ఏ.

సంజకెంజాయ సత్కవీశ్వరుని భంగి
  మించు సొగసునఁ బ్రకృతి వర్ణించుచుండ
జగదధీశుని మహిమ కాశ్చర్య మంద
కొకతెవై యేడ్చుచుండెదు శుకమ యేల?
శైత్యమును మాంద్య సౌరభసంపదలును
గలిగి హృదయంగమంబుగా మెలఁగుచుండు
పిల్లగాలికి దుఃఖంబు లెల్ల మఱవ
కొకతెవై యేడ్చుచుండెదు శుకమ యేల?
శ్రావ్యమా కాద యను చింత సరకుగొనక
కలకలారావముల విహంగంబు లెల్ల
పరము కొక్కటి స్తుతియింపఁ, బల్కు లన్ని
నేర్చియుండియు నీ వేమి నేరనట్లు
లొకతెవై యేడ్చుచుండెదు శుకమ యేల?
కలయ దేశంబు ద్రిమ్మరి కాకకులము
గూడు కోడలఁ గూడి యా కొమ్మలందు
సంతసం బందుచుండంగఁ, జెంత నిట్టు
లొకతెవై యేడ్చుచుండెదు శుకమ యేల?
నీకు సజాతీయవిహగంబు లేదొ? పక్షి
యాత్రదిక్కు మొల్లఁ గనకపోయి, హాయి నిపుడు
జోడులను గూడి శమతను నీకు లేద,
నొకతెవై యేడ్చుచుండెదు శుకమ యేల?
మోహ మొల్లారఁ బెనచిన ముద్దు పిల్ల
లింతిదను కట్టు లుండెనో యింట ననుచు
మానలను వీడి పశువులు మఱలుచుండ,
నొకతెవై యేడ్చుచుండెదు శుకమ యేల?
కాంచ నొక పొంత బహువర్ణకాంతిబృంద
మొక్క దిక్కున స్వర్ణమయోజ్జ్వలంబు
నైన యింత మహాప్రకృతిలో లీన మంద
కొకతెవై యేడ్చుచుండెదు శుకమ యేల?
సంజ పోయెను పోఁగదే సత్వరముగఁ
గాక యేదేని శోకంబు గలిగెనేని
ప్రీతి నాతోడఁ జెల్పుము రాతి రయ్యె
నొకతెవై యేడ్చుచుండెదు శుకమ యేల?
ఎంత శోకంబు మది నున్న, నెవ్వఁడేని
హితుని కొక్కనికి నెఱిఁగింప నెత యడఁగు
నంచుఁ బెద్దలు వచియింతు; రదియు నేని
కొకతెవై యేడ్చుచుండెదు శుకమ యేల?
మౌన మిది యేల? నీ కనుమాన మున్న
వినుము, నీ చింత నగపాలు గానెద నేను.
తెలియఁజేయవె నీ చింత తెలుఁగు నెల్ల
నొకతెవై యేడ్చుచుండెదు శుకమ యేల?
ముద్దుముద్దుగ నినుఁ బెంచి మురిసి, నీకు
విద్య నొక్కింత యొసఁగిన విన్ను మెట్టి
ప్రీతి బుద్ధిక నను గారవించునట్టి
పితరు లేరేని బాసిరో వినఁగఁ జెపుము!
కాక, నీ జోడుఁ గాయము లేక, మెప్పుఁ
నాటపాటల సంతసింపఁ బాడఁజేయు
చిఱుత లేరేని యెవ్వల కరిగినారె?
ఒకతెవై యేడ్చుచుండెదు శుకమ యేల?
అదియుఁ గాకున్న నీ కున్న యనుఁగువారి
లెవ్వరేనియు నాథుల నేసి ఘోర
బాధలను గాసి మిక్కిలి వనటఁ గుందు
చున్నవారలో నొల్పవే యున్న రీతి,
ఒకతెవై యేడ్చుచుండెదు శుకమ యేల?
ఇంక మాంసపుడంబుగాని వి దేమి శుకమ,
నెయ్యుఁ డెవఁడేని దవ్వుగ నిన్ను వీడి
పోయి నీ సేమ మరయక మొఱకు భంగి
నున్నవాఁ డేమొ; పాప మే మున్నకున్న
నొకతెవై యేడ్చుచుండెదు శుకమ యేల?
ఇదియుఁ గాకున్న నిం కేమి యింత వంత
గలుగఁజేయఁగఁజాలెడి కారణంబు?
వ్యర్థమై పోయె నా యూహ లన్ని యిచట;
ఒకతెవై యేడ్చుచుండెదు శుకమ యేల?
నీక దేహంబునందున నీకు నేమి
స్వస్థత యొకింత తప్పెనో వంతఁ గుందె?
పలికి శోకంబు నుపశమింపంగనీక
యొకతెవై యేడ్చుచుండెదు శుకమ యేల?
ఇదియునుం గాదె? ఈ వంత కేమి మూల

సఖీ! ఇప్పుడయినఁ గాని నేతైన జేని
గొల్చుకొను నీది? నే నేర! హామ్మ హామ్మ!
ఒకతెవై యేడ్చుచున్నాఁడు శుకమ యేల?
ఆ! మఱచితిని, ప్రకృతి గొల్చు దైవ
బాధలను సూర్చుచున్నాఁడె? పల్కు శుకమ!
అదిగో జలజల బాష్పంబు లక్షియుగము
వెడలుచున్నవి...ని పాత విధము దెలిసె.
అఁగు మేటికి బాష్పంబు లటులు గురియ?
విరపరాధత ని ఖ్యాతిఁ గనిమహాపు
లైన వెరనారు సెప్పినయట్టి పల్కు
లాలకించుచు యజమాని జాలి నూలి
చాల కుంగించుచుంటివిఁ గాంబోలు నయ్యొ!
పేర క్రియమును నాహ్వృతి పెట్టలేదో?
పంజరముఁ దాయఁగా బట్టు పట్టినాఁడొ?
ఎవఁడు నొచ్చెడి పల్కులు నొడివినాఁడొ?
ఒకతెవై యేడ్చుచున్నాఁడు శుకమ యేల?
అకట! వినుఁ జూడె సండియు లవియుచున్న;
నా దినంబుల గురువుల యుండ నూడి
ాగవం బడినుచుంటివి. కాలమహిమ
కొకతెవై యేడ్చుచున్నాఁడు శుకము యేల?
సకలు లన్నియు ముద్దులు మూటగట్టి,
హృదయరంజకవర్తనం బెంపు నింప,
భవ్యభవదీయ తనర బప్పయ మన
యుండి ఆరుదంద లోకవిఖ్యాతి గాంచి
నేఁ డిట్టుల నూడవలసె నే? హా కాల!
మొకతెవై యేడ్చుచున్నాఁడు శుకమ యేల?
నిల్వ యాంతర కోపంబు నివలన సఖిత,
కూర్మగహాం బందఁబోకు మీ వనిఁ దాని;
నట్టి యుత్కృష్టరీతి నన్నరయుచుండు
హృదము విడనాడి యాతని పాలి కరిగి
యొకతెవై యేడ్చుటకె యిప్డు? శుకమ చెపుమ!
సొగసుఁ గంటును దేహతో, సదయహృదయుఁ
డాచు నేఁగితో, పెను విద్యలకు మెచ్చ
నంచుఁ జెలితో, నా హేతువైన సరియె;
పూర్తి పనిచేయు కుండిన బువ్వఁ బెట్టఁ,
జితకఁ జెరుట నీ బుద్ధిహీనత గదె!
ఒకతెవై యేడ్చుచుంటిని శుకమ యేల?
ఈవె యాగితిఁ గూడుచు నిచట నచటఁ
తిరుగుచుంటివి, ని శ్రోణి చిఱుత వెల్ల
చెమ రీతిని గట్టఁ గోపించుకొనుచు
వాదివీరింపు దుఃఖారఁ బరఁగినాఁడ?

*   *   *

ఓ లిఁ దాఁగ విం కి రీతి హృదయ మగల
నొకతెవై యేడ్చుచున్నాఁడ శుకమ యేల?
ఔను, భరియింప శక్యము గాదు, గాఁ
చెమ్మ లేలమ్మ గాఁఖింప లేని సుఖము;
వంతలకుఁ గుందు టేది ధావ పని తలంప?
ధైర్య మానుమ, ఆలుము దైన్య మపల,
నొకతెవై యేడ్చుచుంటివి శుకమ యేల?
ఇంతగా సంత దుర్దిల్ల నేల నీకు?
వ్యర్థులంబోలె చింతించు టక్కటకట!
ఒకట నీ వింటఁ బొర్చుంచె వోసినాఁ
తనకుఁ దా వచ్చు నీ సన్నిధానమునను
విద్య గారవించెడివారు పృథ్విఁ గలరు,
లేదు నీ కింత సేగియు లేదు దుఃఖ;
మొకతెవై యేడ్చుచుంటివి శుకమ యేల?
గమ్మ నాంటోడ వచ్చి సుఖమ్ము గనుము,
పెను మాటల మాకు సమ్మోదమమ్మ
గురువిధంబున గాంతు నే కోఱఁత లేక
మొకతెవై యేడ్చుచుంటివి శుకము యేల?
వదన మొకయింత యెత్తి యాం చదలఁ బలుక
వెందుఁ దే రీతి పూర్ణుఁడై యూన బుచ్చు;
మొన్న మొన్నని యాతఁడు విన్నగుచుఁ
జెందె బహుకీర్తి విరలుఁడై యింపె క్షయము.
అతని చరితంబు నొక్కింత మతిఁ దలంపు
మొకతెవై యేడ్చుచుంటివి శుకమ యేల?
కాల మొక్కింత మాఱఁగాఁ గ్రమముతోడ
వృద్ధి గాంచుచు పూర్ణత నిప్పు డంది,
తోంటి శత్రుల మాపటి నుంటఁ గలిపి
లోకముల నెల్ల మోదంబులోన ముంచు;
నొకతెవై యేడ్చుచున్నాఁడు శుకము యేల?
అట్టి యభ్యుదయంబె వినఁగను గాక
సంతతం బీశ్వరునిమీఁద చింత నిల్పి
వంత నొకకొంత డిందఁగా పదిలపఱచి
మానసంబందు ధైర్యంబు మానకుండ
నొకతెవై యేడ్చుచున్నాఁడు శుకమ యేల?

ఋణము

రివరెండ్ డబ్ల్యూ. ఎల్. ఫెర్గూజను గారు, ఎమ్. ఏ.

"మనుష్యులందరి దృష్టికిని యోగ్యమైనవానిని సంపాదించుకొనుడు"

"ఒకని నొకడు ప్రేమించుట అను విషయములో తప్ప మరియెందును ఎవనికిని అచ్చియుండవలదు"

అప్పు అత్యధిక అపవాదిత్వము — ఈ మూడును హిందూదేశముయొక్క శాపములు. ప్రతివాడును నింద దేనిపాలను బడకుండ జూచికొనుట యెంతయు నుపయుక్తము. యుద్ధము జాడ్యము క్షామములవలె పై మూడును నేకకాలమందే పైకొని మనుష్యుని నాశనము చేయును. ఒకని స్వేచ్ఛను రూపుమాప నిమూడింటి నొకటి యైనను చాలు నన మూడును గల్గిన నేమన వచ్చును?

"హిందూదేశమున నెల్లవారును నప్పులలో మునిగి యున్నారు" అను మాటవాడుక కలదు. ఈ మాట నిజమైనను గాకపోయినను సర్వసాధారణముగ నెవరును ఋణములో బడియుండుట న్యాయముగా దనియు, ఋణస్థులై యుండుట యవశ్యము కాదనియు నొప్పుకొనదగియున్నది.

I. అప్పులుపడుటకు కారణములు.

II. అప్పులవలని ఫలితములు.

III. అప్పునుండి విడుదల పొందు మార్గములు.

వీనిని గూర్చి కొంత యోచింతము.

1. కారణములు

1. అనేక గ్రామస్థులలో నప్పు చేయుట వాడుకయై యున్నది. ఈ దేశములో నెచ్చటకు పోయినను అప్పు పద్ధతులను కనుగొనవచ్చును. చేత సొమ్ము గలిగినవారు సయితము కొంత ముఖమెఱుక గలిగినయెడ నంగడివానియొద్ద నప్పుగా వస్తువులను పుచ్చుకొనుటకు చాల సిద్ధులై యున్నారు. అంగడివాడును అజ్ఞానులైన వారికి అప్పుగా నిచ్చుటకు చాల కోరుచున్నాడు. ఏల యనగా, హెచ్చు వడ్డి వేయుటకును, కొన్ని వేళల నసలుకంటె వడ్డి నధికముగా చేయుటకును కారణము చిక్కును. ఇట్టి విషయములలో మనుష్యులు దేశాచారమునకు ననుసరించుచున్నారు గాని న్యాయచట్టముల ననుసరించుట లేదు. అయినను కలిగియున్న వాడుక మంచిది గాదని తెలిసిన పిదప నట్టి వాడుకల నెల్లప్పుడు వెంబడింప నవసరము లేదు. ఎదిరించి సక్కజేసికొనుట యుక్తము.

2. ఒకడు తన స్థితికంటె నెక్కువగ నుండగోరియో, లేక తానున్న దానికంటె నెక్కువగ నగపడగోరియో యప్పులపాలగుచున్నాడు. కొందఱు తమ పేదఱికమును నివారింపగోరి, యేదో కొంత పొలమును కొనుటకో ఒక యంగడిని పెట్టుకొనుటకో, లేక యొక వ్యాపారము చేయుటకో యత్నించి కొంత సొమ్ము నప్పుగా తీయుచున్నారు. ఒకడు తన యింటిలో జరగనైయున్న వివాహము నిమిత్తము చేత నొక్క కాసు లేకపోయినను వెలగల బహుమతుల నిచ్చుటకును ధారాళమైన విందు లొసగుటకును దొరకగల ఋణధైర్యముతో పూనుకొనుచున్నాడు. అట్టి వారి ప్రాణరక్తమును పానము చేయగోరు సాహుకారులును సొమ్ము వడ్డికిచ్చుటకు సర్వసిద్ధులై యున్నారు. అప్పు లిచ్చి పుచ్చుకొనుట సర్వసామాన్యమైన దేశాచారమై యున్నది. తాను నాశనమైనను గాని, తనబిడ్డలను తరతరములవఱకు అప్పులపాలు చేయనైనను నేమి యైనను గాని వివాహము మాత్రము గొప్పగా జరుపవలెను. లేనియెడల నలుగురిలో హేళన. దానికి జెఱచియే మఱికొందఱు చావులకొఱకును, స్త్రీలకొఱకును విందుల నిమిత్తమును ఆభరణముల నిమిత్తమును శుభదిన భోజనముల నిమిత్తమును బహుధనవ్యయము చేయుచున్నారు. హేళనవలని భయముచేతను, తీర లనిపించుకొను సిగ్గుచేతను, ధనవంతులవలె నగపడ కోరికచేతను, లోకపు మెప్పుకొఱకును, డంబాపేక్షయములచేతను త్వరలో ధనసంపాదన చేయవలె ననెడి యాశచేతను, మట్టుభంగి నల్లమందు సారాయి మొదలగు దురాచారములచేతను మనుష్యులు ఋణసాగరమగ్నులై యున్నారు. ఒక కాలక్షేపము, శరీరపోషణ నిమిత్తము అప్పుతీసినయెడ దానిని తదనంతరము చెల్లించివేసి, సుఖము నొందుచున్నాడు గాని, ముఖ్యాతిక మర్యాదము కొఱకు అప్పు తీసినచో, తిరిగి కోలుకొనలేకపోవుచున్నారు.

ఒకవేళ కొందఱు "అప్పు పుచ్చుకొనిన నేమి? దానిని తీర్చి వేతుము" అని పలుకవచ్చును. అయితే యెద్దు చనిపోయిన పిమ్మట దానిని కొనుటకై చేసిన యప్పును తీర్చుటలో నేమి సంతోషము గలదు? అటువలెనే చినిగిపోయిన పుస్తకములకొఱకు చిఱిగిపోయిన సామానులకొఱకు పేలికలైపోయిన వస్త్రములకొఱకు పోగొట్టుకొనిన కొంగిలింపబడిన లేక సాహుకారుల చేతిలో చిక్కిన సొమ్ములకొఱకు తిని జీర్ణించిపోయిన యాహారముకొఱకు డబ్బు చెల్లించుట యెంత సంతోషమో? ఒక వస్తువు గాని యమ్మినవానికిని కొనినవానికిని కూడ ప్రయోజనము లేని దశకు వచ్చిన తరువాత గూడ దానికొఱకు సొమ్మును చెల్లించుచుండుట మరింత కష్టతరము గదా?

3. మఱికొందఱు లలిదండ్రుల ఋణములను బాధ్యులై పొందుచున్నారు. అట్టివారు ప్రాతయప్పులను లేక వానిపై వడ్డిని తీర్చుటకు మఱియొకచోట నప్పులను తీయుచున్నారు. ఒకప్పుడు గండదప్పులు గండింతలు వడ్డిని చెల్లింపవలసియుండును. కనుక అప్పునుండి విడిపింపబడుటకు బదులుగా గండాంతర గ్రంథికములలో చిక్కుకొని తన సంతానమునకు గనకంటె నెక్కువ భాగమును మిగిలించుచున్నారు. హిందూశాస్త్రప్రకారము కుమారుడు తండ్రి యప్పులను చెల్లింపవలెను. కనుక నే యప్పు లున్నవారు దుఃఖముగా బ్రతికి ఋణములను విస్తరింపజేయుటకంటె ఆ యప్పు తీరువఱకు గరిజ ప్రాప జీవనము చేయుట యెంతో మేలు! ఏల యనగా, నీవు చేయని యప్పు

లను విధి లేక నీవు తీర్పవలసి యుండఁగా, నీ బిడ్డలను కూడ నెందు కట్టి యన్యాయమునకు త్రోయవలెను? నీకు అన్యాయము జరిగినది గాన ఇతరులు నా యన్యాయమును పొందుట మేలా? ఎటిఁగి యెటిఁగి నిన పుత్రుల నష్టముల జొప్పించుట మహాపాతకము

2. అప్పులవలని ఫలితములు

అప్పులవలని ఫలితముల నెన్న నెవ్వరి తరము? అయిన నప్పుల వలనఁ గలుగు ముప్పులు ద్వివిధంబులు స్వకీయాపరాధము, పరకీయాపరాధము. అప్పులపా లగువాఁడు తనకుఁ దాను ముత్త్రివిధముల కీడు కలుగఁజేసికొనుచున్నాఁడు.

1. స్వయంకృతాపరాధము — అప్పులలోఁ బడువాఁడు శాంతివృత్తితోఁ గూడిన నిశ్చింత జీవనము చేయఁజాలఁడు. దినదినము మార్వాడివాఁడు వెంటాడుచుండ ప్రతి తపాలులో బాకీవాయిదా జ్ఞాపకము చేయఁబడుచుండ, వీథిలో పోవుచు కోమటివాని ముఖము చూడ భయమగుచుండ ముఖములో సంతోషమును మనస్సులో నెమ్మదియు నెలాగు కలుగఁగలవు? అవమానము నొందిగి కచ్చేరికి లాగఁబడి యవస్థలపా లగుట యెవరి కిష్టము?

అప్పు నెడతీకమునకు నెద్దన్న. ద్రవ్యవంతుఁడుగ నటించినను ఋణస్థుఁడు పేదవాఁడే. మిత్యము లగు భోజనపదార్థముల నను భవించిన నేమి? వస్త్రాభరణముల నోలలాడిన నేమి, గృహ నుంపెయు నలంకరించిన నేమి బాకీ చెల్లింపలేఁడని నెలిసినతోడనే పోలీసు బంట్రౌతు గాకుపలలోను బొండకొయ్యలోను పడు భాగ్యము గలుగును గదా?

అప్పులలోఁ బడినవాఁడు అబద్ధము మోసము నొందితనము మొదలైన దురభ్యాసములకు లోనగుచున్నాఁడు. అప్పులవాఁడు వెంటాడినప్పుడు చెల్లించెద నని వాగ్దానము చేసి, మాటను కాపాడు కొనలేకపోవుచున్నాఁడు. ప్రస్తుతబాధను తప్పించుకొనుటకు పలికి నెఱవేర్ప లేకపోవుచున్నాఁడు. చెల్లించుటకు శక్తిలేకపోయి కోర్టు లో నుంచఁబడినప్పుడు అవమానమును సహింపలేక ఆత్మహత్యకు గూడ సాహసించి దుర్మార్గుఁ డగుచున్నాఁడు. ఇరుగు పొరుగు స్నేహితుల ముఖము చూడఁజాలక కొంతకాలముగా దాఁగుకొనుచు ఋణమిచ్చిన పెదపజాడములకు గూడ కారణభూతుఁ డగుచున్నాఁడు.

2. పరులకుఁ గలుగు కీడు — ఎవ్వఁడు గాని సంఘమునకు దూరమగుట లేదు. మనుష్యుఁడు చేయు ప్రతికార్యఫలితము ఇతరులకు అగులుచునే యుండును. ఒకఁడు తనకు కీడు చేసికొనినయెడల ఆ కీడు తన బంధువులకును, స్నేహితులకును, ఇరుగుపొరుగువారికిని తగులుచున్నది. ఒకఁ డప్పులలోఁ బడి యవమానము పొందినచో ఆ సిగ్గును నెనకుటుంబమువారును స్నేహితులును పంచుకొనుచున్నారు. ఒకని యపనమ్మకమునే నిర్దోషులు నా విధముగా చూడఁబడు చున్నారు. ఒకానొక యాఫీసులో విశ్వాసపాత్రుఁ డని యెంచు కొనిన గుమాస్తా దుర్వ్యాపారములో నుండుటను బట్టి, అప్పులపా లయి, తన యజమానుని సొత్తును దొంగిలించి తప్పుడు చేవ్రాలు చేయు చున్నాఁడు. కొంతకాలము దాఁగియున్నను తదనంతరము బైటకి వచ్చును. అట్టి ద్రోహులు తమ యజమానుల కుటుంబములను వారి స్త్రీలను బిడ్డలను బీదతనములో ముంచి, దుఃఖములపాలు చేయు చున్నారు. అనేకమంత్రము గాక నేను కఠినశైతిను యావజ్జీవితశిక్షను పొందుచున్నారు. అప్పులపా లగువాఁడు దురదృష్టమును అపజయ మును దుస్సాహసమును పొందుట మాత్రమే గాక తన బదులును పాడు చేసికొనుచున్నాఁడు.

బహిరంగపరులు తను మాతృదేశమును ప్రేమించి ఘనపఱుపఁ గోరినయెడల, ఋణములనుండి స్వేచ్ఛగా సంపాదించుకొని, తనకుఁ దగిన చెడ్డపేరు పోఁగొట్టుకొని దేశాభిమాను లగుదురుగాక!

3. ఋణవిముక్తిమార్గములు

ఒకానొకఁడు సహాయము నిమిత్తము అప్పు తీసినను తుదకు ప్రయత్నించి దానిని తీర్చివేసి ఋణవిముక్తుఁ డగును గాని, అనేకు లొకసారి యప్పులోఁ బడినపుడెప్పటికిని విడుదల పొందక అప్పులు తీయు వాంఛకలో పడిపోవుచున్నారు. ఇతరదురభ్యాసములవలె నియమము విడుచుట కష్టము. ఒక త్రాగుబోతు నుపదేశింపఁబడు మొదటి గ్లాసు త్రాగుటకు సిద్ధముగా నున్న పడుచువానిని జూచి "కుమారుఁడా! ఆరంభింపకుము, అప్పుడు విడువ నవసరము లే" దని చెప్పెనఁట.

1. కాఁబట్టి యారంభింపకుండుటయే యప్పులోనుండి తప్పించుకొను ప్రథమపద్ధతి. ప్రయత్నము చేసినయెడల ప్రతివాఁడును సంకల్పములలో నొక్కఁడైనను అప్పు లేకుండ నక్కఁబెట్టు కొనఁగలఁడు. దమాలాక్షీసులలో బిల్లు అప్పుగా తీయలేవు. పన్నులు కట్టులు చేయుట నిరాకరించుటకు వీలని మహాసీలుగాను నడుపలేవు. రైలుబండిలోఁ గాని ట్రాముబండిలోఁ గాని చార్జి లేకుండ ప్రయాణము చేయఁజాలవు. ఎండకాలనగా రైలుచార్జి గాని పోస్టుబిల్లు ఖర్చు గాని నెల పన్ను గాని చెల్లింపక కధి లేదని జీతముకు తాలి యును, అదియును ముందుగా చెల్లింపవలెను. అట్లుగా పండుల సమయ మప్పుడు పన్నులు ప్రయాణమునకు ముందు చార్జి జాగు పంపక ముందు బిల్లుఖర్చు చెల్లించుచిత్తించవలెను. అదేవిధముగా భోజనమునకు ముందు ఆహారమును ధరించుటకు ముందు వస్త్రములు కొనుటకు ముందుగా డబ్బు నియ్యవలెను. ఇట్లు చేసినయెడల నీ స్నేహము చెడదు. నీ గౌరవము తగ్గదు. నీ నెల్లప్పుడు మిగిలించువాఁడవుగా నుందువు గాని అప్పులలో నుండవు.

2. మితవ్యయము చేయ నభ్యాసపడియుండుట వేఱొక పద్ధతి. సామాన్యరీతిలో జీవించుచు నొకేలోపల వ్యయము చేయ నేర్చుకొనవలెను. కొంతము నుంచి జీతము సంపాదించు పడుచు వాఁడు తన భోజనము, బట్టలు, పుస్తకములు ఇతరఖర్చులు పోఁగా ప్రతినెలకు కొంత దాఁచిపెట్టవలెను. మితవ్యయము నిమిత్తము భోజన పానాదులకు సరిగా వాడుకొనక, బీదను కష్టపెట్టుచు నెవరి లకు జీతములు తక్కువగా నిచ్చుచు బాధపెట్ట నవసరము లేదు. ధనాశ పనికిరాదు, లోభత్వపిశాచ పనికిరాదు. వృథావ్యయము పనికిరాదు. పిసినితనము కూడదు. అప్పులో పడుట న్యాయము కాకున్నచో, ధనాశచే డబ్బు కూర్చుటయు న్యాయము కాదు. "ధనమైనను దారిద్ర్యమైనను నాకియ్యకుము. నా దినాహారముతో నన్నుఁ బోషింపు" మని యొక విజ్ఞుఁడు భగవంతుని ప్రార్థించెను.

3. నీ యాజ్ఞయందు కొంత భాగము ధర్మము నిమిత్తము వాడుకొను నభ్యాసము చేయుము. దేవుని మహిమార్థము మన మీ భూమిపై జీవించుచున్నాము. ఆయన మన కిచ్చి గ్రహించు శరీరాత్మ లే వెనలకులో నిరిపలకు భాగ మియ్యవలెను. "ఒకని నొకఁడు ప్రేమించు విషయములోఁ దప్ప మ రేమియు నెవనికి నచ్చియుండవద్దు." ఇదే మన యప్పు. ఇదే మన విధి. అప్పు పుచ్చుకొని తిరిగి చెల్లించుట సర్వలోక న్యాయము. దానికిఁ బాధకత్వ మేమియు లేదు. అయితే ప్రేమ పూర్వక మైన విధి యొకటి గలదు. అక్కఱలో నున్న వారికి సహాయ

ణము చేయుచు, బలహీనుల కూఁత నిచ్చుచు నిరాధారులను గాపాడుచు, అజ్ఞానులకు జ్ఞానజ్యోతిని చూపుచు, అన్యాయము పొందుచున్న వారికి న్యాయము కలిగించుచు వ్యాధిగ్రస్తులకు బీదలకు సేవ చేయుచు నుండుటకంటె దైవము నెడలఁ గాని మనుష్యులయెడలఁ గాని మానవుఁడు నెఱవేర్పఁ దగిన మఱియొక శ్రేష్ఠమైన విధి గలదా? బీదల పోషణ నిమిత్తము లేక వైద్యశాలల నిమిత్తము లేక మఱియొక యుపకారము నిమిత్తము సంతోషహృదయముతో క్రమముగా కొంత సొమ్ము నిచ్చుచుండుట బహుధన్యకార్యము. అట్లు చేయుచుండునప్పుడు హృదయము ధారాళగుణము గలిగి అంతఃకరణము పొంగి నీ ధర్మమును పొందువారి యాశీర్వాదమునకు పాత్రుఁడ వగుదువు. "నీ ప్రభువును జ్ఞాపక ముంచుకొనుము. ఎందుకనఁగా ఆయనే నీకు భాగ్యము కలిగించువాఁడు." ఇమ్ము. అప్పుగా అడిగిన, తిరిగి తలంచి, పొర్లనట్లు మనుష్యులు నీ యెడలనిల్లుదురు." "వెదజల్లువానికి వృద్ధి గల్గును. యుక్తమైనదానికంటె నెక్కువగ నిగఁబట్టువానికి దారిద్ర్యము కలుగును." "నీకు కలిగిన దానితో నీ ప్రభువును ఘనపఱుపుము. అప్పుడు నీ కొట్లు సమృద్ధితో నిండి నీ నూనెగానుగలు పొర్లి ప్రవహించును." "మనుష్యు లందఱి దృష్టికి యోగ్యమైనవానిని కూర్చుకొనుము." "ఒకని నొకఁడు ప్రేమించుట యను విషయము నందు తప్ప మఱి యేమియు నెవనికి నచ్చియుండవద్దు."

వాఁడెపో జ్ఞానఘనుఁడు

(గుణత్రయవిభాగయోగగీతాసారము)

గుమ్మలూరి లక్ష్మీనరసింహశాస్త్రి గారు

జగతిఁ బుట్టు చరాచరసంఘములకుఁ
బ్రకృతి జనని, బీజప్రదాయకుఁడ నైన
నేను జనకుఁడ, నిందు సందియము లేదు,
నన్ను మొందెను సత్త్వరజస్తమములు
ప్రకృతిచేఁ బుట్టి యవ్యయుఁ డయి తగు
దేహి బద్ధునిఁగాఁ జేసి లీలఁ జుండు,
గుణము లిమ్మూఁటిలో సత్త్వగుణము మిగుల
నమలము ననామయంబును నౌటచేత
దేహికి సుఖంబు జ్ఞాన మెంతే నొసంగు,
హృదయమునఁ గోర్కెలను గనియింపఁ జేసి
యందుఁబోయెడువారియం దధికమైన
రాగ మొదవఁజేయును రజోగుణంబు;
మోహకారణ మజ్ఞానమున జనించు
మనుజు నాలస్యనిద్రాప్రమాదవితతి
వేగఁ బడఁద్రోయుచుండు తమోగుణంబు,
సౌఖ్యవారాశిఁ ద్రోయును సాత్త్వికంబు
కర్మములయందుఁ ద్రోయును ఘనరజస్సు
మతిని చెడఁగొట్టి చెడ్డలో ముంచుఁ దమము,
ఎపుడు దేహమునందు జ్ఞానేంద్రియముల
మూలమున జ్ఞానమను కాంతి పుట్టునపుడ
హెచ్చు కాఁజొచ్చె సత్త్వ మంచెఱుంగవలయు;
లోభము ప్రవృత్తి కోరికల్ పుట్టుచుంట
కర్మములయందు నాసక్తి కల్గు నెప్పు
డపుడ హెచ్చెను రజస్సటంచు నెఱుంగు;
బుద్ధి యింతయు లేకుంట బద్ధకమ్ము
మోహగుణమును నెప్పుడు పుట్టునపుడె
తమము హెచ్చెనని లోన దలఁపవలయు;
సాత్త్వికము హెచ్చుగా నున్న సమయమందు
నరుఁడు మరణమ్ము నొందు నేని స్వచ్ఛమైన
వనజజాతాదిలోకముల్ గనఁగలండు,
చాలఁగ రజోగుణం బున్న కాలమందు
మరణ మొందన్న నగునేని మర్త్యలోక
మందుఁ గ్రమ్మఱ జన్మంబు నందు నరుఁడు;
తమ మదెంతయు హెచ్చైన సమయమందు
మృత్యుదేవత దరిఁ జేరనేని నరుఁడు
శునకకీటాదిజన్మముల్ గొనుచునుండు;
స్వచ్ఛమగు జ్ఞాన మబ్బుటే సత్త్వఫలము,
సకల బాధలఁ గనుటె రజఃఫలంబు,
బుద్ధి యంతయుఁ జెడుటె తమఃఫలంబు;
ఈ గుణంబుల మూఁడింటి నెవఁడు దాఁటు
జన్మమృత్యుజరాదు లా జనునిఁ బొంద
వాతఁ డింకను మోక్షంబు నందఁగల్గు;
సుఖము దుఃఖమ్ము నొకటిగాఁ జూచునట్టి
కాంచనము మంటి నొకటిగా నెంచునట్టి
యతని నే త్రిగుణాతీతుఁ డని యెఱుంగు;
శత్రుమిత్రుల నిర్వుర సరిగఁ జూచు
వీన మంతయు ధైర్యంబు వీడకుండు
నే మనంగ గుణాతీతుఁ డీప్స్యుఁ డతఁడు;
పరమభక్తి నెవండు నన్ భజనసేయు
నా యతండె గుణాతీతుఁ డౌచు బ్రహ్మ
భావమును పొందఁదగినట్టివాఁడు నగును;
దీన్ని నెఱిఁగినవాఁడెపో జ్ఞానఘనుఁడు.

కర్ణుని జననము

పాలపంది రామశాస్త్రి గారు

ఆంధ్రమహాభారతము ఆదిపర్వము పంచమాశ్వాసమందు— కుంతిభోజు నింటికి దుర్వాసమహర్షి యతిథిగా వచ్చి యచ్చట తాను కొన్ని దినము లుందు నని, "నీవును నీ పరిచరులును నాకు పరిచర్య యొనర్చెదరా?" యని కుంతిభోజు నడుగ, అతఁడు సమ్మతించి తన యింట నాతని నుంచి యా మహర్షి పరిచర్యకై తన కూఁతురగు కుంతి నప్పగించెను. ఆమెయు నా మహర్షి యనుమతిముఁ దెలిసికొనుచు జాగరూకతతో పరిచర్య చేయుచుండెను. ఇట్లొక సంవత్సరము కాఁగా మహర్షి సంతుష్టుఁడై "నీవు చేసిన పరిచర్యకు చాల సంతసించితిని, నీకు వర మిచ్చెద, కొను" మని కుంతితోఁ బలికెను. అందుకు కుంతి "తాము నావలనఁ సంతసించుటయే మము పరిచర్యకై నన్నప్పగించిన మా తండ్రి సంతసించుటయు చాలియే నాకుఁ జాలు" నని వినయముగఁ బల్కెను. అప్పుడు మహర్షి "యట్లయిన సరే నీ కొక దివ్యమంత్ర మిచ్చెద నాదిచే నీవు దేవతల నాహ్వానించితివా వారు నీకు కోరినట్టి పుత్రుల నిత్తు" రని యాథర్వణముగా మంత్ర మిచ్చి చనెను. పిమ్మటఁ గుంతి యా మంత్రశక్తి నెఱుఁగఁదలఁచి యేకాంతమునఁ గంగకుఁ బోయి స్నానము చేసి యా మంత్రమును తన హృదయమున నిలిపి సూర్యున కర్ఘ్య మిచ్చి "దేవా! నాకు నీయట్టి పుత్రుని నిమ్మని కోరఁగా సూర్యుఁడు వెంటనే గగనమునుండి వచ్చి కుంతియెద్ద నిలువఁగాఁ గుంతి యా సూర్యుని తేజోరూపమునకు నాశ్చర్యము నొందుచుండ సూర్యుఁడు "భయపడవలదు. నీవు కోరినవరం బీయవచ్చితి" నని చెప్పెను. అప్పుడు కుంతి లజ్జితయై "ఒక బ్రాహ్మణుఁడు నాకుఁ గరుణించి యీ మంత్ర ముపదేశింప, దీని శక్తి యెఱుఁగఁగోరి యజ్ఞానముచే నిన్ను రావించినందుకు క్షమింపు" మని వేఁడికొనెను. అప్పుడు సూర్యుఁడు "నీకు దుర్వాసుఁ డిచ్చిన మంత్రశక్తి నే నెఱుఁగుదును. నా రాక వ్యర్థము కాదు. నీ కోర్కె నెఱవేర్తు" ననఁగా గుంతి "దేవా! నే నీ మంత్రశక్తి నెఱుఁగ నిట్లు కోరరాదని తెలియక కోరితిని. నాకు గర్భమైనచో నా తల్లిదండ్రులు చుట్టములు నన్ను నవ్వరా?" యని విన్నవించెను. అప్పుడు సూర్యుఁడు దానిని కనికరించి "నీకు సద్యోగర్భమునఁ బుత్రుఁ డుదయించును, నీకు కన్యాత్వమును నపహృతము గాదు భయపడవల" దని చెప్పి వర మియ్యఁగా, నామెకు దివ్యతేజుఁ డా సూర్యుని యంశమున సహజకవచకుండలములతోఁ గానీనుఁడై కర్ణుఁ డుదయించెను. కుంతి యా శిశువును జూచి మహర్షి నాకు మంత్ర మిచ్చినందుకుఁ గా నా మంత్రశక్తి నెఱుఁగఁగోరి సూర్యు నాహ్వానము చేసినందుకు సూర్యుఁడు సద్యోగర్భమునఁ బుత్రు నిచ్చినందుకు విషాద మొందుచు లోకాపవాదమునకు భయపడుచుండ, సూర్యప్రేరణచే నొక మంజస ప్రవాహమునుండి యీఁగా వచ్చి దానిలో శిశువు నుంచి నదిలో విడిచి యింటికి వచ్చెను.—అని యున్నది.

అరణ్యపర్వము సప్తమాశ్వాసమందు— కుంతి తన తండ్రి యింట నుండఁగా దుర్వాసుఁడు తన కిచ్చిన మంత్రము శక్తిఁ దెలియఁ గోరి యొకనాఁడు స్నాతయై యుదయపర్వతముపై నుదయించుచున్న సూర్యునిఁ జూచి "దేవా నీతో సమానరూపము గల పుత్రుని నాకుఁ బ్రసాదింపు" మని దుర్వాసుని మంత్రోచ్చారణము చేయఁగా, సూర్యుఁడు కుంతి సమీపమునకు వచ్చి 'నీ ప్రియము చేయ వచ్చితి, నేది కావలెనో చెప్పు" మనియెను. అందుకు కుంతి 'మంత్రశక్తి నెఱుఁగఁగోరి కోరితిని వేఱు కార్యము లేదు. కావున నిచ్చటికి దయచేసిన దేవర మరలఁ బొమ్ము' అని ప్రార్థింప సూర్యుఁడు "నీవు నావలనఁ బుత్రునిఁ గోరితివి కదా, నా సమాగమమునఁ బుత్రునిఁ బడయవలయును. కానిచో నీ తలిదండ్రులను నీకు మంత్ర మిచ్చిన మునిని దహింతు" నని పలికెను. అప్పుడు కుంతి "నేను కన్యను నా కన్యాత్వము చెడు" నని భయమందఁగా, సూర్యుఁడు "నీకు కన్యాత్వభంగము గాదు. నా సమాగమమునఁ గవచకుండలధారుఁడైన పుత్రుఁ డుదయించు" నని చెప్పి యొప్పించి యామెకు గర్భాధాన మొనర్చి యంతర్హితుఁడాయెను. [illegible] క్రమముగ గర్భము [illegible] సూర్యుని మహిమచే నెవ్వరికిఁ దెలియకుండ నొక్కనాఁడు [illegible] దాదికి మాత్రము తెలియునట్లు ప్రసవింపఁ గొడుకుఁ బొడమెను. కుంతి యా శిశువు నొక మంజసలోఁ బెట్టి రక్షించి స్నానము చేసి యశ్వనదీప్రవాహమున నున్న యశ్వనదికిఁ దీసికొనిపోయి ప్రవాహములో మఱల విడిచె.—అని యున్నది.

ఇంక నాదిపర్వములో ముని కుంతికి కాపద్ధర్మముగా మంత్ర మిచ్చినట్లు చెప్పఁబడినది—! ఆపద్ధర్మ మెద్ది? యను నభిప్రాయమేమి? కుంతికిఁ గన్యాత్వమందే సంతానము గలుగవలయు ననియే నా ముని మంత్ర మిచ్చెను? అది యాపె కాపద్ధర్మమెనా? సంతుష్టుఁడయిన ముని యాపెకు నర్థముకొఱ కిచ్చెనా? కుంతియు సూర్యు నావాహించుట తన కప్పుడే సంతానము కావలయు ననియేనా? అట్లే యైనచో సూర్యుఁడు తనయొద్దకు వచ్చినప్పుడు ప్రత్యాఖ్యాన మెందుకుఁ జేసినది? సూర్యుఁ డామె నెందుకు కిట్లు నిర్బంధింపవలెను? ఆమెకు కన్యాత్వభంగము కాకుండ సూర్యుఁడు వర మిచ్చుట కభిప్రాయ మేమి? మఱియు నాదిపర్వమునఁ గుంతి గంగకు వెళ్లి, యచ్చట సూర్యుని గోరి యాతనివలనఁ బుత్రుఁ డప్పటినే సద్యోగర్భమునఁ బుట్టఁగా భయ మొంది నదిలో శిశువును విడిచినట్లును, అరణ్యపర్వములోఁ గుంతి తన తండ్రి యగు కుంతిభోజు నింటనే యుండి యొకనాఁ

సూర్యునిఁ జూచి ముని యిచ్చిన మంత్రముచే నాతని నావాహనము చేయగా సూర్యుఁడు ప్రత్యక్షమై వచ్చి యామెను నిరోధించి యొప్పించి సంగమించి పోవ, గర్భమయ్యెను వ్యక్తము గాకుండగ నుండఁ బరగ మాసమందు నొక్క నిశాసమయమునఁ గర్ణుఁ డుదయింప నప్పుడా శిశువును మంజుషలోఁ బెట్టి యొక సఖియుం దానును మోచికొని పోయి పురసమీపమున నున్న యశ్వనది ప్రవాహములో విడిచివచ్చినట్లును చెప్పఁబడియున్నది కదా! మన పవిత్రగ్రంథములలో నొక్క విషయమే యిట్లు పరస్పరవిరుద్ధమై యున్నప్పుడు దాని సంగతిసందర్భములను బట్టి విమర్శ మావశ్యకము కాదా?

విచారింతము: దుర్వాసముని కుంతి కాలోచించిన యాపద్ధర్మము ఇంక నామెకుఁ బాండురాజునకల సంతానము గాకామియు, నప్పుడా మంత్రమహిమచే యమ వాయు ఇంద్రుల వలన నామె సంతాన మొందు ననియు భావిజ్ఞాని యగు మహర్షి యభిప్రాయము. కాని, యప్పుడే యామెకు సంతానము కలుగవలయు నని కాదు. ముని యామె కట్లు అనుగ్రహించి యిచ్చినదే కాని యనర్థముకొఱకు కాదు. అంతేకాక కుంతి యభిప్రాయమును గనుక దుర్వాసుఁ డిచ్చిన మంత్రశక్తిచేఁ దాను కోరిన దేవత నెవని వలన యగునో కాదో చూడవలయు నని చాపల్యముచే సూర్యు నావాహనము చేయుట, అతని యట్టి పుత్రుఁగాంచ వలయు నని కోరుటయు ననుచితకాలమందే యగుఁ గాని యప్పుడే కాదు. కావున్నను, సూర్యుఁడు నా మంత్రశక్తిచేఁ గుంతికి వశ్యుఁడై వచ్చుట యింద్రాదులు తెన్ను నగుచుండుటచేత మఱల నాను వ్యర్థముగఁ బోయినచో నని తనకుఁ బరాభవమగునని దలంచి కుంతిని బలిమిగా నిరోధించి యొప్పించెను. కుంతియును శక్యమైనంత సూర్యునిఁ బ్రార్థించి తప్పించుకొనఁ బ్రయత్నించి తప్పక యొప్పుకొనినది. కాని, ముని కుంతి కిచ్చిన మంత్ర మాపద్ధర్మమునకుగా నామెను పాండురాజు వివాహమై యామెయందు దాతని కొడుకు పుత్రులఁ గలుగుటకు అవకాశము లేనందున నప్పుడీ మంత్రముచే యమ వాయు ఇంద్రులవలన నియోగవిధిప్రకారము పాండురాజునకు క్షేత్రజపుత్రులను సంపాదించుట యాపద్ధర్మము. కాని, కన్యాత్వావస్థయందే సంతాన మొందుట కాదు. ఇట్టి మహర్షి యభిప్రాయము తెలిసియే యామెకు కన్యాత్వము చెడకుండఁగను వివాహానంతరము కలుగునట్లును సూర్యుఁడు వర మిచ్చెను. ఆ వరప్రభావముచేతనే కుంతికి ప్రసవించిన స్త్రీయొక్క చిహ్నములు లేక కన్యాచిహ్నములే కలిగియుండెను. అందుచేతనే పిత్రాదిబంధువులు కన్యకకని తెలియకపోయెను. లోకనిందయు కలుగలేదు. కాని, "భావిజ్ఞాని యగు దుర్వాసముని ముం దెప్పుడో యామెకు తన భర్తవలన సంతానము లేని యాపత్తులో నుపచరించుట కిచ్చినయీ మంత్ర మిప్పు డెట్లుపచరించెను? ఎందు కుపచరింపవలయును?" అను ప్రశ్నము మాత్ర ముదయింపవచ్చును. విచారింతము. మహర్షి యాపద్ధర్మమును విశేషింపక సామాన్యముగా నాపద్ధర్మ మని చెప్పి మంత్ర మిచ్చినవాఁడు కదా. కుంతిభోజునకుఁ బుత్రసంతానము లేదు కదా. అతనికి కర్ణుఁడు కానీనపుత్రుఁడుగా నుపయోగించుటయే యాపద్ధర్మమైనప్పుడు కుంతికి సూర్యునితో సంగమమును గర్భోదయము ప్రసవమును మొదలగు వానిని గురించి విచారించి కొండలకు ననిష్టములు సంభవించినను నా కన్యాత్వభంగదోషము నుండకపోవును గదా? ఆ కర్ణుండు వారికి లంపటముగదా? దీనిని విచారింతము. కుంతిభోజునకుఁ బుత్రసంతానము లేనందున యామెయను కర్ణుఁ డాతనికి కానీనపుత్రుఁడగుటను నని యాపద్ధర్మము కాలేదు. కుంతి కానీనుఁడగు వివాహము లేక పుత్రుఁడైయుంటె నట్లు నుండిపోయినచో నప్పుడు కుంతిభోజునకుఁ గానీనపుత్రుఁడగును. అట్లు జరుగలేదు కావున వాఁడు కానీనపుత్రుఁడు గాఁడు. అది యాపద్ధర్మమును గాదు. ప్రమాణము: యాజ్ఞవల్క్యస్మృతి వ్యవహారకాండము—శ్లో. కానీనః కన్యకాజాతో మాతామహసుతో మతః. వ్యా. యస్యమాతా ఽనూఢా పితృగృహే ఏవ సంస్థితా. కావునఁ గర్ణుఁడు కుంతిభోజునకుఁ గానీనపుత్రుఁడు గాఁడు. ఇఁక నాపద్ధర్మముగా మంత్ర మిచ్చిన మహర్షి నుడిని కన్యాధాత్వము మున్నగు యనునది విచారణీయము. అన్యథాత్వము లేదు. ఇట్లు, ఈ కర్ణుఁడు కుంతిచే నదిలో విడువఁబడి యధిరథునకు దొరికి యతనికి కృత్రిమపుత్రుఁ డయినందున మంత్ర మాపద్ధర్మమునకే నిరర్థకమాయెను. కాని, మహర్షి యభిప్రాయ మట్లు కాదు. కావున సూర్యుఁడున్న దాని నెఱింగియే కుంతికి కన్యాత్వభంగము లేకుండ నా సూర్యుఁడీ వృత్తాంతమంతయు నాతఁ డెఱుఁగునట్లు యనుగ్రహించెను. ఇందే భారతమందుఁ జెప్పిన వివరమాన్యము. ఈ కన్య యట్లు గననున్నచోఁ గుంతిని పాండురాజు వివాహము చేసికొనకపోయియను "కర్ణునివల భారతము" అను లోకోక్తి ప్రకారము కర్ణుఁడు లేనిచో భారతయుద్ధమే లేకపోవును. ఇది యిట్లుసంగతము కానవచ్చును.

ఇంకొక్కటి విచారింతము: కర్ణుని జననము ఆదిపర్వమునం దొకవిధముగ జరిగినట్లును అరణ్యపర్వములోఁ గుంతిభోజునింట జరిగినట్లును నున్నది. పరస్పరవిరుద్ధములగు నీవి యట్లు సంభవించును? దానిని విచారింతము: ఆదిపర్వములో నున్న యుదంతము "కుంతి మంత్రశక్తి నెఱుఁగఁగోరి యేకాంతముగఁ గాను గంగకుఁ బోయి స్నానము చేసి మంత్రమును స్మరించి యాదిత్యుని పుత్రునిఁ దన కిమ్మని సూర్యునిఁ బ్రార్థింప సూర్యుఁ డప్పుడే గగనమునుండి వచ్చి నీవు కోరిన వర మీయవచ్చితి నని చెప్ప నామె లజ్జించి మంత్రశక్తిఁ దెలియఁగోరి యిట్లు చేసితిని కాని యిప్పుడే నాకుఁ బుత్రు నిమ్మని కోరని విన్నవించినను సూర్యుఁడు నా రాక వ్యర్థము కారాదని చెప్పి యొప్పించి సంగమింపఁ బుత్రుఁ డప్పుడే యుదయింప నామె భయమొందుచుండ భయపడకు మని చెప్పి యామెకుఁ గన్యాత్వభంగము లేకుండునట్లు వర మిచ్చి పోవఁగా నతని సమీపముచేతనే యొక వంజప్రవాహమునుండి గంగా దానిలో శిశువు నుంచి విడువవలయు నన్నట్లు సూర్యుని యభిప్రాయముగా తలఁచి యట్లే శిశువును కుంతి విడిచినట్లు చెప్పినాఁడు. ఇది యౌచిత్యమును భావించి చెప్పినట్లు కానవించుచున్నది. మూలభూతమగు సంస్కృతభారతము ఆదిపర్వము 111వ అధ్యాయములోఁ గుంతి గంగకు వెళ్లినట్లును సద్యోగర్భమున నచ్చు

టానే పుత్రుఁ డుదయించినట్లును గూడ లేదు. తనకుఁ బుత్రుఁ డుద యింపఁగా, "దృష్ట్వా కుమారం జాతం సా వార్ష్ణేయీ దీనమానసా - సంపుటే స్థాపయామాస భయాదపి కుమారకమ్ | తతోऽశ్వనద్యాం తం కుమారం సా జలే కుంతీ మహాబలం - తముత్సృష్టం జలే గర్భం రాధా భర్త్రా సహా యశాః" అని యున్నది. ఇట్లున్నను కుంతి పుత్రుని నదియందు విడువవలసినది కావున జలమునకు నదీసందర్భ ముండవలయును గావునఁ గుంతిభోజుని పురసమీపమున నున్న నది యశ్వనది యయ్యును అది చర్మణ్వతిలోఁ గలియఁ జర్మణ్వతి గంగలోఁ గలిసినది కావున శిశువు గంగలో నతిరథుఁ డనువానికి లభించెను కావున గుంతి గంగకే స్నానార్థము వెళ్ళినట్లును నదియొద్ద జరుగు పుత్రజన్మము సద్యోగర్భమున నని చెప్పుటయే యుచిత మని భావించి యట్లు చెప్పియుండును. అరణ్యపర్వములో నెట్టాప్రగడ "కుంతి తనకు మహర్షి యిచ్చిన మంత్రము చంద మెట్టిదో తెలియఁగోరి యొకనాఁడు స్నానము చేసియుండి యుదయశైలముపై నుదయించుచున్న సూర్యునిఁ జూచి యాతనితో సమాసరూపము గల పుత్రు నిమ్మని ప్రార్థించుచు మంత్రోచ్చారణము సేయఁగా సూర్యుఁడు ప్రత్యక్షముగా వచ్చి "నీకు వశ్యుఁడనై వచ్చితి నీ ప్రియ మెద్దియో చెప్పు" మనఁగాఁ గుంతి భయ మొంది "నా కేమియు నిప్పుడు నీవలనఁ గావలసిన కార్యము లేదు కావున మగుల వెళ్ళు" మని ప్రార్థనాపూర్వకముగఁ జెప్ప నప్పు డాతఁ డామె తన మనములోఁ గోరిన కవచకుండలాభిరాముఁ డగు పుత్రు నొసఁగెదంచి "నా సమాగమమున కొడంబడనిచో నీ తలిదండ్రులను నీకు మంత్ర మిచ్చిన మునినిఁ గూడ దహింతు" నని చెప్పఁ గుంతి తనకుఁ గన్యాత్వభంగ మగు నని భయముఁ దెలుప నామెకుఁ గన్యాత్వభంగము లేకుండ వర మిచ్చి యామె నొప్పించి యామెతో సంగమించి గర్భాధానము చేసి దివమునకుఁ బోయినట్లును సూర్యుని మహిమచే గర్భము వ్యక్త మయ్యును లోకమందుఁ దెలియకుండ నుండి పదవ మాసమందుఁ గర్ణుఁ డుదయింప నొక సఖియుఁ దానును శిశువును మంజసలోఁ బెట్టి తెప్ప గొనకటి కట్టి కొనిపోయి యశ్వనదిలో విడిచివచ్చినట్లును చెప్పినాఁడు. ఇచ్చట సంస్కృతభారతములో అరణ్యపర్వము 302-వ అధ్యాయములో శ్లో. తతో గర్భ స్సమభవ త్పృథాయాః పృథివీపతే - తతః కాలేన సా గర్భం సుషువే వరవర్ణినీ" అని యున్నది. ఇందు "గర్భస్సమభవత్" అనుచోట గర్భాధానమనియు, "కాలేన" అను చోటఁ బ్రసవోచితకాలము పదవ మాసము గావున నెఱ్ఱాప్రగ్గడ యట్లు చెప్పినాఁడు. మఱియు సంస్కృతమందు "కాలమాత్రేణ తం గర్భం ధాత్ర్యా సంప్రత్యపాయినీ [illegible] సమాధాయ స్వాప్తస్త్రీణాం ప్రసంగతః | సముత్స్ర్ సంతాపా మశ్వనద్యా [illegible] దాం గతే" అని యున్నది. ఎందులో ధాత్రికి బదులుగాఁ దెనుఁగులో 'సఖి' యనియు సంస్కృతములోఁ గాలు నదిలో సంజసను విడిచిన ట్లున్నదానికి రాచపుత్రి యగు కుంతి యొక్కతెయే నిశీథమందు మంజసను దాచికొని నదియొద్దకు వెళ్ళినట్లు చెప్పక యూచిత్య మాలోచించియే యెఱ్ఱాప్రగ్గడయును "సఖియును దానును" అని చెప్పియుండును. మూలగ్రంథమునకు భాషాంతరీకరణకర్తలు విషయముగ మాత్రము చెప్పక యావాంతరాంశములను తమ యభిప్రాయముతోఁ గొన్ని మార్పులను గల్పించి చెప్పుట సహజమే యైయున్నందున నిట్లు చెప్పియుండును. ఇచ్చట మూలభారతమునకు భాషాంతరీకరణకర్తలు వేఱువే ఱైనందున వీరిలో వీరికి వచనవిరోధము లేదు. మూలభారతకర్త వేదవ్యాసమహర్షి యొక్కఁడే కావున నాతనికి వచనవిరోధము గారాదు. వానికి సామరస్య మెట్లనఁగా నాదిపర్వములో 111-వ అధ్యాయమందు "ప్రకాశకర్తా పవనస్సంబభూవ తియాసహ - తస్యాం వీరస్సముభవ త్సర్వశస్త్రభృతాం వరః - ఆముక్తకవచః [illegible] దేవగర్భః శ్రియాన్వితః - అజాయత సుతః కర్ణః - సర్వలోకేషు విశ్రుతః" అని చెప్పి పిమ్మట "ప్రాదా చ్చైత స్యై కన్యాత్వం పున స్సహా [illegible] - దత్వా [illegible] తపతాం శ్రేష్ఠో దివమాక్రమేతతః" అని యుండుటచేతం గుంతికి కర్ణుఁ డుదయించిన పిమ్మట సూర్యుఁ డామెకుఁ గన్యాత్వ మిచ్చి యంతరిక్షమునకు వెళ్ళినట్లు కానఁబడును గాని యిచ్చటఁ బరామపూర్వప్రకార మర్థము వివక్షితము గాదు. సూర్యుఁడు సంగమించఁగ నే తత్క్షణమే గర్భము సంభవించిన దనియు నప్పుడే వర మిచ్చి సూర్యుఁ డంతరిక్షమునకు వెళ్ళిన పిమ్మటఁ గ్రమమున గర్భ మభివృద్ధి నొందియుండ నెవ్వరికిని తెలియకుండఁ బదవ మాసమందే కర్ణుఁ డుదయించె ననియే మహర్షి యభిప్రాయము గావున విరోధము లేదు. ఇచ్చట నట్లు స్వప్నము కాలేదనియే మహర్షి యరణ్యపర్వములో స్పష్టపఱచి చెప్పియున్నాఁడు.

భారతమం దిట్టివి విచారణీయము లనేకములు గలవు. నాగు మహాభారతవిమర్శనం డని విపులముగ విమర్శింపఁ బడియున్నవి. గ్రంథము ముద్రితము కావలసి యున్నది.

జాతీయావబోధము

మహాకాళి వేంకటేశ్వరరావు గారు


వ్రాయుడీ యక్షరాల 'మన భారతమాతకు నెందు లోపముల్
జేయ' మటంచు మీ హృదయ సీమల, వెంటనె భావభేదముల్
ద్రోయుఁడి వెన్క కంతటఁ గుతూహల మొప్పఁగ దేశసేవనే
సేయుఁడి మాతకుల్ హితము సేకురు, మీకు యశస్సు చేకురుల్.

MAHARAJA RANJIT SINGH




మహారాజ రంజితుసింగు కాలమునందలి యోధులు

PRATAP SINGH ALWAR MAHARAJ



ప్రతాపసింగు ఆల్వారు మహారాజు



ప్రాచీనకాలపు రంగు హైదర శ్రీమంతురాలు అలంకరించుకొను సౌధము

విశ్వాసము

కోన రాఘవయ్య గారు

చిత్రం బయ్యెడు నీదు గొప్పరయ, వాసిం జెందు విస్తారచా
రిత్రోపేత పటంచు నెల్లరును వర్ణింపంగ గర్వించితో?
పాత్రాపాత్రవిచక్షణం బెఱుఁగవో? పాటింపవో పూజ్యుఁడౌ
సుత్రాముం సయితం గొకానొక తఱిం శుద్ధాత్ము? విశ్వాసమా!

మ. శునకంబుం గని పట్టెఁ దన్ను మిడ సన్తోకానురాగంబుచే
తను దృష్టిం గొని వీడకుండును గదా తాఁ బిల్లనిం బ్రేమఁ జెం
చిన నిత్యంబు వసించు నింట భళిరా! చిత్రంబు గా కేమి? నీ
కనయం బా యవివేకజంతువు లవశ్యం బైన విశ్వాసమా! 2

సీ. వివిధశాస్త్రపురాణవిదు లౌచుఁ దనరారు
కోటి ధాత్రీసురకోటిలోన
సకలసంపన్నులై సర్వజ్ఞులై యుండు
ధారుణీశ్వరముఖ్యతతులలోన
అఖిలార్థములయందు ననుపమం బగు కీర్తి
బంధురంబుగఁ గొన్న వణిజులందు
అజ్ఞానబాహుళ్యులై ప్రజ్ఞావిభవు లౌచు
భద్రయశస్కు లౌ శూద్రులందు
కొందఱంగున నుందువు కొందఱందు
నుండకుందువు వారిపై నున్న కూర్మి
వీరిపై నీకుఁ గలుగ దే కారణమున?
పక్షపాతమె నీకు విశ్వాసగుణమ! 3

సీ. ఉదాత్తభక్తికి మెచ్చి యిడఁడె మోక్షంబు ను
ద్గాయకీర్తి వెలుంగ రామమూర్తి!
లలిఁ ద్రివక్ర సపర్య కలరి యభీష్టంబుఁ
గృపఁ దీర్పఁడే బాలకృష్ణమూర్తి?
తనవెంటఁ జనుదెంచు శునకంబు గని వీడఁ
గలిగెనే ధర్మజుం డలఘుకీర్తి?
తనుఁ బట్టి పిదప వీడినయట్టి నలు నెడ
మేలు మఱచెనె మరాళమూర్తి?
వీర లందఱికడ నీవు చేరకతనఁ
బూజ్యు లెందఱో నిన్నరోభూషణముగఁ
గలిగియుండెద రం చాత్మ గర్వపడెదొ?
భావితగుణాలవాల! విశ్వాసగుణమ! 4

ఉ. 'ఆ సరణిం గరం బతిశయంబును బొందక యుంటివేని, యా
భ్యాసమె నీకుఁ గొందఱి నయంబునఁ జెందుచుఁ గొందఱిం రసా
భాసము చేసి వీడుట? భవద్గురుకీర్తికి హాని గాదె? వి
శ్వాసమ! నిన్నుఁ బొందని యభాగ్యుఁడు నీచుఁడు చూడ ధారుణిం.

మ. తొలి శుభ్రాంశునియంతవాఁడు తన కెంతో ప్రేమచే నేర్పు వి
ద్యలు సర్వంబును దంద్రిమాడ్కి గురురత్నం బంచు భావింపకే
నళినాభాయతనేత్రి గీష్పతిసతిం గాఁ గూడి యా పిమ్మటం
దలవంపుం గొనె నిన్నుఁ బాయుటను నిందం జెంది విశ్వాసమా!

వ. వనవాసంబున మాయలేడిఁ గని 'హా ప్రాణేశ! తోతెమ్ము దా
ని' నటంచు న్గొప్పగ రాముఁ బంపి పిదపం బీతేర 'హా లక్ష్మణా'
యను నార్తధ్వని, యద్ది రాక్షసుల కృత్యం బంచుఁ బల్కాఱు చెఁ
ప్పిన యా లక్ష్మణుఁ దూలనాడి 'పతినిం వీక్షించి ర' మ్మంచుఁ బ
న్పిన సీతావనజాక్షి తాఁ జెడెఁ గదా నిన్వీడి విశ్వాసమా! 7

సీ. నినుఁ బొందలేనట్టి నీచాత్ముఁ డెన్ని వి
ద్యలలోన నేర్పరి యైన నేమి?
నిను బాత్మ వీడిన మనుజాధముఁడు దాను
ధన మెంత కూడఁబెట్టినను నేమి?
నితోడఁ గలయంగ నేరని హీనుండు
బల మెంత కలిగిన ఫల మ దేమి?
నీతోడ వైరంబు నెఱపిన యల్పుడు
సన్నతి మా ధృతి యున్న నేమి?
పాపములఁ బొందు, సద్గతుల్ పాసి యుండు,
దుఃఖములఁ జెందు, సౌఖ్యంబు దూర మందు,
ఉర్వియందున నపకీర్తి నొందు ముందు
భవదుచిత మే మనందు? విశ్వాసగుణమ! 8

సీ. జగ మెల్ల రక్షించు సర్వేశ్వరునియందు
దేశంబు నేలు భూవిభునందు
తనుఁ గని పెంచిన తల్లిదండ్రులయందు
వరవిద్య నేర్పిన గురునియందు
అపత్యమయమందుఁ గాపాడు జనునందు
తన కుపకృతి సేయు ఘనునియందు
దేశోపకారి యా ధీవిశారదునందు
వ్యాధిఁ బాపినయట్టి వైద్యునందు
బంధుహితులందు ప్రాణ్యాపద్బాంధవులను
సంఘసంస్కారులందు శాస్త్రజ్ఞులందు
నిఖిలపూజ్యులయందును నిన్నుఁ దాల్చు
వాఁడె నీతిమంతుండు విశ్వాసగుణమ! 9

పాశ్చాత్య గ్రంథాలయములు

పిశేషి సూర్యప్రకాశరావు గారు

పాశ్చాత్యదేశము లన్నియు మాతృదేశముకన్న నెన్నో యుగములు నాగరకత కలిగి యలరారుచున్న వన్న యంశము సర్వజనవిదితమే. ఏ యంశమును బట్టి నాగరికత కలిగిన దని యెన్నవచ్చును? దేశముల భాగ్యమును బట్టియు ముఖ్యముగా దేశయోగ్యులను బట్టియు వాని యాధిక్యమును బట్టియు మనము నిర్ణయింపవలసి వచ్చుచున్నది. దేశముయొక్క యౌన్నత్యమును నిర్ణయించుటకు ముఖ్యసోపాన మా దేశముయొక్క విద్యాభివృద్ధియే. విద్య నెక్కడ నభ్యసింపవలెను? ఎంతవరకిట్లు చేయవలెను? ఏ విధమున నేర్చుకొనవలయును? కావలసిన పరికరము లేమో యని యెంచుక యోచింపవలయును. విద్య నభ్యసించుటకొఱకు పాఠశాలలు నిర్మింపబడినవి. పాఠశాలల విడిచిన పిదప కాని, కళాశాలలను వదలిన పిదప కాని విద్య పూర్తియైన దనుట తప్పు. విద్య పూర్తి కాలేదు. మన మభ్యసింపవలసిన విద్య యింకను మున్నది గాని యంతటితో నాగిపోలేదు. ఆ సోపానమునకు విద్యకు ముఖ్యసాధనములు గ్రంథాలయములును పత్రికాప్రదర్శనములును. పాశ్చాత్యదేశములం దెంతయును విద్యాగరిమ యని మనకు తెలిసినప్పుడు అక్కడ నెప్పటికి గొప్పగొప్ప గ్రంథాలయములు మొదలగునవి యుండక తీరవలయునని మనకు తోచును. నిశ్చయముగా నక్కడనే సమస్త మెక్కువ గ్రంథాలయములు కలవు. ఇంగ్లండు కంటెను పాశ్చాత్యదేశములగు హంగెరీ, జర్మనీయా మొదలగు, ఇన్ని దేశాల, ప్రతిదేశమందును ప్రతిగ్రామమందును ప్రతి గృహమందును గ్రంథాలయము లున్న వన్న నతిశయోక్తి కాదు.

ఇంగ్లండు

ఇచ్చట ప్రతిగ్రామమునను వందలకొలది గ్రంథాలయములు కలవు. అన్నియు ప్రభుత్వమువారిచే నెలకొల్పబడి పోషింపబడుచున్నవి. కొన్ని చిన్న సంస్థలనుండియు భాండాగారము లింగ్లాండు దేశమున వృద్ధినొందుచున్నవి. ప్రపంచమందుండెడి గ్రంథాలయము లన్నిటిలో నగ్రగణ్యమైన భాండాగారము లండను నగరమందుండెడి బ్రిటిషు మ్యూజియమునం దున్నది. అందు 2,000,000 అచ్చు గ్రంథములును 56,000 వ్రాత గ్రంథములును కలవు. అందు రాజకుటుంబముయొక్క భాండాగారము కూడ చేర్పబడి యుండుటచేతను, ముఖ్యముగా సర్ ఏన్థని పానిజి గారి స్వార్థత్యాగముల వలనను, ఆయన యోగ్యతల వలనను ఆ భాండాగార మంత యభివృద్ధి నొందియున్నది. పానిజి మహాత్ముడు తన స్నేహితుల నందఱిని గ్రంథములు కొనవలసిన దని సలహా యిచ్చి వారిచే నెక్కువ గ్రంథములను కొనిపించెను. అట్లు 8,400 గ్రంథము లేర్పాటును చేర్చి యుండెను. అట్టి మహాత్ముని ప్రయత్నముల లండను నగరమందుండెడి యీ బ్రిటిషు మ్యూజియము గ్రంథాలయము విలసిల్లుచున్నది. దాని భవన నిర్మాణసౌందర్యము వేఱ యడుగవలయునా? పరిశోధననిమిత్తమై యుపయోగించు గ్రంథము లన్నియు ప్రత్యేకమగు యరలబాటులలో నుంచబడును. వృత్తాంతపత్రికలకు ప్రత్యేకమగు యాసనము లమర్పబడి యుండును. గ్రంథములు తీయువారలు సంగతిని చెప్పిన వెంటనే చదువుచుండినను యెట్టి అల్లరి సంభవించక తన నిండారు ఆవరణసౌభాగ్యము వర్ణింపనలవి కాదు. నాట్య మొనర్చుచున్న ఒక వింత. అది సత్యమే యున్నది. ఆక్స్ఫర్డు నగరమందు బోడ్లియను యను నొక గొప్ప గ్రంథాలయము కలదు. సర్ థామస్ బాడ్లీ గారు సర్వస్వత్వములను నిడిరి. ఇచ్చటనే కాక, యితర నగరములందును ఎక్కువ గ్రంథాలయములు గలవు. దీని కొక గ్రంథకారుడున్నాడు. 1850-వ సంవత్సరములో ఎవార్టు గారు ఇంగ్లండు దేశమునందు "ధర్మ పుస్తకభాండాగారములు" స్థాపింపవలెనని యొక చట్టము సభలలోనికి తెచ్చిరి. ఆ కాలమునుండి ఇంగ్లండు దేశమున గ్రంథాలయాభివృద్ధి జరుగుచున్నది.

ఫ్రాన్సు దేశము

ప్రపంచములోనే గొప్ప గ్రంథాలయము ప్యారిసు నగరమందున్నది. దానికే 'బిబ్లియోథిక్ నేషనల్ లైబ్రరీ' అని పేరు. అందు 15,50,000 అచ్చు గ్రంథములును 50,000 వ్రాత గ్రంథములును కలవు. ఫ్రాన్సుదేశమున నింకను నాలుగు గొప్ప గ్రంథాలయములు కలవు. (1) సెయింటు జెనీవియా (2) దిఆర్సెనాల్ లైబ్రరీలు తిరుగుచున్న ఆ గ్రంథాలయములకు ప్రసిద్ధికెక్కిన 4 ప్రఖ్యాతమైన లైబ్రరీలు ఫ్రాన్సు ప్రభుత్వమువారిచే స్థాపింపబడిన భాండాగారముల సంఖ్యను పెంచి వృద్ధి చేసిరి. అంతకుముందు తమ క్రైస్తవ మతాలయములలో గ్రంథాలయములుండుచుండెను. 1617-వ సంవత్సరమున 'ప్రతి గ్రంథకర్త తన గ్రంథముల ప్రతులను భాండాగారముల కర్పింపవలెను' అని యొక చట్టము జారీ చేయబడెను. ఇవ్విధమున ఫ్రాన్సుదేశము గ్రంథాలయ విషయమున ఇంగ్లండు దేశమునకు తీసిపోక యున్నది.

అమెరికా

అమెరికాలో సుమారు 10,000 గ్రంథాలయములు కలవు. దీనికి ప్రభుత్వమువారి సహాయమున్నది. పాఠకుల కత్యంత సౌకర్యము కలిగించుటకై భాండాగారములు ప్రతి పల్లెయందును కూడ నెక్కువగా నుంచెను. ఒక పల్లెటూరునందొక గ్రంథాలయము స్థాపింపబడిన దనిన, పైవారే కాదు ఆ గ్రంథాలయస్థాపకులకు కొంత మూలధన మిచ్చి దాని పురోవృద్ధికి సాయపడెదరు. ఒక్క ధనసాహాయ్యమే కాక, వాక్సహాయమును చేయ నధికము నొసంగెదరు. భాండాగార మేవిధముగా కట్టవలెనో ఏ విధమున దానిని పరిపాలింపవలెనో ఏ విధముగా గ్రంథములు సేకరింపవలెనో ఎట్టి గ్రంథము లుంచదగినవో ఏ విధముగా గ్రంథాలయము లలంకరింపబడవలసినదో ఏ విధ మగు దేశోపకారము

నకు గ్రంథాలయము నుపయోగింపఁబడవలెనో ఎట్టి గ్రంథాలయముగ పరిణమింపవలెనో ఏ పెద్ద గ్రంథాలయమునకు శాఖగా నేర్పడవలెనో ఎవరిచే పరిపాలింపఁబడినచో అత్యున్నతదశకు గ్రంథాలయము వచ్చునో, వెయ్యేల, పై యధికారులు ప్రతి గ్రంథాలయమును తమదిగా భావించి యన్ని విధములను తోడుపడెదరు. పై యధికారులంత యాతురతతో అసమాన మైన శ్రద్ధతో పాటుపడుచున్న పరదేశప్రజలు గ్రంథాలయోపయోగములు తెలిసికొని పుస్తకాలయస్థాపనమునకు కడంగకుందురా?

అమెరికాయందు సంచారగ్రంథాలయములు విరివిగా కలవు. గ్రంథాలయము లన్నియు దొరతనమువారిచే పరీక్షింపఁబడుచున్నవి. న్యూయార్కునందు ధర్మసంచారగ్రంథాలయములు గలవు. వాని యన్నిటికిని కేంద్రముగా సెంట్రల్ లైబ్రరీ యని యొక పెద్ద గ్రంథాలయము గలదు. దాని శాఖలుగా 65 భాండాగారములు గలవు. ఇట్లే అమెరికాయందు ప్రధానగ్రంథాలయములు నతికొన్ని యుండి, శాఖలుగాను ఉపశాఖలుగాను పుస్తకాగారములు గలవు. బోస్టను నగరమందు పెద్ద గ్రంథభాండాగార మొకటి గలదు. న్యూయార్కునందుండు ప్రధానగ్రంథాలయముయొక్క పొత్తముల సంఖ్య 14,00,000. ఇట్టి సంచారగ్రంథాలయము లుండుటవలన ప్రజలకు పెక్కు లాభములు గలవు. ఒక యూరనుండు గ్రంథాలయముయొక్క గ్రంథములు ఇతర పురవాస్తవ్యు లుపయోగించియు నతియొక గ్రంథాలయపు క్రొత్త పొత్తము లీ నగరపు ప్రజ లుపయోగించియు ఇత్యాధమున గ్రంథవ్యాపనమై, దేశమందుండు అన్ని గ్రంథాలయముల పొత్తము లన్ని నగరముల ప్రజలు గూడ పరిశీలించుట కనుకూలించుచున్నవి. ఇట్లు ఒక గ్రంథాలయపు పొత్తములకే కట్టుబడక యుండక యన్ని పొత్తములు పఠించుట కనుకూలించుటంజేసి సంచారగ్రంథాలయములు మిక్కిలి లాభకరముగా నున్నవి. అమెరికాయందు చందాలను ప్రోగుచేసి గ్రంథాలయములను పోషించు సలహాను మొదట బెంజమిన్ ఫ్రాంక్లిను గారిచే నారంభింపఁబడినది. యునైటెడ్ స్టేట్సునందు వివిధశాఖలకు నుపయోగించు గ్రంథాలయములు కలవు.

జర్మని

ఈ దేశమందు కూడ గొప్పగొప్ప గ్రంథాలయములు గలవు. జర్మనీదేశము గ్రంథభాండాగారములకు పుట్టినిల్లనఁబడును. ఇక్కడ నాలుగు తరగతుల గ్రంథాలయములు గలవు (1) రాజ్యతంత్రముల కుపయోగించు పుస్తకాలయములు (2) యూనివర్సిటీ గ్రంథాలయములు (3) నగరగ్రంథాలయములు (4) జనసామాన్యమున కనుకూలించు పుస్తకాలయములు. మొదటి రెండు తరగతుల పుస్తకాలయములు జనసామాన్యమునకు గాక పండితజనుల కెక్కు డుపయోగకరములుగ నున్నవి.

బెర్లిననగరమందు రిజిస్టరు కాఁబడిన గ్రంథాలయముల సంఖ్య 268. తదితర మైన గ్రంథాలయము లెన్ని కలవో మనకు తెలియదు. ఆ నగరగ్రంథాలయములలో బెర్లిను రాయల్ గ్రంథభాండాగారము మిక్కిలి పెద్దది. 1699-వ సంవత్సరము మొదలు ప్రచురణమునకొక్క ప్రతి చొప్పున గ్రంథాలయము లన్నింటికిని ఇచ్చున ట్లొక చట్టము సామాన్యము చేయఁబడెను. ఆ రాయల్ గ్రంథభాండాగారమందు 12,30,000 అచ్చు పుస్తకములు 30,000 వ్రాఁత గ్రంథములును ఉన్నట్లు తెలియవచ్చుచున్నది. ఆ గ్రంథాలయమున ప్రతి సంవత్సరమునకు 11,326 వారును. దీనిని బట్టి యా భాండాగార మెట్లు పోషింపఁబడుచున్నదియు ఎంత మందలనిచ్చి గౌరవయుక్తమైనదియు ఎట్టిదశయందున్నదియు సూచింపఁబడక పోదు. ఇక్కడ బెర్లిను నగరమం దీ భాండాగారమే కాక, యూనివర్సిటీ గలవని యిదివరకే చెప్పియుంటిని. తదితరనగరములందును గ్రామములందును సుప్రసిద్ధము లైన గ్రంథాలయము లనేకములు కలవు.

ఆస్ట్రియా

వియన్నా నగరమందు ఇంపీరియల్ గ్రంథభాండాగార మని యొక పెద్ద గ్రంథాలయము గలదు. అది మూడవ ఫ్రెడరిక్కు గారిచే 1440 సంవత్సరమందు స్థాపింపఁబడినది. అందు 10,00,000 అచ్చు గ్రంథములు గలవు. వార్తాపత్రికలు మొదలగువాని చదువుకొనుటకు వీలగు ప్రదేశము లనేకములు కలవు. ఆ స్థలములు ప్రతిదిన అక్టోబరు మొదలు [illegible] పగలు 9 గంటలు మొదలు రాత్రి 8 గంటలవరకు తెఱచియుంచఁబడును. మిగిలిన నెలలయందు గొంచెము తక్కువ కాలముగలవరకు తెఱచి యుంచఁబడును. మొత్తముగా [illegible] గ్రంథాలయము నగరవాసుల నాకర్షించుచు గౌరవింపఁబడుచుండును. ఆస్ట్రియా దేశమందు కూడ పెక్కు గ్రంథాలయములు గలవు.

ఉపసంహారము

ఓహో! యాంధ్రసోదరులారా. వితరించితిరా పాశ్చాత్య గ్రంథాలయముల పరిస్థితి. ఒక్కొక్క నగరమందుండు గ్రంథాలయముల సంఖ్య యైనను, మన యాంధ్రదేశ మంతయు మునుపొకండు జిల్లాలు కలిపినను మన గ్రంథాలయముల సంఖ్య సరిపడుట లేదు. మన దేశమందు లెక్కకు 160 గ్రంథాలయములు మాత్రమే నుండీ యున్నవి. ఇందు గురుతింపఁదగిన లాభిదాతలు సంఘశక్తులు మొదలగు పుస్తకములు కలిగి సంఖ్యను వృద్ధిచేయు గ్రంథాలయములు కొన్ని, గ్రంథాలయములకు నీయములు విధించి పనిచేయు గ్రంథాలయములు కొన్ని, ఉత్సాహము వచ్చినప్పుడు కష్టపడి పనిచేసి తదితరసమయములందు పండియుండు గ్రంథాలయములు కొన్ని, ఈ విధముగా మన దేశపు గ్రంథాలయము లలరుచున్నవి.

పాశ్చాత్యగ్రంథాలయములందు లక్షల కొలఁది కోట్ల కొలఁది గ్రంథము లున్నవి గదా, 'లక్ష్మణమూర్ఛ కలస్వప్న కథలు మున్నగు చిన్న పుస్తకములు తప్పక సంఖ్యను పూర్తి చేయుచున్నవి' అని యిప్పటికిని తలఁపవలదు. ఇట్టి గ్రంథము లచట లేనే లేవని విజ్ఞానసర్వస్వము లన్నియు ఘోషించుచున్నవి. ఒక్క భాండాగారమునకు మనము పోతివేని, ఒక పెద్ద గ్రంథపఠనమును పొందగాంచిన ట్లుండును. నిశ్చయముగా సరస్వతీదేవి యచట తాండవమాడుచున్న ట్లుండును. పాశ్చాత్యగ్రంథాలయముల యున్నతదశ చక్కఁగ పర్యాలోచించి మన దేశమందుండు గ్రంథాలయములను వృద్ధిపొందింపఁజేసి యాంధ్రమాతకు శుభమును చేకూర్చుఁడు!

మిత్ర నిరూపణము

శర్మానందగారు

తెలిసి కష్టంబు గోరెడి కలిమి లేదు
కలిమి నష్టంబు కష్టంబు గాదు భువిని
బలిమి పోయిన కష్టంబు ప్రబల మగుచు
అష్టకష్టములకు మిన్న యగును ధాత్రి.
మఱి మెఱుంగక నిరతంబు హితము గోరి
హితము నొసఁగుటయు తాటస్థ్య మతికఠినము
పరుఁగ శత్రుత్వ మబ్బుట బాధపడుట
పూర్వనిర్బంధవిచ్ఛేదపూర్తి గనక
సగము మచ్చిక యేహ్యాతి సగము పగయు
కొంత మోమోటము రవంత చింత యింత
శాంతి రాహిత్యదుఃఖ నితాంతభ్రాంత
మదియు కొంత తారసిలు, అసంలిఖేద
వాద సందిగ్ధ సంసిద్ధి వచ్చు నదప.
స్వహితులతోడ సౌదంబు చేరు టెట్లు
గతికి దూరుల మగుటయే కాక యెందు?
హితులు గలరయ్య వ్యర్థసంగతి గదయ్య.
హితులు లే రంచు నిచ్చలు వెదకి వెదకి
పరమగుణలుబ్ధ నొక్కని పరహితునిఁగ
తలఁచి గ్రహియించి హృదయంబు దాఁచలేక
గుట్టు వెడలించి మనసును గోసి యిచ్చి
కుడిచు వెంగలి యగు లేశదోషవృత్తి!
అదియ ప్రాకృతహితుల మర్యాద సుండు.
హితుఁడు లేకున్న కష్టంబు; హితుఁడు గల్గి
వృత్తి గలియని కష్టంబు, వృత్తి గలియ
కార్యగుణగతి కష్టంబు; కార్యగతుల
పాలు గొనుటను కష్టంబు, పాలుగొన్న
కనకవిధ జనకష్టంబు; కనకమునకు
మున్న విమయేచ్ఛ కష్టంబు, మోహబంధ
బంధురాపేక్షబంధితబాంధవంబు
ఘోరనరకంబు, స్నేహంబు ఘోర భవము.
హితునిఁ గానక వివిధసంగతులు తడవి,
విసిగి వేసారితి ననర్థవిషయ మగుట.
కొట్టకొస కట్టులే నొక్క గుట్టు దెలిసి
లోన గాంచితి నొక్కని లోభి గాని
పరమకల్యాణగుణగణప్రౌఢుని వి
శేషగాంభీర్యభావుని చిన్మయునిగ.
చూఁచితిని గాని చూచిన చూపు గాదు,
తలఁచితిని గాని తలఁచిన తలఁపు గాదు,
వలచితిని గాని వలచిన వలపు గాదు,
కొలిచితిని గాని కొలిచిన కొలుపు గాదు,
వాని రూపవిశేష మెవ్వానికి లేదు,
వాని గాంభీర్యవృత్తి యెవ్వానికి లేదు,
వాని శాంతస్వభావ మెవ్వానికి లేదు,
వాని నిత్యానిదాన మెవ్వానికి లేదు,
తలఁచి చూచితి వలచితి కొలిచి తేను.
లోనఁ గాంచిన వాని నీ లోకమందు,
చూడఁదలఁచితిఁ గాని యా చూపు వేఱు
బాహ్య మాంతర్యమునఁ జొప్పి వస్తుజగతిఁ
బాఱఁజూచితి, నా మిత్రు ప్రతిభ గంటి
ఏమనం దా మహాత్ముని ప్రేమ? యొకట
ప్రతిఫలింపం లేదు? శుభ్రప్రభావ
మేని మోహింపఁజేయదు? ఎందుఁ గన్న
నొక్క స్థానంబు మాత్ర నా ప్రక్క నిలిచె;
దాని నా నేర్పు కొలఁదిని దనివి దీఱ
నాదు లోకంబునకుఁ దెల్పి నాదు వంత
మాన్పుకొన నెంచితిని మైత్రిమహిమఁ దలఁచి.
జీవు నెడ జీవి నిర్లిప్తభావచిహ్న
కళలయందున కళ వాఁడు గానమందు
రూపమందున తేజంబు రుద్రభూమి
యందు భయమును భ్రాంతియు నైనవాఁడె
తెలియఁబడినట్టి హితుఁ డని తెలుపవలెను.
రూపు లన్నియు తనయందె రూఢి నిలిపి
రూపు లన్నియు తానయై రూఢి నిలిచి
రూపులకు రూపియై తన రూపు చెడని
రూపరహితుఁడె హితుఁ డని రూఢ మయ్యె.
హితుఁ డనఁగ వాఁడె సర్వసమ్మతుఁడు వాఁడె,
బంధుగులు వాఁడె పితరులు భ్రాత వాఁడె,
సర్వమును వాఁడె, కలఁ డన్న సామి వాఁడె,
పరుఁడు స్వత్వంబు వాఁడె, యెవ్వాఁడు లేఁడు.
మాంసపిండంబు మనిసిగా మార్చె నెవఁడు?
గ్రుడ్డులో సాన పెట్టగాఁ గూర్చె నెవఁడు?
స్వేదమున జీవకోటిని జేర్చె నెవఁడు?

బీజముల భూజములు చేసి పెంచె నెవఁడు?
వాఁడె హితుఁ డగుఁగాక, యెవ్వాఁడు గలఁడు?
పసులలో వింత జ్ఞానంబు పఱపువాఁడు
రాలలో రత్నరాశిని రాల్చువాఁడు
నీటిలో నగ్గి పుట్టించి నిలుపువాఁడు
చెట్లలో పెగ్గె లెన్నియొ చేర్చువాఁడు
సుఖము దుఃఖంబు నొకరీతిఁ జూచువాఁడు
సుఖము దుఃఖంబు తనయందె నూచువాఁడు
సుఖము దుఃఖంబు తానుగాఁ జూచువాఁడు
సుఖము దుఃఖంబు వేఱుగాఁ జూపువాఁడు.
పాపపుణ్యంబు లొక్కటఁ బఱపువాఁడు
పాపపుణ్యవిభేదంబుఁ బాపువాఁడు
పాపమే పుణ్యమనిపించు ప్రజ్ఞవాఁడు
పాపమును పుణ్యమును గాని ప్రతిభవాఁడు
కాఁడె, కల్యాణరూపుఁ డఖండుఁ డతఁడు!
రెంటి తాఁ జూపి యెది గాని రీతివాఁడు
రెండు తా నౌచు నెది గాని రీతివాఁడు
లేఁ డనెడువాని కెందును లేనివాఁడు
కలఁ డనెడువాని కన్నింటఁ గలుగువాఁడు
కలఁడు హితుఁ డిఁక ననుకంప గలుగ నేల?
కష్టముల తెచ్చు తండ్రి జగాన లేఁడు.
జగములకు తండ్రి కష్టంబు సలుపఁబోఁడు
కష్టమున నిత్యసుఖమును గట్టువాఁడు
గట్టివాఁ డంతవాఁ డెందుఁ గలుగఁబోఁడు
ప్రబలహితుఁ డాఁడె నాపాల, బాస లేల!

స్వప్నము

మైనముపాటి హనుమంతరావు గారు

భావమునందు కల్పన లపారము లౌటయు మెల్లమెల్ల గో
దావరి శీకరాంబుతతి దాన జనించు సుగంధసంపదల్
చేవ నడంప మెల్లమెలఁ జేరుచు శ్రాంతుల కెంతొ సంతసం
బావహిలంగఁ జేయు బవనాళి చెలంగెడు చోటు చేరితిన్. 1

ఉ. వన్నెలకెల్లఁ దండ్రి యగు భానుఁడు మున్నిడినట్టి సంపదన్
సన్నని బంగరుం గిరణజాలము మూలమునన్ గ్రహింపఁగా
మన్నన లంది వానియెద మానకయుండు మిళిందబృందముల్
కన్నులు గానరామి నల కంజగృహాంతరసీమఁ దూఁగఁగన్. 2

ఉ. దూరగతుండు మిత్రుఁ డిఁక దూరమె కా విజయాప్తి నీకు? నీ
ఘోరము చూడఁజాల మని కుందుచు దిక్కులు మోము నల్లనై
దూరము లౌట, నొంటి యయి దుఃఖమునన్ జనుచుండె గౌతమీ
వారిజకోమలాంగి మది స్వస్థితి మెల్లఁగఁ జింత సేయుచున్. 3

ఉ. ఒంటివి గావు నే నిచట నుంటిని; నే నిట నుంటి, నే నిదే
యుంటిని గొంత దూరమున; నుంటిని నే నఱమైలు దూరమం;
దొంటి నటించుఁ జింతిలకు ముల్లను నించక చిక్కఁబట్టు మా
జంట వసింపు మన్న గతి సన్నని దివ్వెలు దోఁచె నొకలన్. 4

ఉ. పందురకమ్మ! యెల్లర కవార్యమ కర్మఫలం బశాశ్వతం
బెందుకు జీవన మ్మనుచు నెప్పుడు బుద్బుదపాళిఁ జూపి మా
యందఱ చిత్తవేదనల నారుచుచుండు సుధీమతల్లి! నీ
కెందుల కిట్టి పామరత? యీ తగ మ్మాని ముదమ్ము నందుమా. 5

ఉ. అమ్మరొ! కష్టముల్ నిలుచునా కలకాలము? నీ తరంగసం
ఘమ్ములు సాంధ్యకాలమునఁ గష్టసుఖమ్ములు క్రిందుమీఁదు కా
నిమ్మగఁ బీటవెట్టుకొని యొప్పుడు నిల్వ నటించుఁ దెల్పవే?
నెమ్మది చిక్కఁబట్టు; నగు నీ విజయాప్తి యినప్రభాప్తితోన్.

ఉ. కాలము మంచి దైన తఱిఁ గ్రన్నన దగ్గఱి, భిన్నమైన నా
కాలము దూరకొంచుఁ గడఁగాఁ జనువారల కేల యేడ్వ? నీ
పాల వసించి కల్పన లపారముదమ్మున నిన్నుఁ గొల్చు నా
జాలరిబండ్లఁ జూచికొని సాధ్విరొ! దుఃఖము లో నడంపుమా. 7

శా. నానానూతనభావనాతతికి లోనై కన్నులన్ మూయ నా
కా నవ్యాద్భుతగౌతమీవిమలకూలామోదసంతుష్టి నెం
పూనన్ నాదు మనంబున న్విడిచి తా నొందెన్ లసద్దివ్యసం
తానానూనమనోజ్ఞగానకలనాతత్త్వంబు నాలించుటన్. 8

సీ. తమ్మిరేకుల మార్దవమ్ము నెమ్మి యొనర్చు
మిసిమి బంగరు చాయ మేను లమరఁ,
గల్లుఁబూవుల సౌరు జల్లులాడఁగఁజాలు
దళిపంపుచాల్ తళ త్తళల నీన,
మై నలందిన మృగీమదసౌరభంబులు
గంధవహాఖ్యాతి కరముఁ బెంప,
కరపల్లవంబులఁ గైసేసి మొఱయించు
వీణాదిరవములు వీను నిండ,

లసదలంకారవరరత్న గాజికాంతి
పుంజముల నల్లదలఁ జిమ్మ, పుష్పశర్వ
రిగుప రయుగలిఁ జను దమ్మికొరయ లసంగఁ
గొమ్మ గని దను మంజెడి దివమ్ము నంగు. 9

తే. రత్నకాంచీరవంబు తాళముల రవము
పంచమస్వరగానంబు బహువిపంచి
కానినాదంబు లీనమై గంధవహునిఁ
గలసి విస్మయత్వమ్మున నిలను ముంచె. 10

ఉ. నల్లని పబ్బులందు లలనామణు లెల్లను మర్దళధ్వనుల్ [చిల్
కొల్లగఁ జేయుచుక్ జనఁగఁ గ్రొత్త మెఱుంగులు నాఁ బసారు
మెల్లని చంద్రగర్జ లన మేలగు వాద్యరవంబులుక్ దాక్
జల్లని గానవృష్టి జనసంతతి కెంతయు సంతసం బిడెక్. 11

మ. ప్రథమరథ్యానము సెసి కీటకము దివ్యం బైన రీలంబరా
పమునుం జెందు గతిక్ పదీయసురదతీవారంబు సంగీతసా
రసుధాంబుసమూహపానవశతక్ బ్రాప్తించె నవ్వేళ నా
కసలం బైన నదీయశక్తిఘనవం బద్యాన్ని! ఏం తోఁచ నా. 12

తే. అంచ రెక్కల కెనయగునట్టి రంగు
పతుములు గల్గి యా వాయుపథమునంగ
రివ్వురివ్వనఁ బారు నా జవ్వనులనుఁ
గాంచి నాకును గల్గెఁ బక్షిద్వయంబు. 13

ఉ. నేలను వీడి యొక్కడు కరిగి లేనఁగ లేనియట్టి నే
నా లలనావతంసముల యందున నభ్రపథమందు రివ్వనక్
గూలికవోలెఁ బోఁగలుగ దోషము నాకది మిన్ను ముట్టె, ధా
గాళము నయ్యె నాదు గౌరవం బదేమి మహాప్రభావమో? 14

తే. కాలమున కనువైన గానములఁ గూర్చి
వాద్యముల మేళవించి యవ్వారిజాక్షి
వివిధగీతములను గాదఁ వేళ నట్టి
గీతములె నేను బాడిన భాతి దోఁచె. 15

తే. అతులగానసుధాంబుధి గలవార్ధి
మునిఁగి తేలుచు నా సకలము ముదము వింత
బాడు గీతంబులను నేను పాడినట్టు
లెంతొ సంతుష్టి నందుచు నిత్యమైన
సృష్టి యంతయు మఱచితిఁ జిత్తగతిని. 16

ఉ. అంచలగుంపువోలె గగనాంగణమందునఁ బోవుచున్న యా
కాంచనసుందరాంగులను గాంచినయంతనె చిత్త మెల్ల మో
హాంచిత మౌ నటన్న, నిఁక నద్భుతగానవిలాససంపదక్
గాంచిన నా మనం బెటులు గాంచును నిర్మల శాంతభావముక్?

ఉ. మేఁకల గొఱ్ఱెపిల్లలను మేపుచు గుట్టల మిట్టలక్ గుజా
నీకవిశాలశాఖల వనీతలమం దలరారునట్టి యా
జ్ఞాకరపాలికాజాలముల హాయి నెల్లలు వేణునాదముల్
ప్రాకటలీలఁ జేయ నది యాగ్రహవాద కెంపరి కుంకనే? 18

చ. చిటపట తాళరావములఁ జేయుచు దిక్కుని నిక్కఁ బట్టుచుక్
ఘటితు నొకింత గని పెను హాయిలఁ బాడుచు రాత్రివేళ నాఁ
కటికవెతి నార్పఁ గోటికయి గల్లనఁ జెల్ల సంగీతము య
క్కటనిధు లైన చిత్తురుల గానము మోహనకారి గాదొకో?

ఉ. లంబుర మీటి గుమ్మెటలు దట్టుచు సంగములందు వస్త్రముల్
డంబు గెలంగఁ జిందులు ద్రొక్కుచు మ్రొక్కుచు బూర్వరాజ
కంబాల చక్రచక్రము కల్పితరీతిని బాడునట్టి యం [లో
గంబుల గాథవైఖరియుఁ గాదొకొ లోకవిమోహనం బొగిక్? 20

ఉ. కత్తియు డాలు చేతఁ గొని కర్తయు గమ్మునఁ జెంగు బెంచుగాఁ
దిత్తియుఁ బంబలుక్ దనరు దిక్కలితం బగు మేళమై తగక్
జిత్తము చిత్తి ముగ్గ వారి చిన్మయ మూపవిక్రియ చాను నా
పత్తులు గొల్ల పాటలను మూర్ఛవ మింపొయు నుండకుండునే? 21

ఈ మనసులో శాస్త్రబద్ధ మయి క్రాలక తేకయము చెంగను లేక, పా
టక గుణ భా...కను ... ... కన్నత్తి నలుగు గానమే
మనసుల గరంచఁ జేయునెడ, మంగళకలకంఠి కన్యనం
... సకలాంగయము నై ... ... గానంబు మిం కేమి సేయునో?

ఉ. సందలఁ బ్రద్దుప్రద్దునను నూనెపు ... ముంగిళ్ళ పాలు ద్రావి
పొందరి కావ్యలంబుల మహోద్ధతి మై గనుగొంచు తేయుచుక్ [యిం
సందడి నేయు ... లుగ ... ల్లని గానసుధానసేవనక్
బొందు సుఖం బదెక్కడిక తోషము నాపలయంగ నోపనే? 23

ఉ. గానము నెయ్యపేరిమి యిగానసుధా నవిపం నక్ వగ
నానముదమ్ము నందవమ్ము ... గొక్కడి కంక నేమొ? యి
వ్వానిది వ్యర్థజీవనమ్ము, వానిఁ దలంప నసుంబుగ కల్గు న
న్మానవు కృత్యముల్ ... మానుపముల్ క్షయకారణంబు గా.

చ. అను తలపోతలక్ దరిగి హాయిగ నా సుదతీలలామలక్
గనుచుఁ దదీయగానఘనగాఢముహాంబుధి నోలలాడు చి
ట్లని వచియింపరాని సుహదారవ మొంద డాగె నాలకించి ఁ
ల్లన నొడ లెల్ల మేల్కొనితి నమ్మక మౌ కల మాయ మాటచేక్.

మ. తొలి నేఁ గాంచిన సైకతస్థలములే, దూరంబునక్ గానమో
సలిలంబందునఁ దేలు నౌకలె, ఘనచ్ఛందంబు నద్దంబుగాఁ
గల సుందానిలపోలిసంతతులె, నక్షత్రాన్వితం బైన ది
వ్యల సద్వీథియె గాని జేవవనితావారంబు గాన్పింపదే. 26

మ. అని హాస్యాంతక వీళ్యరంకు మది నత్యంతంబుఁ జింతించు చా
ఘనసంగీతసుధాప్రవాహమునఁ జొక్కంజేయఁగా మిత్రులక్,
దనరక్ గూర్చిన స్వప్నగాథ; నది యీ ధాత్రీస్థలిక్ సర్వహృ
ద్వరయంగాత రమామనోహరకృపాదంచత్సుధాదృష్టులక్!

పౌరగ్రంథాలయములు: బాలశాఖ


సూరి వేంకటనరసింహశాస్త్రి గారు, బి. ఏ.

ఒక మనుజుని ప్రవర్తనను గూర్చి మనము తెలిసికొనవలయు నన్న, 'ఆ మనుజుఁడు ఏ వంశపువాఁడు? ఆయన చెలిమి చేయు చెలికాండ్రెవరు? ఆయన చదువు పుస్తకము లెవ్వి? ఆఁడు ఆట లెవ్వి? పాడు పాట లెవ్వి? ధరించు వస్త్రము లెట్టివి? నివసించు గృహస్థితి యెట్టిది?'—ఇట్టి బహువిషయములపై మన బుద్ధి ప్రసరించును. కావున మనుజుని మంచి మార్గమునకో చెడ్డ మార్గమునకో త్రిప్పుటకు పైని చెప్పిన విషయము లన్నియు కొలఁదిగనో గొప్పగనో తోడ్పడు నను మాట తేలుచున్నది. ఇందును బట్టి సన్మార్గవర్తినిగా చేయుటకై పైని చెప్పిన పరిస్థితులు నిర్దిష్టముగా నుండవలయు ననెడి యంశము తేలుచున్నది. ఇఁక నీ పరిస్థితులను నిర్దుష్టముగా చేయుట యెట్లు? ప్రతి మనుజుఁడును తన మనస్సున కిష్టములగు పరిస్థితుల నే సృష్టించుకొనుచున్నాఁడు. ఇష్టము అలవాటుపై నాధారపడియున్నది. అలవాటు అనఁగ చిరకాలాభ్యాసమువలన మనుజుని సంకల్ప ప్రసారణ అంతగ లేకయే కార్యాచరణకు ప్రేరణ చేయునది. ఈ యలవాట్లు చాలవఱకు శిశువుయొక్క మెదడు కణములపై వెలుపలినుండి జ్ఞానేంద్రియము మూలమున వచ్చు అనుభవములను అతిసునిశితముగ గ్రహించెడి పసితనమున ప్రారంభమగుచున్నవి. ఇంతే కాక, జన్మాంతరములయందు ఏర్పడి అనుభవించిన యనుభవములతోఁ గూడ శిశువు భూమిపై నవతరించుచున్నది. కావున శిశువునం దిమిడియున్న శక్తులు అనంతములు, అసంఖ్యాకములు. ఈ శక్తుల నన్నిటిని జాగరూకతతో సద్వర్తనగ సన్మార్గమునకు త్రిప్పి తన్మూలమున శిశువుయొక్క భావప్రపంచమును బాగుపఱచుటయే సరియైన విద్యయొక్క విధి. కావున విద్య యనఁగా పుస్తకములయం దున్న యంశములను గ్రహించి వానిని మనస్సునం దిమిడ్చికొనుటయే కాదనియు మనుష్యులయం దిమిడియున్న యన్ని శక్తులను న్యాయమార్గమున నభివృద్ధి పొందించి తన్మూలమున మనుజుని జీవయాత్రను పవిత్రముగను పురుషార్థప్రాప్తి సాధకముగను చేయునదే విద్య యనియు తెలియుచున్నది. విద్యవలనఁ గలుగునది జ్ఞానము. విద్య ఇంద్రియముల మార్గమున లభించును. కావున జ్ఞానాభివృద్ధి సాధనము ఇంద్రియవ్యాపారములు. పైన చేసిన చర్చ కంతటను ఫలిత మేమని తేలుచున్న దనఁగా మనుజుఁడు పురుషార్థములను సాధింపవలయు నన్న జ్ఞానవంతుఁడు కావలయును. జ్ఞానము విద్య వలన లభించును. విద్య యింద్రియముల మూలమున లభించునదై యున్నది. కావున విద్య యింద్రియవ్యాపారములమీఁద నాధారపడి యున్నదని తేలుచున్నది. ఈ యింద్రియవ్యాపారములను సరియైన మార్గముల ప్రసరించునట్లు చేయుటయే విద్య. ఇట్టివిద్య పైని చెప్పఁబడిన కారణములను బట్టి పసితనముననే ప్రారంభింపవలసినదై యున్నది. ఈ చర్చ యంతటిలోను మనస్సుకూడ ప్రత్యేకేంద్రియముగా పరిగణింపఁబడినది. ఇంతవఱకును మూలసూత్రముల నాధారపఱచుకొని చర్చ జరుపఁబడినది. ఇఁక ముందు ఇంద్రియవ్యాపారములను శుద్ధపఱచుట యన నేమో దృష్టాంతపూర్వకముగ విమర్శించి ప్రస్తుతవిషయమును పౌరగ్రంథాలయములందలి బాలశాఖకును అట్టి పనికిని గల యన్యోన్య సంబంధములను గూర్చి వివరింపఁబడును.

తత్త్వము ఏ దేశమునందు ప్రచారము పొందిన దైనను ఏ కాలమునందు బోధింపఁబడిన దైనను నిరంతరానసక్తితో అన్వేషింపవలయు ననుగాఢతరమగు వాంఛ కలిగియుండుట, భావనాశక్తిని వృద్ధిపఱచుకొనుట, ధారణాశక్తిని బలపఱచుకొనుట, మనుష్యనిర్మాణమందలి యాశ్చర్యచిహ్నములగు సత్యముల దెసకు ప్రేమ పవిత్రత మొదలగు తత్త్వముల నభివృద్ధిపఱచుకొనుట, ఆత్మసంతుష్టికొఱకుఁ గావలసిన జ్ఞానమును సంపాదించుకొనుట యనునవి పైని చెప్పిన యింద్రియవ్యాపారములకు దృష్టాంతములుగా నంగీకరింపవచ్చును. ఈ యింద్రియవ్యాపారములకు గ్రంథములు చిత్రకళలు అన్యోన్యసంభాషణము ఆటలు మొదలగునవి సాధనములై యున్నవి. పైని చెప్పిన సాధనములను బాలురకు లభించునట్లు చేయుటయే పౌరగ్రంథాలయమునందలి బాలశాఖయొక్క విధి. ప్రాచీనకాలమునందు మన మిప్పుడు చూచుచున్న పౌరగ్రంథాలయములు అందలి బాలశాఖలు మన దేశమున లేకున్నను, ఈ విధులను నెఱవేర్చు ప్రతిష్ఠాపనలు కొన్ని లేకపోలేదు. పొడుపుకథలను చెప్పుకొనెడి యలవాటు మన బాలురకు కొలఁది కాలము క్రిందటివఱకు నుండెనది. పాశ్చాత్యపద్ధతుల ప్రకారము మన దేశమునందు విద్య వ్యాపించిన కొలఁది ఈ యలవాటు మన బాలురయందు రూపుమాయుచున్నది. ఇందువలన భావనాశక్తి వృద్ధి యగును. లోకానుభవము హెచ్చును. రెండవది కట్టు పద్యములను చదువుకొనుట. అనఁగా, ఒకరు చదివిన పద్యము ఏ యక్షరముతో నంతమగునో ఆ యక్షరముతో ప్రారంభమగు పద్యమును రెండవవారు చదువవలయును. అట్లు చదువలేనిచో ఒక యాట ఓడిపోయినట్లు లెక్క. ఇందువలన ధారణాశక్తి వృద్ధి యగుచుండును. మరియు, ఆఁడుపిల్లలచే రచింపఁబడు ముగ్గులయందు కొన్ని చిక్కులు కల్పింపఁబడుచుండును. ఆ చిక్కులు కనుఁగొనఁగలిగినవారికి ఒక యాట గెలుపు. ఇంతియ కాక, వైకుంఠపాళి దశావతారముల యాట మున్నగు నాటలు మన బాలబాలికలు కొలఁది కాలము క్రిందటివఱకును ఆడుకొనుచుండిరి. దీనివలన హస్తకౌశలము ఏర్పడుచుండెను. ఇంతియ కాక, మన దేశపు పిల్లలు కథలు చెప్పుకొనుటయందు మిక్కిలి ప్రజ్ఞావంతులుగా నుండియుండిరి. ఇందువలన


బాలురయందు భావనాశక్తి, కార్యకారణసంబంధము తెలియుట, జ్ఞాపకశక్తి మొదలగు శక్తులు వృద్ధి యగుచుండెను. ఇప్పుడీ యిల వాటు లన్నియు రానురాను నశించినవి. మన మొక నూతనశకము ప్రారంభించితిమి. మన ప్రస్తుతస్థితిని బట్టి మన 'దేశమునందు కొన్ని నూతనప్రతిష్ఠాపన లవతరించినవి. మన దేశమునం దభ్యస్తమగు ధారావాహితపరిజ్ఞానమునకు నష్టము కలుగకుండ ఈ నూతన ప్రతిష్ఠాపనలను మన బాలుర విద్యాభివృద్ధికొఱకు మనమె ట్లుపయోగించుకొందుమనెడి యంశమే ఇచ్చట చర్చనీయము. పౌరగ్రంథాలయములందు బాలశాఖను మహోన్నతదశకు తెచ్చినవారు అమెరికా దేశీయులు. వారినిచూచి బరోడా రాష్ట్రాధీశుండగు గాయక్వాడీ గారు ఈ ప్రతిష్ఠాపనలను తమ దేశమునందు ప్రవేశపెట్టిరి. ఆధునిక పౌరగ్రంథాలయముయొక్క ముఖ్యధర్మము నొకదానిని బాగుగ జ్ఞప్తి యందుంచుకొనినం గాని బాలశాఖకును పౌర గ్రంథాలయమునకును గల అన్యోన్య సంబంధము తేటపడదు. గ్రంథాలయమునకు వచ్చువారికి వారు కోరిన గ్రంథము నిచ్చి వారి వాంఛను తీర్చుటయే కాక గ్రంథాలయము పనిచేయు ప్రదేశమున నివసించెడి యాబాల గోపాలము జనుల యందటి యొక్కయు మనసుల నాకర్షించి వారి జ్ఞానాభివృద్ధికి తోడ్పడుట గ్రంథాలయముయొక్క విధి యని యిప్పుడు సర్వజన సమ్మతముగా నంగీకరింపఁబడినది. అందువలన బాలురకు గూడ పౌరగ్రంథాలయముల యోగిరణలోనికి రానలసినవారైరి. బాలుర విద్యాభివృద్ధికై అమెరికాదేశము నందలి గ్రంథాలయములు బహువిధముల పాటుపడుచున్నవి. అచ్చట బాలశాఖకు ప్రత్యేకమందిరము లుండును. అచ్చటి కొఱకై రెండు మూఁడు సంవత్సరముల కాలము తర్బీతు కాఁబడిన యధికారి యేర్పడియుండును. ఈ యధికారి యమెరికాలో సామాన్యముగా స్త్రీయై యుండునఁట. ఆమె ఒక్కొక్కప్పుడు గ్రంథాలయమున బాలురను చేర్చి కథలు చెప్పుచుండును. మరియొక సమయము పిల్లలలో పిల్లలు కథలు చెప్పుకొనునట్లు చేయుచుండును. బడికిపోయి యుపాధ్యాయుని సాహాయ్యముతో బాలురను గ్రంథాలయమునకు తోడ్కొని వచ్చి వారభ్యసించు పాఠములను చిత్రపటముల మూలమున వారలకు బోధించును. సద్గ్రంథపఠనమునందు వారలకు వాంఛను కలుగఁజేయును. సదసద్గ్రంథ వివేకజ్ఞానము వారి కలవడునట్లు చేయును. గ్రంథాలయములందలి పరికరములను, అనఁగా కేటలాగులు (గ్రంథవిభజన పట్టికలు) మొదలగువాని యుపయోగమును, గుఱించి బాలురకు బోధించును. ఇట్లు బాలురను గూర్చి గ్రంథాలయమున జరగు మహాత్మ్యముతో తృప్తినొందక ఆ దేశమునందలి బాలశాఖాధికారిణి పాఠశాలల కేఁగి అచ్చటి బాలుర కుపయుక్తముగా నుండెడి గ్రంథములను ప్రత్యేకముగా పెట్టెలలోఁ బెట్టి యుపాధ్యాయుల పరమున నొప్పగించుచుండును. ఉపాధ్యాయులు బాలురకు బోధించు కాలమున ఈ గ్రంథముల ప్రాశస్త్యమును గూర్చి బాలురకు బోధించుచుందురు. తరగతులయందు వారికా గ్రంథములందభిరుచి కలిగి వానిని బాలురు చదువుచుందురు. పల్లెటూరునకుఁ గాని గ్రంథాలయమునకుఁ గాని వచ్చుటకు సావకాశము లేని నిరుపేదలగు బాలుర యుపయోగముకొఱకు గ్రంథాలయముల నుండి పుస్తకములు పంపఁబడి అవసరమైనపుడు గ్రంథాలయ సేవకులెవరైన వారలయొద్ద కేఁగి ఆ పుస్తకములనుండి చదువుచుందురు. ఇంతటి యీమహాత్మ్యము, ఆ దేశములోని రాజ్యాంగము ప్రజాధీనము గనుక, జరగుచున్నది. బరోడా రాష్ట్రమునందుఁ గూడ ఇందులో కొంత భాగము కృషి సలుపఁబడుచున్నది.

బాలశాఖకు ముఖ్యమైన పరికరము శాఖాధికారి. ఆయన యొక్క గుణసంపత్తిపై ఈ శాఖయొక్క జయాపజయములు ఎక్కువగా నాధారపడియుండును, అటు పిమ్మట బాలురకొఱకు ప్రత్యేకముగా నేర్పాటుపఁబడిన గ్రంథములు బొమ్మలు ఆటలు మొదలగు వానిపై నాధారపడియుండును. ఈ రెండవ విషయము నందున్న కొఱఁత యెంతెంతయని చెప్పుట కలవి కాదు. బాలుర విద్యను గూర్చి మన మాదరించుచున్న పాతక పాఠ్యపుస్తకములు. ఏ విషయమైనను బోధించిన మన బాలుర మనంబులు వికసించునో యను విషయమును తెలిసికొనుటకు సాధనము మన మింతవఱకును చేసినది లేదు. వారివారి స్వలాభములకొఱకై విదేశీయులును, వారిపై నాధారపడియుండు స్వదేశీయులును ప్రచురించు గ్రంథములే మనకీ విషయమున శరణ్యములు. స్వదేశస్థులు స్వయముగా ప్రచురించు గ్రంథములకు అమ్మకము లేదు. గ్రంథములు కొనుట మన దేశమున కంత యిష్టమైన పని కాదు. ఒకరు గ్రంథము కొనినచో పలువురు దానిని తిరుగవేసి చదువుచుందురు. ఈ కారణమున మన దేశపు గ్రంథకర్తలు దివాలా లెత్తి తిరిగి గ్రంథములను ప్రచురింపలేక చతికలఁబడుచున్నారు. ఈ విధముగా, మన పిల్లలు పసితనమున పరదేశమునుండి వచ్చు దగ్గాలపాలుపోసియెట్లు పెంచుచున్నారో అట్లే, మన బాలురను గూడ విజాతీయుల విజ్ఞానముపైనే శైశవమునుండియు పెంచుచున్నారము. అట్టి పని మన దేశమునకు శ్రేయోదాయకము కాదు. మన దేశపరిజ్ఞానమును బాలురకు బోధించు నూతన గ్రంథములు సులభశైలితో స్వదేశగ్రంథకర్తలు రచింపవలయును. అట్టి గ్రంథములు మన దేశమునందలి పాఠశాలలన్నిటియందును పఠనగ్రంథములుగా ప్రవేశపెట్టఁబడునట్లు ప్రజానాయకులు అధికారులను కోరవలయును. అప్పుడే మన బాలుర విద్య మంచి మార్గమును త్రొక్కుటకు మొదలుపెట్టును. అప్పుడే గ్రంథాలయములయందలి బాలశాఖకు పూర్తియైన ప్రచారణ కలుగును.



పెనామా వస్తుప్రదర్శన శాలయందలి గోపురము

PROFESSOR K RAMAMURTHI'S CIRCUS
(Wonderful High jump feat)



ప్రొఫెసరు కోడి రామమూర్తిగారి సర్కస్
(అత్యద్భుత వ్యాయామ కౌశలము)


KAPPAGANTULA CHANDRAMOULESWARA SASTRI GARU



కప్పగంతుల చంద్రమౌళీశ్వర శాస్త్రిగారు

MR. N. GOPALASWAMI NAIDU Andhrapatrika Artist
ఎన్. గోపాలస్వామి నాయుడుగారు (ఆంధ్రపత్రికా కార్యాలయము నందలి చిత్రకారుడు)

H H R K V PERUMAL RAJAH BAHADUR
2 nd Prince of Karvetinagar



హిజ్. హైనెస్. ఆర్. కే. వి. పెరుమాళ్ రాజా బహద్దరు గారు (కార్వేటినగరము)

ప్రధాన పౌరప్రశంస

కాళ్లకూరి గోపాలరావు గారు

శ్రీప్రకాశ విరాజమాన!
ప్రజాహిత కలకలంశప్రవర్ధమాన!
ప్రమదాన్య! ప్రజానుజశ్రేష్ఠివర్య!
శ్రీజగన్నాథ నిన్ను రక్షించు గాక! 1

క. శ్రేష్ఠివడవ నీవు పై శవద్ధృతి గనినట్టి యాంధ్రబృందమునందున్,
జ్యేష్ఠుఁడవు గాకపోయిన, శ్రేష్ఠుఁడవని గౌరవింపఁ జెల్లదె నిన్నున్

తే. నిన్ను గౌరవించుటన్నచో, తముఁ దాము
గౌరవించుకొనుట గాదె యరయ?
గౌరవనంబువారి పరమున నీ సూక్తి
సార్థమనె మణయ్యగాంతవాఁడు. 3

తే. ఆర్య వైశ్యసంఘాతిథ్య మందినావు;
ఆంధ్రసభవారి యాతిథ్య మందినావు;
పురజను లెంపిటో చేసిన పున్నవలను
గాంచినావు; వసి మనసు లుంచి గినుకు విని. 4

ఉ. సత్యగుణాఢ్య! యెంతటి నీ సంపతి యున్నతిఁ గాంచుచున్కి, దృ
క్పథ్యముగా గ్రహించి, తన పట్టఁగరాని ముదంబు త్వద్యశః
పార్వణ చంద్రికాభ మయి పర్వఁగ, నీ కిదె యాంధ్రమాల యా
గర్వ పరంపరార్చడిని సిద్ధకవిత్వలసన్ముఖంబునన్. 5

సీ. ఆంధ్రప్రకల క్ష్య మహా నార్యవైశ్యకులంబు
మేన్మి మీ యింట జన్మించినాఁడు;
...ప్రతివాదిప్రసాక్షిణతను గన్న
...కంపెనీకిన్ విభుండు,
...రక్షకసంఘు మన నొప్పు
జాతీయపురాంపు సభ్యవరుఁడు,
...సుభిక్షసుసాలయ మోకండగు
...ప్రస్తుతను పథ్యుం, డితండు
...సాధాయన్యుఁడే సుప్రశస్తకీర్తి
...స్వకులైకధర్మసంస్థాపకుండు—
అని జనం బెల్ల నుతియింప నతిశయిల్లు
నీ... వివేకంబు వర్ణింపఁదరమె! 6

తే. పతియును నీవు పెంగల్పట్టు పండటంపు
స్థానిక స్వపాలనాయన సభ్యమణికి,
పెన్నసాగర పాలకసంఘ సేవ కూడ
నీదు సత్య సాధకత్వంబు నిరుపడించు. 7

సీ. చెన్నపట్టాంధ్ర...శ్న తిఁ గాంక్షించి
ధర్మకర్తృత్వంబు దాల్చినావు,
గణసాంద్రవాద్యద్వ్యల సమితి ను
పాధ్యక్షపదంబు నందినావు,
...నువశ్రేష్ఠిధర్మప్రతిష్ఠాపన
...గరిసు నధ్యక్షత గాంచినావు,
సుహితమంగళ...మానితాయుర్వేద
ధర్మవైద్యాలయస్థాపకుఁడవు;
సర్వతోముఖప్రచారప్రవృత్తులఁ
దనరు నీ యుదారదాననిరతి

నీదు కార్యసగతి నిరుపమానము; ని
లేని సంస్థ పురని లేదు నిజము. 8

సీ. శ్రీ వెంకటాద్రి నగరఁ జెలఁగు సంస్కృతపాఠ
శాల కెంపగు వ్యవస్థాపకుఁడవు,
విక్టోరియా నామవిదిత పాఠశాల
కాలయ సభ్యత్వ మందినావు;
తత్త్వభక్తి భగవత్కథాప్రసంగ సభాధి
పత్యోన్నతపదాప్తిఁ బరఁగినావు;
ఏపారుచున్న మైలాపురీ సంగీత
సభ నుపాధ్యక్షులి సలిపినావు;
బహుళకార్యపరత సుమాలపిన మతి
వెనుక కీర్తించుచున్న విరతి గొనక,
అన్ని సభల కరిగి యభివృద్ధి... పాటు
పడెదవఁట! యిట్టుండెవలద శ్రద్ధ! 9

తే. జంతుహింసానివారక సంఘమునకు
పతి వగుట యుండ, వ్యాధిబాధితుల్పగాని
కుచిత మగు మేఁటి స్వయముగా నొసఁగు చున్కి
యొకటె చాలు నీ సదయాత్మ నుగ్గడింప. 10

తే. పశువులకె యింత సేవ నీ ప్రవ్యమిచిపి
మానవుల కేమి చేయంగఁ బూనవండు?
'ధనికుఁ డన నగవతో ధర్మకర్త'
యనిన నీ యుదాత్త వృత్తి యది మితంగా! 11

తే. భువిఁ బరస్పరాశ్రయతి మానవగుణంబు,
ఎదియొ లోపంబు లేనివా రెందు లేరు;
ఒండొరుల లోపములు దీర్చుచున్కి కన్న
జన్మసాఫల్యమార్గ మీ జగతిఁ గలదె? 12

క. వీణావాదనమందు ప్రవీణుండవు, శిల్పముఖ ... కళాసం
త్రాణుండవు, వరయ ప్రాపుం గాంచిన ... నీవు కవిగుర్వులకున్!

ఉ. పూర్వము కృష్ణరాయ యుభ పూజ్యసురగ్రుష కోటు లున్నయా
గ్రోర్వి, చిరంబు దీన పడియుం, నగరించెడి నిష్ఠ; త్వాదృశా
ఖర్వకృపా ప్రవాహము వికస్వర కావ్యవరైక తుల్యలన్
బర్వన, నాంధ్రలోకకృషి వైశేష సత్ఫల మీయఁ జాలెడిన. 14

సీ. అభినవపద్ధప్ప యవిలోకము నలింప,
పౌరసువాకము పెరుంబూరులంగు
మీలి యున్నతపాఠశాలలు నెలకొల్పి
... గరపుచున్నాఁడ వనియు;
స్త్రీ మో త్తమకళాశాలకై లక్ష యి
చ్చెద నన్న సద్దానశీలి వనియు,
పట్టణపాలికాపాఠశాల యా ...,
విద్యార్థిసినిధి ... గనియు;
అసమవిద్యాప్రసారి వై యలరు నీకు
మాతృభాషాభిమానంబు మలయుకొలకు
దీని రచించువాఁడు మంచు ప్రార్థించువాఁడు
త్వద్హితుఁడు కాళ్లకూరి గోపాలరావు. 15

పల్లెటూళ్లు - గ్రంథాలయోద్యమము

కొప్పర్తి శేషగిరిరావు గారు

మానవులకు జీవితమును గడపుటకు ధన మావశ్యకము. అందు వలననే 'ధనమూల మిదం జగత్' అని పెద్దలు వక్కాణింతురు. "ఉదరనిమిత్తం బహుకృతవేషః" అనునట్లు ఎన్ని విద్దెలు నేర్చినను ఎన్ని హోదాలు సంపాదించినను ఎన్ని మాయలు చేసినను ఉదరపోషణకొఱకే. అయినను విశేషస్వార్థపరత్వమును చెందకుండుటచే మనుజునకు దేశసాంఘిక సేవ లొనర్పఁగలుగుచున్నది. విద్యావంతులు తమ జీవితములను సార్థకపఱచునదియు ఎప్పటికప్పుడు జనోత్సాహము నాపాదించునదియు దేశసాంఘిక సేవయే యని పూర్తిగ నెఱింగినను, చెప్పుడు లక్ష్మీప్రసన్నము గారికే తత్సేవకుఁ దండుగు లేదు. లక్ష్మీప్రసన్నము గావించు పిల్లవకును సాధ్య మగునా? ఒకచో అయినను, విద్యాధికులు కోరినంతనే [illegible] కార్యములు ఉచితముగ చెల్లింప నిచ్చగించువారలు పలువు రుందురా? ఆ! ఇందుకేమి? పల్లెల కర్షకులకు జీవనోపాధులైన క్షేత్రములు కొన్ని [illegible] ములకు పూర్వము వర్షాధారములైన మాత్రమే ఫలవంతములగుటకు అనువైన? అట్టి వర్షములు సకాలమున కురియకుండఁజేసి సస్యములు పూర్ణఫలముల నొసంగమి కర్షకుల [illegible] నెన్నియో ప్రాప్తించుచుండెడిది. ప్రభుత్వము వారు శిస్తుల తగ్గించి [illegible] యాధార [illegible] క్షేత్రములు ఇను ముల్కలి ఫలించి కర్షకులు లక్ష్మీపుత్రులుగా [illegible] చుచున్నారు. వారిలో పలువురు విద్యాగంధము లేనివారగుటచే, వారి జీవితమును [illegible] తెలిసికొని కతిపయులవలన వారలు ప్రకృత్యలుగా [illegible] చుకొని న్యాయస్థానములకెక్కి [illegible] తుకముతోనో, పిత్రార్జితపు [illegible] తముల నే [illegible] నైన [illegible] ములు చెయ్యు [illegible] నో, చీట్లాటలతోనో [illegible] ములతోడనో, అవాచ్యసంభాషణలతోడనో ఆత్మస్తుతిపరనిందలతోడనో, వృథాపుచ్చ నిచ్చగింతురు. వారలే విద్యాధికులకు దిక్కు, శర ణము. కుటుంబపోషణకు వలసిన వస్తుసముదాయములను సదా యిచ్చుచుందురు. శుభాశుభకార్యములు వచ్చినప్పుడు తమ స్వకార్య ములవలె తలఁచి ఏ లోపమును రాకుండఁ జేయువారు. తమ సొమ్ము వమ్మగుచున్నను 'చిత్తము అనుగ్రహము సెలవు' మొదలగు గౌరవశబ్ద ములను ప్రయోగింతురు. అవును! విద్యావంతులు వీరు గావించు ప్రతికార్యమును సుకృతమా దుష్కృతమా యని విచారింపక తమ ముడుపులు తమకు వెల్లినంతనే యపరిమితానందభరితు లయ్యెదరు. కర్షకులు [illegible] నెల్ల ధారవోసి "వాసురి తిప్పలు చెడుమాళ్ల కెఱుక" యనునట్లనేకావస్థలు పడుచుండ, వీరు మాత్ర ముపకారికి ప్రత్యుపకారి మొనరింపవలసిన భారము వహింపకుందురా? న్యాయస్థా నములును న్యాయవాదులును వృద్ధి యయినకొలఁది వ్యాజ్యముల సం ఖ్యయు పెరుఁగుచున్నది. ఏ విద్యావంతుఁడో తన యావచ్ఛక్తిని ధార [illegible] నిచిన కిర్షుఁ [illegible] కరువుఁ [illegible] దుష్కృతియొనరించినను వాని నిమిత్త [illegible] పడకుండ [illegible] కంకణము గట్టి వ్యాజ్య ములయందతో [illegible] జనింపఁజేయుచుందురు. ఇట్టి పరిస్థితు లలో గ్రామము [illegible] కలహములు [illegible] సంఘభావ మతిశయించి గ్రామ స్థులు విద్యావంతులు కెట్లో? గ్రామసీమ [illegible] సుస్థితియందుండ [illegible] యువురో స్వార్థత్యాగులై దేశోద్ధ రణమునకై ఎం కృషి చేసినను ప్రయోజన మేమి? గ్రామసేవకుల దుస్థి తిని మాన్పి [illegible] జ్ఞానము కలుగఁజేయునిచో దేశ మభి వృద్ధి చెందు [illegible] కాదు. ఓ దేశాభిమానులారా? సంఘోద్ధారకు లారా! ఆంధ్రనాయకులారా! [illegible] గ్రా [illegible] లున్నతస్థితికి వచ్చు మార్గములను కనుఁగొనుఁడు. [illegible] కాదు, గ్రామ స్థులు వాని నాచరించునట్లు చెప్పుఁడు. చెప్పుటయే కాదు, ఆ చరింపఁజేయుఁడు, [illegible].

[illegible] స్వతంత్రముగ ప్రతి గ్రామమును [illegible] బహుకష్టము [illegible], గ్రామములకై నెక్కుడు [illegible] ములు గల శాఖలవారి [illegible] కలి [illegible] యొక లేహాశీల్గా [illegible] గ్రామవాసుల చే పని చేయు [illegible] మీరు [illegible] కాగముల లోని ప్రతి గ్రామ [illegible] గ్రామ [illegible] నొక పుస్తకభాం డాగారము స్థాపించి [illegible] నుండి సర్ [illegible] స్థితిగతుల [illegible] జనసామాన్యమునకు విజ్ఞానము కలుగఁజేసి [illegible] సామాన్యజను లన్యోన్యము [illegible] కాని, దేశోద్ధా రకు లైనను అనర్థకారుల పల్కులను [illegible] సేయరు. ఒకానొక సమయ మందు వారి మాటలు [illegible] గ్రామము వదలి [illegible] గ్రామ [illegible]. ఉద్యోగుల మాట లన్ననో, [illegible] గావింపఁబడునో యని భీతి చెందుదురు. ఉద్యోగులు ప్రభుత్వము వారిచే పందల కొలఁది జీతములు [illegible] కొనుచున్న కారణమున పల్లెటూరివారి ముడుపులకుఁ గాని [illegible] గాని చేయు [illegible]. ఒకానొక [illegible] వారి యధికారములోని కొలఁది గ్రామములే కొంత కాలము దుస్థి తిలో [illegible] గాని తక్కిన వెక్కుడు [illegible] తస్థితికి వచ్చును. [illegible] విధానమువలన కొలఁది వత్సరములలోనే యన్ని గ్రామములును విద్యావంతము లగు ననుటకు సందియ మావంతయు లేదు.

వణిగ్విలాపము

ముద్దిపట్ల వేంకటరమణయ్య గారు

ఘనమద మేంచి లోకములఁ గాఱియ వెట్టిన క్రూరుఁ డయ్యు భో
గినికరభూషణుణ్ శివునిఁ గీసుక మేలటు లెన్ను దానవేం
ద్రుని లీలఁ దాల్చుటన్ యశము స్యస్యశ మూరినవాఁ డనంగ న
ల్ల [illegible] కంతియుఁ జెలం [illegible] గణేశుఁ గొల్చెదన్.

ఉ. ఒక్క వణిక్కు బాంధవహితోక్తులు గటుకఁ యిచ్చి, గోడపై
నెక్కి ప్రమాణమై కవలి నేఁగుమనుండఁ, గుపాను పట్టి తో
చెక్కిన [illegible] నీల్గుకుఁ, గా నొక కీని చేరి సల్
ప్రక్కలఁ [illegible] యుంగు నవులం గన కల్లొకనాఁడు వింటిలెన్. 2

మ. నను రక్షించుట దైవమా! యిదియూ నా స్వంగాన్ నోడ్చి న
గొన బల్ సన్నుతియుంటునా? [illegible] గోపా వ్యాఘ్రగానసం
[illegible] ధగి [illegible] యాఁభో [illegible] పాత్రసిరిం
[illegible] కావు ఛటిసిరు [illegible] చోద్యస్వ [illegible]!

ఆ. [illegible] గూడినట్టి యనలుండా [illegible]
[illegible] కట్టి! కష్ట
[illegible] నన్నుఁ బోట దురదృష్టఁ [illegible]
[illegible] 4

శా. [illegible] ధిపరి [illegible] భూపాలయు [illegible] మూర్తిమై
నా [illegible] వ్యసుహృన్మహా [illegible] గాలికము [illegible]
[illegible] ప్రాశ్య ప్రథఁ [illegible] యుఁడు లెన్ సుంది పదావాప్తిసఁ
[illegible] ప్రతత్మ్రష్ఠి [illegible] యుల కాంతారఁ [illegible] దీ చేలుగన్. 5

ఉ. ఉన్నతవృ [illegible] శాఖకును నాఁటులఁ [illegible] మహాబలం [illegible] తో
డన్న [illegible] కొక్క [illegible] వెను [illegible] స్మనుజుం డెటు లాఁగు నట్టుసం
పన్న [illegible] ప్రచండబలమారుత [illegible] రితోర్మిక [illegible]
మిన్నులు [illegible] తోఁపని నిమేషముల్ [illegible] చుండు [illegible]
కన్నిముసం [illegible] నియు [illegible] బలుగా [illegible] చేతఁ బ్రాణముల్
గొన్న ప్రదైన [illegible] నిటు [illegible] జంపలబోవము మారన్. 6

మ. అరిషడ్వర్గ [illegible] యుం [illegible] తే, వచుము సేయంగ్గ [illegible] నవశ్యకం,
బరి [illegible] హము సున్న, తే [illegible] గుల కీర్తన్ [illegible] గీతలం దెచ్చు [illegible]
పురుషుల్, ఖేదము గూర్చు ఘోర [illegible] జలుం బో కాదు, [illegible] తి వనా
నిా వే [illegible] ప్సరి తాపసుల్ వృగయరే యిష్టార్థ సౌఖ్యమ్ములన్?

క. ఆశాముఖ సోదర ధన
[illegible] న్నాయొదను నిరర్థక [illegible]
లేశము జ్ఞానము లేమి ము
నీశుల కానొద ఘొసఁగు నే కాంత [illegible]! 8

చ. ధన మార్జించి కదేదుఁ [illegible] మయుశ్య [illegible] ర్తిని గాంతు నే
నని యుం గుర్తుమ గోపురంబులును [illegible] కట్టించి [illegible]
చును భావించి కలం [illegible] నెక్కఁ [illegible] [illegible]
యొనగూడెన్న గుఁ [illegible] కఁ [illegible] విధి [illegible] దెలుము [illegible]!

గీ. చిలుకవరిఁ జెప్పనట్టు [illegible] పర్వాంవ! [illegible]
లక్కలు చెవిఁ బెట్టు [illegible]! యెటువం [illegible] కలన్న! యేల గా
ములఁబడి పోయెదన్న!' [illegible] [illegible] పనిసుఁ [illegible]
దెలిసఁ బొటినే [illegible] లెప్పితి [illegible] గా. 10

చ. నరక [illegible] క్రు [illegible] గలి [illegible] మిన [illegible] గోర్ధనా [illegible]
[illegible] డి కీచి వృక్ష [illegible] కక్కొ [illegible] విరా యిచ్చు
[illegible] గుల వ్యాప్తి [illegible] గరణ [illegible] ప్రేమ్మడి [illegible] ముఁ గ్రు
మ్మరు [illegible] తో [illegible] వనమె? [illegible] నోడవే?

ఉ. కన్నఁ ద్రోలఁ [illegible] టిన ప్రకా [illegible] యయు [illegible] లందు [illegible]
స్మశ్న [illegible]; గాని [illegible] స్వప్న [illegible] లెఁ [illegible]
[illegible] స్నె [illegible] నిడియుఁ [illegible] రెవి [illegible] గోవ్వ ధైర్య
[illegible] కుల [illegible] సు [illegible] చూడి. [illegible]. 12

ఉ. ఎన్న [illegible] గని [illegible] యి పస్సు, దాఁటు నశక్తమైన వా
[illegible] న్నిగ [illegible] నా [illegible] మిగ్రాఁ [illegible] బ్బఁగను
గన్నులనిండఁ గాంచుటకు నాకు [illegible] లేదు [illegible]
ష్ప; న్నిను పారు [illegible] యి నె [illegible] గనెందనవే? తమ్ముని [illegible]?

తే. సృష్టికిని దాల్గఁ బుట్టిన పృథ్వి! యద్ధి!
మంచిచెడ్డలు దెలియక మాయగాలిఁ
గూడి నన్నేఁ చంపితి వె? నిష్ఠుడ వోశి
వాఁడ మూతి గాలిన పిల్లి పాలువోలె. 14

తే. సురనదీ [illegible] లోక [illegible] వంస్తుత్య చరిత
సు [illegible] మాంగమునం బావనోదయంబు
బొంగ యపరిశుద్ధ పదార్థముల్ సతతంబు
దాఁకు సోఁడుచయ్యా! యెడ [illegible]

ఉ. [illegible] వేఁడుచుంటి నిప్పుడైన [illegible] కరఁగి నా [illegible]
బూనుగు వేము కొంత దయ వోయిదు కాన [illegible]! [illegible]
జే నిటఁ బడ్డ పాట్లు వచియింపవె నా హితబంధుకోటితో
దీనత సెందకుం డనుచుఁ దెల్పవె కొల్పవె ధైర్య మెంతయున్.

ఉ. మీనుల విందుగా నెపుడు [illegible] టినో [illegible] భావ [illegible] ముల
[illegible] చెమర్చ [illegible] నిద్వాఙ [illegible] నిమేష [illegible]

దేనియుం గింతనెత్తి పరియించినపోఁ గోలు కాదనక్ మహా
ధ్వాన మొనర్చు మేఘరవితంబునకుక్ భయ మూను మాదిరిక్.

[illegible] ఘన ఘన యంత్ర [illegible] నిగడం జగి దొ [illegible]రియాటఁ [illegible], వే
[illegible]బులను నల్లి వేయు వసుధా[illegible] [illegible] గాంగ, నేణునా
దమును విపంచికా [illegible] [illegible] నాలకింపఁ, బ
[illegible] [illegible] [illegible] భాగ్యము లే [illegible] నో[illegible] దానికిక్.

ఉ. ఇంతకుమేలి భీతి [illegible] [illegible] నన్ను [illegible]
గాంచి, య దేమొ యిచ్చటి [illegible] ప్రాప్యము చాల [illegible]
[illegible] [illegible] కైవడిఁ గనంబడు నద్భుత మావహిల్ల [illegible]
జించుకొలంది, నియ్యెడ వసించుచు నం[illegible] ముచ్చు మానవుల్?

మ. జనసంపర్కము లేమి లేశ [illegible]యినక్ స్వప్నంబునం [illegible], గా
[illegible] జంతుప్రకరంబు తోఁ [illegible] కర్యావస్థలం [illegible],
[illegible] [illegible] గల్గునో [illegible], సా [illegible]
[illegible] [illegible] [illegible] జేసిరేక్. 20

శా. ఏ కాయల్ ఫలపుష్పము ల్వలయునో యా కాల [illegible] కాలముక్
నా కే వేళ లభించు నారకయొ, [illegible] [illegible] పండేనక్.
[illegible] [illegible] [illegible], [illegible] [illegible] నిచ్చ్యేనా గావనే,
నాకుం [illegible] వసించ [illegible] [illegible] న్యాయంబె [illegible] ల్లన్ఫిక్. 21

మ. ఊరికే [illegible] సిద్ధముగాఁ చున్న [illegible] [illegible] దైకోక [illegible]
[illegible] నుంపంబడు భక్ష్యముక్ ఫలములం [illegible] స్నెత్తి వీక్షించప
[illegible] [illegible] జావుకిన్న [illegible] [illegible] [illegible] నిర్ధిష్ట సుం
[illegible] [illegible] [illegible] [illegible] మోదంబునక్. 22

[illegible] [illegible] [illegible] దెసను [illegible] [illegible] చున్న వానికిక్
[illegible] [illegible] [illegible] [illegible] లభించితి [illegible] నీవె [illegible] ని
[illegible] నియ్యెడక్ [illegible] [illegible] నా [illegible]
[illegible] [illegible] నీవు [illegible] [illegible] ! యెట్లు దీర్తునో?

తే. ఇచ్చియున్న నీకువలెనె యీశ్వరుండు
నాకుఁ గూడఁ బత్రద్వయా, [illegible]
[illegible] తిన్నఁగా మా యింటి యెదుగ [illegible]
[illegible]! [illegible]! [illegible] యుదధి [illegible]! 24

చ. [illegible] [illegible] [illegible] గట్టిగ [illegible] [illegible] [illegible]నో
[illegible] [illegible] చేయి [illegible] తెరఘుంబు [illegible] [illegible]!
[illegible] [illegible] నివ్వెఱ [illegible] [illegible] నై [illegible]
యిడుమలు [illegible] కరయో! యెట్టిల ని న్నెడఁ భాయఁజాలుగక్

ఉ. విన్నుల దాఁకు ధంగములు [illegible] వహా నిట ముక్తి లేక యే
[illegible] [illegible] నీవును శుకోత్తమ! పంజరమందు నుండుటక్
ని న్నిటఁ [illegible] బాపుకొనసేర్తు నొకింత [illegible] చింత యెం
దు [illegible] [illegible] సనదుఃఖనివున్నలఁ [illegible] చుండినక్?

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] దల్పును దీసియుంచఁ డ
[illegible] జనించు నాదు నడవుల్ వినిసక్ [illegible] మైన [illegible] మా
దిరి ననుఁ [illegible] [illegible] బలుకఁ దేనియ [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] నాపయి దురాగ్రహ మూనకుమా శుకోత్తమా!

[illegible] [illegible] [illegible] మున్గినటు పర్విడె [illegible] దిననాథ! యబ్ధిలోఁ
[illegible] చాలుచాలుఁ దొలుఁ[illegible] నేర్చినయట్టిదానికిక్
[illegible] [illegible] [illegible]? యింకఁ [illegible] దాదిగ [illegible] సేయు [illegible]
[illegible], చింతతోడ [illegible] [illegible] నిర్దయుండవై?

ఉ. అందఱతోడ నోడ సను నంతము నొందఁగనీక కాచు [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] దైవమా! 29

[illegible] తెలియదా? [illegible] నా [illegible] [illegible] [illegible] సర్వముక్
దెలిసిన [illegible]; [illegible] [illegible] [illegible] [illegible]? దీ
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] నాడదయ్యె! యా
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]? దైవమా!

శా. [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] !
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
దే పుణ్యం [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] బకుక్.

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]?
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]?
[illegible] దుఃఖ [illegible] [illegible] [illegible] [illegible]! దయా
వారినిధీ! జగత్పతి! విపన్నుఁడ [illegible] [illegible] [illegible] ప్రోవవే! 32

శా. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]? [illegible]
నే [illegible] [illegible] [illegible] [illegible] [illegible]!
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]?
నా [illegible] [illegible] [illegible] [illegible] [illegible]?

శా. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]. 34

[illegible] పురమున నున్న కాలమున [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] మైన [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible], [illegible] చేయుదుక్?

సీ. ఇంచుకంత [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] యబ్ధి [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]! 36

తే. [illegible] చుట్టం [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] బయల్ల [illegible]
దింకఁ [illegible] [illegible] [illegible] [illegible] నన్ను. 37

మ. [illegible] బాపు [illegible] [illegible] నే [illegible] [illegible] [illegible] బ
న్నమనాఁ డీ [illegible] [illegible] [illegible]! [illegible] [illegible]
న్నము కల్పించుఁ; [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
పము లేకుండఁగఁ [illegible] [illegible] [illegible] [illegible]?

శా. కష్టం! నా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]? [illegible] [illegible], [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible], [illegible] నాదు [illegible] ధైర్యం [illegible]

ఆ. [illegible] [illegible] క్రియఁ [illegible]
కరణి వచ్చు [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] యుండువాఁడ.

ఆంధ్ర నాటక ప్రయోగపరీక్షలు

శ్రీ పాద కామేశ్వరరావు గారు, ఎమ్. ఏ., ఎల్. టీ.

1917 - Apus - [illegible] - Madras

ఆంధ్ర నాటకములయొక్కయు రంగస్థలములయొక్కయు స్వస్థయందు ఇటీవల క్రొత్త మార్పొకటి కలుగఁజొచ్చెను. పూర్వమే నాటకసంఘమో నాటకములను ప్రయోగించునప్పుడు వందలి ప్రయోక్తలకుఁ గాని నాటకకర్తలకుఁ గాని సభవారిలో నొకరు పతకముల నిచ్చు వాడుక యుండెను, ఇప్పటికిని కలదు. ఇది కాక, ఏదో నాటకమును నిర్ణయించి నాటకసంఘములకు తెలియఁజేసి ప్రయోగములను పరీక్షించి ఉత్తమప్రయోక్తలకును సంఘమునకును పతకముల నేర్పఱచుచున్నారు. ఈ విషయమున మార్గదర్శకులుగా "ఉత్తర సర్కారులలో పతకము నిచ్చుసంఘము" (The Northern Circars Medal Awarding Society) అను పేరు గొంద నేర్పడి 1913-వ సంవత్సరము బెజవాడలో చిలకమర్తి లక్ష్మీనృసింహకవిగారచిత "గయోపాఖ్యానము"న అర్జునపాత్రమును నిపుణతతో ప్రదర్శించినవారలలో నిద్దఱకు పతకముల నిచ్చిరి. పిమ్మట 1916-వ సంవత్సరము డిసెంబరు నెలలో మచిలీపట్టణమున "ఆంధ్ర నాటక ప్రోత్సాహకసంఘ" మొకటి యేర్పడి "చిత్రనళీయము"న బాహుకపాత్రములను దమయంతీపాత్రమును జయప్రదముగా ప్రదర్శించినవారికి రెండు బంగారు పతకములను, మొత్తముపై నాటకమును బాగుగ ప్రదర్శించిన సంఘమునకు సరస్వతీవిగ్రహమును బహుమాన మొసంగిరి. ఈ సంవత్సరము జూలై నెలలో రాజమహేంద్రవరమున 'మిత్రసమితి" వారు పైని చెప్పిన గయోపాఖ్యానమునే ప్రదర్శించిన కృష్ణ అర్జునపాత్రములకు పతకములను సంఘమున కొక కృష్ణవిగ్రహమును నొసంగిరి. ఇంతకు కొలఁదికాలము క్రిందట నే గుంటూరుపురమున నొక సంఘమువారు "ప్రసన్న యాదవము"న కృష్ణ నరకాసుర పాత్రధారులకు పతకములు సంఘమున కొక పారితోషికము నిచ్చిరి. నెల్లూరున నొకరు "చిత్రనళీయము"నే పరీక్షా గ్రంథముగా నేర్పఱచిరని వార్తాపత్రికలలో చూచినాఁడను. మరియు రాజమహేంద్రవరమున కవిరాజ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి గారు తాము రచియించిన బొబ్బిలియుద్ధనాటకము నేర్పఱచి ఎనిమిది పతకముల నిచ్చుటకు నిశ్చయించిరి. పరీక్షలు ప్రారంభమయినవి. ఇఁకముందు దెవ్వరో "వేణీసంహార" ప్రయోగమును పరీక్షింతురఁట.

ఈ పరీక్షలవలన లాభములు కలవు. మున్ముందు మంచి ప్రదర్శకులు వెలువడుదురు. నాటకసంఘములు కూడ ప్రయోగనైపుణ్యమును సంపాదింపవచ్చును. మన రంగస్థల మిప్పటికంటె శ్రేష్ఠతరమైన పదవిని పొందఁగలదు. నాటకములను చూడఁబోవువారు కూడ నాగరకరుచుల నెఱింగి కళాభిజ్ఞులగుదురు. పైని చెప్పిన లాభములను సమకూర్పవలెనన్నచో పరీక్ష లెట్లు జరగవలెను? పరీక్షాధికారు లెట్టివా రుండవలయును? నాటకము లెట్టివి? ప్రదర్శకులు గమనింపవలసిన విషయము లెవ్వి? అను నీ యంశములు చర్చింపవలయును.

ఇదివఱకు జరగిన పరీక్ష లెవరికి తోఁచిన రీతిని వారు చేసిరి కాని, ఒకరి మార్గమును వేఱొకరు త్రొక్కినట్లు తోఁచదు. మొట్టమొదట అనఁగా 1913-వ సంవత్సరము పరీక్షలు జరగు నని నాకు తెలిసినతోడనే కృష్ణాపత్రికాసంపాదకునకు నే నొక చిన్న యుత్తరము వ్రాసితిని, కాని వారే కారణముననో గాని దాని ప్రచురింపలేదు. ఆ పరీక్ష చేయువారు కొన్ని పద్ధతులను ప్రచురించిరి; వానిని నా యుత్తరమున ఖండించితిని. నా యభిప్రాయము వారికిఁ గాని వారి యభిప్రాయము నాకుఁ గాని తెలియకనే ఆ పరీక్షలు ముగిసినవి. పరీక్ష చేయుటకై, వా రేర్పఱచినవారు వారి పద్ధతుల నవలంబింపక తామే కొన్ని పద్ధతులు నియమించుకొని రని తెలియవచ్చినది అందుచే గాని విషయమై యిప్పు డేమియు వ్రాసితిని. అందుమీఁద వారిపై ప్రశ్నలు వేసినతోడనే వారు తిరిగి నా యభిప్రాయములను విశదపఱుపుఁడని ప్రత్యుత్తర మిచ్చిరి. పిమ్మట నాకు తోఁచిన రీతిని పరీక్షానిబంధనలను వారికి పంపితిని. పరీక్షలు జరగినప్పుడు వారు నను గాఁగా నా సలహా ప్రకారము సర్వము జరగుచున్న దనియు, అక్కడక్కడ చిన్నచిన్న మార్పులు చేసితి మనియు వారు సెల విచ్చిరి. ఈ పురమున జరగిన గయోపాఖ్యానపరీక్షయందు నిబంధనల నేర్పఱచుట కూడ నా యభిప్రాయము ననుసరించియే జరగినది. ఇతరితరస్థలముల పరీక్షారీతి నా కేమియు తెలియదు. నా స్నేహితులలో చాలమంది నా యభిప్రాయముల నామోదించుటచే వానిని నిట ప్రచురింప సాహసించితిని.

మొట్టమొదట పరీక్షాధికారు లెట్టివా రుండవలయు ననువిషయ మాలోచింపవలయును. ఈ విషయమును గూర్చి మున్ముందు నిర్ధారణచేయుట కొంచెము కష్టము. పరీక్ష నిచ్చెడి యంశములు కళలు కావున, పరీక్షాధికారులు తత్తత్కళాభిజ్ఞులు కావలయు ననుట నిర్వివాదాంశము. ఇట్టి యభిజ్ఞత యెట్టిది? చిత్రకళానైపుణ్య మంతగా నవసరము లేదు కాని రంగ మిద్దిగో తెరలు సీనులు మొదలగునవి రంగానుగుణ్యముగా నున్నవో లేవో పరిశీలించుట యావశ్యకము. ఏల యన, మనవారు సందర్భానుసారముగ రంగప్రసాధనము సేయక తమవద్ద నుండు తెరలను సీనులను ఏ తీరున నైన ప్రతి నాటకమందును చూప ప్రయత్నింతురు. మరియు నాటకమునందలి యితివృత్త మే కాలమునకు చెందియున్నదో నాఁటి కనుగుణ్యముగా ప్రసాధన మమర్పక విద్యుచ్ఛక్తిసాహాయ్యమున దీపములు వీవనలు

మొదలగునవి ద్వైతీయమ మొదలగు గంధములయం దమర్చెదను. ఇట్టి స్థాలిత్యములను పరీక్షకులు గమనింపవలయును.

నిమ్మట అభినయము. ఈ విషయమున చెప్పవలసిన యంశములు చాల కలవు. యుక్తప్రదర్శకత మనవారికి అబ్బలేదు. ఇప్పటి స్థితిని బట్టి చూడ నింకను నిరువది వర్షముల కైన నలవడునో లేదో యను సంశయము కలుగుచున్నది. పాత్రానుగుణ్యమగు అభినయము బుద్ధికుశలత యుండినం గాని యలవడదు. ఇంక భావనాశక్తి నాగరకాభిరుచి ప్రపంచజ్ఞానము ఆవశ్యకములు. విద్యాగంధము లేనివారి కివి యబ్బవు. మన ప్రదర్శకులలో నగ్రగణ్యులయిన కొందరికి కలదో లేదో సంశయాస్పదము. భావనాశక్తి ప్రపంచజ్ఞానమును పొరింది. పాత్రస్వభావము నెఱింగినం గాని యభినయము యుక్తము కాదు. ఉదాహరణ, వేణీసంహారనాటకమున భీమునకు కుణపముగా నెట్లుండవలయునో మనవారు గర్వశైలిని నింగుక నాలోచించియున్న యెడల నెద్దపులి వేషము నేల ధరింపచేయుదురు? ఇట్టి యనుచిత చర్య భీముని కనుగుణ్యమా? పి ధార్వాడనాటకులు, ఎవరి నాటకములలో కొన్ని రసములను యుక్తముగ ప్రదర్శించియుందురు. ప్రస్తుతము వీరిని చూచినవారు దాని యందే గానున్న దని తలచియుందురు. వారి ననుసరించి మనవారును నిట్టిరీతి రంగస్థలమున పైకెక్కుచున్నారు. చూచినవారిలో నావరకగుణముల నెఱింగియున్నవారు కొందరు ఇది యయుక్తమని చెప్పినను తమకు తోచినట్లు చెప్పెదరు. ఒకవేళ నెక్కడనో యున్నను వారి మాటలను వినక ప్రదర్శకులు గతానుగతిక న్యాయమున ననుసరించిన, అభినయము నభివృద్ధి చెందుటెట్లు? మరి యను మాట లేదు. ఆధ్యాత్మికముగ దీని సూక్ష్మ గుణము తెలియక అంత ప్రముఖముగ నెఱచుచున్నారు. రసము చిక్కుటకు గా నెప్పుడు వండవలయునో యెప్పుడు తగ్గవలయునో గుర్తించు శక్తి లేక, అతి మెల్లగ లేని యవసరములకు మిక్కిలిగా చేసి భీముని వ్యాఘ్రతుల్యమానవునిగా ప్రయోగించుచున్నారు. ఇట్టి చేష్ట యలవాటు నాటకమునకు కొంచెము ప్రతికూలము. మితి ముండవలయును. ఇంద్రియనిగ్రహము పాత్రోచితిని బట్టి మారుచుండును. ఒక రాజునకు మంత్రికి సేవకునకుం గూడ కోపము వచ్చునపుడు వారి చర్య మారును, సేవకుడు అవివేకి యైనందున నోటికి వచ్చిన ట్లెల్ల ప్రేలి యుక్తాయుక్తవివేకము లేక కార్యములను నిర్వర్తించును, మంత్రి యంతకంటె నింద్రియనిగ్రహము కలవాడు కావున మాటలను అంతగా వ్యయపఱుపక కార్యసాధన మార్గాన్వేషణముతో నెఱవేర్చును. రాజన్ననో యుత్తమ పాత్రము కావున మాటలను గాని కృత్యములను గాని తక్కువవారివలె వ్యయపఱుపక తన శక్త్యనుసారము దండించును. ఈ విషయమున పాత్రానుగుణముగ ప్రవర్తన యెట్లు మారునో చదువరులు గ్రహింతురు. ఏయే పాత్ర మేయే యవస్థల రసాభినయ మే తీరున చేయవలెనో యెఱుంగుటకు బుద్ధికుశలత యుండవలయును. పాత్రము చెప్పెడు మాటలయందు కవి యే యుద్దేశముల నిమిడ్చియుంచెనో యెఱుంగవలయును. ఉద్దేశమునకును ముఖవైఖరికిని గల సంబంధము గుర్తింపవలయును. దానిని కాలానుసారముగా ప్రయోగింపవలయును. ఇట్టి శక్తియే యభినయము. అది యుక్తముగా నున్నదా లేదా యను విషయము గ్రహించి పరీక్షకులు తాము యుక్తప్రదర్శకులై యుండవలయును. "అంత లావుగా నున్నవానిచే నాయుధము మంత్రము గాదా?" అనునట్లు నాటకములను చూచియున్నా రనియో గ్రంథములను రచియించియున్నా రనియో గొప్ప యుద్యోగమున నున్నా రనియో మఱే కారణముచేతనో పరీక్షకులను నియమించుట ప్రమాదము. ఒకవేళ ప్రదర్శకులు కావలె నన్న నెప్పుడో మొదటనున్న రంగము చూచిన చాలదా అని యనుకొందురేమో. ఇట్టి మిడిమిడి జ్ఞాన మపాయకరము వారికి తెలియు ననంజాలము, తెలియ దనజాలము. "తెలిసియు తెలియని నరునకు తెలియంగా చెల్ల బ్రహ్మదేవుని వశమే?" రెండవది "పనుకు మించు మాట పాటిమై దగదు మెల్లు" కావున, పరీక్షకులు నాటకప్రయోగమున చేయు విషయముల నెట్లు పరీక్షింపవలయునో నిర్ణయింపవలయును. ఇట్టి విషయములలో నన్నియు సమానప్రధానములు కావు గావున నే విషయము నెట్లు గణింపవలెనో నిశ్చయింపవలయును. ఈ కాలమున నాట్యపరీక్షల తీరున మార్కు లిచ్చి పరీక్షించుట సమంజసముగ కావున నే విషయమునకు నెన్ని మార్కు లివ్వవలయునో నిశ్చయింపవలయును. ఈ విషయములను బాగుగ విచారింపవలయును. అతిప్రాయమైన వ్యయము సాధ్యమగునంత వరకు గ్రహించి సర్వసమాదరణీయమగు ప్రతివిషయమునను నాటకులు నిశ్చయింపవలయును. వీరి యభిప్రాయములు నెఱింగియుండుటయే కాక వేయి కన్నులు గలవానివలె మొదటనుండి చివరవఱకును అన్ని విషయములను పరిశీలించుచుండవలయును. ఇది చాల కష్టము. సాధారణముగా నెఱుగు నదికాదు కాని సులభసాధ్యము కాదు. నాకు తోచినంతవఱకు ప్రదర్శకునియందు గమనింపవలసిన విషయములను వానికి నుండవలసిన మార్కులను నమూనాగా తెలియుటకై యిచట ప్రచురించెదను. ఈ విషయమునే పరీక్షకులకు నా సంవత్సరాదిసంచిక 177-వ పుటలో నాటకప్రయోగమున ముఖ్యాంశములు నాల్గని వ్రాసియుంటిని. వానినే యిచ్చట నొంచెదను. విపులీకరించెద

1 తెలుగు చిఱుగు నసలు మిగిలిన యేర్పాటులు, ఈ విషయములలో నగాడవగి తప్ప తక్కువగ, ప్రదర్శకునకు చెందు విషయములు కావు.

2. పాత్రముల చేత మాట చెప్పనపుడు కాని రంగస్థలమున నతి యే పని చేయునపుడు గాని ప్రదర్శకుడు పాత్రోచిత మగు రీతిని నిలుపవలయును. గాంభీర్యము ప్రధానముగాం గల ప్రతిపాత్రమును ఎట్టి యవస్థయం దైనను గాంభీర్యము వీడరాదు. ధీరోదాత్త నాయకుడను చిందులు త్రొక్కంగూడదు.

3. వాచికము. ఇందలి యంతర్భాగము లెవ్వి యనంగా నిర్దుష్టత, స్పష్టత ధార విరామములు ఊతము కంఠధ్వని. వీనిలో మొదటి దైదును సంచికయందు విశదపఱచితిని. ఆఱవ విషయ మేమనగా, ప్రదర్శకుని కంఠధ్వని వినువారల కందఱకు వినంబడవలయును. మనవారిలో కొందఱు పద్యములను బిగ్గఱగా

గాత్రమును చెడగొట్టుదురు, లేదా మెల్లగా గొణుగుదురు. అందు వలన వినఁబడనివారు గల్లరి చేయుటకు వీలు కలుగును.

పైని చెప్పిన కష్టములు పద్యగద్యముల వాచకమునకు [illegible] సామాన్యములు. [illegible] కాక సంగీతము కలదు. దీని విషయమై సావధానముగా ప్రసంగించుట [illegible] చేసినాఁడను కావున వ్యాసము నీ విషయముతో ముగించెదను.

1. అభినయమును గూర్చి వ్రాయుటలో [illegible] వంతు వచ్చినప్పుడును ఇతరులు [illegible] మాటలాడునప్పుడును కూడ అభినయించుట ప్రదర్శకుల విధి కదా?

ఇఁక నీయా విషయములకు మార్కు లెట్లీయవలయునో తెల్పెద

I	వేషము	5	మార్కులు
	గతి	10	,,
II	ఉచ్చారణ		
	గాత్రస్పష్టత	4	,,
	స్పష్టత	4	,,
	ధార	8	,,
	[illegible]	10	,,
	[illegible]పుటలు	10	,,
	[illegible]	4	,,
	సంగీతము 10	1. కంఠము	2
		2. సంగీతపరిచితి	3
		3. సంగీతవాచకముల సమ్మేళనము	5
III	అభినయము		మార్కులు
	తాను చెప్పునప్పుడు	25	,,
	ఇతరులప్పుడు	10	,,
	మొత్తము	100	

ఈ పట్టిని చూచినయెడల అన్ని విషయములను ప్రతిక్షణ మును జ్ఞాపక ముంచుకొనవలయు ననుట నిశ్చయము కదా. ఇద్దఱు ముగ్గురు ప్రదర్శకులను పరీక్షించునపుడు ప్రమాదము గావచ్చును. కావున నాటక మాడునప్పుడు పరీక్షకుఁడు నాటకగ్రంథమును చేత బుచ్చుకొని ఆయా పాత్రములు ప్రయోగించునెడ తప్పొప్పులను పుస్తక మందు గుర్తింపవలయును. ఇటులే పరీక్షకు లందఱు చేసి ప్రదర్శనా నంతరము అందఱొకటిగా చేరి తప్పొప్పులను చర్చించి నిర్ధారణ చేసి పిమ్మట వారివారికి తోఁచిన రీతిని మార్కు లీయనగును. చర్చ లేక మొత్తముపై నభిప్రాయ మిచ్చుట కోవిదులకు లక్షణము గాదు. ఇప్పటివారు పరీక్షకులుగా నుండుటకు అవలీలగ నొప్పుకొనెదరు. పుస్తకమును చూడరు, నాటకము వినరు, వారు వీరు అనుకొనెడు మాటలను విని గ్రుడ్డివాఁడు వీధిభాగవతము వంగచెట్టు సామెత నను సరించి లోకులకు భయపడియో పూర్వోద్దిష్టాభిప్రాయానుసరణము ననో మరియొక కారణముననో కొందఱు "గిల్టీ" "నాట్ గిల్టీ" అని వ్రాయవలసిన మాటలను ఇంటియొద్దనే వ్రాయించుకొను అస్వతంత్ర మానసిక అభిప్రాయముల నిత్తురు. ఇట్టి [illegible] యెంతయు [illegible] కరము. కాని, పరీక్ష యిట్టిది, పరీక్షకు లిట్టివారు [illegible] నిర్వ ర్తింపవలయు నని [illegible] లేకపోవుటచే నెక్కుడు తీరుల విపర్యయము లగుచున్నవి. [illegible] శ్రీ [illegible] చేసినయెడల మంచి ప్రయోజనము [illegible] నీ పట్టి ప్రచురించితిని. ఇందలి లోపములను సవరించి, యింతకంటె శ్రేష్ఠ తరమగు మార్గమును చూపించువారు అభినందనీయులు.

ఇఁక సంగీతమునకు నాటకమునకుఁ గల సంబంధ మెట్లుండవలయును? ఏయే [illegible] సంగీత మెంతవఱ కుండవలయును—అను విషయముల చర్చించి నిరూపించెదను. క్రిందటి సంచిక 179-వ పుటలో "నిర్దుష్ట మగు వాచకము రసయుక్త మగు అభినయము వీని రెండింటికి అన విషయమున గాని [illegible] విషయమున గాని ప్రతిబంధకము లేకుండ సంగీత ముండవలయును" అని వ్రాసియుంటిని. ఈ యభి ప్రాయమునే విపులీకరించెద.

సంగీతవిషయమున చూడవలసిన విషయములు మూడు: మొదటిది శ్రావ్యమైన కంఠధ్వని. ఇది [illegible] గాత్రశుద్ధియు, కొంత కాలము యత్నసాధ్యము. [illegible] కాని కృష్ణా గుంటూరు జిల్లాల మందలి జనులలో చాలమందికి శ్రావ్య మైన ధ్వని కలదు. గంజాము విశాఖపట్టణము మొదలగు జిల్లాల లోనివారి కిది యత్నసాధ్యముగా నుండును.

రెండవది సంగీతపరిచితి. ఇందు ప్రకృష్టమైన శాస్త్రజ్ఞాన మక్కఱలేదు. కాని శాస్త్రవాసన లేకున్న సంగీత మింపుగా నుండ దు. సాధారణముగా నాటకములలోని తెలుగు నటులకు శ్రుతిజ్ఞానము లయజ్ఞానము నుండవు ఈ జ్ఞానము లేనప్పుడు వారి గానపాటవమే [illegible]. ఎవరో [illegible] రాగము నొక [illegible] పాడినారు [illegible] యని యందఱు వారినే యనువర్తింతురు. ఎవరు [illegible] పాడినను ఒక [illegible] సంగీతము [illegible] యనుకరణము [illegible] పుట్టించును కొందఱకు మూఁడు నాలుగు రాగములకన్న నెక్కుడు తెలియవు. వారు పరి పద్యములను పాడవలసినప్పుడు పాడిన రాగమునే పాడ వలసివచ్చును. చాలమంది కనేక రాగములు వచ్చియుండును కాని వీరు గంగస్థలమునకు పోవునప్పటికి మూఁడు నాలు గైదు రాగముల తోనే యన్ని పద్యముల నైనను [illegible]. అందఱి కళలు నొక్కటే తీరు. రాగప్రస్తార మెఱుఁగరు. ఇఁక శ్రుతి [illegible] విశేషము కలదు. శ్రుతులకై విచిత్రముగ [illegible]. ఇప్పు డెల్లెడలను హార్మో నియము నుపయోగించుచున్నారు. ఇది కర్ణాటకసంగీతమున కుపయోగింప దని హరి నాగభూషణము గారు చెప్పియున్నారు. నా యనుభవము కూడ నట్లే యున్నది. గాని శ్రుతిగా నియమించుటలో నొక కష్ట మున్నది. కొందఱు $1\frac{1}{2}$ వెఱొకరు $2\frac{1}{2}$ మఱికొందఱు $4\frac{1}{2}$, $5\frac{1}{2}$— ఈ ప్రకారముగా నిర్ణయించుకొనవలసివచ్చును. ఏకశ్రుతి నియమించు కొనినచో నాయా ప్రదర్శకులు సులభముగా పాడఁగలరు. తమ కనుగుణ్యమైన శ్రుతి గాక వేఱొక శ్రుతి నియమించిన పాడుట ప్రయాసజనకముగా నుండును. ఒకరు $2\frac{1}{2}$ వేఱొకరు $1\frac{1}{2}$ శ్రుతి


కావలయుఁ నన్నచో చాల కష్టముగా నుండును. మొత్తముపై రక్తి వెడలు ఏ మాటలు తగిన కాలానికి శ్రుతి పలుగక్కు దారుక కొన్ని చోటుల కలదని వినుచున్నాను. ఇట్లుండుట చేయరు. ఇట్లు చేయుట సర్వజనసమాదరణీయము కాలేదు. ముఖ్యపాత్రమును గ్రహించువా రట్టి శ్రుతిని నియమింతురో దానిని యందలి సవలంబింపవలె నన్న వారి కిది యుక్తముగా నుండదు. స్వేచ్ఛను పోవిడచునప్పుడు లొంగవచ్చు శక్తి వినికొరాగి పడుచుట గుర్తుటము. ఒక వేళ నట్లు కుర్చినను వారు సంతుష్టాంతరంగులు కాజాలరు.


శ్రుతి నియమించిన పమ్మట సంగీతశాస్త్రజ్ఞత [illegible]. గానము ప్రయత్నసాధ్యము. అధమము రెండు మూడు సంవత్సరములైన తగిన గురువుసొద్ద నభ్యసించినఁ గాని మనోహరమైన రీతి యలవడదు. ఇట్టి రీతులలో రెండు కలవు. హిందూస్థానిబాణీ కర్నాటకబాణీ. మొదటిది యీ దేశమందు మిక్కిలి యరుదు. ఈ సంగీతమున విద్వాంసులు మన దేశమున లేరు. కర్నాటకబాణీ నెఱిగిన వారు చాలమంది కలరు. ఇప్పుడు ప్రతిపట్టణమందును గానసభల నేర్పాటు చేసి పరదేశములనుండి గొప్పగొప్ప విద్వాంసులను రప్పించి వారి గానవిద్యను పరికించుచున్నారు. ఇప్పుడిప్పుడు సంగీత మెట్లుండవలయునో తెలియుట సుకరముగా నున్నది. కావున నందఱు ప్రదర్శకులు గానవిద్య నభ్యసించుట యావశ్యకము. ప్రతినాటకసమాజమువారును సంగీతశాస్త్రజ్ఞులను తమలో చేర్చుకొని అందఱకు జాగ్రత్తతో పాటలను నేర్పించి అధమము ముప్పది రాగముల యందు కృతులను శ్రోత్రపేయముగా పాడఁగలవారిని అప్పటికైనను సాయకినాయికాపాత్రములకు నియమింపవలెనన్నట్లు [illegible] చేసికొనినచో పర ప్రదర్శకుల సంగీత మభివృద్ధి నొందవచ్చును. ఇందు స్త్రీ గోష్ఠివరుసల సౌలభ్యత యలవడదు.

సంగీతపరిచిత పైని చెప్పినట్లు ప్రదర్శకులయం దలవడుచి నను "వాచకము" విషయ మంతకన్న నెక్కుడు పాటుపడకుండిన లాభ ముండదు. సంగీతము రంగస్థలములయందు వాచక మంత ముఖ్యాంగము కాదు. ఎంత సంగీతమున్నను వాచకము బాగుండని చో నిష్ఫలము. వాచక మెట్లభివృద్ధి చెందవలెను, విద్యాభ్యాసముచే నగు నని చెప్పుట తప్ప వేఱొక యంశమును చెప్పఁజాలము. భావానుగుణ్య మగు వాచకము వలనఁబడుట దుస్తరము. ఈ విషయమున నెంత కృషి చేసిన నంత ప్రయోజనము కలదు. జ్ఞానము అనుభవము ఈ రెండును వాచకాభివృద్ధికి సాధనములు. ఇవి హెచ్చిన కొలఁది వాచకము అభివృద్ధి నొందుననే యుండును. 'ముఖే ముఖే సరస్వతీ' యనునట్లు వాచక మెట్లుండవలయు ననెడి యంశము నిర్ధారణ చేయుట కష్టము. ఒకరు చదివినదానికంటె, మరియొకరు చదివిన అనిర్వాచ్య మగు భేదము కన్పట్టును. గానము కవితామాధురి భావోదయమును కూడ ద్విగుణీకృతమును చెందుననే యుండును. గానిక కారణము బుద్ధివిశేషమని తోఁచును.

వాచక మొకకళ యనియు దాని నభ్యసించినఁ గాని యందు ప్రావీణ్యము కలుగ దనియు మనవారు ఇప్పటికిని గుర్తెఱుంగలేదు. కాగజము చేతఁ బట్టి, సంగీతమునకు ప్రాముఖ్యము నిచ్చు వారికి మెంత చెడునని లక్ష్యపెట్టక శ్రవ్యమైన కంఠధ్వని కాని సంగీతము కాని యున్నచో ప్రదర్శకులు మెచ్చుకొనుమంతటిచే వాచకము ఉపేక్షింపఁబడుచున్నది. ఇప్పటికే చెప్పినరీతి కొందఱు పుట్టించు చునుకొనియెదరు. ఇదప్పటికేని [illegible] పట్టుదలఁగొనదగును. సంగీత వాచక సమ్మేళనమును యుక్తరీతి నేర్పుటకై గమనింపవలసిన యంశములు — సంగీతజ్ఞానాభివృద్ధి చేసికొని మిక్కిలి శ్రావ్యమైన సంగతులను మితముగ పద్యమునందు కనఁబఱుపవలయును. పద్యము పెద్దది యైనప్పుడు అందలి భావమున కనుగుణమై తాను బాగుగ నభ్యసించిన ఘనరాగములలో నెద్దానినో యెత్తుకొనవలయును. రాగప్రస్తారము బాగుగ నేర్చినఁ గాని నాల్గు కాని అంత కెక్కుడు కాని పెద్ద రాగము లుండిన పద్యమును చదువుట కష్టము. చిన్నచిన్న పద్యములను చదువవలసి నప్పుడు కొలఁది సంగతులతోనే రాగమును ముగింపవలయును. మనవారు ఏ రాగము పాడునప్పుడు గాని తమకు వచ్చిన సంగతుల నన్నిటి నేక రీతిని పద్యములయందు గుప్పింతురు. ఇట్టి వేళల పద్యము ముగిసినను రాగము ముగియదు. రాగప్రస్తారము చేయుటకు నెఱిఁగినవారి కట్టి గుణాల యుండదు. [illegible] చోటుల నేయే కళలను వేయవలెనో తెలియును కావున, పలుపండితులట్లు కొన్ని కళలను మంత్రముచే యుపయోగించి లెక్కలేనివారిని [illegible] యుపయోగింతురు. [illegible] యొక పద్యమునందే కనఁబఱుప నెంచి వారు అనేక రాగములను నేర్చుయుండకపోవుటచేతనో లేక తిరిగి కారణమువలనో చాల పద్యములు మఱచిపోయినప్పుడు పాడిన రాగమే పాడుదురు. [illegible] చేసిన ఇతరులు [illegible] ఆ రాగమునే పాడుచుండుటచేతను అట్టి రాగ మెంత యింపుగా పాడినను విసుగు పుట్టింపక మానదు. కావున పద్యము పూర్తి యగుసరికి రాగము పాడినప్పటికి అన్ని సంగతుల నొక పాడియే పొంపుచేయు మనుగుణముగా నుండఁగూడదు. పద్యమందలి పాదములను చదువునప్పుడు రాగము కూడ మంచి గుణముండవలయునే కాని, అన్ని పాదములు చదువునప్పుడు నొక తీరుగానే యుండి పద్యాంతమున రాగ మంతయు ముగిసియుండరాదు. పాదము [illegible]నప్పుడు రాగమునందలి కళలు [illegible] లు అణుచుండవలయును. ఇక్కడ నొక యంశము చర్చింపవలయును. పద్యమునందు నవసరమునుబట్టి నాలుగు మండే కలయును కదా. అట్టి చోటుల రాగమును ప్రస్తరింపవచ్చునా? ఎట్టి చోటుల నట్లు సేయవలయును?

పద్యమునందు ఆఁగ దగు చోటు లుండవలయును. దాని భావము ననుసరింపవలయును కాని వేఱొక విషయము ననుసరింపఁగూడదు. చాలవఱకు యతిస్థానములయందును పాదాంతములయందును ఆఁగు చుండును. పదాలంకారము లుండిన చోటులను వృత్తములను చదువు నప్పుడును అంగుల కనుగుణముగా నాఁపుచుందురు. ఈ చోటుల నాఁపుట యొకానొకప్పుడు భావానుసారియై యుక్తమైన దగును; వేఱొకప్పు డట్లు కాదు. ఇందున కుదాహరణముల నిచ్చెద:




న్యూజీలండు
ఉత్తరద్వీపములు
పసిఫిక్ మహాసముద్రము
దక్షిణ ద్వీపములు
పసిఫిక్ మహాసముద్రము
టాస్మానియా
వెల్లింగ్టను
N GOPAUL
N GOPAUL

తే. [illegible], దేవ్రుల కెం[illegible]యు మెప్పు గలుగు
ప[illegible] ॥ [illegible] మొన [illegible]నచ్చు గాని ॥
దొమ్మ[illegible] [illegible]
[illegible] సాధ్య [illegible] ॥ [illegible] కెలిసె. - [illegible]

ఇందు 'మెప్పు' అను పదమునకు ముందును "గలుగు" అను పదము [illegible]వాలను ఆపగూడదు. "గాని" అనుదానికి [illegible] 'ఇప్పుడు' అను పదము ముందును ఆపవలయును. ఇట్లు [illegible]నచో వాక్యము చోటులు భావోచితముగా నుండును.

[illegible]. [illegible]గాన । కష్టగాన । నను కాన । గన దీన
గతివిగాదు । [illegible] త్యాగల బడితో:

ఇందు నాల్గేసి యక్షరము లయిన పదములు [illegible] కలదు. [illegible]చే [illegible] ఆపుటవల[illegible] చవి కంపుగా నుండును. కాని, [illegible]ఫుటవలన భావము స్ఫురింపక కేవలము శబ్దముల [illegible] చూచియే [illegible]కింపవలయును. కరితాళ్లైప[illegible] యొక శబ్దమునే యనుసరింపదు. [illegible]వము గానికి ముఖ్యము. శబ్దాలంకారములకంటె, అర్థాలంకారములు [illegible] మగును. [illegible]దము భావానుగుణముగా నుండు న ట్లు[illegible] [illegible] నిట్లు సేయవలయును.

"[illegible]గానక ॥ (అ)ప[illegible] । [illegible]కాన । కను దీనగతి విగాదు
[illegible] బడితో"

[illegible]ములు [illegible] అని [illegible] [illegible]పనిచో వాక్య మింపుగా నుండును.

[illegible] వృత్తములయందు వాక్యము చెడకుండును.

[illegible] । [illegible] । [illegible]
[illegible]

[illegible] నాట్యమున్నచో [illegible] ప్రాధాన్య మిచ్చినచో [illegible], [illegible]. [illegible]వలన వాక్యము యుక్తముగా నుండదు.

[illegible] వ్యాసములవలన [illegible] [illegible] తెలియదు. [illegible] [illegible]స్త్రములు [illegible] [illegible] ఫలములను [illegible] వారు స్వరమునకు ప్రాధాన్య మిచ్చి సాహిత్యమును [illegible]. ఉ. "[illegible] । [illegible] । [illegible] । [illegible]" ఇందు [illegible] స్వరానుగుణ్యమగు గాని [illegible] సంగీతసభలలో సాహిత్యమునకు ప్రాధాన్య [illegible]. [illegible] సద్వ్రత గణనీయము. నాటకరంగస్థలముల [illegible] యుండవలయునా? స్వరము ప్రాధాన్యమా సాహిత్యము ప్రాధాన్యమా యించుక యోచింపుడు. నాయభిప్రాయ మిది. నాటకప్రయోగమున అభినయము ముఖ్యము. ఇది భావము నను[illegible]యము సాహిత్యానుసారి. కావున, సాహిత్యమునకు గాని సులభము[illegible]డవలయును. కావున పాటలను రచియించువారు [illegible]చినగాని వా[illegible] సాహిత్యమును రచియింపవలెను. స్వరముకొఱకు [illegible]లకు చేయ[illegible]

సాహిత్యమును చెడగొట్టరాదు. పాటలను పాడువారు గాయకులు [illegible] పాహిత్యము చెడకుండునట్లు పాడవలయును.

ఇప్పటికి తెలిసినదే మన, పద్యములన్నియు [illegible] అర్థానుసరణముగా యుండవలయును. సంగీతమున [illegible] కలవు. ఇవి స్వరము ననుసరించి యుండును. ఇట్టి విరామము [illegible] నొకప్పుడు అర్థానుసారము లగును, ఒక్కొక్కచో కావు. స్వరవిరామములకును అర్థవిరామములకును వైషమ్యము వచ్చునప్పుడు స్వరవిరామములను [illegible] పరింపరాదు. [illegible], [illegible] ప్రసిద్ధులు సంగీతము నభ్యసించినవారు [illegible] విరామములు స్వరమును [illegible] అర్థమును కాని యనుసరింపక యుందురు. దీర్ఘము వచ్చునప్పు డెల్ల రాగమును తీయుదురు. స్వర [illegible] తెలియదు, అర్థము తెలిసినను గమనింపరు. ఇందువలన వాక్యము [illegible]. [illegible] వెంకటేశ్వరను పాడెడు [illegible] గాయకులిట్టి మాఱుచుందురు. సంగీతశాస్త్రజ్ఞులు [illegible] ప్రసిద్ధులు [illegible]. ఒక్కొక్కచో [illegible] పాడిన తీరును బట్టి యొక్కొక్క [illegible] విరామములను మాఱుచుందురు. కొన్ని [illegible]లయందు పద్యము ముగియువఱకు రాగము ప్రసరింపరు. చివర రాగమును విస్తృతముగా ప్రస్తరింతురు. మఱికొన్ని చోటుల ప్రతిచరణము ముగిసిన [illegible] రాగమును ప్రస్తరింతురు. [illegible] [illegible]మున ప్రస్తరింతురు. ఇందును హ్రస్వాక్షరముల [illegible] దీర్ఘ[illegible]ము వచ్చునప్పుడే రాగము పాడరాదు. [illegible] యుక్తమని [illegible] మార్గములయందును మంచిపెద్దలు కలరు. వాని [illegible] బుద్ధి [illegible] [illegible] నిర్ణయించుకొనవలయును [illegible] [illegible] సమానశబ్దములను వర్ణించుటయే [illegible] కాని [illegible] [illegible] కలదు. [illegible] నాటకము [illegible] తమ కాదు. [illegible] రాగము తీయుట [illegible]కొకప్పుడు [illegible] గాని వాక్యమునకుఁ గాని ప్రతికూలించవచ్చును. [illegible], ఇద్దఱు ప్రసిద్ధులు [illegible]షించునప్పుడు మొదటివాడు [illegible] రెండవవాడు [illegible] చెప్పవలసివచ్చును. ఇట్టిచో రాగము ముగియువఱకు అతఁడు [illegible], అస్వాభావికము.

ప్రతిపాదాంతమందును రాగము తీయుటయు నొకానొకప్పుడు వాక్యమునకుఁ గాని అభినయమునకుఁ గాని ప్రతికూలించును. కావున నట్లు చేయుటయు యుక్తము కాదు. పద్యమధ్యమునను కల చోటుల రాగము [illegible]ముగా ప్రస్తరించుచుండవలయును. అర్థకారిత్వ మున్న చోటుల శ్రోతలకు కొంత యవకాశము కల్పించుటకై రాగము తీయవచ్చును. అటులనే అర్థ[illegible] యున్న చోటులఁ గూడ చేయవచ్చును. ఆశ్చర్యార్థకము గాని ప్రశ్నార్థకము గాని వచ్చునప్పుడును చేయందగును. ఇట్టి చోటుల నాపుట అర్థానుగుణ్యముగా నుండును. కావున సంగీతవిరామములు అర్థవిరామముల నాశ్రయించి యుండును. పద్యము మొదలుపెట్టునప్పుడు రాగమును ప్రారంభించి ప్రతివిరామమున కళలను మార్చి పద్య

సంతి ముగిసినప్పటికి రాగము కూడ ముగియవలయును. కీర్తనయందు ముందువెన్కలు గమనించి యింపును సంపాదింపవలయును. సంగీత మభ్యసించి విద్వాంసుల పంథల నవలంబించి శ్రోత్రపేయముగ పాడుట నేర్చుకొనవలయును. ఎచ్చోటఁ గాని సంగీతమున విరామములు అర్థమును భావమును అనుసరించి యుండవలయును. సంగీతము ననవసరముగా పెంచఁగూడదు.

ఈ విషయముల నన్నిటిని ప్రదర్శకులు ముఖ్యముగా గమనింపవలె నన్న సంఘాధికారు లిట్టి ప్రజ్ఞలను కలవారినే నియోగింపవలయును. అట్లు వారు చేయునట్లు చేయుట ప్రదర్శకుల విధి. వారీ యంశములను నిర్ణయింపవలె నన్న వానిని తా మభ్యసించి యుండవలయును. సూక్ష్మపరీక్షకు ఈ విషయములు ముఖ్యాంశములు. వీనిని గ్రహించి ప్రదర్శకులకు ముందుగా తెలియపరచి పిమ్మట పరీక్ష చేయుట యుక్తము.

మరియొక సంగతి. పరీక్షకు దరఖాస్తు చేసినంత మాత్రమున పతకమున కందరు నర్హులు కారు. అట్టివారిని గ్రడ్డిలో మెల్ల ఏరుకున్నట్లు వచ్చినవారిలో శ్రేష్ఠుఁ డని యెంచువారికి పతకము నిచ్చుట న్యాయము కాదు. నాలుగవవంతైన నూటికి నలువది మార్కులు వచ్చిననే గాని పతకము [illegible] ఇయ్యఁగూడదు. ఇంతకు తక్కువ వచ్చినవారలలో నెవరికిని సారిటిఫికేటును నీయఁగూడదు. [illegible] సమానముగా మార్కులు వచ్చినప్పుడు గాని ఎవరికి బహుమానము [illegible]

[illegible] పరీక్ష చేయుట యెట్లన, నాటకములో వచ్చెడు పాత్రముల ముఖ్యతాముఖ్యతలను బట్టి మార్కులు నియమించి, సంఘమునందలి ప్రదర్శకుల కందఱకు మార్కు లీయవలయును. పిమ్మట రంగస్థలమునందలి యేర్పాటులకు కొన్ని మార్కులు నిర్ణయింపవలయును. ఈ రెంటియందు మొదటిదానిలో రెండవవంతు గాని మూడవ వంతు గాని యుండవచ్చును. ఆ ప్రకారము సంఘములకు మార్కుల నిచ్చి మొత్తముపై నూటికి నలువదికంటె తక్కువ వచ్చినఁ గాని పారితోషికము నొసంగరాదు.

ఈ పరీక్షల విషయమై వేఱొక ముఖ్యాంశము తెల్పి నా వ్యాసమును ముగించెదను. ఇప్పుడు మనవారు పరీక్ష నిచ్చు సంఘముల

నేగో యొక యూరికి [illegible] చున్నారు. [illegible] ఖర్చు నైన నిచ్చినవారు కారు. [illegible] నష్టపడం [illegible] ఈ యూరివా [illegible] ప్రయాణపు ఖర్చుల నిచ్చిరి. ఇట్లు చేయుచుండినను [illegible] కుకు రాలేకున్నారు. [illegible] చుండ అందులో [illegible] పతకముల గౌరవము [illegible] ఒకసారి [illegible] వారు [illegible] లగుచున్నారు. [illegible] లలవారిన్ని [illegible] కలదు. [illegible] మలసి పోయి [illegible] మండవలయును. [illegible] వాలకర [illegible]

[illegible] ప్రస్తు [illegible] కృత్తి నున్నారు. [illegible] కావున [illegible] అవి [illegible]

ఒక యూరునందు [illegible] ప్రదర్శకములు [illegible] అందుకే [illegible] టిక్కింపవలె [illegible] అంగీకరి [illegible] నున్న [illegible] నిర్వాహక [illegible] ఆంధ్రదేశమునందు [illegible] నా [illegible]

[illegible] వచ్చును. [illegible] నెలలో [illegible] విలంబము [illegible] కాలము నియమించి [illegible] తెలియజేసిన [illegible] ఏ చిక్కును [illegible].

యుద్ధచరిత్రము

1916-17-వ ప్రస్థానము

పంచికి ప్రకటితమైన దినమునకు యుద్ధమారంభమై 139 వారములు, 2 దినములు గతించి 3-వ దిన మారంభ మగుచున్నది. మొదటి రెండు సంవత్సరములందుకంటె మూడవ సంవత్సరపు యుద్ధప్రస్థానమునందు విశేషమైన పరివర్తనము గోచరము. ఆపరివర్తన ఫలము, మిత్రమండలి బలవిజృంభణమునందును, శత్రుమండలిజవసత్వము లుడుగుటయందును, పరిణత మగుచున్నది. మూడవ సంవత్సరమునందు, ఆరంభమైన మిత్రమండలి యేకకాల సంయుక్తావస్కందనము కాలక్రమమున సాగుచు వచ్చిన కొలదిని, ఆ ఫలితము మరింత పరిస్ఫుటము కాగలదు. ప్రస్తుతసంగ్రామేతిహాసమునందు 1916-వ సంవత్సరము అద్వితీయస్థానము నలంకరించి, శత్రుపరాజయమునకు లక్ష్యమై యలరాగ గలదు. 1916-వ వత్సరపు యుద్ధప్రస్థానచారిత్రమును తలచుకొనినప్పుడు, "బలవంతుడ నాకేమని పలువురతో నిగ్రహించి పలుకుట మేలా" యని నుడివిన సుమతిశతకపు నీతివాక్యము స్ఫురణకు వచ్చుచున్నది. ఈనీతిస్వార్థము పరిపూర్ణముగ జర్మనులం దిప్పుడు సార్థకమగుచున్నది. మిత్రమండలి యేకకాలమునందు తీవ్రసంయుక్తావస్కందన మువక్రమింపనంతవరకును, జర్మనుల యాటలు పిచ్చలవిడిగ సాగుచువచ్చెను. శత్రువు [illegible] కూలానుకూలము ననుసరించి, యేదో యొక రంగమునందు తన బలమును, రణసాధనములను వినియోగించుచు వచ్చి గతవత్సరము [illegible] వారు [illegible] తన సంకల్పమును, పూర్తిగ కాకపోయిన కొంతవరకైనను, నెఱవేర్చుకొనుచుండెను. శత్రువు లీతంత్రమును, వర్డను గుర్ఘాక [illegible] యందు [illegible] విని యోగించి, పరాసులను భంజింప నెంచిరి గాని వారు ప్రారంభమునందు కొన్ని మైళ్లు ప్రవేశము [illegible] కలిగినను, అక్కడ కలిగిన విజయమునకును, మిత్రమండలి నూతనరణతంత్రమువలన తగినరంగములందు శత్రువుల యొత్తిడికి ఆగ [illegible] జర్మనులు వెనుకకు పోవలసివచ్చిన పరాజయమునకును, సాదృశ్యమైనను నుండుననుటకు వీలులేదు. మిత్రమండలియం దుదయించిన యుద్ధప్రస్థాన సంయోగముతో జర్మనుల విజయకాంక్ష తుదముట్టినదని నమ్మవలయును. కాని వారు శత్రుమండలి యొత్తున కెత్తు వేయకపోవు [illegible] లేరు. నూతన వ్యవస్థలను, తగిన రక్షణతంత్రములను జర్మను లిప్పుడు పూర్తిగ నవలంబించిరి. అవస్కందనతంత్రమునకు నిర్మితమైన జర్మను యుద్ధయంత్రము, రక్షణతంత్రోపయోగముగ మారుటయందలి విశేషమును, పాటకమహాశయులు పూర్తిగ గ్రహింపగుటవలన జర్మనుల బలా [illegible] లు సుబోధకము కాగలవు. మిత్రమండలి సంయోగబలము ముందర జర్మనులు నిలువజాలగని నిరుడు పూర్తిగ వ్యక్తమైపోయినది. [illegible] కూలముగ శత్రువులపై ప్రయోగించుటకు నిలువజేసిన సైనికులను, జర్మనులు అదను రాకమునుపే [illegible] రంగమునకు పంపవలసి వచ్చినది. శత్రువుల బల మెన్నియో విధముల తఱిగిపోవుచుండ, మిత్రమండలిబల మనుదినమును వృద్ధియగుచున్నది. పరాసుల కర్మపరత్వము [illegible], ఆంగ్లుల కార్యోత్సాహము, త్యాగశీలము, ధర్మపరత్వమును, రుష్యనుల జాత్యవబోధము, వీరవ్రతమును మిత్రమండలి బలో [illegible] పడినవి. 1916-వ వత్సరమునందు జర్మనులకు పరాజయోదయమైనది. వ్లాను గుర్ఘావరులను స్వాధీనముచేసికొని వారు [illegible] చిన్నబుచ్చి [illegible] ప్రతాపమును లోకమునకు చాటుకొనుటకు వేసిన యెత్తు సాగినది కాదు. ట్రెంటినోయందు ఆస్ట్రియా వారు చేసిన విశ్వప్రయత్నములు నెఱవేఱియుండలేదు. ప్రిపెట్టునదికి దిగువనుగల రష్యను సేనాముఖమును భేదించుకొని, [illegible] పంపకలయునని [illegible] జర్మనుల ప్రస్థానము ఫలప్రదము కాలేదు. చివరకు [illegible] రుమేనియామీద విఱుచుకొని పడినను, వారు వారి సేనలను నాశనము చేయలేకపోయిరి. రుమేనియా రాజధానిగగ మగు బుఖారెస్టుపట్టణము జర్మనులకు వశమైనమాట వాస్తవమే. రుమేనియా ప్రస్థానమువలన విజేతలకు కొంతవఱకు సదుపాయము కలిగినది. దానివలన జర్మనులు మరకొంత దేశమును ఆక్రమించుకొనగలిగిరి. ఆహారపదార్థములను [illegible] వారికి, కొద్దిగనో గొప్పగనో లభ్యమైనవి. కాని జర్మనుల కితరరంగములందు కలిగిన [illegible] రుమేనియా ప్రస్థానమువలన పోవుననుటకు వీలులేదు.

సంగ్రామనిబద్ధము లైన దేశములందు రాజ్యాంగస్థితిగతుల కును, యుద్ధనిర్వహణమునకును విశేషసంబంధముండును. కావున ఆయా దేశముల యుద్ధస్థితిని గ్రహించుటకు రాజ్యాంగవ్యవహారగ్రహణ ముపాంగముగ నుండగలదు. శాంతిరాహిత్యమైన దేశములు బలసమన్వి తులకు, శత్రువులతో నిర్విఘ్నముగ యుద్ధముచేయుట దుర్లభము గాని సులభము కాదు. ప్రజలు తృప్తులై వారియందు కార్యోత్సాహము [illegible] దినగాని వారు యుద్ధనిర్వహణమున కవసరమైన సాహాయ్యమును కులకు చేయజాలరు. అనాదినుండియు, ఆంగ్లదేశమునందు రణ సేవ స్వేచ్ఛాసంజనితము కాని నిర్బంధము కాదు. నిర్బంధసేనాసేవయు నన ఏవగించుకొను ఆంగ్లులు 1916-వ వత్సరారంభమునందు అన్ని స్వా రత్యాగవ్రతమున కంగీకరించి తమకు గల రణోత్సాహమును, ప్రకటించి శత్రువులకు గర్వభంగము చేసిరి. లాయడుజార్జి, హెండర్సను ప్రభృతు లిందునకు కారకులు, పట్టుకొమ్మలు. సర్ ఎడ్వర్డుగ్రే, మెకెన్నా రన్సిమన్ను మున్నగువారు విముఖులు. నిర్బంధసైనిక శాసనమును, ఆస్క్విత్తుమహాశయుండు, జనేవరి 5-వ తేదీ బుధవాసరము పార్ల మెంటుసభయందు ప్రవేశపెట్టెను. బిల్లు మొదటిసారి చర్చకు వచ్చి

[illegible]సభ్యులు, 155 [illegible]ంది సభ్యులు (లిబరలు, కార్మికకక్షులవారు) అను [illegible]ముగనుండిరి. 224 మంది (లిబరలు, కార్మిక, [illegible]



[illegible] సిపాయిలు [illegible]

[illegible]లను ఇచ్చియుండినవారో, వ్యతిరేకముగనుండినవారో ప్రతిపాదనముగ నుండెను. రెండవసారి అనుకూలులు 181 మంది. 201 మంది ప్రతికూలురు. మూడవసారి 158 మంది ప్రతికూలురు. 226 మంది అనుకూలురు. ప్రతిపాదనలలో చాల మంది తిరుగు [illegible] వారికిలో 86 [illegible] మాత్రము చివరకు ప్రతిపాదనలకు [illegible]. ప్రభువుల సభయందైనను [illegible] జరిగి యుండలేదు. [illegible] ప్రభువులు మొదటినుండి [illegible] ప్రభువులసభయందును [illegible] సంగీకృతమైనది. శాసనము ఐర్లాండు దేశమునకు వర్తింపదు. కేవలము [illegible] పిల్లు [illegible] [illegible]ని వర్తించిన వారివలెనే శాసనోల్లంఘనము చేయువారిని [illegible]. ఆశాసనమున కేవలము బ్రహ్మచారులకు మాత్రమే, వర్తించు నట్లు [illegible] డిరి. కాని రానురాను సర్వజనసేవ [illegible] చేయ వలయునని ఒత్తిడి వృద్ధియగుచువచ్చెను. సర్వజన నిర్బంధ మేర్పడి తీరవలయునని, అభావములేని [illegible] ప్రతిజ్ఞతో లాయడు జార్జి యుండెను. [illegible] సర్వజన నిర్బంధ సేవనము ప్రభుత్వమువా [illegible] రింపక తీరినదికాదు. దీనిని బట్టి 18 మొదలు 45 వత్సరములు వయస్సుగల వారందరు సైన్యమునందు చేరి పనిచేయువలసిన నియమము కలిగినది. అప్పుడమాత్యపదవియందుండిన ఆస్క్విత్తు మహాశయునకు సర్వజన నిర్బంధమునందు లాయడుజార్జి కున్నంత విశ్వాసము లేకపోయినను దీనిని ఒప్పుకొనక తీరినదికాదు. స్వేచ్ఛాసైనిక సేవనమును త్యజింప నక్కఱ

లేకుండ [illegible]లియారు [illegible]ములు మున్నగువానిని ఆంగ్లులు గెలిచిరి. ప్రస్తుతప్రయు[illegible] [illegible] యుద్ధనిర్వాహణ [illegible] ఇంగ్లండు [illegible] సంయుక్తమై [illegible]. ఆంగ్ల [illegible] నాలుగు పక్షములు కలవు. ఆ నాలుగు పక్షములందును [illegible] పక్షముల ప్రతి[illegible] [illegible] యుండిరి. ఏ యుద్దేశము [illegible] నిర్మిత మైనదో, ఆయుద్దేశము ఫలప్రదము కాలేదు. యుద్ధనిర్వాహణమునం [illegible] కార్యోత్సాహమును [illegible]. [illegible] ప్రభుత్వనిర్మాత [illegible] లాయడు జార్జిగారు [illegible] [illegible] పక్షములుగ [illegible] [illegible] కేతులలో [illegible] [illegible] అప్పుడమాత్య[illegible] [illegible] [illegible]ముమనుండి [illegible] జార్జి సంకల్ప[illegible] [illegible] గౌరవ ప్రతిపత్తి [illegible] అలంకారప్రా[illegible] [illegible] పదలవలెను చేయుటకు [illegible] మహా[illegible]



జర్మను సిపాయిలు బలాత్కారముగ స్త్రీలను తీసికొనిపోవుట

శయుడు అమాత్య పదవిని త్యజింపవలసివచ్చెను. లాయడ్ జార్జి సంకల్పము నెరవేరగలిగెడి యాశ యుదయించెను. శత్రుసంహారమునకు ఆంగ్లజాతి కృతనిశ్చయ యయ్యెను. సంయోగప్రభుత్వదుర్బలత్వము నుండి భీతులసంపన్నదగు నామకుజార్జి సారథ్యవించి కర్ణధారుడై వెలయుచున్నారు. లాయడ్‌జార్జియందు దంతిగర్భమై యున్న శక్తిప్రపంచము ప్రవర్తించగల ఘటన మాసన్నమైనది. తూర్పు భావసమన్వితులగు ఆంగ్లులందరికిని జార్జియందు సంపూర్ణవిశ్వాసము కలదు. ఇప్పుడు జార్జిమహాశయుడు యుద్ధయాగమునందు మహాధ్వర్యమును వహించియున్నారు. వారి యాధ్వర్యుక్రిందను, ఆంగ్లులు తలపెట్టిన మహాయజ్ఞము పరిసమాప్తియై విజయలక్ష్మి ప్రసన్నయగు నని లోక మెదురుచూచుచున్నది.

సర్వజన నిర్బంధసైనిక సేవనముతోబాటు, తాకాదిశకటవాహిని వర్గమును, వర్తకనిర్వాహణవర్గమును, ఆహారనిర్ణయవర్గమును, శత్రువిమాన విధ్వంసకవర్గమును, నిర్మితిమైనవి. ఆంగ్లు లింతటి కఠినత్యాగ ప్రతిమ నవలంబించుటకు గారణము లేకపోలేదు. శత్రువుల ధర్మవ్యతియు, సర్వసంహారయంత్రోపక్రమణమును, ఆక్రాంత దేశవాసులను హింసించుటయును, నిరపరాధులమీద ఆగ్నేయగోళములను ప్రయోగించి సంహరించుటయును, ఆంగ్లప్రజలయందు దంతిగర్భమై యున్న సహనశీలమును ప్రజ్వలింపజేసి, శత్రుతాడనోన్ముఖులుగ జేసినవి. జర్మనుల శత్రుసంహారక్రమము వారి వినాశనమునకే పరిణమించినది. చీటికిని మాటికిని జప్లినులు నగరాగ్నలపై ప్రజలమీద బాంబులను ప్రయోగించుచుండుట ఫలము శత్రువిమాన విచ్ఛేదకవర్గమువారి, కార్యకౌశలమువలన, మృత్యురూపముగ పరిణమించి, జప్లినులు ఆటలు జర్మనులకు వికటించినవి. జప్లినులనుండి, ఆగ్నేయగోళములను



రెడ్డుక్రాసు సంఘమునకై స్త్రీలు చందాలను పోగుచేసి పాటుపడుట

ప్రయోగించి, ప్రజలను హింసించి యుద్ధవిముఖులను చేయవలయు నను సంకల్పము జర్మనులకు కలదు. కాని జర్మనులు శత్రుప్రజలను గెల్చిన బాధలు వారిని పరాఙ్ముఖులను చేయుటకు బదులు యుద్ధపరాయణులనుగ జేసి, దుష్టసంహారమునకు తోడ్పడుచున్నది.

ఐర్లండ్ రాజద్రోహము గురించి ప్రసంగము ఆంగ్లసామ్రాజ్యమునందలి గమనార్హమైన విషయములలో ప్రముఖము. ఐర్లండు నందు



[illegible]

రాజద్రోహము ప్రబలుటకు కారణము ఎక్కడనుండియో వెదకి నక్కఱలేదు. చిరకాలమునుండి, ఐర్లండుప్రజలయం దంకురించి, ప్రజ్వలించుచున్న అశాంతియే సిన్ఫెను ఉద్యమావలంబకుల వ్యర్థప్రయత్నమునకు కారణము. సిన్ఫెను పక్షావలంబకు లందరు యువకులు. వారు వేలకొలది భావప్రేరితులుగాని, వారియందు కార్యసాధనకౌశలము లేదు. కౌశలములేని కార్యసాధకుల ప్రయత్నములు వారి యభ్యున్నతికి బదులు, వినాశనమునకే హేతుభూతము లగుచుండును. ఐర్లండుప్రజల యసంతృప్తి సహజమైనది కాదని చెప్పుటకు వీలులేదు. కాని, వారియుద్యమము విఫలముగ పరిణమించుట సంతాపకరము. అల్‌స్టరు పక్షావలంబకులపట్లను యుద్ధారంభపూర్వము ఆంగ్లపాలకులు చూపిన యౌదార్యము ఐర్లండు స్వరాజ్యవాదులలో నతివాదులపట్ల పామునకు పాలుపోసినట్లు పరిణమించినది. ఇవి యన్నియు విద్రోహానలమును మరింత ప్రజ్వలింపజేయుటకు తోడ్పడినవి. ఆంగ్లద్రోహియు, ఐర్లండుదేశాభిమానియు జర్మనుపక్షపాతియు నగు సర్ రోజర్ కేస్మెంటు దుర్గ్రహము ప్రత్యక్షముగ సిన్ఫెనులను శాసనోల్లంఘనమునకు పురికొల్పినది. కేస్మెంటు చాలకాలము ఆంగ్లప్రభుత్వ సేవచేసి, సత్కృతుడై పనిచాలించుకొని, కాలక్షేపము సేయుచు చివరకు ప్రభుభక్తిని త్యజించి, ఉద్రేకభావోన్మత్తుడై యుద్ధమునకు పూర్వము జర్మనులపంచ జేరి, కుట్రలుచేసి చేసి గత ఏప్రిల్ 21 వ తేదీని ఐర్లండుతీరపు పశ్చిమభాగమున నొక సబుమెరైనులో ప్రయా

ణముచేసి, భూమిమీద కాలుపెట్టి కొంతసేపటికి రాజ్యాధికారులకు వశులయ్యెను. అలిపాం జెర్మనీనుండి బయలుదేరి వచ్చియుండిన యుద్ధనౌకను [illegible] బనిలేదు. 24వ తేదీనాటి వార్తలనుబట్టి, విద్రోహము ఎర్లం [illegible] పట్టణమునందు ప్రారంభమై [illegible] గ్రామములకు వ్యాపించి యున్నది. విద్రోహులు [illegible] భాగమును [illegible] ములు కొల్లగొట్టిరి. [illegible] ప్రభుత్వసైనికులు విద్రోహమును నిర్మూలముచేసిరి. విద్రోహనాయకులలో చాలమందికి మరణశిక్షను వేసిరి. చాలమందిని ఖైదులో వేసిరి. విద్రోహకారణముల నరయుటకు, పంచాయతీసభను అధికారులు నియమించిరి. వారు సంగతిసందర్భములను విచారించి, అధికారులు తగిన కట్టుదిట్టములను చేసి యుండకపోవుటచే విద్రోహము తలయెత్తినదని నిర్ధారణ చేసిరి.




[illegible]

తదనంతరము స్వరాజ్యస్థాపనమునకై కొన్ని [illegible] జరిగి కార్యసిద్ధిని బొందియుండలేదు. ప్రకృతమునందు, తిరిగి [illegible] ములు జరుగుచున్నవి. కాని విద్రోహుల సుగుణశీలములను గూర్చి నిర్ణయించుట దుస్తరము.

గతవర్షమునందు, ఆంగ్ల [illegible] ప్రభువు అస్తమించి, ఒక ఆంగ్ల [illegible], మిత్ర [illegible] దేశముల సన్నిధిని [illegible] సముద్రమునందు బడవేసెను. ఆ ప్రభువు ఆంగ్లసైనిక నిర్మాత, అభావరాహిత్యమైన [illegible], వీరభటుడును, సర్వతోముఖమైన కార్యపరతంత్రతను ప్రదర్శించినాడు, యుద్ధము దీర్ఘకాలము జరుగగలదనియు [illegible] సైన్యాలని సామగ్రిని నిర్మించవలసి యుండునని [illegible] దీర్ఘదర్శి. అట్టి సైనికనిర్మాత, [illegible], వీరభటుడు, కార్యపరతంత్రుడు, దీర్ఘదర్శి అకస్మాత్తుగా [illegible] ఐనను, వారి సంకల్పము సంపూర్ణముగ నెరవేరి, మిత్రమండలి [illegible] యమునకు నేటికిని సాహాయ్యభూతమగు చున్నది. తనచే నిర్మితులైన సైనికులు రణరంగమునందు [illegible] క్రమముతో [illegible] శత్రువులను ఖండించుచుండ [illegible] [illegible] మండలమునుండి [illegible] పుష్పవర్షము కురిపించి దీవించుచున్నాడు.

యుద్ధసమయమునందు శత్రుదేశముల స్థితిగతులను తెలిసి

కొనుటకు సాధనాంతరములు స్వల్పములు. యుద్ధ [illegible] మైనప్పటి నుండియు [illegible] ప్రకటిం




[illegible]

చుచున్నారు. కాని [illegible] కాలాంతర [illegible] మునందు [illegible] ప్రజ [illegible] యంత్రము [illegible] చాల [illegible] వారికి [illegible] సైనులకు [illegible] మాటలను [illegible]. కాని [illegible]



గాయములవలన మృతినొందుటకు సిద్ధముగానున్న [illegible]
[illegible]

నాస్త్రములు లుకొనుచున్నను జర్మనులు పోరాడగలుగుటకు వారు తివత్సరములనుగా చేసిన కట్టుబాట్లే నిదర్శనము. ఆకట్టుబాట్లు వారి మనసోస్థైర్యములకు [illegible] సున్నది. వారు విజయసిద్ధికి ఆభూరు సన్నాహము చేసినట్లును, చేయుచున్నట్లును తోచుచున్నది. జర్మనీ [illegible]



ఫ్రెంచి [illegible] ఒక స్వప్నములో [illegible] పోలీసు [illegible] దాగియున్న
6 [illegible] సిపాయిలను చంపుట.

[illegible] ఒకనికైన [illegible] చుచున్నది. జర్మనీయం [illegible] మనము [illegible] లేదు. ప్రజలందరును ముగ్గపరాక్రమలై [illegible] ప్రయత్నముసందు నిమగ్నులై యున్నారు. [illegible] నిర్ణయించి చెప్ప వలసి లేదు.


1916 వ వత్సరము రుష్యా చారిత్రమునందే గాకను, లోక వృత్తమునందును సుప్రసిద్ధిని వహించినది. తరతరములనుండి, రుష్యా మహాసామ్రాజ్యమునందు నిరంకుశాధికారులకును ప్రజలకును జరుగుచువచ్చిన సంరంభము గతవత్సరమునందు, జ్వలితమై వర్తమాన వత్సరమునందు నిరంకుశాధికారము నిర్మూలమై పోయి, వారి యందు జాతీయాశాఖావము స్థిరపడెనది. శతాబ్దములనుండి వేళ్లుబారు కొని యుండిన నిరంకుశాధికారము క్షణకాలములో జాతీయోద్ధర్షము ముందగ తిరోహితమయ్యెను. జారు చక్రవర్తి నిరంకుశప్రభుత్వము లేనిది రష్యాదేశమునకు మనుగడ యుండదని నమ్మిన వారి మూఢ విశ్వాస మసత్యమైనది. ప్రజలును, ఉదారపక్షనాయకులును, సైని కులును కలిసి సునాయాసముగ రాజును పదభ్రష్టునిచేసి ప్రజా స్వామికధ్వజమును నెలకొల్పిరి. రష్యను సేనానాయకులును, ప్రము ఖులును విప్లవపక్షము నవలంబించి, పనిచేయుటచే విశేషమైన జన నష్టము సంభవించుట కవకాశము లేకయుండ విప్లవకర్తలు ప్రజల కృతజ్ఞ తకు పాత్రులైరి. అనాదినుండియు నిరంకుశపాలనమునకు వశవర్తులై వచ్చిన రష్యను లిప్పుడు క్షణకాలములోనే ప్రజాప్రభుత్వమును కల వాటుపడి పోవుట లోకకళ్యాణమునకు శుభప్రదము. ప్రస్తుతము రాజ్యాంగసభ దేశమును పాలించుచున్నది. రాజ్యాంగసభవారు పాలనమునిమిత్త మొక మంత్రివర్గమును నేర్పాటు చేసిరి. వారు తాత్కాలికముగ ప్రభుత్వాధికారమును వహించి దేశానర్థదాయకు లగు పూర్వపు మంత్రులను బందిఖానాలో నుంచిరి. భీకరసంగ్రా మమువలన దేశ మొక మూల నష్టప్రాపితమై పోవుచుండ, శత్రుసం హారమునే పరమలక్ష్యముగ నుంచుకొని సంగతమిండవలసిన భాగము తన దయ్యెను, పూర్వపు మంత్రులు లేదోవిధముగ జర్మనులకు తోడ్ప డచు వచ్చిరి. వారిదుర్నయములు విప్లవనాయకుల కుత్తేజము కలి గించి బహిరంగముగ వారి దురాగతములను ఖండింప నారంభించిరి. జర్మను పక్షపాతులు ప్రజాపక్షమునకు లొంగక, తమ యధికారము నందున్న పోలీసువారిని ప్రజాసమూహముమీద తుపాకులను ప్రయో గించునట్లు చేయుటవలన ప్రజలు రోషావేశులై వారిని హతముచేసిరి. చివరకు వారికి సాహాయ్యభూతు లెవరును లేనప్పుడు వారు తిరుగ కేమిచేయుదురు? అధికారుల స్వార్థపరత్వమును నిర్మూలము చేయుటయే పరివర్తనోద్దేశమైనప్పుడు ఆ కార్యము నెరవేరినగా లేదాయను శంకకు అవకాశ ముండదు. రష్యాపరివర్తనము సంగ్రామమునందు విజయార్జ నమున కెల్లను సాహాయ్యభూతమగుననియు ముందు వ్యక్తము కావలసి యున్నది.

ఇంగ్లండు రుష్యాదేశములందుగలెనె ఫ్రాన్సు, ఇటలీ మున్నగు సంగ్రామనిబద్ధమైయున్న రాజ్యములందును సంగ్రామోత్సాహ మను



స్వితమైన కట్టుదిట్టములతో సంవత్సరము పొడుగునను జరుగుచువచ్చి నవి. మిత్రమండలి దేశములందు కార్యోత్సాహమును, యుద్ధనిష్ఠయు వృద్ధియగుచున్నది. శత్రుమండలి దేశములు నిరుత్సాహము కలుగు స్థితికి వచ్చుచున్నవి.

జర్మనుల సబుమేరైను ప్రస్తానము, ఆంగ్లేయ [illegible] తంత్రమునకును యుద్ధమునకును సన్నిహితసంబంధము కలదు. కావున [illegible] నులు తమకు [illegible] వారి సంకల్ప [illegible] తెలియజేసిరి. [illegible] ఇంగ్లండు దేశముతో [illegible] శాసింప [illegible] జర్మనులకు [illegible] తటస్థ దేశము [illegible] అమెరికా [illegible] స్వదేశ [illegible] యుద్ధా [illegible] దేశముల [illegible]



ఆ ప్రస్తానమును [illegible] 1916 [illegible] యుద్ధప్రస్తానము [illegible] మును చేసి [illegible] ప్రస్త సగు [illegible]



[illegible] మార్చి [illegible] యుద్ధ [illegible] మైన జర్మను [illegible] బూనెకైన ప్రస్తాను [illegible] రెండు నెలల లోపుననే [illegible] మైనది. ఏప్రిల్ 15వ తేదీ ఆ ప్రస్తానము [illegible] తెగి కొన్ని స్టీమరులు [illegible] దేశములనుండి [illegible] ఇంగ్లండుకు [illegible] కలుగ [illegible] చ్చెను. [illegible] స్టీమరులను [illegible] జర్మని అమెరికా లకు [illegible] అప్పుడు [illegible] మాత్రము చెడియుండలేదు. జర్మనుల దౌర్జన్యము నందియు, అమెరికావారివంటి, సర్వసంపన్నులే సహించి యూర [illegible] ఉండినప్పుడు దుర్బలరాజ్యములకు స్వేచ్ఛను, [illegible] యేమిచేయగలుగును? [illegible] ర్మనులతో స్థలసంబంధము కలవారందరు వారుచేయు యపకృత్యముల నన్నిటిని ఇష్టమున్నను, ఇష్టము లేకపోయినను భరించి యూరకున్నారు. [illegible] మునిగిన వెనుకను జర్మను [illegible] లోకమునంతను ధిక్కరించి సర్వసంహార తంత్రమును 8 వారముల క్రిందట ప్రారంభించిరి. ఆ సంహారతంత్ర [illegible] వెంటనే [illegible] చెప్పుటకు వీలుండదు. జర్మనుల [illegible] ప్రస్తా [illegible] నిష్ఫల మైనప్పుడ వారి యసహాయ స్థితి [illegible] సంధికాంక్షులు కావచ్చును.


1916-వ సంవత్సరపు యుద్ధప్రకాశమును విమర్శించినప్పుడు [illegible] వర్గమునందు జర్మనుల శక్తము విరిగి వారికి పరాజయమును మండలిక విజయమును సంప్రాప్తమైనదని చెప్పవలసి యుండును

THE MADRAS VAISYA STUDENTS' LITERARY ASSOCIATION.



చెన్నపురి వైశ్యవిద్యార్థుల వాఙ్మయసంఘము

THE M A C STUDENTS OF THE PACHAYAPPA'S COLLEGE




THE MADRAS ANDHRA SABHA




మద్రాసు ఆంధ్ర[illegible]గలు

MR R JAGANNADHA SASTRI




రాంభొట్ల జగన్నాథశాస్త్రి గారు

THE BUILDING OF THE MADRAS LANDHOLDERS' ASSOCIATION



మద్రాసు భూస్వాముల సభాభవనము

GENERAL JOSEPH GALLINI (Died at Versallieus)



జనరలు జోసెఫ్ గాల్లియాని (వర్సైలెస్సునందు [illegible])

GENERAL MANJIN




జనరలు మంజీను

The French Redcross in London President
Mme La Viscountesse Louis De La Panouse
With Her Daughter



లండను నగరమందలి ఫ్రాన్సు దేశపు (ఎఱ్ఱ) సిలువ సంఘము ప్రెసిడెంటు
మి. లా విస్కౌంటెస్సు లూయి డి లా పనౌసె ఆమె కుమార్తె

THE SOUL OF VERDUN



వర్డను దిగ్విజయ పతాకములు

LADY STUDENTS OF THE MADRAS WOMENS' COLLEGE



చెన్నపురి స్త్రీకళాశాలయందలి విద్యార్థినులు

SRIMATHI VAKKALANKA VENKATA SURYARAMA JOGAMMA GARU, VIZIANAGARAM



శ్రీమతి వక్కలంక వేంకటసూర్యరామ జోగమ్మగారు, విజయనగరము

AMRUTANJAN



అమృతాంజనము

